శ్రీరస్తు.

రాఘవపాండవీయము.

పింగళి సూరనామాత్యప్రణీతము.





చెన్నపురి:
...ళ్ల. ...స్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.
1921.

2

Printed by
V. RAMASWAMY SASTRULU & SONS,
at the "VAVILLA" PRESS,
MADRAS.—1921.

విజ్ఞప్తి.

ద్వ్యర్థిప్రబంధములలోఁ బ్రాముఖ్యముగన్న యీ ప్రబంధమును ముద్రింపింపవలయు నని మేము చాలాదినములనుండి కృతప్రయత్నుల మయ్యును నితరగ్రంథములఁ గొన్నిటిని ముద్రింపించి పిమ్మట దీని ముద్రింపింత మనుకొనుచుండఁగా నింతలో శ్రీమత్పిఠాపురసంస్థానప్రభువులును విద్యాభిమానులును నగు శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావు బహదరువా రీగ్రంథముద్రణకు దగిన ధనసహాయ మొనరించి మా కెంతయుఁ బ్రోత్సాహము గలిగించినందున నిప్పటికి దీనిని మాతండ్రిగారిచేఁ బింగళ (1857-వ) సంవత్సరమున ముద్రింపఁబడిన చక్కనిప్రతి నొక్కదాని నాధారముగాఁ జేసికొనియే ముద్రింపించితిమి. ముద్రణావస్థలోఁ దటస్థించినలోపము లెవ్వైన నున్నచో "గచ్ఛతః స్ఖలనం క్వాపి" యనున్యాయము తా మెఱిఁగినదియే కనుక మన్నింపవలయు నని చదువరులఁ బ్రార్థించుచు మ మ్మింకను నుద్గ్రంథములముద్రింపించుచుండుటకై ప్రోత్సాహము గలిగించుచుందురు గాక యని శ్రీవారికిఁ గృతజ్ఞతాసూచకముగా ననేకధన్యవాదములఁ జేయుచున్నారము.

ఈ రాఘవపాండవీయమునకు మిక్కిలి ప్రశస్తమైనపీఠికను వ్రాసి యిచ్చినబ్రహ్మశ్రీ శతఘంటము వేంకటరంగశాస్త్రులవారికి నమస్కారశతంబు లొనర్చుచున్నాము.

ఇట్లు,
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.



శ్రీరస్తు.
శ్రీరామచంద్రపరబ్రహ్మ[illegible]

రాఘవపాండవీయము.

ఉపోద్ఘాతము.



ఇమ్మహాకావ్యమును నిఖిలసూరిలోకాంగీకార[illegible]కవిత్వవైభవా[illegible]ర్యసూర్యుండైన పింగళిసూరనార్యుండు రచియించెను. ఈ మహాకవి నియోగి బ్రాహ్మణుఁడు. యాజుషశాఖాధ్యయనపరుఁడు. గౌతమగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు. అమరనామాత్యునకును అబ్బమ్మకును బుత్రుఁడు. సూరనార్యునకుఁ బౌత్రుఁడు. భావనామాత్య[illegible]కు దౌహిత్రుఁడు. [illegible] దమ్ములమలన యెఱ్ఱన యనువారలిరువురు గలరు. ఈయనకును రాఘవపాండవీయకళాపూర్ణోదయములలోని

"సీ. శోభితాపస్తంబసూత్రు, గౌతమగోత్రు, సూరనార్య[illegible]పింగళిసూరనకవి
పౌత్రు, నన్నపపతిభావనదౌహిత్రు, [illegible]మరనామాత్యుని నబ్బమకుఁ బుత్రు
ననుజన్ము లైనట్టియమలనార్యుల[illegible] భక్తి సేయంగ నలరువాని,
సత్కావ్యరచనావిశారదుం డగువాని, సూరనామాత్యు[illegible]"

* * * *
ఆ. ౧. ప. 9.

అనుపద్యమునందలి పాదములను ప్రభావతీప్రద్యుమ్నములోని

"క. గౌతమగోత్రునకును బ్ర, ఖ్యాతాపస్త[illegible]సూత్ర[illegible]శాఖా
దీక్షి[illegible]పుత్రునకును లో, కాతిగ[illegible]రామయామాత్యునకున్."

ఈపద్యమునను స్ప[illegible]

ఈవంశమువారికిఁ బింగళి యను గ్రామము[illegible]కారణమునఁ బింగళివారని పేరు వచ్చినట్లు ప్రభావతీప్రద్యుమ్నములో,

"మంతనముల్ [illegible] వాల్గయి [illegible] సగుఁ ద[illegible]
[illegible] వంశము [illegible] బూర్వపుసిద్ధప్రఖ్యాతి [illegible]

మరుదో పింగళినామ మంత్రి శేఖర శ్రీ [illegible]
స్థిరతం గోకనమంత్రివంశజలమం జెన్నొందు [illegible] మన."

అనుపద్యములవలనం దెలియవచ్చెడు. పింగళి యను గ్రామము కృష్ణామండలములో నున్నదని కవిచరిత్రమునందు వ్రాయబడియున్నది. ఈకవితండ్రి యమరనార్యుడు రామేశ్వరగురువంశమున [illegible] శిష్యుడై యుండెనని ప్రభావతీప్రద్యుమ్నములోని

"క. శ్రీరుద్రాజేంద్రగురు, స్వామిస్థిరవంశకలశజలనిధిసోమ
తోషమారాధ్యకృపాల, ధ్యాముల [illegible] చార్యు [illegible]."

అనుపద్యమువలన నేర్పడెడును.

ఈకవి జీవించియుండిన కాలము [illegible], [illegible] వీరేశలింగము పంతులుగారు కవిచరిత్రమునందు సరియైన గ్రంథముగ జెప్పించి క్రీస్తుశకము 1560 సంవత్సరమునకు ప్రాంతమున నుండినవాడని నిర్ధారణము చేసిరి. శ్రీకృష్ణదేవరాయలు 1530 వ సంవత్సరమువరకే [illegible] సత్యాస్థానమున [illegible] సమయముల [illegible] వాని [illegible] నవకాశము [illegible] వివరిత్రమునందే సిద్ధాంతము [illegible] యుండెను. దీనికి [illegible] నాకల్పము [illegible] శ్రీకృష్ణరాయల కాల [illegible] సామాన్యముగను నూహింపవచ్చును. [illegible] తత్ప్రతి యత్యంతాదరణీయ మని [illegible] శ్రీకృష్ణదేవరాయల [illegible] పిగ్గావుల లకెల్ల [illegible]. శ్రీకృష్ణదేవరాయలకాలమున నీకవి [illegible] ముగ నుండియుండునేని యాకవికిటి [illegible] కృష్ణరాయలకును దనకావ్యములనంకితము [illegible] కవితాందరి [illegible] శ్రీకృష్ణదేవరాయ [illegible] యుపేక్షించుట యీకవికిని, సరసనిరుపమకవనక [illegible] వినిచి సిద్ధాంతము [illegible] కొప్పుకొంటిమేని [illegible] బోవునుగునే? కావున [illegible] రాజు [illegible] కాలికులుగా నుండియుండెనని నిరాక్షేపముగ [illegible] యుండెను.

ఈకవి [illegible] చిన్నచిన్నకృతులు [illegible] గరుడపురాణము, రాఘవపాండవీయము, కళాపూర్ణోదయము [illegible] రచియించి

పిదప ప్రభావతీప్రద్యు[illegible] [illegible] ప్రభావతీప్రద్యుమ్న
ములోని యీ క్రిందిపద్యమును వ్రాయుచున్నాను.

"మ. జనులెన్ మెచ్చగ [illegible] రచించితివి [illegible]
[illegible]
[illegible]
[illegible]"

[illegible]

రాఘవపాండవీయమందు

"శా. రెండర్థంబులపద్య మొక్కటియె తా నిర్మింపఁగ శక్యంబు గా
కుండుం దద్గతిఁ గావ్య మెల్ల నగునే నోహో యనం జేయఁగా
పాండిత్యంబున నందునుం దెనుఁగుకబ్బం బద్భుతం బండ్రు ద
త్తుం జెప్పెం దిల రామభారతకథల్ జోడింపఁగా పాకృతిన్." ఆ. ౧ ప. 10.

అని చెప్పినరీతి నీకావ్యమే వినువారికి రామాయణభారతకథార్థంబుల రెంటినివివరించినట్లు శ్లేషసంయోజనం బొనర్పు నెంతయు చమత్కారం బని కవులకందఱకు ననుభవగోచరంబకదా. అలంకారములలో నెల్ల నుపమోత్ప్రేక్షాదులు రసపుష్టి నించి శ్రోతృచిత్తముల కానంద మొడఁగూర్పఁగాని శ్లేషాలంకార మట్టిది గాదని కొందఱు తలంతురు. అయ్యభి ప్రాయము ప్రకృతవర్ణనా ప్రసంగమున నప్రకృతార్థమున కనేకార్థకశబ్దప్రయోగమునం బరిపూర్ణస్థితిఁ గలిగించు శ్లేషవిషయమునఁ దోఁచినం దోఁపవచ్చునేమో గాని సభంగశబ్దశ్లేషబహుళంబైన రాఘవపాండవీయమునం దట్టియభిప్రాయ మెవ్వరికిం గలుగఁ జాలదని తలంచెదను. అతివిస్తృతంబులైన రామాయణభారతకథార్థంబులు వివరించునెడ ననేకార్థకశబ్దప్రయోగము శ్లేషప్రధానము గానికావ్యములందుంబోలె నత్యంతవిరళంబు గాఁగఁ గేవలపదవిభాగమాత్రమున శబ్దభేదం బేర్పడ ననంతన విశిష్టైకార్థప్రతిపాదకంబుగాఁ గావ్యమెల్ల రచియించుటం జూచి నీమహాకవికిఁ గలయుభయభాషాపాండిత్యసామర్థ్యంబు లవాఙ్మనసగోచరంబు లని యెవ్వరికేని నొప్పుకొనక తప్పదు.

మఱియుఁ దాను గథాద్వయసంఘటనంబు సేయునెడ నేర్పఱుచుకొన్ననియమముల వివరించుచు గ్రంథాదియందు

"సీ. ఆంధ్రభాషాసంస్కృతాదిభాషాశ్లేష యొక్కొక్కచోట, నొక్కొక్కచోట
నుచితశబ్దశ్లేష, యొక్కొక్కచోట వర్ణశ్లేష, యొక్కొక్కతఱి ముఖ్య
గౌణవృత్తిశ్లేషఘటన, యొక్కొక్కతఱి సమాసంబు వేఱె యగుచు నునికి,
శబ్దాన్వయవిభేదసంగతి యొక్కొక్కతఱి నివి యొక్కొక్కతఱిని రంజి
తే. మూఁడుగూడుట మొదలగు ముఖ్యలుగ, నాకుఁ దోఁచినగతిఁ జమత్కారకలన
రామభారతకథలు పర్యాయసృష్టిఁ, జూచు సుమతుల కేర్పడఁ జూచరింతు."
ఆ. ౧. ప. 17.

అని కొన్నికల్పనలేర్పఱిచికొనియును నందు ముఖ్యముగాఁ బ్రథమతృతీయ

ములనే యుపయోగించుచున్నవి గావున గ్రంథకర్తవచనానీతాత్పర్యతా వేశభాసురంబై సహృదయహృదయంగమంబై యున్నవి. ప్రాయిక ముగా గ్రంథమెల్ల సంస్కృతశబ్దాఢ్యము, సంధంగాంధ్రశబ్దమయము, సంధంగోభయభాషాశబ్దమిశ్రితంబై యీ గ్రంథంబుఁ జేసె యర్థవిదు లగు చదువరు లాయాచోటులఁ జెప్పి నిలిపి యుండ దత్తత్పదవిశేషత్వం బునుఁ దత్తత్ప్రతిపాదనకావ్యమహత్పోత్తె నీకావ్యము బోధించుచుండును. కావుననే కవి గ్రంథాదియం దీక్రిందివిధంబుఁ జెప్పెను.

“క. ఒకకథ వినియెడుతఱి వే, ఱొకకథపై దృష్టి యిడిన నొకయర్థముఁ దోఁ
పకపోవుఁ గాన నేకా, గ్రకావ్యమె యిటు వినంగఁ దగు నొకటొకటిన్.”

ఆ. ౧. ప. 18.

అర్థసమన్వయ మరసి యవివేకింబు లవిభాగంబు సేయుచుఁ జదివిన నా యాయర్థము సుబోధమై యుండుఁ గాని కొన్నిశ్లేషగ్రంథములఁ జదువునపుడు వెట్టపట్టుల నానార్థకనిఘంటువుల నన్వేషింప నవసరము తఱచుగా నుండదు. ఒక్కసారి చదివిన రామాయణార్థంబును పెక్కుసారులు చదివిన భారతార్థంబును గ్రహింపనేరఁ జదువరులు కావ్యకృతికల్పనంబున వ్యాపారగౌరవంబు గలిగిన నొక్కకావ్యమే యుభయార్థప్రతిపాదకం బగుటంజేసి ప్రయోక్తకు వైయాకరణసమ్మతం బగునయుచ్చారణలాఘవంబును దీని జదువరిచ్చినవిశేషంబును సహృదయవేద్యంబై యుండెను. “శ్వేతో ధావతి” ఇత్యాదికావ్యములయందు శ్రోతలకర్థప్రతిపన్నంబున వ్యుత్పత్తికల్పనాగౌరవ ముండినను బ్రయోక్తలకు సర్వము చ్చారణలాఘవంబు గల దను వైయాకరణసిద్ధాంతము విస్పష్టంబ కదా.

ఇట్లు గల్పించినశ్లేషభేదములకుఁ గొన్ని యుదాహరణముల నిర్వచనముగ నీక్రిందఁ బొందుపఱిచెదను.

“క. వినియున్నందవసైనికు, గాని యేఁగినిరాముకిఁ దగనిఘోరాత్రి గాన
రినవాఁడమీరు దంపత్యుఁడె, నని తనుఁ దెలుపుచును వారి కప్పనసేసెన్.”

ఆ. ౧. ప. 28.

ఇందు రామాయణార్థమున, వని + అతనికి + తనపై + ఇను గాని + ఏఁగి + నియమికిఁ + తగన్ గాని యను, భారతార్థమున వినియుత నిందన + పై + ఇనకొరా + ఏ + కిని నమికిఁ + తగనియనియు నన్వయించునట్లు సంస్కృతాంధ్రపదములను విభాగసామ్యముగా

మేళనము గలుగునట్లు పదసంయోజనము పరికరముగాఁ గూర్పఁబడుటం జేసి యిచ్చట సంస్కృతాంధ్రభాషాద్వయసభంగశ్లేష చెప్పఁబడియె.

"క. ఏనుం గనికర మరయక, ప్రాణిలిఁగా [illegible] బోన [illegible] యేయుక్
గానమె కోలనియమగతి, తో నావేఁట ము[illegible] [illegible] గదన్."

అ. ౧. ప. 24.

ఇందుఁ బూర్వార్థమున రామాయణార్థమున ఏనుంగు + అని + కరము + అరయుక యనియు, భారతార్థమున ఏనుక్ + కనికరము + అరయుకయనియు నాంధ్రశబ్దములను సభంగశ్లేషకల్పన చేయఁబడియె. ఉత్తరార్థమున భాషాద్వయసభంగశ్లేష [illegible]ము.

"శా. అక్షుద్రప్రథమానదిక్కరసంప్రాప్తిం బ్రకాశించునా
కుక్షిద్వంద్వవతంసుఁ గన్గొని మహాగోదావరీతీరస
ద్రక్షోపాయపథంబు నేఁడు దొరకెన్ [illegible]
క్షేత్రం బద్వనభూమిదేవతలు సంప్రీతిం గనెన్ మాఁక [illegible]." అ. 3. ప. 65.

ఇందు రామాయణార్థమున మహా + గోదావరీ + తీర + సత్ + రక్షా + ఉపాయపథం బనియు, భారతార్థమున మహత్ + అగః + దావ + రీతి + రసత్ + రక్షః + అపాయపథమును. (అనఁగా గొప్పయపరాధముగలవారిని దావానలమురీతిని దైన్యము [illegible] వారగు రాక్షసులనాశమార్గము.) అనియుఁ బదచ్ఛేద [illegible] ము గలుగునట్లు సంస్కృత[illegible]సభంగశబ్దశ్లేషకల్పన చేయఁబడియె.

"క. [illegible] నిట్టు[illegible] గొం, చక [illegible] రక్ష్రీ
డకు [illegible] మార్[illegible]టదో, రమ [illegible] రావ[illegible]కిల్."

అ. ౩. ప. 81.

ఇందు రామాయణార్థమున [illegible] అనియు, భారతార్థమున మీమాయనము=మీమాయవస్తు [illegible] మానము అనుదర్థకమగు నాంధ్రశబ్దముఁ బ్రయోగించుటం [illegible] యాంధ్రభాషార్థశ్లేష కల్పింపఁబడియె.

"క. ఘనవిక్రమోజ్జృంభణమున, [illegible] శ్రీ
దన [illegible] పటజనల్."

అ. ౩. ప. 25.

ఇందు రామాయణార్థమున విగ్రహాజృంభణము యుద్ధాతిశయమనియు, వాహిని సేన యనియు, భారతార్థమున విగ్రహాజృంభణము ఒడలు విఱుచుకొనుట యనియు, వాహిని నది యనియు ననేకార్థకసంస్కృతశబ్దములఁ బ్రయోగించుటం జేసి సంస్కృతభాషాశ్లేష నిరూపింపఁబడియె.

"క. విను వైశ్య- కేల విక్రమము, [illegible]
దనయుఁడు పకీర్తిఁ గులవ, ర్తనఁ బ్రజలను లక్ష్మిఁ బ్రోచు ప్రభున కది తగున్."
అ. ౪. ప. 106.

ఇందు రామాయణార్థమున జనసత్పుత్రకమతిచే, విదేహాత్మజ=సీతాదేవిని, విడువుము. అన్వయము, తనయుఁ డతకీర్తిని, కులవర్తనను, ప్రజలను, లక్ష్మిని ప్రోచు ప్రభునకు, ఇవి పరిదారనిరోధనిరాసము తగును అని యన్వయించి, భారతార్థమందు ఓ ధృతరాష్ట్రా, నీవు జనసమ్మతుఁడవు. దేహజనవాయకున్=దేహమందుఁ బుట్టినరోగమైన, తనయున్=కుమారుని, ఉత్కీర్తిన్=ప్రసిద్ధమైన దుష్కీర్తిగలవానిని, విడువుము=త్యజింపుము. కులవర్తనను, ప్రజలను, లక్ష్మిని బ్రోచు ప్రభునకు, ఇది కులదేశరాజ్యరక్షణార్థము త్యజించుట తగు నని యున్వయించుచోట దేహజనవాయకుమార [illegible] దుర్యోధనుని [illegible] నామయముగాని వాని నామయుం బనిచెప్పుట పొసఁగదు గావున నాత్రయదూషణశ్రవణాపాదనాగుణితము దుర్యోధనునం దామయసదృశత్వ మారోపితింబై దేహజననామయసదృశుఁ డగువాని నని యర్థముఁ గల్పించవలసె గావున యిది రామాయణార్థమునకే రోగపర్యాయముగాఁ గల్పించుచు [illegible] ము నొప్పియుంకుటం జేసి యిక్కడ [illegible] బరిహార్య.

సాదృశ్యసంబంధనంబుగ శౌర్యాతిశయసమర్థముగ సింహాసమానుఁడు ఇత్యాదిస్థలముల యందు గౌణవృత్తిచే దత్సదృశత్వ మారోపింపఁబడు నని [illegible] యు గదా.

"సీ. దివి మొదలుగా [illegible] భూరి శౌర్యార్థ మానతిబుగిఁ [illegible]
మించి లోకము [illegible] సాహసనముఁ గన్నయట్టి తాత్మ,
జీవనదోషాది [illegible] దగుమహాత్మ,
నళిలవేదాదుల [illegible] చెంపుమి అవమానభావు,

VI తే. సమరనిమ్నగానిర్ఘరసేకముల నెలయు, జడలతేఁ గెంపు వీఁ జతఁ గడు మెఱయఁగ
మేకములతోడ విభూతికని ధవళనవు, నొండెడి శకంధర్వ తొప్పనొప్పువాని.”

అ. 3. ప. ౬౪.

ఇందు రామాయణార్థమున నగసత్త్వముగా నన్వయించునప్పుడు దివి మోఁచియున్న యద్రి=అభ్రంకషమగు వింధ్యపర్వతము ననియు, భారతార్థమున శివపరముగా నన్వయించునప్పుడు స్వర్గలోకమును వహించిన మేరుపర్వతమునియు శబ్దశ్లేషగాని యర్థశ్లేషగాని పదాన్వయభేదము గాని లేకయే యర్థాన్వయము భిన్నభిన్నముగాఁ గలుగునట్లు కల్పించుటం జేసి యిచ్చట నర్థాన్వయభేదకల్పనంబు సూచింపఁబడినది. ఇదియు ముఖ్యగౌణవృత్తిశ్లేష కుదాహరణ మగునని తలంచి నేఁడు ఈ ద్వ్యర్థభేదమునే కవి చమత్కారార్థముగాఁ బ్రకారాంతరముగా గణించెనని యుండఁదగి యుండెడు. కవి కల్పించిన యితరభేదకల్పనలతో దేనితోనైనం గలియని యర్థాన్వయభేదకల్పన కుదాహరణము వ్యాఖ్యాతమని యూహించుచున్నాఁడను. విద్వాంసులు విమర్శించి గుణదోషముల సరితత్త్వము నిర్ణయింతురని సవినయముగ వేఁడుచున్నాఁడను.

VII “సీ. పృథలెల్లఁ దీఱ దేవరమహామహిమ విలోకింపఁ గంటిని నస్తోకగుణాతఁ
బరఁగ భూమిజనాధిపతనయాయుతలంకనున్నవి శారీరసిద్ధినుండి యయ్య
వెసనన మెండవులాలసమానగురుబలయుత్పన్నుఁడుదంబ లగుటఁ జనని
తాంతాకులీభవత్ప్రాణవాయువుతో నసరెడుసేను నివ్వెఱఁ జెప్పఁ
ఆ. బాల్యతెంచితి నని ప్రత్యక్షిజానస, వర్ణమున నతనిమీఁద యుడుగఁబడఁ
దానెఱింగినట్లంది నానార్థవృత్తాళి, ధానకథ లొంగ్రతడమ్ము డిపె.”

అ. 8. ప. 88.

ఇందు రామాయణార్థమున దేవరమహామహిమ, పృథలెల్లఁ దీఱ, అస్తోకగుణాతఁ బరఁగు భూమిజన్, విలోకింపఁ గంటిని యు, భారతార్థమున పృథలెల్లఁ దీఱ, దేవరమహామహిమ, విలోకింపఁ గంటిని, అస్తోకగుణాతఁ బరఁగు భూమిజనాధిపతనయా యనినట్టి భాగముల కర్థభేదము లేకున్నను శబ్దాన్వయభేదపూర్వకముగాఁ గర్తృకరణహేత్వాదిభేదకల్పనచే నర్థద్వయము బొసఁగించుటం జేసి యిచ్చట శబ్దాన్వయభేదసంగతి చెప్పఁబడియె. ఈపద్యమందే చతుర్థపాదమున నీరచన యింకను గలదు.

కవి తాను కల్పించిననియమమునకు నొక్కొక్కటిగాఁ గొంత మూఁడుభేదకల్పనలనుం జేసియు బలుసంగ్రహకథాసంఘటనమును గావించియున్నాఁడు. వానికిం గొన్ని యుదాహరణములఁ జూపుచున్నాఁడను.

"ఆ. వెలయు నఖిలభువనములలో నవారి, నగరిపురము తనర్చినాఁ దనర్చి VIII
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబల నయోధ్యనా, రాజిల్లు నగరరాజధాని."

ఆ. ౧. ప. 1.

ఇందుఁ బూర్వార్ధమునందు రామాయణార్థమున అవారి + నగ రిపు + రము + తన్లినాఁ డనియు, భారతార్థమున వారణా + పుర ముతల్లినాఁ డనియు నన్వయించుచో (సంస్కృతాంధ్ర)భాషావిశేషప్రభేదమును, నుత్తరార్ధమునందు రామాయణార్థమున రాజ్యలక్ష్మి + మిగులఁ + ప్రబలఁ + అయోధ్యనాఁ డనియు, భారతార్థమున రాజ్యలక్ష్మి + అయోధ్యనాఁ + మిగులఁ + ప్రబలఁ అనియు నన్వయించుచో శబ్దాన్వయభేదసంగతియుఁ గూర్పుటం జేసి రెంటికిఁ గూడిక చెప్పఁ బడెను.

"సీ. పుడమిఱేఁ డేరీతిఁ గడఁగి డెందము మృగవ్యాపారకేళిన మక్కిలిపెంపఁ,
కానలోఁ దారుమృగంబులఁ బైకొనఁ గైకొని యుండుమా క్రేవ నెట్లొకోఁ,
దనరుచొక్కపురాణమునిదంపతులు తమకంబులు దేర నెమ్మిఁ బెంచి
వెలసినతత్ప్రియాతనయుం డవారితకాయుఁడై పూని కలశమునంబు
తే. మగ్నముగఁ జేయుచప్పుడు భుగ్నవృత్తదంష్ట్రుఁడను ననుచు శబ్దభేదివిశిఖ మేసి
శ్రేష్ఠ నేసె సాఘునిలసద్ధృష్టిమియుత, ముంగల నిలువరింగఁ గలుగఁ జేసి."

ఆ. ౧. ప. 20.

ఇందు మృగవ్యాపారకేళిన ననుచోట రామాయణార్థమున మృగవ్య + అపారకేళిన ననియు, భారతార్థమున మృగ + వ్యాపార + కేళిన ననియు సంస్కృతపదభంగశబ్దశ్లేషయుఁ, దనరుచొక్కపురాణమునిదంపతు లనునెడ రామాయణార్థమున తనరుచు + ఒక్క + పురాణమునిదంపతు లనియు, భారతార్థమున తనరు + చొక్కపు + రాణఁ + మునిదంపతు లనియుఁ, దమకంబులు దేర ననునెడ రామాయణార్థమున తమకు + అంబులు + తేర ననియు భారతార్థమున తమకంబులు + తేర ననియుఁ, బూనికలశమునంబుమగ్నముగఁ జేయుచప్పు డనునెడ రామాయణార్థమున పూని + కలశము + అంబుమగ్నముగఁ + చేయు + చప్పు డనియు, భారతార్థమున పూని + కల + శమునంబు + మగ్నముగఁ + చేయుచు +

అప్పుడనియు నన్వయించుచో సంస్కృతాంధ్రభాషాద్వయశబ్దశ్లేషయు, సారంగము నిల్చేసి యనునెడ రామాయణార్థమున నిజపరత్వము భారతార్థమున నిల్చెసపరత్వముం గల్పించుటంజేసి సంస్కృతభాషాశబ్దశ్లేషయుం గూర్చుటంజేసి మూఁటికిఁ గూడిక యిక్కడఁ జెప్పఁబడియె. ఇట్టివానికి గ్రంథమంతయు నుదాహరణమే కావున విశేషించి వివరింపఁ బని లేదని తలఁచుచున్నాఁడను.

ఇమ్మహాకావ్యమున శ్లేషనిబంధనము సేయునెడఁ గొన్ని వ్యాకరణ విషయములు విచారణీయములైనట్లు చూపట్టుటం జేసి వానింగూర్చి కొంత చర్చించెద.

"క. వినియతనిందనపై నిను, గొని యోఁగినియమికిఁ దగఁ ఘోరాత్రి యొన
ర్చినవాఁడ మీఁద దండ్యుఁడె, నని తనుఁ దెలుపుమను వారికర్పణ చేసెన్."

ఆ. ౧. ప. 28.

ఇందు ద్వితీయపాదమందు రామాయణార్థమున పగి - నియమికిన్ అని యన్వయించుచో నసమాసగమనక్రియావాచకంబయిన "పగి" యనునది సానునాసికానుస్వారములేనిరూపము, భారతార్థమున పన్ + కిని యనునిది అని యన్వయించుచో సంధిని "పన్" అను పదముం బలిప్రత్యయమున కర్థానుస్వారాదేశంబును దస్సరిమగుపరుషవర్ణమునకు సరళాదేశంబును రాఁగా సార్థానుస్వారరూపంబును గలుగుటవలన నిరెంటను నిక్కడఁ గల్పించుట వ్యాకరణవిరుద్ధమనియుఁ గల్పింపకున్న నర్థమన్వయింపదనియుఁ దలఁపవచ్చుఁగాని "శ్లేషేసఖండసిర్బిందోర్వ్యత్యాసేనం చిత్రే చిన్త్యతే" ప్రసుమనధ్వని కావ్యవచనమున శ్లేషయందిట్టివానికి దోషము సర్వసమ్మతంబని నిశ్చితమైయుండుటంజేసి వ్యాకరణవిరోధంబు గలుగదు. దానఁ బైఁ జెప్పినరీతి నర్థాన్వయమునకసందర్భముం గలుగదు. ఇట్లే,

"మ. స్వనిదేశోన్నతి నంతట న్నిటను సూచుక శక్తిం జతుర్దిక్పతిశ్రేం
ప్రనికాయంబును గెల్చి తిమ్ములసమానప్రాప్తవిత్తార్పణం
బునఁ దన్వన్వహతైవ బ్రాహ్మణులతోఁ బూర్ణాధ్వరారంభ
యుతుఁడై పృథివీశుఁ డొప్పెసగుయూధాపూర్వసత్కీర్తితోన్."

౨. 3. ప. 1౬.

అనుపద్యమున "ఒప్పెసగుయూధాపూర్వసత్కీర్తితోన్" అనునెడ రామాయణార్థమున "ఒప్పెసఁగున్" అనుచో సకారోత్తరస్థానున ప్రవిశిష్టరూ

పంబున, భారతార్థమున "[illegible] + నగరాలయ [illegible] ప్రాప్యవత్తి [illegible]" [illegible] నిముగాం గురాల్ప్యవెదు సమాధానము కల్పించుచున్నారు.

"సీ. ధృతిఁ గులశైల ద్రవ్య [illegible] పగిది భాసిల్లు [illegible] యుంచి
యలరారు [illegible] యచల సౌధాగ్ర [illegible]
ద్రవిడ [illegible] సాల్వ [illegible] నృపులు గొలువఁ
[illegible] పాంచాల [illegible]

తే. గీ. [illegible] నరిమూర్ధరత్నకోటి [illegible],
జగతిఁ గోసలకేకయమగధ [illegible], యలవరించిన యూప్యలలో మెలఁగఁ జేసె"

అ. ౧. ప. 7.

[illegible]

ఇందు [illegible] గీతి [illegible] పాదమునందు రామాయణార్థమున కోసలకేకయమగధములను + వరించి + నగరాలలో + మెలఁగఁ + చేసె ననియు, భారతార్థమున కోసలకేకయమగధ [illegible] + [illegible] యూప్యలలో + మెలఁగ + చేసె ననియు నర్థమగుచున్నది [illegible] "మగధులఁ" అనుపదముండవలె [illegible] గాని [illegible] రామాయణార్థమందు సమాసమునందు కాని కవి [illegible] "మగధులనదయు" ననియు [illegible] ప్రహింతు మేని [illegible] విరోధము తప్పక కలుగునని [illegible] గాని యిక్కడ [illegible] "మగధ [illegible]" యూప్యలలో మెలఁగఁ జేసె ననుపాఠమే [illegible] మార్పఁబడునేని వ్యాకరణవిరోధము గలుగదు. [illegible] భారతార్థమందు కోసలకేకయమగధులు + అ, అని [illegible] మగధ [illegible] కోసలకేకయమగధులు [illegible] + [illegible] + యూప్యలలో + మెలఁగ + చేసెఁ [illegible]. ఇట్లు [illegible] వ్యాకరణవిరోధ మేమియుం గానఁగదు. [illegible]

మయినయకారాన్వయమను ప్రసిద్ధము. ఆంధ్రభారతమునం దకారమున కీయర్థము నిరూపించి కళాపూర్ణోదయమున [illegible] ఇమ్ముగ న్యప ధర్మములు నీవ యెఱుంగుదు" అని యుదాహరింపంబడి యుండెను.

"శా. కేయూరం బెప్పుడి దేమి మానివగ సద్వ్యాప్తిచే నేమిటం
జేయంగ రాదు పితృమాతృము సుతశ్రీఁ దక్షుఁ దత్ప్రాప్తికిన్
ధీయుక్తిం గదు నొంటు తోన నిజదేవిన్ వేఁడెదన్ దేవర
న్యాయం బొప్పుసుటెంపు నాకురుబలం బవ్యాప్తికిన్ వస్త్రమున్."

ఆ. ౧. ప. 47.

ఇందుఁ జతుర్థపాదాదియందు నాగరాజు శాస్త్రమున వేఁడెదన్ + దేవరన్ + న్యాయంబు అని యన్వయించుచో "[illegible]" యని ద్వినకారరూపంబును, భారతార్థమున "దేవరన్యాయం" [illegible] ఏకనకారరూపంబును గలుగుటం జేసి తంత్రసమాహృతరూపమును రెండర్థములకుం గాఁ బ్రయోగించు నెడ నన్యతరార్థము నవ్యాకరణవిరోధం బగు నని యూహింపవచ్చుం గాని, ద్వినకారరూపమునే సాధుపాఠముగా నంగీకరించి భారతార్థమును బోధించు నేకనకారరూపమునందు "అనచిచ" యను పాణినీయసూత్రముచే నకారద్విత్వముఁ గల్పింపఁబడుటచే వ్యాకరణ విరోధంబు గలుగదు. ఇట్లే,

"తే. వెలుఁగుల నచ్యుతసఖ్యాతి నగ్రహారము, లప్ప్రదీప్తి నిట్టులను నిప్ప్రభా
మెంగుఁ జెట్టనికోటగా నెసఁగుమంగడ, చేరు వస్త్ర నవాశరా జితనిరూఢి."

ఆ. ౨. ప. 104.

ఇందు ద్వితీయపాదమందు రామాయణార్థమున నిప్రభావము విప్రత్వమనుచో నేకపకారరూపంబును భారతార్థమున ఇం + ప్రభావ మని యన్వయించుచో సంధివశమున "ఇప్ప్రభావ" మని ద్విపకారరూపముం గూర్చునెడను దాని ననుసరించి పాదాదియందుం బ్రాసయతి నిమిత్తమై "అతులప్ప్రదీప్తి" యనుచోటను ముందుఁ జెప్పినట్లు "అనచిచ" యనుసూత్రముచేఁ బకారద్విత్వముం గల్పించి ద్విపకారరూపమునే యుభయార్థములయందును సాధుపాఠముగా గ్రహింపవలయును. ఇట్టి చోట్లనెల్ల నిట్లే సమాధానము కల్పనీయమై యుండెను.

"చ. చనియెం బ్రశాంతమై యనలసంగరహేతివిహారవృత్తిచే
గన నాపవింటి మిట్టియు తిగక్ష్మ యమీదయు రాజమాన[illegible]

సనుఁ గొనివచ్చెఁ దా నవరజస్స్ఫురణాఢ్యునిఁ జేసి క్రమ్మఱన్
మనుపృథగాఢభాగ్యమహిమస్థితి యిట్టిదివో విచిత్రముల్." అ. ౨. ప. 72.

ఇందుఁ దృతీయపాదమందు రామాయణార్థమున "నవ + రజః + స్ఫురణాఢ్యునిఁ" అనుచో ద్విసకారకరూపంబును, భారతార్థమున "అవ రజ + స్ఫురణాఢ్యునిఁ" అనుచో నేకసకారకరూపంబునుం గలుగుటం జేసి యుభయార్థబోధకతంత్రపాఠమున వ్యాకరణవిరోధంబు గలుగు నని యూహింపవచ్చుఁగాని, రామాయణార్థమందుఁ గన్పట్టుఁ గలరజశ్శబ్దాంత సకారమునకు "ఖర్పరే శరి వా విసర్గలోపో వక్తవ్యః" యను కాత్యాయనవార్తికవిహితం బైన వైకల్పికవిసర్గలోపముఁ గల్పించి యేకసకారరూపమే యుభయార్థములందు సామాన్యముగా గ్రహింపఁబడునేని వ్యాకరణవిరోధంబు సి[illegible].

"క. అనిలజుఁ డధికతమస్థితి, నానావిధతరు రామాగులు ముదుపుటకు నయ్యం
బునఁ దత్సతిభామణిఁ, గొని చన గనియుచుఁ దగ్గురుసుధీమూర్తిన్."
అ. ౨. ప. 21.

ఇం "దధికతమస్స్థితి" యనుచోట భారతార్థమునం దైనఁ జెప్పినరీతిని వైకల్పికసకారలోపముఁ గల్పించి యర్థద్వయమున నేకసకారపాఠమే గ్రహింపఁదగును. ఇట్టిచోట్లనెల్ల నిట్లే సమాధానము కర్తవ్యము.

ఈకవివరేణ్యుఁ డుభయకవిమిత్త్రనిరీతిం గవిత్వమర్మ మెల్ల లెస్స యెఱింగినవాఁడు గావునఁ గథాద్వయంబుఁ గూర్చునెడ సందర్భానుసారమునఁ దగినపదములఁ గూర్చుచు నాయాపదములు విభజింపఁ గొన్నిచోట్ల యతిస్థానమున వర్ణములకర్థభేదమున మార్పు గలుగునేనియు యతిభంగము పొసంగని తెఱంగున రెండువిధములఁ జెల్లఁదగినయతులఁ గల్పించి చమత్కరించియున్నాఁడు. చూడుఁడు.

"వనమయూరము. పారనిజచాపగుణశబ్దసహసుప్ర
జ్యారసికశూరతరసాత్యకిరణాగ్ర
క్రూరతరశాత్రవతతిరూప్యగిమనుం జే
రి యవికారధృతిసింధుపుఁడు మాచెన్." అ. ౪. ప. 157.

ఇందు రెండవపాదమున "శూరతరసాత్యకిరణాగ్ర" యనుచో రామాయణార్థమున శూర + తరస + అతి + అకిరణ + అగ్ర, యను పదవిభాగంబున "తరసాత్యకిరణాగ్ర" యనునెడ సకారోత్తరాకారము

నకు స్వరయతియు, భారతార్థమున శూరతర + సాత్యకి + రణాగ్ర యనుపదచ్ఛేదంబున సాత్యకిశబ్దమందలిసకారమునకు వ్యంజనయతియుఁ జెల్లవలసియుండుటంజేసి తదనుగుణముగాఁ బాదాదియందు "జ్యారసిక" యనుసమాసమందలిజ్యాశబ్దముఁ గూర్చుటవలన స్వరయతికి యకారమును వ్యంజనయతికి జకారమును సరిపడునట్లు కూర్చెను.

"మ. రవిపుత్త్రుం డని కిట్లు వూని ప్రతిగా•ర్జద్వీరసంహా•క్ష్
త్రివిరాజచ్ఛరభీష్మకుంభజయశో•భివ్యాప్తి మీఱఁగా మను
ష్యవిభుం డుబ్బఁగ నంత పాప్రబలదో•షాచారితోఁ బుట్టుగు
న్భువిఁ గూర్చెం బవనాత్మజుండు బలిమి•స్థద్వ్యాసనాభిఖ్యునిన్."

ఆ. ౪. ప. 214.

ఇందు మూఁడవపాదమున రామాయణార్థమందు దోషా + చారి న క్తంచరుఁ డని యన్వయించునెడ దోషాశబ్ద మాకారాంతావ్యయమై వ్యంజనయతికిఁ దగియుండుటయు, భారతార్థమందు ప్రబలదోష + ఆచారి ప్రబలదోషములు గలయాచారముగలవాఁ డనునర్థమున "ఆ" యనునుపసర్గము విఱుఁగుటవలన స్వరయతికిఁ దగియుండుటయుం జూచి తదనుగుణముగాఁ బాదాదియందు "మనుష్యవిభుం" డని ప్రయోగించి యందలి "ష్య" యనుదాని స్వరవ్యంజనయతులకు రెంటికిఁ దగునట్లు గూర్చెను.

"క. చేవ చెదరి భీమాశుగ, దావహతిక్రుతోరుభంగ•తాపజ్జ్వలితుం
డై విఱుగ్వఁ డడఁగ జయమున, వైవస్వతసంతతినృప•వర్యుఁడు విఱిచెన్."

ఆ. ౪. ప. 247.

ఇందు రెండవపాదమందు "భీమాశుగదావహతిక్రుతోరుభంగ + తాపజ్జ్వలితుండై" యనునెడ రామాయణార్థమందు భీమ + ఆశుగ + దావ + హతి + కృత + ఉరు + భంగ + తాప + జ్వలిత + ఐ యని విభజించునెడఁ బాదాదియందలిదావశబ్దమందలి దకారమునకు వ్యంజనయతి చెల్లునట్లుగా యతిస్థానమునందు "తాప" యని విఱుఁగునట్లును, భారతార్థమందు భీమ + ఆశు + గదా + అవహతి + కృత + ఊరు భంగతా + ఆపత్ + జ్వలితుండై యని విభజించునెడఁ బాదాదియందు "అవహతి" యని విఱుఁగుటచేఁ దదనుగుణముగా స్వరయతి చెల్లునట్లు

యతిస్థానమందును భంగితా + ఆపత్ అని విఱుఁగునట్లును గూర్చి చమత్కారముఁ గావించెను.

"చ. విను పలుమాట లేల యల వేలుపుమూఁకలలోన నేనియుఁ
వెనుకకు వీఁగఁ బోలఁ గొల వీరుఁడు నైపెఁగలాఁడె యల్కఁచూ
పినకులుఁ డింతకంత సమ వేక్షితసంగరకేళియై నిరు
ద్ధింపఁ బటుఘోరసాయకవిజృంభణ మన్యుల కోర్వనెట్టగున్." అ.ర.ప.89.

ఇందు మూఁడవపాదమున రామాయణార్థమందు అల్కఁచూపు + ఇనకులుఁడు, అనియు, భారతార్థమందు అల్క + చూపి + నకులుఁడు, అనియు విభజించుచోఁ బాదాదియందలి "చూ, పినకులుఁ" డనునెడ నినకులుఁ డని విఱుచునపుడు స్వరయతియు, చూపి + నకులుఁ డనుచో వ్యంజనయతియుఁ జెల్లవలయుఁ గావున వానికిఁ దగినట్లు విశ్రమస్థానంబున "సమ + వేక్షితసంగరకేళిదై" యనుసమాసమందలిసమవేక్షితశబ్దగతమైన "వే" యనుదానిం బ్రాదియతిగా స్వరవ్యంజనయతులకు రెంటికి ననుకూలించునట్లు గూర్చెను. ఇట్టిచిత్రంబు లెన్నియేనియు నీకవికవితాధోరణిం గన్పట్టుచుండెడు.

ఈకవి నర్వ్యం డధికనియమముతోఁ గథాద్వయముఁ గూర్చునెడను జదువువారికిఁ జిత్తానందము గూరునట్లు భాషాజాతీయము లగువాడుకపదములం గూడ నక్కడక్కడ సందర్భానుగుణముగాఁ బ్రయోగించెను.

"తే. అప్పుడు మనుజేంద్రముఖ్యు లాహరి నుతించి
రనఘ నీదుమహత్త్వ మేమని పొగడఁగ
వచ్చునారాయణమహాస్త్రవైభవ మిటు
అఫలముగఁ జేసి రిపులఁ గ్రొవ్వడఁచి తనుచు." అ. ర. ప. 212.

ఇందు రామాయణార్థమున నింద్రజిత్తు ప్రయోగించినబ్రహ్మాస్త్రముచే నర్వకపులు మూర్ఛిల్లఁగా హనుమంతుఁడు సంజీవనిం దెచ్చి యెల్లవారిం బ్రదికించి యస్త్రమును వ్యర్థపఱిచె నని యాహనుమంతునిఁ బ్రశంసించునపు డాశ్చర్యసూచకముగా లోకమున సాధారణ మగువాడుక యైయి "నారాయణ" యనుసంబోధన మిందుఁ గూర్చుట చమత్కారకారియై యుండెను.

"తే. ఆరయ నేరి కిట్టిది యాఁడుకొనఁగ
రానియట్టిది శ్రీరామరామ నీకు

క్రూరదుశ్చేష్టితంబు నివారితముగఁ
జేయుకునికి యెవ్వఁడు దానఁ జేటు వొందు.” ఉ. ౪. ప. 104.

ఇందు భారతార్థమున శ్రీకృష్ణుఁడు రాయబారము చేయునపుడు ధృతరాష్ట్రునకు దుర్యోధనుదుశ్చారిత్ర ముగ్గడించి చెప్పునప్పుడు ఖేదాశ్చర్యసూచకముగా లోకసాధారణ మగువాడుక మెయి “శ్రీరామరామ” యనుసంబోధనద్వయముఁ బ్రయోగించుట యత్యంతచమత్కారంబుఁ గావించెడు.

రామాయణభారతకథాసంఘటనంబుసం ప్రసంగమున నగరార్ణవాదిమహాకావ్యలక్షణంబులకుఁ బ్రస్తావ మిం దచ్చటచ్చటఁ గలిగి యరయువిద్వాంసులకు గోచరంబులై యుండెడు.

ఈకవిచంద్రుం డింతనియమముతోఁ గథాద్వయముఁ గూర్చి గ్రంథమును రచియించుచుం గావ్యకన్య కలంకారములుగూర్పఁ శబ్దార్థాలంకారములం గూడ నచ్చటచ్చటఁ బొందుపఱిచి యున్నాఁడు. ఒక్కొక్కచో నొక్కొక్క [illegible]ము మాత్రమే గాక రెండుమూఁడు ప్రసంగవశమునఁ గూడినపుడు సంసృష్టిసంకరప్రకారంబులు నచ్చటచ్చట నూహ్యంబులై యుండెడు. వీనికిం గొన్నియుదాహరణములు దిక్ప్రదర్శనముగఁ జూపుచున్నాఁడను.

“మ. తలఁపం జొప్పడి యొప్పె నప్పుడు తదుద్యద్వైత్రయాత్రాసము
త్కలికారింఖదసంఖ్యసంఖ్యజయవత్కంఖాణరింఖాగ్రపుం
ఖలసంకీర్ణితధరాపరాగపటలాక్రాంతంబు మిన్నే రస
గ్గళశ్రీరక్తశరద్గగనరేఖాలేపపంకాకృతిన్.” ఆ. ౧. ప. ౩.

ఇందొక్కటిరెండువర్ణములకుఁ బలుమాఱావృత్తిఁ గావించుటం జేసి వృత్త్యనుప్రాసాలంకారము.

“రగడ. పొలిచె మధులక్ష్మి సురపొన్నలను బొన్నలను
తెలివిపడి పుష్పాదులతిన్నెలను జిన్నెలను
* * * *
* * * *” ఆ. ౩.

ఇందు ఛేకానుప్రాసాలంకారము.

శబ్దాలంకారములచే రసపుష్టి గలుగ దని నవీనయోగ్యకవుల కంతగ నాదరముదయింపదు గావున శబ్దాలంకారవిచార మింకఁ జాలించి

యర్థాలంకారముల విచారింపరు. సుకవులు శబ్దాలంకారముల నంతగ నాదరింపరని చిత్రమీమాంసలో శ్రీమదప్పయదీక్షితులవారు "శబ్దచిత్రస్య ప్రాయో నీరసత్వా న్నాత్యంతం తదాద్రియంతే కవయో నవా తత్ర విచారణీయ మతీ వోపలభ్యత ఇతి శబ్దచిత్రాంశ మపహాయ అర్థచిత్రమీమాంసా ప్రసన్నవిస్తీర్ణా ప్రస్తూయతే" అని చెప్పియున్నారు గదా.

"క. చెందియుఁ బతికోర్కి వొదల, రెండవసతి యనవరగుణరేఖఁ దనరుచుఁ గాం
గం డెసఁగెడు సుతరత్నముఁ, బాండురమణి శుక్తివోలెఁ బడసె పరీక్షృపఁ."
ఆ. ౧. ప. 72.

ఇందు ముపమాలంకారము స్పష్టము. భారతార్థమున రూపకసంకీర్ణ మగుట విశేషము.

"మ. తలఁపఁగ జొప్పడి యొప్పె నప్పుడు. * * *"

అని ముందు వృత్త్యనుప్రాసోదాహరణముగాఁ జూపఁబడినపద్య మందు సంబంధాతిశయోక్తిసహోత్ప్రేక్షలు ండుట గోచరించుటం జేసి వానికిఁ గ్రమమున నంగాంగిభావలక్షణం బైన సం కరము నిందలి శబ్దాలంకార మగువృత్త్యనుప్రాసమునకును సంసృష్టియు విపశ్చిద్వేదనీయంబులై తోఁచెను.

"చ. తురగఖురాహతక్షితిజధూళిచయస్థగితాంబరంబుతోఁ
బొరయుచుఁ దచ్చమూగజసముత్కర మప్పుడు చూడ నొప్పె ది
క్కరివరయూథమత్సరవిగాఢతఁ జేసి సమస్త మైనయు
ద్ధరఁ దనపైకి నెత్తుకొని తాల్చెడినో యనుచుండఁ జూపరుల్." ఆ. ౧. ప. 10

ఇందు సంబంధాతిశయోక్త్యనుప్రాణితహేతూత్ప్రేక్ష.

"సీ. అచ్చంపుఁ దేఁజిగురాకుఁ జొంపము కెంపు, మేలిచెందిరపుఁ గెంధూళి గాఁగ,
గ్రచ్చనట్టుగ జాదుకొన్న మొగ్గలగుంపు, ప్రకటపాటలబిందుపాళి గాఁగ,
విచ్చినపరువంపువిరులతండము పెంపు, శోభితభూతిరింఛోళి గాఁగ,
నిచ్చలం బైనకోనియవానజడిసొంపు, లాలితదానధారాళి గాఁగ,
తే. కుసుమపరాగముల్ కేళిపాంసువులు గాఁగ,
ధరిమరపక్ష్మలం బైనసరపణులు గాఁగ,
బుడమి నెల్లెడ వాహ్యాళి వెడలుమదను
మదపుఁదేనుఁగువోలె నామని దనర్చె." ఆ. ౨. ప. 6.

ఇందు సావయవరూపకానుప్రాణితవస్త్వాక్షేపితమై సహృదయహృదయంగమంబై తనర్చెడు. మఱియు నీపద్యమున సీసపాదములు నాలిగింటిలో సంయుక్తచకారప్రాసంబును, పాదార్ధావసానంబున నేకరీతిగాఁ బూర్ణానుస్వారపూర్వకముగాఁ బకారోత్తరగ ముకారము నిలుపుటయుఁ, బాదావసానంబున నన్నిఁటిలో నొక్కరీతిగాఁ "గాఁగ" నను పదమే కూర్చుటయు, దానికి ముందు దీర్ఘముమీఁద "ళి" యనుదానిని నిలువుటయు నియతముఁ గావించి శబ్దాలంకారమును గూర్చుటంజేసి వినువారికి వీనులవిందు గొల్పెడు.

"సీ. నానాఁటి కుహ్వాంగునవకంపుఁగళలపెంపునఁ జిన్నిక్రొన్నెలబోద లనఁగ,
నుత్తరోత్తరవృద్ధి నొప్పుతేజోరేఖపసఁ గోమలార్కబింబంబు లనఁగఁ,
గ్రొత్తక్రొత్తగఁ బొదల్కొమరుప్రస్నానులబలుపుక్కిఁ గరికలభంబు లనఁగ,
నంతకంతకు మించువింతమగంటిమియొఱపున సింగంపుఁగొదమ లనఁగ

"తే. వెలసి రిలను ధర్మజభీమవిజయు లనఁగఁ
గ్రాలునృపసుతుల్ దమలోనఁ గవలు గూడి
మనసుమైత్రిచే రామలక్ష్మణచరిత్ర
మవనిభరతశత్రుఘ్నశీలనము మెఱయ." అ. ౨. ప. 8.

ఇందుశ్లేషాలంకారము చమత్కారంబుఁ గూర్చెడు.

"మ. ఇటు మున్నర్వరఁ బర్వుచున్నవిజయోదీర్ణప్రతాపాఢ్యతో
త్కటవార్తల్ రిపుకోటికిం బిడుగులై గర్జిల్లెడుం నీకు నెం
తటివాఁడైన నెదిర్చి ప్రాణములతోఁ దాఁ గ్రమ్మఱన్ లేఁడు ప్ర
స్ఫుట మాధూత యరాతిచేష్టలు భవద్భ్రూభంగపర్యంతముల్." అ. 3. ప. 109

ఇందుఁ జతుర్థపాదమునం గారణప్రసక్తిమాత్రమునం గార్యోత్పత్తిలక్షణంబుగా నొదవుచపలాతిశయోక్త్యలంకారము ప్రతిపాదింపఁబడియె.

"శా. శ్రీతోఁ బుట్టి సుధామధుద్రవములోఁ జెన్నొందుపుష్పంబు శో
భాతారుణ్య మెలర్పఁగా ముదుమ పంపాహేమకూటాశ్రయ
ఖ్యాతబ్రహ్మము ప్రోచుఁ గావుత విరూపాక్షాఖ్యయం బాసుధీ
టితిమ్మప్రభువేంకటాద్రిహృదయాటీకంబు లోకంబులన్." అ. ౧. ప. 1.

ఇందు భంగ్యంతరాశ్రయవచనప్రతిపాదనలక్షణం బైనపర్యాయోక్తాలంకారము నిరూపింపఁబడియె.

"శా. శ్రీచన్ద్రాండలు రెండు నండగొని వానిం జేర్చుచుఁ భక్తిసా
మీచీన్యాముల పెద్దవేంకటనృపోప్తిలన్ననశ్చాతక
వ్యాచిక్రీంసకుఁ గైవసంబయి సదోదంచత్కృపాదృష్టిస
ధ్రీచీనం బగుకృష్ణమేఘము జగత్ప్రీతిం గడుం జేయుతన్." ఆ. ౧. ప. 2.

ఇందు రూపకాలంకారము విస్పష్టము.

"మ. యతి రొంతేఁ దనమూర్తిఁ జేవ్వడినవాఁడై యాత్మజాయాసమా
గత మైనప్పడ మేనుఁ బాయు మని యుల్కన్నన్న శాపించె సం
తతి లేకుండినచోఁ దదాశ మిగులం దాఁ జోవు కెట్లేనియున్
ధృతి మై నోర్వఁగ వచ్చు నామదికిఁ జింతింపంగ నం చెన్నదన్."

ఆ. ౧. ప. 34.

ఇందు రామాయణార్థమున ననుజ్ఞాలంకారము.

"చ. క్షమయుఁ బమోఘవిక్రమము సద్వినయంబు ప్రతాపముఁ సురూ
పము నవికారభావమును బ్రాభవశక్తియు నిత్యదానశీ
లముఁ దగ నొక్కటొక్కటి యలంకృతిఁ జేయఁగఁ జాల్చి శోభిలు
న్విమలత నాకవీటిపుర వేంకటరాయఁ డతిప్రసిద్ధుఁడై." ఆ. ౧. ప. 84.

ఇం దన్యోన్యాలంకారము.

"సీ. కులవర్ధనుం డైనకొడుకుఁ గానని యట్టిలాఘువాప్పదుని యాలయము లయము
నిరులకుఁ దోడ వైనవరసుతుఁ బడయనిఘనకలుషాత్ము జీవనము వనము
పితరులఋణముఁ దీర్పఁదునూనుఁ జెందనిదౌర్భాగ్యశీలుగోత్రమ్ము త్రమ్ము
రహి నిహపరసుఖప్రదుఁ బుత్త్రుఁ గాంచనివరపుణ్యహీనుభవమ్ము వమ్ము
తే. పలుఁబలుకు లేల నిఖిలము ఖిలమునూవె
యాత్మజులు లేనివారి కోయతివరమణి
తరమె యనపత్యవైవర్ణ్య మరయ నతని
యఖిలమును నిట్లు ముఖవర్ణహానిఁ జెంద." ఆ. ౧. ప. 46.

ఇందు వినోక్త్యలంకారము. మఱియు నాలయము, జీవనము, గోత్రమ్ము, భవమ్ము, నిఖిల మనుపదముల మొదటియక్షరముఁ ద్యజించి లయము, వనము, త్రమ్ము, వమ్ము, ఖిల మనియుం గ్రహించుట శబ్దచిత్రము, వైవర్ణ్యము ముఖవర్ణహాని యనుచో శ్లేషయుఁ జమత్కారముఁ గలిగించెడు.

"మ. జనవద్ఘోటకపాటితక్షితిరజస్సంక్రాంతిచే నింకుసిం
ధువులం గ్రమ్మఱ నూర్మికాదిగికిఁ దోడ్తో నించెఁ దన్నాగముల్

వానిర్యన్మదనిర్ఝరౌఘమున శుండాళీకగోత్రవ్ర
క్షవిధిం దానమునీని సింధురము లన్నిభ్యాతిఁ గాంచెన్ గదల్."

అ. ౧. ప. 11.

ఇందు శ్లేషోత్థాపితసంబంధాతిశయోక్త్యనుప్రాణితనిరుక్త్యలంకారము.

"క. ఉరుటున నట్టొగి యుతఁ, డది ప్రాయుక్త్యాశ్రితగాత్రాలీలన్
వదలక పూతము సేయన్, సదములగతి పూని వ్యాసయు నన్నంగరయూల్."

అ. ౨. ప. 91.

ఇం దర్థాంతరన్యాసాలంకారము.

"మత్తకోకిల. భూధరాధిపకన్యకామణిపుణ్యపాదపయోజలా
క్షాధితారుణగైరికద్యుతిహేమకూటవిహారగి
లాధికాదర సాధుసాధితహైమవత్యచరం స్వా
రాధిత స్వరమోచితా త్రిపథా పాపకృతిస్మృతిః" అ. 3. ప. 144.

ఇందుఁ బ్రథమసమాసమున ననుగుణాలంకారము.

ఇమ్మహాకవి కావ్యగుణములుం బెక్కులు పొసఁగునట్లు రచన గావించెను. అన్నియు నిరూపించినం గ్రంథవిస్తర మగునని వానికిని రెండు మూఁడుదాహరణములమాత్ర మిచ్చట నుదాహరించెదను.

"క. అది సకలసదాచారం, బది సర్వజ్ఞాన మది సమస్తజనిఫలం
బాదపవరగోలఁది నోశవ్వఁడు, హృదయము నియుంగఁ జేస్తరని మహేశా."

అ. 3. ప. 60.

ఇందు శ్లేషాఖ్యగుణము.

"ఉ. అంత వసంత మొప్పెఁ జరమాద్రిమభాగచరాళిశిస్తసా
మంత మనంతజాలకసమంజసరంజితకుంజకుంజరో
ద్వాంతనితాంతసాంద్రమధుదానవిజృంభితబంభరధ్వనా
క్రాంతనిరంతరీకృతదిగంత మతాంతలతాంతసంతమై." అ. ౨. ప. 4.

ఇం దౌదార్య, ముదాత్తత, యోజస్సు, సౌకుమార్యంబు నూహ్యంబులు.

"సీ. అచ్చంపు లేఁజిగురాకుఁజొంపము కెంపు మేలిచెందిరపుఁగెంధూళి గాఁగ
* * * * * *"

అను సావయవరూపకానుప్రాణితవస్తూత్ప్రేక్షకు నుదాహరింపఁబడినపద్యమునందు సమత, యర్థవ్యక్తి, సమాధియు నూహ్యంబులు.

ఇన్ని హేతువుల కావ్యమునకు ప్రసిద్ధమైన యీ మనోజ్ఞమైన పేరు
నిమ్ముఁ బొందుపఱిచెఁ గవివర్యుఁడు.

“మ. జనకక్ష్మాతలనాథకన్యకకు సంక్రాంతిచే * * *”.

అను శ్లేషోత్థాపితసంబంధాతిశయోక్త్యనుప్రాణితనిహ్నుత్యలంకారమునకు లక్ష్యముగా ముదాహరింపఁబడినపద్యమందుఁ బురగఖురోద్ధూతంబైనపరాగముచే సముద్రములును మందాకినియు నిండెననియు, నేనుఁగులమదధారలచేతను దొండములతుంపురులచేతను మఱల నవి నిండెననియుఁ గల్పించిన యతిశయోక్త్యలంకారముచే, సముద్రములను మందాకిని నింకింపఁ జాలినంతపరాగము రేపఁ దగినన్ని గుఱ్ఱములును వాని మరల నిండింపఁ జాలినంతమదోదకమును దొంకర నీరుచుం గురియఁ జాలినన్ని యేనుఁగులు నాభరతమునఁ గల సమవస్తుస్వభావ వ్యంగ్యమైన విద్వాంసులకు మనోరంజనముఁ గావించెను.

గ్రంథాదిని రచియింపఁబడిన

“శా. శ్రీతోఁ బుట్టి సుధాసముద్రమునఁ జెన్నొందంగఁ బొల్పొందు తో
భాతారుణ్య మెలర్పఁగా ముదముసంపాదించు కూటాశ్రయ
ఖ్యాతబ్రహ్మము ప్రోచుఁగావుత విహాపాస్తవ్యయం బాకవీ
టీత్మప్రభువేంకటాద్రిహృదయానీకంబు లోకంబులన్.” అ. ౧. ప. 1.

అనుపద్యమందు శ్రీతోఁబుట్టి యనుటచే “రాఘవత్వే భవేత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని” యనువిష్ణుపురాణవచనము చొప్పున లక్ష్మీస్వరూపురాలగుసీతాదేవితోఁ గనఁగా సీతాదేవిచరిత్రతో ననియు సుధాసముద్రముతోఁ జెన్నొందుచున్నవుంబుఁ జంద్రుని ననఁగాఁ జంద్రవంశచరిత్ర యనియుఁ గల్పించి యట శోభాతారుణ్య మలంకారతారుణ్య మెలర్పఁగా ముదముసంపాదించు కూటాశ్రయఖ్యాతబ్రహ్మము, సాహాయ్యకూటాశ్రయుఁ డైనవిభూషాపాపదేవుఁడే ఖ్యాతిఁ బ్రసిద్ధమైనబ్రహ్మము, వేదతుల్యమైన రామాయణభారతద్వయార్థప్రతిపాదకగ్రంథ మనియు నస్వయంముచో మహాకావ్యార్థసూచనను వ్యంగ్యమునిం మచే కౌనర్పఁబడినదని రసికులు యోహింపఁ దగును.

“క. చనునెడ శ్రీరాముఁడు సా, వని నవనిజరూపవైభవశ్రీ నుర్విం
బున నిడి దానవినిద్రా, తనురాగప్రౌఢవద్భృతుఁ డైకొనఁగన్.”

అ. ౨. ప. ౪౧.

ఇందు రామాయణార్థమున రామునకు సీతాదేవియెడ రాగము రతి యుదయించె నని చెప్పఁబడియె. అయ్యది ప్రసంగసంగతానుభావాది సామగ్రీసముల్లసితంబై రసమయ్యెను. కైశికీవృత్తి యను ద్రాక్షాదిపాకములును ప్రకరణోచితముగను రసోదయానుకూలముగను రచనావిశేషమున నచ్చటచ్చటఁ గూర్పఁబడి సహృదయవేద్యంబులై యుల్లసిల్లెను.

"క. కాలంది యిడరాని పాండితి, గలపింగళిసూరవార్యకవనంబునకా
కల మున్న దెల్ల నెఱుఁగఁగఁ, దలవిరియు మాదృశున కర్హ లగుఁ గవీంద్రుల్.

విద్వాంసులు విమర్శించి విశిష్టకృపామతిం జేసి యిందలి దోషముల మన్నించి గుణ మేదే నుండినం గ్రహింపఁ బ్రార్థితులు.

శ్రీకాళహస్తి.
10-7-1910.

ఇట్లు,
సమస్తవిద్వద్విధేయుఁడు,
శతఘంటము, వేంకటరంగశాస్త్రి.

శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

రాఘవపాండవీయము.

సవ్యాఖ్యానము.



పీ ఠి క.

తోఁ బుట్టి సుధాసముద్రమునఁ దోఁ,
జెన్నొందుపుష్పంబు తోఁ
భ్రాతారణ్యామెలఁగ్గా వ్యమడుచువం,
పాహేమకూటాశ్రయ
ఖ్యాత బ్రహ్మము ప్రోచుఁ గావుత విభా,
పాఠాహ్వయం బాకవి
టీతిమ్మప్రభువేంకటాద్రిహృదయా,
టీకంబు లోకంబులన్.

వ్యాఖ్యానకర్తృకృతమంగళాచరణము.

శా. శ్రీలీలాజలజంబుఁ జేకొని దరస్మేరాస్యుఁడై గోపికా
జాలం బగ్గలికవార్ధిఁ దేలఁగ నిజేచ్ఛన్ నైజసౌందర్యధు
ర్యాలోకద్యుతిధారలన్ మునుకలన్ వ్యాలోచముల్ సేయఁగో
పాలస్వామి మనోహరాకృతి మదిన్ భావించి సేవించెదన్.

ఉ. అనుగుణసూరయార్యరచితాంచితరాఘవపాండవీయకా
వ్యనుహితమాధురీమహిమయర్థవిబోధకటీకఁ జేసెదన్
ఘనలనివాసినీచరణకాంచననూపురశింజితార్భటిన్
ఘనమతి సంస్కృతాంధ్రకృతిసాధనలక్షణలక్షితంబుగన్.

టీక. శ్రీతోన్ = లక్ష్మితోడ, పుట్టి = జనించి, సుధావసుద్రవతతోన్ = సుధా = అమృతమనెడి, మధు = పూఁదేనెయొక్క, ద్రవము తోన్ = తడితోడ, చెన్నొందు పువ్వుంబు — చెన్నొందు = ప్రకాశించునట్టి, పువ్వుంబు = పుష్పము, శోణతారుణ్యము = తరుణకాంతి, ఎలర్పంగాన్ = ఒప్పఁగా, ముడుచు పంపాహేమకూటాశ్రయఖ్యాత బ్రహ్మము — ముడుచు = జడలయందుఁ దాల్చుకొన్నట్టి, పంపా = పంపాతీరమందున్న, హేమకూట = హేమకూటపర్వతమునెడు, ఆశ్రయ = ఉనికియందు, ఖ్యాత = పేరొందిన, బ్రహ్మము = కర్త, అనఁగా బాలచంద్రుని శిరమునందుఁ దాల్చిన దని భావము. విరూపాక్షవ్యాఖ్యంబు = విరూపాక్షనామము గలది, ఆకువీటి తిమ్మప్రభు వేంకటాద్రిహృదయాటీకంబు — ఆకువీటి = ఆకువీడను పట్టణమునకు ఱేఁడైన, తిమ్మప్రభు = తిమ్మరాజుకొమరుఁడయిన, వేంకటాద్రి = పెదవేంకటాద్రిప్రభువుయొక్క, హృదయ = ఉల్లమునందు, అటీకంబు = వర్తించునది, బ్రహ్మశబ్దమునకు విశేషణములు. లోకంబులన్ = జనకోటులను, ప్రేమంగావుతన్ = రక్షించుఁగాత.

శా. శ్రీచన్గొండలు రెండు నండఁగొని వాసిం బేర్పుచన్ భక్తిసా
మీచీన్యాముల పెద్దవేంకటనృపస్మేరలసన్మనశ్చాతక
వ్యాచిక్రంసకుఁ గైవసం బయి సదోదంచత్కృపావృష్టిస
ధ్రీచీనం బగుకృష్ణమేఘము జగత్ప్రీతిం గడుం జేయుతన్. 2

శ్రీ = లక్ష్మీదేవియొక్క, చన్గొండలు = స్తనము లనెడుపర్వతములను, రెండున్ = రెంటిని, అండఁగొని — ఆశ్రయించి, వాసిన్ = అధిక్యముచేత, పేర్పుచున్ = ప్రసిద్ధిచేయుచును, భక్తి = భక్తియొక్క, సామీచీన్య = కొమరుచే, అనఁగా నిష్కలంకభక్తిచే ననుట. అమల = పవిత్రుఁడయిన, పెద్దవేంకటనృప = పెదవేంకటాద్రిప్రభువుయొక్క, స్మేరలసత్ = వికాసము పొందుచున్న, మనః = డెందముయొక్క, చాతక = వానకోయిలయొక్క, వ్యాచిక్రంసకున్ = గమనేచ్ఛకు, అనఁగా నుదకమును గోరి సంచరించుట. కైవసం బయి = అధీనమై, సదా = ఎల్లప్పుడు, ఉదంచత్ = ఒప్పుచున్న, కృపా = దయారస మనెడి, వృష్టి = వర్షముతోడ, సధ్రీచీనం బగు = కూడి వర్తించునట్టి, కృష్ణమేఘము = కృష్ణుఁ డను కారుమొయిలు, శ్లిష్టరూపకము. జగత్ = లోకముయొక్క, ప్రీతిన్ = ఇష్టమును, కడున్ = మిక్కిలి, చేయుతన్ = ఒనర్చుఁగాక.

శా. లోకత్రాణరతిం దదాదిమమహీలోకప్రవేశోత్కటా
పాక్షిప్తప్రథమద్వితీయపదసంజన్మంబులం జెరఁగ
ర్వాకల్పాముల రామభారతకథాసర్గంబులన్ మించుచో
వాల్మీకివ్యాసులఁ గొల్చెదం దదుభయశ్లేషార్థసంసిద్ధికిన్. 3

లోకత్రాణరతిన్ - లోక = జనులయొక్క, త్రాణ = ప్రోవఁగాఁ గల, రతిన్ = ఆశచేత, ఇది వాల్మీకివ్యాసులయందు దన్వయము, రతి = ఆసక్తి, అనియు లోలురతి స్వైన, ఇది ప్రవేశమునకు విశేషణము. మహీలోక = భూలోకముఁగూర్చి, ప్రవేశ = ప్రవేశించుట యందు, ఉత్క = ఉత్సాహము గల, భాషా = సరస్వతీదేవిచేత, స్తుత్య = పొగడఁబడినవి యై, ప్రథమస్థితి = కడిమియైన అయిన, పద = పాదములయందుఁ, కుంకుమ = అక్త ముగ (పూ)యుచున్న, మండ = వినని [illegible], మండి = [illegible]యొక్క, గర్భాకల్ప = రొదతో సమానము లయిన, అనుల = స్వచ్ఛము లయిన, రామ = రామునియొక్క, భారత = భరతవంశపురాజులయొక్కయు, కథా = చంద్రములయొక్క, [illegible] రామా యణభారతములనుట. సర్గంబులన్ = నిర్మాణములచేత, మించు = [illegible], వాల్మీకి వ్యాసులన్ = వాల్మీకిముని, వ్యాసమునులను, తదుభయ = అరామాయణభారతములు రెంటియొక్క, [illegible] యగునర్థముయొక్క, సంసిద్ధికిన్ = [illegible], కొలిచెదన్ = సేవించెదను.

ఉ. ఏయెడ నర్థగౌరవ మ హిష్ఠమువాయు శబ్దసౌష్ఠవం
బై యనవద్యతం బరఁగ ♦ నంధ్రవచస్థితి భారతంబు రా-
మాయణముల్ రచించినమ♦హాత్ముల నాత్మఁ దలంచెద న్జగ
ద్ధ్యేయుల నన్నపార్యునిఁ ♦ దిక్కనసోమయాజి నెంతు మదిన్. 4

ఏయెడన్ = ఎల్లెడలను, అర్థ = వాచ్యార్థములయొక్క, గౌరవము = గురుత్వాతిశయమును, శబ్ద = పదములయొక్క, [illegible] = [illegible], [illegible] = స్థిర మై, అనవద్యతన్ = నిర్దుష్టమగుటచేత, పరఁగన్ = ఒప్పునట్లుగా, ఆంధ్ర వచః = తెనుఁగుపదములయొక్క, స్థితిన్ = కూర్చికొని, [illegible]. భార తంబు = భారతంబును, రామాయణముల్ = రామాయణమును, రచించిన = చేసిన, మహాత్ములన్ = పూజ్యు లయిన, జగద్ధ్యేయులన్ = లోకస్తుత్యు లయిన, నన్నపార్యు నిన్ = నన్నయభట్టారకుని, తిక్కనసోమయాజిన్ = తిక్కనార్యుని, ఎఱ్ఱనసూరిన్ = ఎఱ్ఱాప్రెగ డను, ఈముగ్గురిని, ఆత్మన్ = హృదయమునందు, [illegible] తలంచెదను.

క. ఉపఁజిని నడిమసిద్ధికి, [illegible] కవినుతి [illegible] ♦ [illegible]
భావించి దిద్దుకుండను, దేవానాం ప్రియులు [illegible] ♦ [illegible].

ఉపజిన్ = ఉత్పత్తి, అభీష్టసిద్ధికి = [illegible], [illegible] కవిత్వములయొక్కయు, [illegible], [illegible]మును, ఎంచి = భావించి, తప్పు = దోషమును, ఒప్పు = గుణమును, ముందు = [illegible], భావించి = తలంచి, దిద్ద కుండెడు = [illegible], దేవానాంప్రియులు = మూఢులు,

మ్రొక్కి=నమస్కరించి, కుకవులకున్=దుష్కవులకు, తెలుపుగ=నమస్కారము చేయుచును. "దేవానాం ప్రియ ఇతిచ మూర్ఖ" అని వ్యాకరణము.

వ. అని కుకవు లొకనిమిత్తంబునం బ్రార్థనీయు లగుటం జేసి తత్ప్రార్థనంబునుం గొంత నడపినవాఁడనై యెద్దియేనియు నొక్క భవ్యకావ్యంబు నవ్యప్రకారంబున రచియించుటకు నుదంచితకుతూహలుండ నై యుండు సమయంబున. 6

అని=ఇట్లని, కుకవులు=కుత్సితకవులు, ఒకనిమిత్తంబునన్=ఒక కారణముచేత, ప్రార్థనీయులగుటంజేసి=కోరఁదగినవారగుటచేత, తత్=ఆకుకవులయొక్క, ప్రార్థనంబును=వేఁడికోలును, కొంత=కొంచెము, నడపినవాఁడనై=ప్రవర్తింపఁజేసినవాఁడనై, ఎద్దియేనియున్=దేనినైన, ఒకభవ్యకావ్యంబు=ఒక మనోజ్ఞమైన ప్రబంధమును, నవ్యప్రకారంబునన్=వింత తెఱంగున, రచియించుటకున్=ఒనర్చుటకు, ఉదంచితకుతూహలుండనై=సోత్సుకుండనై, ఉండుసమయంబునన్=ఉన్నవేళ, ఈమీఁద నొకటిరెండుపద్యములు విడఁబడి యావి గ్రంథాంతరములయందుఁ గానఁబడమిచే నిటఁ జేర్పఁబడినవట్టివిఁ గాని దానఁ గథాసందర్భము తప్పినది కాదు.

సీ. ఏమహీనరుతాత • యిమ్మభూవరుఁడు స,
త్కీర్తిగంగాజన్మ•కృతిమహాద్రి
యేవిభుతండ్రి నా•నావిధపౌరుష,
స్థిరవృత్తి మీసాల•తిమ్మశౌరి
యేన్నృపోత్తముతల్లి • మానితపరమసా,
ధ్వీగుణంబులప్రోక • తిమ్మమాంబ
యేశౌరిననుజన్ము • లిద్ధదానయాత్ర,
భద్రుండు చినవేంక•టాద్రినృపుఁడు
తే. ఘనులు వేంకటరాయ•వేంకటపవరదులు
నన బ్రసిద్ధులు ముగు రట్టి•యారువీటి
పురవరాంకుండు త్రిభువన•పూర్ణకీర్తి
యతులతేజుండు పెదవేంక•టాద్రివిభుఁడు. 7

ఏమహీవరు=ఏభూపతియొక్క, తాత=పితామహుఁడు, సత్కీర్తి=మంచియశము అనెడు, గంగా=ప్రాఁకటియొక్క, జన్మ=పుట్టుకకొఱకు, కృతి=ఒనర్పఁబడు, మహాద్రి=గట్టులఱేఁడయిన, ఇమ్మభూవరుఁడు=ఇమ్మరాజో, ఏవిభుఁడు=ఏప్రభువుయొక్క, తండ్రి=జనకుఁడు, నానావిధ=పెక్కుభంగులయిన, పౌరుష=మగఁటిమల

చేత, స్థిర=తిరమైన, వృత్తి=వ్యాపారము గల, మీసాలతిమ్మశౌరి=మీసాలతిమ్మ రాజో, ఏనృపపౌత్రము=ఏరాజశ్రేష్ఠునియొక్క, తల్లి=జనని, మానిత=మన్నింపఁబడిన, పరమ=శ్రేష్ఠము లయిన, సాధ్వీగుణంబుల=పాతివ్రత్యగుణములకు, ప్రోక=రాసియైన, తిమ్మమాంబ=తిమ్మాంబయో, ఏధీర=ఏన్నతిమంతునియొక్క, అనుజన్ములు=తమ్ములు, ఇద్ధ=ప్రకాశింపఁజేయఁబడిన, దాన=త్యాగము చేతను, క్షాత్ర=క్షత్త్రియధర్మము చేతను, అనఁగాఁ బరిపాలనాములనుట. భద్రుండు=మంగళకరుఁ డయిన, చినవేంకటాద్రి నృపుఁడు=చిన్నవేంకటాద్రిరాజును, ఘనులు=అధికులయిన, వేంకటరాయ=వేంకట్రాయనృపుఁడును, వేంకటవరద=వేంకటవరదప్రభువును, అనఁగ=అనఁగా, ప్రసిద్ధులు=ఖ్యాతి కెక్కినవారు, ముగురు=ఈమువ్వురో, అట్టి=అటువంటి, అనువీటి=అనువీడను, పుర=పట్టణమునకు, వర=రేఁ డగుచు, అంకుశ=చిహ్నము గలవాఁడు, త్రిభువన=ముల్లోకములయందు, పూర్ణ=నిండిన, కీర్తి=యశము గలవాఁడు, అతుల=ఈడు లేని, తేజుండు=పరాక్రమము గలవాఁడు, పెదవేంకటాద్రివిభుఁడు=పెద వేంకటాద్రిరాజు.

వ. నిజాస్థానంబున సంగీతసాహిత్యాదివివిధవిద్యాప్రసంగంబులం బ్రవర్తి
ల్లుచు. 8

నిజ=తనయొక్క, ఆస్థానంబునన్=కొలువుకూటమునందు, సంగీత=గానము, సాహితీ=సాహిత్యము, ఆది=మొదలుగాఁగల, వివిధ=అనేకములయిన, విద్యా=విద్యల యొక్క, ప్రసంగంబులన్=ప్రసక్తులచేత, ప్రవర్తిల్లుచున్=ఉన్నవాఁ డగుచు.

సీ. శోభితాపస్తంబ♦సూత్రు గౌతమగోత్రు,
సుచరిత్రుఁ బింగళి♦సూరసుకవి
పౌత్రు నన్నపరతి♦భావసాహిత్రు,
నమరధీమణికి న♦బ్బమకుఁ బుత్త్రు
ననుజన్ము లైనట్టి♦యనులనయెఱ్ఱనా,
ర్యులు భక్తి సేవింప ♦ నలరువాని
సత్కావ్యరచనావి♦శారదుం డగువాని,
సూరనార్యుని♦ప్రసూనుని నన్నుఁ

ఆ. ప్రియము సంధిలంగఁ ♦ బిలిపించి బహువస్త్ర
భూషణాదిదాన♦ములఁ గరంబు
సంతసం బొనర్చి ♦ యెంతయు గారవ
మొసఁగ మనురభణితి ♦ నిట్టు లనియె. 9

శోభిత=ప్రకాశింపఁజేయఁబడిన-ప్రసిద్ధిఁబొందిన యనుట, ఆపస్తంబసూత్రుఁడు=ఆపస్తంబ మునిసూత్రము గలవాని, గౌతమగోత్రుఁడు=గౌతముని గోత్రము గలవాని, సుచరిత్రుఁడు=మంచినడత గలవాని, పింగళిసూరసుకవిపౌత్రుఁడు=పింగళిసూరన్న కవియొక్క మనుమఁ డైనవాని, నన్నపరతిభావన=నన్నపరతి భావనలకు, దౌహిత్రుఁడు=కూఁతురుకొడు కైనవాని, అమరధీమణికిన్=అమరయకవికిని, అబ్బమకున్=అబ్బమ్మకును, పుత్త్రుఁడు=తనయుఁ డయినవాని, అనుజన్ముఁ డైనట్టి=తమ్ముఁడైన, అమలనయొల్లనార్యులు=అమలనయొల్లనకవులు, భక్తిన్=భక్తిచేత, సేవింపన్=సేవించుచుండఁగా, అలరువానిన్=ఒప్పువాని-మహిమఁ జెందువానియనుట, సత్కావ్య=మంచికావ్యములయొక్క-అనఁగా దోషరహితములై రసాదిప్రయుక్తము లయినవి యనుట, రచనా=కూర్పునందు, విశారదుండగువానిన్=నేర్పరియైనవాని, సూరనవామ=సూరన యనుపేర, విశ్రుతునిన్=ప్రసిద్ధి కెక్కినవాని, నన్నున్=నన్ను, ఇందటి వెల్ల దీనికి విశేషణములు, ప్రియము=ప్రీతి, సంఘిలంగన్=తనరఁగా, పిలిపించి=పిలువ నంపి, బహు=అనేకము లయిన, వస్త్ర=చేలములు, భూషణ=సొమ్ములు, ఆది=మొదలుగాఁ గలవానియొక్క, దానములను=ఈవులచేత, కరంబున్=మిక్కిలి, సంతసంబొనర్చి=సంతోషపెట్టి, ఎంతయున్=చాల, గారవ మెసఁగన్=ఘనత మీఱఁగా, మధుర ఫణితిన్=ఇంపగు తెఱఁగున, ఇట్టులు=ఈమీఁదఁ జెప్పఁబోయెడి ప్రకారమున, అనియెన్=పల్కెను.

శా. రెండర్థంబులపద్య మొక్కటియు నిర్మింపంగ శక్యంబుగా
కుండుం దద్గతిఁ గావ్య మెల్ల నగునే యోహో యనం జేయదే
పాండిత్యంబున నందునుం దెనుఁగుకబ్బం బద్భుతం బండ్రు ద
క్షుం డీవాఁ డిల రామభారతకథల్ జోడింప భాషాకృతిన్. 10

రెండర్థంబులపద్యము=ద్వ్యర్థి యగుపద్యమును, ఒక్కటియున్=ఒండేనియు, నిర్మింపఁగన్=కూర్చుటకు, శక్యంబు గాకుండున్=తరముగాకుండును, అట్లుండఁగా, తద్గతిన్=ఆరెండర్థములుం గలపద్యముచొప్పున, కావ్య మెల్ల నగునే=ఒక ప్రబంధము కడముట్ట నిర్మిత మాయెనేని, ఆకావ్య మనుట సిద్ధార్థము, ఇదియు కర్త, ఓహో యనం జేయదే=ఆశ్చర్యపడి మెచ్చుకొనునట్లు చేయఁజాలదా, పాండిత్యంబున నందునున్=రెండర్థముల కావ్యము చేయుటయందు నేర్పునం దనుట, తెనుఁగుకబ్బంబు=ఆంధ్రకావ్యము-అనఁగా నాంధ్రకావ్యముచేత ననుట. అద్భుతం బండ్రు=అరుదందురు, పెద్దలని కర్త. భాషాకృతిన్=వాగ్రూపమునఁ గావ్యస్వరూపముగ ననుట. రామభారతకథల్=రామాయణభారతములను, జోడింపన్=జంటగాఁ జేయుటకు-అనఁగా నారెండర్థములను నొకటిగాఁ జెప్పుటకు, ఇలన్=భూమియందు, దక్షుండు=

సమర్థుఁడు, ఎవ్వాఁడు=ఏకవి, కలఁడని శేషము. కావున నీకంటె నెవఁడును లేఁడని భావము.

ఉ. భీమన తొల్లి చెప్పె ననుఁ♦బెద్దలమాటయె కాని యందు నొం
డేమియు నేయెడ న్నిలుచు ♦ టెవ్వరుఁ గాన రటుండనిమ్ము నా
నామహితప్రబంధరచ♦నాఘనవిశ్రుతి నీకుఁ గల్గుటన్
నామదిఁ దద్ద్వ్యర్థకృతి♦నైపుణియుం గల దంచు నెంచెదన్. 11

తొల్లి=మునుపు, భీమన=భీమన యనుకవి-రెండర్థములకావ్యము నని తెచ్చుకొనునది, చెప్పెను=వచించె ననుట, అను=అనునట్టి, పెద్దలమాటయె కాని=వృద్ధుల వాక్యమే కాని, రెండర్థములకావ్యము నొకదాని భీమన చేసినట్లు పెద్దలు వాడుకొనుచున్నా రని భావము. అందున్=ఆకావ్యమునందు, ఒండు=ఒకటి, ఏమియున్=ఏదియు-ఒకపద్యమును నైన ననుట, ఏయెడన్=ఎచ్చోటను, నిలుచుట=వర్తించుటను, ఎవ్వరును=ఏవారును, కానరు=ఎఱుఁగరు, అటుండనిమ్ము=ఆవార్త యట్లుండనీ, ఇట నిది యనాదరోక్తి. ఇఁక నేమనఁగా, నానా=పెక్కులయిన, మహిత=పూజ్యములయిన, ప్రబంధ=కావ్యములయొక్క, రచనా=ఒనర్పుచేత, ఘన=అధిక మయిన, విశ్రుతి=ఖ్యాతి, నీకు, కల్గుటన్=లభించుటచేత (ఇది హేతువు), తత్=కిందటఁ జెప్పిన, ద్వ్యర్థ=రెండర్థముల ప్రబంధముయొక్క, కృతి=కూర్పునందుఁ గల, నైపుణియున్=నేర్పును, కల దంచున్=నీకుఁ గలదని, నామదిన్ = నాహృదయమునందు, ఎంచెదన్=తలఁచెదను.

క. చాటుప్రబంధరచనా, పాటవకలితుఁడవు శబ్ద♦పరిచితియందున్
మేటివి దీనిం దెనుఁగునఁ, బాటించి రచింప నీవ♦ప్రౌఢుఁడ వగుదున్. 12

చాటుప్రబంధ=సంఖ్యాకావ్యసంఖ్యాకాదిభేదప్రశస్తకృతులయొక్క, రచనా=ఒనర్పునందుఁ గల, పాటవ=నైపుణ్యముతోడ, కలితుఁడవు = కూడుకొన్నవాఁడవు, శబ్దపరిచితియందున్=శబ్దపరిజ్ఞానమునందును, సాహిత్యమం దనుట. మేటివి=సమర్థుఁడవు. కావున, అరయన్=విచారించి చూడఁగా, దీనిన్=ఈరెండర్థములకావ్యమును, తెనుఁగునన్=ఆంధ్రమునందు, పాటించి=కైకొని, రచింపన్ = ఒనర్చుటకు, నీవ=నీవే, ప్రౌఢుఁడవు=శక్తుఁడవు.

ఉ. దక్షత యింత గల్గి వినో♦దంబుగఁ గాంచియు నీవు నీ శ్లా
పేక్ష ఘనంబు గామి నిది ♦ యిట్లనఁ గొంకెద నీకు నో లలా
టేక్షణభక్తిశీల రచి♦యించుట యిష్టము కాదె శ్రీపిఠా
పాక్షున కంకితంబుగ శు♦భార్థము రాఘవపాండవీయమున్. 13

దక్షత=కౌశలము, ఇంత గల్గియున్=ఇంతమాత్రము కలిగి యుండుటను, విశదంబుగన్=తెల్లముగ, కాంచియున్=తెలిసియు, నీయంగన్=నీ యుల్లమందు, ఫలాపేక్ష=ప్రయోజనాసక్తి, ఘనంబు గామిన్=గొప్ప కాక పోవుటచేత, నీకుఁ గృతి చెప్పి దాన ఫలమును బొందుట గొప్ప యనుబుద్ధి లేమి చేతను అని భావము. ఇది యిట్టనన్=ఈకృతి చేయుమనుటకు, కొంకెదన్=సంకోచము, అట్లు వలదు గాని, ఓలలాడేక్షణక్తశీల=ఈశ్వరభక్తిని రతుఁడయినవాఁడ, ఇది పే సగర్భవిశేషణము. శ్రీవిరూపాక్షునకున్=విరూపాక్షస్వామికి, అంకితంబుగన్=సమర్పింపఁబడినదిగా, శ్రీవిరూపాక్షుని పేరనని, శుభార్థము=మేలుగలుగు నట్లు, రాఘవపాండవీయమున్=రాఘవపాండవీయమను గ్రంథమును, రచియించుట=ఒనర్చుట, నీకున్=నీకును, ఇష్టము కాదె=అభీష్టమే కదా, ఫలాపేక్షచే నొనర్ప నిష్టము లేనివాఁడ వైనను భగవదంకితముగఁ జేయు నిచ్ఛ గలవాఁడవు కావున శ్రీవిరూపాక్షునికై నిర్వ్యాజార్థకృతి యొనర్పు మని తాత్పర్యము.

వ. అని సవినయభక్తికంబు లగుమధురభాషణంబుల నిజాభిలాషంబు తెలియం గెఱింగించిన నేనునుం దదీయంబు లగునసమాన గౌరవసంభావనా దివిశేషంబులచేతం బ్రీతచేతస్కుండ నై యుండియుం శక్యాశక్యవిచారంబు లేక యంగీకారభంగీతరంగితం బగునంతరంగంబుతో నతని నభిషిక్తుం జేసి. 14

అని=ఇట్లని, సవినయభక్తికంబులు=వినయభక్తిసహితములు, అగు=అగునట్టి, మధురభాషణంబులన్=తియ్యనిమాటలచే, నిజాభిలాషంబు తెలియ=తనకోర్కి తెలియునట్లుగ, ఎఱింగించినన్=తెలిపించినను, తదీయంబులు=అతనివి, అగునట్టి, అసమాన గౌరవ=ఎంతయు గౌరవముతోఁ గూడిన, సంభావనాదివిశేషంబులచేతన్=సన్మానాదు లగుమన్ననలచే, ప్రీతచేతస్కుండ నై=సంతసించినహృదయము గలవాఁడనై, ఉనికిం జేసి=ఉండుటచేత, శక్యాశక్యవిచారంబు=కొదవగు గాదగు దనుచింత, లేక, అంగీకారభంగీ=ఒప్పికోలువిధముచే, తరంగితంబు=వెలువడు, అంతరంగంబుతోన్=చిత్తముతోను, ఇట్లంటిని=ఈలాగునఁ బల్కితిని.

ఉ. రాఘవపాండవీయకథ • రమ్యముగా నొకకావ్యసృష్టి నా
హా ఘటియింపఁగా వశమె • యాంధ్రకవీంద్రుల కైన దావక
శ్లాఘనపూర్వకోక్తి యవిలంఘ్యము గావునఁ గోవిదానుకం
పాఘనబుద్ధిఁ జూపెదఁ జమత్కృతి సత్కృతి సుస్థిరత్వమున్. 15

ఆంధ్రకవీంద్రుల కయినన్=ఆంధ్రకవిశ్రేష్ఠులకయినను, రాఘవపాండవీయకథ=రామాయణభారతములను, రమ్యముగాన్=ఒప్పిదముగా, ఒకకావ్యసృష్టిన్=

ఒక ప్రబంధనిర్మాణమునంత, అహో = ఔరా, ఆశ్చర్యవాచకము. ఘటియింపఁగాన్ = కూర్చుటను, వశమే = శక్యమా, రాఘవభారతార్థములు రెండు కలిగి యుండునట్లుగా నొక కావ్యము నిర్మింపఁ గూడునా యనుట. అయినను, తావక = నీదగు, శ్లాఘన పూర్వక = పొగడికలు ముందుగాఁ గల, వాక్ = మాట, అవిలంఘ్యము = దాఁటఁ దగనిది, కావునన్ = ఆకారణమువలన, కోవిద = విద్వాంసులయొక్క, అనుకంపా = కరుణచేత, ఘన = అతిశయమును బొందిన, బుద్ధిన్ = మతిచేత, పండితోత్తముల కృపాతిశయమువలన నాబుద్ధికి నిట్టి మహాకావ్యనిర్మాణమునందుఁ జాతుర్యము కలిగెం గాని మతి యొకటఁ గాదనుట. చమత్కృతిమత్ = చమత్కారము గల, కృతిన్ = ప్రబంధరచనయందు, మత్కృతిత్వమున్ = నా కౌశలమును, చూపెదన్ = కనుపఱిచెదను.

వ. అని మఱియు నతనిచేత ననేకవిధసత్కారసంభావనాసంభృతసన్తుష్టుండ నై. 16

అని = ఇట్లని, మఱియును, అతనిచేతన్ = ఆపెదవేంకటాద్రిప్రభువుచేత, అనేకవిధ = నానాప్రకారములయిన, సత్కారసంభావనా = దానసన్మానములచేత, సంభృత = వహింపఁబడిన, సన్తుష్టుండనై = సంతోషము గలవాఁడనై.

సీ. ఆంధ్రభాషాసంస్కృతాభిభాషాశ్లేష
మొకచోట నొక్కొక్కచోట
నుభయశబ్దశ్లేష మొక్కొక్కచోట న
ర్థశ్లేష మొక్కొకతఱిని ముఖ్య
గౌణవృత్తిశ్లేషఘటన యొక్కొకతఱి
నర్థాన్వయము వేఱ యగుచు నునికి
శబ్దాన్వయము నొకసంగతి యొక్కొక్క
తఱి నిలిపి కనుకొక్కొక్కతఱిని రెండు
తే. మూఁడు గూడుట యగున సముజ్జ్వలముగాఁగ
నాకుఁ దోఁచినగతిఁ బెక్కుఁబోకలమర
రామభారతకథలు సర్వాయదృష్టిఁ
జూచువినుకలి కేర్పడ నాచరింతు. 17

ఒక్కొకచోటన్ = ఒక్కొకయెడ, ఆంధ్రభాషాసంస్కృతాభిభాషాశ్లేష = ఆంధ్రగీర్వాణములయొక్క కూడికయు, ఒక్కొక్కచోటన్, ఉభయ = రెండను, శబ్దశ్లేష = శబ్దములకూడికయు, ఒక్కొక్కచోటన్, అర్థశ్లేష = అర్థములకూడికయు, ఒక్కొక తఱిన్ = ఒక్కొకవేళ, ముఖ్యగౌణ = ప్రధానాప్రధానములయిన, వృత్తిప్రవృ

త్తులు గల, శ్లేష=కూడికయొక్క, ఘటన=కూర్పుచే, ఒక్కొక్కకతె(ని), అర్థాన్వయము= అర్థములచేరిక, వేఱె యగుచున్=భిన్నమగుచును, ఉండి=ఉండుటయు, ఒక్కొక్క కతెని, శబ్దాన్వయము=శబ్దములచెప్పుటయొక్క, విశేషసంగతి=వేఱుపాటును, ఒక్కొక్క కతెని, ఇవి=ఈ క్రిందటఁ జెప్పనశ్లేషాదులు, రెండుమూఁడు=రెండు గాని మూఁడు గాని, కూడుట=చేరుటయు, మఱియు, సముజ్జ్వలముగన్=ఒప్పునట్లుగా ననుట, నాకు, తోఁచినగతిన్=స్ఫురించునట్టివిధమున, పెక్కుపోకలు=పలుమార్గములు, అమరన్=ఏర్పడునట్లుగా, రామభారతకథలు=భారతరామాయణములను, పర్యాయదృష్టిన్=పర్యాయక్రమమున, చూచుసుమతులకున్=పరికించునట్టిధీమంతులకు, ఏర్పడన్=రామభారతకథలు వేఱువేఱ నేర్పడునట్లు, ఆచరింతున్=రచియింతును, కృతి నని సంబంధము.

క. ఒకకథ వినియెడిసరి వే
ఱొకకథపై దృష్టి యిడిన నొకయర్థముఁ దోఁ
పక పోవుఁ గాన నేకా
ర్థకావ్య మెట్లట్లు వినఁగఁ దగు నొకటొకటన్. 18

ఒకకథ=ఒక్కకతను, వినియెడితఱిన్=ఆకర్ణించునట్టివేళ, వేఱొకకథపైన్=మఱియొకకథమీఁద, దృష్టి యిడినన్=చూడ్కి యుంచినయెడల - తలంపుంచిన ననుట, ఒకయర్థమున్=ఒకయర్థమేనియు, తోఁపక పోవుఁ గానన్=స్ఫురింపక పోవును గనుక, ఏకార్థకావ్యము=ఒకయర్థము గల గ్రంథము, ఎట్లు=ఏప్రకారమో, అట్లు=ఆప్రకారమే, ఒకటొకటన్=ఒక్కొక్క యర్థమునుగా, వినఁగఁ దగున్=ఆకర్ణింపవలయును.

తే. ప్రభుసత్కారఋణ మిందుఁ బాయు ననియు
శ్రీవిరూపాక్షుసేవాప్తి శేష మనియు
సుజను లిందు గుణాంశంబ చూతు రనియుఁ
జలిపితి నసాధ్యకృతి కిట్లు సాహసంబు. 19

ప్రభువు=పెదవేంకటాద్రిప్రభువుయొక్క, సత్కార=సన్మాన మనెడు, ఋణము=అప్పు, ఇందున్=ఈకావ్యనిర్మాణమునందు, పాయు ననుచున్=తీరు ననుచును, శ్రీవిరూపాక్షు=విరూపాక్షదేవునియొక్క, సేవాప్తి=సేవాప్రాప్తివలన నైన, విశేషము=శ్రైష్ఠ్యము, కలుగు నని శేషము. అనియు, సుజనులు=పెద్దలు, ఇందున్=ఈకావ్యమునందు, గుణాంశంబ=మేలగుపట్టులనే, చూతు రనియున్=కాంతురనియును, అసాధ్య=నెఱవేర్పఁ దగని, కృతికిన్=ప్రబంధనిర్మాణమునకు, ఇట్లు=ఈలాగున, సాహసంబు=తెగువను, చలిపితిన్=చేసితిని, "సలుపు" అను క్రియాపద మీరాఘవపాండవీయముప్రాచీనలిఖితప్రతులయందు తఱచుగా ప్రయోగింపఁబడి యున్నది గా

తదాది ... ... డూటు కొకరము లేరు ... రేవానుక సా గాం గినపడు చున్నారు.

వ. అని యిట్లు కృతి ... ... నగుచు ... కృతిబంధనిబంధనారంభం బున ... ... రాంతరంగ ... ... హేమకూటాగ్ని ... శ్రీవి రూపాక్షుండు నిర్విఘ్నపరిసమాప్తి ... కలిగించుం గాన కలం డితని సంకల్పానుసారంబున నెట్లు ... ... గాక నాకు భారం బేమి యనుతలంపున నిశ్చింతుండనై కడంగి దీనికిం బ్రత్యక్ష నియామకుం డైన పెదవేంకటా ద్రి ... ... వంశక్రమంబు బహు వర్ణించెద. 20

అని యిట్లు, కృతి=చేయఁబడిన, ఉత్సాహుండవ నగుచుఁ=ప్రోత్సాహము గలవాఁడ నై, ఏతత్ప్రబంధ=ఈకావ్యముయొక్క, నిబంధనారంభంబునకుఁ=నిర్మాణప్రారంభ మునకు, ప్రేరకుం డైన=పురికొల్పువాఁ డగునట్టి, సకలాంతరంగ ... ... యాంతర్యామి యైన, హేమకూటాగ్రమందుఁ=హేమకూటాచలేంద్రుఁ డగు, శ్రీవిరూ పాక్షస్వామియే, నిర్విఘ్న=చెఱుపు లేకుండ నట్లు, పరిసమాప్తి=ముగింపునకు, ... =వ్యాప్తి నొందుటకును, తాను=తానె-శ్రీవిరూపాక్షుండె యునటు. కలండు=ఉన్నాఁడు, అతని=ఆవిరూపాక్షస్వామియొక్క, సంకల్పా నుసారంబునన్=ఇచ్ఛవెంబడిని, ఎట్లు=ఏరీతి, కావలయునో=... ... ఆరీతి, అగుంగాక=ఔఁ గాత, నాకు, భారంబు=బరువు, ఏమి యను ... ... ఏమి యున్న దనుభావమునచే, నిశ్చింతుండ నై=... లేనివాఁడ నై, ... పడి, దీనికిన్=ఈప్రబంధనిర్మాణమునకు, ప్రత్యక్ష=ఎదుట నున్నట్టి, నియామ కుండు=ప్రోత్సాహకుఁడు, అయిన, పెదవేంకటాద్రి మహీంద్రునిం=పెదవేంకటాద్రి ప్రభువుయొక్క, వంశ=కులముయొక్క, క్రమంబు=వరుసను, ... చెదన్= ఉగ్గడించెదను.

శా. శ్రీశోభాఘనుఁ డిమ్మభూవరుఁడు లక్ష్మీనాథకల్పద్రుమా
హాశాఖాఫల మొనవంశమున మూర్తిగ్గా ... ... తె స
ర్వాశాపూరితకీర్తివాసనలతో ... ...
త్రిశోత్తంసితభవ్యశాసనకళా 21

శ్రీశోభా=సంపద్విలాసముచేత, ఘనుండు=... దయినవాఁడు, ... భూవరుఁ డు=ఇమ్మరాజు, లక్ష్మీనాథ=శ్రీమన్నారాయణుఁ డనెడి, కల్పద్రుమ=కల్పవృక్షము యొక్క, బాహా=భుజ మనెడు, శాఖా=కొమ్మయందుఁ గల, ... నన్=పండనదగు ... నంగు, అనఁగా ... ... దనట, ... =ర ... ...

ఉత్తంసిత = శిరోభూషణముగాఁ జేయఁబడినదై, యోగ్య = ఒప్పికగలదైన, యుక్తమైన దనుట, శాసనశిక్షా = శిక్షావిధికి, హేతు = కారణమైన, ప్రతాప = పరాక్రమము చేత, అధ్యూఢ = సంపన్నుఁడయి, అతిసిపరాక్రమవంతుఁడు వెలిఁగె రాజులందఱు నతని యాజ్ఞ శిరముచే వహించుచుండిరి. అనఁగా రాజులందఱు అతనికి లోఁబడిరనిభావము. మూర్తామోదముకన్ బోలెన్ = మూర్తివంతమైన వాసనవిశేషమువలె, సర్వాశా = ఎల్ల దిక్కులయందు, పూరిత = నిండింపఁబడిన, కీర్తి = యశస్సుగలవాఁడు, వాసనలతోన్ = గంధములతోడ, ఆవిర్భవించెన్ = జనించెను.

తే. అనుపీటికిప్రభుశాసనాంకుఁ డగుచు
  సకలసంగ్రామకేళినిశ్శంకుఁ డగుచు
  ననిశపూజితశేషపర్యంకుఁ డగుచు
  నతఁడు సొంపొందె యువతిమీనాంకుఁ డగుచు. 22

అనుపీటిప్రభుశాసన = అనుపీటికాగ్రప్రభువనెడు, అంకుఁడగుచున్ = పేరుగలవాఁ డగుచు, సకలసంగ్రామకేళి = సమస్తయుద్ధక్రీడలయందును, నిశ్శంకుఁడగుచున్ = జంకులేనివాఁడగుచు, అనిశ = నిరంతరము, పూజిత = అర్చింపఁబడిన, శేషపర్యంకుఁడగుచున్ = అనంతుఁడు శయ్యగాఁగలవిష్ణుమూర్తిగలవాఁ డగుచు, యువతిమీనాంకుఁడగుచున్ = స్త్రీలకు మన్మథుఁడగుచును, అతఁడు = ఆయిమ్మడిభూపతి, సొంపొందెన్ = యింపొందెను.

క. కౌండిన్యగోత్రజలధిని, విధుం డాతఁడు గాంచె వరసుతుఁగా భావనమహీ
  మండలపతిఁ గదనబలో, ద్దండుని లక్ష్మాంబ యనుచుఁ దనసతియందున్.

కౌండిన్యగోత్రమనెడు, జలధి = సముద్రమునకు, విధుండు = చంద్రుఁడయిన, అతఁడు = ఆయిమ్మడిభూపతి, లక్ష్మాంబ యనెడు, తనసతియందున్ = తన భార్యయందు, కదనబలోద్దండున్ = యుద్ధమునందలి బలిమిచేత భయంకరుఁడైనవాని, భావనమండలపతిన్ = భావరాజును, వరసుతున్ = శ్రేష్ఠుఁడైనపుత్త్రునిఁగా, కనెన్ = కనెను.

స్రగ్ధర. ఆలక్ష్మాంబాకుమారుం డమలయశుఁడు భావానిశుండు సాధ్వీం
  బోలాంబన్ బెండ్లియై యొప్పుగఁ గనియె సుపర్వాధిపు భూపరీరంభలీలా
  శీలస్ఫూర్జద్విశిష్టస్థిరఘనజబలలక్ష్మీవిశేషప్రయత్నో
  ద్వేలాశాదంతిశుండాలవిలసలఘిమా పేర నిర్ధిక్కుఁ డితఁడు. 24

ఆలక్ష్మాంబాకుమారుండు = ఆలక్ష్మమపుత్త్రుఁడయిన, అమలయశుఁడు = నిర్మలకీర్తి గలవాఁడైన, భావానిశుండు = భావరాజు, సాధ్వీన్ = పతివ్రతయైన, బోలాంబన్ = బోలమను, పెండ్లియై = వివాహమయి, ఒప్పుగన్ = తగునట్లుగా, భూ = భూమిపై యొప్పుగా, పరీరంభ = కౌఁగిలించుకొనఁగల, భూమినవాసవులు, లీలా = విలాసము, శీల =

స్వభావముగాఁగల, స్థూలంధవిస్తు=తోరముగాఁగల, వృద్ధిఁబొందుచున్నదనుట, స్థిర=నిల్కడయైన, భుజబల=బాహుబలముయొక్క, లక్ష్మీవిశేష=సమృద్ధ్యతిశయముచేత, ప్రయుక్త=ప్రయోగింపఁబడిన, కలుగఁజేయఁబడినదనుట, ఉక్షోలాశా=దిగంతములయందున్న, దంతి=దంతావళములయొక్క, శుండా=తుండములయొక్క, విలసన=విజృంభణముకొఱకైన, లసదావేశుఁ=లఘుప్రవేశముగలవాని, ఇమ్మక్షితీశుఁ=ఇమ్మభూపతిని, సుతుఁ=పుత్త్రునిగా, కనియెఁ=కాంచెను.

క. రాజమహేంద్రవరాధిపు, రీజైత్రవిచిత్రములఁ బరిభ్రాజితుఁడై
యాజిప్రచండుఁ డాయిమ్మను, హీజాని ప్రసిద్ధిఁ గాంచె నెంతయు మహిమన్.

రాజమహేంద్రవరమనెడు, అధిపురీ=పట్టణశ్రేష్ఠముయొక్క, జైత్ర=జయశీలమైన, విచిత్రములఁ=వింతపనులచేత, పరిభ్రాజితుండై=ప్రకాశింపఁబడినవాఁడై, ఆజిప్రచండు=రణశూరుఁడయిన, ఆయిమ్మమహీజాని=ఆయిమ్మరాజు, ఎంతయుమహిమన్=మిక్కిలి ప్రభావముచేత, ప్రసిద్ధిఁగాంచెన్=ప్రఖ్యాతిఁబొందెను.

తే. ఆమహీలోకవిభుని యర్ధాంగలక్ష్మి
యయినకసవమ్మ యనసూయ యగుట నార్య
యగుట సుప్రసిద్ధము వేఱె యడుగ నేల
వినుతి కెక్కు పాతివ్రత్యవిలసనంబు. 26

ఆమహీలోకవిభుని=ఆయిమ్మభూవరునియొక్క, అర్ధాంగలక్ష్మి=ధర్మపత్నీలక్ష్మి, ఐన=అయినట్టి, అనఁగాభాగ్యమయిన, కసవమ్మ=కసవాంబ, అనసూయ=అనసూయాదేవియును, అసూయలేనిదియును, అగుటన్=అవుటచేతను, ఆర్య=సాధ్వీశిరోమణియు, కులీనయు, అగుటన్=అవుటచేతను, సుప్రసిద్ధము=తేటతెల్లమె, వినుతికెక్కు=ప్రఖ్యాతినొందిన, పాతివ్రత్యవిలసనంబు=పతివ్రతామహిమను, వేఱె=ప్రత్యేకముగా, అడుగనేల=విచారింపనేమిటికి.

క. ఆయిమ్మక్షితిధాత్రీతల, నాయకునకుఁ గసవమకును నందను లధిక
శ్రీయుక్తు లిద్దఱు సుజనవి, ధేయులు బొమ్మప్రభుండు తిమ్మనృపుండున్.

ఆయిమ్మక్షితిధాత్రీతలనాయకునకున్=ఆయిమ్మభూపతికిని, కసవమకును=కసవాంబకును, అధికశ్రీయుక్తులు=ఘనలక్ష్మీసమన్వితులు, సుజనవిధేయులు=సత్పురుషులకు లొంగినవారు, బొమ్మప్రభుండు=బొమ్మరాజును, తిమ్మనృపుండున్=తిమ్మరాజునున్నగా, ఇద్దఱు=ఇరువురైన, నందనులు=సుతులు, కలరని శేషము

వ. వారిలోన. 28

వారిలోనన్=ఆయిరువురిలోపల.

ఉ. పావనమూర్తియై విజయభైరవసద్బిరుదాంకుఁడై దశా
శావనితాలలాటతట చందనచిత్రకభావభాగ్యశ
శ్శ్రీవిభవాభిరాముఁడయి జృంభితదానవిహారుఁడై ధరి
త్రీవలయంబునన్ వెలసెఁ దిమ్మనృపాలుఁడు ధర్మశీలుఁడై. 29

పావనమూర్తియై=నిర్మలదేహుఁడై, సౌందర్యవంతుండై యనుట, విజయభైరవసద్బిరుదాంకుఁడై=విజయభైరవుఁ డను మేటిబిరుదుగలవాఁడై, దశ=పదియైన, ఆశా=దిక్కు లనెడు, వనితా=కాంతలయొక్క, లలాటతట=అలికప్రదేశములయందుఁగల, చందనచిత్రకభావ=గంధపుబొట్టగుటను, భాక్=పొందిన, యశశ్శ్రీవిభవ=కీర్తివైభవముచేత, అభిరాముఁడయి=ఒప్పినవాఁడై, అనఁగా శుభ్రకీర్తి యెల్లదిశల వ్యాపించిన దని భావము. జృంభితదానవిహారుఁడై=ప్రశస్తత్యాగపరుఁడయి, ధర్మశీలుఁడై=పుణ్యస్వభావుఁడయి, తిమ్మనృపాలుఁడు=తిమ్మరాజు, ధరిత్రీవలయంబునన్=భూతలమునందు, వెలసెన్=ప్రకాశించెను.

క. ఉభయకులసిద్ధిఁ దనరెడు, నభినవగుణములఁ బ్రసిద్ధ నగుతిమ్మాంబన్
విభవమునఁ బెండ్లియాడెను, ద్రిభువనవిభుఁ డాకువీటితిమ్మవిభుఁ డోగిన్.

త్రిభువన=మూఁడులోకములయందు వ్యాపించిన, విభుఁడు=ప్రతాపముగల, ఆకువీటి=ఆకువీడుపట్టణమునకు రాజైన, తిమ్మవిభుఁడు=తిమ్మరాజు, ఓగిన్=క్రమమున, వయఃప్రాప్తియందనుట, ఉభయకుల=పుట్టినమెట్టినయింటివారివంశములయొక్క, సిద్ధిన్=నిల్కడచేత, తనరెడు=ఒప్పునట్టి, అభినవగుణములన్=క్రొత్తలైనసద్గుణములచేతను, ప్రసిద్ధయగు=ప్రసిద్ధురాలైన, పాతివ్రత్యాదిసద్గుణమహిమచే నుభయకులోద్ధారకురాలగునదనుట, తిమ్మాంబన్=తిమ్మమ్మను, విభవమునన్=వైభవమున, పెండ్లియాడెను=వివాహమయ్యెను.

చ. పటుబలశాలి తిమ్మనరపాలుఁడు పుత్త్రులఁ గాంచె విక్రమో
ద్భటుఁ బెదవేంకటాద్రిఁ బ్రతిపక్షహరుం జినవేంకటున్ మరు
ద్విటపిసమానదానసును వేంకటరాయని భవ్యతేజుఁ దా
కటపరదన్ బుధప్రణుతిఁ గాంచినతిమ్మయయంబు పెంపుగన్. 31

పటుబలశాలి=గట్టిబలముగల, తిమ్మనరపాలుఁడు=తిమ్మభూపతి, బుధప్రణుతి గాంచిన=పెద్దలస్తోత్రమును బొందిన, తిమ్మయయంబున్=తిమ్మాంబయందు, పెంపుగన్=వృద్ధిగా, విక్రమోద్భటున్=పరాక్రమోద్దండుఁడైన, పెదవేంకటాద్రిన్=పెదవేంకటాద్రియను వాతని, ప్రతిపక్షహరున్=శత్రుసంహారకుఁడయిన, చినవేంకటున్=చిన్నవేంకటాద్రియను వాతని, మరుద్విటపిసమాన=కల్పవృక్షముతో సాటియైన, దాన=

ఈడుచేత, ఘనుక్ = గొప్పవాఁడైన, అనఁగాఁ బ్రసిద్ధిఁ బొందిన, శ్రీవేంకటరాయనిక్ = వేంకటరాయఁడను వానిని, ధన్యతేజుక్ = ప్రతాపశాలియైన, వేంకటనరుక్ = వేంకటపరమఁ డను వానిని, ఈనలువురిని, పుత్త్రిలక్ = సుతులను, కాంచెక్ = కనెను.

వ. అందు. 32

అందుక్ = ఆనలువురియందు.

తే. అమరవరభూమిభృన్మస్తకములఁ గ్రిందు
పఱచు నిజపాదకటకసత్ప్రాప్తిచేత
విమలధృతిఁ గేశవప్రాయణమున వెలయు
వేంకటాద్రియ యనఁ జినవేంకటాద్రి. 33

అమరవరభూమిభృత్ = దేవనగమైన మేరుపర్వతముయొక్క, మస్తకములక్ = శిఖరములను, క్రిందుపఱచు = క్రిందఁజేయుచున్న, నిజ = తనయొక్క, పాదకటక = నితంబప్రదేశముయొక్క, సత్ప్రాప్తిచేతక్ = ఔన్నత్యముచేతననుట, మేరుపర్వతమునకంటెను మించినదని తాత్పర్యము. అర్థాంతరము, అమరక్ = ఒప్పఁగా, వరభూమిభృత్ = రాజశ్రేష్ఠులయొక్క, మస్తకములక్ = తలలను, క్రిందుపఱచు = క్రిందుగాఁజేయుచున్న, వంచికొనఁజేయుచున్ననుట, నిజ = తనయొక్క, పాద = చరణములయందున్న, కటక = నూపురములచేతనైన, సత్ప్రాప్తిచేతక్ = మ్రోఁతచేతననుట, చినవేంకటాద్రియొక్క సుకడిమిచే బిరుదుగాఁ బాదములఁ దాల్చినయందియలఁ జూచి శత్రురాజులు నూతాడక తలలువంచుకొందురని తాత్పర్యము. విమల = నిర్మలమైన, ధృతిక్ = ధైర్యముచేతను, కేశవ = వేంకటేశ్వరునికి, ప్రాయణమునక్ = ఉనికి యగుటచేతను, చినవేంకటాద్రి వేంకటేశ్వరుని నిరంతరభక్తిచే ధ్యానించుచుండుటవలన, వేంకటేశ్వరస్వామియుఁ జినవేంకటాద్రిహృదయమందే వాసముచేయుచుండెనని తాత్పర్యము. అర్థాంతరము. వేంకటాద్రియ యనక్ = వేంకటాచలమే యనునట్లుగా, చినవేంకటాద్రి = చినవేంకటాద్రిరాజు, వెలయుక్ = ఒప్పును.

చ. క్షమయు నమోఘవిక్రమము సద్వినయంబు ప్రతాపమున్ సురూ
పము నవికారభావమును బ్రాభవశక్తియు నిత్యదానశీ
లిమయుఁ దగ నొక్కటొక్కటి యలంకృతిఁ జేయఁగఁ దాల్చి శోభిలుక్
విమలత నాకువీటిపురవేంకటరాయఁ డతిప్రసిద్ధుఁడై. 34

ఆకువీటిపుర = ఆకువీటిపట్టణమునకధిపతియయిన, వేంకటరాయఁడు = వేంకటరాయఁడను రాజు, క్షమయుక్ = సయిరణను, అమోఘ = మొక్కవోని, విక్రమము = వీరమును, సద్వినయంబు = మంచినమ్రతను, ప్రతాపమున్ = వేఁడిమిని, సురూపమును = చక్కఁదనమును, అవికారభావమును = వెక్కసుఁడవనులేమిని, ప్రాభవశక్తియుక్ = ప్రౌ

రతనప్రకీర్తిని, నిత్య=ఎడతెగని, దానశీలము=ఈగినపకను, తిగఁడ=తగునట్లు, ఒక్కటి=ఒకగుణము, ఒక్కటికిన్=మఱియొకగుణమునకు, అలంకృతిన్=సింగారమును, చేయఁగన్=ఒనర్పునట్లుగా, ఒకటికొకటి ప్రకాశింపఁగా ననుట, తాల్చి=ధరించి, అనఁగా నిగుణములు కలవాఁడై, అతిప్రసిద్ధుఁడై=ఇట్టిసద్గుణములు కలవాఁడు కనుకనే మిక్కిలి ఖ్యాతిని జెందినవాఁడని సంబంధము. విపులలీల=నిష్కల్మషత్వముచేత, పాప కృత్యములు చేయనివాఁడనుట, శోభిలున్=ప్రకాశించును.

క. వేంకటవరదుఁడు నెఱయు ని, రంకుశవితరణ నిరూఢ ♦ ప్రజ్ఞను రణని
శ్శంకితప్రాభవమున నక, లంకితకీర్తిప్రతాప ♦ లక్ష్ములమహిమన్. 35

వేంకటవరదుఁడు = వేంకటవరదరాజు, నిరంకుశ=అడ్డగోటులేని, వితరణ=త్యాగములందు, నిరూఢ=తీర్పుగల, ప్రజ్ఞను=బుద్ధిచేతను, రణ=కయ్యముచేత, నిశ్శంకిత = జంకులేనిదిగాఁజేయఁబడిన, ప్రాభవమునన్ = ఏలుబడిచేతను, అనఁగాఁ జక్కఁగా యుద్ధముచేయువాఁడనుట, అకలంకిత = కలకలేనిదిగాఁ జేయఁబడిన, కీర్తిప్రతాపలక్ష్ముల = పొగడువేఁడిములసిరులయొక్క, మహిమన్=ఎక్కువచేతను, వెలయున్=ప్రకాశించును.

తే. ఇట్టియన్వయపరిశుద్ధి ♦ యింపు మీఱ
శ్రీ[illegible]పాకభక్తివి ♦ శేషవిమల
హృద్యుఁ డగుచు సంగీత♦సాహిత్యనిత్య
సరసగోష్ఠీవినోదైక♦నిరతుఁ డగుచు. 36

ఇట్టి=ఈప్రకారోక్తమయినట్టి, అన్వయ=వంశముయొక్క, పరిశుద్ధి=[illegible], ఇంపుమీఱన్=ముద్దుగులుకఁగా, ఇదిగతిసత్తమి, శ్రీ[illegible]పాకస్వామియందుఁగల, భక్తివిశేష=[illegible]చేత, విమల=కసటువానిని, హృద్యుఁడగుచున్=[illegible]గలవాఁ డగుచును, సంగీత=పాటచేతను, సాహిత్య=చదువు[illegible]ను, [illegible] నిత్యము, సరస=తెలివిగలతోడనను, గోష్ఠీ=కూటమి[illegible], వినోదైక=వేడుక యొకటనే, నిరతుఁడగుచున్=ఇష్టము గలవాఁడగుచును, కృత్యక్రియాల వైపద్యమున.

క. పడిగలతనాన నీగిని,
విడిముడిపసఁ బ్రాభవమున ♦ విజయనగరిలోఁ
గడు నెన్నఁ జెల్లఁ గలమే
[illegible]డకలఁ బెదవేంకటాద్రి♦నరనరుఁ డొప్పున్. 37

పడిగలతనానన్=శౌర్యముచేతను, ఈగిని=త్యాగముచేత, విడిముడిపసన్=ధనసంపత్తిచేతను, ప్రాభవమునన్=ప్రభుత్వముచేతను, విజయనగరిలోన్=విజయనగరములో, కడున్=మిక్కిలి, ఎన్నన్=గణించుటకును, ఎన్నిక ఇవి యని కూర్చ

రించుచుండును, కల=కలిగినట్టి, తిగినవసుట, పేర్కొనలక్ = పేటిగొనలచేత, పెద
వేంకటాద్రిరాజు, ఒప్పుక్ = ప్రకాశించును.

చ. పెనుపున యాకువీటిపెదవేంకటభూపతి సత్ప్రతాప మ[illegible]
గనుఁ దెలుపైనకీర్తియు జగంబుల నన్నిఁటి నిండి నామ[illegible]
జడధిశయుండు సంతసిలు నాఁడువిరాణ్మయమూర్తి [illegible]
ప్పుడు నవకుంకుమంబు తెలిపూవులపూజయు [illegible]. 38

అకువీటి = అకువీటిపట్టణప్రభువైన, పెదవేంకటభూపతికి = పెదవేంకటాద్రిరాజుయొక్క, సత్ప్రతాపముక్ = ఉజ్జ్వలమైనపరాక్రమమును, కరక్ = మిక్కిలి, తెలుపైన = తెల్లనైనట్టి, కీర్తియుక్ = యశమును, ఈరెండుకూర్చి, జగంబులనన్నిఁటిక్ = లోకములనెల్లను, నిండి = అతిశయించి, [illegible], కీర్తిప్రతాపప్రవాహము జలప్రళయమునవలె లోకములనెల్ల ముంచెననుట, జడధిశయుండు = సముద్రశాయియయిన నారాయణుఁడు, ఇప్పుడు = ఈవేళ, నాఁడు = నాఁటియొక్క, విరాణ్మయ = విరాడ్రూపమైన, మూర్తికిక్ = దేహమునకు, ప్రళయమున హరివిరాడ్రూపియయి సముద్రములోఁ బవళించుటశాస్త్రసిద్ధము, [illegible] యయిన, కుంకుమంబు = కుంకుమపువ్వులయును, తెల్ = తెల్లనైన, పూవుల = పుష్పములయొక్క, పూజయుక్ = అర్చనయు, అబ్బెనంచుక్ = కలిగెననుచు, [illegible] = హ[illegible], సంతసిలుక్ = ఆనందించును.

ఉ. చేకొని యాకువీటివిభుఁ డీ పెదవేంకటుఁ డెందు మూర్తిలో
నేకలసద్గుణంబు మహిమ యెన్న దనేకలసద్గుణాప్తిచేఁ
గైకొని శేషభోగములఁ గల్గి దలంప దశేషభోగిలీ
లాకలనంబుచేతఁ గరుణల్ గిరులన్ స్తుతి సెప్పనేటికిన్. 39

మహి = భూమియందు, అకువీటివిభుక్ = అకువీటిపురాధీశ్వరుఁడైన, శ్రీపెదవేంకటుక్ = పెదవేంకటాద్రిరాజును, చేకొని = [illegible], [illegible], పాలింపంబడి నదైయుండుట, [illegible] = [illegible], అనేక = ఏకలను [illegible] యొక్క, సద్గుణాప్తిచే = సుగుణప్రాప్తిచే, [illegible], ఏకల [illegible], సద్గుణం బు = సుగుణము, [illegible], [illegible] పెదవేంకటాద్రినిగూర్చి యాతనిగుణముల [illegible] యొక్క, [illegible], అనేక = పెక్కులయిన, లసత్ = ప్రకాశించుచున్న, గుణ = గుణములుగలవారియొక్క, ఆప్తిచేక్ = ప్రాప్తిచేత, ఏక = ఒకటైన, [illegible], ఎక్కుడినియుగా [illegible], అశేషభోగ = శేషభోగములుకానివానియొక్క, [illegible] విలాసానుభవము చే, ఇదియు [illegible], శేష = ఆదిశేషునియొక్క, భోగముల = పడగలయొక్క, కల్గి

విలాససంపదను, తలంపదు=ఎన్నఁడు, పెదవేంకటాద్రి నిలలను గన్నది కాన సర్వజ్ఞుఁడను మెచ్చనిదయ్యెననుట, ఆశేష=సమస్తములైన, భోగ=సుఖానుభవములయొక్క, లీలాకలనంబుచేతన్=విలాసక్రియచేత, శేష=శోభిల్లుచుండిన, భోగములకల్మిని, తలంపదని యర్థాంతరము. మఱి ఇలన్, కరులన్=అష్టదిగ్గజములను, గిరులన్=సప్తకులపర్వతములను, కొన్నినేలికెన్=వాకొననేల, కేవలభగవదంశసంభూతము లైనవరాహాదిశేషులే యిట్లు పైనఁగాను నితరములఁ జెప్పనేల యని తాత్పర్యము.

తే. ఈకరణి ధాత్రి వెలసిన యాకువీటి
తిమ్మరాజుత్తతనయుఁ డుత్తీర్ణకీర్తి
వరుఁడు పెదవేంకటాద్రిభూవరుఁడు సేయు
సేవ లింపుగఁ గైకొని దైవమునకు. 40

ఈకరణిన్=ఈవిధమున, ధాత్రిన్=భూమియందు, వెలసిన=ఒప్పిన, ఆకువీటి=ఆకువీటిపురాధ్యక్షుఁడైన, తిమ్మరాజుత్త=తిమ్మరాజాగ్రణియొక్క, తనయుఁడు=కొమరుఁడైన, ఉత్తీర్ణ=లోకమునతిక్రమించిన, కీర్తి=యశమునందు, వరుఁడు=శ్రేష్ఠుఁడైన, పెదవేంకటాద్రిభూవరుఁడు=పెదవేంకటాద్రిరాజు, చేయు=ఒనర్చునట్టి, సేవలు=వందనములు, ఇంపుగన్=ఇష్టముగ, కైకొని=గ్రహించి, దైవమునకున్=నాయిష్టదేవతకు.

క. లోకైకస్తుత్యునకు ని
రాకృతనతజనజనుర్జరామృత్యునకున్
త్రైకాల్యసత్యునకుఁ బా
ణౌకృతగిరిరాడపత్యునకు నిత్యునకున్. 41

లోక=జనులచేత, ఏక=ముఖ్యముగ, స్తుత్యునకున్=స్తోత్రము చేయఁదగినవానికి, నిరాకృత=పోఁగొట్టఁబడిన, ఇవి జనురాదిశబ్దములకు విశేషణములు, నతజన=అభివాదకులయొక్క, జనుర్జరామృత్యునకున్=పుట్టువుముదిమిచావులుగలవానికి, త్రైకాల్య=భూతభవిష్యద్వర్తమానకాలములమూఁటను, సత్యునకున్=నిత్యుఁడయినవానికి, పాణౌకృత=పెండ్లాడఁబడిన, గిరిరాడపత్యునకున్=పార్వతిగలవానికి.

క. అధ్యాత్మతత్త్వవిద్యా
సాధ్యునకు సమస్తయోగిజనహృత్కమలా
రాధ్యునకుఁ గాలదిగనవ
రోధ్యున శశ్యసితతిగ్మరుచిమధ్యునకున్. 42

అధ్యాత్మతత్త్వవిద్యా = బ్రహ్మవిద్యచేత, సాధ్యునకున్ = సాధింపఁదగినవానికి, తెలియఁదగినవాని కనుట, ఇతరవిద్యలచే నెట్టివారిచేతను సాధింపఁదగినవాఁడుగాఁడని భావము, సమస్త = ఎల్లరగు, యోగిజన = తపోవంతులయొక్క, హృత్కమల = మానసాబ్జములచేత, ఆరాధ్యునకున్ = పూజింపఁదగినవానికి, కాల = కాలముచేతను, దిక్ = దిక్కులచేతను, అనవరోధ్యునకున్ = అడ్డగింపఁబడఁదగనివానికి, అధ్యుషిత = ఉనికి చేయఁబడిన, తిగ్మరుచి = వేఁడివెలుఁగుయొక్క, మధ్యునకున్ = నడుముగలవానికి, త్రిమూర్తులును మార్తండమండలమధ్యవర్తులగుట వేదనిష్ఠము.

క. శంకారుజాపహృత్యగ, దంకారున కచలితామృతప్రియముఖస
త్యంకారభక్తియుక్త్యక, లంకారచితార్యనుత్యలంకారునకున్. 43

శంకా = భయమనెడు, రుజా = నొప్పియొక్క, అపహృతి = పోఁగొట్టుటయందు, అగదంకారునకున్ = వెజ్జగువానికి, ఆశ్రితులకు జననాదులవలనఁ గలుగుభయమును బాపువాఁడని భావము. అచలిత = చలింపఁబడని, అనఁగా నెడవాయని ముఖశబ్దమునకు విశేషణము. అమృత = సుధవలె, ప్రియ = ఇంపయిన, ముఖ = వాక్కులయొక్క, ఇట లక్షణ, సత్యంకార = నిజమైన, అనఁగా నిశ్చలమైన, భక్తి = భక్తియొక్కయు, యుక్తి = కూడికచే, అకలంక = కాలుష్యము లేకుండునట్లుగా, అరచిత = మించఁజేయఁబడిన, ఆర్య = పెద్దలయొక్క, నుతి = స్తోత్రములే, అలంకారునకున్ = తొడవుగాఁగలవానికి, కేవలభక్తితోడ సుజనులు చేయుస్తోత్రమునకు సంతసించువాఁడని భావము.

క. ప్రార్థనపరసురసార్థహి, తార్థకృతత్రిపురదైత్యహతికిన్ వేదాం
తార్థావనలీలాచరి, తార్థీకృతబహుమహర్షిహార్దితమతికిన్. 44

ప్రార్థన = వేఁడుకోలునందు, పర = ఆసక్తులైన, అనఁగాఁ బ్రార్థించుచున్న, సురసార్థ = వేల్పుగుమికి, హిత = మేలైన, అర్థ = ప్రయోజనముకొఱకు, కృత = చేయఁబడిన, త్రిపురదైత్య = త్రిపురాసురులయొక్క, హతికిన్ = చావుగలవానికి, అనఁగా దేవతలెల్లఁ బ్రార్థింపఁగా వారికొఱకుఁ ద్రిపురాసురులఁ జంపెనని భావము, వేదాంత = ఉపనిషత్తులయొక్క, అర్థ = అర్థముయొక్క, అవన = పాలనమునందుఁగల, లీలా = విలాసముచేత, చరితార్థీకృత = సార్థకములుగా నొనర్పఁబడిన, బహు = అనేకులైన, మహర్షి = గొప్ప ఋషులయొక్క, హార్దిత = సంతసమందిన, మతికిన్ = మనస్సులుగలవానికి, అనఁగా వేదాంతార్థానుసరణంబుగఁ దానటించి, మహర్షులయెన్నికలను, సఫలమొందించెనని భావము.

క. దక్షమఖధ్వంసునకుం, జగ్గాభవదనకుముదసఖహంసునకున్
భిక్షాసదరిరంసునకున్, వీక్షాసఫలితమనోజవిజిఘాంసునకున్. 45

దక్ష=దక్షప్రజాపతియొక్క, మఖ=జన్నమును, ధ్వంసనకున్=చెఱిచిన వానికి, చక్షురభవత్=నేత్రము లగుచున్న, అనల=అగ్నిదేవుఁడును, కుముదసఖ= కలువఱేఁడును, హంసునకున్=సూర్యుఁడుగలవానికి, భిక్షా=బిచ్చమందు, సరిరంసునకున్=క్రీడించునిచ్ఛతోఁగూడుకొన్నవానికి, భిక్షాటనమూర్తి కనుట. వీక్షా= చూపుచేత, సఫలిత=నెఱవేర్పఁబడిన, మనోజ=మన్మథునియొక్క, విజిఘాంసునకున్=చంపనిచ్ఛగలవానికి, మూఁడవకంట మన్మథునేర్చినవానికనుట.

క. పశ్యత్ఫాలున కతిదృ, గ్దృశ్యద్రష్ట్రాదిభేదధీజాలునకున్
వశ్యావిద్యునకు శమా, వశ్యాసాధ్యునకు నిత్యవైశద్యునకున్. 46

పశ్యత్=చూచుచున్న, ఫాలునకున్=నుదురుగలవానికనుట, నుదుటఁగన్నుగల వానికనుట, అతిదృక్=చూపునతిక్రమించినవాఁడు, దృశ్య=చూడఁదగినవాఁడు, ద్రష్ట్ర=చూచువాఁడును, ఆది=ఇవిమొదలుగాఁగల, భేద=భేదమొందిన, బుద్ధి= బుద్ధులయొక్క, జాలునకున్=సమూహముగలవానికి, ధీమంతులు తమతమబుద్ధిబలంబునఁ దన్నుఁ జూడరానివాఁడనియుఁ జూడఁదగినవాఁడనియుఁ దా నొరులఁ జూచువాఁడనియు నిట్లు భిన్నభావంబుల నిరూపణము చేయుదురనిభావము, వశ్య=లోఁబఱచికొనఁదగిన, అవిద్యునకున్=మాయగలవానికి, మాయ దా నందఱ మోహింపఁజేసినను నీ[illegible]యుఁ డట్టిమాయచేఁ దా మోహ మడరించుఁగనిభావము, శమ=ఓర్పుచేత, ఇది దమాదుల కుపలక్షణము, అవశ్య=ముఖ్యముగ, అసాధ్యునకున్=పొందఁదగినవానికి, శమదమాదిగుణములుగలవారికే లభ్యుండనిభావము, నిత్య=నిత్యమైన, వైశద్యునకున్ =నిర్మలత్వముగలవానికి, నిష్కళంకుఁడనుట.

క. దేవాసురనరతిర్యక్, స్థావరబహుజంతుపూర్ణసంఖ్యాతిగరా
జీవభవాండఫలావి, ర్భావాకరవపురుదుంబరద్రూజునకున్. 47

దేవ=వేలుపులు, అసుర=రక్కసులు, నర=మానిసులు, తిర్యక్=పసిపులుంగులులోనగునవి, స్థావర=నిలువరములైనవనెడు, బహు=పెక్కులైన, జంతు=మేతాల్పులచేత, పూర్ణ=నిండిన, సంఖ్యాతిగ=ఎన్నికకుమీఱిన, రాజీవభవాండ=తమ్మిచూలిగ్రుడ్డులనెడి, ఫల=మేడిపండ్లయొక్క, ఆవిర్భావ=పుట్టుకకు, ఆకర=ఇరవైన, వపుః=మేననెడి, ఉదుంబరద్రూజునకున్=మేడిమ్రానుగలవానికి, అనఁగా నసంఖ్యాతచరాచర జంతుసంఘాతసంయుతబ్రహ్మాండభాండసహస్రంబులు ఫలంబులు ఏటుకుటంబునం బోలెఁ దనగాత్రంబున నతిమాత్రంబుగ నుప్పతిల నొప్పువాఁడని భావము.

క. దీపితరాగశివాత్మ, స్వపుంత్ర్యక్షునకు నాకపీఠపురాం
శ్రీపెదవెంకటన్నృపధీ, గోపాంబికలక్షునకు విరూపాక్షునకున్. 48

దీపిత=ప్రజ్వలితమైన, రాగ=అనురాగముగల, అనఁగాఁ గామోద్రిక్తురాలైన దనుట, శివా=పార్వతీదేవియొక్క, తన్వీ=కాంతకు, పుంస్త్వమునకున్=మన్మథుఁడైనవానికి, అకువీటిపురము, అంక=చిహ్నముగాఁగల, శ్రీ=సంపద్విశిష్టుఁడగు, పెదవేంకటనృప=పెదవేంకటాద్రిరాజుయొక్క, ధీరూప=బుద్ధిస్వరూపమయిన, అంబక=నేత్రములకు, అతనునకున్=విశదమైనవానికి అనఁగాఁ పెదవేంకటాద్రివాలాయమ్ము శిష్యుని దనహృదయమున ధ్యానించుచుండుననిభావము. విరూపాక్షునకున్=శ్రీవిరూపాక్షస్వామికి, మీఁదటికన్వయము.

వ. సభక్తికసమర్పితంబుగా నాయొనర్పంబూనినరాఘవపాండవీయంబు నకుఁ గథాప్రారంభం బెట్టి దనిన. 49

సభక్తిక=భక్తితోఁగూడుకొన్నట్టి, సమర్పితంబుగాన్=ఒసఁగఁబడినదిగా, నా=నాయొక్క, ఒనర్పన్=రచియించుటకు, పూనిన=కడంగిన, రాఘవపాండవీయంబునకున్=రాఘవపాండవీయమను గ్రంథమునకు, కథాప్రారంభము=కథారంభము, ఎట్టిదనినన్=ఎటువంటిదనఁగా.



శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

రాఘవపాండవీయము.

సవ్యాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

ఆ. వెలయు నఖిలభువనములలో నవారణ
నగరిపు రమకుఁ దల్లి నాఁ దనర్చి
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబల నయోధ్య నాఁ
రాజవినుతి గనిన రాజధాని. 1

రామాయణార్థము. అఖిలభువనములలోన్—సకలజగత్తులలోపల, ని, 'విష్టపం భువనంజగత్', అనియమరము. అవారణ—అనర్గళమైన, నగరిపు—ఇంద్రునియొక్క, రమ—సంపదకు, అవారణపదము రమకు విశేషణము. తల్లి—పోషించునది, నాన్—అనఁగా, ఈ. 'శ్రీయనఁగ గౌరి నాఁ బరఁగు చెల్వ' యని సోమయాజి ప్రయోగము. తనర్చి—ప్రకాశించినదై, రాజ్యలక్ష్మి మిగులన్ ప్రబలఁగా, ఇది యుత్ప్రేక్ష, ఇందుకు లక్షణము చంద్రాలోకమందు, "ఆస్యాత్ప్రేక్షా తథ్యకార్యాదాద్యాదివర్ణనమ్, దృష్టయి దాశరి రాజేంద్రయూ చకాశకల్పకాఖినః" అని. భువనములలో నవారణ, అనుదిక్కున సంధికి ఆంధ్రభాషాభూషణమందు, క. 'మానుగ నిత్యత్వమంత్యము, బూని నుడులకు నచ్చు వోయినఁ బోవు' నను లక్షణమువలన నకారము లోపము. రమ తల్లి యనుదిక్కున, గీ. 'ఋటువకారాంతరూప ప్రకాశితంబు, లైన పుంలింగములు దక్క, నన్నిటికిని, బరఁగ సంబంధషష్ఠిపైఁ బ్రథమయగును, దంతికన్నులు రమపల్కు తరుఫలంబు.' అను లక్షణమువలన షష్ఠ్యర్థమందుఁ బ్రథమాంతరూపము. అయోధ్య నాన్—అయోధ్య యనెడి పేరుగలదై, రాజవినుతిగనిన రాజధాని, వెలయున్—సర్వోత్కృష్టమై వర్తించును.

క. 'కృతిముఖమున దైవనమస్కృతి యొండె నశీర్వచనము కీర్తన మొండేన్, వితతాశీఃపద మొండెను, బ్రతిపాదింపంగ వలయు భద్రాపేక్షన్.' అను న్యాయమున వస్తునిర్దేశరూపమంగళము. క. 'శుభసుఖయుక్తము ధనకన, కభయైశ్వర్యములఁ జేయుఁ గవులకుఁ గావ్య, ప్రభులకుఁ గృతులకు మొదల, న్నభజసనయరగణంబులనుట్లు యరేచా.' అని భీమునిఛందమునందుఁ జెప్పియున్నది గనుక నాదియందు నగణప్రయోగము వెలయుననది శుభపదము వకార మమృతబీజమునా.

భావార్థము. అఖిలభువనములలోనన్, వారణనగరి=హస్తిపురము, పురమత్తల్లి=పురశ్రేష్ఠమైనది, నాన్=అనఁగా, ని. "ముఖ్యశ్రేష్ఠపరార్ధ్యాగ్ర్యప్రాగ్ర్యకాండముఖ్యమల్లజౌ, ప్రశస్తవాచకాన్యమూని" అని అ. అవారణనగరిశబ్దమునకు సమాసమున్న, క. 'పొసఁగం బల్కెడుచోఁ బో, ల్పసఁగిన ప్రథమాంతములపయిం గసడదవ, ల్పసనా రుకచటతపలను, గసడదవల్ దోఁచివచ్చుఁ గవిజనమిత్రా.' అని యాంధ్రశబ్దచింతామణియందును, క. 'ప్రథమాంతవిభక్తులపైఁ, గథితంబు లగు కచటతపలు గసడదవలగుం, బృథివి నవి గజడదబ లగుఁ, బ్రథమప్రసన్నలుగణాంతపదములమీఁద' నని యాం... తునిఛందమందును జెప్పినలక్షణమువలన, పకారమునకు వకారము రావలసియుండఁ దాతంభట్టుగారు కవిలోకచింతామణియందు. క. 'భిన్నపదప్రథమలకును, మన్నపకారంబునత్వ మొందుననియుండన్, మున్నజరూపము పొసఁగను, వన్నెలు... దాల్చు నాశీకాత్మా.' అని విశేషవిధులుగాఁ జెప్పిరి. శా. 'ఆవాలుంగనుపోయి కూనగు మొగం బాగుబ్బపాలిండ్లపెం, పావేదీరుని యాతనూవిలసనం బానొప్పనేఁ జెప్పినన్, గైవారంబగుఁగాని యట్ల్యొడ ... కంపంబుతోఁ గూడె నా, పా... పవె ... ధన్వవను నయ్యబ్జాక్షి వీక్షించినన్.' అని పిఙ్గళియల్లసానిపెద్దనగారి ప్రయోగము. ఉ. 'భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు పుట్టెఁ గదోడనె పుట్టువుత్తనా, ...' మని యిది మొదలయిన కవిత్రయమువారి ప్రయోగములను జూచినందువలన ప్రథమాంతము మీఁది పకారమునకు వకారాదేశము ప్రాగ్వ్యాసమందు విన్యసింపవచ్చును. యతిస్థానమందు రాను. ఇతరత్ర యెట్లైనఁ జెప్పవచ్చునని ... గనుక, వారణనగరిపురమత్తల్లి యని చెప్పవచ్చును, కాఁగానే, సూరపరాజుగారు రీసాఁడటిపద్యమందును విష్ణుభక్తిసుధాకరమునందును గనుఁగొనుము. కానీ... చెప్పినారు. ప్రకృతిను, తన్=ప్రకాశించినదై, అయోధ్య=యుద్ధముచేయ శక్యము గానిది, యోధ్యమశక్యా = అయోధ్యా యనువిగ్రహమందు, "ఋహాలోర్ణ్యత్" అను సూత్రమున ణ్యత్ప్రత్యయాంతము. సమాసపుష్ఠి కొఱకుఁ బెట్టవలెను. నాన్ = అనఁగా, రాజ = దిగ్దేశరాజులచరితసైన, విభూతి గలిగి, రాజధాని=నివాసస్థలమైనది, వెలయును, క్రియ.



క. ఆపట్టణ మేలెడిన్నృపతి, యేపాలుఁడు భ్రుకుటిమాత్ర విముఖితసముదా
టోపారిపంక్తిరథుఁ డు, ద్దీపించు నుదారనీతి ధృతరాష్ట్రుఁ డనన్. 2

భా. భ్రుకుటిమాత్ర=బొమముడిచేతనే, "మాత్రం కార్త్స్న్యేఽవధారణే" అని అ. విముఖిత=పరాఙ్ముఖములుగాఁ జేయఁబడిన, సూ. తత్కరోతీతి ణ్యంతాత్కర్మణి క్త అని క్తప్రత్యయాంతము. "సువర్ణదండైకసితాతపత్రిత జ్వలత్ప్రతాపావలి కీర్తిమండలః" అని నైషధము. సముదాటోప=గర్వాతిశయముతోఁ గూడిన, అరి=శత్రువుల యొక్క, పంక్తి=శ్రేణులయొక్క, రథుఁడు=రథములుగలవాఁడు, విముఖితపదము రథవిశేషణము, ఉదారనీతి=ఘనమైననీతిగలవాఁడు "ఉదారో దాతృమహతోః" అని అ. ధృతరాష్ట్రుఁ డుద్దీపించును.

రా. భ్రుకుటిమాత్ర విముఖితులయిన సముదాటోపారులుగలవాఁడు, పంక్తిరథుఁడు=దశరథుఁడు, "పంక్తిస్స్యాత్ప్రశస్తచ్ఛందోదశసంఖ్యావలీషు చ" అని విశ్వనిఘంటు. ఉదారనీతిచేత, ధృత=ధరింపఁబడిన, రాష్ట్రుఁడు=దేశముగలవాఁడు, అనన్=అనఁగా, ఉద్దీపించును, క్రియ.

చ. తెలివి నతిప్రగల్భుఁ డసదృక్బలుఁ డాతఁడు భీష్మచాపకౌ
శలమె సహాయమై యమరశత్రుల నేపడఁపన్ వలంతియై
నిలుకడ నేలె విశ్వధరణిం దనమిత్రకులంబు వైభవో
జ్జ్వలతఁ దలిర్పఁ బౌరవసుసంతతి రాజుల కెల్ల హెచ్చఁగన్. 3

రా. అసదృక్బలుఁడు=సరిలేనిబలముగలవాఁడు, "సదృక్షస్సదృశస్సదృక్" అని అ. ఆతఁడు=దశరథుఁడు, భీష్మ=భయంకరమైన, చాపకౌశలమె=వింటియందలి నేర్పె, ధనుర్విద్యయనుట, సహాయమై, అమరశత్రులన్=అసురులను, ఏపడఁపన్=కొంచెముపఱచుటకయి, వలంతియై=సమర్థుఁడై, తనయొక్క, మిత్రకులంబు=సూర్యకులము, "ద్యుమణిస్తరణిర్మిత్ర" అని అ. వైభవములయొక్క, ఉజ్జ్వలతన్=అధిక్యముచేత, తత్ప్రసిద్ధిగాఁ దము, తలిర్పన్=ప్రకాశించునట్లుగా, పౌర=పట్టణమువారి యొక్క, వసు=ధనములయొక్క, "వసు రత్నే ధనేఽపి చ" అని అ. సంతతి=సమూహము, రాజులకెల్ల, హెచ్చఁగన్=అధికమగునట్లుగా, విశ్వధరణిన్=సమస్తభూమిని, "విశ్వం కృత్స్నమశేషం" అని అ. నిలుకడన్, వంశపారంపర్యముగా, ఏలెను, రాజులయొక్క సంపద యనుట సిద్ధము. ఇది కావ్యార్థాపత్త్యలంకారము, "కైముత్యేనార్థసంసిద్ధిః కావ్యార్థాపత్తిరిష్యతే" అని.

భా. తెలివిన్=బుద్ధిచేత, అతిప్రగల్భుఁడు, అసదృగ్బలుఁడు, దృష్టిబలసహితుఁడు కానివాఁడు, ధృతరాష్ట్రుఁడు, భీష్మునియొక్క చాపకౌశలమె సహాయమై యమ

రంగా శత్రులను, ఏపడఁపక = వ్యాపించి పెట్టుటకు, ఐలంతియు, మిత్రకులంబు = బంధువుల యొక్క కులము, తేర్చ, పోషణపూర్వకసంబంధమైన, సుసంతతిం = సత్కులమందుఁ గల, "సంతతిర్గోత్రజననకులాని" అని అ. రాజులకెల్లన్ = యయాతి భరతుఁడు మొదలయినరాజులకంటెఁ దఁటికిని, హెచ్చుగ, ఏలెను, క్రియ.

క. సుబలతనయగుణమహిమన్, బ్రబలి తనకు దారధర్మపాలనలీలన్
సొబగొందిన వన్నెదేఁగా, విబుధస్తుతుఁ డప్రధృష్యుండు వెలసెన్ ధరణిన్.

భా. సుబలతనయ = గాంధారి, గుణ = సౌశీల్యాదిగుణములయొక్క, మహిమన్ = మహిమచేత, క. 'వినుతద్వితీయసప్తమి, కిని వఱ్ఱీయుఁడనిభక్తికిని నిడఁగానౌ, విననింపుపుట్టుపట్టున, వను వెడఁగిత్రబంధములఁబయోంబుధిశయనా.' అని కవిలోకచింతామణియందు, ప్రబలి తనకు, దారధర్మ = స్మృత్యుక్తమైనభార్యాసంగ్రహముయొక్క, పాతివ్రత్యాచారముయొక్క యనుట, "ఆర్తార్తేముదితేహృష్టా ప్రోషితేమలినాకృశా, మృతేమ్రియేతయా నారీ సాస్త్రీజ్ఞేయాపతివ్రతా" అని స్మృతి. "ధర్మః పుత్రోత్పాదనమేవాభాయేస్వభావాచారయోః క్రతా" అని అ. పాలనలీలచేత, "ప్రదీప్తతస్యాంతపరం ధమూర్తిస్నౌనిశమ్యధీరాత్రారమగూఢసమ్మదా, అరుంధతీకీర్తిసానిరుంధతీబబంధపక్షేవదృశాపతివ్రతా" అని బాలభారతమందును జెప్పియున్నది గనుక, సొబగొందిన = ఒప్పినట్టి, వన్నెదేఁగా "అనుకూలాంవిమలాంగీం కులజాంకుశలాంసుశీలసంపన్నాం పంచలకారాంభార్యాం పురుషః పుణ్యోదయేలభతే" అని చెప్పఁగను. విబుధస్తుతుఁడు = పెద్దలచేత స్తోత్రముచేయఁబడినవాఁడు, "విబుధఃపండితేదేవే" అని వి. అప్రధృష్యుఁడు = అధృష్యరాష్ట్రుఁడు, వెలసెను.

రా. సుబలత = బలిమి, బహుస్త్రీమహిమాఁడ్రుతుల్పుష్యవూరతిగా, నాయగుణమహిమచేతఁ బ్రబలి యందారధర్మపాలనలీలచేత సొబగొంది తనకున్నదేఁగా, ఈయర్థముననుసుబలతనయనదిత్రైపదము. విబుధ = దేవతలచేత, స్తుతుఁడు, అప్రధృష్యుఁడు = దశరథుండు, వెలసెను, అర్థాంతరము. సుబలతన్ = బలిమిచేతను, ఆయగుణ = భాగ్యంతరగుణములయొక్క, "ఆయుశ్శుభావహోవిధిః" అని అ. "గుణఃప్రధానేశత్రాదౌ మౌర్వ్యాంసూదేవృకోదరే" అని వి. మహిమచేతఁ బ్రబలి, ఈదారధర్మపాలన = సృష్టినిగ్రహానుగ్రహాదిధర్మములయొక్క సంరక్షణము, లాస్యసత్రశ్రోతయుచిత స్త్రీలింగమునసుసహితస్వామిత్వయాంతము గనుకఁ బాలనశబ్దము స్త్రీలింగము. ఉ. 'పాండుసైన్యసంఘపరిపాలనసేయుచుసత్త్వదయంచుఁ గ్రిన్, స్థాంద దక్షిణకసంతశుపర్ణకీతగృహయుగ' నని సోమయాజియు స్త్రీలింగముగాఁ బ్రయోగించినాఁడు. శంతనంకటేశ్వరములు లక్ష్ముప్పత్త్యయాంతము లైనప్పుడు నపుంసకలింగములు నపుంసకలింగములును గల నియమముననుసారివిశేషణముగ, వన్నెదేఁగా, ఈయర్థమున ధర్మపాలనయనది కర్తృపదము, వెలసెను.

క. అని నీడు లేనికడిమిం, దనరారు నతిప్రతాపి • తదనుజుఁ డతఁ డు
ర్విని గలనృపతుల నందఱ, ననఁ గరిగాఁపులుగఁ జేసె • దర్పస్ఫురణన్. 5

రా. అనిన్=యుద్ధమునందు, కడిమిన్=శౌర్యముచేత, తనరారునట్టి, అతిప్రతాపితదనుజాఁడు=మిక్కిలి తపింపఁజేయఁబడిన దనుజులుగలవాఁడు, "సకలసంయుగమూర్ధ్ని సహాయతాం మఘవతః ప్రతిపద్య మహారథః, స్వభుజవీర్యమవాపయదుచ్ఛ్రితం సురవధూరవధూతభయాశ్శరైః" అని కాళిదాసు చెప్పినాఁడు గనుక, అతఁడు=దశరథుఁడు, నృపతులనందఱ నరిగాఁపులుగఁ జేసెను.

భా. అతిప్రతాపి=అధికప్రతాపముగల, తదనుజాఁడు=అధృతరాష్ట్రునితమ్ముఁడైనపాండురాజు, కర్మధారయము; తనరారును, అతఁడు=అపాండురాజు, నృపతుల నరిగాఁపులుగఁ జేసె నని యన్వయము.

క. తా నన్నమాట యింద్రున, కైన నలంఘ్యమయి పేర్చు • నట్లుగ నెంతేఁ
బూనిక సెల్లింపుచు జగ, తీనుతవిక్రముఁ డొనర్చె • దిగ్విజయంబున్.

భా. తాను, అన్నమాట=జ్యేష్ఠుఁడైన ధృతరాష్ట్రునివాక్యము, కడమయర్థము సులభము.

రా. తానన్నమాట=తాఁ బాడినమాట.

సీ. ధృతిఁ [illegible]తిమద్రభూ • పతుల నెయ్యపుఁగన్య,
కలననవాలుఁ దూ • ష్కుల జయించి
యలరారునతనుఁ • యశ్శీల వరియించె,
యవనసౌరాష్ట్రభూ • ధవుల గెలిచె
ద్రవిడకళింగసా • ల్వవిదర్భవసుధాధి,
పతుల నోడించి క • ప్పములు గొనియెఁ
జోళనేపాళపాం • చాలకేరళమత్స్య
వత్సభూపతులగ • ర్వం బడంచె
తే. శకయుగంధరఘూర్జరా • శ్మంతసింధు
లాటభూపాలముఖ్యుల • నోటుపఱిచె
జగతిఁ గోసలకేకయ • మగధులతన
యలవరించినయాజ్ఞలో • మెలఁగఁ జేసె. 7

రా. ధృతిన్=ధైర్యముచేత, కుంతిమద్రదేశాధీశ్వరులను, నెయ్యపుఁగన్యకల కన=ఇంద్రునికొఱకై జగడము సేయునట, ఈదిక్కునఁ గొందఱు కావ్యాలంకారచూడామణియందు, గీ. 'శత్రుతుల హేమచంద్రత్రివిక్రమాదు, లానఁబాపిరి ప్రాక్ప

తంబునకుఁ బ్రోవ, నంధ్రభాషయుఁ బ్రాకృతాన్వయమె కాన, వలయుఁ దల్లక్షణంబులు వరుసఁ దెలియ. క. వదలక నిద్రాక్షరములు, పొడివిసర్గములు దూలిపోఁబలుకఁగ న, దనకై ప్రాకృతనిధముగు, నది తద్భవపదము నాఁగ నభిమతమయ్యె' నని చెప్పినలక్షణమువలన, కన్యాశబ్దము ప్రాకృతమున, 'షనయామ్ = అనాదిప్రత్యయానాం మకారనకారయకారాణాం లోపస్స్యా' త్తని కియ్యాపడికి లోపమువచ్చి, 'శేషాదేశస్యాగ్రాహో ఘోః = అనాదిష్టస్యాచః పరస్యసంయుక్తాదేశస్యాహారస్యచ లోద్విత్వంభవతి' అని నకారద్విత్వమునువచ్చి యంత్యకకారము లుప్తమై యుపర్యకారమునకు యకారశ్రవణము రాఁగా, కన్నయా అనియుండును. ప్రాకృతాపభ్రంశరూపమై తద్భవ మయ్యెనేనిఁ, దెనుఁగునఁ గన్నియ యనవలెను. కన్యాశబ్దమే తద్భవమయ్యెనేనిఁ గన్నెయని యుండును గనుక బహువచనమందుఁ గన్నియలు కన్నెలనవలెఁగాక భారతార్థమందుఁ గన్నెకలనని కన్యాశబ్దముమీఁద నంత్యకకారము యకారముగాకయే మధ్యత్వము వచ్చి తెనుఁగైయుండదు. ఎట్లువిచారించినను, రెండర్థములకు సరిపోదని సందేహింతురు, గ్రంథకర్త కన్నెకలననయని యేత్వము నిలుపఁజెప్పలేదు, అది లేఖకదోషము. గీ. 'పుడమి స్త్రీలింగశబ్దంబు కడకకార, మునకు వచ్చుయకారంబు గనఁగఁగొన్ని, యెడల నేత్వంబునగుఁ గియ్యపడియు నగును, జడ్డనుగుచోట నైకాటచక్రశమన. గీ. 'వధునికఁ జెల్లు వదనియువదినెయనఁగ, నర్ణికకుఁజెల్లు వన్నియవన్నెనన్య, యనఁగనీరీతి మాత్రికంబునకుఁ జెల్లు, ముత్తియము దొడ్డముత్తెము ముత్య మనఁగ.' ముక్తయే మౌక్తికము. అని. కవిలోకచింతామణియందుఁ జెప్పినలక్షణమువలనఁ గన్యాశబ్దముమీఁద దెనుఁగునఁ గన్యయనికియ్యపడియుండనే చెప్పినారు కాఁగా భారతార్థమందు గన్యకలనని చెప్పవచ్చును. తత్సమపదము, ప్రకృతము, వాలుఁమూపులన్ = తీక్ష్ణబాణములచేత, జయించి, అతను = విస్తారములయిన, జయశ్రీలను వరియించెను, కోసలకేకయమగధుల యొక్క, తనయలన్ = కౌసల్యాకైకేయీసుమిత్రలను, వరించి నయాజ్ఞలో మెలఁగఁ జేసెను. తనయలవరించి, కోసలకేకయమగధులను నయాజ్ఞలో మెలఁగఁజేసెననియుఁ జెప్పవచ్చును.

భా. ధృతిన్ = సంతోషముచేత, "ధృతిర్యోగాంతరే స్థైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని వి. కుంతిమద్రభూపతులయొక్క, నెయ్యఁపుఁగన్యకలన్ = కుంతీమాద్రులను, ననవాలుదూపులన్ = పుష్పబాణములచేత, జయించి, అలరారు = ఒప్పుచున్న, అతను = మన్మథునికి, జయశ్రీలన్ = జయశ్రీలైనవారిని, కన్యకలకు విశేషణము, వరియించెన్ = వివాహమాయెను, కడమసమానార్థము. కోసలకేకయమగధులన్ = ఆదేశములరాజులను, 'తద్రాజస్యబహుషు తేనైవాస్త్రియాం' మని అణ్ప్రత్యయలోపము. తనయొక్క, అలవరించిన = నియమించిన, క. 'ఉప్పుగఁ బేరయచ్చులపై, యచ్చు యకా

రంబు వాల్చు నబలాయీవే, యిప్పుడపూర్వము గావని, యచ్చెరువై యుండెనా నుదా హరణంబు' అని గాంధర్విభాషాభూషణము. అజ్ఞలో వెలుఁగఁజెను.

సీ. కొందఱు తెసవార్త ♦ కొనసాఁకినంతన,
 కొందఱు వృత్తాంత♦గురుతఁ దనఁ
గొందఱు భేరికా♦ఘోషంబు లాలించి,
 కొందఱు బలరజో♦బృంద మరసి
కొందఱు నాసీర♦కోలాహలంబునఁ,
 గొందఱు వాణికేతు♦కోటిపీకుఁ
గొందఱు కోదండ♦గుణటంకృతులు విని,
 కొందఱు హయక్రియా♦ఘులనఁ జెంగి
తే. కొంద ఱాకటిరెండేటుల♦కొలఁది గలిగి
విపినగ్రహగేహనృపతులు ♦ విరిగి పాఱి
వనని యొందుచు యుద్ధవి♦హారవమునకు
మాఱులేకయ విహరించె ♦ మనుజవిభుఁడు. 8

భా. రా. కంటికిని సమానము, భేరినిఘోష మనెడు దిక్కునఁ దెనుఁగుపక్షి.

మ. తలఁపం జొప్పడి యొప్పు నప్పుడు తదు♦ద్యచ్చైత్రయాత్రాసము
 స • ఖ్య
త్కలికారింఖదసంఖ్యజయవ♦త్కంఖాణరింఖావిశృం
ఖలసంఘాతధరాపరాగపటలా♦క్రాంతంబు మిన్నే యన
ర్గళహేషారవనిర్గళద్గగనరే♦ఖాలేపపంకాకృతిన్. 9

రా. ప్రా. కందర్థములకు సమానము, తత్=ఆరాజుయొక్క, ఉద్యత్=ప్రకాశించుచున్న, చైత్రయాత్రయందు, సముత్కలికా=అధికోత్కంఠచేత, "ఉత్కంఠోత్కలికే సమే" అని అ. రింఖత్=సంచరించుచున్నవై, అసంఖ్యములైన, సంఖ్యా=యుద్ధములయందు, "మృధమాస్కందనసంఖ్య" మని అ. జయవత్ = జయములు గలవియునైన, కంఖాణ=అశ్వవిశేషములయొక్క, రింఖా=గొరిసెలచేత, విశృంఖలవరానట్లుగా, సంఘాత=త్రొక్కఁబడిన, ధరా=భూమియందుఁగల, పరాగ=ధూళియొక్క, పటలముచేత, ఆక్రాంతంబు=ఆక్రమింపఁబడినదైన, మిన్నేఱు=ఆకాశగంగ, కర్తృపదము, అనర్గళమునైన హేషారవముచేత, నిర్గళత్=పడుచున్న, గగన=ఆకాశముయొక్క, రేఖా=బీఁటికలకు, ఆలేపార్హమైన, పంక=బురదయొక్క, ఆకృతిన్=సామ్యముచేత, తలఁపన్=ఊహించుటకు, చొప్పడినదియై, ఒప్పెను. "సంబంధాతిశ

యోక్తిస్స్యాద యోగేయోగకల్పనమ్, సౌధాగ్రాణిపురస్యాస్య స్పృశంతి విధుమండలి" మని సంబంధాతిశయోక్త్యలంకారము.

చ. తురగఖురాహతిక్షితిజ ♦ నూళివయస్థగితాంబరంబుతో
నొరయుచుఁ దచ్ఛముగజస ♦ ముత్కరనుప్పును చూడ నొప్పె ది
క్కరివరయూథముత్సరవి ♦ గాఢసఁజేసి సమస్తమైనయు
ద్ధర దనపైకి నెత్తుకొని ♦ తాల్చెడినో యనుచుండఁ జూపఱుల్. 10

భా. రా. రెంటికిసమము. సులభము.

మ. జవనద్ఘోటకపాటికక్షితిరజ ♦ స్సంక్రాంతివే నింకుసిం
ధువులం గ్రమ్మఱ నుద్వికేణ దివికిఁ దో ♦ ర్జోనించెఁ దన్నాగముల్
నవనిర్యన్మదనిర్ఝరౌఘమున శుం ♦ డాశీకరోర్ధ్వప్రవ
ర్షవిధిం దానుజేసి సింధురములర్ ♦ ప్రఖ్యాతి గాంచెం గరుక్. 11

తా. భా. రెంటికిసమము, ఇంకు=ఇంకెను, సింధువులక్ = సముద్రములను, ఆకాశగంగను, "దేశేనదవిశేషేబ్ధౌసింధుర్నా సరితిస్త్రియామ్" అని అ. నేలధూళి సర్వత్రవ్యాపించి యాకాశగంగను సముద్రములను నింకించె నని యతిశయోక్తి. తన్నాగముల్ = అనేనాగజములు, నవనిర్యన్మదనిర్ఝరౌఘములచేతను, "ప్రవాహోనిర్ఝరోఝరః" అని అ. "ఓఘోబృందేంభసాంరయే" అని అ. శుండా = తొండములయొక్క, "శుండాతుబలహస్తిన్యాం మదిరాకరిహస్తయోః" అని వి. శీకర=జలకణములయొక్క, ఊర్ధ్వప్రవర్ష విధిక్ = పైవఱుగాఁ జల్లుటచేతను, తోర్జోనిక = గూఁడుకిన, దివికిక్ = ఆకాశమునకును, క్రమాలంకారము. ౘ. 'ద్యోశబ్దమునకు దివి యున, భూశబ్దంబునకు భువియుఁ బూనఁగఁజలయుఁ, నౌశబ్దము నావయుఁ రో, రైశబ్దము రాజపదము రాజనఁజెల్లు' నని తాతంభట్టు. క్రమ్మఱక్ = తిరుగ, నించెను. క. 'స్థావరత్రిపుత్రీ తుల, కేవలభవనఁ గ్రియాలంకలచుఁ నేకవచనముల్, దేవమనుష్యాదిక్రియా, భావింపఁగ నేకవచన బహువచనంబౌ' నని కేశన. దానుజేసి = ఆయుకనుకనే, సింధురములు. సింధూక్ రాంతిదదతీతి సింధురాః, రాదానేయనుధాతువు, ఈయర్థముగలసింధురములకెడి ప్రఖ్యాతిని గరుడగాంచెను, నిరుక్త్యలంకారము. "నిరుక్తిర్యోగతోనామ్నా మన్యార్థత్వప్రకల్పనమ్, ఈదృశై శ్చరితైర్జానే సత్యందోషాకరోభవాక" అని చ.

సీ. గంభీరవేదిక ♦ కూలలక్షితంబులై,
తనరాగుభద్రదం ♦ తావళములు
నారత్నసింధుగాం ♦ ధారాదిభవములై,
కొంటలుక్రీవ్యక్తి ♦ ఘోరాకములు

పదునాల్గుజాతులం • ద్రిదశకాంతల మీఱు,
పద్మినీజాతిసౌ•భాగ్యవతులు
కడు నద్భుతములైన • కనకరత్నాంశుక,
చందనాదిసువస్తు•సంపదలును

తే. నఖిలదిగ్దేశభూపన•మర్పితంబు
లగుచు నరణంబుగతిఁ దోన • యరుగుదేఁగ
దనువరింపజయశ్రీలఁ • గొనుచు నతఁడు
పురికిఁ జనుసాంపువాఁగగో•చరతఁ బరఁగె. 12

భా. రా. రెండర్థములకుసమము, గంభీరవేదులనెడుగజవిశేషములయొక్క లక్షణములచేత, లక్షితంబులై, కనుపట్టినవై. "త్వగ్రుధిరాచ్ఛోణితస్రావా న్మాంసస్యదళనా దపి, ఆత్మానం యోనజానాతి సస్యాద్గంభీరవేదితా" యను మృగచర్మీయమందును, "చిరకాలేనయోవేత్తి శిక్షాం పరిచితామపి, గంభీరవేదీ విజ్ఞేయ స్సగజో గజవేదిభిః" అని రాజపుత్రీయమందునుఁ జెప్పఁబడియున్నది. తదరారు=ఒప్పుచున్న, భద్రదంతావళములుఁ బ్రస్ఫురజ్జవంగులును, అరట్టసింధుగాంధారాదిభవములై కొఱలులు=చెలఁగుచున్న, తురగంబులు యశ్వములు ఉత్తమములు గనుక, శ్రీవృక్షకీశ్వరోటకములు, "పక్షోభావావర్తౌ కంఠేభ శేవ్యస్య చరోచమానః, శ్రీవృక్షనామకాయస్సభవేత్ పుష్టిప్రదాతాభివృద్ధయే స్యాత్" అని శాలిహోత్రీయము. "శ్రీవృక్షకీవక్షసిచే ద్రోమావర్తో న సంశయః" అని వైజయంతియును టువు. పదునాల్గుజాతులకా = బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, వ్యాపారిక, గోరక్షక, శిల్పక, పల్లవాహక, కుంభకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్రచ్ఛేదక, చర్మకార, జలఘాత, లుబ్ధక, చండాల, మాతంగు లనెడు పదునెనిమిది జాతులందు, బ్రాహ్మణజాతియును నరబాహుళ్యలయిన లుబ్ధకచండాలమాతంగజాతులును విన్నా కడమ పదునాలుగు జాతులయందును, త్రిదశకాంతలమీఱుచున్న పద్మినీజాతిసౌభాగ్యవతులును, పద్మినీజాతిలక్షణము రతిరహస్యమందు, "కమలముకుళమృద్వీ ఫుల్లరాజీవగంధీ సురతపయసి యస్యాః సౌరభం దివ్యమంగే, చకితమృగదృశాభే ప్రాంతరక్తే చ నేత్రే స్తనయుగళ మనర్ఘ్యశ్రీఫలశ్రీవిడంబి, తిలకుసుమ సమానాం బిభ్రతీనాసికాంచ ద్విజగురుసురపూజా శ్రద్దధానాసదైవ, కువలయదళకాంతిః కాపిచాంపేయగౌరా వికచకమలకోశాకారకామాతపత్రా, వ్రజతి మృదుమరాళీలం రాజహంసీవతన్వీ త్రివళివళితమధ్యా హంసవాణీసువేషా, మృదుశుచిలఘుభుంక్తే మానినీగాఢలజ్జా ధవళకుసుమవాసో వల్లభా పద్మినీ స్యాత్" అని చెప్పియున్నది. చందనాదిసువస్తుసంపదలును, అరణంబు= కారణమువిచ్చినట్లు, తోన=వెంటనే, కడమ సుగమము.

క. తనపాండుసమాఖ్య జగం
బున వెలయఁగ నిట్లు సకల♦భూపాలుర నా
త్మనిదేశవర్తనులుగా
నొనరించె నితాంతవైభ♦వోజ్జ్వలుఁ డగుచున్. 13

రా. ఈపద్యమునకుఁ గర్తృపదము నరనాథుఁడని ముందరిపద్యములో నున్నది. పాండు=శుభ్రమైన, "హరిణః పాండురః పాండుః" అని అ. సమాఖ్య=కీర్తి, "యశః కీర్తిస్సమాఖ్యాన" అని అ. కడమ సులభము.

భా. తనయొక్క—పాండుసమాఖ్య = పాండురాజను పేరు, "అభిఖ్యాహ్వాభిధానంచ" అని అ. కడమ సులభము. సం, ఉపసర్గము.

వ. ఇట్లు యథేష్టభోగంబులఁ బ్రవర్తిల్లుచు నొకనాఁడు తపసమయంబున. 14

చ. శ్రమ ముడుగుం దనూజడిమ ♦ జాఱుఁ జలాచలలక్ష్యవేధన
క్రమము తెలియంగవచ్చు మతిఁ ♦ గానఁబడుం బరజాతిభీతికో
పములవిచేష్టితంబు లివి ♦ భావమునం దలపోయ నన్నిచం
దములఁ బ్రియంబె యంచు నర♦నాథుఁడు వేఁటకు నుద్యతాత్ముఁడై.

రాజులకు నేకార్థము—వేఁట ప్రశస్తమని, "పరిచయం చలలక్ష్యనిపాతనే భయరుషోశ్చ తదింగితబోధనం, శ్రమజయాత్ప్రగుణాం చ కరోత్యసౌ తనుమతోఽనుమతస్సచివైర్యయౌ" అని కాళిదాసు తెలిపినాఁడు. [illegible] "[illegible]" అని చెప్పియున్నది గనుక అన్నివిధములఁ బ్రియమె యంచు చెప్పెను. నరనాథుఁ డనెడి దిక్కున దాపలినున్నదని [illegible] చెప్పినందుకు లక్షణము కవిలోకచింతామణియందు, గీ 'ఉపవనాద్యాశ్రయ[illegible] దాపలించి, యొకర [illegible] లుండదేని, [illegible], [illegible] గొందఱు సుకవుల మతమున చ. [illegible] పాణులు, దనమునఁ గల్గుఁబో సుగుణత్వము [illegible], దనమునఁ గల్గుఁబో మనుజనాథతనుస్ఫుటదర్పనాశముల్, బనమునఁ గల్గుఁబో [illegible] నివాసను [illegible] కోటికిన్—.' అని కావ్యాలంకారచూడామణి.

క. అతివినయాన్వితకుంతియు
ధృతిమహిమాద్రియగు నగుఁను [illegible]
గితమహిమాద్రిగు [illegible]
జతురమృగయు [illegible] నరిగెన్. 16

భా. అతివినయాన్వితె = అత్యంతవినయముతోఁ గూడిన, కుంతియు, ధృతి= ధైర్యమునను, మహిన్=స్థానమైన, మాద్రియును, క. 'వంతా యనుకో వనితయు, జననియని పలుకుచోట జననియును వన్తూ, యనుచో వనుపుగ నాఁగుడనఁ, జనునా యాయూలు మొదలఁ జనుపలుకులకు' నని కుంతియు మాద్రియు నన్నందురుఁ గావ్యాలంకారచూడామణియందు లక్షణము. నగుమన్=నవ్వుచును, అత్యంతి=అత్యంతసంతోషరసముచేత, తరంగిత=పరంపరలుగలదైన, తదస్యసంజాతంతారకాదిభ్యఇతచ్ఛని యితచ్ప్రత్యయాంతము. మతుల్=బుద్ధిగలవారై, తనుఁగొలువఁగ, చతుర=సమర్థులైన, మృగయులు=వేఁటకాండ్రును, "మృగయుర్లుబ్ధకశ్చస" అని అ. ఏకు దేరఁగా, వనికిన్=వనమునకు, చనియెను.

రా. అతివినయాన్వితుడైన, కుంతియుక్=ఈటెలుగలవారు గలవాఁడు, "ప్రాసస్తుకుంత" అని అ. "కుంతాఃప్రాసంతీతికుంతినః" అనెడునర్థమునందు ఘుమీఁద బహుప్రీహి, ఈదిక్కునఁ గ త్రర్త్వయరహితముగాఁ జెప్పినందుకు ఘోరవిప్రయోగము. "పృసుకదంబకదంబకరాజితం ప్రఘితమాలతమాలవనాకులం, లఘుతుసారతుసారజలచ్యుతం ధృతసదానసదాననదంతినమ్" అని ధృతిమహీనను, అద్రి ముక్=పర్వతమై నవాఁడును, అర్థాంతరము, ధృతిమన్=ధైర్యలక్ష్మిచేత, హిమాద్రి కిన్=హిమవత్పర్వతమునకు తీనాఁడును, అగుచు, కొలువఁగన్=కొలిచెనునిత్రములై, మృగయులు, ఏకు దేరన్=ఉరఁగా, చనియెను.

వ. ఇట్లు చని చని వివిధమృగంబులు వేఁటాడుచుం జిని దగ. 17

భా. రా. రెంటికి సరి సులభము.

క. నెలకొని యుండెను సాలబ్బలియుఁడు శిశిరనగరుచిరపరిసరమహిమన్ గలయగుచుం బ్రోకతా, విలసనములు డెందమునకు విందొనరింపన్. 18

రా. అబ్బలియుఁడు=దశరథుడు, శిశిరనగ=శీతలవృక్షములచేత, "శైలవృక్షౌ నగావగౌ" అని అ. రుచిర=మనోహరములయిన, పరిసర=ప్రాంతభూములయొక్క, "పర్యంతభూఃపరిసరః" అని అ. మహిమంగల=మహిమనుగలిగినదై, అతనున్నయున్నచో నెఱసున్నవచ్చినందుకులక్షణము క. 'వఱలుచలుపదహల్లాసం, బిరుద న్నెల కొన్నయట్టిదింకువు లెల్లన్, నెఱయఁగ నూదుమఁ దేలుచు, నొప్పై యరుఁగెఱుఁగు నెల్లమందుం గృతులన్.' అని యాంధ్రభాషాభూషణము. తనసతమసానదియొక్క, తెనుఁగుసృష్టి, తీర=గట్టులయందుఁగల, సికతా=ఇసుకదిబ్బలయొక్క, "సికతావాలుకాయాంచ సైకతేష్యామయాంతరే" అని వి. విలసనములు=ఒప్పిదములు, అత్యంతము, డెందమునకున్=మనస్సునకు, దీశేయుపదము, విందొనరింపన్=వేఁటఁదనియుండు, నెలకొనియెన్=స్థిరుఁ డయ్యెను.

భా. అబ్జారివంశుఁడు = పాండురాజు, శిశిరనగ = హిమవత్పర్వతముయొక్క, రుచిరమైనపరిసరమహియందు, మంగళకీర్తన = అప్రతిశయములయిన, సతీ = సుందరీమణు లయొక్క, రసికతావిలసనములు = రసికత్వవిలాసములు, మంగళకీర్తనశబ్దము రసికత్వ మునకు విశేషణము, డెందమునకు విందొనరింపఁగా వేఁటతమిచేత మహీకాంతుఁడు నెలకొనియె నని యన్వయము.

ఉ. హారిమృగవ్యసనవ్యవహితాదరుఁ డాధరణీశశేఖరుం డ
ధ్వారచితశ్రమాకలితుఁడై కడు మెచ్చె సురాపగాజలా
సారసమాగమార్ద్రితను సారససారససారసౌరభో
దీరణకారణంబు నతిధీరసమీరకిశోరవారమున్. 19

భా. హారి = ఒప్పుచున్న, మృగవ్య = వేఁటయందు, "ఆచ్ఛోదనం మృగవ్యం స్యాదాఖేటో మృగయా స్త్రియా" మని అ. వ్యసన = మోహనముగా, విహిత = చేయఁబడిన, ఆదరముగలవాఁడు, ఆధరణీశశేఖరుఁడు = పాండురాజు, అధ్వ = మార్గమందు, ఆరచిత = చేయఁబడిన, వేఁటచేతఁ జేయఁబడినదగుట, శ్రమ = బడలికచేత, అకలితుఁడై = అలసినవాఁడై, సురాపగాజలాసార = గంగాజలప్రవాహములయందు, "ధారాసంపాత ఆసారః" అని అ. సమాగమ = పరస్పరసాంగత్యమునకు, ఆర్ద్రిత = తడుపఁబడిన, సారస = బెగ్గురులుగల, సారస = తామరలయొక్క, సమాగమార్ద్రితను [illegible] పద్మములకు విశేషణము. సార = ఉత్కృష్టములయిన, సౌరభ = వాసనలయొక్క, ఉదీరణ = విస్తరించుటకు, కారణంబు = హేతువైన, అతిధీరములయిన, సమీరకిశోర = మందమారుతములయొక్క, వారము = సమూహమును, కడుఁ, మెచ్చె, క్రియ.

రా. హారి = హారములు గలవాఁడు, మృగవ్యసనవ్యవహితాదరుఁడు, ఆధరణీశ శేఖరుఁడు = దశరథుఁడు, సురాపగాజలాసార = గంగాప్రవాహమునందు, [illegible] ఆగమ = శ్రుతిస్మృతులెల్ల, ఆర్ద్ర = [illegible]మయినది, ఆగమార్ద్ర [illegible] మయినది యని దుఃఖపడు [illegible], తనుసారస = [illegible], కడు [illegible], [illegible] చెప్పుట.

సీ. పుడమిఱేఁ డీరీతిఁ గడఁగి డెందపుఁ బ్రొద్దు,
వ్యాహార్తిలన మఫలి మించె
గానముగోఁ దారు మృగంబులకై నడచి,
కైకొని యానమాత్రకన్యకలఁ
దనరుచొక్కపుఁ బురాణమునిదంపతులు దమ,
కంబులు దేర నయ్యంబు మీఱ.

నని చిన తత్ప్రియతనయుండవారిత,
కారుణ్యుఁడై పూని కలశమంబు
తే. మగ్నముగఁ జేయుచప్పుడు భుగ్నహృదయుఁ
డగుచు విశితశరవిశేషాభిహతిని
ద్రెళ్లనేసి నాఘనులసద్దృష్టినియతి
బ్రుంగఁ గేవలసారంగబుద్ధిఁ జేసి.

రా ప్రసమి=భూమికి, ఱేఁడు=రాజైనదశరథుఁడు, ఇట్టివంటివి తద్భవపదములు. సీ. 'యోధులు జోదులు యోగంబు జోగంబు భేదంబు బిందంబు పృథివి ప్రసమి' యని కావ్యాలంకారచూడామణియం దుదహరించినవి గనుక ముందరను తెలిసికొనవలది. ఈరీతిన్=ఈప్రకారముగ, కడఁగి=ఉద్యోగించి, డెందము=మనస్సు, సీ. 'వెన్నను విన్నవా విరవంతవాగఁటు డెందఁటు త్రొవ్వడి దెల్లపాటు' ఇటువంటి పల్లను దేశ్యపదములని యాగ్రంథమందె చెప్పినాఁడు. మృగవ్య=వేఁట యందుఁగల, అపారఖేలనము=అధికవిహారయున్న, తిక. 'జంగమం దములు దక్క ధరం గలపదముల ద్వితీయాక్షరము నగుచో, జంగదము లూడ్చె సతి నూ, త్నాంగదములు దాల్చె నా నుదాహరణంబు' లను నాంధ్రభాషాభూషణా ద్యుదలిలక్షణమువల్లఁ ప్రాసము ద్వితీయాక్షరము. కానలోన్=అడవియందు, తారు=సంచరించెడి, మృగంబులకై=మృగములకొఱకు, వడిఁ గైకొని, అసమ=సరిలేని, అస్త్రశిక్షలవలన్=బాణప్రయోగగతిచేత, తనరుచున్=ఒప్పుచున్నవాఁడై, చప్పుడు విని యుని ముందరిపద్యము. ఒక్కపురాణమునిదంపతులు=ఒక్కవృద్ధమునిస్త్రీపురుషులు. "పురాణప్రతనప్రత్నపురాతనచిరంతనాః" అని అ. "జాయాయా దంభావజంభావౌ వానిపాత్యేతేప త్యౌ" అనువార్తికమువల్ల జాయాశబ్దమునకు దం జం అనునాదేశము, "దంపతీ జంపతీ జాయాపతీ" యని అ. అంబులు దేరన్=నీళ్ళుదెచ్చెదునిమిత్తమై, క. 'గురువులు గురులనఁగొల్తురు, గురువులచే గురులకొఱకు గురువులవలనన్, గురులకు ధ్వదనర్చును, గురువులయందుఁడుసకలగుణములు నెప్పుడున్.' అని కావ్యాలంకారచూడామణియం దుదహరించినవి గనుక, అంబువులు+అంబులని రెండువిధములఁ జెప్పఁదగును. సెయ్యంబుమీఱ, అనిచిన=అంపిన, తత్ప్రియతనయుండు=ఆమునిపుత్రుఁడు, అవారితకారుణ్యుఁడై పూనికలశము, అంబుమగ్నముగఁజేయుచప్పుడు=నిల్లుముంచెడుధ్వనిని, భుగ్నహృదయుఁ డగుచున్=సరళముగాని మనస్సుగలవాఁడై, "ఆవిద్ధంకుటిలంభుగ్నం వేల్లితం వక్రమిత్యపి" అని అ. విని, శిత=వాఁడియైన, శరవిశేష=శబ్దభేది యనెడు బాణవిశేషము యొక్క, అభిహతిన్=దెబ్బచేత, అసద్దృష్టి=మంచివివేకము. "దృష్టిర్జ్ఞానేక్ష్ణదర్శనే" అని అ. నియతిన్=విధిచేత, "భాగ్యం స్త్రీనియతిర్విధిః" అని అ.

భ్రమంగన్ = తొందరపడఁగా, సారంగబుద్ధిఁ జేసి = ఏనుఁగనెడిబుద్ధిచేత, "సారంగ శ్చాతకే భృంగే కురంగే చ మతంగజే" అని అ. అఘునకున్ = అమునిప్రవృత్తిని, త్రొక్కి చేసెను.

భా. పుడమిఱేఁడు = పాండురాజు, ఈరీతిఁ గడఁగి, ఇంక భిన్నాన్వయము, కిందము, మృగ = మృగదంపతులయొక్క, వ్యాపార = రతివ్యాపారమువంటి, ఖేలనము = క్రీడను, "మృగీచవశ్చిగశ్చప్యృగౌ ప్రమాన్ స్త్రియా" మ్మను సూత్రమున నేకశేషము "మృగయోర్వ్యాపారః మృగవ్యాపారః" అని సమాసము అక్షీలంబంపఁగా, తారు = తాము, అ. 'ఒత్తు నక్షరములు నొనరంగ జఘలుర్ధ, ఠసుసహాల నిమూషి జడ్డగాని, లోను వచ్చు తెనుఁగులను దీర్ఘములమీఁద, బండిరాను లేదు పద్మనాభ' యని వెల్లంకిపుల శ్రీమత్ దైవతాతంభట్టుగారు కవిలోకచింతామణియందుఁ జెప్పినారు గనుక తారు సంచరించెదురనుదిక్కునను రేఫమే. మృగంబుల = మృగములయొక్క, కైవడిన్ = రీతిచే, అసమాస్త్రకర్మకలనన్ = మన్మథవ్యాపారాసక్తిచేత, కలితౌ తాను నేను వచ్చినారు గనుక, తనరు = ఒప్పవట్టి, చొక్కపు రాణన్ = మంచియనురాగముచేత, రాగ శబ్దమునకు రాణ యనునది మాగధిరూపము, మునిదంపతులు, తమకంబులు జెగన్ = తమిపుట్టఁగా, నెయ్యంబు = నెనరు, మీఱ ననిచిన, తత్ప్రియతన = [illegible] తాత్పర్యముచేతనే, ఉండఁగా, పుడమిఱేఁడు వారికి కారుణ్యుఁడై యను పూర్వాన్వయము. పూని = ఉద్యమముచేసికొని యచట, కలశమంబు = కలిగినశాంతినంతటిని, ఖిన్నముగఁ జేయుచున్ = అడఁచుచును, అపుడు, వినిశిత = మిక్కిలిఁ దీక్ష్ణమైన, శరవిశేషము యొక్క యభిహతిచేత, సద్ధృష్టి = వివేకులయొక్క, నియతి = నియమము, వ్యర్థాచారమనుట, భ్రమంగన్ = తప్పఁగా, సారంగబుద్ధిఁ జేసి = లేళ్ళనెడిబుద్ధిచేత, అఘునకుఁ ద్రొక్కి చేసెనని యన్వయము.

వ. ఇట్లేసిన. 21

క. పాలంపతాపునకు ధృతిఁ, ప్రీలఁగ హా తాత యనుచు ♦ వెలుఁగుఁ దత్ప
ర్యాలాపమునకు నాజన, పాలకుఁడో త్రంపుగుండె ♦ భగ్గునఁ గలఁగెన్. 22

రెంటికి సమము సులభము.

క. అధరణీపాలుఁడు తను, సాధునియతికొమరునేఁడు ♦ సమసెనె యిట్టా
హా ధాత వ్రాఁత యని కర, బాధం గలఁగఁగను వారి ♦ పజ్జకుఁ జనియెన్.

భా. అధరణీపాలుఁడు = పాండురాజు, తమయొక్క, సాధు = లెస్సైన, నియతి = భాగ్యముయొక్క, కొమరునేఁడు, సమసెనె = సమసెఁగదా యని ఖేదవాక్యము, అని కరబాధచేత, కలఁగఁగన్ = మునిదంపతులు తొట్రుపడఁగా, వారియొక్క, పజ్జకున్ = సమీపమునకు, చనియెను.

టీ. అభరణీపాలుఁడు=దశరథుఁడు, తమసాఘని = తమసనదియొడ్డు, "త్రేత నిస్రోతగటము" అని అ యుక్తిశోభను=మునిపుత్త్రునియొక్క ... ఏయుండ్లు, అదియు వినుట, జాత్యేకవచనము. క. 'దూరకు వేపోఁ జనఁగా, బ్రాహ్మణ యుగవృద్ధ ప్రాణి భాగ్యం బనఁగా, లోకమున నాఁడు దానికి, శ్రీకర మగుసామ్యమునిన్ని సిగ్గ యనఁగ' నని కవిలోకచింతామణి యందు, నేఁడు+అనుచోటను నర్థ మిందువు గావుకు, ఉ. 'వాఁడి మయూఖములఁ గలుగునాఁడపరాంబుధిఁ గ్రుంకె దీప్తుల్, ... డిటవచ్చె నేక తమస్థమెయిన్ భవదగ్నిహోత్రముల్, పోఁడిగ చేయఁగాఁ దడయఁ బొద్దను బోయెఁ గమంతు నింటికిన్, రాఁడు వనంబులోన మృగరాక్షసపన్నగ బాధ నొందెనో' యని నన్నెచోడుని ప్రయోగము. సమసనేయని, వారిపట్టున=ఉదకసమీపమునకు, చనియెను.

క. చని సన్ముఖమునఁ దద్వ
ర్తనవిధ మంతయును విని ధరారమణుఁడు ద
ర్పకుసరపేసనఁ గ్రమ్మతి
నకుఁ బోవవినయ ల్లకిత్యభావిహ్వలుఁడై. 24

టీ. టీక సమము సులభము.

క. ఏనుఁగగనికర మురయక
పూనితిఁ గాకిట్టియెడలఁ బొసఁగునె యేయం
గాన మొకాలనియమగతి
నానాపేఁట మునియొకని గ్రుంగించెఁ దవనే. 25

టీ. ఏనుంగని=గజమని, సీ. 'ఏనుంగు నెక్కి పెక్కేనుంగు లగడ రాఁ బుర వీథుల గ్రాలఁ గలదె' అని సోమయాజి. కరము = మిక్కిలి, అరయక=విచారింపక, పూనితిఁగాక, ఇట్టియెడలన్ = ఈయాశ్రమభూములయందు, ఏయ, పొసఁగునె= యుక్తమౌనా, అని కాకుస్వరము. కానమే=ఎఱుంగమా. "నృపతే రధ్యానస్యకరీ" అనునర్థమునమట. కాలనియమగతితోన్ = కాలప్రేరణచేఁగూడి, "లలాటలిఖితా రేఖాపరిమార్ష్టుం నశక్యతే" అని న్యాయము. మునియొకని=మునికుమారుని యాయు స్సును, నానాపేఁట, ... గ్రుంగించెను ... క్రియ.

భా. ఏనుఁగ=నాఁవంటివాఁడును, కని=ప్రత్యక్షముగఁ జూచి, కరమరయక= చెయిగొంచి ..., ఇట్టియెడలన్=ఈయాశ్రమములయందు, ... మునియొకని=మునిపు త్రుని యని పైఁ జెప్పవచ్చును. ఏనుగ+కనికరము ను దిద్దిన సంధికి, క. 'నాఁ గొమ్ముకైన పదంబుల, పొంకం బైనన్ని శబ్దములక చటతపల్, దొంతి జడదబ లగున్, ద్రుంతి

వకారంబున్న యభిరవదం ? అనేకులక్షణముల్ల వకారపుఁ బొల్లుబిందువై కకారము గకారమైనతర్వాత, క. 'కుఱుచలగు దీర్ఘాలు లఘువులు, బిఱుద న్నెలకొన్న యక్షరంబు గురువు లెల్ల, స్వాఱయుఁగ నూఁగచుఁ దేలుచు, నొఱపై యిగ దేఁగు నిల్లుచుండుం గ్రుగురువు' అని యాంధ్రభాషాభూషణమునందలి నేమఁ గనికరమని యుఁ నేమం గనికరమని యుఁ జెప్పవచ్చును, కానమెకాలని=అడవిమృగములని, యమగతితోన్=యమప్రేరణతోఁ గూడిన, నావేఁట, ముని=మునులయొక్క, యుగము=ద్వయమును, అనఁగా ముని దంపతులను, "యుగంయుగ్మకృతాదిషు" అని అ. త్రికాండశేషము.

వ. అని చింతించుచుండ. 26

చ. ఘనశరవేదనల్ బలియఁగా వనకుంభిని వ్రాలియున్న య
మ్మునియుగళంబు దొట్రుపడ ముంచితి నాకలిదం స్యులన్ మహా
ఘనదినిఁ గేమన న్నొఱయుఁ గాననికన్నులవారి న్నట్లు గం
దనరఁ దదంఘ్రి చేర్చునను ధార్మికుఁ డాతని నన్నుచంపఁడే. 27

భా. ఘనశరములవలననైన వేదనలు బలియఁగా, వనకుంభిని=వనభూమి యందు, "గౌరిలాకుంభినీ క్షమా" అని అ. మునియుగళంబు తొట్రుపడఁగా, పాపపు రాజునైనమాట, అకలిదంష్ట్రులను, మహాఘ = అధికదుఃఖమునైన, [illegible] యందు, "అంహోదుఃఖవ్యసనేష్వఘమ్" అని అ. ముంచితిని, [illegible] జొప్పనది యొద్దికనుక, అని, కన్నులవారి=కన్నీరు, స్పృశింపఁగా=సరింప సేయు నుండఁగా, తదంఘ్రి చేర్చువాని=వారి పాదములయొద్ద, ధార్మికుఁడు [illegible], "ధర్మేణ జయతీతిధార్మిక" అని "తేనదీవ్యతి జయతిజితమ్" [illegible] యాంతము. ఆయన=పూ [illegible], అప్పనసేసెనని ముందరిపద్యమునఁ [illegible].

రా. వనకుంభిని=అడవిలోనియాఁగు, కుంభిశబ్దమునకు "[illegible]" అని నైషధము పదునాలుగవసర్గలోఁ బ్రయోగమున్నది. [illegible] యమునియుగ, గళంబు=కంఠము, తొట్రుపడ, దశరథునితో ననుమాట, నాకలిదం ద్రులను, మహాఘ=అధికదుఃఖము నైన, నదియందు, ముంచితి=ముంచితిని తెనుఁగునఁ బ్రథమపురుషోత్తమపురుషములను నాంధ్రభాషాభూషణమునందు, క. 'పురుషలకు నైన యునె నితిమును, దిరికిఁ దికారంబు లేదు, చెల్లుమదనమున, బహువచనమునందు దిమియుమ, బొరయన్ మధ్యమవచనములను భూతక్రియలన్.' లక్ష్యము. క. 'పలికెను బలికి రనంగాఁ, బలికితి పలికితి రనంగఁ బలికితి నర్థిన్, బలికిత మనఁగా నొప్పయు, నల వడఁగా నరుసతో నుదాహరణంబు' లని యీవచనబహువచనములు చెప్పఁబడెనవి. ఇఁకను, ఏను=నేను, మనను=నిర్వహింపను, అని శోకవాక్యము. [illegible]=[illegible], కాననికన్నులవారిని=అంధులను, వృద్ధులను, తలిదండ్రులని శేషము, నను=నన్ను,

తదంఘ్రి సేవ్యప్పు=వారిపాదములయొద్దఁ జేప్పుటు, ధార్మికుఁడా=ఓయివిలుకాఁడా, ఇది వ్యంగ్యోక్తిచేత సంబోధనము, అనఁగా=ఇటువంటిగా, నమునక్రిఁ ..విని యని ముందరి కన్వయము, ధర్మశబ్దము ధనుర్వాచకమైనందుకు "ధర్మః పుణ్యే యమేన్యాయ్యేస్వభావాచారయోః క్రతౌ, ఉపమాయామహింసాయాంచాపే చోపనిషద్యపి" అని వి.

క. వినియతనిందనన్నెనిను
గొని యేఁగినియమికిఁ దగని ఘోరార్తి యొన
ర్చినవాఁడ మీకు దండ్యుఁడ
నని తనుఁ దెలుపుచును వారి కప్పన సేసెన్. 28

రా. విని, అతనిన్=మునిపుత్త్రుని, తనపైనిడుకొని, ఏఁగి=వృద్ధులయొద్దకుఁ బోయి, వారితోడ దశరథుఁ డనెనుమాట, నియమికిన్=మునిశ్వానికి, తగని, ఆర్తి=పీడను, ఒనర్చినవాఁడను మీకుదండ్యుఁడనని తెలుపుచును, వారికిన్=మునిదంపతులకు అతని నప్పనచేసెనని యాన్వయము.

భా. విని యతనిందన=మిక్కిలి నియతమైన యపకీర్తినే, పైనిడుకొని, పాండురాజు మునితోననుమాట, ఏన్=నేను, కినియామికిన్=కోపింపమికి, మీకు క్షమించుట కనుట, తగని, కడమ సమము. తనున్=తన్ను, అప్పనసేసెను.

తే. చేసి...ను శర్వారుండు సంచాపాసనమున
నాశ్శరాసముత్పాటన మాచరించె
నాఁటఁబట్టి ప్రాణంబు లెంతయుఁ జలింప
ననుశతోగ్రార్తి కోర్వక యునివసుండు. 29

బా. దానఁబట్టి=పాండురాజు తాను బాణముఁదీనుటఁబట్టి, ప్రాణంబులు, చలింపన్=తొట్రుపడఁగా, అసు=ప్రాణములయొక్క, తత=విస్తృతమైన, ఉగ్రార్తికినోర్వక యునివసుండు, ముందర ననెనుమాట

రా. దానన్=దశరథుఁడు బాణముఁదీనుటవల్ల, పట్టి=నకూరునియొక్క, ప్రాణంబులు, చలింపన్=పోఁగా, అసుతతా=అపుత్త్రత్వముచేనైన, కడమ సమానార్థము.

ఆ. కాంతతోడఁ గూడఁ గాన నిట్టటు చన
లేనియీయాయునవస్థ పూనియున్న
మాకుమాకుప్రాపు లోకార్చె నేఁడు నీ
వైనప్రాఁపుసుహిమభానుకులుఁడ. 30

టీ. కాంతతోఁడఁగూడఁ గానను, బుద్ధిదంపతు లంఘులఁగనుక, ఇట్టటువన, తేనియాయుసర్క=వార్ధకమును, పొంది గుటున్న, మాఁ=మాయొక్క, కుమారప్రాప్తను కిట్టైనప్రాప్తమహిమహాకార్చ్యము, భానుకులుఁడ, సంబుద్ధి.

భా. కానక=అడవియందు, కాంతతోఁడఁగూడ, ఈయుసఁ=రతిని, పొందియు న్నమాకు, మాకు ప్రాప్తమైనఘానందమును, కిట్టైనప్రాప్తమహాకార్చ్యము, హిమభా నుకులుఁడే=చంద్రవంశపురాజా. "భానూదక్షిదివాకరా" అని అ. ఇది వ్యాజసం దాలంకారము.

ఆ. ఎందు వేఁటరారె ♦ యిటను లేమములతో
దారసంగసుఖముఁ ♦ దప్పఁ ద్రోచి
తరట పాండురాజ♦యుర మెన్న వైతివి
క్రూరదశరథేశ♦కులము రోయ. 31

భా. ఏమనములతో, దార=భార్యయొక్క, సంగసుఖమును దప్పఁద్రోచితివి, కూరదర్శ=క్రౌర్యముచేత, రథేశ=అతిరథులైన రాజులయొక్క, కులము, రో యక=రోయునట్లుగా, యురమును, ఓరాజా, ఎన్నవైతివి.

టీ. ఏమనక=అనేమున్నది, సుత=కుమారునివల్లనైన, ఉదాత్తమైన సంగసు ఖమును దప్పఁద్రోచితివి, పాండుర=శుభ్రమైన, అజునియొక్క యశము; అప్పు ర, దశరథేశ, సంబుద్ధి, ఎన్నవైతివి, అజునికీర్తిఁ గొదవ తెచ్చితి వనుట.

వ. అని యమ్మునీశ్వరుండు. 32

తే. నిజశరీర మొల్లక యా♦త్మపునిమేను
నాత్మజాయాసమాగతం♦బైనయప్పుడ
ప్రాణములు వాయునట్లుగాఁ ♦ బరమశోక
వశత శపియించి మృతి వొందె ♦ వనితతోడ. 33

టీ. ఆత్మజ=కుమారునియొక్క, ఆయాసము=సంకటము, ఆగతంబైన.

భా. ఆత్మజాయా=నిజభార్యలతోఁగూడ, సమాగతంబైనయప్పుడ=సంయోగ మైనయప్పుడే, సమాగతశబ్దము భావార్థమందుఁ గ్తప్రత్యయాంతము, కడను రమే శార్థము.

మ. యతి యెంతేఁ దనమూర్తిఁ జెప్పకినవాఁ ♦ డై పుత్రజాయాసమా
గత మైనప్పుడ మేనఁ బాయు నని యా♦ర్యన్యస్న శాపించె సం
తతి లేకుండఁజేసితోఁ దశరథ ♦ భూపాలుం డాఁ బోవు కేల్మోడ్చి తుఁ
ద్ధృతిమై నొప్పఁగ వచ్చు నామునికిఁ జం♦డీశుంగ సం గొమ్ము టుస. 34

భా. యతి=ముని, ఎంతేన్=అధికమైన, తనయాప్తిన్=సంతతికొఱకు, చేష్టిడిన వాఁడై=లోనై, ఆత్మజాయాసమాగతమైనప్పుడ=ఆత్మభార్యాసంయోగమైన యపుడే, అని పూర్వోక్తానువాదము. మేనుఁబాయుమని, శాపించెన్=శపించెను, సంతతి లేకుండెడిచో, తదాశన్=ఆసంయోగాపేక్షవల్లనే, తాఁబోవుట, మిగులన్=మిక్కిలియు, మదికిన్=మనస్సునకు, ధృతిమైన్=ఎంతస్థైర్యముగలిగినను, ఓర్వఁగవచ్చునా, తాళరాదనిశాకుధ్వని. అంతన్, జనపతి యను మీఁదిపద్యములోఁ గర్త, ఎఱుఁగునది.

రా. తనయునియొక్క, అర్తి, ఆత్మజ=పుత్త్రినియొక్క, ఆయాసము=శోకము, తదాశ=సంతానాపేక్ష, మిగులన్=పూర్ణమైనను, తాఁబోవుట, ఎక్కైనినయున్=ఎక్కైనను, నామదికిఁ జింతింప నోర్వవచ్చునా, కడమ సులభము.

క. జనపతి దానన్ అతివ్యథ, మనస్కుఁడై యిట్టి దయ్యె ♦ సుకృతవా
సన యింక నేమిటికి నిజపురికిని జనియెద ననుచు నాత్మ ♦ కిల్బిషశంకన్.

రా. జనపతి=దశరథుఁడు, తాను, అనతివ్యథమనస్కుఁడై అధికవ్యథలేని మనస్సుగలవాఁడై, శాపము పుత్త్రహేతువాయెఁగనుక, మఱి=సాఱుకు, సుకృతవాసన=జన్మాంతరసుకృతిసంస్కారము. "వాసనాభావనాసంస్కారోఽనుభూతాద్యనుస్మృతిః" అని అ. ఇట్టిదయ్యెన్, శాపమై ఫలించెననుట, ఇఁక నేమి=ఇంక విచారమునకు నిమిత్తమేమి, అని=ఈలాగున నెంచుకొని, నిజపురికిన్=అయోధ్యకు, చని=పోయినవాఁడై, ఎదన్=మనస్సునందు, ననుచు=చిగుర్చునట్టి, ఆనివృత్తియు గలది యనుట, అర్థాంతరము. ఇంక నేను, మని=కృతార్థుఁడనై, నిజపురికిన్=అయోధ్యకు, చనియెద ననుచు, ఆత్మ=తనయొక్క, కిల్బిషశంకన్=పాపభీతిచేత, దానంబు సేసె నని ముందరి పద్యమున కన్వయము.

భా. జనపతి=పాండురాజు, దానన్=ఆయెన్నికచేత, అతివ్యథమనస్కుఁడై=అధికవ్యథ గలమనస్సు గలవాఁడై, ఇఁక నేమని, నిజపురికిన్=హాస్తినగరమునకు, చనియెదననుచున్, కడమ సమము.

క. గణనాతీతము లగుగో
గణములు వేదండఘోట ♦ కస్తోమములన్
మణులు ధనధాన్యములు బ్రా
హ్మణులకు దానంబు సేసి ♦ నాతఁడు మఱియున్. 36

రెంటికి సమము సులభము. ఇఁక నాల్గుపద్యములకుఁ గులకము.

తే. తనకుఁ గలభూమి నాగినసద్వస్తుజాల
మగ్రజాయత్తముగఁ జేసి యంచితనయ
బలలసద్వర్తనలఁ నీక్షించి జూడఁ
జాల నని వారితో దయాశ్రయత మెఱయు. 37

తే. మనవియు క్తి తెఱంగు మీఱినిన దడవి
నవయ సేఁతికి మనకరినగరమునకు
నరుగుఁ డనిపెదముదునల్లి ననుఁగులాడ
వెరవగులు గనికరముతోఁ బెరసి కొలువ.

క. మానవతులారహింతన, త్వానుగతిఁ శాంతిఁ దనరి యట నీ ప్రాగ్వ్య
శ్రీ నెరయు నాత్మసామ్రాజ్యానుభవము వూనెదరు జనానక స్వన.

క. అనిభృతదాక్షిణ్యాంగై
తనయాలోకనకదూరతసఁ గుందునిజాం
గనలం గూడి యవనినా
ఘనుఁడు నడపెఁ బెంపు మీఱఁగాముని చర్యన్. 40

అనాల్గుపద్యములకు భారతాగ్రము. భూవణాజంద్వస్తు [illegible] జ్యేష్ఠుఁడైన ధృతరాష్ట్రునకు, అయత్తముగకా=అధీనముగనట్లుగా, "[illegible] అయత్తః" అని అ. చెప్పి, అంచి=అంపి, సద్వర్తనలకా=[illegible], తన యబలలకా=కుంతీమాద్రులను, నవీక్షించియుండుఁ జూడఁ జాలనని, వారితో, దయాశ్రయత=కృపాస్పదత్వము, మెఱయుఁగా, అనుమాట. ౧. [illegible] తెఱంగు, మీఱి నిన=మీఱితెంగినది, అడవినవయ సేఁతికి మన, కరినగరమునకు [illegible], అరుగుడు, పెదముదునల్లి=పెద్దలును, అనుఁగులు=అల్లులు, [illegible], వెరవరులను గనికరముతో, కొలువకా=కొలుచునట్లుగా, అని చెప్పకా=[illegible], గుఁడని క్రిందటికన్వయము. ౨. మానవతులార=కుంతీమాద్రులార, [illegible] గమయొక్క అనుగతికా=అన్వర్తిచేత, యతిపై=తపస్విగా, [illegible] శ్రీ=సమృద్ధి, నెరయకా=ప్రకాశించునట్లుగా, శ్రీకైలాసమునందుఁ [illegible] దీర్ఘమునుండక, క. శ్రీ లింగశబ్దః [illegible], [illegible] దీర్ఘ [illegible] పోలదిగాను[illegible], ప్రాతివిక[illegible] సిద్ధితాసురకృష్ణా యుని [illegible]. అప్పు=బ్రహ్మమునందు, సామ్రాజ్యముయొక్క, అనుభవమును బూనెదరు, యజన=[illegible] యొక్క, [illegible], మెచ్చను ౩. అని ఇట్లు, ధృతదాక్షిణ్యాంగై, తనయొక్క, ఆలోకనకదూరతకా=చూడనగుడుటకు, [illegible], గూడి [illegible]

కూడుకొనియే, వనిని, అనఘుండు=పాండురాజు, మునిచ్ఛలము బెంపు మీఱంగా నడపెను. ౪.

ఆపాల్గుపద్యములకు రాఘవార్థము. తనకుంగల, అగ్రజాయత్తముగన్=బ్రాహ్మణాధీనముగా, "ద్విజాత్యగ్రజన్మభూదేవ బాడబాః" అని అ. అంచిత=అర్హములైన, నయబలములచేత, లసత్=ఒప్పుచున్న, వర్తనలు, అపవారితములైన, ఉదయ=అభ్యుదయముయొక్క, ఆశ్రయతన్=ఆశ్రయత్వముచేత, ఉపనిష్ఠలని మెఱయంగాను. ౧. మంత్రులవాక్యము, మనవి=విన్నపము, యుక్తతెఱంగు=యుక్తిమార్గము, మనవి చెప్పికొను నేర్పనియుం జెప్పవచ్చును. మీఁదనినది, అరి=శత్రులకైన దశరథునియొక్క, నగరమునకున్=పట్టణమునకు, అరుగుడని, పెదముదుసళ్ళు సన్నగులును, అపెక్=చెప్పంగా, వెరవు=వారు చెప్పినబుద్ధిని, కని, అరులు=శత్రువులు, కరముతోన్=కప్పముతోఁ గూడ, "భాగధేయః కరో బలిః" అని అ. కొలవంగాను. ౨. మానవతులాన్=ఇతర పురుషసామ్యముతోడ, రహితమైన, సత్త్వ=బలముయొక్క, అనుగతిన్=యోగముచేత, అతినైపుణ్య=అధికనిపుణత్వముయొక్క, శ్రీ=సంపత్తు, నెరయుదయనుజనాళి మెచ్చంగా, ఆత్మ=తనయొక్క, సామ్రాజ్యానుభవమును, పూనెన్=వహించెను. ౩. అనిభృత=గూఢముగాని, దాక్షిణ్యండై=దక్షిణనాయకత్వముగలవాఁడై, ఈ. "పెక్కండ్రు సతులయందును, జక్కని పెంగమాట మిక్కుచందముగాఁ బెం, పెక్కు దక్షిణనాయకుఁ, డక్కజముగఁ దెలియఁజాలరు నార్యులు ప్రీతి" నని కావ్యాలంకారచూడామణి. తనయ=కుమారులయొక్క, ఆలోకనకుతూహలతకు, గుంపు, నిజాంగనలన్=కౌసల్యాకైకేయీసుమిత్రలను, కూడి, అవనిన్=భూమియందు, అనఘుండు=అలాగున ప్రసిద్ధుఁడైన దశరథుఁడు, కామునిదర్పంబు=మన్మథక్రీడలను, పెంపు మీఱ నడపెను. ౪.

చ. అకలుషభావనస్థదశ యంతయుఁ దాననపెన్ స్వలోకపా
లకుఁడు శతాంతరంగరిపులన్ నెఱయం బొలియించుచున్ సమా
ధికరహితాత్మవర్తన సతిస్థిరుఁడై ప్రణిని ప్రయుక్తిఁ బ్రా
యక యెపుడుం బ్రధానపురుషాంతరవర్తన నాకలిం బుచున్. 41

రా. నృలోకపాలకుఁడు=దశరథుఁడు, శత=శతలోరమునైన, "నికృతస్త్వనృజుః శఠః" అని అ. క్రోధగుణగ్రస్తములైనవి యనుట, అంతరంగములఁ గలశత్రువులను, క్రోధగుణములకు మనుస్మృతియందు, "పైశున్యం సాహసం ద్రోహ ఈర్ష్యాసూయార్థదూషణమ్, వాగ్దండజంచ పారుష్యం క్రోధజోపి గణోష్టధా" అని. నెఱయం బొలియించుచున్=లెస్సగా నిగ్రహించుచు, "అగ్నేశ్శేషం ఋణాశ్శేషం శత్రోశ్శేషం

వశేషమే" తను నియమించిన, అర్థాంతరము. శ=నిగ్రహమునకు రాని, అంతరంగ=హృదయమువల్లనైన, రిపులను=వ్యసనరూపములైన శత్రువులను గెలిచినవాఁడట. "త్రిమూర్తులగి యాపానవాక్పారుష్యార్థదూషణమ్, వాగ్దండయోశ్చ పారుష్యం స్త్రీ వ్యసనాని చతుర్థా" అని గ్రంథాంతరము. "మృగయాక్షో దివాస్వప్నః పరీవాదః స్త్రియో మదః, తౌర్యత్రికం వృథాట్యా చ కామజోదశకో గుణః" అని కామందకము. సెలవు బోలియుం పుచుకా=పెంచుకొనుచుండెడుముకు, "ఆత్మానమేవ ప్రథమం వినయేనోపపాదయేత్, తతోమాత్యాం స్తతోభృత్యాం స్తతః పుత్రాం స్తతః ప్రజాః" అని నీతిసారము. "వినేయోహీంద్రియజయ స్తద్యుక్తశ్శాస్త్రమృచ్ఛతి" అని కామందకము సహాయార్థ=సహాయులతోడను నధికులతోడను, రహితుఁడైన, ప్రథమంత్రోత్సాహశక్తులచేత సాధింపఁబడినడఁచి సర్వాధికుఁడైన యానుట, అత్మ=తనయొక్క, వర్తనా=రాజధర్మము చేత, "న్యాయేనార్జనమర్థస్య రక్షాసంవర్ధనం తథా, సత్పాత్రప్రతిపత్తిశ్చ రాజ్యవృత్తిం చతుర్విధ" మ్మని కామందకము. అతిస్థిరుఁడై=దార్ఢ్యుఁడై, అర్థాంతరము. సమాధిక రహిత=సాధారణమైన, అత్మ=శరీరముయొక్క, వర్తనా=స్థితిచేత, అతిస్థిరుఁడై=స్థైర్యగుణముగలవాఁడై, "పణావత్యంగుళోత్సేధో యః ప్రమాణ సరిశోధసః, ఉరశ్చ మణిబంధశ్చ ముష్టిశ్చ నృపతేః స్థిరః" అనియు లక్షణశాస్త్రము. ప్రణిధి=గూఢచారులయొక్క, "ప్రణిధిః ప్రార్థనే చార" అని అ. యుక్తి=అంపుటచేత, ప్రధాన పురుష=పురోహితమంత్రిపుత్రజ్ఞాతి దండనాయకులయొక్క, "పురోహితామాత్య కుమారకల్యసేనాప్రణేతారఇతి ప్రధానాః" అని కామందకము అంతర్వృత్తము=అంతరంగవృత్తాంతమును, అకలింపుచుఁ=తెలిసికొనుచును, "పరాన్ ప్రతిభాగమేషు దక్షః ప్రణిధిశ్చ పరస్యచ, పాషండాదీనవిజ్ఞాతా నన్యోన్యమితరైరపి" ఇ. ప నీతిసారము. అర్థాంతరము. ప్రణిధి=గూఢచారులయొక్క, ప్రయుక్తి=వాక్యమును, పోయక=అతిక్రమింపక, ఎప్పుడును, ప్రధానపురుష=పెద్దమంత్రులతోడను, "ప్రధానం సాచివ్యమాత్యే ప్రకృతౌ పరమాత్మని" అని వి. అంతర్వర్తన=ఆలోచనను, అకలించుచుఁ=చేయుచును. "సదానుకూలేషు హి కుర్వతే రతిం నృపేష్వమాత్యేషు చ సర్వసంపదః" అని భారవి. అకలుష=దోషములేని, యథావస్థ=ప్రాయపువానియొక్క, దశ=అవస్థను, విహారములనసుట, ధర్మార్థకామములను ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములయందు నాచరించుట ధర్మమేకనుక నవిలుపపదము ప్రయోగించినాఁడు. "ధర్మార్థకామాః కాలేషు త్రిషు యేన స్వనుష్ఠితాః" అని బ్రహ్మాండపురాణము. అర్థాంతరము యథావస్థ. బాల్యమధ్యమవార్ధకములయందున్న, దశలవస్థను, బహువిధరతిప్రసంగము ననుట. "దశావస్థానభేదతః" అని అ. అతిగుణ=తెల్లగా, నడచెను "జాతిస్వభావగుణదేశజధర్మచేష్టా భావేంగితేషు వికలోరతితంత్ర

మూఢః, అధ్యాపిహిగలతి యోవాతమంగళానాం కం వా ఫలమాప్య కటికరోతి” అని రతిరహస్యమందుఁ జెప్పియున్నది గనుక.

భా. నృలోకపాలకుఁడు=పాండురాజు, శక్తుఁడైన, ఇతరనరప్రలక్=కామక్రోధలోభమోహమదమాత్సర్యము లనెడు పరిపంథివర్గమును, గెలుచుఁ బోలియుండుచు, సమాధి=ఏకాగ్ర ధ్యానమును, కర=చేయుచున్నదై, హిత=ఇంపైన, అత్మ=మనస్సుయొక్క, వర్తనక్=వ్యాపారముచేత, “సమాధిర్నియమే ధ్యానే వివాకేచ సమర్థనే” అని వి. అతిస్థిరుఁడై=చాంచల్యము లేనివాఁడై, “పూజాకోటిసమం స్తోత్రం స్తోత్రకోటిసమో జపః, జపకోటి సమం ధ్యానం ధ్యానకోటిసమోలయః” అని యోగశాస్త్రమందుఁ జెప్పఁబడినది గనుక, శ్రేణి=ప్రార్థనారూపములైన దేవతాస్తోత్రములయొక్క, ప్రయుక్తిక్=సమ్యగ్విచారమును, పాయక=శ్రవణ మనన నిదిధ్యాసనములచే ర్వాత బ్రహ్మసాక్షాత్కారమని వేదాంతమతసిద్ధాంతము గనుక, ప్రధాన=ప్రకృతియొక్కయు, “ప్రధానం ప్రకృతి స్త్రియా మాన్స” అని అ. పురుష=పరమాత్మయొక్కయు, “పురుషావాత్మమానవౌ” అని అ. అంతరవర్తనక్=భిన్నమైన యోనికిని, “అంతర మవకాశావధిపరిధానాంతర్ధి భేదతాదర్థ్యే” అని అ. అకలించుచుక్=నిర్గుణబ్రహ్మోపాసన చేయుచును, అకలుషయా=పరిశుద్ధయైన, వనస్థదశ=వానప్రస్థవృత్తిని, అంతయుక్=సాంగముగా, నడపెను.

వ. ప్రవర్తిల్లువాఁ డొండు ననపత్యులకు గతి లే దని మహామునులవలన వినుచుండుం గావున నక్కొంత దీర్ఘంబుగాఁ జింతించి ధరాక్రాంతుండై యొక్కనాఁ డమ్మహీకాంతుండు దనయగ్రభాగంబున. 42

రెంటికి సరి సులభము.

చ. తనరునిజాన్వవాయగురు♦ధర్మదవృత్తి నరుంధతీసువా
సినివరుసన్నుతుల్ బుధవి♦శిష్టసభం గనునట్టిసద్గుణా
కరనిధినిజాగ్రదారహిత♦కార్యభరాత్మత నుండఁ జూచి యి
ట్లనియెఁ దనూజహీనతకు♦ నాత్మ గరంబు ఘనంబు నొందఁగన్. 43

భా. నిజాన్వవాయ=నిజవంశమునకు “వంశోన్వవాయస్సంతానః” అని అ. గురుధర్మద=అధికధర్మము నిచ్చునట్టి, వృత్తిక్=వర్తనగలదాని అరుంధతీసువాసిని యొక్క, వరుసక్=సామ్యమున, “చిరంటీసువాసినీ” అని అ. బుధవిశిష్టసభయందు నుతులనుగనునట్టి, సద్గుణనిధిక్=మంచిగుణములకును ఖ్యాతిగాంచినదాని, నిజాగ్రదారక్=కుంతిని, హిత=ఇంపైన, కార్యభర=ప్రతాపభాగ్యాదులైన ప్రయోజనములుగల, ఆత్మతక్=బుద్ధిగలదానిగా, ఉండఁగాఁ జూచి, తనూజహీనతకుక్=

పుత్త్రిలు లేమికి, ఆత్మ=తనబుద్ధి, భరంబునొందఁగన్=కుంగుచుండఁగా, ఇట్లనియెను, క్రిందటివచనములోని మహీకాంతుఁడు కర్త.

రా. నిజాన్వవాయగురున్=తమకులగురువైనవాని, ధర్మదవృత్తిన్=ధర్మోపదేశముఁజేయువర్తనగలవాని, సన్నుతులుగనునట్టిసద్గుణైకనిధిని, అరుంధతీనువానినియొక్క, వరున్=పతియైనవసిష్ఠుని, జాగ్రత్=ప్రకాశించుచున్నదై, అరహిత=లెస్సగావిడువఁబడిన, కార్యభర=ఇతరకార్యభారముగల, ఆత్మతన్=బుద్ధిగలవాఁడౌటచేత, జాగ్రత్పద మాత్మకు విశేషణము, కడమ సులభము.

చ. పొదలితి రాజ్యభోగములఁ ♦ బూనితి దిగ్విజయోన్నతిం గడున్
వదలక దానధర్మముఖ♦వర్తనలుం దగునట్లు సల్పితిం
దుది నది యేమి చెప్ప నతి♦దుఃఖకరంబుగ నిట్లు పుత్త్రిసం
పద కెడ యైతి నీదయస♦మగ్రత యాపరిపాటి యే మనన్. 44

రా. నీదయయొక్క—సమగ్రత.

భా. నీదు, అయ=భాగ్యముయొక్క, కడమ యేకార్థము.

క. చెలువమరుధర్మమునఁ బు
త్త్రిలాభముఁ బడయ లేమిఁ ♦ దాపసనాథా
కులహృద్వర్తన మగునా
కలుషపుజీవనముకంటెఁ ♦ గష్టము గలదే. 45

భా. చెలువ=సంబుద్ధి, మరుధర్మమునన్=రతిచేత, పుత్త్రిలాభమున్=సుపుత్త్రిని, పడయులేమిచేతఁ దాపములోడ, సనాథ=కూడినదై, అకులమునైన, హృద్వర్తనము=మనోవ్యాపారముగలదైన; కడమ సులభము.

రా. చెలువమరు=ఒప్పిదమగు, తాపసనాథా=సంబుద్ధి, కులహృద్వర్తనముగు=వంశనాశకమైనవృత్తిగల.

సీ. కులవర్ధనుం డగు♦కొడుకుఁ గాననియట్టి
లాఘవాస్పదమగు యా♦లయము లయము
కులకుఁ దోడ యైన♦వరసుతుఁ బడయని,
ఘనకళాపాత్మజీ♦వనము వనము
పితరులఋణము దీ♦ర్పకుసూనుఁ గనని,
దారాభాగ్యశీలుఁగో♦త్రమ్ము త్రమ్ము
గృహిణీసహాయసుఖ♦ప్రదుఁ బుత్త్రి నెన్నని,
నరపుణ్యహీనుభ♦వమ్ము వమ్ము

తే. పలుపలుకు లేల నిఖిలము ♦ ఖిలము సూవె
యాత్మజులు లేనివారి కో♦ యతివరమణి
తరమె యనపత్యు నైశ్వర్య♦ మరయ నతని
యఖిలమును నిల్లు ముఖవర్ణ♦హానిఁ జెంద. 43

రా. ఓ యతివరమణి = బ్రహ్మర్షిశ్రేష్ఠుఁడా, అనపత్యు = అపుత్త్రికునియొక్క, నైశ్వర్యమును, అరయఁదరమె = ఎంచఁదరమా, అతని యఖిలమును నిల్లు ముఖవర్ణహానిఁ జెందన్ = అఖిలమునకు ముఖవర్ణహాని యనఁగా నతనిసంబంధము లైనయఖిలశబ్దములకును మొదలి వర్ణముపోయి ఖిలమను నిలుచుట, అఖిలమునకును నకారముపోయి ఖిలమను నెడుపదము నిలుచునఁట, అఖిలము జీవనము గోత్రము భవనమ్మనుపదములు నాలుగిఁటికి నిదే నియమము.

భా. ఓయతివరమణి సంబుద్ధులు.

శా. వేయుం జెప్ప డిదేమి మౌనివరస♦ద్వృత్తంబుచే నేమిటం
జేయన్ రాదు పిత్రృణమోక్షము సుత♦శ్రీఁ దక్కఁ దత్పుత్త్రికిన్
ధీయుక్తిం గన నొండుతోవ గలదే♦ నిన్ వేఁడెదన్ దేవర
న్యాయం బొప్ప ఘటింపు నాకురుకులం♦ బవ్యాహతిన్ వర్తిలన్.

భా. మౌనివరసద్వృత్తంబు చేనేమిటన్ = ఏమునివర్తనచేతను, పిత్రృణ = పితృఋణముయొక్క, "ఋతిసవర్ణేబువా" అనుసూత్రముచే వికల్పముగా సవర్ణదీర్ఘము. మోక్షము = మోచనమును, సుతశ్రీఁదక్కన్ = పుత్త్రలాభమును వినాగా, "శోభాసంపత్తిపద్మాసులక్ష్మీశ్శ్రీః" అని శాశ్వతనిఘంటు. చేయన్ రాదు, తత్పుత్త్రికిన్ = అపుత్త్రిలాభమునకు, ఒండుతోవగలదె, ఏన్ = నేను, నిను వేఁడెదను, దేవరన్యాయంబొప్పన్ = దేవరన్యాయము ఒంటిన్యాయము ఒప్పఁగా, నా = నాయొక్క, కురుకులంబు, అవ్యాహతిన్ వర్తిలన్ = ఎడతెగకుండునట్లుగా, ఘటింపఁజేయుము.

రా. మౌనివర = సంబుద్ధి, దేవరను వేఁడెదను, న్యాయంబొప్పన్ = ధర్మమార్గమున, ఉరుకులంబు - ఘనమైనవంశము, అవ్యాహతిన్ వర్తిలన్ = చెడకుండ నిలుచునట్లుగా, తత్పుత్త్రికిన్ ఒండుతోవ, కలదేనిన్ = కలిగినట్టాయెనా, నాకుఘటింపు మనియన్వయము. భారతార్థమందు దేవరన్యాయ మనుదిక్కున, "అనచిచ" యనుసూత్రమువలన వకారమునకు ద్విత్వమువచ్చినది గనుక నీయర్థమందు దేవరన్ అని ద్వివకారంబు నిలువఁ జెప్పినాఁడు. స్వరభేదమైనను నక్షరమేకరీతి గనుక నిట్లుఁ జెప్పవచ్చును.

క. అనవుగతోఁ సత నైనె పెం, బ్రునఁ దనుభవశ్రీపాపహారిఁ గనినయేఁ
దనవిభా సేనసున, సొగసు యుతముద్దల పొందు♦ ... ము యుకటా,

రా. అనవగత = తెలియఁబడని, ఊనత = అల్పత్వముగలది, భవత్ = నీయొక్క, కృపావిభూతిఁ గనినయేను, తనయాపేక్ష = పుత్త్రులయందలి యపేక్షచేతనైన, దీనతన్ = దైన్యమును, ఇతరునట్లు = నిఁక వానిలాగున, పొందుటర్హమె, కాకుస్వరము.

భా. అనక = ఇట్లనఁగా, సకలోకన్ = సకలప్రలోకఁగూడ, నతయై = నమస్కరించినదై, కుంతియనుమాట, ఏను, తనయాపేక్షాదీనతచేత, ఇతరుల = పరుని, అట్లు = నీవు చెప్పిన ప్రకారము, పొందుటర్హమె.

మ. ఎవయర్ లోకగురుప్రశస్తి గలనీ ♦ యిల్లాలనై కాంతర
త్నలం బన్నియు నుర్వి మానవతులన్ ♦ ధన్యస్థితిన్ మించి గెలు
ప్పినవ న్నర్హమె యిట్లు నందనులయా ♦ క్లీబాంత్రిపాశ్వేత పా
వన మానీశ్వర యింతకంటె నయశో ♦ వాదంబు లేదెన్నఁగన్. 49

భా. లోకములయందు, గురుప్రశస్తిగల = అతిప్రసిద్ధిగలిగిన, నీయొక్క యిల్లాలనై, కాంత = మనోహరములైన, 'కాంతం మనోహరం రుచ్యం' మని అ. రత్నల చేత, ఉర్విన్ = భూమియందుఁగల, మానవతులన్ = స్త్రీలను, మించి గెలిపించినవను నిట్టిన, అర్హమె = న్యాయమా, ఈశ్వర = సంబుద్ధి, ఇంతకంటెన్ = పరపురుషసంగతికంటె, తనులయ = శరీరనాశనము చేతనైన, అఖిలార్తి = కష్టమెంతయిన, "స్యాత్కష్టం కృచ్ఛ్రమాభీల" మని అ. పాశ్వేత = ఆధీనముఁజేయుట. పావనమానము, అటైనను, అయశోవాదంబు లేను. "అపయశోయద్యస్తికింమృత్యునా" అనున్యాయమున జన్మహాని రాకుండును.

రా. లోకగురునైనను ప్రశస్తిగలనీయొక్క, ఇల్లాలనై కాంతరత్నలన్ = ఈశాలలవరయొక్క యుత్కృష్టరత్నలచేత, "త్విట్త్విషోకాంతిరితాంతాని" అని అ. మానవతులన్ = మనుష్యస్త్రీసామాన్యమును, మించి, ఇట్లు, అనందనుల = అపుత్త్రులనైన, అఖిలార్తి పాశ్వేతమర్హమె, కాకుస్వరము, పావనమానీశ్వర సంబుద్ధి, కడపటి సమము. ఈలాలనయనుదిక్కున నిల్లాలనయనవచ్చినందునకు, క. 'మునిమునవా ఈ వులను, పదములకుద్రులున్న లడుగఁ వర్ణముతో, వనరుహసంగవిధముఁ గుఱి, గదియఁగ మఱి జడ్డనాలగుం బై హల్లు' లని యాంధ్రభాషాభూషణమందు, మ. 'ఎవయర్ లోకగురుప్రశస్తి గల్గనీయిల్లాలనై యనుదిక్కున, క. 'తెలుఁగున యూ గలుగుచో లి, యిల యావలె నుండుకర మేకారమగు' ననులక్షణములు నేర్చుచేగను కనికారమునకు యతిచెల్లెను.

వ. అని నసఁ జీట్లనా సంక ♦ నదనఁగ స్త్రీకి దోర్లి యగ్రనుం
బన నసహస్సు నాస్తసుసు ♦ సుసర్పం నాకుని నొంకఁగదిసఁ గెం

పెనయ సుతేష్టిఁ జేసి నియ • మేనియమించుచు నున్నవాఁడ నె
మ్మనమునఁ జింత దక్కి సుస • మాహితవృత్తి నొనర్పు మవ్విధిన్. 50

రా. అనన్ = దశరథుఁడిట్లనఁగా, అతఁడు = వసిష్ఠుఁడు, ఇట్లనును, సుతేష్టిఁ జేసి, పుత్త్రకామేష్టి నాచరించి.

భా. అనన్ = కుంతి యిటనఁగా, అతఁడు = పాండురాజు, ఇట్లనును. సుతేష్టిఁ జేసి = పుత్త్రవాంఛచేత, "ఇష్టి ర్యాగేచ్ఛయోః" అని అ. కడమ సులభము.

క. అవినింద్యమతి వసుమతీ
ధవగుర్వాదేశమునను • దా నెద్దానిన్
సవరించిన నది యిష్టము
నఖిలంబత నొసఁగు సందియము వల దెందున్. 51

భా. అతివ-సుమతీ-సంబుద్ధులు. ధవ = భర్తయొక్క, గుర్వాదేశమునన్ = ఘనమైన యాజ్ఞచేత, తా నెద్దాని సవరించినను నది, అవినింద్యము = దూష్యము గానిది, ఇష్టమున్ = అభీష్టమును, ఒసఁగును.

రా. అవినింద్యమతి-వసుమతీధవ-సంబుద్ధులు. గురువుయొక్క యాదేశమున, కడమ యేకార్థము.

వ. అదియు. 52

సీ. అఘపావనగుణో • జ్జ్వలదృశ్యశృంగార,
చిత మైన సుపుత్త్రసం • సిద్ధిఁ జేయుఁ
గావునఁ దత్కర్త • కలనకు వరియింప,
వలయు నాతనిఁ దెచ్చు • వైపుఁ జూడు
మనుచు బూర్వమున నేఁ • గనినసుమంత్రోప,
దేశ మొక్కటి యిప్పు • డీని కొనరి
యున్నది మీతలం • పొకటి పొల్లగునె పు,
త్త్రేష్టికి వేల్పల • నే నిచటికి
తే. దానఁ దెత్తు నోయనఘ నా • శండ్రియాజ్ఞ
యతిశయమున సాహోదిశ్వ • రాంశమువుత
పశ్విపరుఁ నమాధవు • బలె భజించి
కంటి నీమంత్రశక్తి నీ • గరిమ మెఱయ. 53

రా. అదియున్ = అయజ్ఞమును, అలఘు = అధికములైన, పావనములైనగుణములచేత, ఉజ్జ్వలత్ = ప్రకాశించుచున్న, ఋశ్యశృంగమునిచేత, అరచితమ్ము = చేయఁ

బడినదై, సుపుత్త్రసంసిద్ధిని జేయుఁగావున, తత్ = ఆయజ్ఞముయొక్క, కర్మకలనకున్ = ప్రయోగవిధికి, వరయింపవలయు నాతనిన్ = వరయింపవలసిన ఋశ్యశృంగుని, తెచ్చు, వైపు = ఉపాయమును, చూడుము, అనుడున్ = వసిష్ఠుఁడిట్లన్నంత, దశరథుఁ డను మాట, సుమంత్రి = సుమంత్రుఁ డను మంత్త్రియొక్క, "సృష్టిర్జయంతో విజయ స్సిద్ధార్థో హ్యర్థసాధకః, అశోకో మంత్త్రపాలశ్చ సుమంత్త్రశ్చాష్టమంత్త్రిణః" అని రామాయణమందు, ఉపదేశము = చెప్పిన వాక్యము, దీనికిన్ = మీ వాక్యమునకు, ఒనరియున్నది. "ఋశ్యశృంగం ద్విజశ్రేష్ఠం వరయిష్యతి ధర్మవిత్, యజ్ఞార్థం ప్రసవార్థంచ స్వర్గార్థంచ నరేశ్వరః" ఇటను సనత్కుమారవాక్యమును సుమంత్త్రునివల్ల దశరథుఁడు విన్నాఁడని రామాయణమునందుఁ జెప్పియున్నది గనుక, దానన్ = మీతలఁపున, ఇచటికి వేల్పులనేని, ఆజ్ఞ = నీయాజ్ఞయొక్క, ఆశ్రయమునఁ దెత్తును, ఓ యనఘ - నా తండ్రి - సంబుద్ధులు. నిను, మాధవుబలెన్ = విష్ణువువలె, భజించి, నీమంత్త్రశక్తిచేత, ఈగరిమ = ఈపూజ్యత్వమును, మెఱయఁ గంటిని

భా. ఆదియందున్ = నేఁ జెప్పినప్రకారమును, అలఘుపావనగుణములచేత, ఉజ్జ్వల = ప్రకాశించుదానా, సంబుద్ధి. దృశ్య = కంటికింపైన, శృంగారముచేత, చితమై = చేయఁబడ్డదై, సుపుత్త్రులయొక్క సంసిద్ధిని జేయుఁగావున, తత్కర్మకలనకున్ = అదేవరన్యాయవిధికి, వరయింపవలయునాతనిన్ = వరియింపవలసినవాని, తెచ్చువైపుఁ జూడుము అనుడున్ = పొందుమరా జిట్లనఁగా, ఘుతి యనుమాట. పూర్వమున నేను, కనిన = తెలిసిన, సుమంత్త్రోపదేశము = మంచిమంత్త్ర ముపదేశమాట. ఇపుడు, దీనికిన్ = మీవాక్యమునకు, ఒనరియున్నది. పుత్త్రప్రాప్తికి, వేల్పులన్ = దేవతలను, దానన్ = అమంత్త్రమున, ఇచటికిఁ దెత్తును. ఓయనఘ = సంబుద్ధి. నాతండ్రి = కుంతిభోజునియొక్క, ఆజ్ఞ యతిశయముగ, సాక్షాదీశ్వరాంశమవు = సాక్షాద్రుద్రాంశమైన, తపస్విపరునిన్ = దూర్వాసుని, ఉమాధవుబలె భజించి యామంత్త్రశక్తిని గంటిని. ఈగరిమ = ఇట్లు దేవతలఁ దెచ్చెడుమహిమ, మెఱయన్ = వెలయఁగా, కంటినని క్రిందటి కన్వయము.

వ. కావున. 54

క. అవితథసంకల్పధరా, దివిజులలో నెవ్వారిఁ దెచ్చి వరింపన్
విహరింపవలయుఁ బుత్త్ర, ప్రాప్తికి రప్పింతు మీరు చెప్పిన యతనిన్. 55

భా. అవితథసంకల్పధరా = సఫలమైన మనోరథమును వహించినవాఁడా, సంబుద్ధి. దివిజులలోన్ = దేవతలలోపల, పుత్త్రప్రాప్తివిధికిన్ = పుత్త్రోత్పాదసిద్ధికి, మీరు చెప్పిన యతని రప్పింతును.

రా. అవితథసంకల్ప=సద్బుద్ధి. ధరాదివిజాలలోన్=బ్రాహ్మణులలోను, ఎట్టివారిఁ దెచ్చి, వరింతున్=యాగార్థము నియమింతును. వివరింప వలయు, మీరుచెప్పినయతనిన్=ఋశ్యశృంగుని, పుత్త్రేష్టివిధికి, రప్పింతున్=రప్పించెదను.

చ. అనయముఁ దత్త్వబోధమున నంచితసర్వనియామ్యయందు స
త్యనియతిఁ బెద్ద యంద్రు విబుధావళిలోపల నమ్మహాత్ముఁ బా
వనగుణశాంతితో రుచిరవర్ణ్యనిసర్గమనఃప్రసాదుఁ డై
తనరెడువాని మంత్రవిధిదక్షమతిన్ భజియించి తేఁ దగున్. 56

రా. అనయమున్=ఎల్లప్పుడును, అమ్మహాత్మున్=ఋశ్యశృంగుని, విబుధావళిలోపలన్=విద్వత్సమూహములోపల, పెద్దయంద్రు, మంత్రవిధులయందు దక్షమతియైనవాని, రుచిర=మనోహరములైన, వర్ణ్య=వరింపఁదగిన, నిసర్గ=స్వభావముచేతనైన, "స్వరూపంచ స్వభావశ్చ నిసర్గశ్చ" అని అ. మనఃప్రసాదుఁడై=మనఃప్రసన్నత గలవాఁడై, "ప్రసాదస్తు ప్రసన్నతా" అని అ. తనరెడువాని=ఋశ్యశృంగుని, భజియించి=మనసురాఁ గొలిచి, శాంతితోన్=శాంతాదేవితోఁ గూడ, తేఁదగున్=తోడ్తేవచ్చును.

భా. అనన్=కుంతి యిటనఁగా, పాండురాజనుమాట, విబుధావళిలోపలన్=దేవసంఘములోన, 'విబుధః పండితే దేవే' అని వి. యమున్=యముని, మంత్రవిధి=మంత్రానుష్ఠానమందు, దక్ష=సమర్థమైన, మతిన్=బుద్ధిచేత, భజియించి తేఁదగును.

క. అని నృపుఁడు భార్యతో నా
యనఁ దడయక తెచ్చి యాగమ్మాచారముతోఁ
దనరఁ దనూభవలాభం
బొనరఁ జేయుటకుఁ గడుఁ బ్రియోక్తులు వలికెన్. 57

భా. అని=ఇటని, నృపుఁడు, ఆయనన్=యముని, తడయక తెచ్చి, యాగమాచారముతోన్=దేవరన్యాయశాస్త్రవిధితోడ, తనరఁ దనూభవలాభం బొనరం జేయుటకు, భార్యతోన్=కుంతితోడ, కడుఁ బ్రియోక్తులు వలికెను.

రా. నృపుఁడు, దశరథుఁడు, భార్యతోన్=శాంతతోఁ గూడ, ఆయనన్=ఋశ్యశృంగుని, తడయక=శీఘ్రమై, తెచ్చి, తనరఁ దనూభవలాభంబు, ఒనరన్=కలుగునట్లుగా, ఆచారముతో యాగముఁ జేయుటకుఁ బ్రియోక్తులు వలికెను.

వ. ఇట్లు నియమించి. 58

తే. ప్రతిపదంబును నిజపురోహితసమేతాను
శీలనమున సదీక్షావిశేషుఁ డగుచు

సనఘుమతు లైనమునులం ◆ నాత్మయా
మొకటి కొదవ లేకయుండఁ జే◆యుచును వేడ్క. 59

రా. ప్రతిపదంబును = అన్నిప్రయోజనములయందును, "పదం వ్యవసితత్రాణ స్థానలక్ష్మాంఘ్రివస్తుషు" అని అ. నిజపురోహిత = వసిష్ఠునను, మత=సమ్మతమైన, అనుశీలనమునన్ = అనువర్తనమున, సదీక్షావిశేషుఁడు = దీక్షావిశేషముతోఁ గూడినవాఁడు, అగుచు నాత్మయాగముఁ జేయుచు, ధరణీపఁడుండెనని ముందరిపద్యమున కన్వయము.

భా. ప్రతిపదంబును=పల్లాలును, నిజ = స్వకీయమైన, పుర = అముష్మికము కొఱకు, హితమైన, మత=యోగముయొక్క, పురా=ఆదియందే, ఊహితమైన, మత =యోగమందలి సంకల్పముయొక్క యనియుఁ జెప్పవచ్చును. అనుశీలనమునన్=పరిచయముచేత, సత్=లెస్సైన, ఈక్షావిశేషుఁ డగుచున్=జ్ఞానము గలవాఁడై, మునులతోఁగూడ, ఆత్మయోగము=బ్రహ్మోపాస్తిని, "ఆత్మా దేహమనో బ్రహ్మస్వభావాధృతిబుద్ధిషు" అని వి. చేయుచును

చ. ధరణిపుఁ డుండె నంత బహు◆ధాముని సన్మనుహూయమానుఁడై
పరమసమృద్ధిఁ బర్వెడువి◆భావసునందను రూపకాంతిని
ర్భరుఁ గొద లెల్ల దూరముగఁ ◆ బోయ సభాజనగౌరవానమ
త్కరు ఘను నొక్కనిం బ్రమద◆గౌరవ మొప్పఁగఁ గాంచి సన్నిధిన్.

భా. ధరణిపుఁడు = పాండురాజు, ఉండెన్ = ఈపూర్వోక్తప్రకారమున వర్తించుచుండెను, అంత, బహుధామునిన్ = అధికతేజస్సు గలవాని, "గృహదేహత్విట్ప్రభావాధామాని" అని అ. సన్మను=ఘనమైన మంత్రముచేత, హూయమానుఁడై=పిలువఁబడ్డవాఁడై, పర్వెడు, విభావసునందనున్=సూర్యపుత్త్రుఁడైన యముని, రూపకాంతినిర్భరున్ = సౌందర్యతేజముచేత నధికుఁడైనవాని, కొదలు=కొదవలు, పోయన్=పోవునట్లుగా, సభాజన గౌరవ=సన్మానాతిశయముచేత, "ఆనందనసభాజనే" అని అ. ఆనమత్=వ్యావర్తి యగుచున్న, కరున్=హస్తము గలవాని, ఘనితాత్మము ప్రేమాతిశయముచేత హస్తాభినయపూర్వకముగాఁ జేరఁ బిలుచుచున్నవానిననుట, ఒక్కనిన్=ఒంటిగా వచ్చినవాని, ఇవి యమునికి విశేషణములు. సన్నిధిన్=సమీపమున, "సన్నిధిస్సన్నిధానేచ భవే దింద్రియగోచరే" యని వి. ప్రమదగౌరవము=సంతోషాధిక్యము, ఒప్పఁగా, కాంచి=చూచి, ఆప్పు డాయార్య యుండెనని ముందరిపద్యమున కన్వయము.

రా. ధరణిపుఁ డుండెను, బహుధా=బహుప్రకారములైన, మునులయొక్క, సన్మను=శ్రేష్ఠమంత్రములచేత, హూయమానుఁడై=పిల్వఁబడుచున్నవాఁడై, పరమ

సమృద్ధిం బర్వెడు = లెస్సగాఁ బ్రజ్వలించుచున్న, విభావసునం గా = అగ్నియందు, "సూర్యవహ్నీ విభావసూ" అని అ. అనురూపు = తగిన, కాంతి, నిర్భరుఁడు = అధికుఁడైనవాని, కొదలెల్లఁదూరముగ = కొదవలెల్లఁ దీఱఁగా, పాయస భాజన = పరమాన్న పాత్రముయొక్క, "భాజనం యోగ్య పాత్రయోః" అని వి. గౌరవభావముచేత, అనమత్ = వంగుచున్న, కరియుగము గలవాని, ఒక్కనిఁ = ఒకదివ్యపురుషుని కాంచి, అప్పు డాయార్యసభయుండె నని ముందరిపద్యమున కన్వయము.

తే. అప్పు డాయార్యసభయాత్త తాద్భుతప్ర
మోదమందాక్షవృత్తిఁ గేల్మోగిచి యుండె
నంత రారమ్ము మనుజప యజ్ఞఫలము
నొసంగెదఁ గొను మని విభావసూద్భవుండు. 61

రా. ఆయార్యసభ, అతత = విస్తృతమైన, అద్భుత = ఆశ్చర్యముచేతను, ప్రమోద = సంతోషముచేతను, మంద = స్తిమితమైన, అక్షవృత్తిఁ = ఇంద్రియవ్యాపారముచేత "అక్షో రథస్యావయవే పాచికే వ్యక్షమింద్రియ" వ వి. కేల్మోగిచి యుండెను, అంత, విభావసూద్భవుండు = ప్రాజాపత్యపురుషుఁడు, మనుజప = నృపా, సంబుద్ధి. యజ్ఞ = పుత్రకామేష్టియొక్క, ఫలమును గొనుమని యిచ్చెనని ముందరి పద్యమునకుఁ గ్రియ.

భా. అప్పుడు, ఆయార్య = కుంతి, సభయాత్తతాద్భుతప్రమోదమందాక్షవృత్తిఁ = భయాశ్చర్యసంతోషలజ్జాచేష్టలతో సహితురాలై, కేల్మోగిచియుండెను, దేవతాకర్షణ ముపచారమని భయమును మంత్రమాహాత్మ్యము లన నాశ్చర్యమును సుపుత్రి లాభమయ్యెడినని సంతోషమును బరపురుషుఁడు గదా యని సిగ్గును గిల్గియుండె నని భావము. "మందాక్షం హ్రీస్త్రపా వ్రీడా" అని అ. అంత, విభావసూద్భవుండు = సూర్యపుత్రుఁడు, యముఁడు, మనుజప = మంత్రజపము సేయు, దా ముయొక్క, ఫలమును = సంతానప్రాప్తినటు, కడమ సమము.

మ. నిరతిం బార్థివగేహినీజనులకున్ సేవింప నిక్షిందువం
శరమాస్ఫూర్తికిఁ బట్టుఁగొమ్మ సకలత్రైభాగ్యం బనఁ
స్థిర మై మించుతనూజలాభ మొదవున్ నీకంచు నిచ్చెం గృపన్
వరముం బాయసమ స్తకల్పమును దివ్యశ్రేష్ఠుఁ డత్యద్భుతిన్. 62

భా. పార్థివగేహినీ = రాజపత్నీ, సంబుద్ధి. జనులకు సేవింప, ఇక్షు = స్థానమైనది, ఇందువంశ = చంద్రవంశముయొక్క, రమాస్ఫూర్తికి, పట్టుఁగొమ్మ = అవలంబము, అనన్మించు = తనూజలాభము నీకొదవునంచు, దివ్యశ్రేష్ఠుఁడు = యముఁడు, సమస్తమైన, కల్పము = విచారము, పాయస, వరమునిచ్చెను.

టీ. పార్థివ=సంబుద్ధి. గేహినిజనులకున్=భార్యలకు, సేవింపన్=భుజియింప, ఇమ్ము, ఇంగుదన్=పాయసమందు, దివ్యశ్రేష్ఠుఁడు=ప్రాజాపత్యపురుషుఁడు, వరమును=శ్రేష్ఠమునైన, అస్తకల్మషము=నిష్కళంకమైన, పాయసమును నశ్యాకృతిచేత నిచ్చెను, కడమ సరి.

సీ. అట్లిచ్చి యతఁడు దా ♦ నంతర్హితుం డయ్యె,
నది యెల్ల విని గాఢ ♦ హర్షుఁ డగుచు
జనవరుండు నిజాగ్ర ♦ సతికి సౌభాగ్యంపు,
నడకల కేకయ ♦ నందనకుఁ గ
రంబు గౌరవమహి ♦ మం బంచి తానంత,
భావంబునం బర్వఁ ♦ బరమనియతి
మనుపమిత్రకులస ♦ న్మానవతికి భవ్య,
దౌహృదోదయనిమి ♦ త్తంబులైన
ఆ. యాసగములలోన ♦ నరయరయవ్యగ్ర
బుద్ధిఁ గోర్కు లెల్లఁ ♦ బూరితముగ
నొసఁగఁ బనిచె నంత ♦ యును దత్పరిగ్రహ
జనుల వారు పట్లు ♦ సలిపి రెలమి. 63

టీ. జనవరుండు=దశరథుఁడు, వినిగాఢ=అత్యంతనిబిడమైన, హర్షమునఁ బొంగువాఁడగుచు, అదియెల్లన్=అపాయసమంతయును, నిజాగ్రసతికిన్ = కౌసల్యకును, కేకయనందనకును బంచి, అంతన్=అటువాత, భావంబునఁబర్వన్=చిత్తమునఁ బర్వఁగా, లసన్మానవతికి, పరమనియతిన్=ఉత్కృష్టభాగముచేత, మను=మనుచున్న, సుమిత్రకు, భవ్యదౌహృదోదయనిమిత్తంబులైన=మనోహరగర్భప్రాప్తిహేతువులైన, ఆసగములలోనన్=అర్ధాంశభాగములలో, అరయరయ=కొంతకొంత, తత్పరిగ్రహజనులన్=భార్యలైన కౌసల్యాకైకేయులను, "పరిగ్రహః పరిజనే పత్న్యాం స్వీకారమూలయోః" అని వి. ఒసఁగఁబనిచెన్=ఇయ్యఁగట్టడచేసెను, వారును, ఎలమిన్=ప్రేమచేత, అట్లు సలిపిరి=ఇచ్చిరనుట.

భా. జనవరుఁడు=పాండురాజు, అదియెల్లవిని=అపరప్రకారమంతయు విని, సౌభాగ్యంపునడకలతో, ఏకయనన్=ముఖ్యయనఁగా, "ఏకేముఖ్యాన్యకేవలాః" అని అ. తనకున్=కుంతికనుట, కరంబు=మిక్కిలి యు, గౌరవమహిమంబు=ప్రభావాతిశయము, అంచిత పూజితమైన, అనంతభావంబునన్ = బాహుళ్యముచేత, పర్వన్=ఒప్పుము నొండఁగా, పరమనియతిన్=మంచినియమముగల, "నియతిర్నియమేదైవే" అని వి మను చున్న, సుమిత్రకులసన్మానవతికిన్=సుసమానమైన బహుమానముకలదానికి,

నిజాగ్రసతికిన్ = కుంతికి నని క్రిందటికన్వయము. దౌహృదోదయమునకు, నిమిత్తంబులైన = చిహ్నములైన, "నిమిత్తంవ్యంజనంపద" మని అ. ఆసగములన్ = ఆశాపరంపరలను, లోనవరయన్ = లోలోపల నే తెలియునట్లుగా, రయ = వేగముచేత, వ్యగ్ర = సంభ్రమపడుచున్న, బుద్ధిచేత, కోర్కులెల్ల దొసఁగను, తత్పరిగ్రహజనులన్ = ఆకుంతి పరిచారికలను, పనిచెను, వారును = ఆపరిచారికలును, అట్లు సలిపిరి.

క. భరియించె నపుడు విబుధో
త్కరసంప్రార్థన మొనర్పఁ గడఁక దలిర్పన్
హరిమధ్యమభువనముఁ బ్రో
చురతిం దద్గర్భభావశోభనలీలన్. 64

భా. అపుడు, హరిమధ్యమ = సింహమధ్య, కుంతి, తద్గర్భ = ఆగర్భస్థునియొక్క, భావ = అభిప్రాయముయొక్క, శోభనలీలచేత, విబుధోత్కర = విద్వత్సమూహముయొక్క, సంప్రార్థనమును, ఒనర్పఁ, గడఁక = యత్నము, తలిర్పన్, భువనముఁ బ్రోచు రతిని భరియించెను.

రా. విబుధోత్కర = దేవసంఘముయొక్క, హరి = విష్ణువు, మధ్యమభువనమున్ = భూలోకమును, ప్రోచు, రతిన్ = ఆసక్తిచేత, తత్ = ఆకౌసల్యా కైకేయీ సుమిత్రలయొక్క, గర్భభావ = గర్భత్వమనెడి, "గర్భోభ్రూణ ఇమౌ సమౌ" అని అ. శోభనలీలను భరియించెను.

ఉ. దీనులఁ బ్రోవఁ గోరుదు రతిక్రమసత్కరుణన్ విశేషసం
తానము ద్రుంపఁ గోరుదురుదాహరణీయరమైకశీలసం
స్థాననిమగ్నభూధరముఁ బూనఁగఁ గోరుదురత్యయోన్నతి
న్మానవనాథకాంత లసమానగుణాద్భుతగర్భసంగతిన్. 65

రా. మానవనాథకాంతలు, అసమాన = అసాధారణములైన, గుణములచేత అద్భుతమైన గర్భముయొక్క, సంగతిన్ = సాంగత్యముచేత, అతిక్రమ = అతిశయముచేత, సత్ = లెస్సయైన, కరుణన్ = దయచేత, దీనులఁ బ్రోవఁ గోరుదురు, ఉదాహరణీయ = వర్ణింపఁదగిన, అత్యయ = అధికభాగ్యముయొక్క, "అయశ్శుభావహో విధిః" అని అ. కడమ సులభము.

భా. మానవనాథకాంత, లసమానగుణ = సద్గుణములచేత, "లస కాంతౌ" అను ధాతువుమీఁద శానచ్ రాదు, "లష్ కాంతౌ" మీఁదనచ్చును గనుక, అందు, "సహారి తాళసమానవాహాశుః" అని మాఘకావ్యమునఁ బ్రయోగము [illegible] విగ్రహమునా

రింప శక్యముగాని, సత్కవులచేత, దీనులఁ బ్రోవఁగోరు, సుదుదాహారశీలము=దృష్టాంతము చెప్పరాని, దురత్యయము=అతిక్రమింపరాని, ఈ మర్గమున నేరపడిన క్రియలు

క. విభునగ్రమహిషి కయ్యెడఁ
త్రిభువనములయందజాతరిపునాముఁడై
యభినుతి గాంచుకుమారుఁడు
ప్రభవించె మహాయశోభిరాముఁ డనంగన్. ౧౬

భా. అయ్యెడన్=అతర్వాత, విభునగ్రమహిషికిన్=సతికి, అజాతరిపునాముఁడై=అజాతశత్రు వను నామము గలవాఁడై, మహాత్=అధికమైన, యశః=కీర్తిచేత, "అన్మహాతస్సమానాధికరణజాతీయయోః" అను సూత్రమున మహాచ్ఛబ్దమున కాకారమంతాదేశము, అభిరాముఁ డనఁగాఁ గుమారుఁడు ప్రభవించెను.

రా. విభు=దశరథునియొక్క, అగ్రమహిషికిన్=కౌసల్యకు, "కృతాభిషేకా మహిషీ" అని అ. అజాత=పుట్టని, రిపునాముఁడై=రిపుశబ్దము గలవాఁడై, మహాయశోభి-మహా=ఉత్సవముల చేతను, అయ=భాగ్యముచేతను, శోభి=ఒప్పెడువాఁడు. "మహఉద్ధవ ఉత్సవః" "అయశ్శుభావహోవిధిః" అనియు అ. మహాత్=అధికమైన, అయశోభి=అపకీర్తిలేనివాఁడైన ధనము గలవాఁడు, అనియుఁ జెప్పవచ్చును, రాముఁ డనఁగను ప్రభవించెను.

క. సుర లెంతయు నలరిరి భాసురతం దేవతలెసఁగెఁ బ్రబలె నుభగవిధ నంబుల్
ధరణీజనంబుల కపుడా, సరణి నుదయ మంది ధర్మసంతతి పెరుఁగఁగన్.

రా. అసరణిన్=రాముఁ డుదయించిన ప్రకారమున నే, ఉదయమంది=అభ్యుదయముఁ బొంది, ధర్మసంతతి=ధర్మసమూహము, పెరుఁగన్=వర్ధిల్లఁగా, సుర లెంతయు నలరిరి, సురలని స్త్రీలింగమువలెఁ జెప్పినందుకు లక్షణము. "సుశబ్దము స్త్రీలింగతఁ, బరఁగున్ బహువచన మగుచు భాసురముగ భూ, సురశబ్దము దక్కంగ నొక, సరణిని బత్వమంగు జనశబ్ద మిల" నని కవిలోకచింతామణి.

భా. అసరణిన్=అప్రకారమున, ఉదయమంది, ధర్మసంతతి=ధర్మజాఁడు, కడమ సరి.

వ. మఱియు.

క. అమితోన్నతిఁ గనియె నృప
ప్రమద మనుగుణప్రసన్న వదనుని నలసం
గ్రామరుమిగుల బలియుని గం
ధము గలబిరిపోనచురసంఘంబులఁ దొలఁగన్. ౧౮

భా. నృపప్రసాద=సంతస్, మరుగుణ=సంప్రాప్తిచేత, "గుణప్రాప్తిశబ్దాదిజ్యేంద్రియాముఖ్యాతదుషు" అని యాదవసిఘంటువు. ప్రసన్నుఁడైన, పవనునివలనన్=వాయువువల్ల, మిగులబలియుఁడు=మిక్కిలిబలవంతుని, అమితమైన యున్నతిగలవాని, కొమరున్=కుమారుని, కనియెను.

రా. నృప=దశరథునియొక్క, ప్రమదము=సంతోషము, అనుగుణప్రసన్నపవమానపవలనన్=అనుకూలములయుమారుతములవల్ల, కొమరు=ఒప్పిదము, బలియు=నిబిడమాయున్న, సుగంధముగలదిగసోననొరయఁగఁగా నమితమైన యున్నతిని బొందెను.

క. అరిభీమనాముఁ డీశుఁడు
కర మరుదుగఁ గొను నృపాలిఁ గడు నొడిచి మహా
సురుల వధించున వేళల
దురమున ననువిబుధసన్నుతులు వినఁబడియెన్. 64

రా. అరిభీమనాముఁడు=శత్రుభయంకరనామధేయుఁడైన, ఈశుఁడు=రాముఁడు, నృపాలిన్=శత్రురాజవర్గమును, నొడిచి, కరము=అప్పనమును, కొనును.

భా. భీమనాముఁడు=భీముఁడనుపేరుగల, ఈశుఁడు, కరము=మిక్కిలి, అరి=అప్పనమును, కొనును, కడమ యేకార్థము.

క. అమరనగరమున నపుడు, త్తమనీతివిచిత్రవీర్యతనయజ్యేష్ఠ
త్వమునఁ దనరారునృపస, త్తముని యతివశతసుతాప్తిఁ గద్దయు వెలసెన్.

భా. అమర, నగరమునన్=హస్తినగరమందు, ఉత్తమనీతి=గాంధారికివిశేషణము, విచిత్రవీర్యతనయజ్యేష్ఠత్వమునఁ దనరారునృపసత్తముని=ధృతరాష్ట్రునియొక్క, అతివ=గాంధారి, శతసుతాప్తిన్=శతపుత్త్రప్రాప్తిచేత, వెలసెను.

రా. అమరనగరమునన్=అమరావతియందు, ఉత్తమనీతిచేతను, విచిత్రవీర్యతన్=ఆశ్చర్యకరపరాక్రమముగలవాఁడగుటచేతను, అయ=భాగ్యముచే నైన, జ్యేష్ఠత్వముచేతను, తనరారు, నృపసత్తము=దశరథునియొక్క, నియతివశత=అదృష్టసంప్రాప్తి, సుతాప్తిన్=రఘురామునిజన్మమందు, మిక్కిలివెలసెను, ఇటనఁగా దేవతలు రఘురామునిపుట్టువుచేత దశరథుని ప్రతాపాదులు గొనియాడిరనుట.

సీ. దుర్యోధనుం డన దుశ్శాసనుం డన,
దుర్ధర్షణుం డన దుర్ముఖుఁ డన
సమరువీరాదిగా సాహాధగాఢశౌ,
ర్యప్రదీప్తులఘూరాకరణవిషణ్ణ
నానావిబుధనింద్యమానోదయులసర్వ,
చారవివర్ధితాచారసుతుల

విగణింపరానిదుర్వృత్తి నఘరతుఁ,
దశలపనులయాస్పదంబు గాఁగ
తే. జలుపఁ గలవీనియతులసాహసాతి
శయసమున్నతులనికృతశ్లాఘు లగుచు
వాక్యలబ్బాలికిఁ బలికె భావికార్యదృష్టి
మదిలోన నుత్ప్రేక్ష్యసనుత్రైరి. 71

టీ. దుర్యోధనుండు = యుద్ధముచేయ శక్యముగానివాఁడు, దుశ్శాసనుండు = దు...ఆజ్ఞగలవాఁడు, దుర్ధర్షణుండు = ఎదిరింపరానివాఁడు, దుర్ముఖుండనక = బహు...లాపి యనఁగాను, అమరు, వీరాదిగా నారూఢగాఢశౌర్యప్రదీప్తుల = వీరులలోపల, ...గాన = ప్రథమగణ్యత్వమును, ఆరూఢ = పొందినట్టి, గాఢశౌర్యముచేత, ప్రదీప్తుల = ప్రకాశించెడువాని, లఘూకరణ = తృణీకరించుటచేత, విపన్న = దీనులయిన, విబుధ = దేవతలచేత, నింద్యమానమైన, ఉదయుల = అభ్యుదయము గలవాని, లసద్వ్యాచార విసర్జితాచారుల = గురుదాచారుని, మఱియు, విగణింపరానిదుర్వృత్తుల = ...దుష్ప్రవర్తనుని, "వృత్తిర్వర్తనజీవనే" అని అ. అఘరతుల = పాపరతుఁడుని. ఇటువంటి, దశలపనుల = దశముఖుని, లయ = నాశనమునకు, ఆస్పదంబు గాఁగ = స్థానమైనవానిఁగా, ఈతని = ఈరామునియొక్క, అతులసాహసాతిశయసమున్నతులు, ...అని = ఇటువని, కృతశ్లాఘులగుచు వాక్యలు, అబ్బాలక = అరాముని, ...బడిన, భావికార్య = భవిష్యదర్థముయొక్క, దృష్టిచే = జ్ఞానముచేత, "దృష్టిర్జ్ఞానేఽక్ష్ణిదర్శనే" అని అ. అరసి మదిలోన నుత్ప్రేక్ష్యసనుత్రైరి.

భా. దుర్యోధనుండన, దుశ్శాసనుండన, దుర్ధర్షణుండన, దుర్ముఖుండన, వీరలాదిగా నారూఢ గాఢశౌర్యప్రదీప్తులను, ఘూక = గుడ్లగూబలయొక్క, రణద్ధ్వనిచేత, "ఘూద్ధేరణః" అని అ. విపన్న = క్షీణులయిన, నానా, విబుధ = విద్వాంసులచేత, నింద్యమానోదయులక = దూషింపఁబడుచున్న వృద్ధిగలవారిని, సద్వ్యాచార = వివేకముతోడ, విసర్జిత = మిక్కిలి యెడఁబాసిన, ఆచారు = మంచిదిగాని, మతులక = మతిగలవారిని, విగణింపరానిదుర్వృత్తిచేత, అఘర్షపదశల = పాపములైన దుష్కర్మములయొక్క, అఘర్షు = అనుప్రవాదేశమునకు లక్షణము. క. 'ధీరోద్ధతగుణయుతులై, ...హల్లున్న నంతములగుములకుం, బూని ప్రవాదేశ మగణ, ఘోరవిగ్రహులు నట్టులు న్నఁ బుట్టుగుములకున్. క. నాదఘుఁబంతటలును ప్ర, మోదఘ్ననగారములును మత్తేభసలుక, జాడప్రదీప్తులు నైయ్యుప, టాదరములు ననఁగ నవి యుదాహరణంబు' లని యాంధ్రభాషాభూషణము. పనుల = ప్రయోజనములను, ఆస్పదంబుగాఁ

గన్ = అవకాశముగునట్లుగా, చలుపఁగల, వీతనియతులన్ = నియమరహితులైనవారిని, సాహసాతిశయసమన్వితులను, అబ్బాలురన్ = ఆబాలురను, క. 'బలిమిఁదిలలకు రుర లగు, నిలఁ బెక్కుట పాలు రన నాహీపాలు రనన్, సలిరిబద గూలు రనఁగా, నలవడి వ్రేల్గుఁ గాన నభినవదండి' యని యాంధ్రభాషాభూషణము. సిత = పరిశుద్ధమైన, భావ్యర్థదృష్టిని, అరసి, జాతకములఁ జూచి, అయ్యలు, సిద్ధశ్లాఘులగుచు = దూషించుచు, మదిలో, అనఘుతన్యసనులైరి.

క. వెండియుఁ బతికోర్కి పొదల
 రెండవసతి యనవరగుణశ్రేణిఁ దనరుచున్
 గం డెసఁగెడుసుతరత్నము
 పాండురమణి శుక్తిపోలెఁ బడసె హరికృపన్. 72

భా. వెండియున్ = మఱియును, పతికోర్కి పొదలన్ = ఇతని (భర్తృ)కోరికలు గావలె ననునపేక్ష ఫలించునట్లుగా, రెండవసతియనన్ = రెండవసతీదేవి యనఁగా, వరగుణశ్రేణిన్ = శ్రేష్ఠగుణపరంపరచేత, తనరుచున్న, పాండురమణి = కుంతి, సుతరత్నము = పుత్త్రుఁడనెడురత్నమును, శుక్తిపోలెన్ = ముత్తెపుచిప్పవలెనే, హరికృపన్ = ఇంద్రానుగ్రహముచేత, పడసెన్ = కనెను, ఇంద్రుఁడు వర్షాధిదేవత గనుక నింద్రునివల్లనే శుక్తియందు ముత్తెము గనును.

రా. రెండవసతి = కైకేయి, అనవర = నికృష్టముగాని దైన, గుణశ్రేణిను, "వరా న భవతీత్యవరా-అవరా న భవతీత్యనవరా-అనవరా చ సా గుణశ్రేణీ చ" అని సమాసము. నఙ్ద్వితయము ప్రకృతార్థమును బోధింపుచున్నయది, సుతరత్నము = సుతశ్రేష్ఠమును, "రత్నం స్వజాతిశ్రేష్ఠేపి" అని అ. పాండుర = శుభ్రమైన, మణి = ముత్తెమును, శుక్తిపోలెన్, ఉపమ, హరికృపన్ = విష్ణువుదయవలనఁ బడసెను.

క. భూకాంతామున్నసలు గనఁ, జేకుఱు నామోదితబుధరచితనుతిభరతుం
 గైకమహావీరత్వా, స్తోకుని నర్జునసమాఖ్యుఁ గని యలరెన్.

రా. అముదిత = సంతుష్టురాలై, బుధులచేత రచితమైన నుతిగలవాని, మహావీరత్వ = అధికశౌర్యముచేత, అస్తోకుని = ఘనుని, "స్తోకాల్పక్షుల్లకాస్స్వల్పే" యని అ. అర్జునసమాఖ్యన్ = శుభ్రమైన కీర్తిగలవాని, "వలక్షో ధవళో ర్జునః" అని అ. భరతున్ = భరతుని, కైక = కైకేయి, కని యలరెను.

భా. అముదిత = అస్త్రీ-కుంతి, "అన్నా తెలుప తలిరుఁబోఁడి పొలఁతుకఁబోఁడి ముదిత" యని యాంధ్రభాషాభూషణమందు స్త్రీయపదములలోఁ జెప్పఁబడెను. బుధరచితమైన, నుతిభర = స్తోత్రాతిశయముచేత, తుంగ = ఘనమై, ఏక = ముఖ్యమైన, మహావీరత్వముచేత నస్తోకుని, అర్జునసమాఖ్యున్ = అర్జునుఁడను పేరుగలవాని, కని యలరెను.

సీ. ఇవ్విధంబునఁ గాంచి ♦ హృదయమునఁ బున్ననఁ,
బెనుచుచు నుండ న♦బ్జసరుహాక్షు
కొండొకసవతియు ♦ గురుతరధర్మర,
క్షణశీలతన్మనః♦గుణవిధేయ
రక్షోరివైద్యవ♦రప్రాప్తరూపులు,
లక్ష్మణశత్రుఘ్ను♦లను గరంబు
వినయసౌభ్రాత్రాది♦ఘనతరసుగుణాళిఁ,
ఘను మించుతనయులఁ ♦ గవలఁ గనియె
తే. సొవ్వు మీఱ నాసత్యవీ♦ర్యోదయు లగు
నట్టిచతురాత్మజులు సురూ♦పాభిరాము
లై నకులసహదేవప♦దాతివిశ్రు
తాత్మవర్తను లై మించి ♦ రవనిలోన. 74

భా. అబ్జసరుహాక్షుకొండొకసవతియుఁ=మాద్రియు, గురుతరధర్మరక్షణశీల=మాద్రికివిశేషణము, తన్=అకుంతియొక్క, మనః=మంత్రముయొక్క, గుణ=అవృత్తిచేత, విధేయ=వశురాలైన, రక్షోరివైద్య=సురవైద్యులయొక్క, వరమువలన, ప్రాప్తరూపులన్=అవతరించినవారిని, లక్ష్మణ=లక్ష్మీవంతులై, శత్రుఘ్నులన్=శత్రుసంహారకులు నైనవారిని, కవలన్=అమడలను, కనియెను, నాసత్య=అశ్వినీదేవతలయొక్క, "నాసత్యావశ్వినౌదస్రౌ" అని అ. వీర్యోదయులగునట్టి=అంశజాతులైనట్టి, చతుర=సమర్థులైన, ఆత్మజులు, నకులసహదేవులనెడు, పద=నామధేయముచేత, అతివిశ్రుత=ప్రసిద్ధమైన, ఆత్మవర్తనగలవారై మించిరి

రా. అబ్జసరుహాక్షుకొండొకసవతియుఁ=కైకేయియొక్క చిన్నసవతిసుమిత్రయు, గురుతరధర్మరక్షణశీలతచేత, మనః=ఒప్పుచున్న, గుణవిధేయ=గుణవతురాలు, సుమిత్రకు విశేషణము. రక్షోరివైద్య=సురవైద్యులకంటె, వర=శ్రేష్ఠమానవులుగా, ప్రాప్తరూపులన్=సౌందర్యవంతులైనవారిని, "ప్రాప్తరూపసురూపాభిరూపాబుధమనోజ్ఞకౌ" అని అ. లక్ష్మణశత్రుఘ్నులనుకవలఁ గనియెను. ఒప్పుమీఱ, అసత్యవీర్యోదయులగునట్టి=సత్యమునకును శౌర్యమునకును నుత్పత్తిస్థానమైన, చతురాత్మజులు=నలుగురుకుమారులును, సురూపాభిరాములును, విన=దూరసంబంధమైన, కులమునకు, నలంకరించిన, ఆత్మవర్తనులై=తననడకగలవారలై, మించిరి. అశ్వాసగర్భము.

శా. ప్రాలేయాంబువతంస సన్నిపీతాపఁ♦జావాతవైత్ర్యాదితీ
లీలాగాఢసగాఢరూఢపులకా♦శ్లేషంబుహార్ద్రోదయ

స్థగాలంభావుకశైలరాజతనయా♦దోర్దండనిష్పీడనో
ద్వేలోర్ధ్వస్రుతచిత్తరాగలహరీ♦ధీకృజ్జటామండలః. 75

ప్రాలేయ యని, ప్రాలేయాంశువతంస=చంద్రశేఖరా, సన్నిహిత=సమీపమున నున్న, పంపా=పంపానదియందుఁగల, వాత=మారుతముయొక్క, శైత్య=చల్లఁదనముయొక్క, ఔచితీ=ఉచితభావముచేత, లీలా=విహారమందు, గాఢ=గాఢము గాను, నిగాఢ=మిక్కిలి, రూఢ=పుట్టిన, పులకాళీ=పులకాంకురసమూహమే, హేతు=కారణము గాఁగల, హార్దోదయ=ప్రేమాతిశయముచేత, "ప్రేమా నా ప్రియతా హార్ద" మని అ. స్థూలంభావుక=ఉప్పొంగుచున్న, శైలరాజతనయా=పార్వతీదేవియొక్క, దోర్దండనిష్పీడన=గాఢాలింగనమువల్ల, ఉద్వేల=మట్టు మీఱినదై, ఊర్ధ్వస్రుత=పైపయిగా పాఱిన, చిత్త=హృదయమందుఁగల, రాగలహరీ=అనురాగప్రవాహము నెడి, ధీకృత్=బుద్ధిని జేయుచున్న, జటామండలము గలవాఁడా, ఉత్ప్రేక్షాలంకారము.

క. మూర్తిత్రయధృతిలీలా, వర్తితనానాజగద్భవస్థితిలయని
ర్వర్తనసజ్జనసుకృతపి, ర్వర్తాయితదివ్యదేహ ♦ వారితమోహా. 76

మూర్తి యని, మూర్తిత్రయ=త్రిమూర్తిరూపముయొక్క, ధృతి=ధారణము నెడి, లీలా=విలాసముచేత, వర్తిత=చేయఁబడిన, నానాజగత్తులయొక్కయు, భవ=ఉత్పత్తియొక్కయు, స్థితి=రక్షణముయొక్కయు, లయ=నాశముయొక్కయు, నిర్వర్తన=ప్రచారము గలవాఁడా, సజ్జనులయొక్క సుకృతమునకు, వివర్తాయిత=వినిమయరూపమైయున్న, దివ్యదేహ=దివ్యస్వరూపము గలవాఁడా, పుణ్యాత్ములకు సారూప్యము నిచ్చునను, వారిత=పోఁగొట్టఁబడిన, మోహ=భక్తులయజ్ఞానము గలవాఁడా.

మాలిని. ప్రథమమతమువచోంత♦ప్రస్ఫుటబ్రహ్మవిద్యా
పథపథికవిపశ్చి♦ద్భావవిశ్రామసీమా
పృథుసుచిదమృతధారా♦తీక్ష్ణసక్తానువృత్తి
ప్రథితతనుగుణలబ్ధా♦పత్యపత్యాగ్రజన్మా. 77

గద్యము. ఇది నిజసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి సూరయార్యతనూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతంబైన రాఘవపాండవీయమునందుఁ బ్రథమాశ్వాసము.

ప్రథమ యని, ప్రథమమతమువచోంత=వేదాంతములయందు, ప్రస్ఫుట=తేటగాఁ దెలియఁబడిన, బ్రహ్మవిద్యాపథ=బ్రహ్మజ్ఞానమార్గమునకు, పథిక=పాంథులైన,

విపశ్చిద్భావ = విద్వాంసుల హృదయములకు, "విద్వాన్విపశ్చిద్దోషజ్ఞః" అని అ. విశ్రామసీమా=విశ్రమస్థానమైనవాఁడా, విశ్రామయని ఘఞ్ప్రత్యయముగాఁ జెప్పవందుమ, "తమృషిం మనుష్యలోకప్రదేశవిశ్రామశాఖిన" మ్మని మురారియు, "విశ్రామం లభతామిదంచ శిథిలజ్యాబంధ మస్మద్ధనుః" అని కాళిదాసుడు జెప్పినదుగాని, "మితాం హ్రస్వః" అనుసూత్రమున హ్రస్వము రాఁగా విశ్రమయని యుండవలెననియు, విశ్రామోపశబ్ద ఇతి కాశికాయా మన్నందువలన విశ్రమశబ్దమే యుండవలెఁ గనుక, "కథం కథం విశ్రామ". అని వ్యాసకారులు చెప్పినందుగాని వ్యాకరణాంతరమువలన నుపధావృద్ధి రావలెఁ గనుక, "విశ్రాంతిం ఖంతా" యని శాకుంతలవ్యాఖ్యానములోనును వ్రాసినాఁడు గనుకను, విశ్రాంతిసీమా యనునదియు మంచిపాఠము. పృథు=అధికమైన, చిదమృతధారా=జ్ఞానామృతధారచేత, అక్లిన్న=నిరంతరమైనను, "ముహుః పునః పునశ్శశ్వ దభీక్ష్ణ మసకృత్సమాః" అని అ. సిక్త=అభిషిక్తుఁడైన, అనువీటిప్రథితతిరుమలక్ష్మాపతి=అనువీటితిరుమలనాయునియొక్క, అపత్యాగ్రజన్మా=జ్యేష్ఠపుత్రుఁడైన పెదవేంకటాద్రి గలవాఁడా.

గద్యము. ఇది మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తసారసారస్వతసంపదానందనందవరాన్వయక్షీరపారావారరాకాసుధాధామ ముద్దరాజగణపయామాత్య పెదరామధీమణిప్రదర్శితంబైన రాఘవపాండవీయాదర్శంబునందుఁ బ్రథమాశ్వాసము.

—— ——

ద్వితీయాశ్వాసము.


పంపాసరసక్రీ
డాపండితపెద్దవేంకటసత్కాపతిచి
త్తోపాసితపద ప్రత్య
గ్రూప విరూపాక్ష హేమకూటాధ్యక్షా. 1

క. దేవాంశభవులఁ బుత్త్రుల
నీవిధమునఁ బడసి ముదితహృదయుఁ డగుచు ధా
త్రీవరుఁడు పెనుచుచుండె య
థావిధి సంస్క్రియలు మునికదంబము నుడువన్. 2

రెంటికి సమము—సులభము.

సీ. నానాఁటి కుపాంగు నవకంపుఁగళలపెం,
పునఁ జిన్నిక్రొన్నెలబోద లనఁగ
నుదితోత్తరవృద్ధి నొప్పు తేజోరేఖ,
లనఁ గోమలార్కబింబంబు లనఁగఁ
గ్రొత్తక్రొత్తగఁ బొదలొందు మరునెమ్మేనుల,
బలుపుష్టిఁ గరికలభంబు లనఁగ
నంతకంతకు మించు వింతమగంటిమి,
యదటునసింగంపుఁగొదమ లనఁగ
తే. వెలసి రిలను ధర్మజభీమవిజయు లనఁగ
గ్రాలునృపసుతుల్ దమలోనఁ గవలు గూడి
మనసుమైత్రిచే రామలక్ష్మణచరితము
ననయుభరతశత్రుఘ్నశీలనము మెఱయ. 3

రా. ధర్మజ=వింటినప్లఁ బుట్టిన, "ధర్మః పుణ్యే యమే న్యాయే స్వభావాచార యోః క్రతౌ, ఉపమాయా మహింసాయాం చాపేచోపనిషద్యపి" అని వి. భీమ = భయంకరమైన, విజయము గలవారు, అనఁగా, క్రాలు=ఱిప్పనున్న, నృపసుతులు, కవలుగూడి=జోడుగూడుకొని, మనసుయొక్క మైత్రిచే రామలక్ష్మణులయొక్క, చరిత ము=నడతయు, సనయ = నీతిసహితులైన, భరతశత్రుఘ్నులయొక్క, ఖేలనము= విహారమును, పొలుపు వెలసిరి.

భా. ధర్మజభీమవిజయు లనఁగన్ = ధర్మరాజభీమార్జును లనునట్లుగా, కవలు గూడి=నకులసహదేవులనుగూడి, సుమైత్రిచే, మనన్=ఒప్పఁగా, రామ=మనోహర మై, లక్ష్మణ=లక్ష్మీవంతము నైన, చరిత్రమును, సనయభరతన్ = నయాతిశయముతోఁ గూడినవారి యాటచేత, శత్రుఘ్న=శత్రుసంహారకమైన, ఖేలనమును పొలుపు వెలసిరి.

ఉ. అంత వసంత మొప్పెఁ జర◆మాద్రినుభాగచరాఖిలర్తుసా
మంత మనంతజాలకస◆మంజసరంజితకుంజకుంజరో
ద్ధ్వాంతనితాంతసాంద్రమధు◆దానవిజృంభితబంధురస్వనా
త్యంతనిరంతరీకృతది◆గంత మతాంతలతాంతసంతమై. 4

రెంటికి సమముగా వసంతవర్ణనము, చరమాద్రిసుభాగ = పశ్చిమపర్వతభాగ ములయందు, చర=వర్తింపుచున్న, అఖిలర్తువులను, సామంతము=సరిహద్దుగాఁ గలి గినది, సకలఋతుసౌభాగ్యముగల దనుట, అనంత=అసంఖ్యములైన, జాలక=మొగ్గల చేత, "క్షారకో జాలకం క్లీబే" అని అ. సమంజస=యుక్తమౌనట్లుగా, "స్యాద్యుక్తరూపం సమంజసం, యుక్త మౌపయికం లభ్య" మని అ. రంజిత=ఒప్పిన, కుంజ=పొదలనెడి, కుంజర=ఏనుఁగులవల్లనుండి, ఉద్ధ్వాంత=వెడలి వచ్చుచున్న, నితాంతసాంద్ర=మిక్కిలి దట్టమైన, మధు=మకరంద మనెడి, "మధుమద్యే పుష్పరసే" అని వి. దాన= మదముచేత, "దానంగజమదే త్యాగే" అని యా. విజృంభిత=గర్వించిన, బంధుర= ఉన్నతములయొక్క, "బంధురశ్చమనోజ్ఞశ్చ హింస్రోన్నతభాసకా" అని యా. స్వన= ధ్వనిచేత, అత్యంతమును, నిరంతరీకృత=నిబిడముగాఁ జేయఁబడిన, దిగంతములు గలది, అతాంత=అలయికలేని, లతాంతసంతమై=కుసుమసమూహముఁ గలదై, అంత వసంత మొప్పెను.

సీ. అచ్చంపులేఁజిగు◆రాకుసొంపము కెంపు,
మేలిచెందిరపుఁగెం◆పుమాలి గాఁగఁ
గ్రుచ్చినట్లుగ జాజు◆కొన్న మొగ్గలగుంపు,
ప్రకటపాటలబింబ◆పాళి గాఁగ

విచ్చినపరువంపు ♦ విరులతండము పెంపు,
  శోభితభూతిరిం ♦ ఛోళి గాఁగ
నిచ్చలం బైన తే ♦ నియవానజడిసొంపు,
  లాలితదానధా ♦ రాళి గాఁగ
తే. సుమపరాగముల్ కేళిపాం ♦ సువులు గాఁగ
భ్రమరపంక్తులు పైసర ♦ పణులు గాఁగఁ
బుడమి నెల్లెడ మాహ్యాళి ♦ వెడలుచున్న
మదపుటేనుఁగుఁబోలె నా ♦ మని దనర్చె.

భూతి=గజశృంగారముయొక్క, రింఛోళి=పంక్తి, "భూతిర్మాతంగశృంగారే" అని వి. "రింఛోళిః శ్రేణికాస్త్రీ రయా"మ్మని యా. కడమ సుబోధము, మొదటినాలుగు పాదములయందు వంత్యప్రాసము నియమములు కలుగఁ జెప్పినాఁడు.

రగడ. పొలిచె మధులక్ష్మి సుర ♦ పొన్నలను బొన్నలను,
  దెలివిపడి పుష్పకుల ♦ తిన్నెలను జిన్నెలను
రంగుగఁ దనర్చువా ♦ రంగములసంగములఁ,
  బింగళిత చెందె మద ♦ భృంగములయంగములఁ
గ్రాలెఁ జిగు రెలమావి ♦ గున్నలను జిన్నలను,
  బలిచె మరుఁ డురుల ముది ♦ పన్నలను బిన్నలను
లలిఁ జొక్కెఁ గనువలిబ ♦ లంగము లవంగములఁ,
  లులిత మై లవలీకు ♦ రంగముల లుంగముల
వెలయు గురువిందపూ ♦ విరువులును మురువులును,
  దెలిపె మదనునకుఁ బని ♦ తెరువులును హరువులును
బెరయుచుఁ బలాశతరు ♦ బృందముల నందముల,
  విరిమొగ్గ లమరెఁ గురు ♦ విందములచందముల
నెన్నికగ వాసించె ♦ నిరువులును బొరువులును,
  జిన్నిచెందొవలచేఁ ♦ జెరువులును దొరువులును
వీలకొలఁ బమరె నర ♦ విందములఁ గుందముల,
  లీల దళుకొత్తగ మి ♦ ళిందములడెందముల
మొదలె మలయాచలస ♦ మీరములు సారములు,
  గొదవి రహిఁ గమ్మ నతి ♦ ఘోరములు క్రూరములు

జడిగొను మధూళికా♦సారముల పూరముల,
వడి దనరె నవసింధు♦వారములయారముల
వదరెఁ గడుఁ బ్రోష్ఠ పిక♦వారములుఁ గీరములు,
గదిరె నళులందు ఝం♦కారములు బీరములు
గలఁగి పాంథులు కర్ణి♦కారముల వేరములఁ,
దొలఁగి రిల ఘంటలకు ♦ దూరముల దూరములఁ
బొదలె సంపెఁగలందుఁ ♦ బూవులును దావులును,
గుదిగొనఁ దనర్చెఁ గడుఁ ♦ గ్రోవులును మోవులును
సారెకడ తాఁకు సం♦చారికల చేరికల,
జారులు చరించి రభి♦సారికల కోరికల
నిగురుబోం డ్లెన్నరై ♦ రీవులును గీవులును,
దిగజాఱి విడిచి రటు ♦ కీవులును వావులును
దదనంగతంత్రావ♦తారికల కారికల,
చదు వంటెఁ గేలివన♦శారికలఁ గీరికల
మితి లేక పరఁగె రతి♦మెలపులును వలపులును,
నతివ లెంతయు మఱచి ♦ రలపులును సొలపులును
బోణిమిగ వకుళకుజ♦పూగములఁ బూగముల,
రాణ దనరారెను బ♦రాగముల రాగములఁ
బరఁగె మధుమదనులకు ♦ బలుపులును గెలుపులును,
బెరిఁగె యువయువతులకుఁ ♦ బిలుపులును బొలుపులును
రంజిలిరి గాణ లను♦రాగముల రాగములఁ,
బూజితశ్రీఁ దనరు♦భోగములఁ జాగముల
నలముకొని పెంటిచెర♦లాటములు గూటములుఁ,
జలిపె నహిపతిమృగ♦ఘ్రాటములుఁ గీటములు
సొరిది మధువృష్టి వం♦జులకములఁ దిలకములఁ,
గురిసెఁ జెదరుచుఁ దేంట్ల♦కులకముల జలకములఁ
గయికొనియె ననువుపస♦గాటములు వాటములు,
నయి తరులతలపెనుఁగు♦లాటములు నోటములు
బొరసె విరహిణుల కురు♦పులకములఁ దిలకములఁ,
బరసఁదనము కపోల♦ఫలకముల నలకముల

సరిగొనానాలతో • జాలములు సాలములు,
  జరదళుల నయ్యె వా • చాలములు నీలములు
దళుకొసంగఁ బల్లవవి • తానముల సూనములుఁ,
  బులియుఁ బికమధుపములు • బోనములఁ బానములఁ
జవి గొనిరి గరువలు పి • సాళములు మేలములు,
  మిన్నులఁ దపసికి నించె • మేళములుఁ దాళములు
దగ మనలుభసలసం • తానములగానముల,
  మగువ లెగఁజూపి రభి • మానముల మానముల
పడిఁ ద్రిప్పి మరుఁడు జయ • వంతములు కుంతములు,
  సడలించె మునిజన • స్వాంతములు శాంతములు
మందిరారామవన • మాలికల డోలికలఁ,
  బందెములు జరిగెఁ గుల • పాలికల కేలికలు
సతతమును గంధవహ • సంతతులుఁ బంతములు,
  వ్రతులకును నయ్యె రస • వంతములు కాంతములు
మరిగి యొప్పుదును గంధ • మాలికలపోలికలఁ,
  దిరుఁగ మొగ లిడి రంక • పాలికల బాలికల. 6

కంటికి సరి వర్ణనము. పోణిమి యని ణకారముగాఁ జెప్పవచ్చు నందులకు, ఆ. 'తీవ తీఁగ యనుచుఁ దిబ్బరి పల్కఁగఁ దగుఁ, బగడ మనఁగ నొప్పుఁ బవడ మనఁగ, భోగిశయన పరఁగుఁ బోణిమి పోడిమి, వేగ వేవనాఁగ వెలయుఁ గృష్ణ.' యని యనంతునిఛందమందు, ద్వి. 'రాణివాసద్రోహి రావణుఁ బట్టి, పోణిమిఁ జెఱపవా బుధులు నుతింప' యని రామాయణద్విపద.

మ. త్రిజగన్మోహనతన్ వసంతఋతు వీ • రీతిం బ్రకాశింపఁ గా
యజమానత్వరసప్రకర్షమహిమ • వ్యాప్తిన్ విజృంభించె ది
వ్యజనుల్ మెచ్చ నితాంతసంయమితపో • విశ్వామిత్రమౌనీశబు
ద్ధి జయప్రౌఢిని మించు కౌంతేయు ధరి • త్రిం దేటపల్లంబుగన్. 7

టీ. త్రిజగన్మోహనతన్ = మూఁడులోకములవారికి మోహపాటుచేత, వసంతఋతువు, ఈరీతిన్ = పూర్వము వర్ణించినప్రకారము, ప్రకాశింప, కాయజమాన త్వర = మన్మథునియొక్క యహంకారవేగము, సప్రకర్షమహిమవ్యాప్తిన్ = అధికప్రభావయోగముచేత, దివ్యజనుల్ మెచ్చ, నితాంత సంయమివిశ్వామిత్రమహా = మిక్కిలి నిగ్రహింపఁబడిన సకలాంతశ్శత్రువులుగలవాఁడైన, ఈశబుద్ధిన్ = పాండురాజబుద్ధిని,

జయప్రాధిక=జయప్రాధిచేత, మించుట=చలింపఁ జేయుట, ధరిత్రిం దేటతెల్లంబుగ విజృంభించెను.

రా. యజమానత్వ=సోమయాజిభావముఁగల, రసప్రకర్షమహిమవ్యాప్తిక=రాగాతిశయమహిమయొక్క వ్యాప్తిచేత, నితాంతసంయమితక=మంచియతిత్వము చేత, విశ్వామిత్రమూహితబుద్ధి-కర్తృపదము, జయప్రాధిగిమించుట = సర్వోత్కర్షమున నొప్పుట, తపోవ్యయము చేయకయ రాక్షసుల సంహరించి యజ్ఞమునేయు యత్నముచేయుట యని ఫలితార్థము. తేటతెల్లంబుగ, విజృంభించెను. క్రియ.

వ. అప్పుడు. 8

మ. అనయము న్మ్రోల నేకతమ♦హార్దగతిం దనచిన్నిరామచం
ద్రునినగుమోముదామరసి♦రుల్ గనుపండువుగాఁ జెలంగఁ గాం
చి నరయుపాండురాజితయ♦శస్కుఁడు రాజవరుం డవారితా
తనువిభవాధిరాజ్యసము♦దగ్రమనోధృతియై ప్రవర్తిలన్. 9

రా. ఏకతమ=మిక్కిలి ముఖ్యమైన, హార్దగతిక=స్నేహవర్తనచేత, చిన్ని=ముద్దువచ్చుచున్న, రామచంద్రునియొక్క నగుమోముతామరసిరులు, చెలంగఁ గాంచి, నరయు, పాండు=శుభ్రమైన, రాజిత=మనోహరమైన, యశస్కుఁడు=కీర్తిగలవాఁడు దశరథుఁడు, అవారిత=నివారింపఁబడని, అతనువిభవ=అనల్పసిద్ధవముగల, అధిరాజ్య=సామ్రాజ్యముచేత, సముదగ్ర=ఉన్నతమైన, మనోధృతిమై=మన స్సంతోషము గలవాఁడై, "ధృతిర్యోగాంతరే ధైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని వి. ప్రవర్తిలఁగా, చేరనని ముందటిపద్యమునఁ గ్రియ.

భా. అనయము=మిక్కిలి యు, మ్రోలక=సమీపమున, ఏకతమ-ఏకాంతమున, తనచిన్నిరామ=తనచిన్న కొడుకైన వారియొక్క, చంద్రునగుమోముదామరసిరులి=చింద్రుని నవ్వెడుముఖపద్మకాంతులు, కనుపండువుగాఁ జెలఁగ, పాండురాజు, ఇత=పొందఁబడిన, యశస్కుఁడు=కీర్తిగలవాఁడు, అతనువిభవ=మన్మథవిభవముచేతనైన, అధి=మనోవ్యథయొక్క, రాజి=శ్రేణిచేత, అసముదగ్ర=అల్పమైన, మనోధృతియై=మనోధైర్యముగలవాఁడై, ప్రవర్తిలఁగా, అయమ చేరనని ముందటిపద్యములోఁ గ్రియ.

క. ఆయమునియమ్మైకనిధి ను
హాయుతధైర్యమహిమగని♦యసురయాయను
త్యాయ తతఁ దాఁ జేయక
యాయతమనుక్రియకుఁ జేరె♦నతనినియాతిచేఁ. 10

భా. అయమ=మాద్రి, మహాయతధైర్యమహీ- అధికమైన స్థైర్యస్థానమైనది, మగని=పాండురాజుయొక్క, అసురక్ష=ప్రాణరక్షను, అపత్యాయత్తిక్=అటువిధివశమున, తాఁజేయక, అయతను క్రియకుక్=అమన్మథక్రీడకు, అతనినియతిచేక్=అపాండురాజు దురదృష్టముచేత, చేరెను.

రా. అయమనియమైకనిధి=యమనియమములకు ముఖ్యస్థానమైన యావిశ్వామిత్రుఁడు, "శరీరసాధనాపేక్షం నిత్యంయత్కర్మ తద్యమః, నియమస్తు సయత్కర్మ నిత్యమాగంతుసాధన" మ్మని అ. మహాయతధైర్య, మహిమ=మహిమను, కని=ఎ. చ, మతియొక్క యర్థము. మహిమకు, గని=ఆకరమైనవాఁడు, అసురక్షయము=రాక్షసనాశమును, అపత్యాయత్తిక్=అస్త్రశక్తిచేత, అతనుక్రియకు=అధికోద్యోగమునకు, అతని నియతిచేక్=అదశరథుని భాగ్యమున, చేరను=వచ్చెను.

చ. మనుజవరుండు నద్దనను ♦ మక్ ఘటియిల్లె వివిఘ్నవాక్ప్రవ
ర్తనలు గురుప్రయత్నవిహ ♦ తంబులు సేయుచు రాము యోక్రియక్
గిను పడనేర్తు నంచుఁ గడు ♦ నెమ్మిఁ గవుంగిటఁ జొచ్చి యంతటం
దనయనువాంఛ డించి తగఁ ♦ దన్పెఁ దదర్థిఁ గృతార్థుఁగా మునిన్.

రా. మనుజవరుండు=దశరథుఁడు, విఘ్నవాక్ప్రవర్తనలు=అంపలేననుమాటలను, గురుప్రయత్న=వసిష్ఠునినిర్బంధముచేత, విహతంబులు సేయుచుక్=మాన్చినవాఁడై, తనయనువాంఛక్=అధికపుత్త్రవాత్సల్యమును, డించి, తత్=అరాముని, అర్థిక్=తోడుకపో నిశ్చయించినవాని, మునిని గృతార్థుఁగాఁ దన్పెను.

భా. మనుజవరుండు=పాండురాజు, నడుమక్ ఘటియిల్లెను, విఘ్నవాక్ప్రవర్తనలు=మాద్రి ప్రతికూలోక్తులను, గురుప్రయత్నవిహతంబులు సేయుచుక్=అధికప్రయత్నముచేత మాన్పుచు, రామ=మాద్రికి సంబుద్ధి, తనయొక్క, అసువాంఛను డించి, తత్=తత్ప్రాణములను, అర్థిక్=హరియింప నిశ్చయించినవాని, కృతక్=చేయఁబడిన, అర్థక్=ప్రయోజనము గలవాని, సంఘటనకర్త యనుట, తన్పెను, మాద్రి మాటలు వినక సంభోగించె ననుట.

తే. స్వవిధివిఘ్ననిరాసంబు ♦ సలుప నతఁడు
రామసాంగత్య మర్థించెఁ ♦ బ్రమదగరిమఁ
బెనుచు తదనుయాత్రకు నంతఁ ♦ దనువు వొంగఁ
బ్రస్ఫుటం బైనయుత్సాహ ♦ భరముఁ బూని.

12

భా. స్వవిధి=తనవిధి, విఘ్ననిరాసంబు సలుపక్=విఘ్నము లేకుండఁజేయఁగా, స్త్రీయొక్క, సాంగత్యమును, అర్థించెను=క్రీడించె ననుట, అంతక్=అటుతర్వాత,

ప్రమద=మోద్రి, గరిమఁ జెనుచు=గౌరవహేతువైన, తనయనుయాత్రకుఁడౌ=వెనుకనుగమన మునకు, ఉత్సాహధరమును బూనెను.

తా. స్వవిఘ్నవిఘ్ననిరాసంబు=స్వాధ్వాధ్వనివిఘ్నరాహిత్యమును, వలుప, ఆతఁడు=విశ్వామిత్రుఁడు, రామసాంగత్య మర్థించెన్=రాముని నంపుమనెను, అంత=దశరథుఁ డంపెదనన్నతర్వాత, ప్రమదగరిమఁ జెనుచు=సంతోషాతిశయమును గూర్చుచున్న, తత్=ఆరఘునాథునియొక్క, అనుయాత్రకుఁడౌ=వెంట వచ్చుటకు, ప్రస్ఫుటంబైన యుత్సాహాధరముం బూనెను=త్వరపడె ననుట.

స్రగ్ధర. తాఁ బి ట్టుత్సాహ మొందం ♦ దనయజనపరి♦త్రాణ మర్థించి
యక్కుం,దళితాపత్యానురక్తిన్ ♦ మహిపు ననుగతిం♦బోను రాఁ బూన
కుందన్, వలనొప్పన్ మాన్చి స్వస్థా♦నమునకుఁ జనియెన్♦రాము నాత్మే
శుఁ బ్రేమా,త్యల్పలఘుశ్రేయస్సుమిత్రా♦వరతనయయుతు యోగా♦గ్ర్యుం దో
డ్కొంచు వేడ్కన్. 13

తా. తన, యజనపరిత్రాణము=యజ్ఞసంరక్షణమును, అర్థించి, అక్కుందళితాపత్యానురక్తిన్=అచిగిర్చనపుత్రానురాగము కలవాని, మహిపున్=దశరథుని, మాన్చి=తిరుగనంపి, ప్రేమచేత, అత్యలఘు=అతిశయమౌనట్టుగా, శ్రేయః=శ్రేష్ఠుఁడైన, ''శ్రేయాన్ శ్రేష్ఠః పుష్కలః స్యాత్'' అని అ. సుమిత్రా=సుమిత్రయొక్క, అవరతనయు=అవరతనయుఁడు గానిజ్యేష్ఠుఁడైన లక్ష్మణునియొక్క, ''యవీయానవరజానుజః'' అని అ. యోగాగ్ర్యున్=కూటమిగలవాని, ఆత్మేశున్=పరబ్రహ్మస్వరూపుఁడైనవాని, రామునిఁ దోడ్కొంచు, స్వ=తనయొక్క, స్థానమునకున్=ఆశ్రమమునకు, చనియెను, కందళితాపత్యానురక్తిన్మహిపుననుదిక్కున, బిందువునకు నకారము వచ్చినందుకు, తే. 'టతపవర్గాక్షరములకు డాపలించి, యొకర నూఁదినబిందువు లుండెనేని, వరుస ణనమలు వరు లగువానికెల్ల, ననిఁ గొందఱు సుకవులయనుమతమున' నని కావ్యాలంకార చూడామణి, 'కందళచూత్కారపరంపరల్ పయిపయిన్ మధ్యాహ్నముం జొప్పడి' నని మనుచరిత్రములోని ప్రయోగము.

భా. తనయజనపరిత్రాణము=పుత్త్రిజనరక్షణమును, అర్థించి, దళిత=పోఁగొట్టఁబడిన, అపత్య=పుత్త్రులయందుఁగల, అనురక్తిన్=వాత్సల్యము గలదాని, అక్కన్=కుంతిని, అక్కుందళిత యనుదిక్కున, క. 'సాంతము లైనపదంబుల, పొంతం బైనున్న శబ్దముల కచటతపల్, దొంతిగ జడదబ లగున, ట్యంతి నకారంబు నున్న లక్షిసవదఁగ' యనులక్షణమున నకారఘఁబోల్లు సున్నైనది. ఏయక్షరమున్నఁ గాన సున్న నిలువఁ జెప్పవచ్చునందుకు, లయగ్రాహి. 'కమ్మని లతాంతములకు మ్రొక్కనిచ్చు మధుపమ్ములను గీతనినదమ్ముల'' అని యాదిపర్వమునందు నన్నయభట్టు ప్రయోగము. మహిపుననుగతిన్=

రాజు వెంటను, మాన్చి, ప్రేమ = ప్రియముచేత, ఆత్యలఘు = మిక్కిలి నధికమైన, శ్రీయః = పుణ్యమునకు, "స్యాద్ధర్మమస్త్రియాం పుణ్యశ్రేయసీ సుకృతం" మని అ. సుమిత్ర = లెస్స చెలికాఁడైన, అనఁగాఁ బుణ్యముతోఁ గూడినవాఁడనుట, అనవరత = ఎడతెగని, నయ = నీతిగల, యోగ = ఆత్మయోగముచేత, అభ్యుదగ్ర = సంపన్నుఁడైనవాని, రాముఁ = మనోహరుని, ఆత్మేశుఁ = తనపతిని, తోడ్కొంచు, స్వస్థానమునకున్ = స్వర్గస్థానమునకు, చనియెను.

తే. అట్లు తండ్రిచేత విసృష్టు ♦ లైనయట్టి
రాకుమారులు సహజన♦నీకయాత్రఁ
బూని సంయమీశ్వరనీయ♦మాను లగుచుఁ
జనిరి నిజపురమునకు వి♦షాద మొదవ. 14

భా. అట్లు, తండ్రి చేతన్ = పాండురాజుచేత, విసృష్టులైనయట్టి = విడువఁబడినట్టి, తండ్రి చచ్చినవారనుట, రాకుమారులు = ధర్మజభీమార్జుననకులసహదేవులు, సహజనీకయాత్రన్ = తల్లియైన కుంతితోఁ గూడిన యాత్రను, పూని సంయమీశ్వరులచేత, నీయమానులగుచున్ = తోడుకొని రాఁబడినవారై, విషాద మొదవన్ = ఖేదపడుచును, నిజపురమునన్ = హస్తినగరమునకు, చనిరి.

రా. తండ్రి చేత, విసృష్టులైనయట్టి = అంపఁబడినట్టి, రాకుమారులు = రామలక్ష్మణులు, సహజన్ = కులాచారయోగ్యమైన-స్వభావసిద్ధమైన దనుట, అనీకయాత్రను = యుద్ధయాత్రను, "అస్త్రియాం సమరానీకరణాః" అని అ. సంయమీశ్వర = విశ్వామిత్రునిచేత, నిజపురమునకున్ = అయోధ్యకు, విషాద మొదవన్ = ఖేదముగునట్లుగా, చనిరి.

సీ. అత్తెఱంగునఁ జను♦నప్పుడు దమవార్త,
దవుదవ్వులను విని ♦ తత్పథంబు
నందు మదప్రా♦ముందాటగమహేభ,
హరిశతాంగసమృద్ధిఁ ♦ గరముమించు
సముదగ్రతరబల♦సంపద నెదురుగాఁ,
గనిజపితృజ్యేష్ఠుఁ ♦ డనుప నాని
ప్రియముగా రాముసం♦శ్రితధర్మగుణమైన,
యమ్ము బుధాళికి ♦ సమ్మదకర
ఆ. మగుచుఁ బరఁగె నమ్మ♦హాబలముదము భ
జించి యనురనగరిఁ ♦ జేర నంత
నక్కుమారు లరిగి ♦ రావలమానని,
గాథధృతినిమాని♦కథలు వినుచు. 15

టీ. మదప్రాప్తి[illegible] = [illegible]స్రక్షకుం[illegible], మహార్థ = మత్తే[illegible]లయొక్క యు, వారి = నిరాహములయొక్క యు, శత = నూఱు[illegible]న ఖ్యాతిన, అంగ = శరీరములయొక్క, సమృద్ధిక్ = [illegible], కరసుమి చా. [illegible]పదము = అత్యంత బలసమృద్ధిగలదాని, తాటక[illegible]గని, [illegible] = [illegible] విశ్వామిత్రుండు, అపూర్వంగా న[illegible], ఉమురా, [illegible] = రామునియొక్క, సంశ్రిత [illegible]గుణాఢ్యైన విం[illegible] సంధాన[illegible]. "[illegible]" అని అ[illegible] = బాణము, బుధ[illegible] [illegible], [illegible]బల = తాటక, [illegible] జయించి, [illegible], [illegible], ప[illegible] గెక్ = పట్టిచెను. ఆ[illegible], [illegible] = రాము[illegible], [illegible], గాఢ ధృతిక్ = అధికసంతోషమున, ఆలనంకిరి.

భా. మదప్రాప్తి[illegible] [illegible], [illegible] "[illegible]" అనుధాతువు[illegible] [illegible], [illegible]ముల యొక్కయు, శతాంగ = రథ[illegible]లయొక్కయు, "[illegible]" అని అ. సమృద్ధిక్ = అతిశయము[illegible], [illegible]. బల[illegible] = [illegible], నిజకీర్తి[illegible] (= [illegible]), [illegible], [illegible], సంశ్రితధర్మగుణాఢ్యై, నయుష్మ = [illegible], [illegible] = పెద్దలు. [illegible] బరంగె నష్టమై బలము [illegible], [illegible] = [illegible]. [illegible] = [illegible] ముకంత[illegible]మున్న, "[illegible]" అని [illegible] = [illegible] ముచేత, అక్కుమారులు, [illegible] = [illegible]లు, [illegible], అరిగిరి = హాస్తిపురికిఁ బోయిరి,

సీ. అరిగిఁ జని తను♦ యూనగరంబు ప్ర,
వేశించి మెలఁగ ను♦[illegible]
నస్త్రపరోగా[illegible] ♦ నంబరంబుల నా[illegible],
[illegible] ♦ [illegible]
పారియించుటకిఁ దమ♦[illegible],
[illegible]♦[illegible]
[illegible] ♦ [illegible],
[illegible] ♦ [illegible]

ఆ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

సలిపి రాల్పప్రొదు ♦ సన్మానసస్థితిఁ
జాల ధార్తరాష్ట్ర♦లీలఁ దగిలి. 16

భా. తను, అవగ్రహంబు=అహాస్తినగరమును, ప్రవేశించి, అస్ర=కన్నీళ్ళనెడి, పయోఘులన్=సముద్రములను, "అస్రము శ్రుణిశోణితే" అని అ. అంబకంబులన్=నేత్రములయందు, "అంబకం నేత్రశరయోః" అని వి. అఁగి, తత్=అత్యధికమైన, మహాశ్రమ=అధికమైన, బహుళగల, శోక=శోకముయొక్కయు, దైన్యముయొక్కయు, భరమున్=అతిశయమును, "భరోతిశయభారయోః" అని వి. వారించుటకు, తను, కురువృద్ధులు=భీష్మాదులు, ఒసఁగెడు, బహుళతాప=అధికపరితాపముతోడ, సహిత=కూడిన, భాషితములనున్, సేవకదారలు=సేవకగల రాజులు, గౌరవములు=పూజలును, ఒనర్పఁ గైకొంచు, పితృవియోగచింతన్=పాండురాజు పోయినవిచారమును, ప్రిదిలి=విడిచి, సన్మానసస్థితిన్=మంచిమనోవ్యాపారముచేత, ధార్తరాష్ట్ర=దుర్యోధనాదుల యొక్క, లీలఁ దగిలి క్రీడసలిపిరి.

రా. అరీతిఁ జని, తమయాన=తమయాజ్ఞ, "ఆజ్ఞాప్తియాంతియాజ్ఞయాన" యని యాంధ్రభాషాభూషణమందుఁ దద్భవములలోఁ జెప్పినది. అస్రప=రాక్షసులైన, యోధులన్=వీరులను, అంబకంబులన్=బాణములచేత, అఁగి=నివారించి, తత్=ఆ విశ్వామిత్రునియొక్క, మహాశ్రమ=తపోవనమందుఁగల, తమకు, కురువృద్ధులు=ఋషివృద్ధులు, ఒసఁగెడు బహుళతాపసులయొక్క, హితభాషితముల=ప్రియోక్తులయందుఁగల, దీవెనలను జేకొనుచు, వెండియున్=మఱియు, సేవకదారలు=ప్రియముగూడిన, గౌరవములను, ఒనర్పన్=మునీశ్వరులు చేయఁగా, సత్=సత్పురుషులయొక్క, మానస=మనస్సనెడిమానససరస్సునందుఁగల, శ్లిష్టరూపకము. "సితాంశుస్థైర్యవృతిస్వతిగ్రహైః" అని నైషధప్రయోగము. స్థితిన్=వర్తనచేత, ధార్తరాష్ట్రలీలన్=హంసవాహ్యమున, "ధార్తరాష్ట్రాస్సితేతరైః" అని అ. తగిలి క్రీడసలిపిరి.

మ. అమితప్రౌఢగధార్మికాగ్రియపితృ♦వ్యాదిష్టవృత్తిన్ మహో
న్నతమునన్ త్రికిన్ గ్రహించిరి శాంతనవస♦త్త్వశ్రీచ సత్కారప
ద్ధతిగనుసౌభాగ్యపూర్ణతన్ హిమమహా♦శీసాధ్వంతలీలోదితో
ద్ధతసంక్రీడ లొనర్చి రక్కుమరు లా♦త్మజ్ఞాతిసఖ్యస్థులై. 17

రా. అమితప్రౌఢిని, గ=పొందినవారైనై, ధార్మిక=విలుకాండ్రలోపల, అగ్రియ=శ్రేష్ఠుఁడైన, "పరార్ధ్యాగ్రప్రాగ్రహరప్రాగ్ర్యాగ్ర్యాగ్రీయమగ్రియము" మని అ. పితృ=దశరథునిచేత, వ్యాదిష్ట=ఆజ్ఞాపింపఁబడిన, వృత్తిన్=వర్తనను, గ్రహియించి, శాంతి=పరస్పరవిరోధము లేనివియు, నవ=ప్రాఁతవియైన, సత్త్వ=సింహాది మృగములయొక్క, శ్రీ=సమృద్ధియొక్క, సమూహముయొక్క గురుతు, సత్కార=

చెల్లాటములచేత, పక్త్రిమ=పరిపక్వమైన, సౌభాగ్య=ఐశ్వర్యమును, ధురీణ=వహించిన, తన్మహిమ=అతిశోభనస్వభావముగాఁగన్న, మహర్షి=మునిశ్రేష్ఠులయొక్క, స్వాంత=మనస్సుల యొక్క, లీలా=ఉల్లాసమునకు, ఉచిత=తగిన, ఉత్తమసంక్రీడల నొనర్చిరి, ఆత్మజ్ఞ= బ్రహ్మణ్యులతోడనైన, అతిసఖ్యానందులై.

భా. అమిత, ప్రౌఢిగన్=ప్రౌఢియగునట్లుగా, ధార్మిక=ధర్మాత్ముఁడైన, అగ్రయపితృవ్య=పెదతండ్రియైనధృతరాష్ట్రునిచేత, “పితృభ్రాతా పితృవ్యస్స్యాత్” అని అ. ఆదిష్ట=ఉపదిష్టమైన, వృత్తిని, శాంతనవ=భీష్మునియొక్క, సత్త్వశ్రీ=బలసంపద యొక్క, తన్మహిమ=అధృతరాష్ట్రునియైశ్వర్యముచేత, హర్ష=సంతోషముగల, ఆత్మజ్ఞాతి=దుర్యోధనాదులతోడనైన, కడమ సరి.

శా. శశ్వద్విస్ఫురితస్వబాహుబలభీష్మప్రౌఢచాపక్రియన్
విశ్వామిత్రవితానవిఘ్నభయదున్ భీష్ముం బ్రోవఁగన్ జగ
ద్విశ్వాసస్థితిఁ జాలి యున్కి నటు లవ్వీరార్భకుల్ గాంచి ర
త్యైశ్వర్యాహమికావిశృంఖలవిహారారంభవిస్రంభముల్. 18

భా. భీష్మునియొక్క, విశ్వ=సమస్తమైన, అమిత్ర=శత్రువులయొక్క, వితాన=సమూహముచేతనైన, అవ్వీరార్భకుల్ = కౌరవపాండవులు, అత్యైశ్వర్యమును, అహమికా = పరస్పరాతిశయాహంకారమును, విశృంఖలవిహారములను, ఆరంభములయందుఁగల, విస్రంభములు = విశ్వాసములనును, “సమౌ విస్రంభవిశ్వాసౌ” అని అ. సిద్ధఫలములైన యుద్యోగములను ననుట, కాంచిరి.

రా. స్వబాహుబలముచేత, భీష్మ = భయంకరములైన, ప్రౌఢచాపక్రియలు, విశ్వామిత్రునియొక్క, వితాన = యజ్ఞముయొక్క, “క్రతువిస్తారయోరస్త్రీ వితానం త్రిషు తుచ్ఛకే” అని అ. అవ్వీరార్భకుల్ = అరామలక్ష్మణులు, అత్యైశ్వర్య = ఐశ్వర్యము నతిక్రమించిన, “అత్యాదయః క్రాంతాద్యర్థే ద్వితీయయా” అని ద్వితీయాతత్పురుషము. ఐశ్వర్యశబ్దము “గుణవచన బ్రాహ్మణాదిభ్యః ష్యఞ్” అని కర్మధారయమందలి ష్యఞ్ప్రత్యయాంతము. అహమికా = అహంకారముచేత, విశృంఖల = అనివారితములైన, విహారారంభ = క్రీడోద్యోగములయందుఁగల, విస్రంభములు = అసంకోచప్రవృత్తుల ననుట, కాంచిరి.

సీ. ఇమ్మాడ్కి [illegible] పాపల,
వార్యఖేలల నత్యవార్యమైన
యాసవనక్షోణి నుండుచు నరపల,
గరిడి నిష్పహారాంపదిటిలిఁ బ్రియ

మాంద్యవనగుణంబుగాంచెను, నవ టాటకావనాంతర,
గులులోలంపద్మాగ్ర వాసిరసు
మానుమత్తీ లోకప్పు పుములు ఝుంఝ మోర్వ,
ప్రబలంగ దారాసరణి మెలంగ

ఆ. గనఁడె [illegible] కలఁగెను తాపస
నాథ హృదయమున త్రపనెఱయ
గాఁగఁ దీవ్ర బాధకలితసుహృదాధ్యా
దులగు రాజనందనులు గడంగ. 19

టీ. ఇక్ష్వాకున్, అనూన్యపదములు = అరాయుత్మణాలు, అపాపలక్ష్మా
శేశగహితులైన, ఆర్య = పెద్దలయొక్క, ఖేలనా = విహారగములు, అతిదృష్టమైన,
అనవనక్షోణి యందు = అయుజ్జ భూమియందు, పరసు [illegible] = రసికులవెంబడిని,
ఇష్ట, పురాణపరిచితిక = పురాణశ్రవణమునలన, ప్రియమందైన వనమునందున,
తాటకాసుమాంగులు = సుబాహుని రీతులు, అలోల = చలింపక, సద్భల = మంచి
సేనయొక్క, భీమ = భయముకలిగించు, తారాసరణి = ఆకాశమున, మెలంగగా,
తాపసనాథ = విశ్వామిత్రునియొక్క, హృదయమున త్రపనెఱయ, బాధకలిత = మిక్కి
లి కష్టముబడిన, సుయోధ = శూరులయొక్క, నాయకులు సింహాసనముగలవారనుట,
కలితప్రారంభులైరని ముందటిపద్యములో గ్రియ.

భా. ఇక్ష్వాకున్, అనూనపదములపాపలు = కీడుపొందనివారలు, అనార్య =
విశృంఖలమైన, ఖేలలకు = విహారములయందు, అనక = అపేక్షచేత, వనక్షోణి
యందగు = తాదృశ్యనవభూమియందున, పరసులకు = కోరుచుండువారు, గిరుల
యందున, [illegible] వేటకాడయొక్క, పరిచి = ఎడతెగనిచేత, సమయందున
నందు, [illegible] యమాదుల లోలసద్భలు రూఢమైన, భీమంధ్వతి = భయమును గ్రంథించి
ము, ప్రబలంగ, తారా = తాము, సరణిక = [illegible], మెలంగ, [illegible] = ధైర్యము,
చాలక, తాపసనాథ = విచారయుక్తమైన, హృదయమందు [illegible] బుతె, బాధ = సంహా
రించుటనెడి ప్రతిజ్ఞచేత, "కృతప్రతిజ్ఞో యోద్ధ" మని అ. కలిత = కూడిన,
సుయోధనాదులు = దర్పోద్ధతగల.

మ. అసమానమ్మా యనియుగ్రయుతి ఘోరతపస్విని [illegible] చుచురా
జసమగ్రంబున కొండలంటిక నసప్రసిద్ధరూ [illegible] రయుప
నసుశైల [illegible] దమలో [illegible] పటిమ [illegible] దర్పసేనాంగర
ర్పసముగ్రము రూఢమున గలిగి ప్రాభవశైల [illegible] కటన. 20

భా. అనఘు = సరిలేని, ఆమ్నాయ = వేదము యొక్క, "ఆమ్నాయ స్సంప్ర దాయశ్చ" అని అ. సమ్రా [illegible] = [illegible] యొక్క, [illegible] బంధకుడా = క్రూరకృత్యములు కల, లోను, అధర్మ [illegible] = [illegible] సులభము.

రా. అగమమైన, ఆమ్నాయము = వేదపద్ధతుల, "[illegible] యః" అని అ. అధ్వరరక్షణ = యజ్ఞోత్సవము యొక్క, "సంరక్ష [illegible] త్సవయోః క్షణః" అని అ. రాక్షసకర్మంబునకు = రాక్షసుల యత్నమునకు, తలం కక, ధర్మపటిమకా = వీటి నేర్పు చేత, తత్ = ఆ రాక్షసుల యొక్క, ఘను = [illegible] కరములైన, సేనల యొక్క, అంగ = అంగములైన రథకరితురగపదాతుల యొక్క, దర్పసముద్రేకమును రూపుమాపడె దనుచుం గోన, కలిగెనా? [illegible] = ఉద్యోగించి రనుట.

ఉ. తోరపుఁ బల్కు నారిపులు ♦ దోమ్ముగఁ [illegible] లారణమ్మతిఁ గెరి కను ♦ లావరేఖ [illegible]
పారెడు వేళ్కతో నరిపె ♦ నప్పుడు కాంటెపటు [illegible]
ర్వారవిధిఁ సుబాహుఁడను ♦ వాఁడి సద్గతి గాంచి [illegible]. 21

రా. అరిఘ్నుఁడు = రామభద్రుఁడు, అప్పుడు, [illegible] సుబాహుఁ డనువాఁడు, ఇలసద్గతిగాంచి మించఁగా, కడు, లావు [illegible] యన్వయము.

భా. తోరఫు బల్కును, అరిపలు = దుర్యోధనాదులు, నాళీలా = జలక్రీడ యందువు, రణమ్మున = పోరాటముచేత, [illegible] గాఁ గనులారరె, రామ భద్రుఁడు = మంచియుద్ధము గల, "భద్రే [illegible]" మని [illegible], సుబాహుఁడను = లెస్సభుజములు గలవాఁడనెడు, వాఁడి = ప్రతాపము, సద్గతి గాంచి [illegible] గాంచి, మించఁగా, కోండ = [illegible] "[illegible] శ్రీ చండబాణా [illegible] వసరవారిషు" అని అ. పటు [illegible] క్రిందటి కన్వయము.

వ. అప్పుడతండు మఱియును. 22

క. [illegible] నసా, హనుని [illegible]
ల్లనసప్రసభ చరతా, ధనము ప్రని [illegible] జేసె ♦ [illegible]. 23

భా. వనము, [illegible] = [illegible], మహాశక్తి = అధికశోకమునాడి, "మన్యుశ్శోకాతుశక్ స్త్రియా" మని అ. అసుగ = బాణము లయొక్క, అధనముద్ర = [illegible] సముద్రమందు, నిపతితా = పొటలెవానిఁగా, చెనెను.

రా. తజ్జైత్రస్ఫురణిన్ = మారీచుని, ఆశుగాశుగ = వాయవ్యాస్త్రముయొక్క, "ఆశుగౌ వాయువిశిఖౌ" అని అ. అపరిమితమైన, అఘనముద్ర=గమనక్రమమందు, అవ్యయీభావము, నిపాతుకన్ = పాటుగలవానిఁగా, చేసెను.

చ. అతఁడును నట్ల బాల్యదశ యందు కడుం బిరుదై నయాబలా
ద్భుతుని దురంబరిస్ఫురణ దూలఁ బ్రవర్తిలు వేళఁ గ్రూరచి
త్తతఁ దనమూఁకతోఁ బొదివి తాఁ దన యజయ్యతఁ జూచుటన్ భయా
హతమతిఁ గట్టివైచె వెస నాపగలోన నవారతంబుగన్. 24

రా. అతఁడును=అమారీచుఁడును, అబలాద్భుతుని=రామునియొక్క, దురంబు=యుద్ధము, అరిస్ఫురణ=శత్రుసామర్థ్యము, దూలన్ = కొంచెముపడునట్లుగా, ప్రవర్తిలు వేళ, తత్=ఆరామునియొక్క, అజయ్యత=జయింప శక్యముగానివాఁడౌటను, "క్షయ్యజయ్యౌ శక్యార్థే" అని నిపాతము. చూచుటవల్ల, లోనన్ = మనసులోన, అపగ=భ్రాతృవధద్వేషమును, అతఁడు, కట్టివైచెను = అణఁచెను, అని యన్వయము.

భా. అతఁడును=దుర్యోధనుండును, అట్ల=పూర్వోక్తప్రకారమున, బలాద్భుతున్=భీముని, నిదురన్=నిద్రచేత, పరిస్ఫురణదూలఁ బ్రవర్తిలు వేళ=ఏమఱియుండునప్పుడనుట, ఆపగలోనన్=నదియందు, "స్రవంతీ నిమ్నగాపగా" అని అ. వారితంబుగ, కట్టివైచెన్=బంధించిపడవేసెను, కడమ సులభము.

వ. అప్పుడు. 25

క. ఘనవిగ్రహాజృంభణమున
ననయము దనకట్లు దెగఁగ నవ్వాహినిఁ గ్రిం
దన గెలిచి వచ్చు నబ్బా
లుని గని వెఱఁగంది రాత్మలో నచటిజనుల్. 26

భా. విగ్రహ=శరీరముయొక్క, "విగ్రహస్సమరే కాయే విస్తారప్రవిభాగయోః" అని వి. జృంభణమునన్=నిలుటచేత, కట్లుదెగఁగా, అవ్వాహినిన్=ఆనదిని, "స్రవంత్యామపి వాహినీ" అని అ. గెలిచివచ్చు=తరించివచ్చుచున్న.

రా. విగ్రహజృంభణమునన్=యుద్ధాతిశయముచేత, అవ్వాహినిన్=రాక్షససేనను, తనకు, అట్లు=అరీతిని, తెగఁగన్=తెగిపోఁగా.

క. అతఁడు మదిఁ జతురాత్మ
భ్రాతృసహాయతఁ గరంబు రంజిలుచుం ద
ద్దాతుల యాగస్ఫుటవిఘ్న
లీ తెఱఁగున జరుగ నిర్వహించె విజయతన్. 27

రా. అతఁడు=రాముఁడు, చతుర=సమర్థుఁడైన, ఆత్మభ్రాతృ=లక్ష్మణునియొక్క, తద్జ్ఞ=విశేషజ్ఞుఁడైనవిశ్వామిత్రునియొక్క, అతుల=సరిలేని, యాగముయొక్క-స్ఫుటవిధులను, విజయతః=విశ్వజయముకలవాఁడౌటచేత, నిర్వహించెను.

భా. అతఁడు=భీముఁడు, చతుః=నలుగురైన, ఆత్మభ్రాతృ=ధర్మాదులయొక్క, తద్జ్ఞాతుల=అదుర్యోధనాదులయొక్క, ఆగః=అపరాధములయొక్క, "ఆగోఽపరాధో మంతుశ్చ" అని అ. స్ఫుటవిధులు=కనిపించుకొని చేయుటలు, "శర్పరేఖరి వా విసర్గలోపః" అని విసర్గలోపము జరుగఁగా, విజయతః=విజయత్వమును, నిర్వహించెను.

సీ. అతఁడు దానవిహాత ♦ యైనవసుధయందు,
మును మించుప్రఖ్యాతి ♦ ఘనసమృద్ధిఁ
దనర విశ్వామిత్ర ♦ తాపసుహృత్ప్రమో,
దస్ఫూర్తి సాధించి ♦ తద్గురుత్వ
శక్తినంబకఘనా ♦ శనిగదాస్యాదులు,
వర్ణింప నెక్కుడై ♦ వఱలఁ గాంచెఁ
గావున నవ్వీర్య ♦ కలితుఁ డాశత్రుల,
యమ్మనాకులవృత్తి ♦ నిమ్ముకొనఁగఁ
తే. జేసె నంత ఘనఖ్యాతి ♦ భాసిలఁ గృప
నామునిఁ బురస్కరించి నా ♦ నామహాస్త్ర
గరిమ వడసి రాకుమారు లా ♦ గురునియూషిఁ
దిరముకొలిపెఁ దదచ్యుత ♦ తేజ మిలను. 28

భా. అతఁడు=భీముఁడు, తాను, అవిహాతయై, వసుధయందమును=అమృతకీర్తిని, మించు, ప్రఖ్యాతి=కీర్తి, తనర, విశ్వామిత్ర తాప=అఖిలశత్రుతాపముయొక్కయు, సుహృత్ప్రమోద=మిత్రసంతోషముయొక్కయు, స్ఫూర్తిని సాధించి, తత్=ఆస్ఫూర్తియొక్క, గురుత్వశక్తిచేత, అఘనాశనిగన్=దుఃఖమును విడిచిన దగునట్టుగా, అంబకున్=తల్లియైన కుంతికి, దాస్యాదులు=సేవాదులను, కాంచెఁ గావున, అవ్వీర్యకలితుఁడు=భీముఁడు, ఆశత్రుల=దుర్యోధనాదులయొక్క, అమ్మను=గాంధారిని, ఆకులవృత్తి నిమ్ముకొనఁగఁ జేసెన్=విచారపడఁజేసెను, అంత, ఆకుమారులు=కౌరవపాండవులు, కృపనామునిన్=కృపాచార్యుని, పురస్కరించి యస్త్రగరిమను బడసిరి, తత్=ఆకుమారులయొక్క, అచ్యుత=జారని, తేజము, ఆగురుని=కృపునియొక్క, యూషిన్=ప్రసిద్ధిని, తిరముకొలిపెను, అని యన్వయము.

రా. అతఁడు=రాముఁడు, దానవి=తాటక, గొత్తయిన సుధయందు=నొచ్చి పోయినభూమియందే, ముసు=మునుపు, విశ్వామిత్రతాపసు=విశ్వామిత్రునియొక్క, హృత్=హృదయమునకు, ప్రమోదస్ఫూర్తి నిసాధించి, తద్గురుప్రశక్తిన్=ఆయన యొక్క గురుత్వముతోఁ గూడిన సామర్థ్యముచేత, పరింప నొక్కఁడైన వఱల, అంబర=బాణములైన, ఘన=మేఘములను, అశని=పిడుగులను, గదా=గుదియలును, అసి=చంద్రహాసమును, ఆదులు=మొదలుగాఁ గలవాని, వారుణాస్త్ర ఇంద్రాస్త్ర-యామ్యాస్త్ర-రౌద్రాస్త్రములు మొదలైనయస్త్రము లనుట, "చంద్రహాసానిరిష్టయః" అని అ. కాంచెన్=పరిగ్రహించెను, కావున, అప్రత్యాకరితుఁడు=రాముఁడు, శత్రుల యుద్మా=శత్రుసంహారమును, అనాయాసవృత్తిన్=అనాయాసముననే, చేసెను, స్వతసిద్ధమైన మహిమగలరఘునాథుఁడు విశ్వామిత్రునివల్ల నస్త్రములు నభ్యసించి శత్రుజయమును జేయుటకు హేతువుఁ జెప్పుచున్నాఁడు, తత్=అ, అచ్యుత=విష్ణువుయొక్క, తేజము=అంశమయిన రాముఁడు, అంతటఁ ఆప్తైన, గనుక రఘునాథునికి గురునాశి యనుట, ఘనఖ్యాతిభాసిల, కృపన్=తనదయవలన, ఆమునిన్=విశ్వామిత్రుని, పురస్కరించి యస్త్రగరిమనుబడసి, రాజకుమారు=రాజపుత్త్రునికొఱకు, లాగు=రీతిని, ఆమునిమూర్ధవతఁ దిరముగోలిపెను, తాను శిష్యుఁడై విశ్వామిత్రునికిఁ బ్రసిద్ధి గల్పించె ననుట.

వ. అంత 59

సీ. సంయమిదివ్యతేజమునఁ గుంభిని జనిం,
చినమూఁదిలక్ష్మి నజేయుఁడైన
విమలకీర్తి నిరఘు వీరకులోత్తంసుఁ,
డాఁ గూర్చువాఁడయి తన్నృపాల
వరకుమారకులకు గురువై మునఃప్రీతి,
దనర నత్యాశ్చర్యజనకధాను
ష్కీమబాణాసనస్వీయవాగ్దాన,
ర్తనమనుభవ్యస్వనన్వనూత్న

తే. విరచితానధానస్ఫురితశిక్షకలను
ద్రోణులనగా గురైకనిగిణుఁ డగుచుఁ
బ్రాథి గాంచిరి మేదినీపతిసుతులును
దద్ధనుశ్శిక్షపన గాంగుతేముఁ బొడమెరి. 60

రా. సంయమి=విశ్వామిత్రుఁడు, కుంభినిన్=భూమియందు, దివ్యతేజమున, జనించినయాదిలక్ష్మి ...కన, విమలకీర్తిరఘువీరకులోత్తంసుఁడు=రాముని, కూర్చువాఁడయి—

వివాహము చేయించు యత్నము చేసినవాఁడై, మనఃప్రీతిన్, గురువై=అధికమై, తనర, జనక=జనకునియొక్క, ధామ=గృహమందున్న, ఈశ=పరమేశ్వరునియొక్క, బాణాసన=వింటియొక్క, స్థేమ=బలిమియొక్క, నిరశ్చనుమీఁద నిషణ్ణప్రత్యయము. వార్తాప్రవర్తనము, అను=అగెడి, సుధన్=అమృతమును, శ్రుతిదీధికలను=కరగంప్రములను, ద్రోణులన్=దొన్నెలయందు, "ద్రోణీకార్తస్వరాంబుపూరైః" అని అ. ప్రౌఢిమను, నించెన్=నిండించెను-నిలిపె ననుట.

భా. సంయమిదివ్యతేజమునన్=భరద్వాజమునియొక్కయున, కుంభిన్=కలశమందు, జనించి, నగాదిలక్ష్మిన్=నగాదిగురుసంపదచేత, ఆకేయుఁడైన విపులశీలుని, నిరఘున్=అఘరహితుఁడైనవాని, అత్యాశ్చర్యజనకమైన, ధామ=ప్రతాపమునకు, భీమ=భయంకరమైన, బాణాసన=వింటివిల్లైన, స్థేమ=స్థైర్యగుణముయొక్క, వార్తాప్రవర్తనచేత, మను=ఒప్పుచున్న, భవ్యసుధన్వి=మంచి విలుకాఁడైనవానిని-సుధన్వుని ననుట, నూత్నమానట్టుగా విరచితమైన, అవధాన=ఏకాగ్రతగల, శ్రుతిదీధికలనన్=వేదమార్గవిచారముగలవాని, ద్రోణున్=ద్రోణాచార్యుని, తన్నుఁ బ్రాంచదరుకుమారగణకురున్=కౌరవపాండవులను, తాను, కూర్పువాఁడయి=ఆప్తుఁడై, గురున్=ఆచార్యుఁడై, తనర, మేదినీపతి=ధృతరాష్ట్రుఁడు, మన్నించెను, అని యన్వయము. కుమారులను, కాంచుతమిన్=అభ్యాసాపేక్షచేత, పాదలిరి=వర్తించిరి. కడమ సులభము.

వ. అంత. 31

మ. గురుసంకల్పముచొప్పు దప్ప కెలమిన్ శ్రోణీజనాశ్చర్యవి
స్ఫురణం బొంద ఘనోగ్రకార్ముకనటంబుల్ నంప నెంతే మహో
త్కరపోత్కర్షరయప్రయుక్తిఁ బొడలన్ సాయుగ్యసంపద్గురుం
ధరుఁ డారామవిభుండు జిష్ణుఁడు సముద్భాసిల్లె నెంతేనియున్. 32

టీ. జనాశ్చర్యమైన, విస్ఫురణంబు=ఖ్యాతిని, బొందను, శర=బాణములయొక్క, రామవిభుండు=మనోజ్ఞకాంతిగలవాఁడు, జిష్ణుఁడు=అర్జునుఁడు, సముద్భాసిల్లెన్=లెస్సగాఁ బ్రకాశించెను. క. 'నల్లి నెక్కొనిదము పై, నిల్లుండుట యగుట యనఁగ నెల్లెడఁ జనురా, జిల్లుట ప్రథవిల్లుట గో, భిల్లుట వర్తిల్లుటనఁగఁ బెనుపై యునికి' యని యాంధ్రభాషాభూషణమునందుఁ బ్రయోగములలోఁ బ్రథవిల్లుట యని యుత్తినాఁడు గనుక నిప్పస్తమునఁగూడఁ జెప్పినాఁడు.

తా. గురు=విశ్వామిత్రునియొక్క, సంకల్పముచొప్పు, ఆశ్చర్యవిస్ఫురణను=వింతైనకాంతిగల, శ్రోణీజను=సీతను, పొందన్=వరించునట్లుగా, ఉగ్రకార్ముకనటంబున్=రుద్రచాపమును, నంపన్=ఎక్కుపెట్టుటకును, మహోత్కరపోత్కర్షరయప్రయుక్తిన్=అనురాగమహిమాతిశయప్రేరణచే, ఎంతేన్=మిక్కిలి, పొడలన్, అన్య

ధికమహిమనుండఁగాననుట, జిష్ణుఁడు=జయశీలుఁడు, రామవిభుఁడు, సముద్భాసితైన =సంతతశ్రితైన, సామర్థ్యసంపద్ధురంధరుఁడు గనుక శివునివిల్లువంచి సీతను వరించెద నని మిక్కిలి తెలివిగలిగియుండెననుట.

సీ. అవు డేమి చెప్ప నం•త్యాసాగ్యత్తద్ధను,
ర్వార్త సర్వక్షత్ర•వంశ్యులందు
మిగులఁ గర్ణాసహ్యు•డుగఁ బర్వ నతఁడు త,
న్మహిమ పెంపు నరాతి•మత్సరవిధి
నాత్మలో సరకు సే•యక సంభ్రమించె న,
న్మునికృప జనకునిం•టను వివాహ
మగుటకు మున్న త•దంబకాశ్చర్యమం,
త్రమహత్త్వశ్రీచండ•ధామయుక్తి
తే. నుదయ మందినమేటియ•న్యులకలఁగునె
యరయ నిట్లర్కసంతతి•ఖ్యాతిమహిమ
ధాత్రిపైఁ గుంద సూతసం•తానభావ
గణనఁ బ్రబలుట తత్పోష•కారణమున. 33

రా. అతఁడు=రాముఁడు, తత్=ఆవింటియొక్క, మున్న=మును, మహిమ పెంపును, అరాతి=శత్రువుయొక్క, మత్సరవిధిన్=తనజయమును సహింపనివారి తోడిద్వేషమును, సరకుసేయక జనకునింట వివాహమగుటకు, సంభ్రమించెన్, త్వరపడెను, ఇంకఁ గవివాక్యము. తదంబక=ఆవిశ్వామిత్రునిబాణముయొక్క, ధామయుక్తిన్=ప్రతాపయోగముచేత, ఉదయ=అభ్యుదయమును, అందినమేటి=రఘునాథుఁడు, అన్యులకున్=పరులకు, అలఁగునె=లోఁబడునా, ఇట్లు అర్కసంతతి=సూర్యవంశముయొక్క, ఖ్యాతి=మహిమ, తత్పోషకారణమునన్=ఆరాముఁడు పోషించుటవల్ల, ధాత్రిపై, కుంద=మొల్లలయొక్కయు, "మాఘ్యంకుంద" మని అ. సూత=పాదరసముయొక్కయు, "రసస్సూతశ్చపారదే" అని అ. సంతాన=కల్పవృక్షముయొక్క, భా=కాంతియొక్క, అవగణనన్=తిరస్కారమువల్లఁ బ్రబలుట.

భా. తత్=ఆయర్జునునియొక్క, ధనుర్వార్తమిగుల, కర్ణాసహ్యముగఁబర్వ=కర్ణునికి నసహ్యముగాఁబరఁగ, అతఁడు=ఆకర్ణుఁడు, తన్మహిమ=ఆధనుఃప్రావీణ్యముయొక్క, పెంపును, నర=అర్జునుమీఁదనున్న, మత్సరవిధిచేత సరకుసేయక సంభ్రమించెను, ఇంకఁ బూర్వోక్తానూచనముగాఁ గవివాక్యము. తత్=ఆయర్జునునియొక్క, అంబకున్=తల్లియైనకుంతికి, వివాహమగుటకు, మున్న=మునుపే, జనకుని=కుంతిభోజునియొక్క, ఇంటను, తన్ముని=దూర్వాసునియొక్క, కృపన్=అనుగ్రహమువల్ల,

ఆశ్చర్యమంత్రమహాస్త్రవ్యక్తి..., చండి...మయ, క్రీడ=సూర్యయోగముచేత, ఉదయమందిన=పుట్టిన, పేట=కట్టు..., అగ్నికలఁగునె, కొండస్వరము. అగ్ర=సంతతి=సూర్యపుత్రుఁడగునడి, ఖ్యాతి=మహాము, పొందక=అణంగిఁగా, సూతసంతానభావ=సూతిపుత్త్రత్వముచేతనైన, గణన=ఎన్నిక, ప్రబలుట, తత్=ఆయాతుని యొక్క, హోషకారణమున.

చ. అది యటులుండెఁ గర్వమున♦ము స్వజనుల్ దనలోన నొప్పఁగను
న్మదఘనశత్రుభంగగరి♦మన్ గురుదక్షిణ సేసి యొప్పఁగా
శ్వసనఘు జాహ్నమూర్తిమను♦వంశవతంసు నుతించి రెన్నఁగా
భ్యాసయుని గన్న నెంతలరు♦నో జనకుం డనుచుంచి సంధిలన్. 34

తా. మదఘన=గర్వపూర్ణుఁడైన, శత్రు=ద్రుపదునియొక్క, భంగ=పరాజయముయొక్క, గరిమన్=అతిశయముచే, మాను=మనుకెడి, వంశవతంసున్=తేవవంశమునకు శేఖరమైనవాని, ఫల్గునున్=అర్జునుని, కన్న=కనిన, జనకుండు=పాండురాజు, ఎంతటివాఁడోయను, చింత=విచారము, సంధిలఁగా నుతించిరి, అర్జునుఁడు ద్రుపదునిఁ బట్టితెచ్చి ద్రోణునకు గురుదక్షిణచేసినాఁడని విస్తారముగా నాదిపర్వమందుఁ జెప్పినారు గనుక.

తా. జనులు, తమలోన, ఆఫల్గునుని=సారవంతుని, "అసారంపు"ఁ అని అ. ఉన్మదఘన, గురు=విశ్వాదిత్రసికి, ఉనువంశమునకు, యోజన సులభము.

వ. అంత. 35

సీ. తనయుఁడలమయుగ్మ♦ఘనతరనిర్బంధ,
మున రాజు వనుచుట♦యును గడచుచు
రావారణానేక♦రచితాతిమంజులా,
కారామయశోభిప్ర♦శస్తధామ
ఘనకేళికలసుండ♦గల్గ్యౌఁ డాత్మస్వామి,
యసియు నిజోదని♦యును గణించి
యుగుతరాదనము సే♦యుచు భాగ్యశ్రీభూయిష్ఠములగు,
నమ్మునుశరీ♦రత్నముఁ గొంచు

తే. నరిగె సపరిచ్ఛదముగ రా♦జాన్వయమును
తనదు సుఖదుఃఖవిరహాన♦ర్గలు సరకు
గొనక సమవర్తినయుండు♦ జనకుఁ డేఁగు
పురమున కరాళగతిమసి♦ సరళసరణి. 36

రా. తన, అకలుష=ధర్మార్థమైన, యత్నముయొక్క, నిర్బంధమునకా=బలాత్కారముచేత, రాజా=దశరథుఁడు, పనుపటయును, కూటగురా కపటభారమును-అధర్మమును, "ఋక్పూర్వర్ధూఃపథామానక్షే" అను సూత్రమున అకారాంతము. వారణ=మాన్పనటువంటి, అవతార=మత్స్యాద్యవతారములచేత, చిత=సంపాదింపఁబడిన, మంజుల=సుందరమైన, అతిపావ=అధికమునైన, యశస్సుచేతను, అభిప్రశస్తమైన, ధామ=మహిమచేతను, "గృహదేహత్విట్ప్రభావాధామాని" అని అ. ఘనమైన, కేళికలనుఁడు=క్రీడావిధిగలవాఁడు, అగణ్యుఁడు=అమేయుఁడైన, ఆత్మస్వామి=పరబ్రహ్మమైనవాఁడు, అనియా గణించి, ఆత్మనువంశరత్నమ్మునా=రాముని, భ్రాతృయుతముగాకా=లక్ష్మణసహితముగా, రాజాన్వయముని=విశ్వామిత్రుఁడు, సపరిచ్ఛదముగకా=నిజపరిజనములతోఁగూడ, కొంచుపరిగెకా=తోడ్కొని పోయెను, అనఘ, సుఖదుఃఖవిరహావర్తనలు, "ద్వంద్వాంతే శ్రూయమాణం పదం ప్రత్యేకమభిసంబధ్యతే" అను న్యాయమున, సుఖవిరహదుఃఖముయొక్కయు విరహసుఖము యొక్కయు వర్తనలను, సరకుగొనక, సమవర్తితన=సమవర్తిత్వమునచే, ఉండు, జనకుఁడేలుపురమునకుకా=మిథిలకు, అరాళగతివానీ=వక్రమార్గమును బాసి, సరళసరణికా=చాయతెరువున, అరిగెనని క్రిందటికన్వయము.

భా. తనయ=దుర్యోధనునియొక్క, కలుషయత్న=పాపయత్నముకొఱకు, ఘనతరమైన నిర్బంధముచేత, రాజా=ధృతరాష్ట్రుఁడు, కపటధురా=కపటభారముచేత, వారణావతిమందారచితమైన, అతిమందా=అతిమనోహరమైన, లాక్షామయ=లక్కచేత నిర్మితమైనదై, ప్రాచుర్యమున పయుట్టు, శోభి=ప్రకాశించుచున్న, ప్రశస్త=యోగ్యములునైన, ధామ=గృహములయందుఁ గల, ఘనకేళిలను=అనేకక్రీడలచే, ఉండకా=ఉండెడుకొఱకు, పనుచుటయుకా=అంపుటను, ఆత్మస్వామి=తనకుఁగర్తయైన ధృతరాష్ట్రుఁడు, గణ్యుఁడు=ఆదరణీయుఁడు, అనుటను, నిజోచియుకా=ధార్మికుఁడైన తనకు నుచిత మాటను, గణించి, భ్రాతృయుతముగాకా=భీమార్జుననకులసహదేవసహితముగా, వంశరత్నమైన, అస్మకా=కుంతిని, కొంచుకా=తోడ్కొంచు, రాజాన్వయముని=రాజర్షి, సమవర్తితనయుఁడు=ధర్మజుఁడు, జనకుఁడేలుపురమునకుకా=పాండురాజేలినవారణావతపట్టణమునకు, పాండురాజు వారణావతము నేలినవాఁడని భారతమందున్నది గనుక, అరాళగతివానీ=విచారపడక, సరళసరణికా=ఋజువర్తనచే, అరిగెను.

తే. పరమముని యుతివశ తపః ♦ న్నరతి హేతు
వున మహాశాపహతిఁ జేసి ♦ తనువికృతిగ
నున్న నేల యంత వచింప ♦ నొగి నరుదని
తపస్కఫల్ రుచిగొనుచు రా ♦ ట్తనయుఁడుం. 37

భా. వినయవినత=దైన్యాధినత, శరణము=అలంఘ్యమనుట, మన్యు=శోకమును, రతి=వేడుకయునగాడి, హేతువునన్=కారణముచేతను, మహాన్=పెరాసయొక్క, అపహతిఁజేసి=వ్యర్థతఁజేసియుండియు, తనవికృతిగన్=దేహవైవర్ణ్యముగా, ఉన్నన్=ఉండినను, ఏల=ఏమిటకి, అనాదని. ఆశ్చర్యమని, అంత వచింపఁగా, అంగన్=ఆమార్గమందు, అక్కథల్=అనర్థ్యరాజుకథలను, రుచిగొనుచున్=ఆదరింపుము, రాట్తనయులు=రాజకుమారులు, అరుగునప్పుడని యుందరిపద్యమున కన్వయము.

రా. పరమమునిచె=గౌతమునియొక్క, అతివ=అహల్య, శచిమన్యు=ఇంద్రుని యొక్క, రతిహేతువున శాపహతిఁజేసి, తనువికృతిగనున్న=దేహవికారతఁ జెందియున్న, నేల=భూమి, అంతవచింపన్=అటులఁ జెప్పఁగా, రాట్తనయులు, అందున్=ఆభూమియందు, తత్కథల్=ఆవిశ్వామిత్రుఁడు చెప్పినయహల్యాజారతాప్రసంగము లను, రుచిగొనుచు.

సీ. అలీల నలరుచు ♦ ననుగునప్పుడు తత్పు,
రస్ఫూర్తి మిగులఁ జిత్రం బొనర్చె
రమణీయమైనయా ♦ రామపాదపరాగ,
మాశాపవరణ ♦ మాచరింప
నాయతివసుశోభ ♦ నాకృతియును సర,
సీకృతమానస ♦ ప్రీకలనయు
ఘనసవరత్న కాం ♦ చనధామ శోభన,
వస్త్రాభరణవైభ ♦ వస్ఫురితియు
ఆ. విపులశరదపయోధ ♦ రపదన్యతిక్రమ
కరనవాంశుకాంతి ♦ శరణనిరతి
శయసమున్నతియును ♦ నయి వారలందఱు
గౌరవమునఁ దన్నుఁ ♦ గనుఁగొనంగ. 38

రా. అప్పుడు, తత్=వారియొక్క, పుర=ఎదుట, స్ఫూర్తిన్=ప్రకాశించుట చేత, ఆరామపాదపరాగము శాపవారణము నాచరింపఁగా, ఆయతివ=అహల్య, సర సీకృతమానసప్రీకలన మున్=పచ్చిగాఁ జేయఁబడినమానోల్లాసితిగలది, రత్నములయొక్కయు, కాంచన=బంగారుయొక్కయు, ధామ=కాంతివంటికాంతిగలది, పద్మరాగ మాణిక్యచ్ఛాయగల యధరదంతిములును సువర్ణచ్ఛాయగలదేహమును గలది, శోభన ములైన, వస్త్ర=వినభువములైన నారచీరలు మొదలయిన, ఆభరణ=అలంకారములయొక్క, "అలంకారస్త్వాభరణ" మని అ. వైభవముచేత స్ఫురితయు, "సరసిజవసువిద్ధం శైవలేనాపిరమ్యం మలినమపిహిమాంశోర్లక్ష్మలక్ష్మీంతనోతి, ఇయమధికమనోజ్ఞా

పత్యుః తేనాపి తస్యై కిమునహిమపథుం బూం మంఠనంనాత ఇవా" అని కాళిదాసును శాకుంతలమందుఁ జెప్పినాఁడుగనుక, పయోధరపదవ్యతి క్రమము ను జేయుచున్న - జాఱుచున్నదనట, నవ=మనోహరమైన, అంశ ప్రేంతలె=ప్రేటయొ క్క, వరణ=కప్పటయందు, నిరత=అసక్తిగల, శయ=హా స్తము యొక్క, "పంచ శాఖశ్శయః పాణిః" అని అ. సమున్నతియును = ఉపచారమాగలయు, ఐ, చిత్రం బొనర్చనని క్రిందటి కన్వయము.

భా. అలరుచక్=వికారరహితుఁడై, తత్పుర=అపరకాయముయొక్క, మూర్తి, ఆరామ=ఉద్యానవనములయందున్న, పాదప=వృక్షములయొక్క, రాగము=వర్ణము, "రాగోనుర క్తౌమాత్సర్యే క్లేశాదౌ లోహితాదిషు" అని వి. అశా=దిక్కులయొక్క, అపవారణము=అచ్ఛాదనమును, "అంతర్ధిరపవారణ" మని అ. అచరింప, అను తిరుత్తరకాలఫలముచేతను, వసు=ద్రవ్యములచేతను, శోభనాకృతియు, సరసీ=కొలంకులచేత, కృతమైన, మానస=మానససరస్సుయొక్క, హ్రీకలనయుక్=లజ్జాస్థితి గలదియు, రత్నకాంచనములయొక్క, ధామ=గృహముయొక్క, శోభ=శృంగారముచేత, అవని=భూమికి, అధిరణములైన వైభవములచేత, స్ఫురితయు, పయోధరపదవీ = మేఘమార్గముయొక్క, అతిక్రమమును, కర=చేయుచున్న, నవాంశువులచేత, కాంత=మనోహరమైన, వరణ = కోటయొక్క, సరతికయు, సమున్నతియుక్=ఔన్నత్యముగలదియు, ఐ, పురమూర్తి చిత్రంబొనర్చనని యన్వయము

తే. హరిపురాభోగవార్తపెం పవుడు వారి
మదిఁ బొడమఁ దలపోసి రట్టిది యటంచుఁ
జెలువసంకోచవిభవవైచిత్రిఁ బరఁగఁ
బరఁగునా నగరంబు గన్పట్టఁ జూచి. ౪౮

భా. చెలువు=ఒప్పిదము, పరఁగ, అనగరంబునుజూచి, హరిపుర = అమరావతి యొక్క, అభోగ=విరివియొక్క, వార్తపెంపు మదిఁబొడమ. "సదృశాదృష్టచింతాద్యాః స్మృతిబీజస్యబోధకాః" అను న్యాయముగనుక, అట్టిది=అమరావతివంటిది, అటంచుఁ దలపోసిరి.

రా. హరి=ఇంద్రునియొక్క, పురాభోగ=తొంటిసంభోగముయొక్క, వార్త పెంపు, వారి=రామాదులయొక్క, మదిఁబొడమఁగా, రట్టు=ప్రసిద్ధసంగతివల్లనైనదగు, ఇది యటంచుఁజెలువ, సంకోచవిభవ=మిక్కిలిశంకచేతనైన, వైచిత్రిక్=వింతలాగుచేత, పరఁగు=ప్రవర్తిల్లుచున్న, అన = అజ్ఞ, కన్పట్టఁజూచి, నతిచేసిరని ముందటిపద్యమున కన్వయము.

తే. అనిశశివవాస మైనపుణ్యాపురమణివ
ఘాపహస్మృతి వనుచు నాయపకలంక
మానసోత్కర్షయుక్తుల ననూననుతులు,
చేసి యుండఁగఁ దత్పురస్థితిని బరఁగ. 40

రా. అనిశశివవాసమైన=నిరంతరశుభప్రదమైన, పుణ్యపురమణివి=పుణ్యాంగనవు, అఘాపహస్మృతివి= పాపహరణమైన స్మరణఁగలదానవు, "అహల్యా ద్రౌపదీ సీతా" అని స్మృతిగనుక, అనుచు, ఆయప=ఆయమయొక్క, కలంక=కలఁక, మానన = మానసనట్లుగా, సోత్కర్షయుక్తులచేత, ఊనక = మనస్సున స్థిరముగునట్లుగా, నుతులుచేసి, తత్=ఆయహల్యయొక్క, పురస్థితిని బరఁగక=ముందరయుండఁగాను, చేకొనిరా యని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. శివవాసమైన=రుద్రనివాసమైన, పుణ్యపురమణివి, కాఁగా, అఘాపహస్మృతివి యనుచు, అపకలంక=నిష్కళంకమైన, మానస=హృదయముయొక్క, ఉత్కర్షతోడ, యుక్తులు=కూడినవారు పాండవులు, అనూననుతులు=అధికస్తోత్రములను, చేసి, తత్పురస్థితిని బరఁగక=ఆపట్టణమున నుండఁగా.

సీ. ఆసమయమున నేమని చెప్ప నరుదెంచి,
చూడ నద్భుతతమస్ఫూర్తి యగుచుఁ
దద్జ్ఞాతియమితచేతఃకళంకుండు త,
ద్గృహమేధితద్వేషమహిమపేర్మి,
ననలసముద్వృత్తిహారము గావింపంగ,
నంచితానసుపతిసంచితార్థ
సందర్శనుఁడు గామినిందసపెంపెల,
ర్షంగఁ జేరొసియె నారాకొమరులు
తే. నతవియాదరక్రియ గాంచి యువలఁ జనిరి
స్వీయకాయయుక్తముగఁ దద్వపృష్టు లగుచు
దురజనదర్శితోచితవివరసరణి
నలంత యెఱుఁగక దక్షిణాదిలజనృతిని. 41

భా. ఎంచిచూడనరుదు, ఇది కవివాక్యము. అమితచేతఃకళంకుండు, తత్=ఆ ధర్మజునియొక్క, జ్ఞాతి=దుర్యోధనుఁడు, అద్భుతమైన తమోగుణముయొక్క, స్ఫూర్తి=ఉద్రేకము గలవాఁడు, అగుచు, తత్=అధర్మజునియొక్క, గృహమును, ఏధిత=వృద్ధిఁబొందిన, ద్వేషమహిమయొక్క, పేర్మిన్=అధిక్యముచేత, అనల = అగ్నియొక్క, సముద్వృత్తిన్=దరికొల్పుటచేత, హారముగావింపంగ, అంచి=ఒకమునుపున్ని

వనిపి, తాను, అఘవిధిక౯=పాపవిధిచేత- అగ్నిహుదా..బడిచే..నుట, సంచిత=సంపాదింపఁబడిన, అర్థసందర్శనుండు=ప్రయోజనప్రాప్తిగలవాఁడు, కామిక౯=కామించుటచేత, నిందన=అపకీర్తిచే, చేకొనియును, తద్విస్పృష్టాఁగుమాఁ=ఆ యగ్నిభయముచేత విడువఁబడ్డవారై-అగ్నిభయమును దప్పించుకొన్నవారైయుండు, పితృవినియొక్క, జన=దూతచేత, దర్శితమైన, వివరసరణిక౯=బిలమార్గమున, "సుషిరంవివరంబిలం" మని అ. దక్షిణ=సమర్థుఁడైన, "దక్షిణస్సరళోదారపరచ్ఛందానువర్తిషు" అని వి. అనిలజ=భీమునియొక్క, ధృతిక౯=ధారణముచేత, అరాకొమరులు=పాండవులు, అతని=దుర్యోధనునివల్లనైన, అ, దర=భయముయొక్క, "దరోస్త్రియాం భయే శ్వభ్రే" అని అ క్రియను, కాంచి=పొంచి, స్వీయగురుయుక్తముగక౯=తమతల్లితోఁగూడ, అవలఁ జనిరి.

రా. ఆసమయమున, తత్=అశాపమోక్షప్రకారమును, జ్ఞ= ఎఱిఁగినవాఁడై, తద్గృహమేధి=ఆయహల్యాపతిగౌతముఁడు, చూడనశక్యతేజమునూర్జయుఁడు, ..ర్జయుఁడుక౯=చూడరానితేజస్సుగలవాఁడౌమును, అనల్ప=అధికమైన, ముత్=సంతోషముయొక్క, 'ముత్ప్రీతిః ప్రమదోహర్షః" అని అ. వృత్తి, తత్=ఆయహల్యయుండుఁగల, ద్యో.. మహిమవేక్తి నిహితముగావింపఁగా, అంచిత=పూజితమైన, అనఘవిధిచేత, సంచిత=సంపాదింపఁబడిన, అర్థసందర్శనుఁడు=తత్త్వజ్ఞానముగలవాఁడు, "అర్థోభిధేయరైవస్తుప్రయోజననివృత్తిషు" అని అ. "దర్శనంనయనస్వప్నబుద్ధిధర్మోపలబ్ధిషు" అని వి. కామినిక౯=అహల్యను, చేకొనియెను, రాకొమరులు=రామలక్ష్మణులును, అతని=గౌతమునియొక్క, ఆదరక్రియ=ఆదరణను, కాంచి, స్వీయగురుయుక్తముగక౯=విశ్వామిత్రునితోఁ గూడ, తత్=ఆగౌతమునిచేత, విసృష్టులగుచు, దక్షిణానిలమువల్ల, జ=పుట్టిన, ధృతిక౯=సంతోషముచేత, అలఁతయెఱుఁగక, విబుధజన=దేవతలచేత, "జ్ఞాతా తు విదురో విందుః" అని అ. దర్శిత=చూపఁబడిన, ఉచితమైన, వి=విశేషించిన, వరసరణిక౯=మంచిత్రోవయందు, చనిరి.

క. చనునెడ శ్రీరాముఁడు తా, వనినవనిజరూపవైభవశ్రీ నుల్లం
బున నిడి దానవిచిత్రా, తనురాగప్రౌఢి వచ్చి తనుఁ బైకొనఁగన్. 42

తా. శ్రీరాముఁడు, పావనిక౯=పవిత్రమైనదాని, అవనిజ=సీతయొక్క, రూపవైభవశ్రీని, ఉల్లంబుననిడి, దానక౯=అమనస్సునఁ గాంచుటచేత, విచిత్రమైన, అతనివల్లనైన, రాగప్రౌఢి = మోహాతిశయము, తనుఁబైకొనఁగా, అనుమతించెనని ముందరి పద్యమునఁ గ్రియ.

భా. శ్రీరాముఁడ=కాంతిచేత నొప్పెడువాఁడు, పావని=భీముఁడు, వన, నిజ = స్వకీయమైన, శ్రీని, చిత్రమైనయుక్తరాగప్రౌఢికలదైన, దానవి = హిడింబ, పైకొనఁగా.

ఆ. తొడఁగి యప్పుడు దాని • కెఁబుట్టుగురుతర
సంగరసముదీక్ష • సరణిఁ బరఁగ
వాని నంత గాంచి • స్వగురుకథాదర
మమరఁ బ్రమదయుక్తి • కనుమతించె. 43

భా. తా [illegible] హిడింబుఁడు, గురుతర, సంగర=యుద్ధమందు, స[illegible] గవానిఁ గెల్చి [illegible] కథా = కుంతీపుత్త్రులమాటమీఁదనైన, ప్రమదయుక్తికి = హిడింబాస [illegible] కునకు, అనుమతించెను.

రా. [illegible] కెఁబుట్టు=రాగప్రాప్తితోఁ గూడఁ బుట్టునట్టి, గురుతర, సంగరసము=అపేక్ష, ఉదీరసరణిఁబరఁగ, వానిక్ = అమున స్ఫురాగసంగవాంఛలను, [illegible] = అణఁచి, స్వగురుకథా = విశ్వామిత్త్రుని గంగాసంభవాదికథలయందుఁగల, ఆదరము, అమరఁగా, ప్రమద=సంతోషముయొక్క, యుక్తికి ననుమతించెను. 44

వ. అంత.

తే. ఉరుగుణాద్భుతజనకసు • తోదయమహి
మాతిశయము సాధించి పు • ణ్యజనకాంత
సుగుణ యనిపించుకొనిన భా • సురపురమణిఁ
జూపుతగులు వహించె నౌ • త్సుక్యత నతఁడు. 45

రా. ఉరుగుణాద్భుతుఁడైన జనకునికి, సుతా = కొమార్తయైన సీతయొక్క, ఉదయ=పుట్టుటచేతనైన, మహిమాతిశయమును సాధించి, పుణ్యజన = సుజనులచేత, కాంత=మనోహరమైనది, భాసురపురమణిక=పురశ్రేష్ఠమైనమిథిలయందు, అతఁడు=రాముఁడు, చూపుతగులు వహించెను.

భా. ఉరుగుణుఁడైన యద్భుతజనకుఁడైన, సుత = ఘటోత్కచునియొక్క, పుణ్యజనకాంత=రాక్షసస్త్రీ హిడింబ, "యాతుధానః పుణ్యజనః" అని అ అనిపించుకొనినది=పోయినదు, అతఁడు=భీముఁడు, భాసురపు, రమణిక=హిడింబయందు, చూపుతగులు వహించెను=అనురాగము నిల్పెను.

ఉ. అన్నగరంబు ప్రోదిఁ దన • రారఁగఁ దమ్ములఁ గన్నతల్లి నా
సన్నుతశీలవృత్తు [illegible] కనన్నయు [illegible] కపిలాంసగౌరవా
[illegible] దన్పె రాంతముగ • బ్రోచెఁ గడుం దనశ్రాంతి యాత్రలో
న న్నిలయం గణింపఁగా మౌనిస్త్రీరవక్ విహరించుపూనికన్. 46

భా. [illegible], కరంబు=మిక్కిలి, [illegible] కన్నతల్లిని, అన్నత [illegible]=భీముఁడు, [illegible]యొక్క, [illegible]

తన, శ్రాంతి=అలమటను, ఆస్త్రోనకా = మనస్సునందు, నెంచు, గణింపఁడు= ఎంచఁడు, పూనికకా=యత్నముచేత, మనస్థిరతకా=మనస్థైర్యమును, వినరించును, అయుతపూనికఁ జూచినను మనస్థిర్య మేర్పడు మన్నదనుట.

రా. అన్నగరంబు=మిథిలాపురి, ప్రోడలదనరారఁగ, తమ్ములఁగన్న తల్లివాకా= పద్మములకుత్పత్తిస్థానమనఁగా, సన్నుత = వర్ణితమైన, ఖేలకా = లీలచేత, ఉండు= ఉండెడి, వికసన్నయన = తెలికన్నులయొక్క, ఏక = ముఖ్యమైన, విలాసగౌరవ= శృంగారాతిశయముయొక్క, అభ్యున్నతిచేత, తత్ = అపట్టణముయొక్క, వనాంత మునకా=ఉద్యానవనమందు, గ్రాలెను.పద్మకాంతిగల నయనముల తఁ గ్రాలెననఁగాఁ గటాక్షించె ననుట. లక్షణా ప్రయోగము. "గిరామిః గ్రామతరాంణరాధిపః" అని నైషధమందు. తన శ్రాంతిని, మనస్థిరతన్వికా = మనస్సున లగ్నమైన స్త్రీని సీతను, వరించ పూనికకా=వివాహ మగుయత్నమున, శ్రాంతిని గణింపఁడని యన్వయము.

వ. ఆది యట్లుండె వారలందఱు తత్ప్రాకారంబున విపినమార్గవర్తనంబు సూపి యథోచితగమనంబున. 47

రెంటికిసరి - సులభము.

క. చనిరి పురసవిధమార్గం
బున సద్ద్విజలీలలు నడపుచు మాధుకరా
శన మొనఁగూర్చుచు నపుడుప
వనసంతతి యలరఁ జేసె వారలయాత్మన్. 48

రా. పుర=మిథిలయొక్క, సవిధ=సమీపమైన, "సదేశాభ్యాసనవిధసమర్యాదసదేశవేశ్మ" ని అ. మార్గమందుఁ జనిరి, అపుడు, సత్ = శ్రేష్ఠమైన, ద్విజ=పక్షుల యొక్క, లీలను, నడపుచుకా=చేయుచును, భ్రమరసంబంధమైన, "తత్యేదం" మ్మని అణ్ప్రత్యయాంతము. అశనము = పూఁదేనెననుట, ఒనఁగూర్చుచు, ఉపవనసంతతి= ఉద్యానపరంపర, వారల=రామాదులయొక్క, ఆత్మకా=మనస్సును అలరఁజేసెను.

భా. పుర = ఏకచక్రపురముయొక్క, ద్విజలీలలు = బ్రాహ్మణవేషములను, మాధుకరాశనము=భైక్షమును, పవనసంతతి=భీముఁడు, కడమ సరి.

ఆ. అందుదారవృత్తి నందితానేకచ
క్రాగ్రహారహీనవిహారమహిమఁ
బ్రచురసారసముద బకదర్పహారిశాఁ
దనరె సరసు లందఱును నుతింప. 49

భా. అంగుక = అవ్రతలందు, ఉదారస్ఫూర్తిం = సాహసస్ఫూర్తిచేఁదియనుట, తాను = భీముఁడు, ఏకచక్రగ్రామవాసునకు, హింసా = ప్రియునకైన, విహారసమయముచేత, ప్రచురసార = అధికబలముగల, "సారో బలే స్థిరాంశేచ" అని అ. సగర్వ = గర్వసహితుఁడైన, బక = బకాసురునియొక్క, దర్పహారితన్ = గర్వాపహారిత్వముచేత, చంపుటచేత ననుట, సరసులం = రసికులు, నుతింపఁ దనరెను.

రా. అంగక = అపట్టణమందు, దారస్ఫూర్తి = భార్యానురక్తిచే, సంతోషితములైన, అనేక చక్రవాకపక్షులయొక్క, "కోకశ్చక్రశ్చక్రవాకః" అని అ. ఆగ్రహా = కోపముచేత, అరహిత = విరహితమైన, సౌఖ్యములు గల దనుట, విహార సమయమున = సంచారాతిశయముచేతను, సారస = బెగ్గురులయొక్కయు, మనసిజమూలయొక్కయు, దర్ప = విశృంఖలసంచారముచేతనైన, హారితన్ = మనోహరత్వముచేతను, సరసులు = కొలఁకులు, ఈకారాంతము, తనరెను.

క. జననేత్రచిత్రదారుణ, వనజగతులనిశలనస్త్రోపనమన సడచుచోఁ
గన నరుదుకమారూఢిం, దనరె జితాంగారపక్షదర్పన మునమన. 50

రా. ఇంకఁ బురవర్ణన, జననేత్రచిత్రగ, అగణవనజగతులు = కొంపానులప్రకారములు, అనిశ = ఎల్లప్పుడు, లసత్త్వనశత = శోభానశత్వము, నడచుచో = నడచెడికోట నాపట్టణమందు, కననరుదు = చూడ నశక్యము, జిత = జయించిన, అంగార = అగ్నికణములు గల రక్తవర్ణములు గలదనుట, పక్ష = రెక్కలయొక్క, దర్పదయకన్ = గర్వవృత్తి గల పోటచేత, రమారూఢిన్, లక్ష్మీప్రాప్తిచేత, ఈ రేను, అనుటచే పద్మములు నిత్యశోభానశత వర్తిల్లుచుపట్టున రమారూఢిచేఁ దనరినది గనుకఁ జూడ నద్భుతమనుట.

భా. జననేత్రములకుఁ జిత్రములును, దారుణ = భయంకరములునైన, వనజగతులన్ = వనభూములయందు, "జగతీరత్నగర్భాచ" అని అ. నిశలన్ = రాత్రులయందు, సత్త్వనశతన్ = బలవంతుఁడౌటచేత, నడచుచోన్ = నడిచెడునప్పుడు, కనన్ = చూచుటకు, నరుగురము = అర్జునుని సుద్ధము, జితమైన యాంగారపర్ణుఁ డనెడు గంధర్వునియొక్క యహంకారాతిశయము గల పోటచేతఁ దనరెను.

వ. అంతట వారియంతరంగంబునందు. 51

క. వివిధద్విజాళిభూమా
నవరతసంశ్లాఘితస్వయంవరకల్యా
ణవిధినరద్రుపదసుతా
నవమంజులతాప్రవృత్తి నడపెఁ గుతుకమున్. 52

భా. ద్విజాళి = బ్రాహ్మణసమూహములయొక్క, భూమ = బాహుళ్యముచేత, అనవరతమును సంశ్లాఘితమైన స్వయంవరమనెడు కల్యాణవిధుల, ద్రుపదసుతా = ద్రౌపదియొక్క, నవ = నూతనమైన, మంజులతా = మనోహరత్వముయొక్క, ప్రవృత్తి = వృత్తాంతము, కుతుకమును నడపెను.

రా. వివిధద్విజాళి = పక్షిసమూహములయొక్క, భూమ = బాహుళ్యముచేత, సంశ్లాఘితమైన స్వయంవరకల్యాణవిధిచేత, నవ = పరువులైన, ద్రు = వృక్షములు, "ద్రు ద్రుమాగమాః" అని అ. పదస్థానము గాఁ గలవియునైన, సుతానవ = మంచికొమ్మలత్వము గల, మంజులతా = రమ్యలతలయొక్క, ప్రవృత్తి, కుతుకమును నడపెను = సంతోషము జేసెను, తీఁగెలు తమంతనె చెట్లఁ బ్రాకినను స్వయంవరమున వరించినట్లుండె ననుట, ద్విజశబ్దమున బ్రాహ్మణధ్వని, అవృత్తములఁ జూ[illegible] వివాహాపేక్ష గల రాముఁడు సంతోషించె నని భావము.

శా. అంతన్ వారలు రామభద్రుపదరాజ్యాప్తిచే నెంతయుం
జింతాతీతవిశేషులై ప్రబలలక్ష్మిన్ మించుపంచద్ఘనో
పాంతం బత్పురి గూఢరాజపదవిప్రాకారరేఖన్ శుచి
స్వాంతుల్ సేరిరి తత్పురోహితముఖవ్యాక్షిప్తసన్మానులై. 53

రా. వారలు = విశ్వామిత్రాదులు, రామభద్రు = రామునియొక్క, పదరాజి = పాదవిన్యాసపంక్తియొక్క, ఆప్తిచేత = ప్రాప్తిచేత, చింతా = భావనను, అతీత = అతిక్రమించిన, "స్యాచ్చింతాస్మృతిరాధ్యానమ్" అని అ. విశేషులు = విలక్షణగుణములు గలవారై, ప్రబలన్ = ప్రబలునట్లుగా, భావింపశక్యముగాని శృంగారముల దగునట్లుగా ననుట, లక్ష్మిన్మించు, గూఢ = అప్రకటమైన, రాజపదవి = రాజమార్గముగల, రఘువంశమందు "[illegible]దేహబంధోర్హృదయం విదధ్రే" అన్నట్లు, ప్రాకారరేఖగలదాని, తత్పురిన్ = అయోధ్యను, తత్ = ఆపట్టణమందున్న, పురోహితులు మొదలైనవారిచేత వ్యాక్షిప్తసన్మానులై చేరిరి, జనకునిపురోహితామాత్యులు తెగరుగఁ [illegible] తోడుకొని పోఁగాఁ బోయిరనుట.

భా. రామ = రమ్యమైన, భ = కాంతిగల, "[illegible]" అను సూత్రమునఁ బుట్టినశబ్దము. ద్రుపదునియొక్క, రాజ్యమునయొక్క, ఆప్తిచేత = రాజత్వప్రాప్తిచేత, చింతాతీత, విశేషులై = తాత్కాలిక[illegible] "[illegible]" అని అ. ప్రబలలక్ష్మిన్ = ఉత్కృష్టబలములయొక్క అతిశయముచేత, తత్పురిన్ = అద్రుపదునిపట్టణమును, గూఢమైన, రాజపదవి = రాజవీథులు గల, "పదవ్య[illegible]స్థానలక్ష్మ్యంఘ్రివస్తుషు" అని అ. విప్రాకారరేఖ = బ్రాహ్మణాకృతిచేత సౌందర్యలీలచేత, శుచిస్వాంతులు, వారలు = ధర్మరాజాదులు, తత్ = ఆలాగు ప్రసిద్ధ

అయిన, పురః = ముందటికి, హిత = శ్రేయస్కరమైన, ముఖ సంచారములు గల, "ముఖం నిస్సరణే వక్త్రే ప్రారంభోపాయయోరపి" అని వి. వి = పక్షులచేత, "విష్వ్వఘ్నా విహగ పక్షిణి" అని వైజయంతి. లక్ష్యమునకు కీడు చేయుబడ్డ, సన్మానులై = బహుమానము గలవారై, "మానశ్చిత్తే సమున్నతిః" అని అ. మంచిశకునము లవుచు నుండఁగా ననుట, చేరిరి. తచ్ఛబ్దము ప్రసిద్ధార్థవాచకమైనందున, "అనుభవతి శచీశ్శ్రీం సాప్యుతాచీముఖాభిః" అని నైషధమందు.

ఆ. అందుఁ దన్నృపాలు ♦ డాత్మజకీ యుంచు
వంచు నెక్కడ నియ♦మించినట్టి
కార్ముకోత్తమమును ♦ ఘనమైనమూర్తిల
క్ష్యంబు నూచి రానృ♦పాత్మభవులు. 54

భా. అందుఁ = అపట్టణమందు, ఘనమైన, మైనమూర్తి = మీనసంబంధమైన యాకృతిగల, లక్ష్యంబు = గురిని - మత్స్యయంత్రము ననుట, కడమ సులభము.

రా. ఘనమైన, మూర్తి = కాఠిన్యముచేత, "మూర్తిః కాఠిన్యకాయయోః" అని అ. లక్ష్యంబు = చూడఁదగినదాని, వింటికి విశేషణము, చూచిరి.

వ. అటమున్న సకలదిగ్దేశాగతులైన రాజకుమారులు నిజశక్తితారతమ్యం బునం జేసి దర్శనస్పర్శనచాలనోచ్చాలనాదివ్యాపారపారీణంకారు లగుచు శిథిలప్రయత్నులయి తొలంగిపోవం జేవ మిగులునమ్మహా కోదండంబు గనుంగొనుచున్నారు వారలందు. 55

రా. వ్యాపారములు పారముగాఁ గలయహంకారము గలవారై, వారలం దుఁ = రామలక్ష్మణులందు, భారతార్థమునకును నిలాగుననే.

చ. అనుపమదివ్యవిక్రముసమగ్రుఁడు రాముపిఁ గాంచు జిష్ణుఁ డా
యునితరభేద్యసారధను ♦ వక్రముగాంగిగ వంచి బాహుళీ
ల నెరపె నధ్రిగనిమిష♦లక్షహృత్సంబకోత్తమ నుర్వరా
జనహృదయాత్మవర్తనముఁ ♦ జాలఁగ నద్భుతవార్ధి ముంచుచున్. 56

రా. జిష్ణుఁడు = జయశీలుఁడు, రఘువంశుండు, శార్ఙ్ = ధనుస్సంబంధమైన, ధనువును, ఉకారాంతము. "సోయంధనుస్సజవివ్రక్తః" అని నైషధమందుఁ బ్రయోగము. అర్ధ్ర్యగా - అనాయాసముగనే, భంగికఁ = భంగము గలదానిఁగా, వంచి = విలిచియుననుట, అధ్రిగ = గగనచరులైన, అనిమిష = దేవతలయొక్క, లక్ష = లక్షసంఖ్యలయొక్కహృదంబకవృత్తిఁ = హృదయములయొక్కయుఁ గన్నులయొక్కయు వ్యాపారమును, అద్భుతవార్ధిని ముంచుచును బాహుళీలల నెరపెను.

భా. అభ్రిగ=ఆకాశమందుఁ జరించుచున్న, ఆమిష=మత్స్యమనెడి, "సుర మత్స్యావనిమిష" అని అ. లక్ష=గుఱిని, "లక్ష్యం లక్షం శరవ్యంచ" అని అ. హృత్=హరించినట్టి, అంబక=బాణముయొక్క, "అంబకం నేత్రశరయోః" అని వై. వృత్తిక్=వర్తనచేత - ప్రయోగముచేత ననుట, కడముసరి.

చ. ఉమటున నట్లు తన్మహింపుఁ ♦ డొడ్డినయోద్ధ జయించి యేమనం
దదసహకర్ణశల్యసము♦దగ్రతరప్రథనాశ్రితాధికా
భ్యుదయతఁ జెందె భీమభుజ♦పుష్టిసహాయతఁ దజ్జయార్థులై
కదిసి సమస్తభూపతులు ♦ గైకొని రంతకమున్న భంగమున్. 57

భా. అట్లు తన్మహీప్రుఁడు=ద్రుపదుఁడు, ఒడ్డిన, ఒడ్డు=పందెమును, జయించి, అజ=అజయమును, అసహ=సహింపని, కర్ణశల్యులతోడనగు సముదగ్రతరమైన, ప్రథన=యుద్ధమును, "ప్రథనం ప్రవిదారణ" మని అ. ఆశ్రితాభ్యుదయతను=ఉత్కృష్టమును, భీమ=భీమునియొక్క, భుజపుష్టిసహాయతవలనఁ జెందెను, తత్=అర్జునునియొక్క, జయార్థులై భూపతులు, అంతకమున్న=అకర్ణశల్యులయుద్ధము కంటెముందే, భంగముక=అపజయమును, గైకొనిరి.

రా. తత్=ఆవిల్లు విఱుచుటవల్ల, అసహ=ఓర్వనివారియొక్క, కర్ణునులకు శల్యమైన, ప్రసిత=ఖ్యాతిచేత, "ప్రథాఖ్యాతౌ" యని యమరసంకీర్ణవర్గులో. ఆశ్రితాధిక, అభ్యుదయతను=అభ్యుదయమనుట, భీమ=భయంకరమైన, తత్=అవిండి యొక్క, కడముసరి.

ఆ. అతఁడు వీర్యశుల్క ♦ యగురాజసుత నట్లు
దనడుసొమ్ముఁ జేసి♦కొని భృశప్ర
కాశితాత్మవంశుఁ ♦ డై శోభిలెను మాను
కసదృశప్రమోద ♦ మావహిల్ల. 58

రా. అతఁడు=రాముఁడు, వీర్యశుల్క=యగు=పరాక్రమమే యుంకువగాఁగల, "శుల్కస్త్రీధనేపిచ" అని అ. భృశప్రకాశిత, ఆత్మవంశుఁడై, తనవంశమునకు ఖ్యాతిఁ దెచ్చినవాఁడై శోభిలెను.

భా. అతఁడు=అర్జునుఁడు, భృశ=మిక్కిలియు, ప్రకాశిత=తెలుపఁబడిన, తాము దమవంశమును గలవాఁడై, శోభిలెను.

సీ. అసమానపాండు♦పుత్రసమృద్ధిజనకుండు,
ధర్మరాజేషిత♦కర్మపరుఁడు
స్వజననియుక్తియు ♦ వరగుణవ్యాసము,
నిశ్వరాజ్ఞయుఁ దన♦హృదయగతియు

నేకమై తనుఁ జాల ♦ నెన్నఁగింప నిజాను,
జలసన్మతిని బిల్చి ♦ తెలియఁ జెప్పి
తమకు నందఱకును ♦ దారభావంబున,
నాచరింపఁగఁ బాత్ర ♦ మగుట యరసి
తే. యునికి నపు డాసుబాహుజ ♦ యోపశోభి
తమ్ము లైనకుమారర ♦ త్నములకాభు
జద్రవిణశుల్కయనుజల ♦ జాతబాంధ
వరుచిఘనహృదబ్జామోద ♦ గరిమ నొసఁగె. 59

భా. పాండు=పాండురాజుయొక్క, కీర్తిసమృద్ధికి, జనకుండు=ఉత్పత్తిస్థానమైన వాఁడు, ధర్మరాజు, ఈడిత=స్తోత్రముచేయఁబడిన, "ఈడిత శస్త పణాయిత పనాయిత ప్రణుత ప్రణిత పనితాని" అని అ. కర్మ=ప్రయోజనములయందు, పటుఁడు, స్వజననీ=కుంతియొక్క, ఉక్తియున్=వాక్యమును, పరగురుఁడైన వ్యాసమునీశ్వరునియొక్క యాజ్ఞయును, ఎన్నఁగింప, నిజానుజులన్=భీమాదులను, తమకు నంద ఱకును=అయిదుగురికిని, దారభావంబునన్=భార్యాత్వముచేత, అ, సుబాహుజయోపశోభితమ్ములైన=భుజశౌర్యశోభితులైన, కుమారరత్నములకు, రత్నశబ్దమునకు విశేష్యము గనుక శోభితశబ్దము నపుంసకము, ఆభుజద్రవిణశుల్కయును=భుజసత్త్వమే యుంకువగాఁగల [illegible]పదియనెడి, "ద్రవిణం తరః సహో బలశౌర్యాణి" అని అ. జలజాతబాంధవరుచి=సూర్యదీప్తి, హృత్=హృదయములనెడి, అబ్జ=తామరలను, ఆమోద=హర్షమనెడిసౌరభ్యముయొక్క, శ్లిష్టరూపకము. "ఆమోదో హర్షగంధయోః" అని వి. గరిమన్=అతిశయమును, ఒసఁగెను.

రా. అసమానమై, పాండు=శుభ్రమైన, కీర్తి సమృద్ధి గలవాఁడు, జనకుండు, ధర్మరాజి=ధర్మపంక్తిచేత, ఈడిత=స్తోత్రముచేయఁబడిన, స్వజన=తనయొక్క ప్రజలయొక్క, నియుక్తియున్=నియోగమును, పర=శత్రులయొక్క, గుణవ్యాసము=గుణవిస్తారమును, "విస్తారో విగ్రహో వ్యాసః" అని అ. "శ్రితో యుధ్వా వ్యాసో మహాభారతసర్గయోగ్యః" అని నైషధప్రయోగము. ఈశ్వరాజ్ఞయు, నిజానుజున్=తనతమ్ముఁడైనకుశధ్వజుని, ఉదారభావంబునన్=మహాత్త్వముచేత, సుబాహు=సుబాహుఁడను రాక్షసునియొక్క, జయముచేత, ఉపశోభి=ప్రకాశించెడు రామునియొక్క, తమ్ములయిన కుమారరత్నములకున్=లక్ష్మణభరతశత్రుఘ్నులకు, అ, భుజద్రవిణశుల్క=సీతయొక్క, అనుజలన్=చెల్లెండ్రయిన యూర్మిళా మాండవీ శ్రుతకీర్తులను, జాత=పుట్టిన, బాంధవ=బంధుత్వమునందుఁగల, రుచిన్=[illegible], "అభిసంగేస్పృహా యాంచ

గధస్త్వాచరుచిస్త్రీస్త్రియా" మ్మని అ. ఘనవ్యాదజ్ఞానాహంకరముచేశ నొసఁగెను, భరత శత్రుఘ్నులు సమీపమున లేకున్నను వారికి నిచ్చెననియెల్లనాతె ననుట.

వ. అంతఁ దత్ప్రవృత్తి యాకర్ణించి. 60

క. తనయులు దాను నవుడు త
జ్జనకుం డరుదెంచి చూచుఁ♦జనులకు ననుభా
వనిరూఢి మానితానం
దనవోత్సవముగ నొనర్చెఁ ♦ దత్పరిణయమున్. 61

రా. తత్=అకుమారరత్నములయొక్క, జనకుఁడు=దశరథుఁడు, తనయులు=భరతశత్రుఘ్నులును, అనుభావనిరూఢిన్=ప్రభావమహిమచేత, మానితానందనవోత్సవమయియుండఁగా, తత్పరిణయమున్=అరామాదులవివాహమును, "తథాపరిణయోద్వాహౌ పయామాః పాణిపీడన" మని అ. ఒనర్చెను.

భా. తత్ప్రవృత్తి=అకర్మరాజుయొక్క ప్రవర్తనను - పెండ్లియాడవలెననెడి ప్రయత్నము ననుట, ఆకర్ణించి, తనయులు, ధృష్టద్యుమ్నాదులు, తత్=అద్రౌపదియొక్క, జనకుండు=ద్రుపదుఁడు, అరుదు, ఎంచి చూచుజనులకు, అను=అరుదనెడి, భావనిరూఢి=తలఁపుయొక్క దార్ఢ్యమును, మాని=చాలించి, తాను, అంత.

వ. అందు. 62

అందు=అవివాహమందు.

క. త్రిజగద్భూషణ మగుభూ, మిజనాదృతశీలఁ గృష్ణ♦మృగనేత్రఁ బురం
ధ్రిజనులు గయిచేసిరి సొం,పు జనింప వివాహయోగ్య♦భూషావిధులన్.

భా. భూమిజనాదృతశీలను, కృష్ణన్=ద్రౌపదిని, కడమ సులభము.

రా. భూమిజను=సీతను, అదృతశీలను, కృష్ణమృగనేత్రన్=హరిణాక్షిని, పురంధ్రిజనులు=ముత్తైదువలు, పురంధ్రిశబ్ద మిశాంతమునకు, "పురంధ్రిభిశ్చ క్రమశః ప్రయుక్త" మని కాళిదాసుప్రయోగము. కయిచేసిరి=అలంకరించిరి.

మహాస్రగ్ధర. లలనం గైసేసి కాంతా♦లమణగ్మహాముసా♦
లక్ష్మీవై యొప్పు మించుం
గలితాశీర్వాద లై రక్కడమును గురుభా♦
గ్యస్థితుల్ మీఱ నీవ్ప
గ్బలవన్మాల్యాంగరాగా♦భరణవసనసౌ♦
భాగ్యలక్ష్మీకలై కాం
తలగత్పం సేసలందుం ♦ దలఁపు ననుచు స♦
త్కాంతఁ బ్రావించి రంతన్. 64

రా. అక్కడమముగురు=ఉత్కృష్టమాంసవిస్రుతకీర్తులు, ఈదృక్=ఈసీతాలంకారమువంటి, మాల్యాంగరాగాభరణవసనములయొక్క, సౌభాగ్యలక్ష్మీకలై=సౌభాగ్యాతిశయముగలవారై, కాంత=పతులయందు, లగత్=తగిలిన, సంసేవలందుఁ=పతిసేవలందనుట, తలఁపు=కోరికను, మనుచు=పోషింపుచున్న, ఉత్కంఠను బ్రాపించిరి=పతిసేవకు వేగిరించిరనుట.

భా. లలనంగ నీసీరమణులయొక్కగృహములకు, మహాలక్ష్మివై=ఒప్పిదమవై, ఉండుమంచుఁ గృతాశీర్వాదలైరి, ఆకాంతలనెడునాట, అక్కడఁ=అపతిగృహములయందు, మముఁ=మమ్మును, గురుభాగ్య, ఈదృక్=ఇప్పటిశృంగారమువలెనే, సౌభాగ్యలక్ష్మీకలా=సౌభాగ్యసంపత్సమృద్ధియొక్క, ఏకాంత=మిక్కిలియు, లగత్=తగిలిన-ఆసక్తిగలయట్టివనుట, సంసేవలందుఁ=అనుభవములయందును, ఫలితార్థము, ఇటువంటియలంకారములు ధరియించెడువేళ ననుట, తలఁపుమనుచు నుత్కంఠఁ బ్రాపించిరి.

వ. తద్వధూజనకుంభును దత్కాలసముపస్థితం బైనసరసమాగమంబున నత్యంతసంతుష్టుం డగుచు ననంతవిభవసంపదలు వోదల నెరుసుకో లునేయించి తత్ప్రవేశోత్సవంబు నడపునప్పుడు. 64

రెంటికి సరి-సులభము.

సీ. నృపకన్యకలకనిం • దిరనవ భ్రమరకా,
స్యవిలాసలక్ష్మిని • రస్తపూర్ణ
తారకాధిపతుల • కారయఁ దత్పూర్వ,
భవసంచితోరుత • పఃఫలంబు
లేగురుశుభగుణ • భోగాంచితులు వీర,
లీక్షితిఁ దగఁ బతు • లైరటంచు
లోకరక్షణచతు • రాకారభాగ్ధివ్య,
విమలతేజోవిలా • స మిది యనుచు
తే. నర్థి నేతెంచి చూచెఁ బౌ • రాళి యత్యు
దారమణిభూషణోజ్జ్వల • దాశరథుల
మాంగలికవస్త్ర • శ్నభూ • షాంగరాగ
పాండుసూనులఁ గన్నుల • పండువుగను. 65

భా. అలకనిందితనవభ్రమరక "అలకాభ్యాగ్రకుంతలాః" అని అ. ఆస్యవిలాసలక్ష్మిచేత, నిరస్తపూర్ణకస్తూరి పఁబడిన, తారకాధిపునియొక్క, తులనుఁ=సామ్యముగలదానికి, నృపకన్యకుఁ=ద్రౌపదికి, తత్పూర్వ=ఆద్రౌపది పూర్వజన్మమందు,

సంచిత=సంపాదింపఁబడిన, తపస్సుయొక్క ఫలంబులు, ఏగు...తులై రటంచును, చతుర=సమర్థములైన, ఆకారములను, భాక్=పొందిన, దివ్య=ధర్మానిలశక్రాశ్వినులయొక్క, తేజః=అంశలయొక్క మణిభూషణములచేత, ఉజ్జ్వలత్=ప్రకాశింపుచున్న, ఆశ=దిక్కులుగల, రథులన్=రథములుగలవారిని, యాంగలిక=శుభార్థములైన, వస్త్రాదులుగల, పాండుసూనులన్=పాండవులను, కన్నులపండువుగఁ బౌరాళి యేతెంచి చూచెనని యన్వయము. ద్రౌపది పూర్వజన్మమందు శివ్వనిఁగూర్చి తపస్సుచేసి యైదుగురుపతులవేఁడెనని యాదిపర్వములో విస్తారముగాఁ జెప్పియున్నది.

రా. నృపకన్యకలకు, అనిందిత=నిందింపఁబడని, నవ, భ్రమరక=ముంగురులు గల, "తేలలాటే భ్రమరకాః" అని అ. అస్య=ముఖములయొక్క, విలాసలక్ష్మిచేత, నిరస్త=తిరస్కృతులైన, పూర్ణతారకాధిపతిగలవారికి, లోక=భువనములయొక్క, "లోకస్తుభువనేజనే" అని అ. రక్షణార్థమైన, చతుః=నాలుగైన, ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, దాశరథులన్=దశరథపుత్త్రులను, అంగరాగ=మైపూఁతలును, పాండు=ధవళములైన, సూనులన్=పుష్పములును గలవారిని, దాశరథులఁ బౌరాళిచూచెను.

చ. అలఘుతరాజవంశమణులై విలసిల్లెడుసకుమారతల్
నలుగురురూపమై భవకళల్ గడు మీఱుచు సద్గుణాతిశో
త్కలచతురాకృతిన్ మెఱయుతజ్జనతాన్వయభాగ్యలక్ష్మి నా
నలరెడు పెండ్లికూఁతులసదాదర మొప్పఁగ నోలిఁ బెండ్లియై. 66

రా అలఘుతర, అజ=అజునియొక్క, వంశమునకు, మణులై=అలంకారమైన వారై, విలసిల్లెడు, నలుగురు=రామలక్ష్మణభరతశత్రుఘ్నులు, చతుః=నాలైన, ఆకృతిన్=ఆకారములచేత, మెఱయు, తత్=ఆజనకునియొక్క, అన్వయభాగ్యలక్ష్మి నా నలరెడుపెండ్లికూఁతుల=జనకునిభాగ్యలక్ష్మి నాలుగాకారములై యున్నవారి నని యుత్ప్రేక్ష. పెండ్లియై, అతులితానందమునఁ బేర్చిరి యని ముందఱిపద్యములోఁ గ్రియ.

భా. అలఘుకన్=అలఘ్వన్వయమున, రాజవంశ=చంద్రవంశమునకు, "రాజా ప్రభౌనృపేచంద్రే" అని వి. అక్కుమారకులు=పాండవులు, చతురాకృతిన్=మనోహరాకృతిచేత, నలు=నలునియొక్క, గురురూపమై భవకళలను, మీఱుచు, తత్=అద్రుపదియొక్క, జనత, పెండ్లికూఁతు, లసదాదరం మొప్పఁగ, కదము స.

తే. అతులితానందమునఁ బేర్చి రంత విదుర
మంత్రినృపశరాష్ట్రిఁ డమ్మహామహులతంత్రి
విసిమాతమనోపచారుఁ డై తనమపురికిఁ
గొడుకులనభూయుతముగఁ దోడ్కొంచు రాఁగ 67

భా. విదురమంత్రి=వివేకమంత్రిగాఁగల, ధృతరాష్ట్రుఁడు, అంత=పిమ్మట, ఈవృత్తాంతమంతయు, విని, హితమనోవిచారుఁడై, పాండవు లేమైరో యనువిచారమును విడిచి, తనదుపురికి, కౌంతేయులన్=ధర్మరాజాదులను, వధూయుతముగన్=ద్రౌపదితోఁగూడ, తోడ్కొంచురాఁగన్=తోడితెచ్చుటకు, అనుప నని ముందరిపద్యమున కన్వయము.

రా. అంత, విదుర=వివేకులైన, "జ్ఞాతాకువిదురోవిందః" అని అ. మంత్రి=ప్రధానులచేత, ధృత=ధరింపఁబడిన, రాష్ట్రముగలవాఁడు, వినిహితమనోవిచారుఁడై, పుత్త్రుల కనుకూలవివాహములాయెనుగనుక, రాఁగన్=రాఁగా.

సీ. ప్రౌఢిఁ బేర్చినవారి♦భావ మెలర్పంగ,
నను పశాంతాత్మత ♦ నరుగుదెంచి
రాకుమారులవైరి♦లోకాభిగమ్యభు,
జావిజృంభణగుణ♦శ్లాఘనుండు
వీరునర్జునుఁ బర♦శూరులసత్ప్రతా,
పాన్వితభీమబా♦హాసహాయుఁ
డై యోర్చినట్టియా♦హవజయశోభిరా,
ముఁ డని వేడ్కఁ బెం♦పున వెదకుచుఁ
తే. బఱపె మిక్కిలిఁ జూడ్కు లం♦దఱిని గడచి
యవల దాశరథిశ్రేష్ఠుఁ ♦ డైనయతని
పైఁ బురస్స్థితజనకదం♦బకముచిత్త
ములమహాదరసంభ్రమ ♦ మొలయ నపుడు. ౬౮

రా. నవ=నూతనమైన, అరిభావము=శత్రుత్వము, ఎలర్పంగ, అనుపశాంత=శాంతముగాని, ఆత్మతన్=బుద్ధిగలవాఁడౌటచేత, అరుగుదెంచి, రాకుమారులవైరి, శ్లాఘనముగలవాఁడు, అర్జునున్=కార్తవీర్యార్జునుని, పరశు=గండ్రగొడ్డలిచేతను, ఉరు=అధికమైన, లసత్ప్రతాపముతోడ, అన్విత=కూడిన, బాహా=భుజములు, సహాయముగాఁగలవాఁడై, ఓర్చినట్టి=జయించిన, రాముఁడు=పరశురాముఁడు, అనిన్=యుద్ధమందు, పురః=ముందట, స్థితజనకదంబకముయొక్క, చిత్తములకు, మహా, దర=భయమువల్లనైన, సంభ్రమము=దిగడుట, ఒలయన్=వర్తింపఁగా, అతనిపైన్=రామునిపై, చూడ్కులఁ బఱపెను.

భా. ప్రౌఢిఁ బేర్చినవారిని, అనుపన్=అంపినను, అకుమారులరుగుదెంచిరి, ఆ వైరిలోకాభిగమ్య=శత్రుజనమునకుఁ బొందరాని, భుజా=బాహువులయొక్క, "దోఃప్రవిష్టోభుజోబాహుర్భుజాకథ్యతేబుధైః" అని యా. విజృంభణగుణ,

శ్లాఘయా = శ్లాఘనచేత, ఉందుపీరజా = అర్జునుని, భీమ = భీమునియొక్క, బాహాసహాయుండై, పరశూరులను = శత్రువీరులను, ఓర్చినట్టి, ఆహవజ = యుద్ధజన్యమైన, యశః = కీర్తిచేత, అభిరాముండు, అని వెదకుచు, అఃలత్ = చలింపని, ఆశయా = అపేక్షచేత, పుర = పట్టణమందు, స్థితజనకదంబకము, కర్త.

వ. కనుంగొనుజనులు తదనంతరంబ. 69

సీ. ఎంతయు నద్భుతం ♦ బీరామభార్గవ,
రామలసత్ప్రౌఢి ♦ యేమిచెప్ప
బలవదనేకప♦తులనానుగుణ్యంబు,
జగదుపశ్లోకితం♦బుగ భజించెఁ
గంటిరే యనువారు ♦ గడఁక నేతద్వర,
పురుషు లన్యోన్యంబు ♦ నొరసి యెవ్వ
రెట్టు గాఁగలవారొ ♦ యిటమీఁద ననుశంక,
మదిఁ బెట్టువారు న♦క్కొఁదవ లేల
తే. యొదవు మనభాగ్యమహిమ క♦న్యోనిజాత
మహితనయ కృష్ణమృగనేత్ర ♦ మంజుగాత్ర
మైదువతనంబుపొంక మా♦యమ్మ యనుచు
సతికిఁ గేల్మోడ్చువారు నై ♦ సందడిలిరి. 70

భా ఈరామ = ద్రౌపది, భార్గ = భర్గసంబంధమైన, వర = శరములయొక్క, అమల = నిర్మలమైన, సత్ప్రౌఢి = మహాత్మ్యమును, బలవత్ = బలవంతులైన, అనేకపతులా = అయిదుగురుభర్తలను, భజించెను. ఏతత్ = ఈద్రౌపదియొక్క, వర = శ్రేష్ఠులైన, పురుషులు, అన్యోన్యంబునొరసి యెట్టుగాఁగలవారొ, జనులు ద్రౌపదిలోననేమిమాట, మనభాగ్యమహిమకు నక్కొఁదవలేలయొదవు, మహితమైన, నయ = నీతిగలదానా, కృష్ణ = ద్రౌపదీ, అనుచు సందడిలిరి.

రా. ఈరామభార్గవరాముల, లసత్ప్రౌఢి, అనేకప = గజములయొక్క, "ద్విరదోనేకపోద్విపః" అని అ. తులా = సామ్యముచేత, ఏతత్ = ఈ, వరపురుషులు, మహితనయ, కృష్ణమృగనేత్ర, కడమ సులభము.

వ. మఱియును. 71

చ. చనియెఁ బ్రశాంతమై యనల♦సత్వరహేతివిహారవృత్తిచే
తన యని వింటి మిట్టియుతి♦నర్మ యమోఘయు రాజమానశా

సనుఁ గొనివచ్చెఁ దానవరజస్స్ఫురణాఢ్యునిఁ జేసి క్రమ్మఱన్
మనపృథగూఢభాగ్యమహిమస్థితి యిట్టిది వో విచిత్రముల్. 72

రా. అనలస=అమందమైన, త్వర=వేగముగల, హేతి=ఖడ్గముయొక్క, "రవేర్చిశ్చ శస్త్రంచ వహ్నిజ్వాలాచ హేతయః" అని అ. విహారమందు, వృత్తి=వర్తనగల, చేతన=బుద్ధి, "ప్రతిపద్జ్ఞప్తిచేతనా" అని అ. ప్రశాంతమైచనియె నని వింటిమి, ఇట్టియతిధర్ముఁ=మునిధర్మముగలవాని, యమోదయుఁ = యమముయొక్క యుదయము గలవాని, "శరీరసాధనాపేక్షం నిత్యం యత్కర్మ తద్యమః" అని అ. రాజమానశాసనుఁ=క్షత్రియగర్వాపహారి యైనపరశురాముని, మన=మనయొక్క, పృథక్=వేఱువిధముగా, ఊఢ=వహింపఁబడిన, భాగ్యమహిమస్థితి=కర్త, క్రమ్మఱ, నవ=నూతనమైన, రజోగుణముయొక్క, స్ఫురణాఢ్యునిఁ జేసికొనివచ్చెను, అని యనేకు లనేకవాక్యములు వలుకనని ముందటిపద్యమున కన్వయము.

భా. గూఢమైన భాగ్యమహిమస్థితిగలది, మనపృథ = కుంతి, అనల=అగ్ని యొక్క, సత్వర=తీవ్రమైన, హేతి = జ్వాలలయొక్క, విహార, వృత్తి చేతన=వర్తన చేతనే, ప్రశాంతమై చనియెనని వింటిమి, అతిధర్ముని, యమోదయుఁ = ధర్మజుని, రాజమాన=ప్రకాశించుచున్న, అవరజ=తమ్ములయొక్క, "యవీయోవరజానుజాః" అని అ. స్ఫురణాఢ్యునిఁ జేసి క్రమ్మఱఁ దాను గొనివచ్చెను.

తే. అని యనేకు లనేకవాక్యములు వలుక
నట్లు చనుదెంచినట్టిభీమాగ్రజన్ము
నిజపురస్థాయిగాఁ గాంచి నిఖిలలోకు
లును సముద్వేగవినతులై వినుతిసేయ. 73

భా. సముద్వేగ=సంతోషాతిశయముతోఁ గూడునట్లుగా.

రా. భీమ=భయంకరుఁడైన, అగ్రజన్ముఁ = బ్రాహ్మణునిఁ బరశురాముని, "ద్విజాత్యగ్రజన్మభూదేవబాడబాః" అని అ నిజపురః=తనముందట.

ఉ. పేర్మినివిగ్రహించినను భీమధనంజయలీలఁ బేర్చుత
ద్ధర్మజతేజ మాత్మజుఁ బ్రతాపసమృద్ధి నడంచు నంచు నం
తర్మనుఁడై మహీధవుఁడు తత్స్వకరాజ్యసమర్పణంబుఁ దా
నిర్మలవృత్తిఁ జేయుటయ నీతిగ నెంచెఁ గడున్ మనంబునన్. 74

రా. ధనంజయ=అగ్నియొక్క, "వీతిహోత్రో ధనంజయః" అని అ. లీలఁ బేర్చు, తద్ధర్మజతేజము=ఆపరశురాముని వింటివలనఁ బుట్టినశౌర్యము, అంతర్మనుఁడై=ఖిన్నమానసుఁడై, "దుర్మనా విమనా అంతర్మనాః" అని అ. మహీధవుఁడు=దశ

రఘుఁడు, తత్=ఆరఘురామునియొక్క, సమర=యోగ్యమగుడి, రాజ్యముయొక్క సమర్పణంబుఁ జేయుట, యనీతిగ నెంచెను.

భా. భీమ=భీమునియొక్కయు, ధనంజయ=అర్జునునియొక్కయు, ఆత్మజా=దుర్యోధనునియొక్క, మహీధవుఁడు=ధృతరాష్ట్రుఁడు, తత్=అధర్మజానకు, సమ, రాజ్యసమర్పణంబుఁ జేయుటను, నీతిగ నెంచెను.

సీ. అట్లాత్మ నెంచిన • యర్ధరాజ్యమహిమ,
తేజప్రదీప్తుఁ డా • రాజు ప్రియము
తో సమర్చి యనుప • మానసపర్యాప్తి,
నెరపుచు నాదరో • న్మేష మొప్ప
సప్రణతిగ నమ్మ • హీప్రభువానతి,
గైకొని నిలక శ్రీ • ప్రస్థంబ యరిగి
ప్రథితమహాచలేం • ద్రప్రస్థపుటభేద,
నప్రభువైశిఖా • గ్రప్రతాప
తే. కలితుఁ డురుదండనీతిభా • ర్గవుఁడు నిజభు
జైకవశసర్వధరణిపా • ర్థాగ్ర్యుఁ డగుచు
నవరజక్షితిబంధురా • జ్యవిరళరతిఁ
బొదలి యభిరామవర్తనం • బునఁ జెలంగె. 75

భా. అర్ధరాజ్యమహిమను, అమర్చి=ఇచ్చియనుట, అనుపఁగా, మానసపర్యాప్తిన్ = మనఃపూర్తిని-సంతోషమనుట, సప్రణతిగన్ = నమస్కారసహితముగా, అమ్మహీప్రభుని=అధృతరాష్ట్రునియొక్క, ఆనతి = వాక్యమును, గైకొని, ప్రథిత=ప్రసిద్ధమైన, మహ=ఉత్సవములచేత, "మహఉద్ధవఉత్సవః" అని అ. అచల=స్థిరమైన, ఇంద్రప్రస్థమనెడి, పుటభేదన=పట్టణమునకు, "పట్టణంపుటభేదనమ్" అని అ. ప్రభువై, శిఖా = జ్వాలభంగి, "అర్చిర్హేతిశ్శిఖాస్త్రియా" మ్మని అ. ఉగ్రమైన ప్రతాపముతోడ, కలితుఁడు = కూడినవాఁడు, ఉరుదండనీతియందు, భార్గవుఁడు=శుక్రునిఁబోలినవాఁడు, ధరణి=భూమిగలవాఁడు, పార్థాగ్ర్యుఁడు=పృథాపుత్రశ్రేష్ఠుఁడు, అవరజస్థితిన్ = తమ్ములకూటమిచేతను, బంధురాజి = ఆత్మజనసమూహము యొక్క, అవిరళరతిన్ = అధికానురాగముచేతను, చెలంగెను.

రా. అట్లాత్మ నెంచి,నయ=నీతిచేత,ఋద్ధ=వృద్ధిఁబొందింపఁబడిన,"ఋద్ధగుణః" అని సూ. రాజ్యమహిమచేతను, తేజః=ప్రతాపముచేతను, ప్రదీప్తుఁడు, ఆరాజా=దశరథుఁడు, అనుపమాన = అసమానమైన, సపర్యాప్తిన్=పూజావిధిని, "సపర్యార్చార్హణాస్సమాః" అని అ. నెరపుచు, సప్రణతిగన్=ప్రణతిసహితుఁడౌచు నుండఁగా-

ప్రణమిల్లుచుండఁగా ననుట, అమ్మహీ ప్రభునియొక్క, అనతి=అనమస్కారమును, కైకొని, నిలక = నిలువక, సేవాగుణమును జేకొనకయనుట, మహాచలేంద్ర = క్రౌంచ పర్వతముయొక్క, ప్రస్థ=చరిపట్టు యొక్క, "ప్రస్థోఽస్త్రీసానుమానయోః" అని అ. పుట=బంధనముయొక్క, భేదనమందు, ప్రభు=సమర్థమైన, వైశిఖ=విశిఖసంబంధమైన, ఉగ్రప్రతాపముతోడ, కలితుఁడు, ఉరుదండరుచి, భార్గవుఁడు, నిజభుజైకవశము లైన, ధరణిప=భూపతులయొక్క, అర్థార్థ్యుఁడు, అర్థప్రాణములుగలవాఁడు, నవ మైన, రజః=రజోగుణముయొక్క, స్థితిచేతను, బంధుర=సమర్థమైన, ఆజి = యుద్ధ మందుఁగల, అవిరళరతిచేతను, పొదలి, అభిరామ=రామునికెదురైన, వర్తనంబునఁ జెలంగెను.

వ. ఇట్లు ప్రవర్తిల్లుచుండ. 76

క. సత్యైక్యముకతమున వీ
రత్యంతము నిర్విభేదు • లయ్యు నతనుమా
యాత్యాజితమైత్రీసా
తత్యాతిఁ దమలోనఁ బోరెఁ దరొ యనుశంకన్. 77

రా. సత్య=యథార్థమైన, ఐక్యముకతమునక = ఇద్దఱు నావిష్ణువునవతారము లైన నిమిత్తమున, వీరు=రామభార్గవరాములు, నిర్విభేదులయ్యును, అతనుమాయా= అధికమైన మాయచేత, త్యాజిత=విడిపింపఁబడిన, మైత్రియొక్క, సాతత్యాతిక= ఎడతెగమిగలవా రాటచేత, పోరెదరొ యనుశంకను, కయ్యంబులవేడుకకాఁడు వచ్చెనని ముందటిపద్యములోఁ గ్రియ.

భా. సతీ=భార్యయొక్క, ఐక్యముకతమున, వీరు = పాండవులు, నిర్విభేదు లయ్యుక=బేధములేనివారయ్యును, అతనుమాయా=మన్మథమాయచేత.

క. కయ్యరిపులవేడుకకాఁ, డయ్యున్నతకలహకేళి•కాకాంక్షుఁడై
నెయ్యమున వచ్చె నారదుఁ, డయ్యెడ దివినుండి వారి•నభిదర్శింపన్. 78

భా. కయ్యంబులవేడుకకాఁడయ్యుక = యుద్ధాపేక్షగలవాఁడై యుండియు, నత=అగఁగినట్టి, కలహకేళికా=కలహక్రీడయందుల, అకాంక్షగలవాఁడై, పాండ వులమీఁదిదయచేఁ గలహకాంక్ష విడిచి యనుట, దివినుండి=స్వర్గముననుండి, వారిక =పాండవులను, అభిదర్శింపక= చూచునిమిత్తమై, నారదుఁడు వచ్చెను

రా. కయ్యంబులవేడుకకాఁడు, అయ్యున్నతకలహకేళికి, అకాంక్షుఁడై, వారిక=రామభార్గవులను, చూచెడికొఱకు.

వ. అప్పుడు.

ఉత్సా. ఆనరాధిపతికుమారు లగ్రయాయి దమ్ములుం
దాను బరశుభాసమానధాముఁ డైనమునికిఁ బెం
పూన నర్ఘ్యముఖ్యవిధు లనూనముగ నొనర్ప న
వ్వానివరుఁడు నవగణితత త్సముపచారుఁ డై. 79

రా. ఆనరాధిపతికుమారకాగ్రయాయి = దశరథునికి జ్యేష్ఠపుత్త్రుఁ డైనరాముఁడు, పరశు = గండ్రగొడ్డలిచేత, భాసమాన = ఒప్పుచున్న, ధాముఁడైన = ప్రతాపము గలవాఁడైన, మునికిన్ = పరశురామునికనుట, అవ్వానివరుఁడున్, అవగణిత = ఎంచఁబడని, తత్ = ఆ రామునిచేతనగు, ఉపచారములు గలవాఁడై.

భా. ఆనరాధిపతికుమారకాగ్రయాయి = ఆ రాజకుమారశ్రేష్ఠుఁ డైనధర్మరాజు, పరశుభాసమానధాముఁడైన = పరులకు శుభకరమై యసమాన మైన తేజస్సు గలవాఁడైన, మునికిన్ = నారదునికి, అవ్వానివరుఁడు, నవ = క్రొత్తవునట్టుగా, గణిత = ఆదరింపఁబడిన, తత్ = ఆ పాండవులయొక్క, కడను సరి

వ. పదంపడి నిజభూరిచలనదూరనిరస్తసమస్తజగుం డగు నతని నుపలక్షించి తదనుజసమక్షంబున. 80

క. అకళంకిత నిట్టనుఁ గొం
చక యేమీమనమునసమరసముదారక్రీ
డకు నొండొరుమాఱొడ్డుట దొ
రకు నని వచ్చితి నెఱుంగరావా కినుకల్. 81

రా. ఇట్లనున్ = పరశురాముఁడు రామునితో ననెడుమాట, ఏమీ, మనము = ఇద్దఱమును, సమర = యుద్ధమనెడి, క్రీడకు మాఱొడ్డుట దొరకునని కొంచక వచ్చితిని, కినుకలు = కలహోద్యోగములు, ఎఱుంగరావా = తెలియఁబడవా, భర్త్సనావాక్యము.

భా. ఇట్లనున్ = నారదుఁడనెడుమాట, ఏమి, మీమనము = అన్నదమ్ములైన మీమనస్సు, దారక్రీడకున్ = ద్రౌపదీసంభోగమునకు, సమరసము = సమానరాగమైనది, "శృంగారాదౌరసేవీర్యే గుణేరాగేద్రవే రసః" అని వి. అగుఁగనుక, ఒండొరు మాఱొడ్డుట = మీరొకరొకరితోఁ గలహించుట, దొరకున్ = సంభవించును, అని, వచ్చితిన్ = ప్రతీకారము సేయవచ్చితి ననుట, ఎఱుంగరావు, ఆకినుకలు = అలాగు స్త్రీమూలమైన కోపములు, చెప్పినట్లు రావనుట.

క. చేతశ్చిత్రము గాదె స, మాతతగుణసార్థసిద్ధిమద్రాజమహా
ఖ్యాతిపతివ్రత యిట్లని, ఘాతముగ ననేకభర్తృకత నడపు టిలన్.

భా. సమాతత=విస్తృతమైన, గుణసార్థ=గుణసమూహముయొక్క, "సంఘసార్థా" అని అ. సిద్ధిమత్=సిద్ధిగల, రామ=రమణి ద్రౌపది, మహాఖ్యాతి=అధికఖ్యాతి గలది, పతివ్రత, ఇట్లువిఖ్యాతముగ, అనేకభర్తృకత=పెక్కండ్రు భర్తలు గలదౌటను, నడపుట, చేతశ్చిత్రముగాదె.

రా. సమాతతగుణములచేత, సార్థసిద్ధ=అర్థసిద్ధిసహితమైనది, మత్=నాయొక్క, రామ=రాముఁడనెడి, మహాత్=అధికమైన, ఆఖ్యా=నామధేయమనెడి, అతిపతివ్రత, అనేకభర్తృకతన్=అనేకభర్తలు గలదౌటను, నడపుట=అసాధారణముగా నాయందుండెడి రామాఖ్య మతిరయుకరియుంచుండుట, చిత్రముగాదె.

ఆ. ఇదియ నాకు మీకు ♦ నితరేతర ద్వేష
హేతు వనుచుఁ దోఁచె ♦ నేకతన్వి
భూతినెరపు నేను ♦ బుంవ్యక్తులకు నాలి
తనముతో సమాఖ్య ♦ మనుచుబెట్టు. 83

రా. ఇదియ=ఈరామశబ్దమే, నాకు మీకును ద్వేషహేతువనుచుఁ దోఁచెను, ఏకతన్=ముఖ్యత్వమున, విభూతి=ఐశ్వర్యమును, నెరపు నేను, పుంవ్యక్తులకున్=పురుషులకు, నాలితనములోన్ = కొంచెపుతనముతో, సమాఖ్య = సమమైనయాఖ్యను, మనుచుబెట్టు, అఁడువారికి రామాఖ్యగాక నామందటఁ బురుషులకునా యనుట.

భా. ఇదియ=ఏకపత్నీభోగము, మీ కన్యోన్యవైరమూలమనుచు నాకుఁదోఁచుచున్నది, ఏకతన్వి=ఏకయైనకాంత, భూతినెరపునేను బుంవ్యక్తులకున్=ఐశ్వర్యమును నెరపెడియయిదుగురు పురుషులకును, ఆలితనములోన్=భార్యయయి, సమాఖ్యమనుచుబెట్టు=కీర్తిచెడకుండ నిర్వహించుచేలాగు.

చ. భవదుపయామకాలమునఁ ♦ బర్వినసుద్దులు విన్నవాఁడ నా
భవుపరధర్మ మట్టగుట ♦ భావములో నిడి మాకు శంకరై
య్యవి యని యుబ్బు టొప్ప దివి ♦ యావరశక్తికి లోనుగా వశ
క్యవిజయముల్ మదీరితసు ♦ హారమణ్యనుద్ధయుద్ధముల్. 84

భా. భవత్=మీయొక్క, ఉపయామకాలమునన్ = వివాహసమయమందు, పర్వినసుద్దులు = వ్యాసులుచెప్పిన పంచేంద్రోపాఖ్యానము మొదలయినవార్తలను, విన్నవాఁడను, అభవు=ఈశ్వరునియొక్క, పరధర్మము=పరమురీతి, అట్టగుట=అయిదుగురు పతులనిచ్చుటను, ఇవి=స్త్రీమూలములైన వైరములు, అపరశక్తికిన్ = ఈశ్వరపరమాహాత్మ్యమునకు, లోనుగావు, జగడాల ఘట్టకుండ పరము లేదనుట, అటుగనుక నే, అశక్యవిజయముల్ = జయింపరానివి, మత్=నాచేత, ఈరిత = పలుకఁబడిన-సుందోపసుందోపాఖ్యానమనుట, మహా=అధికమగు రాగేచ్ఛగల, రమణీ=స్త్రీలచేత,

అవరుద్ధ=నిలుపఁబడిన - కల్పింపఁబడినవనుట, రాముఁడు అశక్యవిజయుఁడని యన్వయము.

రా. సాధువు=సాధుగుణుఁడైన యార్యసుతయుక్తుఁడు, వరకార్ముకము = దొడ్డవిల్లు, అట్టగుటన్=విలువఁబడుటను, అంగశక్తిక్ = అవిల్లుఁ దీసిన సత్త్వమునను, మత్=నాచేత, ఈరిత=ప్రయోగింపఁబడిన, మహాశరమణి=మహాస్త్రశ్రేష్ఠములచేత, అవరుద్ధ=నిలుపఁబడ్డ - చేయఁబడ్డ వనుట.

క. నిను మంతపనులరాకకు
మునుపుగఁ దచ్చాంతిమార్గముం దెలిపెద నొం
డొనరింపుము సమయము ధరఁ
గొనసాఁగి తనర్చెద మనుకోర్కి గలిగినన్. 85

రా. సమయము=నొవ్వము, ధరన్ = భూమియందు, కొనసాఁగితనర్చెదము=ఉత్తరోత్తరముగా నుండెదము, అనుకోర్కి=గలిగినను, ఒండు=ఒకటిని, ఒనరింపుమని క్రిందటికన్వయము.

భా. ఒండు=ఒకటైన, సమయము=సంకేతమును, ఒనరింపుము.

చ. సమరసరూఢిమచ్చరితసాధ్వసమాకృతిఁ బర్వరాజస
త్వసమదనిరాసివక్త్ర మగుచందనధర్మము పూని కొల్వ నే
యు మనుము నీకుఁ దమ్ములకు నొక్కఁడు నియుక్తుఁడయింట నేఁడు పూ
ర్ణముగ వసించి సొంపు లమరన్ సమయం బిటు సేయు టొప్పగున్.

భా. సమరసన్=సమానరాగము గలదాని, రూఢిమచ్చరితను = ప్రసిద్ధిగల చరిత్రముగలదాని, సాధ్వ=సుందరములై, అసమ = సరిలేని, ఆకృతిగలదాని, పర్వరాజ=పున్నమచంద్రునియొక్క, సత్వమద=చారుత్వగర్వమును, నిరాసివక్త్రిన్ = తిరస్కరించు ముఖముగలదాని, మగువన్=ద్రౌపదిని, తనధర్మము పూని=పతివ్రతా ధర్మముఁ బూని, ఒక్క నియుక్తనియింటను, ఏఁడు=సంవత్సరము, పూర్ణముగ నమరఁ గొల్వనేయుమనుము.

రా. సమర=యుద్ధమందు, సరూఢి=ప్రసిద్ధితోఁ గూడిన, మత్=నాయొక్క, చరిత=చరిత్రముగలదైన, సాధ్వసము=భయము, ఆకృతిగార్వన్=ఆకారముననె గాన రాఁగా, రాజసత్వ = రజోగుణముచేతనైన, మద = మదముచే, నిరాసి = విడిచిన, వక్త్రిమగు=ముఖముగల - అరఁగెమగలదైనదనుట, పంధనధర్మముఁ బూని కొల్వ నేయుము, మనుము=బ్రతుకుము, నీకుఁ దమ్ములకు నొక్కనియొక్క యింట, నేఁడు=ఈప్రొద్దు, కేఁడనియర్థ మింగవన్నందుకు, ఉ. 'వాఁడిగ యూరక అలుగువాఁ డప రాంబుధిఁ గ్రుంకె నేఁడు, నేఁడే యిటువచ్చె' నని వసుచరిత్ర ప్రయోగము. సాం

ఫులు=విలాసములు, అమరన్=అమరుటకు, సమయంబు = వేళ, ఇటుసేయుటొప్పు
గున్=వందనముసేయునది మేలు.

వ. మఱియు నొక్కనియమం బెఱింగించెద. 87

క. విను రాము రెయురునిశాంతం
బున సేవరయొనర్చుకాలమున నెవ్వఁడు దాఁ
జను దండకార్యగతి నా
యన వర్షాచరితతీర్థయాత్రుఁడుగఁ దగున్. 88

రా. రామ=సంబుద్ధి, శాంతంబునన్ = శాంతిచేత, "శ ద్రతి శ్రు" అని అ. సేవరయొనర్చుకాలమున, ఒరుని, దండకార్యగతిన్ = దండోపాయమున, ఎవ్వఁడు, చనున్=ప్రవర్తించును, ఆయన, వర్ష=వర్షాకాలమందు, ఆచరిత = చేయఁబడిన, తీర్థయాత్రగలవాఁడు గాఁదగును. "వర్షాకాలప్రయాణ" మ్మని యతిశ్లేషము గనుక.

భా. రామ=ద్రౌపది, ఒరు=ఒకరియొక్క, నిశాంతంబునన్ = గృహమందు, "నిశాంతవస్త్యసదన" మని అ. దండకున్=సమీపమునకు, ఎవ్వఁడు దాఁజనును, ఆయన, అర్యగతిన్=స్వర్గమున, వర్ష=సంవత్సరమెల్ల.

క. అనిశమదమహిమవర్తనుఁ
డనిపించుకొని చనియెను సహస్రకరుఁడు నా
యనలసమానౌజస్వ్యా
ప్తిని జిత్రపతంగలీలఁ జెందెఁ జనునెడన్. 89

భా. అని=పూర్వోక్తప్రకారముగఁ జెప్పి, శమ = అంతరింద్రియనిగ్రహము చేతను, దమ=బహిరింద్రియనిగ్రహము చేతను, హిమ=చల్లనైన, "తుషారస్తుహినశ్శీతోహిమః" అని అ. వర్తనముగలనారదుఁడు, అనిపించుకొని=అంపించుకొని, చనియెను, చనునెడన్=నారదుఁడాకాశగమనమునఁ బోవునప్పుడు, సహస్రకరుఁడును=వేయికిరణములుగలసూర్యుఁడును, ఆయనయొక్క, అసమాన=ఒప్పులేని, ఓజస్స్వ్యాప్తిని=తేజస్వ్యాప్తిచేత, చిత్రపతంగ=చిత్రపువ్వుసూర్యునియొక్క, "పతంగః పక్షిసూర్యయోః" అని అ. లీలఁ జెందెను.

రా. అనిశ=ఎల్లప్పుడును, మదమహిమ=గర్వాతిశయముచేత నగు, వర్తనగలవాఁడు, అనిపించుకొని=ఖ్యాతిగని ఎంచఁబడినవాఁడై యుండుట, సహస్రకరుఁడు=కార్తవీర్యుఁడు, చనియెను=నొప్పెను, నా=నాయొక్క, అనల=అగ్నికి, సమానమైన, ఓజః=తేజస్సుయొక్క, వ్యాప్తిచేత, చనునెడన్=నొప్పునప్పుడు, చిత్ర=ఆశ్చర్యకరమైన, పతంగ=మిడుతయొక్క, "సమాపతంగశలభౌ" అని అ. లీలన్ = సామ్య

మును, చెందెను, ప్రియము చెప్పనందువలన నాక్షత్రాపాగ్నియందుఁ గార్తవీర్యుఁడు మిడుతవలెనేపడ్డది వినియుండవా యనుట.

ఉత్సాహ. అంతరహితసమయవృత్తి ♦ నర్జునుండు ధర్మరా
జాంతికమున కరిగె దృఢని ♦ జాయుధగ్రహేచ్ఛన
త్యంతము గురుధేనుదస్యు ♦ తాపితాతిమన్యుమ
త్స్వాంతబాడబప్రశాంతి ♦ సలుపనేరకొండుమైన. 90.

రా. ఇంక రెండుపద్యములఁ గార్తవీర్యార్జునుని భంగములె యుత్ప్రేక్షించు చున్నాఁడు. అంతరహిత = అంతశ్శత్రువులయొక్క, సమయవృత్తిన్ = సమష్టి వ్యాపారముచేత, అర్జునుండు = కార్తవీర్యార్జునుఁడు, దృఢమైన, నిజాయుధగ్రహేచ్ఛన్ = తనయాయుధగ్రహణమును మానకయనుట, గురు = తమతండ్రి జమదగ్నియొక్క, ధేనువుయొక్క, దస్యుతా = చౌర్యముచేత, అపిత = పొందఁబడిన, అతిమన్యు = మిక్కిలికోపముగల, మత్ = నాయొక్క, స్వాంతమనెడి బడబాగ్నికిఁ బ్రశాంతిని, ఒండుమైన్ = ఉపాయాంతరమున, చలుపనేరక, ధర్మరాజ = యముని యొక్క, అంతికమునకు నరిగెను; మా కాగ్రహమును బుట్టించి మఱి భూలోకమున నిలువఁగూడదుగనుక ననుట.

భా. అంతన్ = అంతట, రహిత = విడువఁబడిన, సమయ = సంకేతముగల, "సమయాశ్శపథాచారకాలసిద్ధాంతసంవిదః" అని అ. వృత్తిన్ = వర్తనచేత, అర్జునుండు, గురు = పూజ్యములైన, ధేను = పాఁడియావులయొక్క, "ధేనుస్స్యాన్నవసూతికా" అని అ. దస్యు = దొంగలచేత, "దస్యుతస్కరమోషకాః" అని అ. తాపిత = తపింపఁ జేయఁబడ్డట్టియు, అతిమన్యుమత్ = మిక్కిలిశోకవంతమైన, స్వాంతముగల, బాడబ = బ్రాహ్మణునకు, "ద్విజాత్యగ్రజన్మభూదేవబాడబాః" అని అ. ప్రశాంతిన్ = చిత్తశాంతిని, కడమ సులభము.

క. ఉదుటున నట్లగ్గిరిదియుతం
డది ప్రాయశ్చిత్తతీర్థ ♦ యాత్రాలీలన్
వదలక పూతము సేయన్
సదమలగతి పూనె వృథయె ♦ సత్సంగరముల్. 91

భా. అతండు = అర్జునుఁడు, అది = పడకింటిలోని ధర్మరాజాస్థానికిఁబోయిన ప్రతిజ్ఞాభంగదోషమును, తే. 'ప్రాణిపదములు వెలిగాఁగఁ బ్రథమువెల, నరయ నొక్కొక్కచో ద్వితీయార్థ మిచ్చు' పూతము సేయన్ = పరిశుద్ధము చేయ, గతి = గమనమును, పూనెను, సత్సంగరముల్ = సత్పురుషుల ప్రతిజ్ఞలు, "ప్రతిజ్ఞాజిసంవిదాపత్సు సంగరః" అని అ. వృథయే = వ్యర్థముగాదు, అని యర్థాంతరన్యాసాలంకారము.

రా. అతండు=కార్తవీర్యుఁడు, అది=ధేనుచౌర్యదోషమును, పూతముసేయ, ప్రాయశ్చిత్త=పాపపరిహారకర్తయునకు, తీర్థ=రేవైన-ప్రవేశాస్పద మైనదనుట. "యోనా జలావతారేచ మంత్రాద్యష్టాదశస్వపి, పుణ్యక్షేత్రే తథాపాత్రే తీర్థం స్యాచ్చ" అని హాలాయు. యాత్రా=యుద్ధయాత్రయొక్క, లీలచేత, సద్గతిని=సద్గతిని, పూనెను, సత్సంగరముల్=లెస్సయుద్ధములు, వృథయె, ఎంతపాపాత్ముఁడేనియు యుద్ధమందుఁబడినను సద్గతిని బొందునుగనుక, ఇందుకుస్మృతి. "ద్వావిమౌపురుషౌలోకే సూర్యమండలభేదినౌ, పరివ్రాడ్యోగయుక్తశ్చ రణేచాభిముఖోహతః" ఇటనఁగాఁ బ్రియముఁజెప్పవలె లేదా లెస్సగాఁ బోట్లాడవలె ననుట.

వ. అందు.

తే. అతనురణరసభోగిక♦న్యార్థపరతఁ
దా నిలావంతుఁ డనుమహా♦ద్రవిణసిద్ధిని
సుతులసద్వృత్తిఁ బడసెద♦మితయశస్స్వ
లీల సుఖయింతు ననుచింత ♦ లే దెవుడును. 92

రా. అతనురణరసభోగికిన్=అనల్పమైనయుద్ధము చవిచూచినవానికి, అన్యమైన, అర్థ=ప్రయోజనమును మీఁదిదైన, పరతన్=తాత్పర్యముచేత, తాను, ఇలావంతుఁడను=భూమిగలవాఁడను, "గౌరిలాకుంభినీ క్షమా" అని అ. ద్రవిణసిద్ధిని=ధనవంతుఁడను, "ద్రవిణంతుధనంబలం" అని అ. సుతులను సద్వృత్తిఁబడసెదను, మితమైన, యశః=కీర్తిగల, స్వలీలన్=తనవిలాసముచేత, సుఖయింతు ననుచింతలేదు, యుద్ధప్రియునకు జయతృప్తి లేదనుట.

భా. అతను=మన్మథునియొక్క, రణ=యుద్ధమందు, రస=వేడుకగల, భోగికన్యా=నాగకన్యయైన ఉలూచియొక్క, అర్థపరతన్=ప్రయోజనపరతచేత తాను, ఇలావంతుఁడను, ద్రవిణసిద్ధిని=బలాఢ్యుని, లసద్వృత్తినిసుతుఁబడసెను, అమిత=అనంతమైన, యశః=కీర్తిగల, స్వలీలన్=తనక్రీడచేత, సుఖయింతు ననుచింతలేదు, కీర్తి విడిచి తీర్థయాత్రకునడుమ స్త్రీభోగమును గోరఁడని భావము.

సీ. తీర్థయాత్రానమా♦ప్తిఁ గరంబు దనరి రా,
జోపభోగ్యం బైన♦యుద్ధవసుధ
నతిసరస మగుచో♦త్రాంగదానామల,
తాంగీకృతసురతా♦వాప్తిఁ జేసి
భాసురనందన♦ప్రసవభూషితవర,
వర్ణినీగురుచిత్ర♦వాహనుండు

తదదూరదేశసిద్ధసరసీపుణ్యతీ,
　　ర్థోపసేవల మహాశాపకలుష
తే. నైకనిర్జరస్త్రీకృతమకరీకలాప
మహావపుర్లోపకృజ్జలవిహారకుండును దివ్య
ధామకలితుండు నై శూరతరుఁ డగునరుఁ
డొప్పెసగురుచిరయశోమహోదయుతను. 93

భా. తీర్థయాత్రాసమాప్తికి = వత్సరపరిపూర్తిచేత, ఉద్ధవసుధక = ఉత్సవాన్వితముచె, చిత్రాంగద యనెడిన మముగల, లతాంగీ = స్త్రీ యందు, కృతమైన, సురతి = సంభోగముయొక్క, అవాప్తిచేత, నందన = పుత్త్రుఁడైన బభ్రువాహనునియొక్క, ప్రసూన = పుట్టుకచేత, భూషిత = అలంకరింపఁబడిన, వర్ణిగురు = చిత్రాంగదా జనకుఁడైన, చిత్రవాహనుఁ డనెడిరాజుగలవాఁడు, చిత్రాంగదకుఁ బుట్టినవానిఁ జిత్రవాహనునికి వస్తునం డిచ్చెద నన్నాఁడని యాదిపర్వమందుఁ జెప్పియున్నదిగనుక, తత్ = ఆచిత్రవాహనునిపట్టణమునకు, అదూర దేశ = సమీప దేశమందు, సిద్ధమైన = కలిగిన, సరసియొక్క, పుణ్య = మనోహరమైన, తీర్థ = రేవులు, ఉపసేవలన్ = స్నానములచేత, మహాశాపకలుషలైన, నైకనిర్జర = అనేక దేవతాస్త్రీలచేత, ధృత = ధరింపఁబడిన, మకరీకలాప మహాదేహములయొక్క, లోపకృత్ = నాశమును జేసినట్టి, జలవిహారములుగలవాఁడు, వారిమకరీరూపశాపమోక్షమును జేసినాఁడట, దివ్య = మనోహరమైన, ధామ = తేజస్సుతోడ, కలితుండు = కూడినవాఁడు, నరుఁడు = అర్జునుఁడు, సగురుచిరయశోమహోదయుతన్ = ఘనమైన చిరకీర్త్యతిశయముతోడఁ గూడినవాఁడౌటచేత, ఒప్పెను.

రా. తీర్థయాత్రకు, సమ = సమానమైన, ఆప్తిక = వ్యాప్తిచేత, ఉద్ధవసుధక = ... యందు, అతిసరసముగ = మిక్కిలి ప్రియమైన, చిత్ర = ఆశ్చర్యమైన, అంగిదాన = శరీరఖండనములు గలవైన, “దో అవఖండనే” అను ధాతువున నిష్పన్నశబ్దము. అవదాతా = నిర్మలమైన భక్ష్యముచేత, అంగీకృతమైన, సురతా = దేవతలయొక్క, అవాప్తికిని = ప్రాప్తిచేత, శూరతరుఁడైన, నరుఁడు = పురుషుఁడు, నందన = నందన వనము యొక్క, ప్రసూన = పుష్పములచేత, భూషితములుగా, వరవర్ణి = ఉత్తమస్త్రీలచేత, గురు = ..., చిత్రవాహనుండు = చిత్రరువ్వుతోఁ గూడిన విమానములుగలవాఁడు, తత్ = ఆ ... ములకు, అదూరదేశ = సమీపదేశమందున్న, సిద్ధసరసీ = ఆకాశగంగయొక్క, మహాశే = అధికారముగలవారైన, అపకలుష, మకరీకలాప = మకరపత్రాలం కారములుగలవైన, “కలాపో భూషణే బర్హే తూణీరే సంహతావపి” అని అ. రూప =

సౌందర్యముయొక్క, "రూపంస్వరూపే సౌందర్యే" అని. అ. ... ధాములయందు. ఓప్పెసగుచు = క్రియ. కవము సులక్షము.

తే. అంత శౌర్యాశ్రయుం బైన యట్టి మేటి
వీడు నాకాహవస్పృహా స్వీతధామ
కాంతిఁ జూచి పోయెద నని కదలి వచ్చి
నాఁడ నెఱి సూపుమదనుగుణక్రమమున. 14

రా. అంతయైన, శౌర్యాశ్రయంబైనయట్టిమేటివి, ఈడు నాకు — నాకు సరియైనవాఁడవు, ఆహవస్పృహా = యుద్ధవాంఛతోడ, అన్వీత = కూడిన, శౌర్యముతోఁ గూడినదనుట, ధామ = ప్రతాపముయొక్క, కాంతిఁ = స్ఫురణను, ... వాఁడవని క్రిందటి కన్వయము, కాంతిపదము. కము కాంతో - ... ణమున నిచ్ఛాపరమైన నవును. యుద్ధవాంఛను బ్రతాపవాంఛను ... టుగనుక నే వచ్చినాఁడను, మత్ = నాకు, అనుగుణక్రమమున, నెఱిచూపు = ... రింపుము.

భా. అంతట, శౌరి = కృష్ణునికి, ఆశ్రయంబైనయట్టి మేటికి ... , నాక = స్వర్గముతోడనగు, ఆహవ = యుద్ధముయొక్క, స్పృహా = ... ముతోడ ననుట, అన్విత = కూడిన, ధామ = గృహములయొక్క, కా... చిపోయెదనని వచ్చి, నాఁడ = నాఁడే, మదనునియొక్క, గుణక్రమ... సారమున, చేరి యని ముందటిపద్యమున కన్వయము.

క. తెరలక మనము సుభద్రా
కరవాలీకగ్రహేచ్ఛ గప్పఁగఁ జనునా
దొర ... జేరి జనవి
సరి ... కెఱుకపడనీక శౌర్యగుణున్మ్రాన్. 15

భా. మనము = మనస్సును, సుభద్రా = సుభద్రయొక్క, కరవాలీక ... = స్వపక్షగ్రహణవాంఛ, వివాహేచ్ఛయనుట, కప్పంగన్ = అక్రమించ ... గా, చనువాదొర = చనుచున్న యర్జునుఁడు, యదుప్రకర = ద్వారకను, ... యొక్క, అతను = అనల్పమైన, ఘృణన్ = దయను, "ఘృణా జుగుప్సా ..." అని వి ... , తిరంబై పోయె నని ముందటిపద్యములోఁ గ్రి...

రా. మనము = ఇష్టమును, సుభద్రాకర = శుభాస్పదమైన, నా ... కర ... గ్రహేచ్ఛన - యుద్ధవాంఛనను. "నాళీకంకరవాలో ..." ... జనునా = అనఁబడుచున్నా, ... , అశౌర్యగుణ = శౌర్యహీనమైనవాఁడు ...

జుగుప్సచేతను, పురిన్=అయోధ్యను, చేరి జనవిసరములకు, రెండుం బడన్=కనుపట్టున ట్లుగా, దొరయను=యుక్తము గాను.

మ. అనయంబుల్ మదనామితాస్త్రకలనాత్యంతార్తి రాకుండఁ జ
యుక్తన మౌనిత్వకృతేష్టసిద్ధితఁ దిరం బై పోయె దేదీప్యమా
ననిరూఢిం బయిఁబడ్డ యాదవులనానావీరధర్మప్రవృ
త్తి నిరర్థం బనిపించి యాత్మపురికిం దేవేరితోఁ గూడఁగన్. 96

రా. మత్=నాయొక్క, అనామిత=అణఁపఁబడని, అస్త్రకలన=బాణప్రయోగము చేతనైన, అత్యంతార్తి రాకుండ, మౌనిత్వ=నిరుత్తరత్వముచేత, కృత=చేయఁబడ్డ, ఇష్టసిద్ధితన్=అభీష్టసిద్ధిగలుగుటచేత, దీప్యమాననిరూఢిచేత,పయిఁబడ్డ=ఆరోపితమైన, అ, దవుల=దూరములయున్న, నానావీరధర్మప్రవృత్తి=వార్త, ఆత్మపురికి, పోయెదే=పోయెదవా.

భా. మదన=మన్మథునియొక్క, అమితమైన, అస్త్రకలనా=బాణవిద్యచేతనగు, మౌనిత్వ=మునిత్వముచేత, కృతేష్టసిద్ధితను, సన్న్యాసివేషమున సుభద్రను వరించినవాఁడైయనుట, దేదీప్యమాననిరూఢింబయిఁబడ్డ, యాదవులయొక్క, దేవేరితోన్=భార్యతోఁగూడ, పోయెను.

చ. అనికృతధర్మవీక్షుఁ డయి యావరవర్ణిని కామసంభ్రమం
బు నడపుచుం గరం బమరపూజ్యసమిజ్జయశోభిమన్యునా
మునిసుతుఁ గాంచి లక్ష్మణుఁ డముద్రితదీప్తిధనంజయుండు నే
ర్పెనయుగభీరవీరసముపేక్ష్యతరోచ్చరణప్రగల్భతన్. 97

భా. అనికృత=తిరస్కరింపఁబడని, ధర్మవీక్షుఁడయి=ధర్మదృష్టిగలవాఁడై, ఆవరవర్ణిని=సుభద్రయందు, కామసంభ్రమంబునడపుచును, అమరపూజ్య=దేవతాశ్లాఘనీయమైన, సమిజ్జ=యుద్ధమందుఁబుట్టిన, యశః=కీర్తిగల, అభిమన్యుఁ డనునామముగలవాని, సుతున్=పుత్త్రుని, కాంచి, లక్ష్మణుఁడు=లక్ష్మీవంతుఁడు, "లక్ష్మీవాన్ లక్ష్మణః శ్రీలః" అని అ. అముద్రితదీప్తి=అనర్గళమైనదీప్తిగలవాఁడు, ధనంజయుండు=అర్జునుఁడు, నయ=నీతిచేత, గభీరములై, వీరులచేత, సముపేక్ష్యతర=మిక్కిలి సాటింపఁదగిన, ఉచ్చ=ఉన్నతమైన, రణమందుఁగల, ప్రగల్భతన్=ప్రౌఢిమను, నేర్పెన్=ఉపదేశించెను.

రా. అని=ఈలాగునఁబలికి, కృతమైన, ధర్మవీక్షుఁడయి=విటియందు దృష్టిగలవాఁడై, విల్లెక్కుఁబెట్టనిశ్చయించినవాఁడై యనుట, అవరవర్ణి=అన్నిష్ఠబ్రహ్మచారి పరశురాముఁడు, "వర్ణినో బ్రహ్మచారిణః" అని అ. నికామ=అత్యంతము, సంభ్రమంబునడపుచును, కరంబు=మిక్కిలి, అమరఁగా, అముద్రితదీప్తిచే, ధనంజయుండు=

అగ్నిబోలినవాఁడు, అత్యుగ్రుఁడు, పూజ్య=శ్లాఘ్యమైన, సమిజ్జము = యుద్ధజనితము లచేత, శోభి=ఒప్పుచున్న, మన్యుక్=క్రోధముగలవాని, అమునినుతుక్=పరశురాముని, నేర్పునయక్= చాతుర్యయుక్తముగా, ఉచ్చరణప్రగల్భతక్=ఉచ్చారణశక్తిచేత, ఇట్లనునని ముందటిపద్యమునఁ గ్రియ.

తే. కొంసర నిట్లనుభావంబు లొప్ప నెరపుచు
నమ్మహాత్ముతో జిష్ణు తేజోతిశయము
మిక్కిలిఁ బ్రకాశముగ భూరి మిత్ర బంధు
సచివులసమాదృతిని జూపి యుచితసరణి. 98

రా. జిష్ణు=జయశీలమైన, సమాదృతిక్=అత్యాదరమున, సుచిత=ఒప్పెడి, సరణిచేత.

భా. ఇట్లు అనుభావంబు, అమ్మహాత్ముతోక్=అభిమన్యునితోఁ గూడి, జిష్ణు=అర్జునునియొక్క, ప్రకాశముగక్=ప్రకటముగాఁగా, సచివులు, అసమ=అతులమైన, ఆదృతిక్=ఆదరమును, చూపిరి, ఉచితసరణిక్=తగినరీతిని.

క. మగలయిలుపేరుస గలపెను
దగవరు లొకఁడొకఁ డొకొక్క తనయుఁడు రుచిరశౌ
ర్యగతినుతిఁ జెంద ఘనకీ
ర్తిగ నలరంగలరు ద్రౌపదిన వరక్రమతన్. 99

భా. ఘనకీర్తిగ, అల, రంగలరు=రంగుమీఱు, ద్రోవది=ద్రౌపది, తద్భవపదము. ఉ. 'ద్రోవదిబంధురం బయిన క్రొమ్ముడి గ్రమ్మనవిడ్చి వెండ్రుకల్, దావలకేలఁబూని యనితన్పువిఁ బొల్చు మహాభుజంగియో, నావిఱనిల్ప్రేలఁగ మనంబునఁ బొంగ విషాదరోషముల్, గావగలేక బాష్పములు గ్రమ్మఁగ డిగ్గునలేచి యార్తయై' అని యుద్యోగపర్వమందుఁ బ్రయోగము. తగ, వరులు=పతులు, రుచిర=ప్రకాశించుచున్న, శౌర్యగతి=శౌర్యప్రవర్తనచేతనైన, నుతి=స్తుతిగలవాఁడై, ఒకొక్క, తనయుఁ=కుమారుని, చెందఁగా, వరక్రమతక్=పెద్దపిన్నవరుసను, లేక, వర=శ్రేష్ఠమైన, క్రమతక్=మర్యాదగలదొటచేత, మగలయిలుపొరుసగలపెను.

రా. మగలంబిరువురుసగల = వంశానుగపౌరుషముగల, పెనుదగవరులు=మంచి నేర్పరులు, ఒకఁడొకఁడు_ఒకొక్క పురుషుఁడే, ఒకొక్క=ఒకొకొకమైన, వింతైనదనుట. ఉరు=అధికమైన, చిర = స్థిరమైన, శౌర్యగతి = శౌర్యప్రవర్తనను, నుతిఁజెందక్=ప్రసిద్ధినగునట్లుగా, అలరంగలరు=ప్రకాశింపఁగలరు, అక్రమతక్ = క్రమముఁదప్పి, ద్రోవదివరు.

సీ. అంత శౌర్యాప్తిచే నధికప్రవర్షసం,
        పన్నత దగఁ గాంచి యున్నతముగు
    దండితనమున వీరుండ నేనస్ఫుట,
        పటుశక్తివిజయుండ బాలిశుండ
    నీకాభిముఖ్యంబు గైకొని సుమనోబ,
        లంబుతోఁ దగ నుత్తరంబుఁ జెప్పఁ
    జతురుండ నాతపస్స్థితివనాదృతవివి,
        ధవిహారభోగవర్తనల నొనరి
తే. తనరునచ్యుతయోగశోభనత నుండ
    వనికిఁ బనివడి విప్రుఁడై యనలుఁ డేగు
    దెంచె ననవరదీప్తి నేతెంచి యిట్లు
    పలికె దీవనలసగర్వకళ నెరపుచు. 100

రా. అంతైన=పూర్వోక్తమైన, దండితనమున, వీరుండఁ=ఈబంధుమిత్రాదులుండఁగా, నేను, అస్ఫుట=వ్యక్తముగాని, పటుశక్తియు విజయము గలవాఁడను, బాలిశుండను=బాలిసుండను, నీకు, అభిముఖ్యంబు గైకొని, సు=తెల్పైన, మనోబలంబుతోఁ=బుద్ధిబలముతో, ఉత్తరంబుఁ జెప్పఁ జతురుండనా, తపస్స్థితివి=తపస్సునందు నిలుకడగలవాఁడవు, అనాదృత=ఆదరింపఁబడని, వివిధవిహారభోగములు గలవర్తనలనొనరి తనరెడి, అచ్యుత=నిలుకడైన, యోగ=అష్టాంగయోగముచేత, శోభనమైన, తనుండవు=మేనుగలవాఁడవు, అనికిఁ బనివడి విప్రుఁడై యనలుఁ డేగుదెంచె నన. ఈవు, అనలస=ఆనందమైన, గర్వకళఁ=గర్వప్రాప్తిని, నెరపుమఁ బలికెదవు.

భా. అంతట, శౌరి=కృష్ణునియొక్క, ఆప్తిచేఁ=ఆగమనముచేత, వీరుఁడు, అనేనః=పాపరహితమైన, "కలుషంవృజినైనోఘ" మని అ. స్ఫుటమైనపటుశక్తి గలవాఁడు, అబాలిశుఁడు=బుద్ధి[illegible]ఁడు, విజయుండు=అర్జునుఁడు, అనీక=యుద్ధమునకు, "సమరానీకరణాః" అని అ. సుమనోబలంబుతోఁ=దేవబలముతోడ, చతురుండు, అనాతపస్స్థితి=అతపస్స్థితిలేని, వన=వనమందు, ఆదృత=ఆదరింపఁబడి, తనరు=ఒప్పుచున్న, అచ్యుతయోగ=కృష్ణసఖ్యముచేతనైన, శోభనతను=శోభనత్వమున, ఉండఁగా, అనవర=శ్రేష్ఠమైన, దీప్తిచేత, అసగర్వ=గర్వయుక్తముగాని, కళఁ=నర్తనచేత, దీవనలను, నెరపుచుఁ=ఇచ్చుచు, పలికెను.

క. విను విజయశక్తిమీఱిరితి
    ననుగాఢాహంకృతిచెల్లు నామదిలో నెం

దును బహుతరాశనుండం
జనునే మిమ్మడుగవలయు • సకలార్థంబుల్. 101

భా. విజయు=సంబుద్ధి, తినక్=భక్షించునట్లుగా, గాథాహామిక, నామదిలో, చెల్లక్=చెలంగుచున్నది, బహుతరాశనుండక్=బహ్వాశనుండను, నే=నేను, వలయు=వలసినట్టి, సకలార్థములను మిమ్మడుగ, చనుక్=తగునననుట.

రా. విను=విజయుశక్తిమీరితిని, అను=అగాడి, గాథాహామిక చెల్లునా, ఇక్కడ-ప్లుతయతి, మదిలో, బహుతరాశక్=అధికాపేక్షచేత, ఉండుఁజనునే, సకలార్థంబులు=సకలప్రయోజనములు, విమ్మడుగవలయుంక్=మిమ్ము నడిగి తెలిసికొనవలెను.

మ. అని వాలాయముగా నభీష్టతమమా • న్నంబొసంగక్ స్వవృ
త్తిని మున్నంతయు నియ్యకొల్పి మఱి యు • ద్వృత్తిం బ్రవర్తిల్లుచు
జ్జనితోల్లాసముతోడఁ బల్కె సముదం • చత్ఖాండవాస్వాదన
వ్రతన మిష్టం బని రాజపుత్త్రికకు శ • స్తం బౌ శుచిత్వంబునన్. 102

రా. అని=యుద్ధము, అభీష్టతమమౌను, అన్నక్=అన్నట్టాయెనా, స్వవృత్తిక్=బ్రాహ్మణధర్మమును, పొసంగక్, ప్రవర్తిల్లుచు, ఉజ్జనితోల్లాసముతోడ, పల్కె=భాషణమె, సముదంచత్=ప్రకాశించుచున్న, ఖాండ=ఖండశర్కరాసంబంధమైన, "స్యాత్ఖండశర్కరాశేషు వికారమణిదోషయోః" అని వి. "తస్యేన" మ్మని అల్పార్థ్యయాంతము. వా=ఉదకముయొక్క, "వార్వారి సలిలం కమలం జల"మ్మని అ. స్వాద=రుచివంటిరుచిగల, వ్రతనము=వ్రతనగడి, శస్తంబౌ, శుచిత్వంబునక్=అత్రతిమాతుఁ డౌటచేత, "శుచిశ్శుద్ధేనుపహతే శృంగారాషాఢయోరపి, గ్రీష్మాంతిపహేపిస్యా" త్తని వి. అని=యుద్ధము, ఇష్టంబు=ప్రియమైనది, రాజపుత్త్రికి వాత్సాధుర్యమును యుద్ధశౌర్యమును స్వతస్సిద్ధమైనదిగాదాయనుట.

భా. అని=ఇటని, అన్నంబునకు ఒసంగక్=ఇచ్చుటకొఱకు, అన్నశబ్దము=అదభక్షణే, అనుధాతువున నిష్పన్నము గనుక ఆహారవాచకము. స్వవృత్తిక్=తనబ్రాహ్మణాకృతిధర్మమునవే, ఇయ్యకొల్పి=అలాగుననే యిచ్చెదమనిపించి, మఱి=అనుపించుకొన్నపిమ్మట, మాత్=సంతోషముచేత, జనిత=పుట్టిన, ఉల్లాసముతోడ, శస్తంబౌ=చెప్పఁబడిన, శుచిత్వంబునక్=అగ్నిత్వముగలవాఁడై, పల్కెక్=పలికెను.

ఉత్సాహ. ఈవిధమునఁ బల్కి మఱియు • నిట్టు లనియె నట్టికాం
తావిధి నొకవిఘ్న మిపుడు • గలదు నిన్ను నారయం
గా వినుమునివారణార్థి • కారమునకుఁ దగుమహే
తావదర్థగతియు మున్ను • దలఁచినాఁడ నామదిన్. 103

భా. అట్టికాండతపోవిధికిన్=అఖండవనవాసమున వాంఛను, నిన్ను సారయంగా వినుము, నివారణాధికారమునకున్=అవిఘ్నము మహాత్ముడుపనికి తగుదువు, ఏతావదర్థగతియున్=ఇంతపూనికను, మున్న=మునుపే, తలచినాడను

రా. వినుము, మునివి, అరణాధికారమునకు, తగుదువే=అగుదువా, తావదర్థగతియున్=అంతైనకార్యరీతిని, మునీశ్వరుడని తలచినాడ నని తాత్పర్యము.

తే. వఱలునచ్యుతసఖ్యాతి • నర్ణితాతు
లప్రదీప్తిని ట్లలరు నీ • విప్రభావ
మెందుఁ బెట్టనికోటగా • నెసఁగుచుఁ గడ
చేర్తువస్మన్మహాశర • జితనిరూఢి. 104

రా. అచ్యుత=స్థిరమైనయోగముచేత, సఖ్యాతి=ఖ్యాతిసహితమైన, వర్ణితా=బ్రహ్మచారిత్వముయొక్క, అతులప్రదీప్తిన్=అత్యంతప్రసిద్ధిచేత, నీ, విప్రభావము=విప్రత్వము, అస్మత్=మాయొక్క, శర=బాణములయొక్క, అజితనిరూఢిన్=అప్రతిహతమైన శక్తిని, కడచేర్తువు=అతిక్రమింతువు, నీవు బ్రాహ్మణుడవు గాన బట్టి కొంకుచున్నారనుట.

భా. వఱలు=ఒప్పెడి, అచ్యుత=కృష్ణునియొక్క, సఖ్యముచేత, వర్ణితమైన, యతుల్యమైన ప్రదీప్తిన్=తేజస్సుచేత, ఇట్టులరు నీవు, ఇది కృష్ణునిసాంగత్యమును జూచి చెప్పెడిమాట, ఇప్రభావము=ఈమహిమ, రాజితనిరూఢిన్=మంచి యస్త్రాభ్యాసమందుల నేర్పుచేత, అస్మత్=మాయొక్క, పూజాబహువచనము, మహాశర=అధికాకాంక్షను, కడచేర్తువు=సఫలము చేతువు.

ఉత్సాహ. ఎన్న నేవరించువరస • మిన్మహావనంబులో
నన్నగారి గినిసినను ఘ • నాతిచండకాండవృ
ష్టి న్నలింప నచ్చు జగద • శేయుదండ్ర నుండగా
యన్నబ్రాహ్మణునకు విరచి • తాంజలి యగుభక్తితోన. 105

భా. ఎన్న, నేవరించు=నేనుగోరెడి, వర=శ్రేష్ఠమైన, సమిత్=సమిధలుగల, "ఇధ్మమేధస్సమిత్స్త్రియా" మ్మని అ. మహావనంబులోపు, అన్నగారి=అయింద్రుడు, కినిసి, నన్=నన్ను, ఘన=మేఘములయొక్క, అతిచండ=మిక్కిలి నుగ్రమైన, కాండవృష్టిన్=ఉదకవర్షముచేత, "కాండోస్త్రీదండబాణార్వవర్గావసరవారిషు" అని అ. నలంపనచ్చున్=నలగింపవెడికి అను వచ్చును, జగదశేయు=సంబుద్ధి. దండనుండుమా, అన్నన్=అనినను, బ్రాహ్మణునకున్=బ్రాహ్మణాకృతియైనయగ్నికి, విరచితమైనయంజలిగలవాడైన, పంచమీబహువ్రీహి, భక్తితో, ఇట్లనవని సుందరక్రియ.

టీ. ఎన్నఁగ = ప్రసిద్ధమగునట్లుగాఁగ, వరించు = స్వీకరించు, వరసమిత్ = మహాయుద్ధమనెడి, మహ = ఉత్సవముయొక్క, "సమిత్యాజిసమిద్యుధః మహస్తూత్సవతేజసోః" అని అ. అవనంబులలోనన్ = రక్షణములలోపల, నగారిని సేనన్ = ఇంద్రుఁడెదిరించినప్పటికిని, కాండవృష్టిన్ = శరవర్షముచేత, జగదజేయదండనుండు = జగములకు నతిక్రమింపరానియాజ్ఞగలవాఁడు, మాఁడున్ = రఘురాముఁడు, వలంపవచ్చునె = అణఁచుయత్నముచేయును, అట్లైనను దాళినందునకు హేతువు, బ్రాహ్మణునకు విరచితాంజలి యగుట, "గవాగ్రజన్మనాం వశగో రోషవానపి" మ్మని రామువాక్యము గనుక.

స్రగ్ధర. ఆరాజన్యోత్తముం డి ◆ ట్లనుదితరుషుం ◆ డై భవత్సత్వరవ్యా
హారం బిట్లోర్చి యుంట ◆ న్యాయముగఁ గొనకుమా ◆ త్త్వాంగనాశుల్కతాదృ
క్సారోగ్రేష్వాస మిట్ల ◆ శ్రమజిత మగుటెం ◆ చంగ నాచేతికంటం
గ్రూరేష్వాసంబు లేదో ◆ కొక్కఁడు గలుగునె త ◆ ద్ఘోరయుద్ధంబునన్ సైఁపన్.

టీ. ఆరాజన్యోత్తముండు = రాముఁడు, ఇట్లు, అనుదితరుషుండై = పుట్టనట్టి యాగ్రహము గలవాఁడై, భవత్ = నీయొక్క, సత్వర = తీవ్రమైన, వ్యాహారంబు = వాక్యమును, "వ్యాహార ఉక్తిర్లపితం" మ్మని అ. ఓర్చియుంట నన్యాయముగ, కొనకుము = ఎంచకుమా, తాదృక్సార = అట్టిచేవగల, ఉగ్రేష్వాసము = ఈశ్వరునివిల్లు, ఎంచంగ, ఆచేతికిన్ = ఆరఘునాథునిహస్తమునకు, అంటన్ = తాఁకినట్టుగా, క్రూరేష్వాసంబు = గురుసైనవిల్లు, శరాసనమువినట్లు, లేదు, ఒకొక్కఁడు = ఒకపురుషుఁడు, ఒకఁడు, ఒకొఁడు అని రెండుప్రయోగములు గలవు గనుక, ఆతత్ = అట్టిరఘునాథునియొక్క, కలుగునె క్రియ.

భా. ఆరాజన్యోత్తముండు = అర్జునుఁడు, ఇట్లను, దిత = ఖండితమైన, రుషుండై = రోషముగలవాఁడై, త్వరపడకయనుట, ఓర్చియుంట = సహించియున్నయునికి, నాచేతికి, క్రూరేష్వాసంబు = గట్టివిల్లు, ఒకొక్కఁడు = ఒకటి, ఉ. 'ఇప్పు డేమ రాకుండ నొక్కండువచ్చి మతియుండునె' అని పెద్దిరాజుప్రయోగము. తత్ = ఆయింద్రునియొక్క, కలుగునె = కలిగెడినా, అని క్రియ. నాచేతికిఁ దగినవిల్లొకటియిచ్చినను నింద్రునితో యుద్ధముచేయఁగల ననుట.

సీ. అనుటయు నాతఁ డా ◆ జననాథవరకుమా,
రాగ్రణిఁ జూచి సీ ◆ యాత్మయందు
నిటువంటితలఁపున్న ◆ నిదిగో మహాబలో,
ద్దామంబు కమలేశ ◆ దత్తమయ్యె

నాకీశచాపంబునకు నెక్కు డిది గాండి,
వం బనుభారతీ వరుధనుర్మ
తల్లిక శేషోగ్రతరగుణప్రౌఢి న,
త్యధికంబు క్రమమున నన్యదేవ
తే. ధృతము లైనవానిని గణుతింపనేల
దీని నెక్కిడి నీభుజస్థేమ ఘనవి
జృంభణముఁ జూపు మని తనచేతివిల్లు
దృఢరణస్థితి నరదంబుఁ దెచ్చి యిచ్చె. 107

భా. కమలేశ=జలాధిపతి యైనవరుణునిచేత, దత్తమయ్యెన్=ఇవ్వఁబడెను, నాకీశ=దేవేంద్రునియొక్క, చాపంబునకు నెక్కుడు, గాండివంబను=గాండివమనెడి, ధనుర్మతల్లిక=ధనుశ్శ్రేష్ఠ మైనది, "మతల్లికా మచర్చికా ప్రకాండముద్ఘతల్లజౌ ప్రశస్తవాచకాని" అని అ. శేషునిభంగి నుగ్రతర మైన, గుణ=నారియొక్క, "మౌర్వీజ్యాశింజినీగుణః" అని అ. ప్రౌఢిచేత నత్యధికంబు, అన్యదేవ=బ్రహ్మాదులచేత, ధృతము లైనన్=ధరించుటలు గలిగినను, వానిన్=ఆధారణములను, గణుతింపనేల, అని, తనచేతివింటిని, దృఢమైనరణమందుల, స్థితిన్=ఉనికిగలదాని, అప్రతిహతత్వ నదానిననట, అరదంబును=రథమునను, తెచ్చి యిచ్చెను.

రా. అతఁడు=పరశురాముఁడు, జననాథవరకుమారాగ్రణిన్=దశరథకుమారజ్యేష్ఠుఁ డైనరాముని, చూచి, అపమాట, నాకు, కమలేశదత్తమయ్యెన్=ప్రీతిచేత నియ్యఁబడెను, ఈశచాపంబునకు నెక్కుడిది, ధనుర్మతల్లికిన్=ధనుశ్శ్రేష్ఠమునకును, అశేషోగ్రతరగుణప్రౌఢిచేత నత్యధికంబు, దృఢరణస్థితి=దృఢమైనరణస్థితిగల, నర=పురుషులను, ద=ఖండించుదాని, "దోఅవఖండనే," "ఆతోనుపసర్గే కః" అని కప్రత్యయాంతము. తనచేతివింటినిచ్చెను.

మ. నుతశక్తిన్ నృపసూనుఁ డట్టిధనువున్ మోపెట్టి సైంద్రాయుధో
ద్ధతిపాథోదనిరాసి యయ్యె నవుడాతండున్ సముద్వేగయు
క్తతఁ గీర్తించి కృతావృథాగ్రహతదస్త్రక్రామితస్వర్గప
ద్ధతి యై యిష్టమహావనీచరతఁ జెందం గాంచి పొంగెన్ మదిన్. 108

రా. ఐంద్రాయుధోద్ధతిపాథోదనిరాసి యయ్యెన్=ఇంద్రధనుస్సుతోఁ గూడిన యున్నతిగలమేఘమును దిరస్కరించినవాఁ డాయెను, నీలమేఘశ్యాముఁడు గనుక, ఆతండున్=పరశురాముఁడును, సముద్వేగయుక్తతన్=భయయోగముచేత, కృతమైన, అనృథా=వ్యర్థము గాని, ప్రహా=ప్రహారముగల-ఎక్కుఁబెట్టుటగల, తదస్త్ర=అ

రామునిబాణములచేత, క్రాంత = అక్రమింపఁబడ్డ పోఁగొట్టఁబడ్డదనుట, స్వర్గము యొక్క, పద్ధతి=మార్గముగలవాఁడై, ఇష్టమైన, మహాః, అవనీచరతన్=భూసంచారమును, చెందంగాంచిమదిని, పొఁగెన్=సంతసిల్లెను.

భా. నృపసూనుఁడు=అర్జునుఁడు, అస్త్రిగసువున్=గాండీవమును, ఐంద్రాయుధోద్ధతి=ఇంద్రునియాయుధములయొక్కయుద్ధతితోఁగూడిన, పాథోద=మేఘములను, నిరాకరియొయ్యన్=పోఁగొట్టినవాఁడాయెను, ఇంద్రునివజ్రము మొదలైనయాయుధములనెడు మేఘములనుబోఁగొట్టె ననుట, సముత్=సంతోషముతోఁగూడిన, వేగ=సంభ్రమముతోడనైన, "సహాసంవేగసంభ్రమా" అని అ. యుక్తితన్=కూటమిచేత, అతండున్ = అయగ్నియు, కీర్తించి, కృతమైన, అవృథా=వ్యర్థముగాని, అగ్రహా=చలములగల, తత్=ఆయర్జునునియొక్క, అస్త్రములచేత, క్రాంతస్వర్గపద్ధతియై=కప్పఁబడ్డయాకాశమార్గముగలవాఁడై, అర్జునుఁడు శరపంజరముగట్టెఁ గనుక, ఇష్టమైన, మహాః, వని=వనముయొక్క, చరతన్=భక్షణమును.

తే. తనకనలుచేష్ట లంతభీ◆తిని ఘటింప
మగిడి శర ణన్నఁ దన్మహి◆మయుఁ దదాత్త
తన్మహాదైన్యము గణించి ◆ దయ దలిర్పఁ
గాచె నేమన నప్పు డా◆రాచపట్టి. 109

భా. తనకు, అనలుచేష్టలు, అంతభీతిన్ = నాశభయమును, ఘటింప, శరణన్నన్=శరణు వేఁడినను, తన్మహిన్ = అఖాండవవనభూమియందు, మయున్=మయుఁడనువాని, తదా=తత్కాలమందు, ఆత్త = పొందఁబడిన, తన్మ్=అనుయునియొక్క, మహాదైన్యమునుగణించి, ఆరాచపట్టి=అర్జునుఁడు, కాచెన్=రక్షించెను.

రా. తనయొక్క, కనలుచేష్టలు=కోపచేష్టలు, అంతైన, తత్=అపరశురామునియొక్క, తన్మహిమయున్=మహిమనును, కడమ సరి.

ఉ. స్రుక్కక భూమిభృత్కులవి◆రోధి కడంక నడంచి యిమ్మెయిం
దక్కక హేతిధారి కుచి◆తం బగుకార్యము నిర్వహించి పెం
పెక్కుడుగాఁగ నాత్మపురి ◆ కేఁగె హరిన్నుతకీర్తిఁ గూడిన
ల్దిక్కులఁ బిక్కటిల్లుచుఁ ద◆లిర్చుప్రతాపవిజృంభణంబునన్. 110

రా. భూమిభృత్కులవిరోధియైన పరశురామునియొక్క, కడంకన్ = గర్వమును, హేతిధారికిన్=శస్త్రధారునకు, "రవేరర్చిశ్చశస్త్రంచ వహ్నిజ్వాలాచహేతయః" అని అ. హరిత్ = దిక్కులయందు, "ఆశాశ్చహరితశ్చతాః" అని అ. ఉచితమైన, ఏఁగెను=క్రియ, కడమ సులభము.

భా. భూమిభృత్కులః = పర్వతసమూహములకు, "భూభృద్భూమిధరేనృపే" అని అ. విరోధియైనయింద్రునియొక్క, హేతిధారకిన్ = జ్వాలావహుఁడైనయగ్నికి, నుతకీర్తిని, హరిన్ = కృష్ణుని, కూడి, అశ్మపురికిన్ = ఇంద్రప్రస్థపురమునకు, ఏఁగెను.

సీ. సర్వేశ్వరుఁడు కృష్ణు • సఖ్యాతిమహిమకు,
నెంతపెంపును దగు • నేమిచెప్ప
దక్షుఁ డానరుఁ డట్లు • దనర రాక్షసకుల,
తక్షకుం డతివిచి • త్రతరశక్తి
మయుఁ డతిక్రాంతవా • ఙ్మానసభావిశే,
షంబు వైవస్వత • సంతతికిని
దనదులీలోదయం • బునను సంపాదించి,
పెట్టె నత్యంతంబు • పెంపుసొంపు
తే. సంఘటిల మరుచ్ఛతమఖ • సంతతుల క
తఁడు గదాదండమును సమి • ద్ధజయ నాది
కంబువరము నిచ్చెను హరి • కిం పడరఁగ
బలుదెఱంగుల నార్యులు • ప్రస్తుతింప. 111

భా. సర్వేశ్వరుఁడగు కృష్ణునియొక్క సఖ్యముచేతనైన యతిమహిమకు, దక్షుఁడు, అనరుఁడు = అర్జునుఁడు, అట్లుదనరన్ = అలాగునొప్పుచుండఁగా, రాక్షసకులముయొక్క, తక్షకుండు, విశ్వకర్మ, "తక్షకోనాగవర్ధక్యోః" అని అ. అతివిచిత్రతరమైనశక్తిగల్గినాఁడు, మయుఁడు, అతిక్రాంత = అతిక్రమింపఁబడిన, వాక్కుల యొక్క, మాన = పరిమాణముగల, వాఙ్మనోగోచరమనుట, సభావిశేషంబును, వైవస్వతసంతతికిన్ = ధర్మజునకు, తనదు, లీలోదయంబునన్ = క్రియాచాతుర్యముచేత, సంపాదించిపెట్టెను, మరుచ్ఛతమఖసంతతులకున్ = వాయువుయొక్కయు నింద్రునియొక్కయుఁ బుత్త్రులగు భీమార్జునులకు, అతఁడు, మయుఁడు, గదాదండమును, సమిద్ధ = ప్రకాశించుచున్న, జయ = జయముగలుగునట్లుగా, నాది = మ్రోగెడి, కంబువరమును = శంఖశ్రేష్ఠమునను, "శంఖస్స్యాత్కంబురస్త్రియా" మ్మని అ. హరికిన్ = శ్రీకృష్ణునికి, ఇంపడరఁగన్ = ఇంపగునట్లుగా, "ఇంపడరఁగాఁ గొలసనంబు" అని యనంతుని ఛందఃప్రయోగము.

రా. కృష్ణు = విష్ణువుయొక్క, సఖ్యాతి = ఖ్యాతితోఁగూడిన, దక్షుఁ డానరుఁడు, తక్షకుండు = రాక్షసుఁడు, శక్తిమయుఁడు, అతిక్రమింపఁబడిన, వాఙ్మానస = వాక్కును మానసమును గల, అవాఙ్మానసగోచరమనుట, భావిశేషంబు = కాంతివిశేషమును, వైవస్వతసంతతికిన్ = వైవస్వతమనువుయొక్క వంశమునకు, తనదు = తనయొక్క, లీలా = విలా

సార్థమైన, ఉదయంబునన్ = అవతారముచేత, మరుద్భృత = దేవతాశతములకును, మఖసంతతులకున్ = యాగసమూహములకును, ఆతఁడుగదా = అగ్నిపుఁగదా, దండ = ఆహారము, మును = పూర్వమందు, జయన = జయము, "జయ నేజయః" అని అ. ఆర్కంబు = అదిగాఁగల, ఐరమును, హారికిన్ = ఇంద్రునకు, ఇచ్చెను. రఘునాథుని మహిమను వర్ణింప శక్యముగాదనుట.

చ. అది యటులుండె నట్టిసభ యానతశత్రుదయాళుఁ డాజినీ
వ్యదరిహృదంతవహ్ని సమవర్తిసుతుం డతిలోకభాగ్యసం
పద లమరంగఁ జేకొని శుభస్థితిఁ దమ్ములు దాను నెంతయుం
బొదల శుచిత్వశాలి యజపుత్త్రుఁడు మిక్కిలి సంతసిల్లుచున్. 112

టా. సభయ = భయసహితముగానట్టుగా, ఆనత = నమ్రులైన, శత్రువులందు దయాళుఁడు, ఆజి = యుద్ధమందు, దీవ్యత్ = ప్రకాశించుచున్న, అరి = శత్రువులయొక్క, హృత్ = హృదయములయందు, అంగవహ్ని సమ = ప్రతాపాగ్నివంటివాఁడునుగా, వర్తించుచున్నవాఁడు, సుతుండు = రఘునాథుఁడు, అతిలోక = లోకములనతిక్రమించిన, "అత్యాదయః క్రాంతాద్యర్థేద్వితీయయా" అని ద్వితీయాసమాసము. భాగ్యసంపదలచేతఁ బొదలఁగా, అజపుత్త్రుఁడు = దశరథుఁడు, పెంపొందెనని ముందరిపద్యమునం దన్వయ.

భా. అది యటులుండె, అట్టిసభయందు, ఆనతశత్రుదయాళుఁడు, అంతవహ్నియయినవాఁడు, సమవర్తిసుతుండు = ధర్మజుఁడు, శుచిత్వ = ధావళ్యముచేత, శాలి = ఒప్పెడువాఁడు, అజపుత్త్రుఁడు = బ్రహ్మపుత్త్రుఁడైన నారదుఁడు, చనుదెంచి యని ముందటిపద్యమునకు నన్వయము.

క. చనుదెంచి సర్వదిగ్వ
రనఁ దేజము మెఱయఁ దత్పురస్థితిఁ బెంపొం
దె నతం డనుజులు దానుం
బొనరించుమహోపచారములఁ రంజిలుచున్. 113

భా. సర్వదిగ్వర్తన దేజము మెఱయఁగా, తత్ = అధర్మజునియొక్క, పురః = అభిముఖమందు, స్థితిన్ = ఉనికిచేత, పెంపొందెను.

టా. తత్పురస్థితిన్ = ఆపట్టణస్థితిచేత, అతఁడు = రాముఁడు, అనుజులు దానును పొనరించు నుపచారములచేత, దశరథుండు, రంజిలుచును పెంపొందెన్ = సుఖముననుండెను.

శా. మాహేంద్రాధవిహారవాహనకృపామాహాత్మ్యసాహాయ్యదో
ర్మాహాత్మ్యక్షకటాక్షవీక్షవిభవక్షత్రాతసంసార (?)

శ్రీబాహుళ్యప్రదపాదసంస్మరణ పం। పాహేమకూటాద్రిఖే
లాహేవాకవిపాకవిస్మరితకై। లాసాదికేళీరసా. 114

మాహేనాథ = గౌరాజైనవృషభమే, "మాహేయీ సౌరభేయీ గౌరుస్రామాతాచ శృంగిణీ" అని అ. విహారార్థమైనవాహనముగలవాఁడా, కృపా = మాహాత్మ్యమనెడి, సాహాయ్యక = సహాయముచేత, ఉత్సాహి = ఉప్పొంగిన, శ్లక్ష్ణకటాక్ష = కటాక్షలేశముచేత, "శ్లక్ష్ణం దభ్రం కృశం" అని అ. "కటాక్షోఽపాంగదర్శనే" అని అ. విక్షిపిత = చెదరమీటఁబడిన, భక్తవ్రాతముయొక్క, సంసార = జన్మాదిబంధముగల వాఁడా, భక్తులనిత్యులఁజేసెడివాఁడనుట, శ్రీబాహుళ్య = ఐశ్వర్యపరంపరను, ప్రద = చాలాయిచ్చెడి, పాదసంస్మరణముగలవాఁడా, పాదారవిందస్మరణమువల్ల సంపదను, ప్రసన్నతవల్ల మోక్షము నిచ్చెడువాఁడుగనుక, పంపానదియందుఁగల = హేమకూటాద్రియందుఁగల, ఖేలా = విహారముయొక్క, "క్రీడాఖేలాచకుర్దన" మని అ. హేవాక = హృదయంగమమైన, విపాక = పరిణయముచేత, విస్మరిత = మఱువఁ జేయఁబడిన, కైలాసాది = కైలాసగంగలయొక్క, కేళీరసా = విహారాపేక్షగలవాఁడా, హేమకూట పంపానదులు కైలాసగంగలకంటె శ్రేష్ఠములనుట.

క. పెదవేంకటాద్రిహృదయా, స్పదపదవిన్యాసతుంగ। భద్రావీచీ
మృదుశీకరవిరచితనిజ, సదనాంగణరంగవల్లి। సౌభాగ్యకళా. 115

రంగవల్లి = ముగ్గులయొక్క.

స్రగ్విణి. బ్రధ్నకోటీసమ। భ్రాజితేజోఘనా
బుధ్నభావాప్తిసం। పుష్టసృష్టిద్రుమా
బుధ్నవద్బోధసం। హృద్యవృద్ధర్ష్యర్చితా
గృధ్నుతాపూర్వకా। కృప్తశిష్టార్చనా. 116

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారకవిత్వవైభవపింగళియమరనార్య తనూభవ సౌజన్యధేయ సూరయనామధేయప్రణీతంబైన రాఘవ పాండవీయంబునందు ద్వితీయాశ్వాసము.

బ్రధ్నకోటీసమ = కోటిసూర్యసమమానట్టుగా, భ్రాజి = ప్రకాశించుచున్న, తేజస్సుచేత ఘనమైనవాఁడా, బుధ్నభావ = మూలమగుటయొక్క, "మూలంబుధ్నోంఘ్రినామకః" అని అ. ఆప్తి = ప్రాప్తిచేత, సంపుష్ట = పోషింపఁబడిన, సృష్టియనెడి, ద్రుమా = వృక్షముగలవాఁడా, బుధ్నవత్ = వృద్ధిఁబొందుచున్న, బోధ = జ్ఞానముచేత,

సంహృష్యత్=సంతోషించుచున్న, ఋషులచేత, అర్చితా = పూజింపఁబడ్డవాఁడా, గృధ్నుతా=అపేక్షచేత, "గృధ్నుస్తుగర్ధనః-లుబ్ధోభిలాషుకః స్తృష్ణక్" క్త-ని అ. అపూర్వకమానట్టుగా, అకృప్త=అంగీకరింపఁబడిన, శిష్టులచేతియర్చ్వలుగలవాఁడా.

గద్యము. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తసారసారస్వతసంపదానంద నందవరకులక్షీరసారావార తారకాసుధాధామ ముద్దరాజు గణపయామాత్యపెదరామధీమణిప్రదర్శితం బైన రాఘవపాండవీయాదర్శంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.



మద్గారీపరమ
ప్రేమాస్పద యాకువీటి పెదవేంకటధీ
ధామ సదాలసదసదృ
గ్భూమ విరూపాక్ష హేమకూటాధ్యక్షా. 1

సదా=ఎల్లప్పుడును, లసత్=ఒప్పుచున్న, అసదృక్=సరిలేని, భూమ=మహిమగలవాఁడా, "పృథ్వాదిభ్యఇమనిచ్ బహోర్లోపోభూచబహోః" అనుసూత్రముచే ఇమనచ్ప్రత్యయముయొక్క యికారమునకు లోపమును బహుశబ్దమునకు భూ అను నాదేశమును.

వ. అనఘాంపు మట్లు రంజిల్లుచున్నయయ్యతీంద్రసామ్రాజ్యధౌరేయుండు.

రా. అతీంద్ర=ఇంద్రునినతిక్రమించిన, సామ్రాజ్యధౌరేయుండు=దశరథుఁడు.

భా. యతీంద్రసామ్రాజ్యధౌరేయుండు=మునిశ్రేష్ఠోత్తముఁడైన నారదుఁడు.

తే. అతిశుభార్థసంపత్పదం బైనసుధ
మహిమ నేలుచు వాత్సల్యమధురిమమున
నతని నలరింపుచును బ్రియం బగుసభాజ
నప్రధానహితోక్తిబృందమున నంత. 3

వ. ఇట్లనియె. 4

భా. అతిశుభ=మిక్కిలియు నింపైన, అర్థసంపత్=భావపుష్టిగల, పదంబై=వాక్యములుగలవాఁడై, నవ=నూతనమైన, సుధ=అమృతముయొక్క, మహిమను, ఏలుచున్=అతిక్రమించుచు, అతనిన్=ధర్మరాజును, అలరింపుచున్, ప్రియంబగు=ప్రియమైన, సభాజన=సన్మానమే, "ఆనందనసభాజనే" అని అ. ప్రధానముగాఁగలహితోక్తిబృందముచేతను.

రా. అతిశుభమైన, అర్థసంపత్, ద్రవ్యసమృద్ధికి, పదంబైన=స్థానమైన, వసుధ=భూమిని, ఏలుచు, వాత్సల్య=కనికరముచేతనైన, మధురిమనన్=ప్రేమముచేతను,

"స్వాదుప్రియాతుమధురా" అని అ. సభా=సభయందుఁగల, జన=జనులయొక్కయు, ప్రధాన=మంత్రాదిమంత్రులయొక్కయు, హితోక్తిబృందముచేత =ప్రియవాక్యముచేతను, అతనిక = అరామునిని, అలరింపుచును, ఇట్లనియె నని ముందరి కన్వయము.

క. క్రమమున ధరణీభరణము, సమ మగుతద్ధర్మనీతి చాతుర్యవిశే
షమ మశేష మరసి యధిక, ప్రమదుఁడయి ప్రసంగవశత రప్పించి తగన.

రా. తత్=అరామునియొక్క, ధర్మనీతి, ప్రసంగవశతచేత, రప్పించి=రాముని రప్పించి.

భా. తద్ధర్మ=అధర్మరాజుయొక్క, ప్రసంగవశతను రప్పించి=ప్రసంగమును దెప్పించి యనుట.

సీ. బంధురంజనరాము భద్ర ధర్మాత్మజ,
వైశ్వర్యశోభిత యన్వనాక
పావన పాండురాజీనరమాధుర్య,
శోభనయనవసు ప్రతాప
నిర్మలప్రాజ్ఞీని నీతతత్వవిజ్ఞాన,
సౌశీల్యశౌర్యాది సద్గుణములు
విని యుబ్బుచున్నవాఁ డనుమోదగరిమఁ ద,
త్పరిణఁ జేసి యేఁ గోరిన నిన్నుఁ

తే. బనిచెద సమస్తమహిరాజ్య పాలనపుఁగ
రంబునతికెక్కుఁ జేయుము రాజసూయ
మానచంద్రికాసూన్యతియుఁ బోనకీర్తి
మున్నుగాబర్వ కకుబంత ములఁ దలిర్ప. 6

భా. బంధురంజనముచే, రాము=ఒప్పెడి, భద్ర=శుభములుగలవాఁడా, "స్వ శ్రేయసంశింభద్ర" మ్మని అ ధర్మాత్మజ, ఐశ్వర్యశోభిత, పాండురాజా, ఈ =ని యొక్క, పరమాధుర్య శోభనయనము ప్రతాప, నిర్మలప్రాజ్ఞ, విహితత్వ, విజ్ఞాన, సౌశీల్య, శౌర్యాదిసద్గుణములు విని యుబ్బుచున్నవాఁడు, అనుమోదగరిమచేత, తత్=అపాండురాజుయొక్క, ప్రేరణఁజేసి = పనుపుటచేత, రాజ్యపాలనము నతికెక్కు, అన=అ[illegible], [illegible]ము, కీర్తిమున్నుగా=కీర్తికంటె ముందరఁగా, తలిర్ప, రాజసూయము [illegible]యుయు.

రా. బంధురంజన, రామభద్ర, ధర్మాత్మ, జగదైశ్వర్యశోభిత, అస్వప్నయశఃపావన, పాండురాజీవ=తెల్లదామరభంగి, రమాధుర్య=లక్ష్మి నివహించినవై, శోభనములయిన, నయన=కన్నులుగలవాఁడా, వసు=అష్టవసువులయొక్క, ప్రతాపమువంటి ప్రతాపము గలవాఁడా, ఇవి సంబోధనలు. నిర్మలప్రౌఢిమ=కళంకములేని ప్రజ్ఞగలవాఁడవు, నీ=నీయొక్క, తత్త్వ=సిద్ధాంతమైన, విజ్ఞాన=శాస్త్రజ్ఞానమును, "మోక్షేధీర్జ్ఞానమన్యత్ర విజ్ఞానం శిల్పశాస్త్రయోః" అని అ. సౌశీల్య=సద్వర్తనయు, శౌర్యము వాదిగాఁగల సద్గుణములనువిని, మోదగరిమన్=సంతోషాతిశయముచేత, ఉబ్బుచున్నవాఁడను, తత్=అయా మోదగరిమయొక్క, ప్రేరణచేత, ఏనుబనిచెద, రాజ=చంద్రునిచేత, "రాజా ప్రభౌ నృపే చంద్రే" అని వి. సూయమాన=సృజింపఁబడుచున్న-క్రొత్తైనదనట, చంద్రికాస్ఫూర్తియుఁబోని=వెన్నెల నిగ్గుగలిగిన, కీర్తి, కకుబంతములన్=దిగంతములయందు, "దిశస్తు కకుభః కాష్ఠాః" అని అ. తలిర్పన్=ప్రకాశించునట్లుగా, రాజ్యపాలనము చేయుము.

క. అనుటయు ముకుళితకరుఁడై
యనఘా మది నవధరింపు మంతటిశక్తుం
డనె యే నొండొకపని నా
కనుగ్రహింపు మన మఱియు నతఁ డిట్లనియెన్. 7

రా. భా. రెంటికి సమము సులభము.

చ. జనకునియాజ్ఞ యన్న నవిచార్యము మున్నిది యెన్నిచూడుమా
యనయముసన్నిధిన్ నిను సమర్థతరుం డని నిశ్చయించి పం
చినపని దీని నీవు దగఁ జేయ సదాత్తసుధర్మతన్ సుఖం
బున హరికొల్వొనర్తు నని పూనినవాఁడ నయంబు బుద్ధిలోన్. 8

భా. జనకునియాజ్ఞ, అన్న, ఎన్నిచూడుము, అనఘ=పాండురాజా, యమసన్నిధిన్=యమునిసమ్ముఖమందు, పంచినపనిదీనిన్=యాగమును, చేయన్=చేసినను, సదా=ఎల్లప్పుడును, ఆత్త=పొందఁబడిన, సుధర్మతన్=దేవసభగలవాఁడౌటచేత, "స్యాత్సుధర్మా దేవసభా" అని అ. హరి=దేవేంద్రునియొక్క, కొల్వొనర్తునని, పూనినవాఁడ=తలఁచినవాఁడ ననుట.

రా. జనకునియాజ్ఞ, అన్నన్=అనినను, అవిచార్య మెన్ని చూడుమా, అనయము=ఎప్పుడును, సన్నిధిన్=సత్పురుషులకు నిధివైన, నిను, సదా, ఆత్త=స్వీకరింపఁబడిన, సుధర్మతన్=లెస్సధర్మము గలవాఁడనై, హరికొల్వు=శ్రీహరిసేవను, ఒనర్తునని బుద్ధిలో నయంబును బూనినవాఁ డనుట.

క. జను లందఱు నీయం ద
త్యనురాగముకలిమి నెరపెఁదగు సత్త్వమహా
త్వసిమూర్తిఁ బొల్పెసఁగునీ
యనుజులు భవదీయశాసనైకాయత్తుల్. 9

రెంటికి సమము-సులభము.

వ. కావున నమ్మహాకార్యంబు నిర్వహింప. 10

ఆ. అనఘ నీవె తగుదు ♦ వనివారితనయాద
రౌచితిఁ గడు నొప్ప ♦ నాయతిశుభ
గుణవశుఁ డనిపించు♦కొని నిజేచ్ఛఁ జనని
యత్యుదారుఁ డఖిల♦కృత్యవిదుఁడు. 11

రా. దశరథుఁడు రఘునాథునికి నీతి యుపదేశించెడి ప్రకారము, అనఘ, అని వారితమైన, నయ=నీతియొక్క, ఆదర=అమితమైన, ఔచితిన్=ఔచిత్యముచేత, "ఈషదర్థే నరంస్మృతి" మ్మని అ. కడు, ఒప్పన్=ఒప్పుటచే, నీవెతగుదువు, ఆయతి=ఉత్తరకాలఫలముచేత, శుభములైన, గుణములకు=నిత్యత్వాదిగుణములకు, వశుఁ డని పించుకొని, నిజేచ్ఛఁజనని=తనయిచ్ఛను నడవనటువంటి, అత్యుదారుఁడు=అతిస[illegible] డయినవాఁడు, అఖిలకృత్యవిదుఁడు=సర్వకార్యజ్ఞుఁడు, నీవు నీ చెప్పినగుణములు గల వాఁడవు గనుక సకలకార్యములను తెలియఁగుదు వనుట.

భా. అనఘ, నీవెతగుదువు, అని=పలికి, వారి=పాండవులయొక్కయు, తన యొక్కయు, అదరౌచితికడునొప్పఁగా, శుభగుణ=సద్గుణవంతులకు, వశుఁడు=విధేయుఁడు, ఆయతి=నారదుఁడు, అనిపించుకొని=అంపించుకొని, చనన్=పోఁగా, నియతి=నియమముచేత, "నియతిర్నియమే దైవే" అని వి. ఉదారుఁడు, [illegible]కృత్యవిదుఁడు, అవనీవరేణ్యుఁడని ముందరిపద్యమున కన్వయము.

ఆ. ఆయవనివరేణ్యుఁ ♦ డాయాగమవ్యయా
గమసముచితధర్మ♦గతి నడపుట
కై జయింపవలయు ♦ నాశల నన్నింటి
నని కృతిజనగోష్ఠి ♦ నాకళించి. 12

భా. అ, అవనివరేణ్యుఁడు=ధర్మరాజు, అవ్యయ=నాశములేని, ఆగమసముచిత=వేదోచితమైన, ధర్మగతిన్=ధర్మవర్తనచేత, ఆ, యాగమును, నడపుటకై=చేయుటకొఱకు, ఆశలన్=దిక్కులను, జయింపవలయునని, కృతిజనగోష్ఠిన్=విద్వజ్జనులతోడి ప్రసంగముచేత, ఆకళించి=తెలిసి, రిపుల నేలఁగలిపె ననుపద్యంబుతో నన్వయము.

రా. అవనివరేణ్యుఁడు, అయాగను=అదాతృప్రాప్తికిని, వ్యయాగము = వ్యయప్రాప్తికిని, సముచిత=తగిన, ధర్మగతిక్=ధర్మవర్తనను, నడపంగాక్రై, 'సీ. ఆయంబునందు నాలవభాగమొండెమూఁడవభాగమొండె నం దర్ధమొండెఁ, గానివ్యయము సేయుచాను వరపతికిని' అని సభాపర్వములోఁ జెప్పినాఁడుగనుక, అకలక్=వాంఛలను, అకలనుజయింపనివానికి నుచితధర్మమువడవను గనుక, అరిక్రృతి=కతత్వములేని-కపటములేనివా రనుట, జనులతోఁడి గోష్ఠిచేత, అకళించి = తెలిసి, అయవ్యయౌచిత్యమును, అకాజయోపాయమును దెలిసి నడపు మనుట.

తే. సత్త్వధర్మకళావిరా◆జత్ప్రతాప
ఘనుఁడు రాజులలోఁ బెద్ద ◆ యనఁగఁ జనుఁ బ్ర
కృష్టతనుజరాసంధుండు ◆ కేవలముని
జేష్టకర్మాక్షముం డని ◆ యెన్నుమదిని. 13

రా. సత్త్వ=బలిమిచేతను, ధర్మకళా=ధర్మశాస్త్రముచేతను,విరాజత్=ఒప్పుచున్న, ప్రతాపముచేతను, ఘనుఁడు=అధికుఁడైనవాఁడు, పెద్దయనఁగ, చనుక్=తగును, ప్రకృష్ట=అధికమైన,తను=శరీరముయొక్క,జరా=ముసిమియొక్క,సంధుండు=సంధానముగలవాఁడైనను, ముదిసినవాఁడైననుట, నిజ=తనను, ఇష్టమైన, కర్మ=ప్రయోజనమందు, అక్షముండు=అసమర్థుఁడు, తనముదిమిచేత నాచారలోపమే కాని పెద్దతనముకలిగియు నియమములేక యుండును, అని=ఇటని, మదిక్=మనస్సున, ఎన్నుము, తాను ముదివాఁడు గనుక రాజ్యపాలనమునకు నీవె తగుదువని తాత్పర్యము.

భా. సత్త్వ=బలిమిచేతను, ధర్మకళా=ధనుర్విద్యచేతను, ప్రకృష్టతక్=అధిక్యమున, జరాసంధుండు, నిజ=స్వకీయమైన, ఇష్టకర్మ=యాగకర్మమందు, "ఇష్టం యాగాదికర్మస్యాత్" అని అ. కరికలభవత్ప్రయోగము. అక్షముండు=ఓర్పులేనివాఁడు, అని, ఎన్నుమ్మదిక్=ఎంచెడిమనస్సుచేత.

తే. విహితసన్మంత్రుఁ డగుచు వి◆వేకఘనుఁడు
విహతిలేకొప్పునచ్యుత◆విజయసంయు
తప్రహితభీమసేనోద్ధ◆తిప్రవృద్ధి
చేత రిపు నేలఁగలపెను ◆ సిరులు గొనుచు. 14

భా. విహిత=చేయఁబడిన, సన్మంత్రుఁడగుచు=మంత్రాలోచనగలవాఁడై యొంచును, వివేకఘనుఁడు=ధర్మరాజు, ఒప్పుచున్న, అచ్యుతవిజయసంయుత=కృష్ణార్జునసహితముగా, ప్రహిత=అంపఁబడిన, భీమసేనునియొక్క, ఉద్ధతి=ప్రహారములయొక్క, ప్రవృద్ధిచేత, రిపుక్ = శత్రుఁడైనజరాసంధుని, నేలఁగలపెక్ = సంహరించెను.

రా. విహితసమంత్రుండగుచున్=మంత్రివారితో నాలోచనచేసినవాండై, వివేకఘనుండైన జనుండు, అమ్యాశ=జాఅని, విజయముతోడ సంయుతమైన, ప్రహిత=అత్యంతవిహితమైన, భీమ=శత్రుభయంకరమునైన, సేనయొక్క, ఉద్ధతి=ఔద్ధత్యముయొక్క, ప్రవృద్ధిచేత, రిపునేలంగల=శత్రువుయొక్కభూమియందుం గలిగిన, పెనునిధులు=అధికసంపదలను, కొనుచు, ఒప్పునని క్రియ.

మ. స్వనిదేశోన్నతి నంతటన్ వెలయుచున్ శక్తిం జతుర్దిజ్జనేం
ద్రనికాయంబును గెల్చి తమ్ములసమానప్రాప్తవిత్తార్పణం
బునం దన్పన్ వశులైన బ్రాహ్మణులతోం బూర్ణాధ్వరారంభుండై
యనఘశ్రీం బృథివీశుం డొప్పె సగుణోఢాపూర్వసత్కీర్తితోన్. 15

రా. స్వనిదేశోన్నతిన్=స్వాజ్ఞామహిమచేత, అంతటన్=అన్నిచోటులను, చతుర్దిక్కులందుల, గెల్చి, తమ్ము, అసమాన=ఒప్పునట్లుగా, ప్రాప్తమైన=ధర్మార్జితమైనదనుట, విత్త=ధనముయొక్క, అర్పణంబునన్=దానముచేత, తన్పన్=తనియింపంగా, తమ్ముం దన్పంగా ననుట, వశులైన=విధేయులైన, బ్రాహ్మణులతోంగూడ, ఊఢ=ప్రసిద్ధమైన, అపూర్వ=వింతైన, సత్కీర్తితోడ, పృథివీశుండు, ఒప్పెసగున్, క్రియ.

భా. అంతటను, తమ్ములు=భీమాదులు, అసమానమౌనట్లుగా, పూర్ణ=ఈడేర్చిన, అధ్వర=యాగముయొక్క, ఆరంభముగలవాండై, సగుణ=తంత్రితోంగూడునట్లుగా, ఊఢ=వహింపంబడిన, పృథివీశుండు=ధర్మరాజు, ఒప్పెన్=క్రియ.

ఉ. క్లిష్టత యించుకంతయును లేక మనఃప్రమదంబుతోడ నా
యిష్టము నిర్వహించి పృథివీశులలోపల సర్హభీష్మసం
సృష్టిమెయిం గరం బొనరం జెందుదు వుత్తమపూజ చక్రి కు
త్కృష్టత నుర్విలో నసమతేజుండ వీ వని పల్కె నెమ్మితోన్. 16

భా. ఆయిష్టము=ఆజ్ఞను, నిర్వహించి=చేసి, అర్హమైన, భీష్మునియొక్క, సంసృష్టిమెయిన్=అనుజ్ఞచేత, కుతన్=యజ్ఞసమాప్తియందు, అసమతేజుండవు, ఈవు, అని, చక్రికిన్=కృష్ణునికి, ఉత్తమపూజ నొనరించెను.

రా. నాయిష్టము=నాకోరికను, అర్హ=తగుమైన, భీష్మ=భయంకరమైన, సంసృష్టిమెయిన్ = సమ్యగాజ్ఞచేత, అనుత్తమపూజ = అత్యుత్తమపూజను, చెందుదు=పొందుచున్నాండవు, చక్రికిన్ = విష్ణువునకు, సమ=సమానమైన, తేజుండవు, అని, పల్కె, నడపెనని మందరిపద్యమునం గ్రియ.

తే. మఱియుం దగుమాటలాడి యమునుత్త్రకార్య
నియత లీలావతారు సన్నిల నన్న

స్నేహరసమున నభిషిక్తుఁ • జేయ నతఁడు
లలి నడపె నప్డు తచ్ఛుభ • లగ్నచింత. 17

రా. అన్నిలవర్ణుఁ=శ్రీరామచంద్రుని, స్నేహరసముతోడ, అభిషిక్తుఁజేయన్=పట్టాభిషిక్తునిఁ జేయుటకు, తచ్ఛుభలగ్నచింత=ఆపట్టాభిషేకశుభలగ్నవిచారమును, నడపెను.

భా. అన్నిలవర్ణుఁ=శ్రీకృష్ణుని, స్నేహరసమున నభిషిక్తుఁజేయన్=స్నేహరసము వర్షింపఁగాననుట, అభిషిక్తుఁజేసినను, అతఁడు=కృష్ణుఁడు, తత్=అధర్మరాజుయొక్క, శుభమందు లగ్నమైనచింతను నడపెను.

చ. సువిభవభూతిఁ బేర్చుహరి • సొంపవుఁగా దనుశ్రీమదాత్మవై
భవము వెలార్చుచుం బ్రబల • భవ్యతదీయసుదర్శనంబుచే
దివిభువినున్నసభ్యవిత • తిం బరికల్పితసాధులోచనో
త్సవవిధిఁ నై నితాంతముది • తత్వముఁ జెందఁగఁజేసె నంతటన్. 18

భా. హరి=కృష్ణునియొక్క, సొంపును, అవుఁగాదను= నిందించెడి, శ్రీమత=సంపద్గర్వముతోఁ గూడిన, ఆత్మ = తనయొక్క, వైభవము, ప్రబలఁగా, తదీయసుదర్శనంబు=శ్రీకృష్ణునిసంబంధమైన చక్రము, విదున్నసభ్యవితతిన్ = తిరస్కరింపఁబడిన సాధుజనసమూహము గలవాని, చేదివిభు = శిశుపాలుని, పరికల్పితమైన, సాధు=సజ్జనులయొక్క, లోచనోత్సవవిధిగలదై, సుదర్శనమునకు విధేయవిశేషణము. నితాంతము=మిక్కిలియు, దితత్వముఁ=ఖండితత్వమును, చెందఁగఁజేసెను=సంహరించె ననుట.

రా. హరి=ఇంద్రునియొక్క, సొంపును, అవుఁగాదను = మించిన, శ్రీమత్=సమృద్ధిమత్తైన, ఆత్మవైభవము = నిజవిభవమును, వెలార్చుచున్= ప్రకటించుచు, ప్రబలమైన, భవ్య=శుభముగల, "భావుకంభవుకంభవ్య" మని అ. తదీయ=ఆవైభవసంబంధమైన, సుదర్శనంబు చేన్ = సుదర్శనముచేత, దివి భువినున్న=ఆకాశమున భూమిని నుండిన, సభ్యవితతిన్=సురభూసురసమూహమును, పరికల్పిత, సాధు=లెస్సైన, లోచనోత్సవవిధిగలదై, నితాంతముదితత్వమున్=మిక్కిలిసంతుష్టత్వమును, చెందఁగఁజేసెను, అతఁడు = అదశరథుఁడని పూర్వపద్యమునఁ గర్త.

సీ. ఘనధర్మసుతరాజ్య • ఘటనయూళల నట్లు,
దనరుచునికి గనుఁ • గొని యసహ్య
మానసుదై వైభవ • మందరోన్మథితహృ,
ద్విషమనిషాయుతు • ద్వేషభరత

జననిగర్హ్యాచారమున కోడ కేస్లా రేయి,
మంద్రో బంధువు లన్వయాదిగుణగు
రుతమాయనాడుదు గోదరం బిట్టిచో,
నూహింప నౌచిత్యయుక్త మగు
తే. తద్విధిని మాఱియించె నత్యంతదుష్ట
మతిని దుర్యోధనుఁడు సపత్నితనయుండ
జాతశాత్రవరాజ్యవిభూతి మీఱు
టుల్లమున నించుకంతయు నోర్వలేక. 19

రా. ఘనధర్మ = అధికధర్మములుగల, సుత = రామునియొక్క, రాజ్యఘటన యందుఁగల, అశలక = అపేక్షలచేత, ఉనికి = దశరథునియునికిని, అసహ్యమాన = సహింపఁబడని, తద్వైభవ = రామునివైభవముగల, మందరచేత, ఉన్మథిత = మథింపఁబడిన, హృద్విపధి = హృదయమనెడు సముద్రమునకు, విషాయిత = కాలకూటవిషము భంగినిబుట్టిన, ద్వేషముగలది, భరతజనని = కైకేయి, గర్హ్యాచారమునకునోడక, అన్వయాదిగుణ, గురుత = గురుత్వమును, మాయనాడుదురో = తూలింతురో, దరంబు = భయము, "దరోస్త్రియాంభయేశ్వభ్రే" అని అ. ఔచిత్యయుక్తము = ఉచితము, అనక = ఇటనివిచారింపక, తద్విధిక = అపట్టాభిషేకవిధిని, మాఱియించెను, అత్యంత, దుష్టమతిక = దుష్టబుద్ధిచేత, దుర్యోధనుఁడు, పోట్లాడువాక్యము కొనినాఁడు, సపత్ని = సవతియొక్క, తనయుండు = కుమారుఁడు, అజాతశాత్రవ = నిష్కంటకమైన, రాజ్యవిభూతిక = రాజైశ్వర్యముచేత, మీఱుట = అతిశయించుట, ఉల్లమున నించుకంతయు నోర్వలేక.

భా. ఘన, ధర్మసుత = ధర్మరాజుయొక్క, అశలక = గొప్ప ఆశచే, తత్ = అధర్మరాజుయొక్క, వైభవమనెడి, మందర = మందరపర్వతముచేత, [illegible] = ద్వేషాతిశయముగలవాఁడౌటఁజేసి, జన = లోకులచేత, నిగర్హ్య = నిందింపఁదగిన, ఆచారమునకునోడక, అన్వయాదిగుణ, గురుత = గురుత్వమును, ఏమంద్రో = ఏమందురో, మాయనాడు = మాయచేతనాడెడి, దురోదరంబు = జూదము, "పణద్యూతేదురోదరః" మని అ. ఔచితి = ఔచిత్యముతోడ, అయుక్తము = రహితము, అనుచితమునకు [illegible], తద్విధిక = అమాయామ్యూతవిధిచేత, సపత్నిత = శత్రువుగాఁజేయఁబడిన, "రిపౌవైరిసపత్నారిద్విషద్ద్వేషణదుర్హృదః" అని అ. నయుండు = నీతిగలవాఁడు, దుర్యోధనుఁడు, అజాతశాత్రవ = ధర్మరాజుయొక్క, రాజ్యవిభూతినిమీఱుట నోర్వలేక మాఱియించెనని క్రిందటికన్వయము.

సీ. అవ్వేళ భవితవ్య • తానుసారితఁ బ్రియు,
కైతవదాసీకృ • తాతిమన్యు
గళితప్రమోద యై • కృష్ణసారప్రేక్ష,
ప్రబలోగ్రతను స్వక • పటము దోఁప
మలయు దుశ్శాసన • మత్సరంబున శంకి,
తత్వంబునొంది స • త్త్వరిత యగుచు
స్వపురస్థితిఁ దనర్చు • చక్రి లీలామర్త్య,
మూర్తి నుద్దేశించి • ముదిత వలికెఁ
తే. దా మునుపుగన్న యాత్మనా • థవరశక్తి
గడు పరాజిత యై యప్డు • గానుపింప
ధర్మపాశసంయుతనిరు • త్తరనిబాధి
పతిసదైన్యేక్షితానన • పద్మ యగుచు. 20

భా. భవితవ్యతానుసారితన్ = అదృష్టానుసారము చేత, ప్రియు = ప్రియుఁడైన ధర్మరాజుయొక్క, కైతవ = జూదము చేత, దాసీకృత = దాసిగాఁ జేయఁబడ్డదై, అతిమన్యుగళితప్రమోదయై = అత్యంతశోకగ్రస్తహర్షయై, కృష్ణ = ద్రౌపది, సారప్రేక్ష = సారమైనబుద్ధిగలది, ప్రబలమైన, ఉగ్రతను = క్రౌర్యము చేత, స్వకపటము = స్వకీయమైన వస్త్రమును, దోఁపన్ = దోఁచుటకు, మలయు = తీవ్రపడుచున్న, దుశ్శాసన = దుశ్శాసనునియొక్క, మత్సరంబున, శంకితత్వంబ నొంది = మానభంగమునకు దసచెడి, స్వపుర = తనపట్టణమందుఁగల, స్థితి చేత, లీలామర్త్యమూర్తిని, చక్రిన్ = కృష్ణుని, ఉద్దేశించి = కూర్చి, తా, మును పు, కన్న = ఎఱిఁగిన, ఆత్మనాథులయొక్క పరమైన శక్తి, నిజాధిపతులచేతను సదైన్యమౌనట్లుగా కడమ సులభము.

రా. ప్రియమైన, కైతవ = కపటముగల, దాసీ = మందరచేత, కృతమయిన, అతిమన్యు = అత్యంతక్రోధము చేత, గళితప్రమోదయై, కృష్ణసారప్రేక్ష = హరిణేక్షణయైక, "కృష్ణసారరురున్యంకురంకుశంబరరౌహిషాః" అని అ. మలయు = మలయునట్టి, దుశ్శాసన = అణఁచశక్యముగాని, మత్సరంబును, ఆశంకితత్వంబును = మత్సరమునకు విశేషణము, పొంది, స్వపురస్థితిక్ = తనయుండుట, చక్రి = విష్ణువుయొక్క, లీలామర్త్యమూర్తియైన రాముని, ఆత్మనాథ = దశరథునియొక్క, పరశక్తి = పరసామర్థ్యము, పరాజితయై = పరులచేత నసాధారణీయమైనదైయనుట, ధర్మపాశముచేత, సంయుత = బద్ధుఁడై, నిరుత్తరుఁడైన, నిజాధిపతి = దశరథునిచేత, కడమ సమము, పలికెను = క్రియ.

చ. వినుము దయాభివృద్ధిఁ బ్రభ • వింపఁగ సిద్ధుఁడు వేఁగరాజు ము
త్తనయుఁడు నాకమూఁపతి ము • దంబున బూఁన్పమున ననుగ్రహిం

చినవరలాభ మిప్పు డిటు ♦ సేసె నిజాత్మ నుపేక్ష మానిని
సునియతి నిల్పు మానహాని ♦ సోఁకక యుండఁగఁ జేసె యిత్తఱిన్. 21

రా. వినుము, ఉదయాభివృద్ధి = అభ్యుదయాభివృద్ధి, మత్ = నాయొక్క, తనయుఁడు ధరయేలు రాజు, నాకు, మాపతి = మాయొక్క పతి దశరథుఁడు, అనుగ్రహించిన = ఇచ్చిన, వరలాభము = వరప్రాప్తి, ఇప్పుడు, ఇటు సేసెన్ = రాజ్యము గైకొను నట్లుగాఁ జేసెను, ఆత్మయందు నుపేక్షమాని, ఆన = తండ్రియాజ్ఞ, హానిసోఁకకయుండఁగఁ జేసి, నీ = నీయొక్క, సునియతి = నియమమును - పుత్త్రీధర్మమును, నిల్పుము.

భా. వినుము, దయాభివృద్ధి, ఇద్ధరయేలు రాజు = ధృతరాష్ట్రుఁడు, మత్తనయుఁడు = మత్తునియొక్క నీతివంటి నీతిగలవాఁడు - అవివేకియనుట, నాకు, ఉమాపతి = పరమేశ్వరుఁడు, అనుగ్రహించిన = ఇచ్చిన, వర = పతులయొక్క, లాభము, ఉపేక్ష సేసెనని యన్వయము. మానిని = మానవతులయొక్క, సునియతినిల్పు, మానహాని = మానభంగము, సోఁకకయుండఁగా.

ఉ. ఏకము నీ వెఱుంగనిది ♦ యెయ్యది సర్వవిదుండ వీవు సో
త్సేకనిరూఢి నెల్లెడల ♦ శ్రీపసనాతనయుం డుదంచితా
స్తోకవిభూతిఁ బూజ నొరు♦చొప్పున నీయెడ నుండవచ్చునో
నీకును గావునన్ మదిగ♦ణింపఁగ నెమ్మెయిఁ గాన దిక్కొకన్. 22

భా. సోత్సేకనిరూఢిన్ = అతిశయయుక్తప్రౌఢిచేత, శ్రీప - సనాతన - సంబుద్ధులు. ఎల్లెడలనుఁ దుదువు, కావున్ = ననురక్షింపుమా, ఎమ్మెయిన్ = ఏయుపాయమునకైనను, దిక్కు గానను.

రా. శ్రీపసన్ = ఐశ్వర్యాతిశయముచేత, నాతనయుండు, ఉదంచిత, ఒరుచొప్పునన్ = ఆమాత్యాదులరీతిని, కావునన్ = అటుగనుక, కాన = అడవి, దిక్కు, వనవాసమునకుఁ బొమ్మనుట.

సీ. ఇట్లు వల్కెడు నంత ♦ హృదయసాహసమ్మున,
దాక్షిణ్యము లవంబు♦దనకులేమిఁ
దోరంపుబిరుసున ♦ దుశ్శాసనుఁడవని,
విభుమ్మారకునికి భా♦షింప నితని
కే నన్నపనిసేయు ♦ టెంతయు నభిమతా,
ర్థం బని కని యవా♦సెణ మగువన
వాసస్థితినిఁగూర్పు ♦ స్వాంతవర్తనమున,
స్వీతగర్హ్యాణభయ♦నిష్ఠఁ దోఁప

తే. రామ కపటభావం బొందు • నేమియు నుజ
నింప దేమన నెంతటి • పెంపు నీదు
నెమ్మనమునందు నెఱయ న్యా • యమ్ము పాదు
కొలువు భూతభవద్భవ్య • గురుమహాజ్ఞ. 23

రా. ఇట్లు పల్కెడునంత=ఇపుడు తాఁబల్కెడుపాటి, హృదయసాహసమున, దాక్షిణ్యము, లవంబు దనకు లేమిన్ = ఇంచుకంతేనిఁ దనకుండకుండుటఁబట్టి, తోరంపు బిరుసున, దుశ్శాసనుఁడు అవని=శిక్షింపశక్యముకానివాఁడవని యు, విను = దశరథునియొక్క, ఊరకునికిన్ = మాటాడకుండుటను, భావింపన్ = విచారింప, ఇతనికిన్ = ఈ రాజునకు, ఏనన్నపనిసేయుట= = రాజ్యము విడిచి వనవాసమునకుఁబోవుట, ఎంతయు నభిమతార్థంబని, కని= తెలిసి, అవారణమగు=అన్యశంక లేకయునుట, వనవాసమనెడు స్థితియందు, అన్వితి=అనుసరింపఁబడ్డ, గర్హణభయ = పితృవచనోల్లంఘననిందాభియముగల, నిష్ఠన్ = సౌజన్యమునుట, తోఁపన్ = ప్రకాశింపఁగా, స్వాంతవర్తనమును గూర్పుమనియన్వయము. వనవాసమునకుఁ బూనుమనుట, రామ=సంబుద్ధి, నీదు = నీయొక్క, నెమ్మనమునందుఁ గపటభావం బొందు నేమియు జనింపదు, ఇది స్తోత్రపూర్వకముగా వనవాసమునకుఁ బురికొలుపుట, భూత=అయిన, భవత్=నీయొక్క, భవ్యగురు=పూజ్యుఁడైన తండ్రియొక్క, మహాజ్ఞచేత, నెఱయన్=ఇంకఁబడిలముగా, న్యాయమ్ము = న్యాయమానె, ఇది తద్భవపదము. నెమ్మనమునందుఁ బాదుకొలుపుమని యన్వయము.

భా. ఇట్లువల్కెడు, అంతన్=అంతటిలోన, దుశ్శాసనుఁడు, అవనివిభునూరకునికిన్=ధృతరాష్ట్రునియూరకునికిచేత, ఏను, అన్నపని=దుర్యోధనునిపని, చేయుట, అవారణన్=అడ్డగింపులేని, మగువన్=ద్రౌపదిని, అవాఃస్థితిన్ = వస్త్రరహితమైన స్థితిని, కూర్పు స్వాంతవర్తనమునన్ = విగతవస్త్రఁజేయుటలఁపునఁగు, భీత=పోఁగొట్టఁబడిన, గర్హణభయముగల, నిష్ఠన్=తలపెట్టుటచేత, తోఁపఁగా, రామకున్ = ద్రౌపదికి, అపటభావంబు=వస్త్రరాహిత్యము, ఏమియును జనింపదు, అయమ్మ = ద్రౌపది, పాదుకొలుపు=తలఁచునట్టి, భూతభవద్భవ్యగురు = భూతభవిష్యద్వర్తమానములకుఁ గర్తయైనహరియొక్క, మహాజ్ఞయొంతటిపెంపు నీదు, అని కవివాక్యము.

సీ. తొల్లి యొకప్పు డొం • డును గన్నయది గాక,
తనరునాయరిదివ • ర్తనకు మెచ్చి
స్వపరమహారాజ్య • సంపదల్ భూనాయ,
కుఁ డొసంగ రామ చే • కొన్న దానఁ

దజ్జ్యేష్ఠసుతుఁ డవా ♦ ప్తవిషాదతను జెంది,
సుగుడ నమందాక్ష ♦ మాయచేత
గురుదత్తరాజ్యంబు ♦ హరియించెదో దూయ,
మాను లై జనులు లో ♦ కోనఁ దిట్ట
ఆ. ననికృతాత్మగురువ ♦ చోనుపాలనునాత
తప్రభావు ననఘు ♦ ధర్మసూతి
నంద యోటువడిచి ♦ యాచతుర్దశవర్ష
భోగ్యమగు ప్రవాస ♦ మునకుఁ బనిచె. 24

భా. తనరు = ఒప్పుచున్న, అయిరివవర్తనకున్ = అయక్షయవస్త్రములకు, మెచ్చి, స్వ = తనయొక్క, వరులనుమహారాజ్యసంపదలను, భూనాయకుఁడు = ధృతరాష్ట్రుఁడు, ఒసంగ, రామ, ద్రౌపది, చేకొన్న, దానన్ = ఆచేకొనుటచేత, తత్ = ఆ ధృతరాష్ట్రునియొక్క, జ్యేష్ఠసుతుఁడు, అవాప్త, విషాదతన్ = ఖిన్నత్వమును, చెంది, అమందమైన, అక్షమాయచేత, "రథోరథస్యావయవేపాచికేప్యక్షమింద్రియ" మ్మని. దోదూయమానులై = మిక్కిలిఁ బరితపించుచున్నవారై, అనికృత = తిరస్కరింపఁ బడని, ఆత్మ = తనయొక్క, గురు = అధికమైన, వచోనుపాలనన్ = వాక్యపాలనగల వాని, ధర్మసూతిన్ = ధర్మజాని, అంద = అపునర్ద్యూతమునందే, అచతుర్దశవర్ష = పదునాలుగవయేఁటిపర్యంతము, పదుమూఁడేఁడులు నిండుదనుక ననుట, భోగ్యమగు ప్రవాసమునకుఁ బనిచెను.

రా. తొల్లి = పూర్వమందు, చేకొన్నదానను, తత్ = ఆదశరథునియొక్క, జ్యేష్ఠసుతుఁడవు, ఆప్త = పొందఁబడ్డ, అమందాక్ష = లజ్జారహితమైన, "మందాక్షం హ్రీస్త్రపావ్రీడా" అని అ. మాయచేతన్ = కపటవర్తనచేత, హరియించెదో = తీసికొనెదవా, దూయమానులై = పరితపించుచున్నవారలై, అని, ధర్మసూతిన్ = ధర్మమునకుఁ గారణమైన రాముని, అంద = ఆమాటయందే, ఓటువడిచి = ఓడించి-నిరుత్తరునిఁ జేసి యనుట, ఆ, చతుర్దశవర్ష = పదునాలుగేండ్లు నిండుపర్యంతమును, "ఆఙ్మర్యాదాభివిధ్యోః" అని అభివిధ్యర్థము. భోగ్యమగు ప్రవాసమునకుఁ బనిచెను.

సీ. అతఁడు తద్వచనాను ♦ సృతి నాత్మసామ్రాజ్య,
మొకవికారములేక ♦ యుజ్జగించి
ప్రియతరానుజకళ ♦ త్రయుతంబుగా నుగ్ర,
కాననంబునకు నే ♦ గంగ నంత
వత్సరాములపత్తృ ♦ వర్తనల్ జనులకు,
నప్రకాశంబుగ ♦ నాచరింపఁ

బూని యరిగె దయ్యా ♦ మానెమ్మనంబుల,
వేడుక లన్నియు ♦ వృథ చనంగ,
తే. జేసితె కటకటా యంచుఁ ♦ జింతఁ జాల
వగచువారును బతిఁ దిట్టు ♦ వారు నగుచుఁ
బౌరవృద్ధులు వెనువెంటఁ ♦ బాయ కరిగి
రతఁడు వారల మగుడంగ ♦ ననిచి చనియె. 25

వ. అంత. 26

రా. అతఁడు=రాముఁడు, తద్వచనానుసృతిన్ = కైకవాక్యానుసరణముచేత, అనుజకళత్రయుతంబు గాన్=లక్ష్మణసీతలతోఁగూడ, ఉగ్రకాననంబునకు నేఁగంగన్=వనవాసమునకుఁ బోఁగా, అంతన్=అసమయమందు, జనులనెడుమాట, వత్స-రామ-రెండును సంబుద్ధులు. అరిగెదయ్యా=పోవుచున్నావుగదా, మానెమ్మనంబుల, అతఁడు=రాముఁడు, వారలను=అపౌరవృద్ధులను, మగుడంగ ననిచి చనియెను.

భా. అతఁడు=ధర్మరాజు, తద్వచనానుసృతిన్ = అసుయోధనువాక్యానుసారమునను, అంత, వత్సర = పదుమూఁడవయేఁటియందుఁగల, అమలసత్పత్రివర్తనలను, అప్రకాశంబుగ నాదరింపన్=అజ్ఞాతవాసమునకు ననుట, అరిగెను, దయ్యమా=జనుల విచారవాక్యము, కడను సరి.

ఆ. పుత్త్రమోహమున వి ♦ భుండు పోయినపోక
కును వగచుచు మఱియుఁ ♦ గూడ వచ్చి
కడుఁ బ్రయాణవిఘ్న ♦ కరు లగుభరతము
ఖ్యులఁ బ్రయత్నమున మ ♦ గుడ్చి వెసను. 27

భా. విభుండు పోయినపోకకున్ = ధృతరాష్ట్రుఁడు నడిచిననడవడికకు, ప్రయాణ=శీఘ్రగమనమునకు, విఘ్నకరులగు, వృద్ధులగుటచే శీఘ్రగమనము గూడదనుట, భరతముఖ్యులన్=భీష్మబాహ్లీకాదులను, ప్రయత్నమున మగుడ్చి, చనియెనని క్రిందటిపద్యమునఁ గ్రియ.

రా. పుత్త్రమోహమున, విభుండుపోయినపోకకున్=దశరథుఁడు నొచ్చిపోవుటకు, వగచుచు, ప్రయాణవిఘ్నకరులగు=తిరిగి పట్టణమునకు రమ్మనువారి ననుట, భరతముఖ్యులన్=భరతాదులను, కడమ సరి.

చ. బహులవనచిత్రకూటముఖ ♦ పర్వతచక్ర మతిక్రమించి వి
శ్వహితుఁడు దండకాశ్రమని ♦ వాసు లెదుర్కొని కొంచుఁబోవఁ ద
త్స్పృహితసపర్యఁ దై యలరెఁ ♦ బావని యాత్మవిశుద్ధ సత్త్వవి
గ్రహఘనలక్ష్మి చూపఱకుఁ ♦ గన్నులపండువు గాఁగ నంతటన్. 28

రా. బహువనములుగల, చిత్రకూటముఖ=చిత్రకూటము మొదలయిన, పర్వతములయొక్క, చక్రము=సమూహమును, అతిక్రమించి, విశ్వహితుఁడు=రాముఁడు, దండకాశ్రమనివాసులు=మునులు, కొంచుఁబోవఁగా=తోడ్కొనిపోఁగా, తత్=ఆ మునులచేత, ప్రహిత=కృతమైన, సపర్యుఁడై = పూజగలవాఁడై, "సపర్యార్చార్హణం బలిః" అని అ. ఆత్మ=తనయొక్క, విశుద్ధసత్త్వగుణముగల, విగ్రహ=శరీరముయొక్క, "శరీరంవర్ష్మ విగ్రహః" అని అ. ఘనలక్ష్మి, పావని=పవిత్రమైనది, లక్ష్మికి విశేషణము, చూపఱకుఁ గన్నులపండువుగాఁగ నలరెను.

భా. బహువనములచేతఁ జిత్రములైన, కూటముఖ=శిఖరాదులుగల, "కూటోస్త్రీశిఖరంశృంగ" మని అ. పర్వతచక్రమును, విశ్వహితుఁడు = ధర్మరాజు, దండకశ్=సమీపమునను, ఆశ్రమనివాసులు, అలరెను, పావని=భీముఁడు, "పవనస్యాపత్య" మ్మను నర్థమందు అతఇఞ్-అనియిఞ్ ప్రత్యయాంతము. ఆత్మ=తనయొక్క, విశుద్ధసత్త్వ=మంచిబలిమిగల, విగ్రహలక్ష్మిచేత, కన్నులపండువుగాఁగ, కిమ్మీరునిఁ గూల్చెననుపర్యంతము నేకయోజన.

క. సతియును దానును నతివి
శ్రుత మగుతనబలిమి నమిత ♦ సుమనఃకిమ్మీ
రతరశ్రీద్యుత మగునతి
వితతాటవిఁ గొంకులేక ♦ విహరించుతఱిన్. 29

భా. సతియును దానును=ద్రౌపదియును దానును, తనబలిమిచేత, నమిత=అణఁపఁబడిన, సుమనః=దేవతలుగల, కిమ్మీర=కిమ్మీరుఁ డనురాక్షసునియొక్క, తరః=బలిమియొక్క, "ద్రవిణంతరస్సహోబలశౌర్యాణి" అని అ. శ్రీ=సంపదచేత, ద్యుత=అదరింపఁబడినదైన, అటవియందు.

రా. సతియును దానును=సీతతోఁగూడి, బలిమిన్=బలిమిచేత, అమితసుమనః=అధికపుష్పములచేత, "స్త్రియస్సుమనసః పుష్ప" మ్మని అ. కిమ్మీరతర=మిక్కిలిఁగర్బురవర్ణమైన, "చిత్రకిమ్మీరకల్మాషశబలైతాశ్చకర్బురే" అని అ కడమ సరి.

శా. దోరాస్ఫాలకరాళితోద్ధతివిరా♦ధుఁ నీలశైలోపముం
దారధ్వానయుతాట్టహాసవిసర♦ద్దంష్ట్రామయూఖాళిఁ గి
మ్మీరాభిఖ్యుఁ దనర్చు రాక్షసుమద♦మ్మిద్ధోత్కు లాఁకోపదు
ర్వారాసృష్టమహీజుఁడై వదరుగ♦ర్వగ్రస్తుఁ గూల్చెన్ ధరన్. 30

రా. దోః=భుజములయొక్క, "దోః ప్రవేష్టోభుజోబాహుః" అని వి. ఆస్ఫాల=మల్లఁచరుచుటచేత, కరాళిత=అతిభయంకరముగాఁ జేయఁబడిన, ఉద్ధతిన్=ఔ

ద్ధత్యము గలవాని, తార=అధికమైన, "తారోఽత్యుచ్చైః" అని అ. ధ్వాన=ధ్వనితోడ, "ధ్వనిధ్వానరవస్వనాః" అని అ. యుత=కూడిన, అట్టహాసముచేత, విసరత్=వ్యాపించుచున్న, దంష్ట్రా=కోఱలయందుఁ గల, మయూఖాళిన్=జ్వాలాపరంపరలచేత, "మయూఖస్త్విట్కరజ్వాలా" అని అ. కిమ్మీరాభిఖ్యన్=చిత్రవర్ణమైన కాంతిచేత, "అభిఖ్యానామశోభయోః" అని అ. తనర్చు రాక్షసుని, ఆటోప=వేగముచేత, దుర్వారమగునట్టుగా, ఆకృష్ట=అపహరింపఁబడిన, మహీజాఁడై=సీతగలవాఁడై, మదమువల్ల, మ్లిష్ట=స్పష్టముగాని, "అథమ్లిష్ట మవిస్పష్ట" మని అ. ఉక్తులు=మాటలను, వదరు=వదరెడి, గర్వగ్రస్తుని, విరాధున్=విరాధుఁడనెడివాని, కూల్చెను.

భా. దోరాస్ఫాలకరాళితోద్ధతియొక్క, విరాధున్=ప్రాప్తిగలవాని, "రాధ సంసిద్ధౌ" అనుధాతువున ఘఞంతము. విరాధున్= ధూర్తునినని కూఁ జెప్పవచ్చును. "రాధోమృగయముష్టయోః" అని వి. కిమ్మీరాభిఖ్యఁ దనర్చు రాక్షసున్=కిమ్మీరుఁడను రాక్షసుని, ఆకృష్ట=లివిదీర్ణఁబడిన, మహీజుఁడై=వృక్షములు గలవాఁడై, కడమ సులభము.

తే. ఆనిశాటుఁ డట్లు ♦ హతుఁ డయి దేవతా
తుష్టిఁ జేసి వారు ♦ దొడఁగినట్టి
విపినవాసకార్య ♦ మవిఘ్నమై సాఁగఁ
బ్రథమహత మగుబలి♦పశువుఁబోలె. 31

రెంటికి సమము సులభము.

వ. అది యట్లుండె మహారణ్యంబు దఱియం జొచ్చి యా రాజమూర్ధన్యుండు.

భా. ఆరాజమూర్ధన్యుండు=భీముఁడు.

రా. ఆరాజమూర్ధన్యుండు=రాముఁడు.

క. ఈ తెఱఁగున సతితోఁ స
భ్రాతృకుఁడై నరుసఁ జని ప్ర♦పంచితసుమనో
ద్వైతవనభూములందుఁ బ్ర
భూతామోదమున నెలమి ♦ వొందుచు నంతన్. 33

రా. సతితోన్=సీతతోఁగూడ, సభ్రాతృకుఁడై=లక్ష్మణసహితుఁడై, ప్రపంచిత=విస్తరింపఁబడ్డ, సుమనః=పుష్పములతోడ, అద్వైత=ఐక్యము గల, వనభూములందు, పుష్పితవనములయం దనుట, ఎలమిఁ బొందుచు.

భా. సతితోన్=ద్రౌపదితోఁ గూడ, సభ్రాతృకుఁడై=రాజాదులతోఁ గూడినవాఁడై, ప్రపంచిత=ప్రసిద్ధులైన, సుమనః=సజ్జనులుగల, ద్వైతవనభూములందు, ప్రభూత=ప్రముఖమైన, కడమ సరి.

చ. కొలుచువచః ప్రసంగముల ♦ ముందరఁ గాఁగలకార్యరేఖ పెం
పెలయఁ బరాత్మచింతనసు♦హృచ్ఛరభంగసుతీక్ష్ణకుంభజా
దులహితశాసనక్రమము♦తోఁ జరియించెద రత్యనూనత
త్కలితబహూపచారశత♦తంబున రంజిలి యంచు నెంచుచున్. 34

భా. ముందరన్=అజ్ఞాతవాసమునకుఁ దరువాత, కాఁగలకార్యరేఖ=యుద్ధమునుట, పర=పరులైనదుర్యోధనాదులయొక్కయు, ఆత్మ=తనయొక్కయు, చింతన్=బలాబలవిచారముచేత, అనుహృత్=శత్రువులయొక్క, శరభంగమందు, సుతీక్ష్ణ=ప్రచండులైన, కుంభజాదులు=ద్రోణాదులు, అహిత=దుర్యోధనునియొక్క, శాసనక్రమముతో, అత్యనూన=పరిపూర్ణముగా, తత్కలిత=ఆదుర్యోధనకృతమైన, రంజిలి, చరియించెదరు=క్రియ, అంచు=ఎంచుచును.

రా. ముందరఁగాఁగలకార్యరేఖపెంపు, ఎలయన్=ప్రకాశింపఁగా, పరాత్మచింతన=పరమాత్మధ్యానమునకు, సుహృత్=బంధువులైన, ధ్యానముతోఁ గూడినవారనుట, శరభంగ, సుతీక్ష్ణ, కుంభజ, అగస్త్యుఁడు, ఆదుల=మొదలైనవారియొక్క, హితశాసనక్రమములోన్=హితోపదేశానుచారమున, రతి=వేడుకచేత, అనూన=అధికమానట్లుగా, తత్కలిత=అమునికృతమైన, రంజిలి చరియించెదను.

సీ. కడుఁ దన్మహాశ్రమ♦గమనోదితోత్సాహుఁ,
డయ్యె నాసమయంబు♦నందు నమిత
తుంగహృద్రిపుశర♦భంగమునీశ్వరు,
నంబకమున్మహి♦మాస్పదమును
ఘనతపశ్శక్తిఁ దె♦మ్మని విధి దయచేసి,
వెస జిష్ణుఁ బంచెఁ ద♦ద్దేశ వచ్చి
తత్పితామహుఁడు స♦త్యవిధానుఁ డట్లంప,
నాఘనుఁ డింద్రకీ♦లాశ్రమప్ర
తే. వేశ మొనరించి యమ్మౌని♦విభుని కేను
నఖిలనుతుని భజించెద♦యాత్వరాతి
రాముఁ డాదిత్యకులభర్త♦రమణ వచ్చి
కరుణ సేయు నంతకుఁ దగు♦గట్టితాల్మి. 35

రా. తత్=ఆశరభంగాదులయొక్క, మహాశ్రమములఁగూర్చి, గమన=తర్లిపోవుటకు, ఉదిత=పుట్టిన ఉత్సాహముగలవాఁడాయెను, నమిత, తుంగ=పొడవులైన, హృద్రిపు=అంతశ్శత్రువులుగలవాని, అంబక=నేత్రములకైన, మున్మహిమ=సంతో

పాతిశయమునకు, ఆస్పదమును, నేత్రోత్సాహమైనవానినను. "అంబకంనేత్రశర యోః" అని వి. ఆస్పదశబ్దము నిత్యనపుంసకము, ఘనమైనతపశ్శక్తిగలవాని శరభంగ మునీశ్వరుని, బిమ్మని=పిలుచుకరమ్మని, విధి=బ్రహ్మదేవుఁడు, జిష్ణుణ్=ఇంద్రుని, పంచెన్=అంపెను, తద్వేళవచ్చి=తదుచితవేళ రాఁగానను, సత్యవిధానుఁడు తత్పి తామహుఁడు, అట్లు-ఆంపఁగా=అలాగు చెప్పియంపఁగా, అఘనుఁడు=శరభంగుఁడు, అనుమాట, ఇంద్ర=సంబుద్ధి. కీల=అగ్నిజ్వాల యందుఁగల, "ద్వయోర్జ్వాలకీలౌ" అని అ. ఆశ్రమప్రవేశ మొనరించి, అబ్ధిదన్=బ్రహ్మదేవుని, భజించెదను, యాతు రాతి=రాక్షసవైరి, "యాతురక్షసి" అని అ. రాముఁడు వచ్చి, కరుణసేయునంత కున్=నాకుఁదనసేవనను గ్రహించుదనుక, గట్టితాల్మి తగున్=విలంబమునువహింపఁదగు ననుట, ఇందుకుభావము రాముఁడు శరభంగాశ్రమమునకు వచ్చెడివేళ బ్రహ్మ యింద్రు నిఁబంపి శరభఁగునిఁ బిలిపింపఁగా నాయన రాముని సేవించిననుక నగ్నిప్రవేశము చేసి బ్రహ్మసన్నిధికి వచ్చెననుట.

భా. తత్=ఆయొన్నిక చేత, మహాశ్రమగ=అధిక శ్రమమునుబొందిన, మనః= మనస్సుచేత, దితోత్సాహుఁడయ్యెన్=ఖండితోత్సాహుఁడాయెను, ఆసమయంబు వందు, అమితమ్ములైన, తుంగహృత్=ఉన్నతచిత్తులైన, రిపు=శత్రులయొక్క, శర ములను, అమితపదము శరవిశేషణము, భంగమున్=భంగించెడిదాని, ఈశ్వరునంబక ముశ్=పాశుపతాస్త్రమును, మహిమకు, అస్పదమైనదాని, ఘనతపశ్శక్తిచేత, విధి దయచేసి=మంత్రవిధానము నుపదేశించి, సత్యవిధానుఁడు=వ్యర్థముగాని శాసనముగల వాఁడు, తత్పితామహుఁడు=వ్యాసమునీశ్వరుఁడు, తద్వేళవచ్చి=అధర్మరాజువిచార వేళయందువచ్చి, జిష్ణున్=అర్జునుని, పంచెనని క్రిందటికన్వయము. అట్లంపన్=ఆ రీతినంపఁగా, అఘనుఁడు=అర్జునుఁడు, ఇంద్రకీలాద్రియందున్న యాశ్రమప్రవేశ మొనరించి, అబ్ధిధిన్=అమంత్రవిధానముచేత, సురేశున్=ఇంద్రుని, భజించెను, దయాత్వరా=కృపాతిశయముచేత, అతిరాముఁడు=మిక్కిలి నభిరాముఁడు, ఆదిత్యకుల భర్త=దేవతాపతియైన యింద్రుఁడు, కరుణసేయునంతకున్=ప్రసన్నమగుపర్యంతము, తగు=తగిన, గట్టితాల్మిచేత, భజించెనని క్రిందటికన్వయము.

తే. ప్రీతి వచ్చి నాకీశుఁడు ♦ నాతపోవి
భూతిఫలము దా నైయత్య♦పూర్వవృత్తి
నధికశివమనురూపస♦స్నిధి యొనంగ
నతని నంచి కృతార్థుండ ♦ నగుదు ననుచు. 36

భా. ప్రీతివచ్చి, నాకీశుఁడు=ఇంద్రుఁడును, ఆతపోవిభూతియొక్క ఫల మును, తాన్=తాను, నైయత్యపూర్వ=నియతత్వపూర్వమైన, వృత్తిన్=వర్తనగల

దాని, అధికమైన, శివమనురూప=శివమంత్రరూపమైన, సన్నిధి=లెస్సైనవిధానమును, పెన్నిధివంటిపంచాక్షరి యనుట, ఒసంగన్=ఇచ్చినను, అతనిన్=ఇంద్రుని, అంచి=అంపి, కృత=చేయఁబడ్డ, అర్థ=శివారాధనరూపప్రయోజనము గలవాఁడను, అగుదుననుచు, ఇంద్రుఁడు శివమంత్రోపదేశము చేసినతర్వాత నర్జునుఁ డీప్రకారమున, దలంచెను.

రా. ప్రీతివచ్చి=సంతోషమువచ్చి, నాకు, ఈశుఁడు=రాముఁడు, అధికశివము=అతిశుభమైన, అనురూపసన్నిధి=నాకుఁ దగినసాన్నిధ్యమును, ఒసఁగన్=కృపచేసిన తర్వాత, అతనినంచి=అరఘునాథుని నంపినవాఁడనై, కృతార్థుండ నగుచున్=ఇలాగె బ్రహ్మలోకమునకు వచ్చెద ననుచు.

వ. యథోచితవినయోపచారపూర్వకంబుగా నింద్రుని మగుడ నంచి. 37

క. తనమనమున నెంతయు మిం
చినతాత్పర్యమున రాజశేఖరు శుభద
ర్శనునిరఘునాథుఁ దలఁచుచు
ననుపమభూయస్సమాధి నతఁడు దలిర్చెన్. 38

రా. రాజశేఖరున్ = రాజశ్రేష్ఠుఁడైనవాని, రఘునాథునిఁ దలఁచుచు, భూయః=మతియు.

భా. రాజశేఖరున్=ఈశ్వరుని, నిరఘున్=నిష్కల్మషమైనవాని, హానునిదలఁచుచు, భూయః=అధికమైన, తపస్సమాధిని దలిర్చెను.

చ. అతఁడును దత్తపోమహిమ యచ్చటిమౌనులు వచ్చి చెప్పఁగా
నతికుతుకంబునన్ వినుచు నచ్చటికిం జనియెం బరాజిత
ద్ధతివిలసద్వయోమృగయుతన్ వనలక్ష్మి నశేషలోకసం
స్తుతగుణరున్ ధరాత్మజకుఁ జూపియుఁ జెప్పియు వేడ్కసేయుచున్.

భా. అతఁడును=ఈశ్వరుఁడును, తత్=ఆయర్జునునియొక్క, తపోమహిమను, అచ్చటికిన్=అర్జునాశ్రమసమీపమునకు, పర=పరులచేత, అజిత=నివారింపఁబడని, ఉద్ధతి=ఔద్ధత్యముచేత, విలసత్=ఒప్పుచున్న, వయః=ప్రాయముగల, మృగయుతన్=కిరాతత్వముచేత, "మృగయుర్లుబ్ధకశ్చనః" అని అ. వనలక్ష్మిని, ధరాత్మజకున్=పార్వతికి, "అహార్యధరపర్వతాః" అని అ. చూపియుఁ జెప్పియు వేడ్కసేయుచును, చనియెనని క్రియ.

రా. అతఁడును = అరాముఁడును, పరాజిత=తిరస్కరింపఁబడిన-లేనిదనుట, ఉద్ధతి = ఔద్ధత్యముగల-స్థైరముగలదైయనుట, విలసత్=ఒప్పెడి, వయః=పక్షులతోడను, "ఖగబాల్యాదినోర్వయః" అని అ. మృగములతోడను, యుతన్=కూడిన,

వనలక్ష్మిన్ = శరభంగాశ్రమవిలాసమును, ధరాత్మజకున్ = సీతకు, చూపియుఁ జెప్పియు వేడ్కఁ జేయుచును, అచ్చటికి, చనియెనని క్రియ.

చ. వలసినవన్యవర్తన మవార్యగతిన్ జరిగింపుచుం బ్రవ
ర్తిలుతమిఁ బేర్చు తమ్మునియతిస్థిరభక్తిఁ బ్రమోదసంపదల్
దలకొనఁగా నరణ్యచరతన్ భజియించియుఁ దండుముఖ్యభృ
త్యులమరసంయముల్ ముదముతో మది మ్రొక్కఁ నటించె మర్త్యతన్.

రా. వన్యవర్తనము = కందమూలఫలాదికమును, జరిగింపుచున్ = ఆహారము చేసికొంచును, ప్రవర్తిలుతమిన్ = అధికారముచేత, పేర్చు = ఒప్పునట్టి, తమ్ముని = లక్ష్మణుని యొక్క, అతిస్థిర, భక్తిన్ = భక్తిచేత, ప్రమోదసంపదల్తలకొనఁగా, అరణ్యచరతన్ = వనసంచారమును, భజియించి = చేకొని, అతండు = ఆరాముఁడు, ముఖ్యభృత్యులు = ఆత్మసేవకులైన, అమరసంయముల్ = దేవమునులు, మది మ్రొక్కన్ = మనస్సులయందే మ్రొక్కఁగా, మనుష్యావతారుఁడై యున్నాఁడుగనుక, మర్త్యతను నటించెను.

భా. వలసిన, వన్యవర్తనము = వనవిహారమును, తమ్మును, అరణ్యచరతన్ = కిరాతత్వమును, భజియించియు = పొందినవారయ్యు, తండుముఖ్యభృత్యులు = నందిప్రముఖసేవకులును, "తండునందినానందికేశ్వరే" అని అ. అమరఁగా, సంయముల్ = మునులు, ముదముతో మదిన్ = సంతోషముతోఁ గూడినమనస్సుచేత, మ్రొక్క, మర్త్యతన్ = మనుష్యరూపమున, నటించెన్ = వర్తించెను.

వ. అని యట్లుండె నట్టిసమయంబున. 41

చ. బిరుదునఁ బేర్చు దేవరిపుభీమవరాహవపుష్కరాక్షసుం
దరసవిశేషధామసముదంచితసత్త్వమయాంగరాజకుం
జరకుధరాకృతిం బ్రబలుసర్వపలాశిచయంబు గూల్చును
స్థిరునినుమావిభుం డనుపమతిన్ వెనుదాలెదమోదరంబునన్. 42

భా. దేవ = దేవతలకు, రిపు = శత్రుఁడైనవాని, భీమ = భయంకరమైన, వరాహవపుష్క = సూకరాకారముగలిగిన, రాక్షసున్ = మూకాసురుననుట, తరస = మాంసముయొక్క, "పిశితంతరసంమాంస" మ్మని అ. విశేష = భేదమునకు. శ్రీవ్యనకనుట, ధామ = స్థానమైన, సముదంచిత = ప్రకాశించుచున్న, సత్త్వమయ = బలప్రచురమైన, ప్రాచుర్యమున మయట్టు, అంగరాజకున్ = శరీరశ్రేష్ఠముగలవాని, చర = చరించెడి, కు ధరాకృతిన్ = పర్వతాకారముచేత, ప్రబలెడువాని, సర్వ, పలాశిచయంబు = వృక్షసమూహమును, "పలాశిద్రుద్రుమాగమాః" అని అ. కూల్చుగుస్థిరుని, వరాహవ

పుష్కరాక్షునని క్రిందటికన్వయము. ఉమావిభుండు = ఈశ్వరుఁడు, దను=అణంచుటకుండుఁగల, ఆదరంబున వెనుదోలెను, రాక్షసుల్ తెరసవిశేష, అంగరాజకుక్ చరకుధర, అనెడిరిక్కుల సంధిలక్షణము. క. 'వాంతము లైనపదంబుల, పొంతం బై నున్నశబ్దములకచటతప, ల్దాంతి గజడదబ లగున, య్యంత నకారంబు సున్న యభిన వదండీ' యని యాంధ్రభాషాభూషణము.

రా. దేవరిపుభీమ, వరాహవ = శ్రేష్ఠయుద్ధముగలవాఁడా, "సంగ్రామాభ్యాగమాహవాః" అని అ. పుష్కరాక్ష-రాజీవాక్ష, "బిసప్రసూనరాజీవపుష్కరాంభోరుహాణిచ" అని అ. సుందరముసై, సవిశేషధామ=విశేషతేజస్సహితముసై, సముదంచిత=పూజితముసై, సత్త్వమయ = సాత్త్వికగుణప్రధానముసైన, అంగముగలవాఁడా, రాజకుంజర = రాజశ్రేష్ఠుఁడా, "సింహశార్దూలనాగాద్యాః పుంసిశ్రేష్ఠార్థగోచరాః" అని అ. ఇవిసంబుద్ధులు. ప్రబలు=ప్రబలెడి, సర్వ, పలాశిచయంబు=రాక్షససమూహమును, నిను, మావిభుండు=మాధవుఁడు, అను=అనెడి, మతిక్=మతిచేత, వెనుతోలెదము.

సీ. అని కోర్కిమీఱ ని ♦ జాలోకవసు లతీ,
తాశ్రమాలయులు ద ♦ న్ననుసరింప
నవనిభూదారాను ♦ యానోచితాధ్వని,
క్షిప్తాంఘ్రిగతులను ♦ జెన్నుమిగుల
నాత్మభక్తునిసత్త్వ ♦ మరసి ప్రోచుటకు రా,
జవతంసుఁ డట్లు వ ♦ త్సలత నేఁగి
యావనక్రోడంబు ♦ నం దాతపస్వియుఁ,
దానును గూడ స ♦ త్ఫలత నొప్ప
తే. నంబకము లేసిరి వహించె ♦ నది తదుభయ
సంగరాగమనోర్జితో ♦ త్సవధురాని
మిత్తతఁ గరంబు నుతి గాంచి ♦ మించె నప్పు
డోగిఁ దదన్యోన్యజన్యము ♦ ద్ద్యోతి యగుచు. 43

రా. అని=ఇట్లని, అవనిభూ=సీతయొక్క, ఉదారమైన, అనుయాన=కూడవచ్చుటకు, ఉచితమగునట్టుగా, అధ్వ=మార్గమందు, నిక్షిప్త=పెట్టఁబడిన, అంఘ్రి=పాదములయొక్క, గతులచేతఁ జెన్నుమిగులునట్టుగా, ఆత్మభక్తుని=శరభంగునియొక్క, సత్త్వము=సత్త్వగుణమును, ఆవనక్రోడంబునందుఁ = వనమధ్యమందనుట. "క్రోడస్సూకరపాత్రంగోః క్రోడః క్రోడంచవక్షసి" అని అ. ఆతపస్వియుదానునుగూ

ఉన్ = శరభంగరాములు సంధింపఁగా, సత్ఫలతన్ = లెస్సఫలము గలవాటచేత, ఒప్పెడి, అంబకములు = కన్నులు, ఏసిరి = ఏయొప్పిదమును, వహించెను, అది = అయొప్పిదము, తదుభయ = ఆయిద్దఱియొక్క, సంగమంను రాగముగల, మనః = మనస్సుచేత, ఆర్జిత = సంపాదింపఁబడ్డ, ఉత్సవధురా = ఉత్సవాతిశయమునకు, "ఋక్పూర్బ్భూః పథామానక్షే" అనుసూత్రమున టచ్ప్రత్యయాంతము. నిమిత్తతన్ = సూచకమగుటచేత, తత్ = ఆశరభంగరాములయొక్క, అన్యోన్యజన్య = ఒకరొకరివలనఁ బుట్టిన, ముత్ = సంతోషముచేత, ద్యోతియగుమన్ = ప్రకాశింపుచున్నదై, అదియొప్పిదము మించెనని యన్వయము. ఇందుకు భావము శరభంగుఁడు రాముఁడును గూడఁగాఁ గన్నుల వికాసమేదికలదో యావికాసము వారిమనస్సులయందలియుత్సవమును సంతోషమునను దెలిపెననుట.

భా. అని = యుద్ధమందుఁగల, కోర్కి మీఱఁగా, నిజాలోకపరులు, అతీత = విడువఁబడిన, ఆశ్రమములు వాలయములు గలవారు, మునులు, అనుసరింప, భూదార = వరాహముయొక్క, "క్రోడో భూదారఇత్యపి" అని అ. అనుయాన = వెంటఁబోవుటకు, ఉచితమౌనట్టుగా, అధ్వని = ధ్వనిలేకుండునట్టుగా, క్షిప్త = పెట్టఁబడిన, అంఘ్రిగతులచేత, అవని = భూమి, చెన్నుమీఱఁగా, అత్యభక్తుని = అర్జునునియొక్క, సత్త్వము = బలమును, అరసి = పరీక్షించి, ప్రోచుటకు, రాజవతంసుఁడు = చంద్రశేఖరుఁడు, ఏగె, అవనక్రోడంబునందున్ = అయడవిపందియందు, అతపస్వియుఁ దానును = అర్జునుండును దానును, కూడ, సత్ఫలతన్ = మంచిముల్లులు గలవాటచేత, "సస్యబాణాగ్రయోఃఫల" మ్మని రత్నమాల. ఒప్ప, అంబకములు = బాణములను, ఏసిరి, అది = అమేయుట, తదుభయ = ఆయిద్దఱియొక్క, సంగర = యుద్ధముయొక్క, అగమనమునెడి, ఉత్సవధురా = ఉత్సవాతిశయమునకు, నిమిత్తతన్ = కారణత్వమును, వహించెనని క్రిందటికన్వయము. తత్ = ఆకిరాతార్జునులయొక్క, అన్యోన్యజన్యము = పరస్పరయుద్ధము, "యుద్ధమాయోధనంజన్య" మ్మని అ. ఉద్ద్యోతియగుమన్ = ప్రకాశింపుచున్నదై, నుతిగాంచిమించెనని క్రిందటికన్వయము.

వ. వారలిద్దఱు గొంతతడవు.

క. నుతసత్త్వాధికరణాలస
దితరేతరజాత్యుచితసమిద్ధసపర్యా
యతిరోహితభావు లగుచు
ధృతి నెరపుచు ధర్మపటిమ కృతత నెరపుచున్. 44

భా. నుతసత్త్వ = సర్వజనీయబలముగల, అధికరణ = ఘనయుద్ధముచేత, లసత్ = ఒప్పుచున్న, ఇతరేతరజ = ఒకరొకరివలనఁబుట్టిన, అత్యుచితమౌనట్టుగా, సమిద్ధ =

ప్రదీప్తమైన, సపర్యాయు=పర్యాయముతోఁగూడిన, తిరోహితభావులగుచుఁ=తిరోహితత్వముగలవారై-ఓటమిగలవారై యనుట, ధృతి=ధైర్యమును, శౌర్యమును, ధర్మపటిమ=వింటినేర్పుయొక్క, దృఢత=దార్ఢ్యమును, శౌర్యమును.

రా. నుత, సత్త్వ=సత్త్వగుణమునను, అధికరణ=స్థానమైనదియున్న, అసత్=ఒప్పుచున్న, ఇతరేతరజాతి=అన్యోన్యబ్రహ్మక్షత్రియజాతులకు, ఉచిత-తగిన, సమిద్ధమైన, సపర్యా=పూజలయొక్క, "సపర్యార్హణాబలిః" అని అ. ఆయతి=నిడివియందు, రోహిత=మొలిపింపఁబడ్డ, భావ=తాత్పర్యముగలవారామను, ధృతి=సంతోషమును, "ధృతిర్యోగాంతరేధైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని అ. ధర్మపటిమ=ధర్మాతిశయముయొక్క.

వ. ప్రవర్తిల్లి రయ్యవసరంబున. 45

మ. అరుదారన్నరభావవిస్ఫురితశౌర్యాలోకఖేలన్మనో
హరమాహాత్మ్యము మీఱ లుబ్ధకరణవ్యాప్తనక్తనాశక్తిని
ర్భరుఁడై తాపసుఁ డంపలేమిఁ బ్రకటింపం జూచి యీరాట్కులా
భరణం బిందునె చిక్కునో యని నిలింపవ్రాత మెంచె న్మదిన్. 46

రా. అరుదారఁగ=అరుదగునట్లుగా, నరభావ=మనుష్యత్వముచేత, విస్ఫురితుఁడైన, శౌరి=విష్ణువైన రామునియొక్క, ఆలోక=సందర్శనమనెడి, ఖేలన్=క్రీడచేత, మనోహరమైన మాహాత్మ్యము మీఱఁగా, భావము విష్ణుసందర్శనమునఁదపోమహత్త్వము ప్రకాశింపఁగా ననుట, లుబ్ధ=ఎడఁబాయఁజాలని, కరణ=ఇంద్రియములయొక్క, లోభముయొక్క యనుట. "కరణంసాధకతమక్షేత్రగాత్రేంద్రియేష్వపి" అని అ. వ్యాప్తన=తిరస్కరించుఁగల, అశక్తిచేతనిర్భరుఁడై, అశక్తి యధికమనుట, తాపసుఁడు=శరభంగుఁడు, అంపలేమిఁ=అంపలేకుండుటను, ఈరాట్కులాభరణంబు=ఈరాకుచంద్రుఁడు, ఇందునె=ఈయాశ్రమమందే, చిక్కునో=రాక్షససంహారముచేయక నిలుచునో, అని=ఇట్లని, నిలింపవ్రాతను=దేవతాసమూహము, ఎంచెను.

భా. నర=అర్జునునియొక్క, భావమందు విస్ఫురితమైన శౌర్యముయొక్క, ఆలోక=పరీక్షయందు, ఖేలత్=విహరించుచున్న, మనః=మనస్సుగల, హరునియొక్క, మాహాత్మ్యము=ప్రభావము, మీఱఁగా, లుబ్ధక=కిరాతరూపమైనహరునియొక్క, "మృగయుర్లుబ్ధకస్త్రయః" అని అ. కరణ=కూర్మమును, వ్యాప్త=వ్యాపించుటయుఁగల, అశక్తి=శక్తిరాహిత్యముచేత, నిర్భరుఁడై=అతిశయముతోనివాఁడై, "భరోతిశయభారయోః" అని అ. తాపసుఁడు=అర్జునుఁడు, అంపలేమిఁ=అమ్ములయొక్క లేమిని, ప్రకటింపఁగ=ప్రకాశము చేయఁగా, అమ్ములు పొందులలోఁగానక వెదకు

లాడఁగా ననుట, ఈరాట్కులాభరణంబు=ఈయర్జునుఁడు, ఇంగువె=ఈబాణము లేమి చేతనే కడమ నులభము.

క. తనకును శరభంగమునీ
శునకు సమరసత్త్వభరము ♦ సొరిది నొదవుటం
దనరుట గడు నెన్నికలం
గని ప్రబల ధృతిం దనర్చు ♦ క్షత్త్రియుఁ డంతన్. 47

భా. క్షత్త్రియుఁడు=అర్జునుఁడు, తనకు, శరభంగము = బాణములులేకపోవుటయు, ఈశునకు సమరసత్వభరము, ఎన్ని, కలంగని=చలింపని.

రా. తనకును, శరభంగమునీశునకును, సమ=సమానమైన, రసత్వభరము=అనురాగాతిశయము, ఎన్నికలన్=కొనియాడుటలచే, బలధృతిన్=అధికసంతోషముచేత, క్షత్త్రియుఁడు=రాముఁడు.

సీ. అతిదృఢం బైనట్టి ♦ యాత్మసఖ్యాతిచా,
పలత యెంతయుఁ దన ♦ బలిమిఁ ద్రిప్పి
ఘనతేజు నమ్మహా ♦ త్ముని నీకు నలబ్రహ్మ,
కట్టడ యెట్లట్ల ♦ శాక దాఁట
నగునెహా మ్మనుచుఁ దా ♦ ననిపెను గడఁక మె,
త్తం బై నిలింపసం ♦ ఘంబు విరులు
గురిసె నప్పుడు నిజ ♦ స్థిరచండహేతిపా,
తమున వికారలే ♦ శముఁ బొరయక
తే. మెఱయు నారణ్యకేంద్రుపై ♦ మెచ్చు దనర
నర్హగతి విధిఁ జేరంగ ♦ నరిగె నాన
మిద్ధశౌర్యుఁడు శుభమాని ♦ యుద్ధవశత
ఘనపదవి నెల్లఖచరులు ♦ వినుతిసేయ. 48

రా. ఆత్మ=తనయొక్క, సఖ్య=చెలిమియందుఁగల, అతిచాపలత=అత్యంతచపలత్వమును, త్రిప్పి=మరలించి, రాముఁడనెడుమాట, అమ్మహాత్మునిన్ = శరభంగుని, నీకు, బ్రహ్మకట్టడ=బ్రహ్మదేవుని యాజ్ఞ, అనుచు ననిపెను, నిజ=స్వకీయమైన, స్థిర=నిత్యకృత్యమైన, చండ, హేతి=అగ్నిహోత్రమునియందగు, శ్రౌతాపాసనాగ్నియందలియనుట, పాతమునన్=ప్రవేశించుటచేత, మెఱయు, ఆరణ్యకేంద్రుపైన్=మునిశ్రేష్ఠుఁడైన శరభంగునిమీఁద, నిలింపసంఘంబు, అర్హగతిన్=తగినక్రమముచేత, విధిన్=బ్రహ్మదేవుని, చేరంగన్=చేరుచుండఁగా, విరులు గురిసెనని క్రిందటి కన్వయము. ఆసమిద్ధశౌర్యుఁడు=ప్రదీప్తమైన శౌర్యముగల రాముఁడును, శుభ, మాని=

శరభంగునియొక్క, ఉద్ధవ=సంతోషములయొక్క, శతసులచేత ఘనమైన పదవిని నెల్లఖచరులు వినుతిసేయఁగా నరిగెనని యన్వయము. ఫలితార్థము రాముఁడు శరభంగునికి ముక్తికి ననుమతించి యాముని దివ్యపుష్పవర్షములతో బ్రహ్మలోకమునకుఁ బోవుచుండఁగాఁ దాను సుతీక్ష్ణునియాశ్రమమునకు సాఁగివచ్చె ననుట.

భా. ఆత్మ=తనయొక్క, సఖ్యాతి=ఖ్యాతితోఁగూడిన, చాపలత=ధనుర్లతను గాండీవమును, తనబలిమిచేత, త్రిప్ప=విసరి, అప్రహార్యునిన్=ఈశ్వరుని, నీవు, బ్రహ్మకట్టడ=బ్రహ్మవ్రాఁత, దాఁటనగునె పొమ్మనుచున్=ఈపెట్టుదగిలించుకొనియుండఁగునట్టుగా నీవ్రాఁతయుండెననుచు, తాను=అర్జునుఁడు, అనిపెనుగడఁకన్=యుద్ధమందలి యుద్ధికరోపముచేత, మొత్తన్=కొట్టఁగా, పైన్=అర్జునునిపై, సిలింపసంఘంబు విరులుగురిసెను, నిజస్థిరచండహేతి=గాండీవముయొక్క, 'రవేరర్చిశ్చశస్త్రంచవహ్నిజ్వాలాచహేతయః' అని అ. పాతమునన్=పెట్టుచేత, మొఱయుచున్న, అరణ్యకేంద్రుపైన్=కిరాతరూపముననున్న యీశ్వరునిమీఁద, మెచ్చు దనరఁగా, అర్హాగతవిధన్=సమయోచితగతి విధానముచేత-వేగిరముగా ననుట, అసమిద్ధశౌర్యుఁడు=అర్జునుఁడు, శుభమా=శుభముగునట్టి, నియుద్ధవశతన్=బాహుయుద్ధపరతచేత, "నియుద్ధం బాహుయుద్ధే స్యా" త్తని అ. ఘనపదవిన్=ఆకాశమార్గమున, ఎల్ల, ఖచరులు=దేవతలు, వినుతిసేయఁగాఁ జేరంగ నరిగెను.

వ. అంత. 49

శా. మాయామర్త్యుఁడు మాధవుం డవిచలన్మైత్రిన్ సుతీక్ష్ణాశ్రమ
స్ఫాయత్సత్త్వవిహారమప్రవిశదీనద్వేషరోషాంకురం
బై యేపారఁగఁ జూచుచుం బరువడిన్ హర్షోదయం బెక్కఁగా
జాయం దమ్ముని రూఢదృష్టిఁ గన భూరిసంజ్ఞన్ నియోగించుచున్. 50

భా. ఈ మాధవుండు, అవిచలత్=చలింపని, మైత్రిన్=అర్జునునిమీఁది మైత్రిచేత, సుతీక్ష్ణమై, ఆశ్రమ=శ్రమరహితమై, స్ఫాయత్=పెరుఁగుచున్న, సత్త్వ=బలిమియొక్క, విహారము=పెనఁగులాటయనుట, అప్రవిశత్=ప్రవేశింపని, ఈః ద్వేషరోషాంకురములుగలదై, పరువడిన్=అర్జునునియొక్కవడిచేత, జాయన్=పార్వతిని, తమ్మున్=అర్జునుని దన్నును, నిరూఢదృష్టిన్=సావధానదృష్టిచేత, కనన్=చూచునట్టుగా, నియోగించుచును.

రా. మాయామర్త్యుఁడైన మాధవుండు = రాముఁడు, సుతీక్ష్ణాశ్రమమందు, స్ఫాయత్=వృద్ధిఁబొందుచున్న, సత్త్వ=జంతువులయొక్క, విహారము, మైత్రిచేతన ప్రవిశదీనద్వేషరోషాంకురంబై యేపారఁగా, జాయన్=సీతను, తమ్మునిన్=లక్ష్మణుని, రూఢ, కడమ సులభము.

క. ప్రీతి దనర భూరితప
 శ్చాతుర్యసుతీక్ష్ణసత్త్వసందర్శనసం
 జాత మగు వేడ్క యంతటఁ
 జేతోరంజనము మిగులఁ జేయ నలరుచు న్. 51

రా. సుతీక్ష్ణమునియొక్క సత్త్వగుణముయొక్క సందర్శనమునలన, అలరుచును.

భా. తపశ్చాతుర్యముయొక్కయు, సుతీక్ష్ణ=తీవ్రమైన, సత్త్వ=బలిమియొక్కయు, కడమ సరి.

క. భద్రగతి నరుగ లోపా, ముద్రానందస్వరూపమునిదర్శితని
 ర్నిద్రప్రసన్నతాసం, పద్రుచిరత మెఱయ నేత్రపర్వ మొనర్చెన్. 52

రా. భద్రగతిన్=మంచిగమనముచేత, అరుగన్=పోఁగా, లోపాముద్రానందస్వరూపముని=లోపాముద్రకానందస్వరూపమైనముని-అగస్త్యుఁడు, దర్శిత=చూపఁబడ్డిన, నిర్నిద్ర=స్ఫుటమైన, ప్రసన్నతాసంపదయొక్క రుచిరత మెఱయ, నేత్రపర్వ మొనర్చెన్=కనుపట్టెను, రాముఁ డగస్త్యాశ్రమమునకుఁ బోయిననుట.

భా. భద్రగతిన్=శుభగతులచేత, అరుగ్=నిరామయుఁడైన, అలోప=అక్షయమైన, అముద్ర=నిరవధికమైన, ఆనందముగల, స్వ=తనయొక్క, రూపము, నిదర్శిత, రుచిరతచేత మెఱయఁగా, ఉమాధవుఁడు, నేత్రపర్వ మొనర్చెన్=ప్రత్యక్షమాయెననుట.

వ. అప్పుడు. 53

సీ. దివిమోచి యున్నయద్రిని ధర్మకార్యార్థ,
  మానతంబుగఁ జేసినట్టిఘనుని
 మించిలోకము నావరించినవిషరాశి,
  నాపోశనము గొన్న యద్భుతాత్ము
 జీవనదోషవిద్రావణజ్యోతిర్మ,
  యస్వమూర్త్యాలోకుఁ డగుమహాత్ము
 నఖిలవేదాంతవేద్యాత్ముఁడై భువనవం,
  ద్యతఁ బెంపు మీఱుమహానుభావు
తే. నమర నిమ్నగానిత్యసేవకులు నెఱయు
 జడలఁ గెంపు విమలతఁ గడు మెఱయఁగ
 మెకముతోలు విభూతి సమిద్ధతనువు
 నొండొకటి కందమై యొప్పనొప్పువాని. 54

భా. దివి=స్వర్గమును, మోచియున్న, అద్రిన్=మేరువును, ధర్మ=వింటియొక్క, "ధర్మః పుణ్యే యమే న్యాయే స్వభావాచారయోః క్రతౌ, ఉపమాయామహింసాయాంచాపేచోపనిషద్యపి" అని వి. కార్యార్థము, ఘనుసిన్=బలవంతుని, విషరాశిన్=కాలకూటమును, అద్భుతాత్మున్=విచిత్రధైర్యముగలవాని, "ఆత్మాయత్నో ధృతిర్బుద్ధిస్స్వభావో బ్రహ్మవర్ష్మచ" అని అ. జీవనదోష=సంసారదోషమును, విద్రావణ=పోగొట్టెడి, జ్యోతిర్మయమైన స్వమూర్తియొక్క, ఆలోక=సందర్శనముగలవాఁడగు, మహాత్మున్ = పవిత్రరూపుని, వేదాంతవేద్యాత్ముఁడు, మహానుభావున్=ప్రభావముగలవాని, నెలయున్=చంద్రుఁడును, కడమ సులభము.

రా. దివి మోచియున్న=మిన్నుముట్టిన, అద్రిన్=వింధ్యమును, ధర్మకార్యార్థము=సంధ్యావందనాదిధర్మములు నడిచెడికొఱకు, అనతంబుగన్ = అణఁగునట్టుగా, విషరాశిన్=సముద్రమును, జీవనదోష=నీళ్లకళంకును, "జీవనంభువనంవన"మ్మని అ. విద్రావణ=మాన్పెడి, జ్యోతిర్మయ=నక్షత్రరూపమైన, స్వమూర్తియొక్క, ఆలోక=ప్రకాశము గలవాఁడగు, "ఆలోకాదర్శనోద్ద్యోతౌ" అని అ. "ప్రసాదోదయాదంభః కుంభయోనేర్మహౌజసః" అని రఘు. వేదాంతములను, వేది= తెలిసిన, ఆత్మ= బుద్ధిగలవాఁడై, అవురునట్లుగా, ఎలయు=పుట్టుచున్న, కడమ సరి.

తే. చూచి యాదిత్యకులరాజసుతుఁడు పార్థ
వినయభక్తులనాష్టాంగవినుతిసేసె
నపుడు గాకున్నయట్టితదస్త్రసిద్ధి
దమప్రయోజన మని సుర ల్దనరి రాత్మ. 55

రా. ఆదిత్యకుల=సూర్యవంశమునఁ బుట్టిన.

భా. ఆదిత్యకులరాజ=దేవేంద్రునియొక్క, దమప్రయోజనమని=నివాతకవచకాలకేయాదిసంహారహేతువని.

వ. అట్టిసమయంబున. 56

క. స్వతపఃఫలసామర్థ్యా
రతిఁ గృతసాన్నిధ్యుఁడైన రాజనతంసున్
హతకలుషుఁడు దపసి ముద
స్వితమగుచిత్తమున నిట్లని ప్రశంసించెన్. 57

భా. రాజవతంసుని, తపసి=అర్జునుఁడు, చిత్తమతోడ.

రా. చిత్తమునన్=చిత్తమందు.

క. విశ్వేశ్వర విశ్వాత్మక, విశ్వాధిష్ఠాన యఖిల వేదాంతవచ
శ్శశ్వదభివర్ణ్యమానము, శైశ్వర్య నిరీహనిత్య యభవశుభమయా.

రెంటికి సమము సులభము.

మ. నిశితప్రజ్ఞతఁ జూడ నేవికృతియు న్లేదండ్రు నీయందు నీ
దశరూపాశ్రయణంబు బొనర్చుట మదిం దర్కింప లోకంబులం
దశుభప్రక్షయమున్ శుభోదయము నుద్యద్భక్తవాత్సల్యతా
తిశయాయత్తతఁ జేయ నింతియ గుణాతీతా ప్రసన్నాత్మకా. 59

రా. నీ, దశరూప=దశావతారములయొక్క, ఆశ్రయణంబును, బొనర్చుట = విహించుట.

భా. ఈదశక=ఈప్రకారమున.

క. అది సకలసదాచారం
బది సర్వజ్ఞాన మది సమస్తజనిఫలం
బొదవినకోలఁది నొకప్పుడు
హృదయము నీయందుఁ జేర్తురేని మహేశా. 60

రెంటికి సరి-సులభము.

క. అతివాఙ్మనసాస్పద యీ, నుతికొగ్గినసాహసమ్మును సహింపు దయన్
మతి నాకు నేన లజ్జిం, చితి నోయచ్యుత యనంత శివగుణరాశీ. 61

భా. అతివాఙ్మనసాస్పద=వాఙ్మనస్సులకు గోచరము గాని స్థితిగలవాఁడా, వాఙ్మనసపదము-ఆఁగతులాదినూత్రమున నిపాతము. అచ్యుత=స్థిరా, శివ.

రా. శివగుణరాశీ.

క. అనుచుఁ బునఃపునరభివం, దనములు నెమ్మనమునం దుదంచితసమ్మో
దనితాంతభక్తిసంతత, వినయంబులు సందడింప వేమఱుఁ జేసెన్.

భా. నెమ్మనమునందు వేమఱుఁజేసినని యన్వయము, కడమ రెంటికి సమము.

వ. తదనంతరంబ. 63

క. విమలుఁడు రాజన్యోత్తముఁ, డమితతపశ్శక్తిమహిమహార్షీశకృపా
సమవాప్తి నిష్టదివ్యా, స్త్రమతల్లీసిద్ధి గని ముదం బందెఁ గడున్. 64

రా. తపశ్శక్తికి, మహి=స్థానమైన, మహర్షీశ=అగస్త్యునియొక్క, దివ్యాస్త్రమతల్లీ=వైష్ణవచాపబ్రహ్మాస్త్రములయొక్క, సిద్ధి=ప్రాప్తిని.

భా. తపశ్శక్తిమహిమచేత, హార్షి=హర్షముగల, ఈశ=ఈశ్వరునియొక్క, ఆస్త్రమతల్లీ=పాశుపతముయొక్క, కడమ సులభము.

శా. అక్షుద్రప్రథమానదివ్యశరసం◆ప్రాప్తిం బ్రకాశించునా
కుక్షిద్వంశవతంసుఁ గన్గొని మహా◆గోదావరీతీరస
ద్రక్షోపాయపథంబు నేఁడు దొరకె◆ న్రం డంచు సంరక్షనా
పేక్షం దద్వనభూమిదేవతలు సం◆ప్రీతిం గడు న్మాఁకలై. 65

భా. కుక్షిద్వంశ=భూపవంశమునకు, "గోత్రాకుఃపృథివీపృథ్వీ" అని అ. వతంసుక్=అర్జునుని, మహాగః= అధికాపరాధములచేత, "ఆగోపరాధోమంతుశ్చ" అని అ. దావరీతీ=దవాగ్నిభంగిని, "దవదావౌవనారణ్యవహ్నా" అని అ. రీతిశబ్ద మీకారాంతమైనందుకు, క్తిచ్‌తౌ్క-చసంజ్ఞాయామ్మని క్తిక్-రాక క్తిచ్-వచ్చినది గనుక, "సర్వతోఽక్తిన్నర్థాదిత్యేకే" అని జీష్‌వచ్చి యీకారాంతమైనది. రసత్=మోవియుచున్న, రక్షః=రాక్షసులయొక్క, అపాయపథంబు=వధోపాయపథము, తద్వనభూమియందు, దేవతలు=ఇంద్రాదులు, పొడచూపి.

రా. కుక్షిద్వంశవతంసుక్=రాముని, మహాగోదావరీతీరమందున్న, సత్=సజ్జనులయొక్క, రక్షా=సంరక్షణముయొక్క, ఉపాయమార్గము, తద్వనమందున్న, భూమిదేవతలు=బ్రాహ్మణులు, పొడచూపి యుపచార మొనర్చి రని ముందరికన్వయము.

వ. యథోచితప్రకారంబునం బొడసూపి యతనిప్రణామాదివినయకృత్యంబులు గైకొని. 66

క. అరుదుగ నుపచార మొన
ర్చిరి దీవన లెలమి నిచ్చి◆రి తమతమమహః
శరసాదరార్పణంబులఁ
గర మమరుచు న్నుండ వేడు◆కను సప్రభులై. 67

రా. తమతమ, మహః=అధికకాంతి, రస=అనురాగముయొక్కయు, ఆదరముయొక్కయు, అర్పణంబులక్=ప్రకటనములచేత ననుట, అమరుచు నుండఁగా, సప్రభులై=ప్రభాసహితులై, దీవనలిచ్చిరి.

భా. తమతమ, మహఃశర = దివ్యాస్త్రములయొక్క, సాదరార్పణంబులవల్ల, సప్రభులై=ఇంద్రసహితులై దీవనలిచ్చిరి.

తే. అంత నాత్మపురస్థితిఁ ◆ గొంతకాల
ముండి తమకార్యములకొరఁ ◆ బఁ బిలిపి చనుట
గోరి వారలు దనుఁ దోడు◆కొంచుఁ జనఁగఁ
జనియె వేడ్కఁ దదావాస◆జగతి కతఁడు. 68

భా. ఆత్మపురస్థితిక్=స్వర్గస్థితిచే.

రా. ఆత్మఘరః=తపముందనగు, స్థితిని, వారలు = ఆ ఋషిశ్వరులు, కడమ సులభము.

క. అందు ననుందశుభోదయ
మొందఁగ నిబిడౌజుఁ డలరు • చుండె సుమిత్రా
నందనజనకసుతానిశ
సందర్శితనవనవోల్ల • సద్భుజనరతిన్. 69

రా. అందున్=ఆవనమందు, నిబిడ=సాంద్రమైన, ఓజుఁడు=తేజస్సుగలరాముఁడు, కడమ సులభము.

భా. అందున్=ఆస్వర్గమందు, తని, బిడౌజుఁడు=ఇంద్రుఁడు, "బిడౌజాః పాకశాసనః" అని అ. సుమిత్ర=సన్మిత్రులకు, ఆనందనజనక=ఆనందకరుఁడైన, సుత=కుమారుఁడైన యర్జునుని చేత, అనిశ=ఎల్లప్పుడు, సందర్శితమైన భుజవరతి చేత నలరుచుండెను.

సీ. ఆసక్తిఁ దనరిన • వాసవసేవామి,
షానుభవనిరంత • రానువృత్తి
నడఁగక పేర్పు పే • రాసఁ గుండెడి యుర్వ,
• శీతలోదరిపరి • స్ఫీతతరస
కామసంభ్రమతనొ • క్కతె యహిమాంశువం,
శాకల్ప మైన యా • రాకుమారుఁ
డున్నచోటికిఁ దమి • నొక్కనాఁ డేతెంచి,
కెళవున నుండి యా • కృతివిలాస
తే. మరసి చూచి విశృంఖల • స్మరశరార్తిఁ
బూని నాసురవనిత దాఁ • గాన యోగ్య
మైనకాంతాకృతి వహించి • కానుపించె
సిగ్గుఁ జిలుకునవ్వుఁ జూడ్కులఁ • జెన్నుమీఱ. 70

రా. ఆసక్తిఁదనరి, నవమైన, ఆసవసేవా=మద్యపానముయొక్కయు, ఆమిషానుభవ=మాంసభక్షణముయొక్కయు, "పలలం క్రవ్యమామిష" మ్మని అ. నిరంతరానువృత్తిచేత, పేరాసన్=అధికాశచేత, ఉరు-ఉశీతలోదరి=గొప్పయుష్ణమైన కడుపుగలది, తనియనిదియనుట, ఒక్కతె=ఒకరాక్షసి, పరిస్ఫీత=సమగ్రమైన, తరస=మాంసముండుఁగల, కామ=కోరికయొక్క, సంభ్రమతన్=త్వరచేత, అహిమాంశు=సూర్యునియొక్క, వంశమునకు, ఆకల్పమైన = అలంకారమైన, రాకుమారుఁడు =

రాముఁడు, ఉన్నచోటికి, కెరవ్రసక=సమీపమున, అర్కనిబూశెను, అసురవనిత తాఁ గాక=తాను రాక్షసస్త్రీగాఁబట్టి, కానుపించెను.

భా. అసక్తిఁదనరినవాసవసేవయనెడి, మిష=వ్యాజముచేతనైన, అనుభవ=సందర్శనముయొక్క, ఊర్వశీతలోదరి = ఊర్వశియనెడువనిత, పరిక్షీణతర=ఘనమునై, సకామ=మన్మథసహితమైన, సంభ్రమత=సంభ్రమముగలదియాటచేత, ఒక్కతెయు=ఒకతెయే, హిమాంశువంశ=చంద్రవంశమునకు, అకల్పమైన=భూషణమైన, "అకల్పవేషౌ నేపథ్య"మ్మని అ. రాజకుమారుఁడున్నచోటికిని=అర్జునునిదగ్గిఱకు, తమిని=రాత్రియందు, "రజనీయామినీతమీ" అని అ. ఏతెంచి అసురవనిత=అప్సరస, కానయోగ్యమైన=వర్ణనీయమైన, కాంత=ఒప్పుమన్న, ఆకృతివహించి, కానుపించెన=వచ్చెననుట.

వ. ఇట్లు గానుపించి పరస్పరసందర్శనసమయసముచితసంభాషణంబులు నడపి తనమదిం బొడమెడుమదనవికారంబు తెఱంగెఱింగించిన నతండు. 71

రంటికిని సరి.

తే. తనకుదారయోగితకల్మిఁ దగఁ దెలుపుచు
మదనుజవశకలితనిజమతిని బ్రబలు
మనసుచేత నాచతురగామిని నెఱయఁగ
నానలేక తన్నదియ రామానుపుచును. 72

భా. ఉదారమైన, యోగిత = యోగిత్వముయొక్క, కల్మిని తెలుపుచును, మదను=మన్మథునియొక్క, జవ=వేగముచేత, శకలిత = భేదింపఁబడిన, నిజమతిగల దాని, అచతురగామినిక=ఊర్వశిని, ప్రబలుమనసుచేత, అనలేక=తాళలేక, తన్నదియరాఁగా మానుపుచును, అచతురగామినిక, పల్కెనని ముందరిపద్యమునఁ గ్రియ.

రా. తనకు, దారయోగితకల్మి = భార్యాసంగతికలుగుటను, తెలుపుచును, మత్=నాయొక్క, అనుజ=తమ్ముఁడైన, లక్ష్మణునికి, వశకలిత=అధీనముగాఁ జేయఁబడిన, నిజమతిచేత, లక్ష్మణునిఁగోరియనుట, 'ప్రబలుమనఁగా, సుచేతనా=మంచిబుద్ధిచేత, "ప్రతిపద్జ్ఞప్తిచేతనా" అని అ. చతుర, కామిక=కాకుండుటచేత, చతురగామి ననుదిక్కున సంధికి లక్షణము. క. ప్రథమాంతవిధ్యలపైఁ, గతితములగు కచటతపలు గసడదవ లగు' నని యనంతునిఛందము. నానలేక కదియరాఁగా, లక్ష్మణుఁడు పల్కెనని ముందరిపద్యములోఁ గర్తయుఁ గ్రియయును.

సీ. జ్యేష్ఠసౌభ్రాత్రసుస్థితిలక్ష్మణుఁడు వల్కె,
నరయక యిటువచ్చి నబల నన్ను

బ్రహ్మచర్యస్థితి • భజియింపఁ బరమతా,
　　పసనాథసత్యాజ్ఞ • పసఁ బనిచిన
నాయగ్రజునియోగ • మ్మీయోజఁ జెల్లుచుకో,
　　నర్హమె మగిడిపో • మ్మనినపలుకు
పొలుపుగా రాముని నూ • ల్కొలుపుచుఁ గదిసి యు,
　　తం డట్ల పలుకనెఁ • దాఁకగుట్టు
ఆ. జరిపె దనుచుఁ దిరిగి • తిరిగి పైకొనుకోర్కె
నతనినతనిమదవ • దసమవిశిఖ
దళితహృదయ యగుచుఁ • దెలచియుండు నొకింత
గలఁకలేమిచూచి • నెలఁతగనలె. 73

రా. జ్యేష్ఠునితోడి సౌభ్రాత్రమందలి సుస్థితిగలవాఁడు లక్ష్మణుఁడుపల్కెను, బ్రహ్మచర్యస్థితిగలవాని నను భజియింపవచ్చితివి, తాపసునితోడ, సనాథ = కూడిన, సతి=భార్యయొక్క, అజ్ఞయొక్క పసచే, పనిచిన నాయగ్రజునియొక్క యోగము, రాముని నూల్కొలుపుచును, రాముఁడును, అట్ల=మునుపటివలెనే, పలుకఁగా, ఎం దాఁకగుట్టు, జరిపెదు=జరిపెదవు, అనుచు, తిరిగితిరిగి=రామునివద్దికిని లక్ష్మణునివద్దికిని దిరిగితిరిగి, మదనంతుఁడైన, అసమవిశిఖ=మన్మథునిచేత, దళితహృదయ యగుచు, అతని నతనిఁ=రాముని లక్ష్మణుని, తెలచి=తెల్చి.

భా. లక్ష్మణుఁడు=లక్ష్మీవంతుఁడైన యర్జునుఁడు, "లక్ష్మీవాన్ లక్ష్మణః శ్రీలః" అని అ. పల్కెను, నన్నరయకయిటు, వచ్చితి = వచ్చితివి, పరమతాపసనాథ = వ్యాసుని యొక్క, అజ్ఞపసచేత, బ్రహ్మచర్యస్థితిని భజియింపఁబనిచిన, నాయగ్రజ=ధర్మజుని యొక్క, నియోగమునని యన్వయము. బ్రహ్మచర్యమునఁ దపము చేయుచున్న వమత్ర నసుట, పలప్రపొలుపు=గాగాతిశయమును, గారాము=నెనరును, నూల్కొలుపుచుక ప్రకటించుచును, కదిసి=ఊర్వశి చేరి, తిరిగితిరిగి=మతిమతి, పైకొనకోర్కిక=పైకొనెడికోరికచేత, అతనిను = తమసహ్యములేని, దవత్ = దవాగ్నివలె నాచరింపుచున్న, అసమవిశిఖ, అతనిఁ=అర్జునుని, తెలచి యని యన్వయము.

సీ. ఏమని చెప్ప నిం • పెసఁగెడునునుఁబల్కు,
　　లలర నేత్రైకప • ర్వాంగలక్ష్మి
నొప్పారఁ రాకాసిత • ద్యుతిమానితావన,
　　యంబుజాత్యుచితరూ • పంబు లైన
దృక్పాణిపదగతుల్ • దీపింపఁగ మహాస్ర,
　　గూఢగంధంబులు • గూఢిఁ బర్వ

మేను సాంద్రతరసా ♦ ర్ద్రానులేపనముచే,
నవగుణాధిక్యమై ♦ భవము నూపఁ
తే. ప్రేమమదనలీలలపయిఁ ♦ బెరిఁగి పెరిఁగి
మది గలంపంగ నిట్టట్టు ♦ గదిసి కదిసి
సప్రకర్షభీభత్సాత్మ ♦ కప్రజనిత
వికృతిమై తుదఁ గోపంబు ♦ వెలయఁ బలికె. 74

భా. నేత్రైకపర్వ=నేత్రోత్సవమగునట్టి, అంగలక్ష్మిచేతనొప్పెడి, రాకానిశద్యుతి=పున్నమచంద్రునిభంగిని, మానిత=బహూకరింపఁబడిన, ఆనన=ముఖముగలది, అంబుజ=పద్మములకు, అత్యుచితరూపంబులైన=మిక్కిలిఁ దగినసౌందర్యముగలవైన, దృక్పాణిపద=నేత్రహస్తపదములయొక్క, గతులు=విలాసరీతులు, దీపింపఁగా, మహాస్రక్=కల్పవృక్షపుష్పమాలికలచేత, ఊఢ=వహింపఁబడిన, గంధంబులు, పర్వఁగ=ప్రకాశింపఁగా, మేను, సాంద్రతర=మిక్కిలిదట్టమునై, సార్ద్ర=సాత్త్విక స్వేదముగల, అనులేపనముచే, నవ=క్రొత్తైన, గుణాధిక్యమై భవమునూప, చెమటను దడిసిన మైపూఁతయందుఁ బరిమళ మెచ్చు గనుక, మదనలీలలపయిన్=మన్మథవిలాసములపై, ప్రేమ పెరిఁగి పెరిఁగి, సప్రకర్ష=ధైర్యసహితమైన, భీభత్సాత్మకున్=అర్జునునిమనస్సునకు, అప్రజనిత=పుట్టింపఁబడని, వికృతమై=వికారముగలదై, వికారమును బుట్టింపలేనిదై యనుట, కోపంబు వెలయఁబలికెను.

భా. ఏమనిచెప్ప, ఒప్పు రాకానిశ=శూర్పణఖ, తద్ద్యుతి=ఆమానుషస్త్రీరూప కాంతిని, మాని, తాను, ఆనయంబు, జాత్యుచితరూపంబులైన=రాక్షసజాతికిఁదగిన యాకారముగలవైన, మహాస్ర=బలునెత్తురులచేత, "అస్రమశ్రుణిశోణితే" అని అ. గూఢ=అవృతమైన, సాంద్రమైన, తరస=మాంసముయొక్క, అనులేపనముచేత, అవ గుణాధిక్యమై భవమును, ప్రేమము, అదనలీలలపయిన్=భక్షణక్రియలపై, భీభత్సాత్మక=జుగుప్సారూపమగునట్లుగా.

చ. అలవి యెఱుంగలేక యిత ♦ రాంగనలం బలె నన్ను సిగ్గెఱుం
గలఁచుట యుక్తమే యొదవుఁ ♦ గాక భవత్కృతదుష్టచేష్టితం
బులకు ఫలంబు నేఁ డొకటి ♦ పూర్ణముగా నుపభోగ్యమై కడుం
జలమున నెందు నీమగత ♦ నంబు కడంకల రూపుమాలుటల్. 75

భా. భవత్కృతదుష్టచేష్టితంబులకు, నేఁడు, ఉపభోగ్యమై ఫలంబొదవుఁగాక, అట్టిఫలమేదనఁగా, మగతనంబు కడంకల=పరాక్రమములయొక్క, రూపుమాలుటలు, చంపెదననుట.

భా. ఫలంబునన్=ఫలమును, ఏఁడొకటిపూర్ణముగాక = ఏఁడాదినిండుపర్యంతము, పగతనంబుకడకుఁ గలరూపమాలుటల్=పేడితనముచప్పుటయనటు, ఒకవుఁగాక.

వ. అని పలికి తదనంతరంబ. 76

సీ. మదిచపలతఁ దన్ను • నెవరిఁ గానమిని సీ,
తా దేవరామలా•స్యాదితత్వ
విశ్రుతివాస నై • వేల్పులు దనరాక,
పోకలు గాంచి యు•బ్బునఁ జెలంగ
నుండనేరక మ_ర్త్య•యోగేచ్ఛఁ జని యిల్లు,
వచ్చెనే యని కన్న•వారు నవ్వ
సిగ్గు లే కేమని • యగ్గలికను జన,
స్థానంబు చేరి త•త్సంశ్రయఖర
తే. దూషణాదులచేత నా•దుర్లలితము
లంతకంతకు దీపింప • నాత్మవార్త
జరిపెదను జాతివికృతిచే•ష్టలు దివిజుల
ప్రీతి నుడిగించె ననుచింతఁ • బెట్టి మదిని. 77

భా. కానమిని, ఇసీ=నిందావాక్యము, తా-దేవరామ = తాను దేవతాస్త్రీ, లాస్యాది=నృత్తగీతవాద్యములయొక్క, తత్త్వ=సిద్ధాంతజ్ఞానముయొక్క, విశ్రుతిన్=ప్రసిద్ధిచేత, అసనై=అసక్తియనుట, వచ్చెనేయని, కన్నవారు=చూచినవారు, నవ్వసిగ్గులేక యేమని, జనస్థానంబుచేరి, సభకుఁ బోయి, తత్సంశ్రయ=ఆసభయాశ్రయముగాఁగల జనులయొక్క, ఖర=కూరిరములైన, దూషణాదులచేత, నా, దుర్లలితములు=దొడ్డతలకలు, దీపింప, ఆత్మవార్త=ఆత్మధర్మమును, జరిపెదను, జాతివికృతచేష్టలు=అప్సరోజాతికిఁ దగనిచేష్టల, దివిజులప్రీతి నుడిగించెను, అనుచింతన్=అనాదిచారమును, మదినిబెట్టి, నివాసమున కరిగెనని ముందరిపద్యమునఁ గ్రియ.

రా. కానమిని, సీతాకేశ=సీతకు మఱఁదియైన లక్ష్మణునియొక్క, "స్యాలా స్యుర్భ్రాతరఃపత్న్యాఃస్వామినో దేవృదేవరౌ" అని అ. అమల=స్వచ్ఛమైన, అసి=కడ్గముచేతనైన, "చంద్రహాసాసిరిష్టయః" అని అ. ఆదితత్వ=మిక్కిలిఖండితత్వముచేత, అంటఁబట్టి కోయఁబడిన దౌటచేతననుట, విశ్రుతినాసనై=చెవులుముక్కులేనిదై, సిగ్గులేక, ఏను, మానిన్=బ్రతికి, జనస్థానంబుచేరి = ఖరునిపట్టణమునకుఁబోయి, తత్సంశ్రయ=అందున్న, ఖరదూషణాదులయొక్క, చేతనా=దుర్లలితములు=బుద్ధిదుశ్చేష్టలు, "శ్రుతిపదగ్జ ప్తిచేతనా" అని అ. దీపింప, ఆత్మవార్త=తనవృత్తాంతమును, "వార్తా ప్రవృత్తిర్వృత్తాంతః" అని అ. జరిపెదన్=నడిపించెదను చెప్పెదననుట, అనుచిం

తిన్ = అనుగతవిచారమును, అను = ఉపసర్గము, వారిన్ = దేవతలమనస్సున, పెట్టి = పెట్టినదై, దివిజాలప్రీతి నడిగించెను.

క. అనివార్యముఖరవాహిని
దనవార్తపురః ప్రయాణతన్ వెడలఁగ రా
మనివాసమున కరిగె మ
న్యునియూఢతఁ గదలి యుద్ధృతోత్సాహగతిన్. 78

రా. అనివార్యము = అణఁపరానిది, ఖరవాహిని = ఖరునిసేన, "వాహినీపృతనా చమూః" అని అ. తనవార్త = తా వచ్చెడువార్త, పురఃప్రయాణతన్ వెడలఁగన్ = ముందుగానె వినఁబడఁగా, మన్యు = రోషముయొక్క, నియూఢతన్ = పూర్తిచేత, 'మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి' అని అ. యుత్ = యుద్ధమందు, "సమిత్యాజిస్సమిద్యుధః" అని అ. ధరాంతము, ధృతమైన యుత్సాహగమనముచేత రామనివాసమునకు వరిగెను.

భా. అనివార్య = వారింపశక్యముకానిదై, ముఖర = మోగినిపోఉనట్టుగా, వాహిని = ప్రవహించుచున్న, ఎంతగుప్తముచేసినను వినఁబడునదియనుట, తనవార్త, మన్యు = శోకముయొక్క, ఉద్ధృత = పెకలింపఁబడిన, రామ = ఊర్వశి, కడమసులభము.

సీ. అది యంతయును విని ♦ యపుడు వేలోకచంద,
మైచింతనున్నయ ♦ త్యార్తఖేద
జనకునననుంగుప ♦ ట్టిని దగఁ బిల్చి నీ,
యీశాపదానంబు ♦ నేనెఱుంగుదు
మదిచింత వలదు నీ ♦ కిది యనిష్టసమాగ,
మము గాదు నాదగు ♦ మాటఁ జేసి
ఘనమోదమున నుండు ♦ మను చు జిష్ణుఁడు సుమి,
త్రానందనుఁడు దేర్చె ♦ బూనియంత
ఆ. సారతరబలారి ♦ శాసనోద్దీప్తసం
రంభవిభవుఁ డగుచు ♦ రామవిభుఁడు
భుజవశీకృతాజి ♦ విజయుండు వేల్పుల
జయజయస్వనాతి ♦ శయము నిగుడ. 79

భా. అత్యార్తఖేదజనకున్ = అత్యంతఖేదమునబట్టించుచున్నవాని, అనుంగుపట్టిన్ = అగ్రజుని, పిల్చి, ఇంద్రుఁడనెడుమాట, ఈ, శాపదానంబు = శాపమిచ్చుటను, ఇది = శాపము, అనిష్ట = ప్రియముగాని, సమా = సంవత్సరవంతము, అగనుము = రాకగలది,

కాదు, ఉండునసుచు, సుమిత్రానందనుఁడు = సుమిత్రకు ఆనందకారి, జిష్ణుఁడు = ఇంద్రుఁడు, తేర్చెన్ = ఊరడించెను, అంతట, సారతరమైన, బలారి = ఇంద్రునియొక్క, శాసనముచేత, రామవిభుఁడు = మంచికాంతిగలవాఁడు, రామునివంటికాంతిగలవాఁడనియుఁ జెప్పవచ్చును, భుజాశీకృతమైన, ఆజి = యుద్ధముగలవాఁడు, విజయుండు, చెండుబెండాడెనని ముందరఁ గ్రియ.

రా. అత్యాత్మఖేదన్ = చాలవిచారముగల, జనకునఁగుపట్టిన్ = సీతను, అక్షుణుఁడనెడుమాట, హినియొక్క, ఈశ = రామునియొక్క, అపదానంబు = పౌరుషమును, "అపదానంకర్మవృత్త"మ్మని అ. అనిష్టముయొక్క, సమాగమము = రాక, కాదు, అనుచు, విష్ణుఁడు = జయశీలుఁడు, సుమిత్రయొక్కనందనుఁడు, తేర్చెన్ = తెలియఁజెప్పెను, అంత, సారతరబలముగల, అరి = శత్రువులయొక్క, శాసన = శిక్షయందు, ఆజివిజయముగలవాఁడు, రామవిభుఁడు = రఘునాథుఁడు, కడమ సరి.

తే. సర్వదివ్యాస్త్రదుర్వార♦సారయుతని
వాతకవచాదిరక్షోర్జి♦తాతులరణ
విహరణోత్సాహదైవత♦వినుతసేన
పైనసరి చెండుబెండాడెఁ ♦ బ్రభుయుతముగ. 80

రా. సర్వదివ్యాస్త్రదుర్వారమైన, సార = బలముతోడ, "సారో బలే స్థిరాంశే చ" అని అ. యుతములైన, నివాత = గాలిచొరని, "నిర్ఘశ్ఛయనిషేధయోః" అని అ. కవచాదులచేతరక్షచేత నూర్జితమైనయతులరణవిహరణోత్సాహముగల, దైవతవినుతసేనపైన్ = రాక్షససేనపై, అడరి = లంఘించి, ప్రభుయుతముగన్ = ఖరాదియుతముగా, చెండుబెండాడెను.

భా. సారయుతమైన, నివాతకవచాదిరాక్షసులచేత, అర్జిత = సంపాదింపఁబడిన, కడమ సులభము.

క. తమిఁ దద్ధ్వంసనిమిత్త, ప్రమదదశాస్యుఁ డటనాసు♦రప్రభుకడకే
గి మనోమోదోచితసం, భ్రమతం బ్రణమిల్లె నతని♦పాదంబులకున్.

భా. తద్ధ్వంస = అరాక్షససంహారము, నిమిత్త = కారణము గాఁగల, ప్రమద = సంతోషావస్థగల, అస్య = ముఖము గలవాఁడగు, ఆ, సురప్రభు = ఇంద్రునియొక్క, కడకున్ = వద్దికి, ఏగి, మనోమోదోచిత = మనస్సంతోషమునకుఁ దగిన, సంభ్రమతన్ = సంభ్రమముగలవాఁడౌటచేత, ప్రణమిల్లెను.

రా. తద్ధ్వంసనిమిత్తప్రమద = ఖరాదులవధకారణమైన స్త్రీ శూర్పణఖ, దశాస్యుఁడగు = పదితలలుగల, అసురప్రభు = రాక్షసేంద్రుఁడైన రావణునియొక్క, మనస్సునందుఁగల, ఆమోద = దుఃఖమునకు, కడమ సులభము.

ఆ. అతఁడు తన యవరజ ♦ కర్ణనాసాస్ర
ములు నిజాశ్రులనఘ ♦ విలసనమ్ము
గదు నిగుడ్చ నడిగి ♦ యడిగి తత్కథితస
భార్యరామవృత్త ♦ కార్యుఁ డగుచు 82

రా. అతఁడు = రావణుఁడు, తన, అవరజ = చెల్లెలైన శూర్పణఖయొక్క, అక ర్ణనాసాస్రములు = చెవులముక్కున నంతటనుండెడు నెత్తురులు, "అస్రమస్రుణిశో ణితే" అని వి. నిజాశ్రులన్ = తన నేత్రములనుండు, అఘవిలసనమ్ము = దుఃఖోద్రేకము ను, 'దుఃఖాంహోవ్యసనేష్వఘ' మ్మని అ. నిగుడ్చ, అడిగియడిగి, తత్ = ఆశూర్పణఖ చేత, కథిత = తెలుపఁబడిన, సభార్య = సీతాసమేతుఁడైన, రామునియొక్క, వృత్త = అతీతమైన, కార్యముగలవాఁడగుచు, తదాశ్రమంబునకు వచ్చెనన్నచోని నాలుగుపద్య ములతరువాతఁ గ్రియ.

భా. అతఁడు, ఇంద్రుఁడు, తనయ = అర్జునునియొక్క, వర = శ్రేష్ఠమైన, జయ మునయొక్క, అకర్ణనా = వినుటచేత, సాస్రములు = అనందబాష్పములతోఁగూడిన, ని జాశ్రులు, అనఘవిలసనమ్ము, తత్కథిత = ఆయర్జునునిచేతఁ జెప్పఁబడిన, సభార్య = సభ యందలి పెద్దలకు, రామ = హృద్యమైన, వృత్త, కార్య = గర్షోద్యమము గలవాఁడౌ చును, ఒసఁగెనని ముందరఁ గ్రియ.

క. తనకారుణ్యము మిక్కిలి, గనుదామసగమిఁ దలిర్పఁ ♦ గాఁ గ్రమ్మిన తే
చి నిజాసనార్ధభాగం, బునఁ దనయున్నతగభీర ♦ మూర్తినునుచుచున్. 83

భా. తన, కారుణ్యము = దయ, నతగభీరమూర్తిన్ = వినయావనతమైనగంభీర మూర్తిగలవాని, తనయున్ = అర్జునని, కడమ సులభము.

రా. తనకు, అరుణ్యము = రక్తము, కను దామసగమియందుఁ దలిర్పఁగా కోపము నఁ గన్నెఱ్ఱచేసికొని యనుట, అసనార్ధభాగంబునన్ = సీతార్ధముంగ, తనయొక్కయు న్నతమునైన, మూర్తిన్ = శరీరమును, ఉనుచుచును, అప్పుడే యుద్ధయాత్రకు సేవ నుద్యోగించి యనుట.

తే. దన్యకోటీరమాహార ♦ తీవ్రశక్తి
యుద్ధసహాయునకు నాఁడు ♦ వొసఁగె నీన
రుండు మద్బంధువైరమా ♦ హాత్మ నిర్వ
హించె నెఱవేరఁ జెప్పెనే ♦ దేమియనుచు. 84

రా. రావణుఁడనుకొనునట, దివ్యకోటీ = సీతాకోటియొక్క, రమా = సంప దను, హార = హరించి చెసి, తీవ్రశక్తిన్ = అధికశౌర్యమును, యుద్ధసహాయుఁడకున్ = యుద్ధ

ఢ్యుఁడైన, నాకుఁ=తనకు, ఈశుఁడు=ఈశ్వరుఁడు, ఒసఁగెను. ఈనరుండు=రాముఁడు, మద్బంధువైరము=నాజ్ఞాతులతోడి ద్వేషమును నిర్వహించెను, మనుష్యుఁడు రాక్షసద్వేషము చేసికొనుగదా చెప్పితిదేమి యనుచు.

భా. దివ్యమైన, కోటీరము=కిరీటమును, అ-హారతీవ్రశక్తి యుద్ధసహునకుఁ=ఆహరునియొక్క-తీవ్రశక్తిగల యుద్ధము నోర్చినవానికి నర్జునునికి, నాకేశుఁడు = దేవేంద్రుఁడు, ఒసఁగెను, ఈనరుండు, మత్=నాకు, బంధువై=ఆప్తుఁడై, రమారూఢి నిర్వహించెను=తనయైశ్వర్యమును నిలిపెను, అనుచుఁ గోటీర మొసఁగెనని క్రిందటి కన్వయము.

సీ. అప్పుడు దనముని ♦ యందుఁ దద్విజయువా,
ర్తాశ్రవణంబుచే ♦ నశ్రమోత్థ
మగుమన్యుకలనని ♦ లాత్మజయమలస,
ద్రూపప్రవృత్తిమా ♦ ధుర్య మడఁపఁ
ద్వరితభవ్యస్వాంత ♦ వర్తనోచితతీర్థ,
యాత్రసల్పి తపో ♦ మహత్త్వసాధు
సహచరీకృతసింహ ♦ శరభశార్దూలకు,
మారీచరాక్షసు ♦ మత్తతరుణ
తే. హరిణమై రామపర్ణశా ♦ లాంచితవన
భూములబెడంగుదృక్పర్వ ♦ ముగ మెలఁగుచుఁ
బ్రబలుమార్తాండసంతతి ♦ ప్రభువు మోస
పుచ్చుటకు నంచితామోద ♦ మచ్చుపడఁగ. 85

భా. అప్పుడు=అర్జునుఁ డింద్రునియొద్ద నుండెడుసమయమునందు, తద్విజయవార్తా=ఆయర్జునుని వృత్తాంతముయొక్క, ఆశ్రవణంబుచేక=వినకుండుటచేత, అశ్రమ=తగ్గుచుండక, ఉత్థమగు=పుట్టిన, మన్యుకలక=శోకాతిశయమును, "మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి" అని అ. "కలంకశ్చ గౌరవేచ" అని వి. అనిలాత్మజ=భీమునియొక్కయు, యమ=నకులసహదేవులయొక్కయును, లసత్=ఒప్పుచున్న, రూప=సౌందర్యముయొక్కయు, ప్రవృత్తి=నడకలయొక్కయు, మాధుర్యము=మనోహరత్వము, అడఁప, అర్జునవియోగదుఃఖమును భీమాదిసందర్శనమున నణఁపఁగానను(టు), త్వరిత=శీఘ్రపడుచున్న, భవ్య=శుభమైన, స్వాంతవర్తన=మనోవ్యాపారమునకు, ఉచిత = తగిన, తీర్థయాత్ర సల్పి, తపోమహత్త్వముచేత, సాధు=లెస్సయగునట్లుగా, సహచరీకృత=సహాయముగాఁ జేయఁబడిన, సింహశరభశార్దూలములయొక్క, కుమారీ = పెంటిపిల్లల

యందు, చరాక్షు=తిరుగుచున్న కన్నులుగల, సాదరముగాఁ జూచునవియనుట. "సప్తమీశ్లోకస్యాంగాత్ షచ్" అనెడుసూత్రమున బహువ్రీహియందు దుకారాంతము. సుమత్త=లెస్సగామదించిన, తరుణహరిణములు=లేఁడిపిల్లలు గలదై, ఫలితార్థము తపోమాహాత్మ్యముచేత జాతివైరము విడిచి కూడియున్న సింహముల వెంటిపిల్లలమీఁద లేఁడిపిల్లలెక్కునవనుట, ఒప్పునట్టి, పర్ణశాలలయొక్క సమీపమైన వనభూములయొక్క, వేషంగు=ఒప్పిదము, దృక్పర్వముగన్=నేత్రపర్వమౌనట్లుగా, మెలఁగుచున్=చరించుచును, ప్రబలెడి, మార్తాండసంతతిప్రభువున్=ధర్మజుని, ప్రభుశబ్దము పుత్త్రవాచకము, మోసపుచ్చుటకు సంచితామోద మున్బుపడఁగ, జటుఁడు వచ్చెనని ముందరిపద్యమున కన్వయము.

రా. అప్పుడు, తత్=ఆరామునియొక్క, విజయవార్తయొక్క, శ్రవణంబుచేన్=వినుటవల్ల, మన్యుకలనన్=కోపముహేతువు, ఇలాత్మజ=సీతయొక్క, తెనుఁగుషష్ఠి. అమల=నిర్మలమైన, సరూపప్రవృత్తి=వార్తయొక్క, మాధుర్యము, అడఁపన్=అణఁచఁగా, అప్పుడు పుట్టినకోపమును సీతసౌందర్యమును విని యణఁచెననుట, త్వరిత=శీఘ్రముగా, భవ్య=కోఁరల, స్వ=తనయొక్క, అంతవర్తనా=నాశవర్తనకు, ఉచిత=తగిన, తీర్థ=రేవైన-ద్వారమైన దనుట, యాత్ర=ప్రయాణమును, చల్పి, తపోమహత్త్వముచేత సాధువైనవాని, సహచరీకృతములైన సింహశరభశార్దూలములుగలవాని, స్వార్థకప్రత్యయము. మారీచరాక్షసున్=మారీచుఁడను రాక్షసుని, మత్రితరుణహరిణమై=హరిణరూపముచేత, రామునియొక్క పర్ణశాలాంచితవనభూములందు మెలఁగుచున్న, ప్రబలున్=బలవంతుఁడైనవాని, మారీచునికి విశేషణము. మార్తాండసంతతిప్రభువున్=సూర్యవంశపురాజైనరాముని, మోసపుచ్చుటకు, అంచి=అంపి, తాన్=తాను.

క. ఘనదర్పోన్మూలితబహు
మునిజనుఁ డనుపరమకలుషమూర్తి యసురకాం
తినికేతనమై యతిభా
వనియతిఁ బ్రకటించునట్టి వర్ణ్యాకృతితోన్. 86

రా. ఘనదర్ప=అధికమైన ఉద్ధతిచేత, ఉన్మూలిత=పెకలించి పారవేయఁబడిన, బహుమునిజనుఁడు=అనేకమునులయొక్క జనులుగలవాఁడు, అనుపరమ=అణఁగుటలేని, కలుష=పాపముగల, మూర్తి=శరీరముగలవాఁడు, అసుర=రాక్షసుఁడు, కాంతిక, నికేతనమై=నివాసమయి, యతిభావనియతిన్, ఘనసన్న్యాసినియమమును, ప్రకటించునట్టి, వర్ణ్య=వర్ణింపఁదగిన, ఆకృతిన్.

భా. ఘనదర్పముచేత, ఉత్ఫాలిత = చెఱుపఁబడిన, బహుమునులుగలవాఁడు, జటుఁడను=జటాసురుఁడనెడి, పరమకలుషమూర్తి=పాపాత్ముఁడు, వర్ణి=బ్రహ్మచారియొక్క, ఆకృతితో వచ్చెనని ముందరిక్రియ.

వ. తదాశ్రమంబునకు వచ్చె నప్పుడు. 87

క. కుతుకంబున మహితనయా, పతితదనుజవంచనప్రపంచనమృగధీ
చతురిమము లేకతానా, శ్రితబుద్ధిం జూచి యుల్లసిల్లెనుమదితోన్. 88

భా. మహిత=శ్రేష్ఠమైన, నయ=ధర్మమార్గముచేత, అపతిత = అగతుఁడైన, దనుజ=జటాసురునియొక్క, వంచనప్రపంచన=కపటప్రతిపాదకముయొక్క, మృగ=తెలియుటయందుఁగల, 'మృగ అన్వేషణే' అను ధాతువుమీఁద, అచ్ప్రత్యయాంతము. ధీ=బుద్ధియొక్క, చతురిమము=సామర్థ్యము, లేక, జటాసురుఁడు బ్రహ్మచారియై రాఁగా రాక్షసుఁడని తెలియకనుట, తాను, ఆశ్రితబుద్ధిన్=ఆప్తుఁడనెడు బుద్ధిచేత, చూచి, క్షితిజనపతిచేర ననుకూలించెనని ముందరిపద్యమునఁ గర్తయుఁ గ్రియయు.

రా. మహితనయా=సీతయొక్కయు, పతి=ప్రియుఁడైన రామునియొక్కయు, తదనుజ=ఆతనితమ్ముఁడైన లక్ష్మణునియొక్కయు, వంచన=మోసపుచ్చుటను, ప్రపంచన=ప్రకటింపుచున్న, "పచవిస్తారే" అనుధాతువునఁ గర్తరిలుడంతము. మృగ=మృగరూపమైన మారీచునియొక్క, ధీచతురిమములను, ఏకతానాశ్రితబుద్ధిన్=ఏకాగ్రచిత్తమౌనట్టుగా నాశ్రయింపఁబడినబుద్ధిచేత, చూచి, 'ఏకతానోనన్యవృత్తిః' అని అ. సావధానుఁడై చూచి యనుట, క్షితిజను జేరనని ముందరి కన్వయము.

క. క్షితిజనపతిసన్నిధియం
దతనిమహితవృత్తిఁ జేర ననుకూలించెన్
మతియతివిశ్వాససమ
న్వితగ దృఢతరాఘవసతి నిశిచరుఁ డంతన్. • • 89

రా. క్షితిజన్=సీతను, ఆపతిసన్నిధియందున్=పతిసన్నిధిలేనియెడ, అతనిమ=తనుత్వములేని, హితవృత్తిన్=మంచివాఁడుంబలెననుట, చేరన్=దగ్గఱకిరాఁగా, రాఘవసతి=సీత, మతి=బుద్ధి, యతివిశ్వాస=సన్న్యాసియనెడువిశ్వాసముతోడ, సమన్వితగతిన్=కూడినదైయుండఁగా, దృఢతన్=ధైర్యముచే-వెఱపులేకయనుట, అనుకూలించెనని క్రిందటి కన్వయము. ఉపచరించెననుట, నిశిచరుఁడు=రావణుఁడు, అంతట, వారించెనని ముందరిపద్యమున కన్వయము.

భా. క్షితిజనపతి=ధర్మరాజు, సన్నిధియందు, అతనిన్=జటాసురుని, చేరను, అనుకూలించెన్ = సమ్మతించెను, మతి, అతివిశ్వాససమన్వితగతిన్ = అధికవిశ్వాస

యుక్తము గాఁగా, అనుకూలించెనని యన్వయము. అంత, దృఢతరఘనమైన, అఘ=పాపములకు, వసతియైనవాఁడు, నిశిచరుఁడు=జటాసురుఁడు.

తరళ. గుణవిదూరత సంధిలన్ శ్రుతిఘోరనిష్ఠురదుష్టభా
షణము లాడుచుఁ దద్వసత్యుటజంబు జొచ్చి స్వరూపభీ
షణతనాయమనందనున్నతశౌర్యవిశ్రుతితో సగ
ర్హణతఁ బట్టి హరించెఁ దత్ప్రియదాపహారము మున్నుగాన్. 90

భా. గుణవిదూరతసంధిలన్=భీమునియొక్క దూరముపోవుట కలుగఁగా. భీముఁడు దగ్గఱలేకుండఁగా ననుట. “గుణః ప్రధానే శబ్దాదౌ మౌర్వ్యాంసూదేన్ద్రియోదరే” అని వి. తత్=ఆధర్మజునికి, వసతి=నివాసమైన, ఉటజంబున్=పర్ణశాలను, “సంస్త్యాయముటజంధామ” అని అ. చొచ్చి, స్వరూప=తనరాక్షసరూపముచేతనైన, భీషణతన్=భయంకరత్వముచేత, నత=అణఁగిన, శౌర్యముయొక్క, విశ్రుతితోన్=ఖ్యాతితోఁ బంచనతోడననుట, సగర్హణన్=నిందతోఁగూడినవాఁడై యనుట, ఆయమనందనున్=ధర్మజుని, తత్ప్రియదా=ఆద్రౌపదియొక్క, అపహారము మున్నుగా హరించెను, ధర్మరాజును ద్రౌపదీసహితముగాఁ బట్టుకొని పోయె ననుట

రా. ఆయమన్=సీతను, అందున్=ఆపర్ణశాలయందు, అనున్నత=నీచమైన, శౌర్యప్రసిద్ధితోడ, తత్ప్రియద=సీతాసంతోషముయొక్క, అపహారము మున్నుగా హరించెను, దిగులుపడఁ జేసి హరించెననుట, కడమ సరి.

క. నానాప్రకారదీనవ
చోనిచయము నడపు ధర్మసూతిని సతి న
ద్దానవవరుఁ డట్లు నిజ
స్థానమునకుఁ గొనుచు గగనసరణిం జనఁగన్. 91

రా. ధర్మసూతిన్=ధర్మమునకుఁ గారణమైనదాని, సతిన్=సీతను.

భా. ధర్మసూతిని, సతిన్=ద్రౌపదిని, కడమ సులభము.

వ. అది యంతయు విని కోపోద్దీపితుం డగుచు సద్యంబు పఱతెంచి. 92

రెంటికి సరి.

చ. తిరుగుము పోకుపోకు మని తిట్టుచు హాని నొనర్చి విక్రమో
ద్ధురుఁ డగుచున్ మహాబలుఁ డుదంచితపత్త్రపదోర్జితప్రహా
రరభసభీషణం బగుదురం బొనరించె జటాయు వంత నా
నిరుపమబాహుసాహసనిస్త్రుశౌరి నడంగె నొంచియున్. 93

భా. వానిన్=అజటాసురుని, మహాబల = వాయువు యొక్క, సుతుండు=భీముఁడు, అపతత్=బాణమున్న, త్రప=లజ్జగల-శౌర్యముగలవానిని, దోః=బాహువులచేత, "భుజబాహూ ప్రవేష్టో దోః" అని అ. జిత=శ్వేత్రములైన, ప్రహార=గుద్దులయొక్క, రభస=వేగముచేత, భీషణంబగు, దురంబు=యుద్ధమును, ఒనరించెను, అంత, అనిరుపమబాహుసాహసవినిద్రునిచేత, జటాయువు=జటునియొక్క యాయువు, అడంగెను, జటాసురుఁడు చచ్చెననుట.

రా. వానిన్=రావణుని, ఎదిర్చి, మహాబల=అధికబలముగల, సు=లెస్సైన, తుండ=ముఖముయొక్కయు, "వక్త్రాస్యే వదనం తుండ" మ్మని అ. పతత్త్రి=ఱెక్కలయొక్కయు, "గరుత్పక్షచ్ఛదః పత్త్రం పతత్త్రం చ తనూరుహం" మ్మని అ. పద=పాదములయొక్కయు, ఊర్జిత=దృఢములైన, ప్రహారములయొక్క, దురంబును జటాయువొనరించెను, అంత, అడంగెన్=రావణునిచేత నొచ్చెను.

వ. అక్కాలంబునందు. 94

సీ. తనప్రియ మును వేడ్క ♦ పెనుపు శోభిలఁ గృష్ణ,
సారంబు సౌవర్ణ ♦ సారసమధి
కశ్రీలఁ గ్రాల నొ ♦ క్కటి దైవగతిఁ జూచి,
తా దృగబ్జముల కు ♦ త్కంఠ పెంచి
నలిఁ దదానయనంబు ♦ నకుఁ బంప దాని జే,
యంగ నబ్బక దాన ♦ వాంతకుండు
రామభద్రుండు గ ♦ రంబు దూరంబుగా,
నరిగి యంతటను దా ♦ మరలు దృష్టి
తే. కొనరు గైకొని పౌలస్త్య ♦ ఘననియుక్త
ప్పమూరుదర్ప మడంచి ♦ త్రాసచకిత
ఖరవచనాగతభ్రాత్రా ♦ కర్ణనమున
మానసములోన మోదంబు ♦ పూనె నంత. 95

రా. తనప్రియ=సీత, మును=మునుపు, కృష్ణసారంబు=లేఁడి, సౌవర్ణ=సువర్ణవికారభంగిని, సార=శ్రేష్ఠములైన, సమధికములైన, శ్రీలన్=కాంతులచేత, క్రాలన్ ఒప్పఁగా, చూచి, తాన్=తాను, దృగబ్జములకున్=నేత్రపద్మములకు, ఉత్కంఠపెంచి=అపేక్షించి యనుట, తత్=ఆమృగముయొక్క, ఆనయనంబునకున్=తెచ్చుటకు, పంపఁగా, అబ్బక=కూడక, దానవాంతకుండు రామభద్రుండు, తాన్=తాను, మరలుదృష్టికిన్=తిరిగివచ్చుటయుత్నమునకు, ఒనరు గైకొని=ఇంపుఁబూని, పౌలస్త్య=

రావణునిచేత, ఘన=ఘనమౌనట్టుగా-నిర్బంధించి యనుట, నియుక్త=నియోగింపఁబడిన, తచ్చమూరు=ఆమాయామృగముయొక్క, "చమూరుశ్చోరిహారిణః" అని అ. దర్పము డంచి=సంహరించి, త్రాస=భయముచేత, "మణిరోషేభయత్రాసః" అని అ. చకిత=భయపడిన, దార=సీతయొక్క, వచనములవలన నాగతుఁడైన, భ్రాతృ=అన్ననియొక్క, దర్శనమున, మానసములో, ఆమోదంబు=ఖేదమును, పూనెను.

భా. తనప్రియమునఁ వేడ్క పెంపును శోభిలఁగా, కృష్ణ=ద్రౌపది, సారంబు=శ్రేష్ఠమైన, స్వర్ణసారస=బంగారుతామర, అధికప్రీతిచేత, తాదృక్=అట్టి, అబ్జములకు=పద్మములను, అబ్బకదానవాంతకుండు=బకాసురశత్రుఁడైన భీముఁడు, రామభద్రుఁడు=ఒప్పెడి భద్రము గలవాఁడు, తామరలు=పద్మములను, దృష్టిగానరు=కంటికింపైనవాని, తామరలకు విశేషణము కైకొని, పౌలస్త్య=కుబేరునిచేత, ఘనమౌనట్లుగా, నియుక్త=అంపఁబడిన, ఇత్థం=ఇలాగున సన్నద్ధమై వచ్చిన, చమూ=సేనయొక్క, "పృతనానీకినీచమూః" అని అ. ఉరు=అధికమైన, దర్పముడంచి, త్రాసచకితులునై, దారవచన=ద్రౌపదివాక్యమువల్ల, ఆగత=వచ్చిన, భ్రాతృ=అన్నదమ్ములయొక్క, దర్శనమున, మోదంబు=హర్షమును, పూనెను. ఆంతరం=అంతర్యాత.

క. ముగుద యెఱుంగక పంచినఁ
దగునే యి క్లేగుడేరఁ దమ్ముఁడ యూర్ధ్వ
త్యగరిష్ఠయుతురక్షో
విగాఢ మీయడవి యిది వివేకము లెఱుఁగే. 96

భా. రా. రెంటికి సమమే-సులభము.

వ. అని యతనిం బలుకుచు. 97

ఆ. అంత నిజమహాశుగాధిక్యసంప్రాప్తి
శంసిసవ్యసాచిసముపగమవి
యోజితవ్యథత్వ మొదవ వైవస్వత
సంతతినృపలోకసత్తముండు. 98

రా. అంతట, నిజ=స్వకీయమైన, మహాశుక్=అధికశోకముయొక్క, "మన్యుశోకౌతుశుక్ స్త్రియామ్" మని అ. ఆధిక్య=అతిశయముయొక్క, సంప్రాప్తిని, శంసి=చెప్పుచున్నదై, సవ్య=ఎడమచేతికూడనను, సాచి=అడ్డముగా, సముపగమ=రాకగల, వి=పక్షులచేత, అపశకునములచేత ననుట, యోజిత=కూర్పఁబడిన, వ్యథత్వము=వ్యథగలవాఁడౌట, ఒదవఁగా, వైవస్వతసంతతి=సూర్యవంశమునఁగల, నృపలోకసత్తముండు=రాజేంద్రుఁడైన రాముఁడు, తిరిగివచ్చె యని ముందరిపద్యమున కన్వయము.

భా. అంతక్=అటుతర్వాత, మహాశుగ = పాశుపతాద్యస్త్రములచేత నగు, అధికస్యసంప్రాప్తి=మహత్త్వసిద్ధిని, శంసి=చెప్పుచున్న, సవ్యసాచి=అర్జునునియొక్క, సముపగమ=రాకచేత, వియోజిత=పోఁగొట్టఁబడిన, వ్యథత్వము=వ్యథగలవాఁడౌట, వైవస్వతసంతతి=ధర్మజుఁడు.

సీ. తిరిగి వచ్చి యొకప్డు ♦ దీర్ఘకాలాదర్శ,
నావస్థఁ జెందని ♦ యతివశకలి
తార్తిఁ బావనిఁ గాన ♦ కడవుల వెదకుచు,
నంతఁ గానంబడి ♦ యాత్మహితత
నెరవుజటాయుర్వి ♦ నేతపదంబుల,
జాడను జనిచని ♦ సకలకాన
నోగ్రజంతుత్రాస ♦ యోజనాయతదోఃప్ర,
భావభీమాంగక ♦ బంధమర్ద
తే. నాతిదీప్తబలాధిక్యుఁ ♦ డగుచు నున్న
దారుణాహితాద్భుతదేహుఁ ♦ దత్ప్రదుష్ట
రూపభరణనిమిత్తర్షి ♦ శాపశంసిఁ
ద్రిదశపదవాసిఁ జూచి పా ♦ ర్థివవరుండు. 99

భా. తిరిగివచ్చి, ఒకప్డు=ఒకనాఁడు, దీర్ఘకాల = తిరుపుగా, అదర్శనావస్థఁ జెందక్=కానకుండుటఁ బట్టి, నియతివశ=అదృష్టవశముచేత, కలిత = పొందఁబడిన, ఆర్తిక్=పెడగలవాని, జటాయుః=జటునియొక్క యాయువును, వినేత=పోము త్తిన భీమునియొక్క, పదంబుల=అడుగులయొక్క, జాడను, జంతువులకు, త్రాస=భయముయొక్క, యోజన=పుట్టించుటయందు, ఆయత=అధికమైన, దోఃప్రభావ=భుజశక్తిగల, భీమునియొక్క, అంగక=శరీరముయొక్క, బంధ=కట్టుటయందును, మర్దన=పీడించుటయందును, అతిదీప్తమైన బలాధిక్యము గలవాఁడై, ఉన్న=ఉండిన, దారుణ=భయంకరమైన, అహితా=సర్పత్వముచేత, అద్భుతదేహుని, తత్=ఆ, ప్రదుష్టమైన రూపభరణమునకునిమిత్తమైన, ఋషిశాప=సర్పత్వశాపమును, శంసిక్=చెప్పుచున్నవాని-నహుషుని ననుట, పార్థివవరుండు = ధర్మరాజు, జరిపెనని ముందరి కన్వయము.

రా. తిరిగివచ్చి యొకప్పుడును, దీర్ఘకాలమదర్శనావస్థఁ జెందని=తడవు చూడకుండలేని, అతివశ్=సీతను, శకలిత=ఖండింపఁబడిన, ఆర్తిగలదానిక్=సకలమైనయాపదలను మరలించుదాని ననుట, పావనిక్=పవిత్రమైనదాని, కానక, అంత, కానక్=అడవిలో, పడి, జటాయుర్వినేత=జటాయువనెడి పక్షిరాజుయొక్క, పదంబులజాడక్

=వాక్యసరణిని, సకలకాననసముస్తాటవులయందున్న, ఉగ్రజంతు=సింహాదిమృగము లను, త్రాస=వెఱపించెడి, యోజనాయతహోః=దీర్ఘబాహువులయొక్క, ప్రభావముచేత భీమాంగుఁడైన కబంధునియొక్క మగ్నచేత నప్రదీప్తమైన బలాధిక్యము గలవాఁడగు చు, నున్న=పో మొత్తఁబడిన, దారుణమైన యహితమైన యద్భుతదేహముగలవానిన్ =రాక్షసదేహము గలవాని ననుట, తత్ప్రీమష్ట=అలాగు మిక్కిలిఁ గష్టమైన, రూప ధరణమునకు నిమిత్తమైన ఋషిశాపమును, శంసిన్ = చెప్పెడువాని, త్రిదశపదవా సిన్=ఆకాశమందు నిలిచినవాని - గంధర్వరూపమును బొందిన యాకబంధుని ననుట, చూచి, పార్థివవరుండు=రాముఁడు.

తే. అతనిఁ బూర్వనామాదిక ♦ మడిగి వినుచు
సరవితోడఁ దచ్ఛాపమో♦చననిమిత్త
ము లగుప్రశ్నోత్తరములు వా♦ల్పలరఁ బ్రీతి
జరిపెఁ గృతకృత్యత నతండు ♦ చనియె దివికి. 100

రా. అతనిన్=కబంధుని, ప్రశ్నోత్తరములు= రాముఁడడుగఁగాఁ గబంధుఁ డు వినుపింపంగా, అతండు=కబంధుఁడు, చనియెను.

భా. అతనిన్=అనహుషుని, తత్=అనహుషునియొక్క, శాపమోచన నిమిత్తములు=శాపపరిహారహేతువులు, అయిన ప్రశ్నోత్తరములు= నహుషుఁ డడుగఁగా ధర్మరాజు చెప్పఁగా, అతండు=నహుషుఁడు.

క. వనదేవత లర్చించిరి
పనుపడఁ దచ్ఛాపమోక్ష♦పరిమోచితభీ
మునిజననుతు నానృపనం
దనునిశుభానిలతఁ జలల♦తాకుసుమములన్. 101

భా. తత్=అనహుషునియొక్క, శాపమోక్షముచేత, పరిమోచిత=విడిపింపఁ బడిన, భీముఁడుగలవాని, అనృపనందనునిన్=ధర్మరాజును, అర్చించిరి.

రా. తత్=ఆకబంధునియొక్క, శాపమోక్షముచేత, పరిమోచితభీ=విడిపింపఁ బడిన భయముగల, మునిజనులచేత నుతుఁడైన, అనృపనందనునిన్=రాముని, అర్చించిరి.

వ. ఇవ్విధంబున. 102

తే. అడవులఁ జరించునాభవ్యు ♦ నరయ వచ్చె
నంతటను శివతేజోను♦యస్వరూపుఁ
డై వెలయుహరి యాత్రేసుఁ ♦ డనుపమహిత
బుద్ధివర్తన మొంతియుఁ ♦ బొల్పుమీఱ. 103

రా. శివతేజోమయస్వరూపుఁడైన=రుద్రవీర్యజనితుఁడైన, వెలయు, హరి=వానరుఁడు-హనుమంతుఁడనుట, ఆత్మేశుఁడు=సుగ్రీవుఁడు, అనపఁగా, అధివ్యక్=రాముని, అరయన్=తెలియ, వచ్చెను.

భా. శివ=శుభమైన, "శ్యామశ్రీయసం శిసంభద్ర" మని అ. తేజోమయ=జ్యోతిర్మయమైన, స్వరూపముగలవాఁడు, హరి=శ్రీకృష్ణుఁడు, ఆత్మ=జీవులకు, ఈశుఁడు=కర్త, అనుపమ=సరిలేని, కడమ సులభము.

క. వచ్చి తగురీతి దర్శన
మిచ్చి తదీయ మగువృత్త ♦ మెల్ల వినియెఁ దాఁ
జెచ్చెరఁ గుశలప్రశ్నస
ముచ్చారణపూర్వకముగ ♦ నుచితప్రౌఢిన్. 104

భా. సులభము.

రా. తదీయమగు=ఆరామునిసంబంధమైన, వృత్తమెల్లన్ = దశరథుఁడంపినది మొదలుకొని యావత్కయితవృత్తాంతమంతయు, తాను వినియెను, కుశలప్రశ్న=సేర్పుగా క్షేమవార్త నడుగుటయొక్క, సముచ్చారణవాక్యపురస్సరముగా.

క. విని తనవున్నవృత్త మంతయు
వినిపించి పరస్పరార్థ ♦ విధి నిష్ఠాలా
పనిరూఢి జరుగ నపుడా
తనిమది మాటబడిఁ దెలిసి ♦ తనమదిలోనన్. 105

రెంటికి సరి.

చ. అనిమిషరాట్తనూభవభు ♦ జాతిశయప్రతికారనిత్యచిం
తన్నురవినందనుం దనకు ♦ నచ్చినబంటుగ నేలి తత్ప్రియం
బనఘుము నల్పుచుం బ్రబలు ♦ నాత్మరిపుం దురిఁ దాజయింపఁ జా
ల ననుమతి న్భజించుట య ♦ లంఘ్యనిశీతనియందుఁ దోఁచెడున్. 106

రా. హనుమంతుఁ డెంచినప్రకారము, అనిమిషరాట్తనూభవ=వాలియొక్క, భుజాతిశయ=బాహుబలిమియొక్క, ప్రతికార=ప్రతిక్రియయందుఁగల, నిత్యచింతనున్=నిత్యవిచారముగలవాని, రవినందనున్=సుగ్రీవుని, బంటుగ నేలి, తత్ప్రియంబు=ఆసుగ్రీవునికిఁ బ్రియమును, చల్పుచున్=చేయుచు, ప్రబలున్=బలవంతుఁడైన, ఆత్మరిపున్=రావణుని, దురిన్=అతర్వాత, జయింప=సంహారించుటకు, చాలన్=మిక్కిలి, అనుమతిన్=అనుసరించిన బుద్ధితోడ, భజియించుట దోఁచెడును.

భా. అనిమిషరాట్తనూభవ= అర్జునునియొక్క, భుజాతిశయప్రతికారముయొక్క, నిత్యచింతన=నిత్యవిచారము చేత, రవినందనున్=కర్ణుని, నచ్చినబంటుగ నేలి=

ఆత్మభృత్యునిఁగా నేలినవాఁడై, తిప్పిరియుంబు = ఆకరునికిఁ బ్రియమును, చల్పుము, ప్రబలు=ప్రబలెడునట్టి, అప్రతిపుక్=మర్యోధనుని, తూణ్=అజ్ఞాతవాసాంతమందు ను, జయింపఁ జాలను, అను = అనెడునట్టి, మతిని భజియించుట యీతనియందుఁ దోఁచెడును.

వ. అని యూహించి యతనితోడ. 107

రెంటికి సరి.

మ. నలువొప్ప స్పవమానసూతి యనియెన్నందవ్యనస్యైన్యభం
గులు భావింపఁగ భూవరప్రవర యీ కర్ణ మాను వర్తిల్లుని
శ్చలశౌర్యద్విశేషవర్తన లీలం జర్పింపఁగా నిట్టిశ
త్రులనుం ద్రుంచుట యెంతకార్య మని చేతోవృత్తి గల్పించెదన్.

భా. కృష్ణుఁడనెడుమాట, పవమానసూతి-భీముని యొక్క, అని= గాంధ్యమును, ఎన్నక్=యోజించినంగాని, తక్=అక్షీమునియొక్క, కడను సులభము. ఆదియందము సుఖమున నుండెడిది విచారపడకు మనుట.

రా. పవమానసూతి యనియెన్=హానునుంగుఁడు కలిగెను, నందక్=సంతో షింపుమన్న, మనః=మనస్సుయొక్క, స్థైర్యభంగులు భావింపఁగా, అరాంతిగము. నక్=నన్నును, తరు=అసుగ్రీవుని, కడను సులక్షము.

మ. ఇటుమయి నన్ను గ్రహింపఁ బర్వమున నీకొత్త ప్రతాప...
... టహా రిల్ రిపుకోటికిం బిడుగునై గర్జించు నీకుసం...
...ంగ నదిస్పి ప్రాణములతోఁ దాఁ గ్రమ్మఱక్ లేకు ప్ర
స్ఫుట మోఘూప యమరాతిచేష్టలు భవన్మూర్ఖ్విభంగాస్యందముల్.

రా. ఉర్వరక్=భూమియందు, విజయ=విరోధాదిజయములు...టుకత, ఉ దీర్ణ=ప్రకటము లైన.

భా. విజయు=అర్జునుని యొక్క, కడను సత్త్వస్తుతి.

క. అని పలికి యంత రవినం, దనచింతాభానివసనమిత్ర...
తనరారెడువాక్యములం, యనవలనక్ వినుము నలరెన్నజనిసాహసన్.

భా. రవినందన=కర్ణునివల్లనైన.

రా. రవినందన=సుగ్రీవునియొక్క, కడను సరి.

చ. మన మలరాగ...ఘాతకృన్మైత్రికి యొక్క నైనవ
ల్కనయుఁగఁ బల్కి...ణిపి యీవాహామంతునార్యవర్ణన

ర్తనభృశఖిన్నుఁ గనుఁ గడు ♦ రంజిలఁ జేసి నితండు వచ్చి యి
ట్లనుఁగుఁదనంబు సూపెనె య♦టంచుఁ దదుత్సుకతం బ్రవర్తిలెన్.

రా. తనయొక్క, సుమాధవు=సుగ్రీవునియొక్కయు, మైత్రికి, ఈహనుమంతునియొక్క, అర్య=శ్రేష్ఠమైన, తత్=ఆహనుమంతునితోడి బంధుత్వమందుఁగల.

భా. తనరు=ఒప్పెడి, మాధవు=కృష్ణునియొక్క, వీడ్కొలిపి, కృష్ణునినంపి, ఈహా=కోరిక చేత, ఇతండు, మంతు=అపరాధము చేత, ఘనమైన, అరి=శత్రువైన దుర్యోధనునియొక్క, అధర్మవర్తన చేత, భృశ=మిక్కిలియు, ఖిన్నుఁడైనవాని, రంజిలఁజేసె, అనుఁగుఁదనఁబు=బంధుత్వమును, అంచు, తత్=ఆకృష్ణునియందుఁగల, ఔత్సుకత=వేడుక చేత, ప్రవర్తిలెను.

తే. అంతటను భవ్యనవ్యస♦ఖ్యప్రకటన
భృశసుఖితకర్ణశకునివా♦గ్వశగుఁ డగుచు
వాలితమ్ముఁడు నిజకార్య♦వర్తనలకుఁ
గడుఁ బ్రధానమంత్రస్థితి ♦ నడపుచుండ. 112

భా. అంతట, దుర్యోధనుఁడని మీఁదటిపద్యములోనున్నది కర్త, వాలి=మీఁది, తమ్ముఁడు, దుశ్శాసనుఁడు, సులభము.

రా. అంతట, వాలితమ్ముఁడు, సుగ్రీవుఁడు, భవ్య=కాఁగల, నవ్య=నూతనమైన, సఖ్య=రామసఖ్యముయొక్క, ప్రకటన=తెలుపుట చేత, భృశ=మిక్కిలి, సుఖిత=సుఖింపఁజేయఁబడిన, కర్ణములుగల=వినసొంపైనవనట, శకునివాక్=పక్షివాక్యములయందు, వశగుఁడగుచుక్=ప్రసంగపరుఁడై, ప్రధాన=ప్రధానులతోడనగు, మంత్రస్థితి=ఊహాపోహాణలను, నడపుచుండ, తెలిసినని మీఁదటిపద్యమునఁ గ్రియ.

సీ. ఎలమిఁ బొంగుచు మహా♦బలసంతతిసమగ్ర,
సంభ్రమ మొప్పఁగఁ ♦ జని వినిశ్రు
లత రాఘవేశుఁ డు♦ద్ధతహృదయారిదు,
ర్యోధనుండు కళత్ర♦యుతుఁడు ననుజ
యుతుఁడునై నిజవితాం♦శోజ్జ్వల తేజోను,
హాసహ్యాద్రిభీషణ♦నాదుల నుడి
కింపఁ దదాస్పదీ♦కృతవనంబులఁ బ్రవ,
ర్తించుచుండ నతని దే♦వుఁడు జెలియును

తే. గారుశార్ది హొందుటయు నా♦ధర్మసూతి
తద్వ్యము రికై తమ్ముల♦సన్నిధి నల

రించి యప్పుడు ఘనయశశ్శ్రీల నేల
వచ్చుటయు యుక్త మగుటయు నవునఁ దెలిపె. 113

రా. మహాబలసంతతి = హనుమంతుఁడు, సుగ్రీవునితోఁ జెప్పినమాట, రాఘవేశుఁడు=రాముఁడు, ఉద్ధతశౌర్యదయులైన, అరి=శత్రువులచేత, దుర్యోధనుఁడు=యుద్ధముసేయ శక్యముగానివాఁడు, శరత్రయుతుఁడు, సీతాసమేతుఁడును, అనుజయుతుఁడు=లక్ష్మణసహితుఁడునై, నిజ=స్వకీయమైన, సితాత = మిక్కిలి, ఉజ్జ్వలమైన, తేజః=ప్రకాశముయొక్క, మహాస్ఫూర్తి=స్ఫురణము, భీమ=భయంకరులైన, నరాదులన్=నరభోజులను, ఉడికింపన్ = పీడించుచున్నట్లుగా, తత్ = ఆరాక్షసులచేత, అప్రదీకృతములైనవనంబులయందుఁ బ్రవర్తిలుచుండఁగా, అతనిదేవులన్ = సీతను, చెఱయను=చెఱఁబట్టుటయనెడి, ఆర్తి = పీడను చెందుట, అధర్మమూర్తి=ధర్మమునకుఁ గారణమైన రాముఁడు, తత్ = అసీతయొక్క, విముక్తికై, తమ్మును, యశశ్శ్రీలతోడ, ఏలవచ్చుటయున్=రక్షింపవచ్చుటను, ఔనుగఁ దెలిపెను.

భా. బలసంతతి = చతురంగబలసమూహముయొక్క, వినిశ్చలశర[illegible]ము లైన, అఘవేశుఁడు=పాపప్రవేశములుగలవాఁడు, ఉద్ధతమైన యుద్ధశౌర్యములు గలవాఁడు, స్ఫూర్తిన్=స్ఫురణచేత, భీమనరాదులన్=భీమార్జునులు మొదలైనవారిని, ఉడికింపన్ = విచారము పెట్టునిమిత్తమై, ప్రవర్తిలుచుండఁగా, అతనిన్=దుర్యోధనుని, దేవులన్=స్త్రీలను, చెఱయనునార్తి, చెందుటయున్=పొందఁగఁబిల్ల, వారికిఁ జెఱరాఁగా ననుట, తమ్ములన్=భీమాదులను, యశశ్శ్రీల నేలవచ్చుటయున్=శత్రువునకాపదనివర్తింపఁజేయుట కర్తయనియు, యుక్తమగుటయుఁ దెలిపెను, స్వకులాభిమానరక్షణము యుక్తముగనుక.

వ. తెల్పి యిట్లనియె. 114

మ. మును తత్పార్థివుచేసినట్టిచరితంబుల్ రాజసోద్ధత్యమున్
డిన పాండిత్యధురంధరంబు లవి యెన్నం బెక్కు తాదృక్ప్రవ
ర్తను కార్యంబున కిట్టివేళ మనకార్యప్రస్తుతత్వంబెల
ర్ప నోగిఁ గూడుకొనంగఁ గల్గుట మహాభాగ్యంబు గాకల్పమే. 115

భా. మును, తత్పార్థివుచేసినట్టి చరితంబుల్=దుర్యోధనునియొక్క చేసినకృత్యములు, రాజసోద్ధత్యమును, ఖండన=అతిక్రమించిన, పాండిత్య=నేర్పుయొక్క, ధురంధరంబులు=బలిమిఁబొందినవి, రాక్షసకృత్యములకంటె మించినవియనుట, తాదృక్ప్రవర్తను=అట్టినడువడిగల దుర్యోధనునియొక్క, కార్యంబునకు, ఇట్టివేళన్ = ఈ చెఱ నున్నసమయమున, మనకు, ఆర్యప్రస్తుతత్వంబెలర్పన్ = ఘనులను ప్రసిద్ధిగాఁగా, అల్పమే.

రా. ముని, లక్ష్మ్యపు=రామునియొక్క, పనకార్యప్రస్తుతత్వంబు=ప్రయోజనప్రసక్తి, అల్పమో.

తే. అని యనుపమానదోర్బల ఘనతఁ జేసి
యొకఁడ యాచెఱ విడిపింప నోపు నహహ
శూరుఁ డాదిత్యకులరాజ సూనుఁ డేమి
చెప్ప సయిదోడు ప్రాపు సుస్థిరతఁ దనర. 116

రా. అనుపమాన=సరిలేని, దోర్బలఘనతచేత, అని=యుద్ధమును, చేసి, ఆదిత్యకులరాజసూనుఁడు=రాముఁడు, సయిదోడు=లక్ష్మణునియొక్క, కడమ సులభము.

భా. అని=ఇటని, అనుపమ=అంపఁగా, మాన=ధైర్యముయొక్కయు, "మానశ్చిత్తసమున్నతిః" అని అ. దోర్బల=భుజబలముయొక్కయు, ఘనతఁజేసి, విడిపింపనోపు=విడిపింపసమర్థుఁడైన, ఆదిత్యకులరాజసూనుఁడు=అర్జునుఁడు. సయిదోడు=భీమునియొక్క, ప్రాపుతనరఁగా, విడిపించెనని రెండర్థములకు మీఁదటిపద్యమునఁ బ్రయ.

శా. దుర్వారస్వచమూఘనధ్వజమరుద్ధూతాభ్రతిగ్మాంశుగం
ధర్వుం దర్పితుఁ జిత్రసేను ఖరునిన్ దండించి విడిపించె హృ
ద్గర్వాసాధుసుయోధను న్నిజభుజాస్థేమప్రథల్ దిక్కులం
బర్వంగా సకళత్రసోదరపరిప్రాప్తవ్యథాసంగమున్. 117

భా. దుర్వారమైన, స్వచమూ=తనసేనయందున్న, ఘనధ్వజములయొక్క, మరుత్=వాయువుచేత, ధూత=చలింపఁజేయఁబడిన, అభ్రమైయున్న, తిగ్మాంశుగ=సూర్యుఁడు గలవాని, అతనిసేనవల్ల సూర్యునికిని గగనుఁడు నిల్వరాదనుట, ఖరునిన్=క్రూరుని, చిత్రసేనుఁడను గంధర్వుని, దండించి=శిక్షించి, హృదయమందలిగర్వముచేత, అసాధు=చెడ్డవాఁడైన, సుయోధనున్=దుర్యోధనుని, సకళత్రసోదర=పెండ్లాములతమ్ములతోఁగూడి, పరిప్రాప్త=పొందఁబడిన, వ్యథాసంగమును, విడిపించెన్=పోఁగొట్టెను.

రా. తిగ్మాంశుగంధర్వున్=సూర్యునిగల్గుకులమంటి గుఱ్ఱాలుగలవాని, చిత్రసేనున్=చిత్రములైనసేనలుగలవాని, ఖరున్=ఖరుఁడను రాక్షసుని, దండించి=సంహరించి, హృద్గర్వముచేత, అసాధు=ధూర్తులయిన, సుయోధ=గట్టివారిని, ముత్=వివియఁగొట్టెడి, "నుదరస్త్రీరణే" అనుధాతువునఁ గృదంతము. భుజాస్థేమ్యములయొక్క, ప్రథల్=ప్రసిద్ధములు, పర్వంగా, సకళ=సమస్తమైన, అళులకు భేదము, త్రస=ప్రాణులయొక్క, "త్రసరింగంచరాచరే" అని అ. ఉదర=కడుపులయందున్న, వ్యథయొక్క సంగమును విడిపించెనని క్రిందటికన్న మూ. భ జంపు చరించెడిది.

డువులకెన్నటికిని గురుపుత్రులోనివ్వర్థము చూపెననుట, అర్థాంతరము. సకళత్రసోదర=కళత్రసోదరులతోడను, పరిప్రాప్త=పొందిన, వ్యథయొక్క, అసంగమునన్ = పొందమిని, విడిపించెను, ఖరునిఁజంపి వానిసోదరకళత్రాదుల సంతోషమును పోఁగొట్టెననుట, పూర్వపద్యములతోఁ గుళకము.

సీ. అతనిమహితబలో ♦ దగ్రత్వమున వాలి,
క్రొవ్వినతనయసం ♦ కోచిత మగు
మహిమఁ బేర్చినవాఁడు ♦ మనుజేశవర్యుఁ డూ,
ర్జితశాసనప్రౌఢి ♦ సింధురాజు
తద్భార్య నొకనాఁడు ♦ దళశాల నొంటిని,
న్నపుడు గోరికుచేష్ట ♦ నాక్రమించి
ఘనమనోవిభ్రాంతి ♦ గాకవయోరూప,
ధారణంబున మించు ♦ దానవుండు
తే. దానవానిమిషావార్య ♦ తన్మహాశు
గానలజ్వాల వెనుకొనఁ ♦ గా నటవిని
వర్తనకు నొండుగతిలేక ♦ వందురుచును
గావున న్రామ నన్నేలు ♦ కరుణననుచు. 113

రా. అతని=రామునియొక్క, మహితబలోదగ్రత్వమున, వాలిక్రొవ్వు=వాలి గర్వము, ఇనతనయ-సుగ్రీవ-సంబుద్ధి. సంకోచితమగున్ = అడఁగుననుట, మనుజేశవర్యుఁడు=రాముఁడు, శాసన=శిక్షావిధియొక్క, ప్రౌఢియందు, సింధురాజు=వరుణునిఁ బోలినవాఁడు, అటుగనుక వాలిదండింపఁగలఁడనుట, తత్=ఆరామునియొక్క, భార్యను, దళశాలన్=పర్ణశాలయందు, గోరికుచేష్టన్=నఖకుచేష్టచేత, ఆక్రమించి=చీరి, ఘనమైన మనోవిభ్రాంతి గలవాఁడు, కాకవయోరూప=కాకియనెడు పక్షిరూపము యొక్క, "ఖగబాల్యాదిషు వయః" అని అ. ధారణంబునమించుదానవుండు=కాకాసురుఁడనుట, దానవులకును, అనిమిష=దేవతలకును, అవార్యమైన, తత్=ఆరాముని యొక్క, మహాశుగానలజ్వాల=బాణాగ్నిజ్వాల, "ఆశుగౌ వాయువిశిఖౌ" అని అ. వెనుకొనఁగా, అటవిని, వర్తనకున్=ఆబాణాగ్ని నిద్రిప్పుటకు, ఒండుగతిలేక, వందురుచును=విచారపడుచును, నన్=నన్ను, కావు=రక్షింపుము, రామ-సంబుద్ధి. కరుణన్ = దయచేత, నన్నేలుకొనుచు, శరణాగతుండనైతి యని మూఁడవపద్యమున కన్వయము.

భా. అతనిమ=తనత్వముచేత, వాలి=సూతి, క్రొవ్విన, తనయొక్క, అసంకోచితమగు=స్ఫుటమైన, ఊర్జితమైన శాసనప్రౌఢి గలవాఁడు, సింధురాజు=సైంధవుఁడు,

తత్=ఆపాండవులయొక్క, భార్యన్=ద్రౌపదిని, కోరి=కామించి, ద్రౌపదితోన నెడుమాట, ఘనఘనోర్మిభ్రాంతిగాక, వయస్సుయొక్కయు, రూప=సౌందర్యముయొక్కయు, ధారణంబునమించుదానవు, ఉంచుదానవా=ఉండఁగలవా, నిమిష=క్షణమేని, అవార్యతన్=వారింప శక్యముగాని దొడసేత, మహాశుక్=అధికశోకమునెడి, అనలసంబంధమైనజ్వాల వెనుకొనఁగా, అటవిని, పత్రనకున్=తీవనమునకు, ఒందుగతి లేక వందురుచును, ఉండుదానవా యని క్రిందటిాన్వయము. కావునన్=అటుగనుక, రామ=ద్రౌపదికి-సంబుద్ధి. కరుణను, ననుచు=అంతరింపఁ జేయుమా, ముందటిపద్యములతోఁ గుళకము.

సీ. అసమాస్త్రశిఖినిదయావృష్టి నార్చి పన్ను,
త్తాఁచ మెల్లను దీఁటఁ దన్ను ననుచు
నాథులులేమి నెంతయుఁ బ్రేలుచును సాధ్వి,
నసమ్మతివికృతోక్తి ముమ్మరముగ
శరణాగతుండయి సరగునఁ దద్రామ,
ఘనఘృణార్ణవమున మునుఁగఁబట్టి
కొనిపోయె నాత్మీయతనువును మగుడ నా,
వింటిబల్మిఁ బరిభవించి త్రిప్పఁ
ఆ. గలఁడె భీముఁడైన బలభేదిసుతుఁడైన
నితరుఁడైన వీరుఁ డెవ్వఁడైన
నని కడంక నమ్మహాబలాన్వితుఁడు రా
జన్యవరుఁడు యాత్రసలుపు నపుడు. 119

భా. అసమాస్త్ర=మన్మథుఁడనెడి, శిఖిన్=అగ్నిని, దయావృష్టిచేత నార్చి తన్నును, అంచు, పాదప్రహారము శృంగారచేష్టయైనందున, "సాలక్తకేననవపల్లవకోమలేన పాదేననూపురవతా మణిసింజితేన, యస్తాడ్యతే దయితయాప్రణయాపరాధాత్సోంగీకృతో భగవతా మకరధ్వజేన" అని యీయర్థకశ్లోకము. సాధు=సత్పురుషులకు, అసమ్మతి=సమ్మతిరహితమైన, శరణాగతుండయి=ఇల్లు చొచ్చినవాఁడై, "శరణం గృహరక్షిత్రోః" అని అ. తద్రామన్=ఆద్రౌపదిని, ఘృణార్ణవమునన్=జాగుప్సాసముద్రమందు, మునుఁగన్=మునుఁగుచుండఁగా, పట్టికొనిపోయెను, అప్పుడు సైంధవుఁ డనుకొనెడుమాట, నావింటిబల్మిని, పరిభవించి=అణఁచి, భీముఁడైనను, బలభేదిసుతుఁడైనన్=అర్జునుఁడైనను, ఇతరుఁడైనవీరుఁ డెవ్వఁడైనన్=ధర్మజనకులసహదేవులలో నెవ్వరైనఁగాని, ఆత్మీయతనువున్=నిజస్త్రీని, త్రిప్పఁగలఁడె యని యాత్రసలుపునపుడు, ముందటిపద్యములతోఁ గుళకము "బహ్వాదిభ్యశ్చ" అను

సూత్రమున జెప్పవికల్పము గనుకఁ దన్వీ యన్నట్టు తనుశబ్దమును స్త్రీవాచకముగా, ప్రయోగించినాఁడు. ఇందుకుఁ బ్రయోగము నలోదయమందు, "తనుచ్ఛటోత్తమాల యా తయాభవోత్తమాలయా, అహాని శీతమాలయా యనిలావధూతమాలయా" అను శ్లోకమునందుఁ దనుచ్ఛటశబ్దము స్త్రీసమూహమని వ్యాఖ్యానమందుఁ జెప్పినది.

రా. అసమాస్త్రశిఖిక౯=అధికమైన బాణాగ్నిని, అర్చి, తన్ను, మనుచునాను లు లేమిని=రక్షించెడువారు లేకుండుటచేత, సాధ్వసమ్ము=భయము, "భీతిర్భీస్సాధ్వసంభయా" మ్మని అ. అతివిక్రితోక్తిక౯=అధికదైన్యవిక్రితోక్తిచేత, మున్మురముగ౯=మించికొనరాఁగా ననుట, శరణాగతుండయి, తద్రామ=ఆరామునియొక్క, ఘనమైన, ఘృణా=దయను సెడి, "ఘృణాజుగుప్సాకృపయోః" అని వి. అర్ణవమున, ముసుఁగఁబట్టి=మునుఁగుటవలన, రాముఁడు దయదలఁచఁగాకనుట, అస్త్రియతనువు౯=తనశరీరమును, మగుడఁగొనిపోయెను, నా౯=అనఁగా, వింటిని, భీముఁడైన=భయంకరుఁడైన, బలభేదిసుతుఁడైన౯=వాలియైనఁగాని, రాజన్యవరుఁడు=రాముఁడు, యాత్ర=జయయాత్రను, చలుపునపుడు, అనికడంక౯=యుద్ధసన్నాహమును, ద్రెప్పఁగలఁడే యని యన్వయము.

క. అనివారితవ్యథాసం, జననం బగురామవార్త ♦ స్వజనము చెప్ప౯
విని సంభ్రమ మొదవఁగఁ జ, య్యన నాసుగ్రీవకపిహి♦తాధికచింతన్.

రా. అని=ఇట్లని, వారిత=వారింపఁబడిన, వ్యథా=విచారముయొక్కయి, సంజననంబు=పుట్టువుగల, రామవార్త=రఘుపతివృత్తాంతమును, స్వజనము=హనుమంతుఁడు, చెప్పఁగావిని, సుగ్రీవకపి, హితాధికచింతను, అరిగె యని ముందటికన్వయము.

భా. అనివారిత, రామవార్త=ద్రౌపదీవృత్తాంతమును, అసుగ్రీవక౯=మంచి కంఠముగలద్రౌపదికి, అపిహిత = ప్రకటమైన, అధికికా = మనోవ్యథ గలదానికి, "పుంస్యాధిర్మానసీవ్యథా" అని అ. అచింతిక౯ = సంతోషముచేత, ఏఁచుమనని ముందటికన్వయము.

సీ. శుభ మగుచంద మెం♦చుచు మంగళావహ,
స్వనపత్రరథగతి♦సౌష్ఠవమునఁ
జిత్తంబు రంజిల్ల ♦ శీఘ్రయానంబున,
నరిగె యానృపునిఁ బ్ర♦హర్ష మొప్పఁ
గని యప్పు భీమవి♦క్రమశక్రసుతదప్ప,
యమనవరణనిష్ఠ♦సమధిక మగు
తద్భుఁవిభవంబు ♦ తొఁజూడఁగా మించి,
వర్తిల్ల మానసో♦త్సవరుండు

తే. ధర్మరాజితజయమహో♦త్సాహుఁ డగుచు
నుగ్రజవనైకబాణప్ర♦యోగమహిమ
నచలసంఖ్యాతాలంబుల ♦ నధికసార
తరుల ధరఁ గూల్చెఁ జూపఱు ♦ వెఱఁగుపడఁగ. 121

రా. శుభముగు చందమెంచుచు, మంగళావహ = శుభసూచకములైన, స్వన = సకిలింతలుగల, పత్త్ర = గుఱ్ఱములుగల, 'పత్త్రం వాహనపక్షయోః' అని అ. రథములయొక్క గతిసౌష్ఠవమున, అన్వృపునిన్ = సైంధవుని, కని, భీమునివిక్రమమును, శక్రసుత = అర్జునునియొక్క, దర్పమును, యమ = అమడలైన నకులసహదేవులయొక్క, నవమైనరణమందుఁగల, నిష్ఠ = తాత్పర్యమును, తత్ = ఆసైంధవునియొక్క, బలవిభవంబు = బలాతిశయము, చూడఁగా, మించి వర్తిల్ల, ధర్మరాజు, ఇత = పొందఁబడిన, జయముచేత, మహోత్సాహుఁడగుచున్ = చాలనుత్సాహముగలవాఁడై, ఉగ్రమునై, జవన = వేగముగల, "ప్రజవీ జవనో జవః" అని అ. ఏక = ముఖ్యమైన, "ఏకే ముఖ్యాన్యకేవలాః" అని అ. బాణములయొక్క ప్రయోగమహిమచేత, అచలసంఖ్యతా = చలింపని యుద్ధముగలవా రౌటను, ఆలంబులన్ = అవలంబించినవారిని, అధికసారతరులన్ = ప్రబలశ్రేష్ఠులను, కూల్చెను.

రా. శుభముగుచందమెంచుచు మంగళావహములయిన, స్వన = వాక్కులుగల, పత్త్రరథ = పక్షులయొక్క, "పతత్రిపత్త్రిరథాండజాః" అని అ. గతిసౌష్ఠవమునన్ = మంచిగతులచేత, శకునములు లెస్సగా నౌచుండఁగా ననుట, అన్వృపునిన్ = రాముని, భీమవిక్రముఁడైన, శక్రసుత = వాలియొక్క, దర్పమును, యమ = అణఁచెడి, నవరణనిష్ఠచేత, తత్ = ఆరామునియొక్క, బలవిభవంబును, చూడన్ = పరీక్షింప, కామించి = కోరి, వర్తిల్లఁగా, మానవేశ్వరవరుండు = రాముఁడు, ధర్మ = వింటిచేత, రాజిత = ఒప్పుచున్న, జయముచేత మహోత్సాహుఁడగుచు, అచలసంఖ్య = గిరిసంఖ్యగల = ఏడైనవియనుట, తాలంబులన్ = త్రాటిచెట్లను, అధికసారతరులన్ = మంచి చేవమ్రాఁకులైనవాని, కూల్చెను.

సీ. అకలుషాత్మప్రమ♦దాప్తి నుబ్బుచు వాలి,
తమ్ముఁ డాసింధుభూ♦ధవకుమారు
సఖ్యాతిబలముప♦సం దగుల్పడఁ జేసి,
యున్నయహీనద♦ర్పాఢ్యకవలు
మనుజాధినాథుస♦మ్యక్ప్రయుక్తవిశిఖ,
త్వంబున భంగించి ♦ తప్పకతన

పనుపునఁ గ్రమ్మఱఁ • దనకీశబల మెంచఁ,
గడు ననుకూల మై • నడచుటకును
తే. రంజిలుచు రామకార్యవ • ర్తనకుఁ దగిన
యట్టిమాటల నాహ్లాద • మాచరించె
నంత మరువనవాసకా • లాంత మగుడు
నుపరికృత్యంబునకు మహో • ద్యోగుఁ డయ్యె. 122

రా. అకలుష, అత్మ=తనయొక్క, ప్రమద=సంతోషముయొక్క, ఆప్తిని, వాలితమ్ముఁడు=సుగ్రీవుఁడు, అసింధుభూధవకుమారు = చతురుదధివేష్టితభూపతియైన రాముని, సఖ్య=స్నేహముయొక్క, అప్తిబలముపసను, అన్నవాలియొక్క, అహీనము లైన, దర్పము నధికత్వమును, మనుజాధినాథు=రామునిచేత, సమ్యక్ప్రయుక్త=లెస్సగాఁ బ్రయోగింపఁబడిన, విశిఖత్వమునన్ = బాణముగలవాఁడౌటచేత, విశిఖసమ్యక్ప్రయోగముచేతననుట, భంగించి=రామునిబాణముచే వాలినిజంపించియనుట, కీశబలము=వానరసేన, "మర్కటో వానరః కీశః" అని అ. రామ=రఘుపతియొక్క, కార్యవర్తనకుఁ దగినయట్టిమాటలన్=నండెత్తిపోయి సీతను హరించినవాని సంహరింత మనెడుమాటలచేత, అంత, ఉరువన=అధికజలమునకు-వృష్టికి ననుట, వాస = నివాసమైన, కాలముయొక్క, అంతము = శరత్కాలము, అగుడున్=అవుటవలన, కడమ సులభము.

భా. అకలుషా=పతివ్రతయైన, ఆత్మప్రమదా=ద్రౌపదియొక్క, ఆప్తిన్=ప్రాప్తిచేత-విడిపించుకొనుటచేతననుట, వాలి=మీఁటి, తమ్ముఁడు=భీముఁడు, అసింధుభూధవకుమారున్=సైంధవుని, సఖ్యాతి=ఖ్యాతితోఁగూడిన, బలముపసను, దమహీనమైన దర్పముచేత నధికమైన, తలున్= స్వరూపముగలవాని, "అధస్స్వరూపయోరస్త్రీతల" మ్మని అ. మనుజాధినాథున్=సైంధవుని, సమ్యక్ప్రయుక్తపిశిఖత్వంబునన్=శిఖారహితత్వముచేత, భంగించి శిఖగొరిగి యనుట, తనపనుపున, క్రమ్మఱన్=తిరిగిరాఁగా, తనకు, ఈశబలము=ఈశ్వరానుగ్రహ మనుట, ఆర్యావర్తనకున్=సద్వర్తన గలదానికి, రామకున్=ద్రౌపదికి, తగినయట్టి మాటలచేత, ఆహ్లాదమాచరించెన్ = చెలఁబోయె ననువిచారమును మాన్పెననుట, వనవాసకాలముయొక్క, అంతమగుడున్=సమాప్తి యగుటచేత, ఉపరికృత్యంబునకున్ = అజ్ఞాతవాసమునకు, మహోద్యోగుఁడయ్యెను.

వ. అప్పుడు. 123

క. చూపట్టె నిర్నిద్రకోకనద, శ్రాపితాభినుతభాను • సంతతిరోద్యం
బై పరఁగ హరిణభాగము, దైప్రువడసి మిగుల వింత • గని నెలయించెన్.

భా. నిర్విరోధ=అనిరోధములేని, దిశాపతితా=దిక్పతిత్వముచేత, అభినుతుఁడయిన, భానుసంతతి=సూర్యుఁడు, హారిణభావము = లేఁడిరూపమురొక్క, కైపు పడసి, ఎలయించెన్=బ్రాహ్మణుని మోసముపుచ్చెను.

రా. ఇంక మూఁడుపద్యముల శరత్కాలవర్ణనము, నిర్విరోధ = అవిచ్ఛిన్నముగా, దిశా=దిక్కులయందు, పతిత=వ్యాపించిన, అభినుత=స్తుతింపఁబడిన, భానుసంతతి=కిరణసమూహము, "భానూరశ్మిదివాకరౌ" అని అ. చోద్యంబై పరఁగఁగా, హారిణభావము=ధావళ్యముయొక్క, 'హరిణః పాండురః పాండుః' అని అ. కైపు=విలాసమును, పడసి, వింతగతిచేత, నెల=చంద్రుఁడు, ఇంపెక్=ఇంపాయెను.

సీ. భాసురశృంగలీలాసముత్కృష్టమ,
హారణితాభిన్న సారసద్వి
జప్రార్థితవ్యనస్థాపనం బై కడు,
నాహారిణముదిరం బగుపొలుపున
విలసిల్లుచున్నయా వేళయందును రాజు,
దమ్ములు నతులితోత్కర్షశాలి
బాణాసనశరప్రపంచంబు విస్ఫూర్తిఁ,
బరఁగంగఁ గదిసి వెంబడి నలసిరి
తే. విపుల వర్తిల్లెఁ దచ్ఛరదవసరభన
లీల సత్కృష్ణసారరత్నాలఘుమహి
మకుఁ దృణీకణాయమానమై మానసంబు
గముఁ జలింపంగ నిశ్చలపడియె నృపుఁడు. 125

రా. భాసుర=ఒప్పుచున్న, శృంగ=ప్రాధాన్యముయొక్క, 'శృంగం ప్రాధాన్యసాన్వోశ్చ' అని అ. లీలా=విలాసముచేత, సముత్కృష్ట=మిక్కిలి సముత్కృష్టములయిన, మహారణిత=అధికస్వరముగల, అభిన్న=సంతోషించుచున్న, సారసద్విజ=బెగ్గురునెడు పక్షులయొక్క, 'పుష్కరాహ్వాస్తుసారసః దంతావిప్రాండజాద్విజాః' అని అ. ప్రార్థిత=కోరఁబడిన, వ్యనస్థాపనంబై=నిలుపుటగలదై, ఫలితార్థము. ప్రాధాన్యముచేత మొరయుచున్న సారసపక్షు లింకను నీశరత్కాల మొప్పుచునుండవలెననికోరెనుట, కడు, హారిణ = శుభమైన, ముదిరంబు = మేఘము, "ఘనజీమూతముదిర జలముగ్ధూమయోనయః" అని అ. అగుపొలుపునన్ = అవుచున్నయొప్పిదముచేత, విలసిల్లుచున్న, ఆవేళయందున్=శరత్కాలమందు, రాజు = చంద్రుఁడును, "రాజాప్రభౌనృపే చంద్రే" అని వి. తమ్ములును=పద్మములును, అతులితోత్కర్షముగల, శాలి=రాజనముయొక్కయు, "శాలయః కలమాద్యాశ్చ" అని అ. బాణ = గోరంటయొక్కయు,

"శిలీముఖౌద్వయోర్బాణా" అని అ. అసన=వేఁగిమ్రాఁకులయొక్కయు, "సర్జకాసన బంధూకపుష్పప్రియకజీవకాః" అని అ. శర=రెల్లులయొక్కయు, "గుంద్రస్తేజనకశ్శరః" అని అ. ప్రపంచంబు=మహిమ, విస్ఫూర్తిచేఁ బరఁగఁగ, తవిలి=లగ్నమై, వెంబడిని, అలసిరి=అకాంతి, మిన్నుల వర్తిల్లెను, చంద్రాదులయందును మిగుల లక్ష్మి కలిగి యుండెననుట. తత్=ఆ, శరదసర=శరత్కాలమందున్న, భసలీ=భృంగస్త్రీ అనెడి, "బంభరశ్చమిళిందశ్చహిందోళశ్చభసలోమతా" అని హలాయుధము. లసత్=ఒప్పుచున్న, కృష్ణ=నీలవర్ణములైన, సారరత్న=శ్రేష్ఠరత్నములయొక్క, అలఘుమహిమకు, తృణకణాయమానమై=హరింపఁబడ్డదియై యనుట, నీలాలు తృణగ్రాహులు గనుక, మానసంబు చలింపంగ, నృపుఁడు=రాముఁడు, నివ్వెఱపడియెను, విరహి గనుక.

భా. శృంగ=కొమ్ములయొక్క, లీలా=క్రియచేత - రాచుకొనుటచేతననుట, సమిత్=బ్రాహ్మణునియొక్క సంతోషముతోఁ గూడ నట్టుగా, కృష్ట=హరింపఁబడిన, మహత్=అధికమైన, అరణితా=అరణిగలవాఁడౌటచేత, ఖిన్నుఁడైన, సార=శ్రేష్ఠుఁడైన, సద్ద్విజునిచేతఁ బ్రార్థితమైన, వ్యవస్థాపనంబై=నిలుపుటగలదై, భావము=కొమ్మున నరణిఁ దగిలించుకపోయెడి హరిణమును నిలుపుటకు బ్రాహ్మణుఁడు ప్రార్థించె ననుట, ఆహరిణము, తిరంబగుపొలుపున విలసిల్లుచున్న, రాజా=ధర్మరాజును, తమ్ములు=భీమాదులును, అతులితమైన యుత్కర్షచేత, శాలి=ఒప్పుచున్న, బాణాసన=విండ్లయొక్కయు, శర=బాణములయొక్కయు, ప్రపంచము=వ్యాపారము, విస్ఫూర్తిఁ బరఁగంగ, తవిలి=వెంటఁదగిలి, అలసిరి, తత్=ఆపాండవులయొక్క, శరదస=దావాగ్నివంటి బాణములయొక్క, ఉపమానోత్తరపదము, సరభసలీల=శీఘ్రవ్యాపారము, సత్=లెస్సైన, కృష్ణసారరత్న=మృగశ్రేష్ఠముయొక్క, "రత్నంస్వజాతిశ్రేష్ఠేపి" అని అ. అలఘుమహిమలు, తృణకణాయమానమై=తృణప్రాయమై, మిన్నుల వర్తిల్లెనని క్రిందటికన్వయము. నృపుఁడు=ధర్మరాజు, నివ్వెఱపడియెను.

సీ. విప్రకార్యము గాని • వెతఁ జేసి కరము దు,
స్సహమైనకాండవ • ర్షశ్రమమున
నదచేది కలఁకనీ • రాసి తమ్ములు ఘన,
కాలమహిమచేసి • నోలిఁ బొలియ
మగుడంగ మనిపె వా • రిగురుప్రసాదంబు,
దనయుక్తిసామర్థ్య • ఘనతచేనఁ
జాలంగఁ బడసి తా • త్పమయంబునందిత,
కామాళి యాగుణా • ఘనతనుండు

తే. విరహితాపకారంబు తద్విభవ మతను
వికసనము నెవ్వరిమనంబునకు నొనర్పు
దారయఁగ నది యట్లుండె నపుడు నృపుని
యుపరికృత్యంబునకుఁ దగఁ దపనసుతుఁడు. 126

భా. విప్ర=బ్రాహ్మణునియొక్క, కార్యమును, కాసి వెతఁజేసి, కాండ=బాణములయొక్క, వర్ష=వర్షించుట వలనైన, శ్రమునన్=బడలికచేత, కలఁకన్=అకులత్వమున, నీరాని=నీళ్లు త్రాగి, తమ్ములు=భీమాదులు, కాలు=యమునియొక్క, మహిమచేత, పాలియన్=నొచ్చిపోఁగా, వారిన్=అతి ఖ్యులను, గురుప్రసాదంబు=తమతండ్రియైనయమునియొక్క యనుగ్రహము, తనయొక్క, ఉక్తిసామర్థ్యమునచేత=ఆయనప్రశ్నములకుఁ దానుత్తరములు చెప్పియనుట, పడసి=పొంది, దిత=ఖండింపఁబడిన, కామ=కోరికలయొక్క, అళి=సమూహముకలవాఁడు, యోగిసముఁడనుట, అగుణఘనతనుండు=ధర్మజుఁడు, మనిపెనని క్రిందటికన్వయము. ఇదిగాక కవివాక్యము, విరహితమైనయుపకారముగలది=ఎవ్వరికిని గీడు సేయనిదనుట, అజాతశత్రుఁడు గనుక, తద్విభవము=ఆధర్మరాజుప్రభావము, అతను=అనల్పమైన, వికసనమున్=విలాసమును, ఎవ్వరిమనంబునకు నొనర్పదు=అందఱిమనమున కాహ్లాదము చేయుననుట, నృపుని=ధర్మరాజుయొక్క, ఉపరికృత్యంబునకున్=అజ్ఞాతవాసాదికృత్యములకు, తగన్=ఉచితమైనట్లుగా, తపనసుతుఁడు=యముఁడు, అనిపెనని ముందటిపద్యములోఁ గ్రియ.

రా. విప్రకార్యము గాని=మానుప శక్యము గాని, వెతఁజేసి, కరము=మిక్కిలి, దుస్సహమైన, కాండవర్షశ్రమమునన్=ఉదకవృష్టిచేత యలవటచేత, అదకేది=బిరుదుచెడి, కలఁకనీరు=కలఁగినయుదకమును, అని=పొంది, తమ్ములు=పద్మములు, ఘనకాల=వర్షాకాలముయొక్క, మహిమచేత నొలిని, పాలియన్=అణఁగిపోఁగా, వర్షాకాలమందుఁ బద్మములప్రకాశము చెడుఁ గనుక, వారి=ఉదకముయొక్క, గురుప్రసాదంబు=తెస్సగాఁ దేఱుటను, తనయొక్క, యుక్తిసామర్థ్య=సంసర్గసామర్థ్యముయొక్క, ఘనతచేతఁ జాలంగఁబడసి, శరత్సంసర్గముగలిగినే నుదకము తేఱును గనుక, తత్సమయుంబు=ఆశరత్కాలము, నందితకామాళి=సంతోషింపఁజేయఁబడిన మన్మథుఁడు దుమ్మెదలునుగలది, శరద్విశేషము. పద్మములను నిట్టిశరదృతువు మగుడంగ మనిపెనని క్రిందటికన్వయము. ఇట్టిపద్మపోషణముచేత మన్మథుఁడు దుమ్మెదలను పోషింపఁజేసెననుట, గుణఘనతను=గణాధిక్యమునను, ఉండు=ఉండెడిది, విరహితాపకారంబు=విరహులకుఁ దాపము చేసెడిది, తత్=ఆశరదృతువుయొక్క, విభవము, అతనువికసనమున్=మన్మథునివికాసమును, ఎవ్వరిమనంబునకు నొనర్పదు=అరయఁగ

నదియట్లుండెను, అప్పుడు = శరత్కాలమందు, నృపుని, ఉపరికృత్యంబునకున్ = రావణునిమీఁదిదండయాత్రకు, తపనసుతుఁడు = సుగ్రీవుఁడు, అని పెనని మాందరిపద్యములోఁ గ్రియ.

క. అజ్ఞాతవాసమహితన, యాజ్ఞాపనరామభాష◆ణార్పితకార్య
ప్రజ్ఞలను జేసి యనిపె ని,జాజ్ఞాకరణైకశరణు◆లగువారిఁ దగన్. 127

రా. అజ్ఞాతవాస = తెలియఁబడని యునికిగల, మహితనయా = సీతాదేవికి, జ్ఞాపన = గురుతులు చెప్పెడి, రామభాషణములచేత, అర్పిత = పెట్టఁబడిన, కార్యప్రజ్ఞలు గలవారిఁ జేసి, రామునిచేతఁ జెప్పింపవలసినగురుతులు చెప్పించి యనుట, నిజాజ్ఞాకరణమే, ఏకశరణ = ముఖ్యాధారమ్ముగఁ గలవారిని, తనకు నధీనమైనవారిననుట, అనిపెను.

భా. అజ్ఞాతవాసమందలి మహితమైన, నయ = నీతియొక్క, ఆజ్ఞాపన = ఉపదేశించుటచేత, రామ = మనోహరములైన, భాషణములచేత, అర్పితమైన కార్యప్రజ్ఞ గలవారిఁ జేసి = అందుకుఁ దగిననీతిచెప్పి వరమిచ్చి యనుట, వారిన్ = ఆపాండవులను, అనిపెను.

ఆ. అప్పుడు వారుమహిజ◆నావిదితస్థితిఁ
జేయుటకుఁ దదుక్తి◆ చేకొని కడు
నుల్లముల నుదంచి◆తోత్సాహు లగుచును
వివిధదిక్పురముల◆ వెదకిచూచి. 128

భా. మహిజనులచేత, అవిదిత = తెలియఁబడని, స్థితిన్ = అజ్ఞాతవాసమును, చేయుటకు, తత్ = ఆయమునియొక్క, ఉక్తిఁ జేకొని, వివిధదిక్పురముల నల్లముల వెదకి చూచి = ఏపట్టణమునకుఁ బోదమని యెంచుకొని యనుట, మీఁదటిపద్యములోఁ గులకము

రా. మహిజను = సీతను, అవిదితస్థితిన్ = మిక్కిలిఁ దెలియఁబడ్డ స్థితిగల దానిఁగా, చేయుటకు, సీతయున్నదిక్కు తెలిసికొనుటకనుట, తత్ = ఆరాముని యొక్క, ఉక్తిఁ జేకొని, వివిధదిక్పురములన్ = అన్నిదిక్కులపట్టణములయందును, వెదకి చూచి.

క. అతిసత్త్వస్థవిరాటవి, తతనగరచితప్రచార◆తను మది కెక్కన్
ధృతి నరసి రామభార్యను, సతిఁ గానక కాంతిభంగ◆చణతనులీలన్.

రా. అతిసత్త్వ = మిక్కిలి జంతువులుగల, స్థవిరాటవి = దీర్ఘారణ్యములచేత, తత = వ్యాపింపఁబడిన, నగ = పర్వతములయందు, రచిత = చేయఁబడిన, ప్రచారతన్ = ప్రచా

రములు గలవారౌటచేత - ఉపచారము గలవారై యనుట, రామభార్యక = సీతను, కానక, కాంతిభంగచణ = కాంతిహానిచేతఁ దెలియఁబడిన, "తేనవిత్రాశ్చంచుప్చణపౌ" అని చణప్రత్యయాంతము. తను = శరీరములయొక్క, లీలచేత, వివర్ణులైయనుట, చనిరని ముందరఁ గ్రియ.

భా. అతిసత్త్వస్థ=అత్యంతసాత్త్వికగుణవర్తులైన, విరాట = విరాటరాజు చేత, వితత=విస్తరింపఁబడిన - పోషింపఁబడిన దనుట, నగర = మత్స్యపురమందు, చిత=సంపాదింపఁబడిన, ప్రచారతక = ప్రచారము గలవారౌటను, తత్పురనివాసము ననుట, మదికెక్క- ధృతినరసి = అక్కడికిఁబోవుదమని నిశ్చయించి యనుట, రాజును=ఒప్పెడిదాని, భార్యను=ద్రౌపదిని, సతిక = పతివ్రతను, కానకకాంతి = కనకసంబంధమైన కాంతియొక్క, భంగచణ = జయించుటచేతఁ బ్రసిద్ధమైన, తను లీలక=దేహవిలాసముగలదాని, కనుఁగొని యని మీఁదటికన్వయము.

క. వనితామణి నురుశుభగుణఁ
 గనుఁగొని దాస్యోచితవిధిఁగరిమము మిగులం
 జనలేమ యకట యుఁకఁ దద
 వనిపాలపురస్థితిం బ్రవర్తిలు టెట్లో. 130

భా. వనితామణిని, శుభగుణను, ద్రౌపదికి విశేషణములు, కనుఁగొని, దాస్యోచితవిధి = దాస్యమునకుఁ దగిన వ్యాపారముచేత, గరిమము = గౌరవము, మిగులఁ జనక = మిక్కిలిఁబోఁగ, లేమ=ఈద్రౌపది, తదవనిపాలపురస్థితిక = ఆరాజుపట్టణమున నుండుటచేత, ప్రవర్తిలుటెట్లో.

రా. వనితామణిక = సీతను, కనుఁగొని, చనలేమ = పోలేముగదా, అంపినచోటఁ గార్యముచేసికొని పోవుట కొలిచెడువారిధర్మము, తదవనిపాల = ఆరామసుగ్రీవులయొక్క, పురస్థితిక=ముందట నిలిచియుండుటచేత, ప్రవర్తిలుటెట్లో.

తే. ఏము పనివార మనుచుఁ దద్భూమిపాలు
 కడకు మన మేగువార మేకరణి నతని
 యుల్లమున కెడయక ప్రవర్తిల్లనేర్తు
 మనువిచారంబుచే నాకులాత్ము లగుచు. 131

రెంటికిని సరి.

వ. పదంపడి తమతోఁ జనియుత్తరంబులచే నొండొరులచింత డిందుపఱుచుచుం దద్దిశాభిముఖులై చని రప్పుడు. 132

రెంటికిని సరి.

క. మరుదాత్మజముఖ్యులు ధ, ర్మరాజుదెస నరయువారు మగుడక యంతః
కరణములం బర్వుచింతా, భరములతోం జలిపి రగ్రపథగమనంబున్.

టీ. ధర్మరాజుదెసన్ = దక్షిణపుదిక్కునందు, అరయువారు = వెదకెడువారు, మరుదాత్మజముఖ్యులు = హనుమదాదులు, మగుడక = తిరుగక, కడమ సులభము.

భా. ధర్మరాజుదెస నరయువారు = ఈయన యేగతిం బడునిం గొల్చెదమో యని విచారించుచునునుట, మరుదాత్మజముఖ్యులు = భీమాదులు, మగుడక = ఉడుగక, పర్వుచింతాభరములతో.

క. ఈ తెఱంగున నం జనుచుం దటం, జేతోవీథి న్నిజార్థసిద్ధ్యనుగుణసం
పాతిఖగోక్తులముదము, ద్భూతంబుగ వింత లగువ పురభిఖ్యలతోన్.

భా. అర్థసిద్ధికనుగుణ మౌనట్లుగా, సంపాతి = సంచరింపుచున్న, గమనము చేత శకునమునిచ్చుచున్నదనుట, ఖగ = పక్షులయొక్క, కడమ సులభము.

టీ. సంపాతియనుపక్షియొక్క, అభిఖ్యలతోన్ = కాంతులతోడ.

వ. ముందరికిం జనిచని. 135

క. వారలు గనుంగొని రతివి, స్తారాద్భుతమత్స్యరాజధానిని లవణాం
భోరాశిం గాళిమగుణో, దారతచే మించువనచయముగలదానిన్.

టీ. అతివిస్తారముచేత నద్భుతములయిన, మత్స్యరాజ = మీనశ్రేష్ఠములయిన తిమితిమింగిలాదులకు, ధానిన్ = స్థానమైనదాని, కాళిమగుణ = నైల్యగుణముయొక్క, ఉదారతచే, మించు = మించెడి, వనచయము = ఉదకసమూహము, కలదాని, లవణాంభోరాశిని గనుంగొనిరి.

భా. వారలు = ధర్మాదులు, విస్తారముచేత నద్భుతమైనదాని, కాళిమగుణోదారత్వముచేత, లవణాంభోరాశిని, మించు = జయించెడి, వనచయము = కోటలు, కలదాని, సముద్రమువలెనే నల్లనైయున్న తోంపులుగలదాని మత్స్యరాజధానినిం గనుంగొనిరి.

వ. అంత. 137

ఉ. ఆవనరాశి దాంటి తగునట్టిక్రమంబున విశ్వవిద్విష
ద్రావణపాలితం బగుపురంబు జనాంతరమర్దమన్వతే
జోవిభవాభిగుప్తిమయిం జొచ్చి మరుత్తనయుండు తద్విభుం
డేవెత లేక యుండం బ్రజ నేలు తెఱంగున కాత్మ మెచ్చుచున్. 138

భా. ఆ, వనరాశిన్ = వనసమూహమును, దాంటి, తగునట్టిక్రమంబునన్ = దేశాంతరములచే ననుట, విశ్వవిద్విషత్ = సమస్తశత్రువులయొక్క, ద్రావణ = పోం

ద్రోలుటచేత, పాలితంబగుపురంబు = విరాటనగరమును, జనాంతరదుర్గమ = అన్యజనులకు భేదింపరాని, స్వతేజోవిభవములయొక్క, అభిగుప్తిసయిన్ = గోపనముచేత, చొచ్చి = ప్రవేశించి, మరుత్తనియొక్క నయమువంటి నయముగలవాఁడు, తత్ = అనగరముయొక్క, విభుండు, కడమ సులభము. ఆశ్రయించిరని ముందరిపద్యములోఁ గ్రియ.

రా. అవనరాశిన్ = సముద్రమును, దాఁటి, విశ్వవిద్విషత్ = సకలలోకములకు శత్రువైన, రావణునిచేత, పాలితంబగుపురంబు = లంకను, మరుత్తనయుండు = హనుమంతుఁడు, చొచ్చి, కడమ సరి, ముందరిపద్యములలోఁ గులకము.

సీ. అతనిలీలాద్భుత • రతిరాజనీతిశా,
స్త్రప్రసంగాదులు • సలుపునెడలు
నభిమతభక్ష్యభో • జ్యాదిపాకవిశేష,
చణసూదకర్మప్ర • సక్తియెడలు
శుద్ధాంతకన్యల • సురుచిరనాట్యశి,
క్షణవినోదంబులు • జరుపునెడలు
గాంధర్వగతిశిక్ష • గావించునెడలు న,
త్యంతమాహారక్ష • ణాదివిధులఁ
తే. గ్రాలునెడలును గ్రమమునఁ • గాంచి తత్త
దర్హగతి నాశ్రయించి ర • యంబుమీఱ
నవనిజాతను నైపుణీ • విస్మృతి మెఱసి
పరు లెఱుఁగకుండ నేగురు • భవ్యధృతిని. 139

రా. అతని = రావణునియొక్క, రతిరాజనీతిశాస్త్ర = శృంగారశాస్త్రముల యొక్క, ప్రసంగాదులఁ జలుపునెడలను, గాంధర్వగతి = సంగీతవిద్యయొక్క, శిక్ష = అభ్యాసమును, అత్యంతము, ఆహార, క్షణాది = ఉత్సవాది, తత్తదర్హమైన, గతిన్ = ప్రకారముచేత, కాంచి = చూచి, రయంబుమీఱ, అవనిజాతను = సీతను, ఆశ్రయించి = ఉద్దేశించి, పరులెఱుఁగకుండనే, గురుభవ్యధృతిని, చరియించుచునని మీఁదిపద్యమున నన్వయము. కడమ సులభము.

భా. అతని = విరాటునియొక్క, లీలాద్భుతమందైన, రతి = ప్రీతియొక్కయు, రాజనీతిశాస్త్రములయొక్కయు, ప్రసంగాదులను జలుపునెడలను, ధర్మరాజును, సూదకర్మ = పాకప్రయోజనముయొక్క, ప్రసక్తియెడలు = సమయములను, భీముఁడును, "సూదాః పౌరోగవాః" అని అ. నాట్యశిక్షణవినోదంబులు జరుపునెడ

అను, అర్జునుఁడును, గాంధర్వగతిశిక్ష=అశ్వసంబంధమైన గమనశిక్షను, కొనిఁ పెడలను, నకులుఁడును, "వాజివాహార్వగంధర్వ హయసైంధవసప్తయః" అని అ. అత్యంత, మహా=అధికములయొక్క, "గౌరుస్రామాహేచశృంగిణీ" అని అ. రక్షణాది విధులఁగ్రాలుచెడలను, సహదేవుఁడును, క్రమమునఁగాంచి, తత్తద్భాగ్య=అందు కందుకుఁదగినరూపవర్తనలచేత, అయుంబుమీఁఱక=భాగ్యవశమున నన్నయాశ్రయించు కూలమహాచునఁడఁగా ననుట, నవమైన, నిజ=స్వకీయమైన, అతను=అనల్పమైన నైపుణీ=నేర్పుయొక్క, వివృతిక=విశేషగోపనముచేత, మెఱసి, పరులెఱుఁగకుండ, ఏగురు=అయిదుగురును, ఆశ్రయించిరి.

క. అంతటఁ దద్రాణ్నృపతి
కాంతాసందర్శనాభికాంక్షాసహిత
స్వాంతతఁ దరియించుచు శు
ద్ధాంతక్రీడావనస్థయగుకద్దేవిన్. 140

భా. అంతట, తద్రాణ=ద్రౌపది, నృపతికాంతా=సుదేష్ణయొక్క, కవతు సులభము.

రా. అంతట, తద్రాణ్నృపతికాంతా=సీతయొక్క, కడమ సరి.

క. చేరి పాదగాంచి మాయయు
చేరిక నతిగూఢతను భజించి వసించెక్
సైరంధ్రీభావమునఁ ద
దారూఢప్రీతి మొగము దగఁ గ్రైనేయన్. 141

రా. చేరి పాదగాంచి, ఆయమ=సీతయొక్క, చేరికను, సైరంధ్రీభావమునక =సైరంధ్రియొక్కరీతిచేత, సైరంధ్రిభావనలచేతననుట, తదా=అప్పుడు, రూఢ=మొలి చిన, ప్రీతి=సంతోషము, మొగముదగఁగ్రైనేయు=సీతాసందర్శనయోగ్యమైనదేవుక ముఖమునకు శృంగారము దేఁగాననుట.

భా. సైరంధ్రీత్వము, మొగముదగఁగ్రైనేయు=తిలకాదులు పెట్టునట్టుగా, ఆ యమ=సుదేష్ణయొక్క, చేరకను వసించెను.

శా. పారేమాయవిజృంభమాణపరమబ్రహ్మాత్మ మద్ధ్యేహృద
జ్ఞారాధ్యాయములదివ్యమంగళనిజాంగాజప్రసాదోత్థిత్యయా
[illegible]మహా[illegible]పాత్రిశగుణాధ్యక్షకారితాష్టాంగయో
గా[illegible]క్షేత్రప్రథమగానమహా[illegible]జనభాగ్యశ్రీసముజ్జృంభణా. 142

పారే[illegible] = మా[illegible]క్రమించినతర్వాత, "పారేమధ్యేషష్ఠ్యావా" అని షష్ఠీసమాసము. విజృంభమాణ=ప్రకాశించుచున్న, పరమబ్రహ్మ=నిర్గుణబ్రహ్మ

స్వరూపమైనవాఁడా, మధ్యేహృదబ్జ=హృత్పద్మమధ్యమందు, ఆరాధ్య=భజింపఁదగిన, అమల=స్వచ్ఛమైన, దివ్యమంగళ=దివ్యశుభస్వరూపమైన, నిజాంగ=నిజస్వరూపము యొక్క, అజస్రసాక్షాత్క్రియా=నిత్యసాక్షాత్కారము యొక్క, ధౌరంధర్య=వహించెడుచాతుర్యముచేతనైన, మహత్త్వ=మహిమకు, పాత్రీకృత=పాత్రముగాఁ జేయఁబడినవారై, గుణాధఃకారితా=త్రిగుణములను తిరస్కరించెడువారౌటచేత, అష్టాంగయోగ=సాంఖ్యయోగమందుఁగల, ఆరూఢి=అతిపరిచయముచేత, ప్రథమాన=ప్రసిద్ధులైన, మానిజన=మునీశ్వరులయొక్క, భాగ్యశ్రీ=అదృష్టాతిశయమును, సముజ్జృంభణా=ప్రకాశింపఁజేసెడువాఁడా.

క. ఆధునికసాధునికరస, మాధిదురారాధితామహత్తరవార్తా
రోధార్థవిహితమచ్చి, త్తాధిగమా పెద్దవేంకటాధిపసుగమా. 143

ఆధునిక=ఇప్పటివారైన, సాధు=సజ్జనులయొక్క, నికర=సమూహమునకు, సమాధి=యోగనిష్ఠచేతను, దురారాధితా=ఆరాధింపశక్యముగానివాఁడౌటయనెడి, మహత్తరవార్తా=అధికతరమైనప్రసంగములయొక్క, రోధార్థ=నిరాకరణనిమిత్తమై, విహిత=చేయఁబడిన, మచ్చిత్తాధిగమా=నాదుహృదయసంగతిగలవాఁడా, నావంటి వానికిఁ బ్రసన్నమైనస్వామివి సకలమైనవారికిని బ్రసన్నుఁడవౌదువు గనుక నిన్ను నారాధింపశక్యముగాదనువాక్యము సిద్ధాంతముగాదు, అటు గనుకనే, పెద్దవేంకటాధిప=పెదవేంకటాద్రిచేత, సుగమా=లెస్సగాఁ దెలియఁబడినవాఁడా.

మత్త. భూధరాధిపకన్యకామణిపుణ్యపాదపయోజలా
క్షైధితారుణగైరికద్యుతిహేమకూటవిహారలీ
లాధికాదర సాధుసాధిత హైమవత్యనురంజనా
రాధితస్మరమోచితాత్మపురాతనాప్రతిస్మృతీ. 144

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి సూరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతంబైన రాఘవపాండవీయమునందుఁ దృతీయాశ్వాసము.

భూధరాధిప=హిమవంతునియొక్క, కన్యకామణి=కుమారియైనపార్వతి యొక్క, పుణ్య=పవిత్రములైన, పాదపయోజ=పాదపద్మములందున్న, లాక్షా=లత్తుకచేత, ఏధిత=వృద్ధిపొందఁబడిన, అరుణములైన, గైరికద్యుతి=జేగురులకాంతిగల, హేమకూటపర్వతమందగు, విహారలీలా=క్రీడావిలాసమందు, అధికాదర=మిక్కిలి యాదరముగలవాఁడా, సాధు=సత్పురుషులచేత, సాధిత=వశముగాఁ జేసికొనఁబడినవాఁడా, హైమవతీ=గౌరియొక్క, అనురంజన=ప్రేమపురస్సరముగా వడుగుకొనుటచేత,

ఆరాధిత=ప్రార్థింపఁబడినవాఁడవై, స్మర=మన్మథునిమిత్తమై, మోచిత=విడిపింపఁబడిన, ఆర్త=ఆర్తిని నిమిత్తమైన, పురాతన=పూర్వకృతమైన, అపకృతి=అపకారముయొక్క, స్మృతీ=స్మరణగలవాఁడా, పార్వతి ప్రార్థనఁబలన మన్మథునిఁ దిరుగఁ బ్రతికించిన వాఁడనుట.

గద్యము. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తనానాసారస్వత సంపదానందనందవరకులక్షీరపారావారరాకాసుధాధామ ముద్దరాజ గణపయామాత్యపెదరామమనీషిప్రదర్శితంబైన రాఘవపాండవీయాదర్శంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.



రుచిరతుంగభద్రా
తీరాస్పద యాకువీటి తిమ్మాగ్రతనూ
జారాధితనిత్యదయాం
కూర విహారపాత హేమకూటాద్రితటా. 1

వ. అవధరింపు మక్కాలంబున. 2

క. తనయేలికసానికడకుఁ
దనరుచునైశ్వర్యరక్షి తదనుజుఁ డఘువ
ర్తనుఁ డేతెంచిన నప్పా
వని పతిహితవృత్తి నడఁగి వర్తిలె మిగులన్. 3

భా. ఘనైశ్వర్యమును, రక్షి=రక్షించెడువాఁడు, తదనుజాఁడు=సుదేష్ణతమ్ముఁడయిన కీచకుఁడు, ఏతెంచిన అప్పావని=ద్రౌపది, మిగులనడఁగి వర్తిలెన్=అణఁకువతో నుండెను.

రా. తనయేలికసానికడకున్=సీతవద్దకి, సునైశ్వర్యముచేత, రక్షిత=రక్షింపఁబడిన, దనుజాఁడు=రాక్షసులు గలవాఁడు, అఘువర్తనుఁడు=పాపకర్ముఁడైన రావణుఁడు, ఏతెంచినన్=రాఁగా, పావని=పవనపుత్త్రుఁడైన హనుమంతుఁడు, పతిహితవృత్తి నడఁగి వర్తిలెన్, పతిహితవృత్తియైనవానికిఁ దద్భార్య చిత్తశుద్ధిని శోధించుచోట వణఁగి యుండుట ధర్మమేగనుక, రావణునియొక్కయు జానకియొక్కయు సంభాషణప్రకారము వినఁగోరి యడఁగియుండెననుట.

ఆ. టీక.

వ. అప్పుడు. 4

చ. అనిలసుతుండు తత్ప్రతిమహత్తరసాహసయుక్తి నంతయుం గ్రావిష్టయివ్వని
ద్విసరిపు నింద్రజిద్గుణిజృంభితనైభవ దేహసారత
ద్విత్రిశతకోటిసింహబలు సిగ్గు సెడం గనుఁ గాసి సేసెన
ద్భుతముగ దా యెసంగునెడఁ బొల్లగు నోర్వఁదిరుట్టిపెంపులున్. 5

రా. అతనుఁడు=మన్మథుఁడు, దేహసారముచేత, తర్జిత=జయింపఁబడిన, శతకోటి సింహములయొక్క బలముగలవాని, ఇంద్రజిద్గురుని=రావణుని, గానిచేసెను.

భా. ఇంద్రుని, జిత్=గెలిచిన, గురు=అధికమౌనట్టుగా, విజృంభిత=విస్తరించిన, వైభవముగలవాని, దేహసారతర్జితమైన, శతకోటిని=వజ్రాయుధముగలవాని, సింహబలుని=కీచకుని, గానిచేసెను, ఈపద్యమునం దర్థాంతరన్యాసము.

సీ. అట్లనంగుఁడు నొంప ♦ నద్దురాత్ముఁడు పా,
తివ్రత్యనిధి నాస ♦ తీలలామ
ననుచితోక్తులు పెక్కు ♦ లాడి యర్థించియు,
దీని నెట్లైన సా ♦ ధించి నాదు
ప్రాణంబు రక్షింపుఁ ♦ డని దూతికల స్వస,
న్వానగాంభీర్యహీ ♦ నత నెఱుఁగుచుఁ
దా వెండియును జెప్పఁ ♦ దగునట్టిసద్బుద్ధు,
లప్పనివారించి ♦ చెప్ప వెఱచి
తే. తనకు ననుకూల మయినచం ♦ దంబు నడపెఁ
బెచ్చు పెరిఁగెడుతమకంబు ♦ పేర్మిఁ దాన
యాకెఁ బలుమాఱుఁ జేరి పే ♦ సలపు లఱచి
యును మనోజవికారవ ♦ ర్తనలు సలిపె. 6

భా. అట్లనంగుఁడు, అద్దురాత్ముఁడు=కీచకుఁడు, పాతివ్రత్యనిధిని=ద్రౌపదిని, దీనినెట్లైన, సాధించి=చేకూర్చి, నాదుప్రాణంబు రక్షింపుఁడని, ప్రాణశబ్దమునకు-ప్ర=ఉపసర్గముగనుక యతికి నత్వమే చెల్లెను, దూతికలను, స్వసను=అక్కయైనసుదేష్ణను, "భగినీస్వసా" అని అ. సద్బుద్ధులు=మంచిబుద్ధులను, అప్ప=అక్క, ఆకెను=ఆయమను, వికారవర్తనలు సలిపెను.

రా. అట్లనంగుఁడు, అద్దురాత్ముఁడు=రావణుఁడు, అసతీలలామను=సీతను, దూతికలను, సస్వాన=అభిమానముయొక్కయు, గాంభీర్య=గాంభీర్యగుణముయొక్కయు, హీనతచేత, ఎఱుఁగుచు ననుట, సద్బుద్ధులు=మంచిబుద్ధులను, అప్పనిని=అత్రౌరాజనమును, మనో♦వికారవర్తనలు సలిపెను.

వ. అప్పు డప్పతివ్రతాతిలకంబు. 7

సీ. ఓరిమూఢాత్మ దు ♦ శ్చారిత్ర పిత్రఘ్న,
టయ కాఁగ బుద్ధి నే ♦ మియు నెఱుఁగవు

బ్రతికెడుచందంబు ♦ భావింప నేవురు,
నాకేశు లైనగం♦ధర్వవరులు
చర్చింప బహుబలుల్ ♦ శతసంఖ్య లైనరా,
జసుతముఖు లెన్ని♦కకు మిగిలిన
మన్నాథదోర్బలా♦భ్యున్నతి నడఁగక,
మించఁ జాలరు నిగ్ర♦హించి రేనిఁ

తే. దత్పరాక్రమ మిదె నీమ♦దంబు నడఁప
నున్నయది నీకు మననాస ♦ యుండెనేని
శరణు చొరుము తదంఘ్రితా♦మరసములకుఁ
దడయ కిపు డిట్లు కృత మైన♦తప్పు గావ. 8

రా. ఓరిమూఢాత్మ, బ్రతికెడుచందంబు, భావింపక = విచారించుకొనుటకు, ఎఱుంగవని క్రిందటికన్వయము. వేవురు = వేలసంఖ్యలైన, నాకేశులైనక = దేవేంద్రు లైనఁగాని.

భా. బ్రతికెడుచందంబు భావింపవు, ఏవురు=అయిదుగురు, నాకు, ఈశులైన గంధర్వవరులు, కడమ యేకార్థము సులభము.

వ. అనుమాటలు విని వాఁ డనాదరదుర్విలాసంబున వెడనవ్వు నివ్వటిల్ల
నవ్వరవర్ణిం గనుంగొని. 9
రెంటికి సరి.

ఉ. బేలవు గావె నీవు వెఱ♦పించెదు వీరిని వారిఁ బోలె న
న్నోలలితాంగి నాకు నిల ♦ నోవరు రుద్రముఖానిలామర
ల్సాలుఁ గుయుక్తు లిందులఁ ద♦లంకఁ దలంకెదఁ గాని తావక
భ్రూలతికాధనుస్స్ఫురద♦పూర్వవిజృంభణమన్మథోద్ధతిన్. 10
రెంటికిని సరి.

చ. విను మిఁకఁ బెక్కు లేల యలి♦వేణి నిజంబుగ నీకృపావలో
కన మిపు డబ్బకున్న రతి♦కాంతునిచే నిమిషంబు నిల్వనో
ప నని రసోద్ధతిం బలుకఁ ♦ బావని యాసతి వాఁడు బల్మిఁ బ
ట్టునొ యనుశంక యప్పుడు గ♦డుం బొడమం దనయాత్మలోపలన్.

భా. వినుము, అలివేణి=ఓద్రౌపదీ, పలుకఁగ=పలుకఁగా, పావని=పవిత్రురాలయిన, అసతి=అద్రౌపది, వాఁడు=కీచకుఁడు, బల్మిఁబట్టుననుశంక పొడమె, తనయాత్మలోపలను, ముందరిపద్యమున కన్వయము.

రా. వినుము, పలుక, పాదనిం-పవనపుత్త్రుఁడైన హనుమంతుఁడు, అసతిక = అసీతను, బల్మిఁబట్టినొ యనుశంక, తనయాత్మలోపల, అనుకొనెడుమాట.

క. తతభీమభుజబలంబున
నితనిమదం బడఁపకున్న ♦ నెంతయు విపగీ
తత వచ్చుఁ దప్పుఁ దిప్పుడను
మతిఁ బూని మరల్చె దమిత♦మన్యుత్స్వరతన్. 12

రా. భీమ=భయంకరమైన, అను=అనెడి, మతినిఁబూని, దమితమన్యుత్స్వరతక = అణఁపఁబడినరోషాతిశయముగలవాఁడౌటచేత, మరల్చెక = అతలంపును ద్రిప్పి కొనియెను.

భా. భీమ=భీమునియొక్క, భుజబలఁబున, అనుమతిక=అంగీకారముతో, పూని, మితమైన, మన్యుత్స్వరతక = కోపముగలదానవౌటచేత, మరల్చెదక=కీనరురిదిరుగ నంపెదను, ఇప్పు డంగీకరించి భీమునిచేత సంహరింపించెద ననుట.

క. అనివార్యమాణరోషం
బున నవనిజయుక్తిధార్ష్ట్య♦ము దలిర్పఁగ న
మ్మనసిజవశు ఖలు మగుడిం
చి నితాంతము నడలె నతని♦చేఁతకు నంతన్. 13

భా. అని=ఈలాగుద్రాపదిమనస్సులోననుకొని, వార్యమాణరోషంబునక = కోపమణఁచుచును, నవ=నూతనమైన, యుక్తిధార్ష్ట్యము=మాటలదిట్టతనము, తలిర్పఁగా, మనసిజవశుక = మన్మథవశుఁడైనవాని, మగుడించి, అతనిచేఁతను, అడలెక = విచారపడెను.

రా. అనివార్యమాణ=నివారింపశక్యముగాని, రోషంబుచేత, అవనిజ=సీత, కడమ స్త్రీ. రావణునిఁ దిట్టిపొమ్మనె ననుట.

ఆ. సూపకారవృత్తి ♦ దీపింప మారుతి
యున్నవాసవార్తిఁ ♦ జెన్నుదొరయఁగు
నగ్గుణాభిరాము ♦ డగ్గతి తద్దర్శ
నము యథోచితవిధి ♦ నమరఁ జేసి. 14

రా. సు=లెస్సైన, ఉపకారవృత్తి=ఉపకారవర్తనము, దీపింపక = ప్రకాశించునట్టుగా, మారుతియుక = హనుమంతుఁడును, నవమైన, అసమ = అధికమైన, ఆర్తిక=పీడచేత, "ఆర్తిఃపీడాధనుష్కోట్యోః" అని అ. చన్నుదొరయఁగు = ఘన్నరాలైన, అగ్గుణాభిరామక=సీతను, తద్దర్శనము చేసి.

భా. సూపకారవృత్తి=వంటవానిరీతి, మారుతి యున్న=భీముఁడుండెడి, వాసము=గృహమును, గుణాభిరామ=ద్రౌపది, డగ్గఱి తద్దర్శనమును.

వ. నిజవృత్తం బెల్ల నెఱింగించి తనరాక చందంబు వివరించి యిట్లనియె. 15

శా. కల్యాణీభవదీశ్వరాజ్ఞమహిమం ♦ గల్గె న్నిరాఘాటబా
హుళ్యాత్యుద్ధతజంతుఘోరవనవా♦సోదన్వదుల్లంఘనా
కల్యాణాతిశయంబు నాకుఁ దుద వా♦క్సంకోచనం బేల ని
స్తుల్యత్వద్వరశక్తి గల్గ మన కెం♦దు న్లేవసాధ్యార్థముల్. 16

భా. కల్యాణీభవత్=శుభమవుచున్నట్టి, వనవాసమనెడి, ఉదన్వత్=సముద్రము యొక్క, దాఁటుటయనెడి కల్యాణాతిశయంబు, కల్గెనని క్రిందటికన్వయము. నాకు వాక్సంకోచనం బేలే, త్వత్=నీయొక్క, వర=శ్రేష్ఠమైన, శక్తి=సామర్థ్యము, కల్గ, అసాధ్య=సాధింపశక్యము గాని, అర్థముల్=ప్రయోజనములు, లేవు.

రా. కల్యాణీ-సంబుద్ధి: భవదీశ్వర=నీపతియైనరామునియొక్క, అజ్ఞ మహిమ చేత, నిరాఘాట=తడలేని, బాహుళ్యముచేత నత్యుద్ధతము లైనజంతువులచేత ఘోరమైన, వన=ఉదకమునకు, "జీవనంభువనంవన" మ్మని. అ. వాస=స్థానమైన, ఉదన్వత్=సముద్రముయొక్క, ఉల్లంఘనా=దాఁటుటయనెడి, కల్యాణ=శుభముయొక్క, అతిశయంబు నాకు, కల్గెనని యన్వయము. త్వద్వర=నీకుఁ బ్రియుఁడైన రామునియొక్క, కడమ సరి.

క. అతిశీఘ్రమె తెగఁజూడుము
హతగుణు నీద్రోహి నోర్చు♦నదియే యకటా
యతివ భవత్ప్రియబాహా
ద్ధతిదురహంకారులైన♦దస్యులచేఁతల్. 17

రా. హతగుణుఁడు=చెడ్డగుణముగలవాని, ఈద్రోహిన్=రావణుని, తెగఁజూడుము=చావంజూడుము, అతివ-సంబుద్ధి. భవత్ప్రియునియొక్క, బాహాద్ధతి=భుజబలము, దస్యుల=శత్రువులయొక్క, చేఁతలు=దుశ్చేష్టలను ఓర్చునదియే.

భా. ఈపద్యమందును ద్రౌపది భీమునితోననెడుమాట, ఈద్రోహిన్=కీచకుని, తెగఁజూడుము=సంహరింపుము, భవత్ప్రియు=నీప్రియులైన, అతివ, బాహాద్ధతి చేత దురహంకారులైన, కడమ సరి

సీ. ఇదియొండు నావల్కు♦మదిఁ జేర్చు మాశ్చర్య
లఖ్యాతిసంపద♦ ల్దనర వచ్చి
దృఢదర్పు నీద్రోహిఁ♦ దెగటార్చుటీవార్త,
వినఁబడినప్పుడ♦ మనవిభుండు

మనతోడఁగూడఁ గ్రమ్మఱ నగణ్యమహాత్మ,
నీరాజ్యసౌఖ్యసంచారములకుఁ
జనుట ధ్రువం బిది సమయంబు గావున,
నీ వంతవట్టును నెమ్మనమున
ఆ. మఱువ కోయవార్యమానసతీవ్రతా
ధిక్య మేర మీఱుఁ దెగువ కిపుడు
సొరకతునుమవలయుఁ జుమ్ము లోలోన న
త్యంతమన్యుసంభ్రమాతిశయము. 18

భా. ఆత్మ = నీయొక్క, బలము త్కైనైన, ఖ్యాతిసంపదల్ = అధిక ప్రసిద్ధులు, తన రక్ = ప్రకాశముకాఁగా, ఈద్రోహిన్ = కీచకుని, తెగటార్చు = సంహరించునట్టి, నీ యొక్క వార్తవినఁబడినప్పుడు, మనవిభుండు = ధర్మరాజు, మహాత్ = ఘనమునైన, సని రాజీ = ఐనపంక్తులయందగు, అసౌఖ్య = సౌఖ్యరహితమయిన, సంచారములకుఁ జనుట ధ్రువంబు, ఇదిసమయంబు గావునన్ = మనము చేసికొన్నకట్టడయిది గనుక, మఱువక = ఎచ్చరికదప్పక, ఓయవార్యమానసతీవ్రతాధిక్య - సంబుద్ధి. వారింపశక్యముగానిమా నసమందలితీవ్రతయొక్కయాధిక్యముగలవాఁడా, లోలోనన్ = రహస్యముగా, అన్య = సింహబలునియొక్క, సంభ్రమాతిశయమును గుఱుమవలయుఁజుమ్ము.

రా. మనవిభుండు = రాముఁడు, ఈవార్త = నీవిక్కడనుండెడువార్త, వినఁబడిన ప్పుడు, ఆత్మ = తనయొక్క, బల = సేనలయొక్క, ఖ్యాతిసంపదలుతనరవచ్చి, ఈద్రో హిన్ = రావణుని, తెగటార్చును, అనియర్థము. అనిరాజ్యముయొక్క సౌఖ్యసం చారములకు, సమయంబుగావున, పదునాలుగేడ్లు కావచ్చెఁ గనుక, మఱువక, ఓ, అవార్యమైనమానసమును, సతీవ్రత = పాతివ్రత్యముయొక్క, ఆధిక్యముగలదానా, మేర మీఱు తెగువకున్ = మరణసాహసమునకనుట, చొరక, మన్యు = శోకరోషములయొక్క, "మన్యుర్దైన్యేక్రతౌక్రుధి" అని అ. సంభ్రమ = తీవ్రతయొక్క, "సహాసంవేగసంభ్రమా" అని అ. అతిశయము = అధిక్యమును, లోలోనన్ గుఱుమవలయునని యన్వయము.

ఆ. తగదు మిగుల నివటఁ దనయుఁగ సంకేతి
తం బగుసమయంబు దప్పకుండ
నే దిరిగి యరిగెదన నీవు నావెంబడి
నడువవలయుఁ దాల్మి నడలనీక. 19

రా. తగదు, సంకేతితంబగుసమయంబు = గామండుయొక్క చేసినసమయము, తప్ప కుండఁ దిరిగి నేనరిగెదను నీవు, ఆనంతరేకన్ = నేఁజెప్పినప్రకారమునఁ దిగుటకుఁ జొరక యనుట, తాల్మి సడలనీక నడువవలయును.

భా. తగదు, సంకేతితంబగు=వచ్చెదనని నానితోఁ జెప్పిన, సమయంబు = వేళ, తప్పకుండ, నీవు, తాల్మిసడలనిక=కోపములేక, కోపముగలిగినను నారోషమున విజృంభించి పరాక్రమముఁ జూపి బయలుపఱుదువుగనుక, నావెంబడిన్=నావెంట, నడువవలయుఁ=రావలెను.

ఆ. అని పలికి భవద్వ♦రాత్ముఁడు నామాట
యొప్పగుట కొకగుఱు♦తొసఁగు మనియె
నిచ్చెఁ దత్ప్రతిప్ర♦హిత మైననమ్మిక
యుంగరంబు సతికి ♦ నుబ్బుమెఱయ. 20

భా. అని పలికి, భవత్=నీయొక్క, వరమైనయాత్మకు, నామాట యొప్పగుటకుఁ=నేఁజెప్పినమాట సమ్మతియగునందులకు, ఒక, గుఱుతొసఁగుమనియెన్ = అడయాలమిమ్మనియెను, తత్ప్రతి=ఆభీమునిచేత, ప్రహితమైన=ఇవ్వఁబడిన, నమ్మికయుంగ=నమ్మకమును, కరంబు=మిక్కిలిని, సతికి=ద్రౌపదికి, ఉబ్బు=సంతోషమును, మెఱయఁగా, ఇచ్చెనని క్రిందటికన్వయము, గుఱుతిమ్మని ద్రౌపదియడిగినను భీముఁ డిచ్చిన నమ్మిక ద్రౌపది సంతోషముచేసెననుట.

రా. అనిపలికి, భవద్వర=నీపతియైనరామునియొక్క, ఆత్మకుఁ=మనమునకు, నామాట=నేఁజెప్పినమాట, ఒప్పగుటకున్ = నమ్మికయగుటకు, ఒకగుఱుతునొసఁగుమనియెను, తత్ప్రతి=ఆసీతాపతిచేత, ప్రహితమైన=అంపఁబడిన, నమ్మిక=నమ్మకముకొఱకైన, ఉంగరంబు = ముద్రికము, సతికిన్=సీతకు, ఇచ్చెను. అనియెను, ఇచ్చెను, అనురెండుక్రియలకును హనుమంతుఁడే కర్త.

క. అనిలజుఁ డధికతమస్స్థితి
నొనరెడిశమి రాముదుఃఖ ♦ ముడుపుటకు స్వయం
బునఁ దత్సతీశిరోమణి
గొని చనఁగనియమితదర్ప♦గురుసంభ్రముఁడై. 21

రా. అనిలజుఁడు=హనుమంతుఁడు, అధికతమ=మిక్కిలినధికమైన, స్థితిన్=మర్యాదచేత, "మర్యాదాధారణాస్థితీ" అని అ. ఒనరెడి, శమిన్=వేడుకచేత, రామునియొక్క దుఃఖమును ఉడుపుటకు, తత్సతీ=ఆసీతయొక్క, శిరోమణినిగొని, చనఁగని=పోవువాఁడై, అమితమైన, దర్ప=గర్వముచేత, గురు=ఘనమైన, సంభ్రమముగలవాఁడై, అతిగెనని మీఁదటిపద్యమునఁ గ్రియ.

భా. అనిలజుఁడు=భీముఁడు, అధికమైన, తమః=అంధకారముయొక్క, స్థితిన్=నిలుకడచేత, శమిన్=రాత్రియందు, "రజనీయామినీతమీ" అని అ. రాము=ప్రాపని

యొక్క, తత్పతిశిరోమణిన్ = అపగ్రతారత్నమైన ద్రౌపదిని, నియమిత = అణఁపఁబడిన, కడమ సరి.

క. పోరికిఁ దివిరి యరిగె బ, ల్బీరముచేవనవిఘాత◆లీల నెరప్రుచున్
 ధీరత దనరఁగ లంకా, ద్వారగతుం డగుచుఁ బేర్చె ◆ నైరివధరతిన్.

భా. బల్బీరముచేవన్ = అహంకారసారమును, అవిఘాతలీల నెరప్రుచును, కలంక = అపవాదమునకు, అద్వార = ప్రవేశహేతువుగాని, గతుండు = గమనముగలవాఁడు, అగుచు, గూఢగమనుఁడైయునుట, అపవాదమనఁగా భీమునిచేతఁ బాండవులకుఁ దిరుగ వనవాసప్రాప్తియనెడి యపవాదము. అది ప్రకాశగమనమైన వచ్చును. వైరివధమందగు, రతిని = వేడుకను, పేర్చెన్ = పెంచెను.

రా. బల్బీరముచే, వనవిఘాతలీల = అశోకవనభంగక్రియను, నెరప్రుచు, తనరఁగ, లంకా = లంకయొక్క, ద్వారమును, గతుఁడగుచున్ = పొందినవాఁడై, కడమసరి.

వ. అంత. 23

ఉత్సాహ. తనుముచే నోకించుకయును ◆ దలము గానమి న్నితాం
 తము నిజాంగనాశనఫల◆దర్పకోపక్లృప్తసం
 ధ్రిమముతోడఁ దన్నుఁ జెనకఁ ◆ బరఁగుసింహబలులస
 త్సమరమతులలీల మెఱయుఁ ◆ జంపెఁ జిత్రవధరతిన్. 24

రా. తమముచేన్ = అజ్ఞానముచేత, తలముగానమిన్ = స్వరూపమును దెలియమిచేత, నిజాంగ = తమశరీరములయొక్క, నాశనము ఫలముగాఁగల, దర్ప = గర్వముచేతను, కోపముచేతను, క్లృప్త = చేయఁబడిన, సంధ్రిమముతోడన్ = సంధ్రిమముగలవారై, చెనకఁబరఁగు, సింహబలులన్ = సింహములయొక్క బలమువంటి బలముగలవారిని, సత్సమరమతులన్ = లెస్సయుద్ధమందుబుద్ధిగలవారైనరాక్షసులను, చంపెను.

భా. తమముచేన్ = చీఁకటిచేత, తలముగానమిన్ = శ్రీప్రసుష్టస్వరూపము గానరాకుండుటచేత, "అధస్స్వరూపయోరస్త్రీతలంస్యాత్" అని అ. నిజాంగనా = ద్రౌపదియందుల, అశను = అపేక్షచేత, ఫల = నిష్ఫలమైన, దర్పకోపక్లృప్త = మన్మథకృతమైన, సంధ్రిమముతోడన్ = అధికధ్రిమముతోడఁగూడి, తన్నుఁ జెనకఁబరఁగు సింహబలులని, అసత్సమరము, అతులలీలచేత మెఱయు, చంపెను

వ. తదనంతరంబ మఱియును. 25

ఆ. శక్తిను త్తదనుజ◆సంఘము మహోంత క్షా
 ష్ఠాలిసెఁ బవనపుత్త్రు◆భుజబలమున
 నతనికాంతకాగ్ర◆హప్రేరణంబుచేఁ
 గరము కీడొనర్చ్చు◆కడఁక జేసి. 26

భా. శక్తిమత్ = బలిమిగల, తదనుజసఙ్ఘము = కీచకు ననుజసమూహము, అక్షాంతమై = ఓర్వలేనిదై, ఆతనికాంతకన్ = భీముని స్త్రీరూపమునందారిపడకి, కీడుచేసి, పవనపుత్త్రభుజబలమునన్ = భీమునిబలముచేత, పొలిసెను.

రా. శక్తి = బలిమిచేత, మత్త = మదించిన, దనుజ = రాక్షసులయొక్క, సఙ్ఘము = సమూహము, అక్షాంతమై = అక్షకుమారుఁడు కడగాఁగలదై, పవనపుత్త్ర = హనుమంతునియొక్క, భుజబలమునన్ = పరాక్రమముచేత, పొలిసెన్ = నొచ్చిపోయెను, అక్షకుమారసహితముగా నొచ్చెననుట, అంతక = యమునిసంబంధమైన, అగ్రహముయొక్క, ప్రేరణంబుచేన్ = యమప్రేరణచేత, ఆతనికిన్ = ఆ హనుమంతునికి, కీడొనర్పఁ గడఁగఁజేసి = కీడుచేసెద ననుయత్నము నడపుటచేత, పొలిసె నని యన్వయము.

తే. విబుధకంటకకీచక♦విపినమునకు
దావవహ్నిగా నాత్మప్ర♦తాపమహిమ
నెఱపె వాయుజుఁ డన్యుల♦ కెఱుకపడక
యుండ లోలోనఁ బొగడె బు♦ధోత్కరంబు. 27

రా. విబుధకంటక = రాక్షసులనెడి, కీచకవిపినమునకున్ = వెదురుటడవులకు, "వేణవః కీచకాస్తే స్యుర్యే స్వనన్త్యనిలోద్ధతాః" అని అ. దావవహ్నిగా వాయుజుఁడు ప్రతాపమహిమను నెఱపెను; బుధోత్కరంబు = దేవసమూహమును, "జ్ఞాతృచాన్ద్రిసురా బుధాః" అని వై. అన్యులకున్ = శత్రువులైన రాక్షసులకు, ఎఱుకపడకుండ లోలోనఁ బొగడెను, రావణభీతులు గనుక,

భా. విబుధకంటక = సజ్జనద్వేషులైన, కీచకులనెడి, విపినమునకున్ = అడవికి, దావాగ్నిభంగిని నాత్మప్రతాపమహిమను నెఱపెను, వాయుజుఁడు, అన్యులెఱుఁగకుండ, లోలోన = రహస్యముగా, నెఱపెను, పొగడెను బుధోత్కరంబు.

తే. తత్సహోదరసంప్రవ♦ర్తనము జరిగె
నప్పురములోనగూఢ మై♦ యంత నేఁడు
ముగిసివచ్చె దానవరాజి♦మోదకాల
మనుచు సంతసమందె వా♦తాత్మజుండు. 28

భా. తత్సహోదర = భీమునితోఁబుట్టినధర్మరాజాదులయొక్కయు, సంప్రవర్తనము = నడక, అప్పురములోనన్ = విరాటపట్టణమందు, గూఢమై = ప్రచ్ఛన్నమై, జరిగెను = నడచెను, అంతెను, ఏఁడు = అజ్ఞాతవాససంవత్సరము, ముగిసివచ్చెను, దానన్ = అది ముగియుటవలన, వర = శ్రేష్ఠమైన, అజియుద్యమముచేతనగు, మోదకాలము = సంతోషకాలము, అనుచు, వాతాత్మజుండు = భీముఁడు, సంతసమందెను, అజ్ఞాతవాస

సంవత్సరము ముగిసెంగనుక విజృంభించి యుద్ధమందు శత్రుసంహారము చేసి రాజ్యము చేకొనవచ్చునని సంతోషపడెననుట.

రా. తత్ = ఆహనుమంతునియొక్క, సహః = బలిమిగలవైన, "ద్రవిణం తరస్సహోబలశౌర్యాణి" అని అ. దర = భయముయొక్క, "దరోస్త్రియాంభయేశ్వభ్రే" అని అ. సంప్రవర్తనము = వృత్తాంతము, అప్పురములోను = లంకయందు, అగాధమై, జరగెను, అంత, దానవ = రాక్షసులయొక్క, రాజీ = పంక్తులయొక్క, మోదకాలము = సంతోషకాలము, నేఁడు = ఈపొద్దు, ముగిసివచ్చెననుచు, వాతాత్మజుండు = హనుమంతుఁడు, సంతసమందెను = సకలరాక్షసులను నేఁడే సంహరించెదనని తలంచెను.

సీ. వ్యథఁ జేయుతత్సత్త్వవార్తాశ్రుతిని గ్లాని,
పడుచుఁ దత్సంగరభంగపరత
నుత్తమద్రవిణసంపత్తిపౌలస్త్యుండు,
దుర్యోధనుండు రోషదూషితుండు
తత్పురిలోపల ధర్మజభీమసం,
క్రందనజయములకలిమి యెంచి
జనులు మెచ్చఁగఁ జేయ్చుశౌర్యాఢ్యునాహవ,
కృతిసుశర్ము బలోపచితధనుఃప్ర
తే. ణాదతులితాంబునిధి మేఘనాదుఁ బనిచె
నతఁడు నేగి హరిన్నుతోగ్రాజిఁ బట్టె
నవ్విరటుఁడాసిగెలుపునఁ గ్రొవ్వుభటులు
దన్మహాగోగణాగ్రహాస్ఫుటత నడప. 29

రా. తత్ = ఆహనుమంతునియొక్క, సత్త్వవార్తా = బలవృత్తాంతముయొక్క, శ్రుతిన్ = వినుటచేత, తత్సంగర = ఆహనుమంతునియుద్ధముయొక్క, భంగపరతన్ = చెడుటకొఱకనుట, ఉత్తమమైన, ద్రవిణసంపత్తి = బలసంపత్తిగలవాఁడు, దుర్యోధనుఁడు = పోరశక్యముగానివాఁడు, పౌలస్త్యుండు = రావణుఁడు, తత్పురిలోపల, ధర్మజ = వింటివలనఁ బుట్టిన, భీమ = భయంకరమైన, సంక్రందనజయముల = ఇంద్రజయములయొక్క, ఆహవకృతి = యుద్ధక్రియయందు, సు = లెస్సైన, శర్మన్ = సుఖము గలవాని, అనాయాసముగ యుద్ధములు సేయువానిననుట, బలముచేత, ఉపచిత = వృద్ధిఁ బొందింపఁబడిన, ధనుః ప్రణాదముచేతఁ గులితమైన, అంబునిధిన్ = సముద్రముగలవాని, మేఘనాదున్ = ఇంద్రజిత్తును, పంచెను, అతఁడును = ఇంద్రజిత్తును, హరిన్ = హనుమంతుని, నతమై, యుగ్రమునైన, ఆజిన్ = యుద్ధమందు, పట్టె

కొనెను, తత్ = ఆహనుమంతునియొక్క, మహాః, అగః = అపరాధములయొక్క, “ఆగోపరాధోమంతుశ్చ” అని అ. గణ = సమూహముయొక్క, గ్రహోద్భటతా= ప్రాబల్యాతిశయము, నడువన్ = ప్రవర్తింపఁగా, భటులు, అటుడాని = హనుమంతుని యొద్దకుఁబోయి, నవ్విరి.

భా. తత్ = ఆపాండవులయొక్క, సత్త్వ = సత్త్వముయొక్క. ఉనికియొక్కయు నుట, వార్తా=వృత్తాంతముయొక్క, అశ్రుతిన్ = వినకుండుటచేత, తత్సంగర= ఆ పాండవప్రతిజ్ఞయొక్క, “ప్రతిజ్ఞాజసంవిదాపత్సుసంగరః” అని అ. భంగ= చెలువము టయందుఁగల, పరిశన్ = తాత్పర్యముచేత, ఉత్తమద్రవిణ= శ్రేష్ఠద్రవ్యములయొక్క, “ద్రవిణంతుబలంధన” మ్మని అ. సంపత్తిచేత, పౌలస్త్యుండు=కుబేరునివంటివాఁడు, దుర్యోధనుఁడు, తత్పురిలోపలన్ = మత్స్యనగరమందు, ధర్మజ, భీమ, సంక్రందనజ= అర్జునునియొక్కయు, యముల=నకులసహదేవులయొక్కయు, కలిమి=ఉండుటను, ఎంచి, ఆహవ=యుద్ధమందు, కృతిని=నేర్పరియైనవాని, సుశర్మని = సుశర్మను, ధనుః= వింటియొక్క, ప్రణాద=ధ్వనిచేత, తులిత=సరిపోల్పఁబడిన, అంబునిధి=సముద్రుని యొక్కయు, మేఘములయొక్కయు, నాద=ధ్వనిగలవాని, సుశర్మకు విశేషణము. పనిచెను=పంపెను, అతఁడును=సుశర్మయు, హరిత్=దిక్కులయందు, నుత=స్తోత్రముచేయఁబడిన, ఉగ్రాజని=ఘనయుద్ధమందు, డాసి, అవ్విరటున్ = ఆవిరాటరాజును, పట్టెను=పట్టుకొనెను, తత్=ఆవిరటునియొక్క, మహాః, గోగణ=గోసమూహముయొక్క, గ్రహ=పట్టుటచేతనైన, ఉద్భటతన్=ఔద్ధత్యముచేత, నడువన్=ప్రవర్తింపఁగా, పట్టెననియన్వయము. తనసేన విరాటరాజుయొక్క గోసమూహమును బట్టుకపోఁగాఁ దాను విరటునిఁ బట్టుకొనెననుట.

వ. అంత. 30

ఉత్సాహ. సర్వపూజ్యయినజాజ్ఞఁబడసి యాతనిం జటా
యుద్విఘాతి యమరణక్రియోత్కటాసహాయుఁడై
పర్వుచు విడిపించెఁ దద్విపక్షమృత్యువాలము
ద్గర్వుఁ డగుచు శుష్మదీపితముగఁ జేసి వేడ్కతోన్. 31

భా. సర్వపూజ్య=సకలజనపూజ్యుఁడైన, ఇనజ=యమపుత్త్రుఁడైన ధర్మరాజుయొక్క, ఆజ్ఞ, అతనిన్=విరటుని, జటాయుద్విఘాతి=జటాసురవైరియయిన భీముఁడు, యమ=నకులసహదేవులయొక్క, రణ=యుద్ధముయొక్క, క్రియయందుఁగల, ఉత్కటా=ఉత్సాహమే, సహాయముగాఁగలవాఁడై, తత్=ఆవిరటునియొక్క, విపక్ష=శత్రువులకు, మృత్యువైనవాఁడు, భీమునికి విశేషణము. ఆలము=యుద్ధమును, శుష్మ=పరాక్రమముచేత, “ద్రవిణంతరస్సహోబలశౌర్యాణి స్థామశుష్మంచ” అని అ. దీపితముగఁజేసి, అతని విడిపించెనని క్రిందికన్వయము.

రా. సర్వపూజ్యయై, నిజాజ్ఞ=తన యాజ్ఞ, జరుగ, అతనికిన్=హనుమంతుని, జటాయుర్విఘాతి=రావణుఁడు, అమరణ = మరణరహితమైన, క్రియా=క్రియాయోజనమందుఁగల, చంపుటకన్న యెక్కువైన శోకదండనచేయుటయుందనుట, ఉత్కళా=ఉత్సుకత్వమే, సహాయుఁడై=ఔత్సుక్యముతోఁ గూడినవాఁడనుట, అతన్=అ, విపక్షమృత్యు=విపక్షులకు మృత్యువయిన హనుమంతునియొక్క, వాలము=తోఁకను, శుష్మ=అగ్నిచేత, "బర్హిశ్శుష్మాకృష్ణవర్త్మా" అని అ. దీపితముగఁ జేసి విడిపించెను.

సీ. మహితధర్మనియమ మాహాత్మ్యభూతన,
యానుగ్రహాభిగుప్తాంగుఁ డగుచు
శూరోత్తముఁడు వాయుసుతుఁ డంత నిల కతి,
గాఢప్రమోదసంఘటనదొరక
లంక పెంపెల్ల డీల్పఱిచె నిశ్చలజయ,
వైభవోదయమహా వాలహస్త
చండహేతివిలాస సరభసగ్రస్తస,
మస్తవిద్వేషిధా మౌఘుఁ డగుచు
ఆ. సత్యనల్పదర్ప మమర విపక్షయూ
థపునిఁ బట్టి బలక దంబకమును
సరకుగొనక ప్రబల సత్త్వసాహసములు
చూపఱకుఁ గరంబు చోద్యపఱుప. 32

రా. మాహాత్మ్యముగల, భూతనయా=సీతయొక్క, అనుగ్రహముచేత, అభిగుప్త=రక్షింపఁబడిన, అంగముగలవాఁడౌచు, వాయుసుతుఁడు=హనుమంతుఁడు, ఇలకు=భూమికి, దొరకునట్లుగా, నిశ్చలజయవైభవోదయముగల, మహా, వాలహస్త=పుచ్ఛమందున్న, "వాలహస్తశ్చవాలధిః" అని అ. చండహేతివిలాస=తీవ్రాగ్నిప్రకాశముచేత, సరభసగ్రస్త=శీఘ్రముగాదహింపఁబడిన, సమస్తవిద్వేషులయొక్క, ధామౌఘుఁడగుచు=గృహసమూహములు గలవాఁడౌచు, "గృహదేహత్విట్ప్రభావాధామాని" అని అ. దర్పము=తనగర్వము, అమరవిపక్షయూథపుని=రావణుని, పట్టిని=రావణుని కుమారుఁడైన యింద్రజిత్తును, సరకుగొనక ప్రబలఁగా, లంక పెంపెల్ల డీల్పఱిచెనని యన్వయము.

భా. మహితమైన, ధర్మ=యమునియొక్క, నియమ=కట్టడయొక్క, మాహాత్మ్యమువలన, భూత=పొందఁబడిన, "భూప్రాప్తౌ" అని ధాతువు. నయా=నీతియొక్క, అనుగ్రహ=అనుకూల్యముచేత, అభిగుప్త=డాఁపఁబడిన, అంగముగలవాఁడౌచు, వాయుసుతుఁడు=భీముఁడు, అంత నిలక=అదిరటుని విశేపించినమాత్రాననే నిలుపక,

సంఘటనచేత, దోః = విరటునియొక్క, కలంకపెంపెల్ల = విచారాతిశయమునంతయును, డీల్పతిచెన్ = శమింపఁజేసెను, సైధవోదయమునను, మహాత్ = అధికమైన, అవాల = పాదయిన-స్థానమైనదనుట. "స్యాదాలవాలమావాల" మ్మని అ. హస్తముందున్న, చండహేతివిలాసముచేత, "రవేరర్చిశ్చ శస్త్రంచ వహ్నిజ్వాలాచ హేతయః" అని అ. సరభసమహాసట్లుగా, గ్రస్త = మ్రింగఁబడిన, విద్వేషిధామాఘుఁడగుచు = శత్రుప్రతాపసమూహముగలవాఁడగుచు, విపక్షయాబాధపురి = సుశర్మను, పట్టి = పట్టుకొని, కలంకపెంపెల్ల డీల్పతిచెనని క్రిందటికన్వయము.

క. ఈగతి దక్షిణదిశయం, దాగోగ్రహదుష్టచేష్టు ◆ నధిపప్రమదా
కాగారికు నిర్ధామునిఁ, గా గర్వ మడంచి విడిచె ◆ గాడ్పుకొడుకు కొంగిన్.

భా. ఈగతిని = ఈ ప్రకారమున, దక్షిణదిశయందు, ఆ-గోగ్రహదుష్టచేష్టుని = అదక్షిణగోగ్రహణము చేసినసుశర్మను, అధిప = ఏలికయైన విరటునియొక్క, ప్రమదమునకు, ఐకాగారికుని = చోరుఁడయినవాని, "చోరైకాగారికస్తేన దస్యుతస్కరమోషకాః" అని అ. నిర్ధామునిఁగా = నిస్తేజస్కునిఁగా, గర్వమడంచి విడిచెను, గాడ్పుకొడుకు = భీముఁడు.

రా. ఈగతి, దక్షిణదిశయందు = అన్నిదిక్కులను కపులు వెదకఁబోయినారు గనుక నందులో దక్షిణపుదిక్కునందనుట, అగః = పాపమునకు, గ్రహ = భూతావేశముచేత, దుష్టమైన చేష్టగలవాని, అధిప = రామునియొక్క, ప్రమదకు = సీతకు, "ప్రమదా భామినీ కాంతా" అని అ. ఐకాగారికుని = చోరుఁడైనవాని, సీత నపహరించినవాని ననుట, నిర్ధామునిఁగా = గృహరహితునిఁగా, లంకను గాల్చెఁగనుక, గర్వమడంచి విడిచెను, గాడ్పుకొడుకు = హనుమంతుఁడు.

తే. ఇట్లు రిపుభయంకరబలో ◆ దీర్ణుఁ డగుచు
నవనిజశుభప్రవృత్తిమై ◆ నవనిభునకుఁ
బరమసంతోష మొనరింప ◆ మరలెఁ బురికి
హర్ష మొదవంగ సప్రభుం ◆ డగుచు నతఁడు. 34

రా. అవనిజ = సీతయొక్క, శుభప్రవృత్తిని = శుభవార్తచేత, పురికి = లంకకు, హర్ష మొదవంగన్ = తిరిగిపోఁగంటిఁగా నని సంతోషము రాఁగా, సప్రభుండగుచు = ప్రభాసహితుఁడై, మరలెను = క్రియ.

భా. నవమైన, నిజ = తనయొక్క, శుభప్రవృత్తి = శుభప్రవర్తనము, వంటలు గాక యుద్ధము నుజేయుననట వింతయునఁగా, సప్రభుండగునాఁడ = ప్రభువుతోఁ గూడుకొని, పురికి మరలెను.

వ. అట్టిసమయంబున. 35

క. ఉత్తరగోగ్రహరిపుఁడును, హత్తరవార్తాప్రచార ♦ మప్పురి ప్రజకుఁ
దత్తామోదం బై బల, వత్తరతాపమును మదిని ♦ వర్తిలఁ జేసెన్. 36

భా. ఉత్తరగోగ్రహరిపు = ఉత్తరగోగ్రహణముచేసిన దుర్యోధనునియొక్క, వార్తాప్రచారము = వృత్తాంతము, అప్పురిప్రజకుఁ = ఆవిరాటరాజుపట్టణములోనుండు జనులకు, దత్త = ఇయ్యఁబడిన, ఆమోదంబై = సంతోషకరమైనదై, బలవత్తరతాపమును మదిని, వర్తిలఁ జేసెను, మనసు కలఁగఁజేసె ననుట.

రా. ఉత్తరగ = ఉత్తరపుదిక్కుఁగూర్చి పోవునట్టి, ఉగ్ర = భయంకరుఁడైన, హరిపు = వానరశ్రేష్ఠుఁడైన హనుమంతునియొక్క, సుమహత్తర = మిక్కిలిఁ దొడ్డదైన, వార్తాప్రచారము = ప్రసంగము, అప్పురిప్రజకుఁ = లంకలోనివారికి, దత్తమైన, ఆమోదంబై = హర్షముగలదై, "ఆమోదో హర్షగంధయోః" అని అ. తాపమును, నివర్తిలఁజేసెను = పోఁజేసెను.

ఉ. ఆతతవేగయానమున ♦ నంతట నావిలసద్బలుండు గో
త్రాతనయాభిదర్శనవి ♦ ధానముదంచితవృత్తియై సము
ద్యోతిల నేగి కాంచి రయ ♦ మొప్పఁగఁ బల్కె నృపాలసూను ని
ర్ధూతతరాఘు నుత్తరుగు ♦ రుస్ఫుటసంభ్రమచిత్తుఁ జేయుమన్. 37

రా. ఆతతవేగ = అధికవేగముగల, యానమునన్ = గమనముచేత, ఆ, విలసద్బలుండు = తెస్సబలిమిగలహనుమంతుఁడు, గోత్రాతనయా = సీతయొక్క, "గోత్రాకుః పృథివీపృథ్వీ" అని అ. అభిదర్శనవిధాన = సందర్శనవిధిచేతనైన, ముత్ = సంతోషముచేత, అంచిత = ఒప్పెడి, వృత్తియై = వర్తనగలవాఁడై, సముద్యోతిలన్ = సముద్యోతించునట్లు, నృపాలసూనుని = రాముని, నుత్త = పోమొత్తఁబడిన, రుక్ = తాపముగలదై, ఉరు = ఘనమునై, స్ఫుటమైన సంభ్రమముగల చిత్తముగల వానిఁగాఁ జేయుమను బల్కెను.

భా. ఆతతవేగ, యానమునన్ = రథముచేత, "యానంగతౌ వాహనేచ" అని వి. అవిల = అమలమైన, సద్బలుండు = సత్త్వముగలవాఁడు, గోత్రాత = గవాధ్యక్షుఁడు-కీలారము పారుపత్తెముగలవాఁడనుట, నయ = నీతిచేతనైన, అభిదర్శనవిధానము, నయమనఁగా ద్వారపాలాదుల యుపసరణము, ఉదంచితమైనవృత్తియై = మర్యాదగలదై, సముద్యోతిలన్ = శోభిల్లఁగను, ఏగి, కాంచి = పొడగని, నిర్ధూతతర = మిక్కిలిలేని, అఘు = దుఃఖముగలవాని, ఉత్తరుఁడనెడు విరాటపుత్త్రుని, గురుస్ఫుట = మిక్కిలిఁ బ్రకాశమైన, సంభ్రమ = ఆగ్రహముగల, "సత్వరాసంవేగసంభ్రమా" అని అ. చిత్తముగలవానిఁగాఁ జేయుమను పల్కెను.

సీ. వ్యధ లెల్లఁ దీఱ దే వరమహామహిమ వి,
లోకింపఁ గంటి న స్తోకగుణతఁ
బరఁగుభూమిజనాధి పతనయాయకలంక,
నున్నదిశాంతద్వి షన్నికాయ
వెసమన మొదవులా లసమానకురుబల,
యత్నావరుద్ధంబు లగుచుఁ జనని
తాంతాకులీభవ త్ప్రాణవాయువులతో,
వనరెడునేను ని వ్వార్తఁ జెప్పఁ
ఆ. బాఱుతెంచితి నని ప్రత్యభిజ్ఞానస
మర్పణముగ నతని మది యొడఁబడఁ
దా నెఱిఁగినకొలఁది నానారివృత్తాభి
ధానకథ లోకింత తడవు నడపె. 38

భా. దేవరమహామహిమను విలోకింపఁగంటిని, భూమిజనాధిపతనయా-సంబుద్ధి. అకలంకమానస్థులుగా, నున్న=పోము త్తఁబడిన, దిశాంత = దిగంతములయందుఁ గల, ద్విషన్నికాయ=శత్రుసమూహముగలవాఁడా, ఇది స్తోత్రరూపముగా యుద్ధమునకుఁ బురిగొల్పుట, మన మొదవులు=ఆవులు, ఆలసమాన = మిక్కిలియుఁ బ్రకాశింపుచున్న, కురుబలయత్నములచేత నవరుద్ధంబులగుచు, చనన్=పోఁగా, నితాంత=మిక్కిలిని, ఆకులీభవత్ = తొట్రుపడుచున్న, ప్రాణవాయువులతో, వనరెడు=వనరుచున్న, నేను, ప్రత్యభిజ్ఞాన = గుఱుతులయొక్క, సమర్పణమునన్ = తెలుపుటచేత ననుట, నానావిధములైన, అరి=శత్రువులయొక్క, వృత్త=వర్తనలయొక్కయు, అభిధాన=పేళ్లయొక్కయు, కథలు నడపెను, తానెఱిఁగినకొలఁదిని గురుబలముగా గుఱుతులు సెప్పెననుట.

రా. దేవరయొక్కమహిమచేత, భూమిజను=సీతను, విలోకింపఁగంటిని=చూచితిని, "దృష్టా సీతేతి తద్వతః" అన్నాఁడుగనుకఁ గంటిననెడిపదము ముందుగాఁ జెప్పినాఁడు, అధి=మనోవ్యధయందు, పతన=పాటుగలది, తన్మగ్నయనుట, ఆయక=అయమసీత, లంకను = లంకయందు, శాంతద్విషన్నికాయ=అణఁపఁబడినశత్రుపుంజముగలవాఁడా—సంబుద్ధి. మనము, వెసను = వేగిరముగ, ఒదవులాలసను = ఒదవెడికోఱికే, మానక, ఉరు, బల=బలవంతమైన, యత్నముచేత నిరుద్ధంబులగుచుఁజనని, తాంత=బడలినదై, ఆకులీభవత్=వ్యాకులముగాచున్న, ప్రాణవాయువులతోఁడఁగూడ, వనరెడును=విలపించుచున్నది, మనము వత్తుమని బలవంతముగఁ బ్రాణమును బెట్టుకొనియున్నదనుట, ఏను=నేను, ప్రత్యభిజ్ఞాన=గుఱుతుయొక్క - అయనశిరోరత్నముయొ

క్క, అభిధాన=చెప్పఁబడునందుఁగల, కథలు=మాటలును, ఒకింతతడవు = ఆయనకు సమ్మతమయ్యెడుపర్యంతము, నడచెను.

వ. పదంపడి యిట్లనియె. 39

రా. మతియు హనుమంతుఁ డనెడుమాట.

భా. కీలారమువాఁడు మఱియు నుత్తరునితో ననెడుమాట.

ఆ. అలఘుమాననీయ♦బల విడిపింపుమా
యావులబలుమేటి ♦ యైనతదప
హారిఁ గలుమకలుషి♦తాత్మసుయోధను
న్మదవిమూఢుదురము♦ననువధించి. 40

భా. అలఘుమాననీయబల-సంబుద్ధి. తదపహారిని=ఆయావులనపహరించినవాని, సుయోధనుని=దుర్యోధనుని, వధించి యాయావులను విడిపింపుమా యని యన్వయము.

రా. అలఘుమాన-సంబుద్ధి. మాయావులబలుమేటి=మాయావంతులలో శ్రేష్ఠుఁడయినవాని, సుయోధ=మంచియోధులను, నుత్=ఓడించునట్టి, మదముచేత విమూఢుఁడయినవాని, తదపహారిని=సీతాపహారియైనరావణుని, వధించి నీయబలను విడిపింపుము.

ఆ. విను మొకింతదడసి♦నను గార్య మిఁకఁ దప్పుఁ
గాన వేగఁ గదలి♦వానిఁగెలుము
గర్వయుక్తదనుజ♦కర్ణభీష్మేష్వాస
గురురణాతిమహిమఁ ♦ గరము మించి. 41

రా. వేగ=ఉదయానకే, కదలి, గర్వయుక్తులయినదనుజాలకు, కర్ణభీష్మ=శ్రవణకఠోరమైన, ఇష్వాస = వింటియొక్క, గురురణ = అధికగుణధ్వనియొక్క, "రణో స్త్రీ యుధిశబ్దనా" అని నానార్థరత్నమాల. అతిమహిమచేత, వాని, రావణుని, గెలుము.

భా. వేగఁగదలి=శీఘ్రముగాఁబోయి, గర్వయుక్=గర్వముతోఁగూడిన, తదనుజ=దుశ్శాసనునియొక్కయు, కర్ణ, భీష్మ, ఇష్వాసగురు = ద్రోణునియొక్కయు, రణాతిమహిమను మించి, వాని=దుర్యోధనుని, గెలుము.

క. అకట భవద్గురుసేనా
దిక మిపు డేమియుఁ బురస్థి♦తిం బరఁగమి ని
న్నొకయించుకయును గుఱిసే
యక యిమ్మెయిఁ జెనకి తలఁకఁ♦దలఁచు సహాయుదిన్. 42

భా. అకట, భవద్గురు=నీతండ్రియు, సేనాదికము=సేనమొదలైన చతురంగ బలములును, పురస్థితింబరంగమిని=పట్టణములో లేకయుండుటవలన, అతఁడు=దుర్యోధనుఁడు, ఇమ్మెయిఁ జెనకి=ఈలాగు చెనకియు, తలఁకఁడు.

రా. అకట, భవత్=నీయొక్క, గురు=ఘనమైన, సేనాదికము, పురస్థితిం బరంగమిని = ముందరఁగనిపింపకుండుటచేత, ఇమ్మెయిఁ జెనకి = ఈలాగు ద్రోహము చేసియు.

ఆ. అని యతండు దీపి తౌద్ధత్యభాషలు
వలుకఁ దనబలంబు కొలఁది గాన
కధికమై తనర్ప నాహవోత్సాహంబు
బూనె రాచపట్టి మేనువొంగ. 43

రా. అని, అతఁడు=హనుమంతుఁడు, పలుక, తనబలంబుకొలఁది, కానకు = అడవికి, అధికమైతనర్ప, రాచపట్టి=రాముఁడు, ఆహవోత్సాహంబును బూనెను.

భా. అతఁడు=గొల్లవాఁడు, పలుక, బలంబుకొలఁదిగానక = బలాబలచింత లేక, రాచపట్టి=ఉత్తరుఁడు, పూనెను.

సీ. ఈరీతిఁ బగఱపై నేగ ససంభ్రమ,
స్వాంతుఁడై తద్వేళ యంత నరుఁడు
జోకమై దొరకెఁ దచ్ఛుభలగ్నమతిజిష్ణుఁ,
డాయుత్తరుఁడు జయ యాత్రఁగదలె
మహనీయశుద్ధాంత మంజులాస్యప్రవ,
ర్తనగురుభావార్హ తనువికారు
ననఘక్షత్రాచార మునకు నానాకీశ,
సంతతిఁ గొని యాత్ర సలుపువాని

తే. నానృపాలకుమారకు నంతట రణ
సాధ్వసమశక్తికతమున సంశ్రయించె
దృష్టి కరుడైన యొకవింత తేజ మమర
రిపులయౌద్ధత్యవద్బల శ్రేణి మెఱయ. 44

భా. యంతను "యంతా సూతః క్షత్తా చ సారథిః" అని అ. అరయఁగా, తత్=ఆయుత్తరునియొక్క, శుభ = శ్రేయస్సునందు, లగ్నమైనమతిగలవాఁడు జిష్ణుఁడు దొరకెను, మహనీయమైన, శుద్ధాంత=అంతఃపురమందు, మంజు=మనోహరమైన, లాస్యప్రవర్తన=నృత్తగీతాదిప్రచారముచేత, గురుభావ=గురువగుట, అర్హమైనతను

వికారముగలవాని=పేడివానిననుట, అనాకీశసంతతిని=అర్జునుని, క్షత్తృ=సారథి యొక్క, ఆచారమునను, కొని=చేకొని, ఉత్తరుఁడు జయయాత్రఁగదలెను, అంతట, అనృపాలకుమారకుని=ఉత్తరుని, రిపులు=గురుద్రోణాదులయొక్క, బల శ్రేణి మెఱయఁగా, సాధ్వసము, సంశ్రయించెను=పొందెను.

రా. అంతనరయన్=లెస్సగావిచారింపఁగా, తత్=ఆయాత్రకు, శుభలగ్న మదొరకెను, అతి, జిష్ణుఁడు=జయశీలుఁడు, అయుత్తరుఁడు=శ్రేష్ఠుఁడయినరాముఁడు, యాత్రఁగదలెను, మహనీయమైన, శుద్ధాంత=సీతయొక్కయనుట, ఇందుకుఁ బ్రయోగము. "కుందస్మితంకుటిలకుంతలమిందుచూడం ఛందశ్శిఖాభరణచారుపదారవిందం, కందర్పదర్పకలికాంకురకాలమేఘ మంతఃపురంపురరిపోరవలోకయామః" అని శ్రీశంకరాచార్యులశ్లోకము. మంజులమైనయాస్యప్రవర్తనచేత, గురు=వేఁగైన, భావ=అభిప్రాయమునకు, అర్హ=తగిన, తనువికారముగలవాని, సీతావిరహమునఁ గృశత్వపాండుత్వములుఁగలవానిననుట, క్షత్రాచారమునకు=యుద్ధమునకు, నానా=బహువిధమైన, కీశసంతతిఁగొని=వానరసమూహమునుజేర్చుకొని, "మర్కటోవానరః కీశః" అని అ. యాత్రసలుపువాని, అనృపాలకుమారకుని=రాముని, రణమునకు, సాధు=సమర్థమైన, అసమశక్తికతమున, ఒకవింతతేజము, అమరరిపు=రాక్షసులయొక్క, లయ=సంహారమందు, ఔద్ధత్యవంతమైన, బలశ్రేణి=సేనాసమూహము, మెఱయఁగా, తేజము సంశ్రయించెను.

సీ. అతనిసముద్వేగ ♦ తతచేష్టమాననా,
నాకీశసంతతి ♦ నలుపు మెఱసి
పంతంబు లాడియు ♦ నెంతయు నాత్మస్వ,
భావప్రభావసం ♦ ప్రకటనోక్తి
నలరించియును ముది ♦ తాత్ముఁ గావించుచు,
నారాచకోమరుని ♦ యంతఁ గాఁగఁ
గైకొని ప్రస్తుత ♦ ఘనయుద్ధకార్యంబు,
నిజబాహుబలమున ♦ నిర్వహించు
తే. పూన్కితో వీరరసలక్ష్మి ♦ వొదల నడచె
నాయనఘవర్తనునిశివా ♦ ఖ్యాతరునిహిత
మైననిజధర్మమును జూపి ♦ యధిక మోద
సహితుఁ జేయుచుఁ దత్పరి ♦ గ్రహము మెఱయ. 45

రా. అతని, సముద్వేగ=సంతోషవేగముతోఁగూడునట్టుగా, తత, చేష్టమాన=చేష్టింపుచున్న, నానా, కీశసంతతి=వానరసమూహము, అరాచకోమరుని, నియంతఁగాఁ

గక = నియామకునిఁగా, శివాఖ్యతరుని = మిక్కిలి శుభమైన సాధుధీయముగలవాని, నిజధర్మమును = మర్కటజాతిధర్మమును, చూపి, తత్ = ఆరఘునాథునియొక్క, పరిగ్రహము మెఱయ నడచెను, కడమ సులభము.

భా. అతని = ఉత్తరునియొక్క, సముద్వేగ = భయముయొక్క, ఘన = ఘనమైన, చేష్ట, మానక = మానుటకై, అనాకిశసంతతి = ఇంద్రజుఁడు, రాచకొమరుని, యంతఁగాఁగక = సారథినిగా, ఆయనఘవర్తుని = ఉత్తరుని, శివాఖ్యతరు = శమీవృక్షమందు, నిహితమైన, నిజధర్మమును = గాండీవమును, చూపి, తత్పరిగ్రహము మెఱయుక = ఆ విల్లుపుచ్చుకొనియనుట, నడచెను, కడమ సరి.

ఆ. రామవిభుఁడు జిష్ణుఁ ♦ డీమాడ్కిఁ జని యను
సృతమనోరథహరి ♦ గతి నలరుచుఁ
ద్వరితగతివిరోధి ♦ వాహినీవరవిజృం
భణము గరము గానఁ ♦ బడఁగ డాసె. 46

భా. రామవిభుఁడు = రామునివంటివిభవముగలవాఁడు, మంచికాంతిగలవాఁడు గాని, జిష్ణుఁడు = అర్జునుఁడు, అనుసృత = అనుసరింపఁబడిన, మనస్సుగల = మనస్సునకను కూలమైనదనుట, రథవాహగతిని = రథాశ్వగమనముచేత, అలరుచు, డాసె = చేరెను.

రా. జిష్ణుఁడు = జయశీలుఁడు, రామవిభుఁడు, అనుసృత = అనుసరింపఁబడిన, మనోరథముగల, హరి = వానరులయొక్క, గతినలరుచు, త్వరితగతివిరోధియైన, వాహినీవర = సముద్రునియొక్క, విజృంభణము = ఉప్పొంగుట, కానఁబడఁగ డాసెను.

సీ. ఇట్లు సువ్యక్తిఁ బొ♦ల్పెసఁగు నాతని రాక,
పోల్పు మీఱఁగ లంకఁ ♦ బుణ్యజనులు
నెరవిడ్డిగాఁడె యీ♦నరుఁ డల్కఁ జేసి దు,
ర్ణయమున వచ్చుచు♦న్నాఁడు సమయ
రక్షోపహతి సేయ ♦ రామికానందక,
టా నియతి యలంఘ్య ♦ మని వగచిరి
మఱికొంద ఱిది యేమి♦మాటలు మనపాటి,
పరికింప నేరఁడే ♦ యురువివేక
ఆ. శాలి యతఁడు యుద్ధ♦కేళికాలంబని
నిజభుజబలలక్ష్మి ♦ నెగడఁ బగఱ
నుక్కడంపఁ వచ్చు♦చున్నాఁడు గాని యీ
తలఁపు దృఢము గాదు ♦ తెలియుఁ డనిరి. 47

రా. ఇట్లు, అరనిరాక పొల్పుమీఱఁగ, లంకఁబుణ్యజనులు = లంకయందలి రాక్షసులు, అనెడుమాట, "యాతుధానః పుణ్యజనః" అని అ. సమయక్షా = సమయమునకు, ఈనరుఁడు వచ్చుచున్నాఁడు, రక్షః = రాక్షసులయొక్క, అపహతి = సంహారమును, యుద్ధకేళికా = యుద్ధవిహారమునకు, ఆలంబని = ఆధారమైన, కడమ సులభము.

భా. ఇట్లు, సువ్యక్తిఁబొల్పుసఁగు = వేషాంతరములేక వ్యక్తముగాఁ బ్రకాశించెడి, అరని = అర్జునునియొక్క, రాకపొల్పుమీఱ, కలంకఁగా = విచారముచేత, పుణ్యజనులు = ద్రోణాదులు, అనెడుమాట, ఈనరుఁడు = అర్జునుఁడు, సమయరక్షా = అజ్ఞాతవాసరక్షణముయొక్క, యుద్ధకేళికి, కాలంబని = సమయమని, కడమ సరి.

వ. ఇత్తెఱంగున. 48

తే. మునఁగసలఁ బోరుగురుభీష్మ♦ముఖులసఖుల
నాత్మసైన్యరక్షశ్రేష్ఠు ♦ లైనవారిఁ
జూచి యధిపతి యెక్కుడి♦యుద్ధు లనుచు
నడిగి వా రందులోఁ దగి♦నంతఁ జెప్ప. 49

భా. అధిపతి = దుర్యోధనుఁడు, సైన్యరక్ష = సేనారక్షకులలోపల, శ్రేష్ఠులైన, కడమ సరి, సులభము.

రా. గురు = అధికమైన, భీష్మముఖులన్ = భయంకరముఖములు గలవారిని, రక్షఃశ్రేష్ఠులైన = రాక్షసవరులైన, అధిపతి = రావణుఁడు, కడమ సరి.

వ. ఆకర్ణించి వెండియుం బలువురు పలుదెఱంగుల గుజగుజ లాడుచందంబున భావించి యందఱు ని ట్లనిరి. 50

రెంటికిని సరి.

ఆ. ఎన్నఁ గానరాద్య♦పేక్షితార్థము కాదె
నరునిరాక యిది మ♦నంబులందుఁ
దక్కుగతిగఁ గొనుట ♦ దగ దేరికిని మన
యర్థసిద్ధి యగుట ♦ కలరవలయు. 51

రా. నరాది = నరులభక్షించెడి రాక్షసులకు, అలరవలయు.

భా. ఎన్నఁగానరు = విచారించుకొనలేరు, అదియుందు = మనమువచ్చునపుడు, అపేక్షితార్థముకాదె, నరునిరాక = అర్జునుఁడువచ్చునది, కడమ రెంటికిని సులభము.

తే. అసమయాంత్యోద్ధతిపిశాచి♦ యుప్పొంగొల్ప
బుద్ధిసెడి వచ్చుచున్నాఁడు ♦ వాఁడవడంగి

పోఁగలాఁ డిదిగోఁ దన♦పోతరమునఁ
గ్రమ్మఱం గాన కితఁడు స♦భ్రాతృకముగ. 52

భా. అసమయమందయిన యాత్మోద్ధతియనెడిపిశాచి, అన్నగొల్పు=ఒడలెఱుంగ రాకుండఁజేయఁగా, కానకు=అడవికి, సభ్రాతృకముఁ బోఁగలాఁడు.

రా. అసమ=సరిలేని, ఆత్మోద్ధతిపిశాచి, పొడవడంగి = అడంగియునుట, సభ్రాతృకముగ=తమ్మునితోఁగూడ, క్రమ్మఱంగానక=తిరిగిపోలేక, పోఁగలాఁడు.

సీ. అన నప్పు డెన్నిక ♦ నమరశత్రువిభీష,
ణుఁడు భీష్ముఁ డనుశంక ♦ నులిమివైచి
పలుకుఁ బంతము మీఱఁ ♦ గలనికి నీయిత,
పమువార మెల్లను ♦ బడుట గాని
మన కింక సమయ మ♦న్మాట లే దిది యెంచ,
వలదు నీ వజ్ఞాత♦వాసముచిత
మగునీతి ముగియించి ♦ యాజికి నడమెద,
వాభీలరణ తేజుఁ ♦ డాతఁ డతసి
ఆ. మాఱొక్కనుట భరంబు ♦ మహితనయాత్యాగ
మునఁ జలింపక మన♦మనికి నిలువ
యత్న మాచరింపు ♦ మన్యులబుద్ధిచే
సరకుగొనక యునికి ♦ జాడగాదు. 53

రా. అనఁ అప్పుడు, అమరశత్రుని=రావణుని, విభీషణుఁడు, భీష్ముఁ డనుశంక=భయంకరుఁడనెడివిచారమును, నులిమివైచి=ద్రుని, పలుకును, మనకు, సమయము=చావము, అనుమాటలేదు, ఎంచవలదు=నిశ్చయము, నీవు, అజ్ఞాతవా=ఎఱుఁగనివాఁడవా, "జ్ఞాతాతువిదురోవింధుః" అని అ. సముచితమగు=ఉచితమైన, ఆజికి, ఆఁడు మెదవు=యత్నముఁజేసెదవు, మహితనయాత్యాగమునకా=సీతనువిడుచుటయందు, చలింపక=సీతనునిచ్చియునుట, మన=మనయొక్క, మనికి=బ్రతుకు, జాడగాద.

భా. అనవప్పుడు, ఎన్నికనమరకా=లెక్క పెట్టినవాఁడై, శత్రువిభీషణుఁడు భీష్ముఁడు, అను=పల్కును, సమయమన్మాట=అజ్ఞాతవాసమర్యాద యనెడుపలుకు, లేదు, అజ్ఞాతవాసమును, ఉచితమగు, నీతిని=నీతిచేత, నడమెదా=నడచెను, దవ=దావానలముభంగిని, అభీల=భయంకరమైన, రణతేజుఁడు=యుద్ధప్రతాపముగలవాఁడు, మహితమైన, నయ=నీతియొక్క, అత్యాగమునకా=విడువకుండుటయందు, చలింపక, స్థితమైనవాఁడై, మనము, అనికినిలువకా=యుద్ధమునకు నిలుచునట్లు, ఆచరింపుము.

చ. తొలుతటనుండియు న్వలదు ◆ దుర్జయవైరము మాను మంచు ని
చ్చలుఁ జెవి నిల్లు గట్టుకొని ◆ చాటితి నన్ను గణింప వైతి పె
న్బలియునితోడిపోరిది యు◆పస్థిత మయ్యె నగర్వబుద్ధి నా
పలు కిఁక నైనఁ గైకొను మ◆పాయము నుగ్ర దురహంక్రియోద్ధతిన్.

ఉభయసమము.

వ. అనుటయు నతనిం గటాక్షించి. 55

తే. ఇనతనూభవుఁ డధిపున ◆ కిచ్చకముగఁ
బలికె నిపుడును రిపుపక్ష◆పాతభాష
లుడుగవైతి నిన్నేమని◆యెఱిఁగినన్న
నాప్తుఁ డనియున్నదొర వెఱ్ఱి◆యనుటగాక. 56

భా. ఇనతనూభవుఁడు=కర్ణుఁడు.

రా. ఇనతనూభవుఁడు=ప్రభుపుత్త్రుఁడింద్రజిత్తు, కడమ రెంటికి సరి.

క. ఒకనరునివిక్రమము మా, టికిఁ బొగడెద వింత కడుఁ గ◆ఠిందిగమనమే
లికకుఁ గలయోధవీర, ప్రకరము నీ కేలదృష్టి ◆ పట్టదు చెపుమా.

రా. ఒక, నరుని=మనుష్యునియొక్క.

భా. ఒకనరుని=ఒకయర్జునునియొక్క, కడమ సరి.

ఆ. ఇట్టిమాటలాడ◆నట్టిమాన్యులనిండ్ల
కడనయుండి మనకుఁ ◆ గార్యసిద్ధి
గలుగఁగోరుఁ డనుట ◆ గా కిటువంటికా
ర్జములకుఁ బిలిపింపఁ ◆ జనునె దొరకు. 58

రెంటికి సరి.

వ. అనవుడు నతం డతని నధిక్షేపించి యధిపతి కిట్లనియె. 59

భా. అతండు=భీష్ముఁడు.

రా. అతండు=విభీషణుఁడు.

ఆ. ఇట్టిపరుషమాట◆ లెడదఁ గైకొనక నీ
వాత్మరక్షకొఱకు ◆ నాశ్రయింపు
గురుకృపాదులైన◆గుణములప్రోకల
రాజనందనుల మ◆హావిచక్షణుల. 60

రా. గురుకృపాదులైన=అధికమైన దయ మొదలుగాఁగల, గుణములయొక్క, ప్రోకలను=రాసులయినవారిని, రాజనందనులను=రామలక్ష్మణులను, ఆశ్రయింపుము.

భా. గురుకృపాదులయిన = ద్రోణకృపులు మొదలయిన, రాజనందనులన్ = ఏలికను సంతోషపఱచువారిని, ఆశ్రయింపు = వారు చెప్పినమాట వినుమనుట, కడమ సులభము.

వ. వారలిట్టియవినీతవచనంబులకు వశవర్తివై వర్తిల్లుచు నపరాధంబు
నం గ్రోధించి వచ్చుచున్నవా రమ్మహానుభావులు గావరేనిఁ దత్తాదృ
గ్దివ్యబాణధనంజయప్రతాపంబున భవద్బలాంగంబులకుం గరంబు
గీడ్పాటు వాటిల్లెనని తలంచెద నని పలికి వెండియుం బెక్కుఁదెఱం
గుల బుద్ధి సెప్పి యప్పుడు. 61

భా. వారలు = ద్రోణకృపాదులు, క్రోధించి వచ్చుచున్నవారు = కోపము దెచ్చుకొందురన్నారనుట, తత్తాదృక్ = అలాగు ప్రసిద్ధమైన, దివ్యబాణ = పాశుపతాది దివ్యాస్త్రములుగల, ధనంజయ = అర్జునునియొక్క, ప్రతాపంబున.

రా. వారలు = రామలక్ష్మణులు, కావరేని = సహింపలేని, దివ్యబాణములనెడి, ధనంజయ = అగ్నియొక్క, ప్రతాపంబునన్ = అధికమైన సెగచేత, కడమ సులభము.

తే. అతనిబహుకర్ణపరుషవాక్యముల నెడసి
యున్నతనుతాచలోత్సాహయుక్తు ధర్మ
గురునిరఘువీరవరుఁ జేరి కొలిచి తత్కృ
పాదరము చెంద నంచితామోద మొందె. 62

రా. అతని = రావణునియొక్క, బహు = బహులములైన, కర్ణపరుష = కర్కశతరములయిన, వాక్యములచేత, ఎడసి, ఉన్నత = ఘనమైన, నుత = స్తుతమైన, అచల = చలింపని, ఉత్సాహముతోడ, యుక్తున్ = కూడినవాని, ధర్మగురుని = కోదండదీక్షాగురువైనవాని, రఘువీరవరునిఁ జేరికొలిచి, తత్ = ఆరఘునాథునియొక్క, కృపచేతి యాదరము, చెందన్ = తన్నుఁబొందఁగా, అంచిత = ఒప్పుచున్న, ఆమోదము = సంతోషమును, పొందెను.

భా. అతని = దుర్యోధనుని, కర్ణునియొక్క పరుషవాక్యముల నెడసియున్న, తనుతా = లఘుత్వముచేత, చల = చలించిన, ఉత్సాహముతోఁ గూడినవాని, నిరఘు = నిష్కల్మషుని, ధర్మగురుని = ద్రోణుని, చేరికొలిచి, తత్కృప = ఆకృపునియొక్క, ఆదరమ్మును జెందన్ = ద్రోణాచార్యునిగొల్చి యాకృపుని యాదరమును జెందెడికొఱకు, అంచి = అంపి, తాన్ = తాను, మోదమొందెను.

వ. అంత. 63

భా. దుర్యోధనాదులయాలోచనసమయమునందు.

రా. విభీషణుండు కొల్వువచ్చినతర్వాత.

తే. మృదుతఁ బని గామి గని రోసి ♦ మఱవె సంప
వాన నాదిత్యకులరాజ ♦ వరసుతుండు
తనయొకట గోత్ర నరికట్టు ♦ కొని విడువని
వాహినుల తోలి గుండియ ♦ నడఁకఁ గలంగ. 64

టీ. గోత్రను, "గోత్రాకుంభృత్పృథివీపృథ్వీ" అని అ. అరికట్టుకొని = అడ్డగించుకొని, విడువని, వాహినుల తోలి = సముద్రుని, పొగడను.

భా. ఆదిత్యకులరాజ = ఇంద్రునియొక్క, వరసుతుండు = అర్జునుఁడు, గోత్రను = గోసమూహమును, "ఇతి త్రికట్యాం చక్రఖులగోరథేన్యః, క్రమాదేతేస్వ స్వసమూహార్థే, గవాంసమూహో గోత్రా" అని త్రికాండశేషము. తోలి = దుర్యోధనునియొక్క, గుండియ కలంగ, వాహినుల = సేనలను, అంపవానచేతఁ బొదివెను.

వ. అప్పుడు. 65

క. అవిదితవిఘ్ననరవరా
స్త్రవిభగ్నాంగమ్ము లగుచు ♦ రహితాంహోమహాగో
నివహాత నాకులగతిఁ జెం
దె వెలయఁగ దదుగ్రకాండ ♦ దృఢసత్త్వంబుల్. 66

భా. అవి = ఆసేనలు, విదితవిఘ్న = ఖండింపఁబడిన విఘ్నములగల - వారింపరాని వనుట, నర = అర్జునునియొక్క, వరాస్త్రములచేత, విభగ్న = తునిగిన, అంగములయిన రథతురగాదులు కలవౌచును, రహిత = విడువఁబడిన, మహత్ = అధికమైన, గోనివహములగల వౌటచేత, తత్ = ఆయర్జునునియొక్క, ఉగ్రములయిన, కాండ = బాణములను, దృఢమైన సత్త్వమును, ద్వంద్వమందు బహువచనము, వెలయఁగా, అకులమైన గతిని జెందెను.

టీ. అవిదిత = ఎఱుఁగఁబడని, విఘ్నములగల, నరః = రామునియొక్క, అస్త్రములచేత, విభగ్నాంగములగుచు, తత్ = ఆసముద్రునియొక్క, ఉగ్ర = భయంకరమైన, కాండ = ఉదకమునందు, "కాండోస్త్రీదండబాణార్వవర్గావసరవారిషు" అని అ. దృఢములయిన, సత్త్వంబులు = జంతువుల, రహిత = విడువఁబడిన, మహత్ = ఘనమైన, అగోనివహాతను = పాపసమూహముగల వౌటచేత, నాకుల = దేవతలయొక్క, గతి = జెందెను. దేవలోకమునకుఁ బోయిననుట.

వ. తదనంతరంబ. 67

సీ. మఱియు నుద్ధతచేష్ట ♦ మూనిమహాలాబ్ధి,
యసదృశాశ్చర్యసం ♦ పాతిబహుళ

హరివారణాధిక♦పరిపూర్ణదిఙ్ముఖం,
బగుచుఁ బైపయిఁ బేర్చు♦పొగరు సూచి
యలుక హెచ్చగురుభీ♦ష్మాహిమకరసంత,
తులు మొదల్గాఁ గడు♦దుర్గమగతిఁ
దనరారువారిస♦త్త్వములెల్లఁబొలియఁ ద,
దంతర్గతక్ష్మాభృ♦దవయవములు
తే. భేదిల నతండు దనదైన♦బెట్టిదంపు
టంపజడిపెంపు చూపి యే♦పణఁచె నతని
తీవ్రతకు న్వీడి యంకెన♦దీప్రభుండు
గళితధైర్యుండు నతిభయా♦కులుఁడు నగుచు. 68

రా. మఱియును, ఉద్ధతచేష్ట, మానక, ఉరుబలములుగల, అబ్ధి = సముద్రుఁడు, అసదృశమైనయాశ్చర్యమునకు, పద = స్థానమైన, అతిబహు = మిక్కిలిఁ దట్టమైన, అహరి = కరుల్గల, వాః = ఉదకముయొక్క, "వార్వారి" అని అ. రణ = మోఁతలయొక్క, "రవేరణః" అని అ. ఆధిక్యముచేతఁ బరిపూర్ణమైనదిఙ్ముఖములుగలదియగుచు, గురు = అధికమైన, భీష్మ = భయంకరములయిన, అహి = సర్పములును, మకర = మొసళ్లయొక్క, సంతతులు మొదలుగాఁగఁ దనరారునట్ట, వారిసత్త్వములు = జలజంతువులు, పొలియగ = మడియునట్లుగా, తత్ = ఆసముద్రునియొక్క, అంతర్గతములయిన, క్ష్మా, భృత్ = మైనాకాదిపర్వతములయొక్క, అవయవములు భేదిల, అతండు = రాముఁడు, ఏపణఁచెను. అంత, నదీప్రభుండు = సముద్రుఁడు, కానుపించి యని ముందరిపద్యమున కన్వయము. కడమ సులభము.

భా. ఉద్ధతవహానట్టుగా, చేష్టమాన = వ్యాపించుచున్న, కురుబలాబ్ధి = అబ్ధివంటి కురుబలము, శరాలి = బంట్లచేతను, బహులములైన, హరి = గుఱ్ఱములచేతను, వారణ = ఏనుఁగులయొక్క, అధిక్యముచేతను బరిపూర్ణదిఙ్ముఖం బగుచు, గురు-భీష్మ-అహిమకర సంతతులు = ద్రోణభీష్మకర్ణులు, మొదలుగా, వారియొక్క, క్ష్మాభృత్ = రాజులయొక్క, ఏపణఁచెను, అంత, అదీప్ర = దీపింపని, భా = కాంతిగలవాఁడు, భూవరుండని ముందరిపద్యమున కన్వయము. కడమ సరి.

ఆ. పురుషమూర్తిఁ దోడఁ♦ బ్రోవైనదైన్యంబు
వోలెఁ గానుపించి♦ భూపగుండ
నీకసాధ్య మొకటి♦ లేకున్కి యారసి
బెట్టిదంపుగుండె♦ బెదరఁ బాఱె. 69

భా. పురుషమూర్తితోఁడ(స్త్రీవేషమైన=పురుషాకృతియైన, దైన్యంబుపోలె=అతిఖిన్నుఁడై యనుట, భూవరుండు=దుర్యోధనుఁడు, అనిక=యుద్ధముచే, సాధ్యమొకటిలేకున్కిని, గుండె బెదరఁబారెను.

రా. పురుషమూర్తితోఁడ=పురుషాకారముతో, కానుపించి, సముద్రుఁడనెడుమాట, భూవరుండ=సంబుద్ధి. నీకు నసాధ్యమొకటిలేకున్కిని, గుండె=తనగుండియు, బెదరఁబారెను.

వ. దానంజేసి. 70

సీ. ఇదె నీకు శరణు సా♦చ్చెద శాంతుఁడవు గమ్ము,
వెదక నీకెవ్వరు ♦ నెదురు లేర
పార్థదర్పమున నీ♦పన గానక ట్టిది,
ర్చినవారిదోషంబు ♦ గనియె ఫలము
నీఁకఁ గావు మర్థింతు ♦ నేనో యఖండదయ,
యాసముద్రుండ నా♦యందుఁ గరుణ
నడనఁ గట్టి పగఱ ♦ నడఁగించితే నేమి,
చెప్ప నమోఘవాం♦ఛితుఁడ నగుదు

ఆ. హరివిగాక నీవు ♦ నరమాత్రుఁడవె యని
యంత వినయభక్తు ♦ లతిశయిల్లఁ
బాదపద్మములకుఁ ♦ బ్రణుతి గావించిన
నమ్మహాత్ముఁ డతని ♦ నాదరించె. 71

రా. ఎదురు లేరు, అపార్థమయిన దర్పము చేత, వారిదోషంబు = ఉదకదోషము, అఖండదయా-సంబుద్ధి. నేనుసముద్రుండను నాయందు, కరుణనడపఁగా=దయప్రవర్తిలఁగా, గట్టిపగఱను = కూర్శత్రువులను, అడఁగించితియేనేమిచెప్ప? అమోఘవాంఛితుండనగుదును = సిద్ధసంకల్పుండ నగుదును - ఇంక నాకోరికలెల్ల సిద్ధించునని, అంతైన.

భా. అఖండదయాసముద్రుండ-పార్థ-సంబుద్ధులు. అని, యంత=సారథి-ఉత్తరుఁడు, ప్రణుతిగావించిన, అమ్మహాత్ముఁడు = అర్జునుఁడు, ఆదరించెను, కడమ సరిసులభము.

తే. తదభిమతపద్ధతిసివారి♦తరణలీల
పెంపు మీఱఁగ దక్షిణా♦భిముఖగమన
మాచరించె మున్నెట్లట్ల ♦ హరివితతిని
యంతయై నడపుచు నిజా♦వ్యాహతేచ్ఛ. 72

భా. వారిత=వారింపఁబడిన, రణ=యుద్ధమందుఁగల, లీల=విలాసము, పెంపు మీఱఁగా, మున్నెట్లట్లు=మునుపటివలె, నిజావ్యాహతేచ్ఛచేత, యంతయై=సారథియై, హరి=గుఱ్ఱాలయొక్క, వితతిని నడపుచు, దక్షిణాభిముఖగమన మాచరించెను= ఉత్తరమునుండి దక్షిణమునకుఁ దిరిగెననుట.

రా. తత్=ఆసముద్రసరియొక్క, అభిమతపద్ధతిని=సేతుప్రతిష్ఠయనుట, వారి= ఉదకములయొక్క, తరణ=దాఁటుటయందుఁగల, లీల, హరివితతిని=వానరసమూహమును, నియంతయై=నియామకుఁడై, నడపుచు, దక్షిణాభిముఖగమన మాచరించెను= లంకమీఁదికిఁ గదలెను.

సీ. సముచితసరణి నిట్లమరవైరాటన,
　　గరిమ నశ్లాఘ్యంబుగాఁ గొని కడు
నెఱి దలిర్పఁ గలంక నిర్ముక్తధీరత,
　　నందనభిద్యోతితాత్మసత్ప్రి
భావతఁ బరఁగుచుఁ బాండురాజసుతులా,
　　తతకీర్తివిభవుండు తద్విభుండు
తీర్ణాతికృచ్ఛ్రమహార్ణవుండుగ విని,
　　వారితరిపుదర్పభారులైన
తే. వారినాప్తులఁ గడు నంత గారవించెఁ
దత్పురీనాయకుఁడు నిజాస్థానమంట
పమున నలఘుప్రగల్భవాక్ప్రకటితస్వ
భావవర్తనులై పేర్చుప్రథితబలుల. 73

రా. అమరవైర=దేవతలయందు వైరముగలరాక్షసులయొక్క, అటనగరిమను=సంచారాధిక్యమును, అశ్లాఘ్యంబుగాఁగొని=లెక్కసేయక, లంక, నిర్ముక్తధీరత నందన్=తల్లడిల్లఁగా, అభిద్యోతిత=ప్రకాశింపుచున్న, పాండు=తెల్లనైన, రాజ= చంద్రుఁడు, సుతులా=లెస్సపోలికగాఁగల, ఆతతకీర్తివిభవముగలవాఁడు, తద్విభుండు=రాముఁడు, తీర్ణ=దాఁటఁబడిన, అతికృచ్ఛ్ర=మిక్కిలి ఘోరమైన, మహార్ణవము గలవాఁడు, గాను, విని=రాముఁడు సముద్రము దాఁటెనని వినియనుట, తత్పురీ=ఆ లంకయొక్క, నాయకుఁడు=రావణుఁడు, అలఘుప్రగల్భవాక్కుల చేతఁ బ్రకటితములైన స్వభావవర్తనలు గలవారై పేర్చునట్టి ప్రథితబలులను, ఆప్తులను గా.

భా. సముచితసరణిని, వైరాటనగరి = విరాటునిసంబంధమైన పట్టణమును, మనమునకు శ్లాఘ్యంబుగా, కలంక=ఎవ్వరు తెలిసినారో యని వెడుభయముచేత, నిర్ముక్త= విడువఁబడిన, ధీరతన=ధైర్యముచేత, అందున్ = ఆపట్టణమందు, అనభిద్యోతిత=

ప్రకాశింపని, అత్యనప్రతిభావిభవా=స్వీయయొక్క, నప్రతిభావముగలవారౌటచేత, పరం గుచు, పాండురాజసుతులు=ధర్మరాజాదులు, తత్పురమున=ఆపట్టణమునకురాజైన విర టుండు, తీర్ణ=తరింపఁబడిన, అతికృచ్ఛ్ర=మహాపదలనుడి, అర్హనముగలవాఁడుగా, విని వారిత=మిక్కిలి నివారింపఁబడిన, రిపు=శత్రువులయొక్క, దర్పభావులైన=గర్వాతి శయముగలవారలైనను, భాగము=ఇట్లు విరాటుని పట్టణము మనఃప్రియముగాఁ గైకొని నిష్కళంకమైన ధైర్యముతోడ నంటు ప్రకాశింపని ప్రభావముగలవారై యడంగి యుండి పాండురాజసుతు లావిరటుండు మహాపదలను దరించునట్లు శత్రుదర్పము ను హరించిరనుట, ఇట్లుహరింపఁగా, వారిని=ఆపాండవులను, నిజాస్థానమంటపము నకు=తనకొల్వుకూటమునందు, ప్రగల్భవాక్యములచేత, ప్రకటిత=ప్రకాశింపఁజేయఁ బడిన, ఆత్మ=తమయొక్క, స్వభావవర్తనలుగలవారై, గౌరవించెను.

వ. ఇట్లు వివిధసంభావనాసంతోషితస్వాంతులం గావించి వారికిఁ దనకు నక్కాలంబున. 74

రెంటికి సరి సులభము.

క. సమరాగమనస్స్ఫూర్తికి
నమరవచోగతుల నరవరాత్మజుని ప్రసం
గమయి తనకన్యనయయు
క్తిని మహితనయ నొసఁగ ననుమతి దలిర్పంగాన్. 75

భా. సమరాగ=సమానరాగముగల, మనస్స్ఫూర్తికి, నర=అర్జునునియొక్క, వరాత్మజాని=అభిమన్యునియొక్క, ప్రసంగమయి=ప్రసంగము రాఁగా, తనకన్యను=ఉత్తరను, అయయుక్తి=భాగ్యసంగతిచేత, "అయశ్శుభావహోవిధిః" అని అ. మహితమైన, నయ=నీతిగలవాని, ఒసఁగ=ఈఁగ, అనుమతి దలిర్పఁగా; ముందటిపద్యములోఁ గురికము.

రా. సమర=యుద్ధముయొక్క, ఆగమనస్స్ఫూర్తికి, నరవరాత్మజాని=రాజుని యొక్క, ప్రసంగమయి, అన్య=శత్రువైన, నయ=నీతిగల, నీతివిరుద్ధమయిన దనుట, యుక్తిచేత, మహితనయను=సీతను, ఒసఁగను=తిరుగ విడువను, అను=అనెడి, మతి=బుద్ధి, తనకుఁ దలిర్పఁగావని యన్వయము కడమ సరి

క. తనదుహితకార్యపథవ
ర్తను లగువారుఁ దనకోర్కి నెమి గని యింపుంగ్
దనగార సుభద్రావం
దనవరణోత్సవము నడపఁ దగు నని పలుకన్. 76

రా. తనదు, హితకార్యపథవర్తను లయినవారలు, సుఁ=సొప్పైన, భద్ర=శుభమును, ఆనందమును గలనవమై, రణోత్సవము=యుద్ధక్రీడ, నడపఁదగునని పలుకఁగా దృఢోత్సాహుఁ డయ్యెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. తనదుహితకు, ఆర్యపథవర్తను లగువారును=ఆపాండవులును, కని=తెలిసి, సుభద్రానందన=అభిమన్యునియొక్క, వరణోత్సవము=వివాహము, నడపఁ దగునని, పలుక=చెప్పినందువల్ల, కుశికము గనుకఁ దనకు సమ్మతి దలిర్పఁగానని క్రిందటిపద్యమునకు నన్వయము.

తే. తద్విధానంబునకు దృఢో♦త్సాహుఁ డయ్యెఁ
దనయకల్యాణవిధిప్రయ♦త్నమునఁ జేసి
రయముతో♦ వారు నాత్మీయ ♦ మయినమిత్ర
బంధుపరివారతతిఁ గూర్చి ♦ ప్రాఘ మెఱయ. 77

భా. తద్విధానంబునకున్ = వివాహక్రియకు, దృఢోత్సాహుఁ డయ్యెను, తత్పురీనాయకుఁడని క్రిందటిపద్యమునఁ గర్తృపదము, వారును=పాండవులును, మిత్రబంధుపరివారములయొక్క, తతి=సమూహమును, కూర్చి=పిలిపించి, తనయ=కుమారుఁడైన యభిమన్యునియొక్క, కల్యాణవిధిని, రయముతో=శుభముతో, చేసిరి.

రా. తద్విధానంబునకున్=ఆయుద్ధక్రియకు, తనయొక్క, అకల్యాణవిధి=దురదృష్టముయొక్క, ప్రయత్నమునఁ జేసి దృఢోత్సాహుఁ డయ్యెఁ, కడమ సులభము.

వ. అంతఁ బ్రతిపక్షవిజయంబునకు నుచితసమయంబు గాఁబు భావించి. 78

రెంటికి సరి.

క. అతులితతేజుఁడు వైవ, స్వతసంతతిరాజవరుఁడు ♦ చతురనమసమా
హృతఘనతరహరికుంజర, శతాంగవిస్ఫూర్తిశోభి♦సైన్యముతోడన్.

రా. వైవస్వతసంతతి=మనువంశమందుఁగల, రాజవరుఁడు=రాముఁడు, సమాహృత=కూర్పఁబడిన, ఘనతర=అత్యధికములైన, హరికుంజర = వానరశ్రేష్ఠులయొక్క, అంగవిస్ఫూర్తిచేత, శోభి=ఒప్పుచున్న, సైన్యముతోడ, విడియించెనని ముందరిపద్యమునఁ గ్రియ.

భా. వైవస్వతసంతతి=ధర్మజుఁడు, హరి=గుఱ్ఱములయొక్కయు, కుంజర=గజములయొక్కయు, శతాంగ=రథములయొక్కయు, "శతాంగస్స్యందనో రథః" అని అ. విస్ఫూర్తిచేత, కడమ సమము.

క. నడచి యుపప్లావ్యపురం, బు డగ్గఱి వనప్రదేశ♦ముల బలచయముల్
విడియించి తనప్రతాపము, కడు నఖిలదిగంచలముల♦ గ్రమ్ముకొనంగన్.

భా. నడచి=కదలి, ఉపప్లావ్యపురంబుడగ్గఱి.

రా. ఉపప్లావ్య=పీడింపఁదగిన, పురంబు, ఉపప్లావ్య=చుట్టుసముద్రముగల, పురంబు, కందర్పునను లంకననుట, కడమ సమము.

వ. అమ్మహానుభావుం డవ్వాడు. 81

క. నీతిమయిఁ దనకు భూమిజ
నాతతపరివాదభరని♦రాతంకాత్ముం
డై తిరుగ విడువ కాజికిఁ
గౌతూహలి యగువిపక్షు♦గర్వము విరిచెన్. 82

రా. నీతిమయిన్=నయమార్గమున, ఆతత=వ్యాపరించిన, పరివాదభర=అపవాదాతిశయముండు, నిరాతంక=భయములేని, ఆత్మ=గలవాఁడై, భూమిజను=సీతను, తిరుగవిడువక, ఆజికిన్=యుద్ధమునకు, కౌతూహలియగు=వేడుకగల, విపక్షు=శత్రువైన రావణునియొక్క, గర్వమును విరిచెను.

భా. జనులచే, ఆతత=విస్తరింపఁబడిన, పరివాద, భూమిని దిరుగవిడువక, విపక్షు=దుర్యోధనునియొక్క, కడమ సమము.

చ. సదయతఁ జేసి హింసలకుఁ ♦ జాలక యింకను మంచిమాటఁ దే
ర్చెద నని రాయబార మని♦చెం దగ సంధివిధానచింతనం
గదురుచిరాభివర్ణ్యశమ♦గౌరవకీర్తిజగంబు నిండఁ గో
విదనుతశీతిదక్షు హరి♦వీరవరేణ్యు వచోవిచక్షణున్. 83

భా. సంధివిధాన, చింతనమ=చింతచేత, కదురు=పొందెడియనుట, చిరాభివర్ణ్యమైనశమగౌరవముచేతకీర్తిజగంబునిండ, హరిని=కృష్ణుని, రాయబారమని చెను.

రా. చింతను, అంగదుని, రుచిరమైన యభివర్ణ్యమైన శమగౌరవముచేతకీర్తి=ఇటువంటిద్రోహియందును దయదలఁచుచున్నాఁడనెడుకీర్తి, హరివీరులలోన వరేణ్యుఁడైనవాని, అనిచెను.

తే. అతఁడు సుచితగతిభ్రాజి ♦ యై చని ప్రభు
చరితదుర్ణయవ్యథమాన♦కరిపురజను
లనిశమును గుందువా రంతఁ ♦ దనదురాక
కార్య మొంచి యానీతిక ♦ కరము మెచ్చ. 84

రా. అతఁడును=అంగదుఁడును, స్వామను, మానక=విడువక, అరిపుర=లంకయందున్న, జనులు మెచ్చ, ఇట్టుననిముందరిక్రియ.

భా. అతఁడును=కృష్ణుఁడును, ప్రభుచరితదుర్ణయముచేత, వ్యథమాన=వ్యథపడుచున్న, కరిపురమందలిజనులు మెచ్చ, కడమ సమము.

ఉ. సాధుకృతప్రవేశుఁ డయి ♦ సాహసవత్తరచిత్తశత్రుదు
ర్యోధను నింద్రజిద్గురుమ♦హోజ్జ్వలవైభవగర్వితు న్బలో
త్సేధసముద్ధతుం డగుచి♦థిం గృతవర్మనుఁ గైనవాని మా
నాధికుఁ జూచి యిట్లను మ♦హాసభలో జను లందఱు న్వినన్. 85

భా. సాధు=సత్పురుషులచేత, కృతప్రవేశుఁడయి, సాహసవత్తర=మిక్కిలి నుద్ధతము లైన, చిత్తశత్రువులుగలవాని, ఇంద్రజిత్=ఇంద్రునిగెల్చిన, గురు=అధిక మైన, మహా=ఉత్సవములచేతైన, ఉజ్జ్వలవైభవముచేత, గర్వితుని=గర్వించినవాని, బలోత్సేధ=బలౌన్నత్యముచేత, "ఉత్సేధశ్చోచ్ఛ్రయోచ్ఛ్రాయః" అని అ. సముద్ధతుని దుర్యోధనునిజూచి యిట్లనును.

రా. సాధు=లెస్సయగునట్లుగా, కృతప్రవేశుఁడయి, సాహసవత్తర=మిక్కిలి సాహసవంతమైన, చిత్తముగల శత్రువులకు, దుర్యోధను=పోర శక్యముగానివాని, ఇంద్రజిద్గురుని=రావణుని, ఇట్లను, కడమ సులభము.

తే. శాంతిజయశోభిరాముఁ డ♦నంతబలుఁడు
ధర్మసూతి యిప్పుడును నీ♦దౌష్ట్య మాత్మ
నెన్నక నయోక్తి నినుఁ దేర్చ ♦ నన్నుఁ బనిచె
వినుము నామాట దుర్మదా♦వేశ ముడిగి. 86

రా. శాంతిజయములచేత, శోభి=ఒప్పెడువాఁడు, రాముఁడు, ధర్మసూతి=ధర్మమునకుఁ గారణమైనవాఁడు.

భా. శాంతిజ=శాంతివలనఁ బుట్టిన, యశః=కీర్తిచేత, అభిరాముఁడు, ధర్మసూతి=ధర్మజుఁడు, కడమ సమము.

చ. నియమముగాఁగ నీ విపుడు ♦ నిన్నును నీవిభవంబు నీమహా
న్వయమును గాచికోవలసి♦నఁ గ్రమ్మర నిమ్ము వినమ్ర విక్రమ
క్రియమయి మాయచే నపహ♦రించినభూమిజనాదరార్థ్యని
శ్చయుఁ డగునన్న కేశ్వరుని♦శాసన మిట్టిద నీకుఁ జెప్పితిన్. 87

భా. మాయచే నపహరించినభూమిని మగుడవిడుము.

రా. భూమిజను=సీతను, మగుడనిమ్ము.

క. భీమార్జునబాహుబలో
ద్దామత నీ వెఱిఁగినదియ ♦ తజ్జయశాలిఁ
దా మిక్కిలి శౌర్యోన్నతి
చే మించినమేటి యాతనిఁ ♦ జెనకి బ్రతికెదే. 88

రా. భీమ=భయంకరమైన, అర్జున=కార్తవీర్యార్జునునియొక్క, బాహుబలోద్దామత = భుజబలిమి, నివతేఁగినదియు, ఆయనతో యుద్ధము చేసినవాఁడవు గనుక తజ్జయ=ఆకార్తవీర్యుని జయించుటచేత, శాలిన్=ఒప్పెడు పరశురాముని, శౌర్యోన్నతిన్=బలిమిచేత, మించిన=జయించిన, మేటి=రఘుపతి, అతనిఁ జెనకి ప్రతికాదే.

భా. భీమ=భీమునియొక్కయు, అర్జునునియొక్కయు, బాహుబలోద్దామత=బలిమి, నివతేఁగినదియు, ఘోషయాత్రా గోగ్రహణాదులయందు, తజ్జయ=అభీమార్జునులవల్లనైన జయములచేత, శాలిన్=ఒప్పెడువాని, తాన్=తాను, మిక్కిలియు శౌర్యోన్నతిచేతను, మించిన మేటి=అధికుఁడైన మేటి, అతనిన్=ధర్మరాజును, చెనకి ప్రతికాదే.

చ. వినుపలుమాట లేల యల♦ శీలుపుమూఁకలలోన నేసిగియ్యన్
వెనుకకు వీఁగఁబోలి కొరక♦వీరుఁడు సైఁపగలాఁడె యల్క చూపి
నినకులుఁ డించుకంత సమ♦పేక్షితసంగరకేలి నైన నిగు
డ్చినఁ బటుఘోరసాయకవి♦జృంభణ మన్యులకోర్వ నెట్లగున్. 89

భా. విను, అల్కచూపి=అగ్రహించి, నకులుఁడు, సమపేక్షిత=అపేక్షింపఁబడిన, సంగరకేలినైన, యతిస్థానములకు "సపేక్షిత" యనుదిక్కున-ఈ పరిస్వరమర్గయుక్తి నుభయముఁజెల్లినను లక్షణములల్లఁ బకారమే యతిస్థానమై చెల్లెను.

రా. విను, అల్కచూపు=అగ్రహదృష్టిని, ఇనకులుఁడు=రాముఁడు, ఇంచుకంత, అపేక్షితసంగరకేలినైన నిగుడ్చిన నొకవీరుఁడు సైఁపగలాఁడె, సాయకవిజృంభణమును, అన్యులకున్=ఇతరులకు, ఓర్వ నెట్లగును.

క. తదనుజుని బాహుబలసం
పదయును సాయకవిహార♦పాండిత్యమహా
భ్యుదయమును బంటుతనమును
మదిఁ దలఁచిన గుండె వగులు ♦ మాద్రర కెల్లన్. 90

శంటికిని సరి సులభము.

ఉ. నీవు మదుక్తనీతి మది ♦ నిల్పుము జవితరితంనాస్థి వై
రావణదంతివాహను సు♦రప్రభు గెల్చిన గెల్వ వచ్చు దు
ర్భావవిచేష్టమానకురు♦రాజకుమారకభీమబాహులీ
లావిధి కగ్గమైన నవి♦లంఘ్యమునాకము సంధి మేలగున్. 91

రా. రావణ=సంబుద్ధి. దుర్భావ=దుష్టస్వభావముయొక్క, విచేష్టమానక, ఉరు = అధికమైన, రాజకుమారక = రామునియొక్క, భీమ = భయంకరమైన, కడమ సులభము.

భా. జీవితరత్నకాంక్షి, ఐరావణదంతి=ఐరావతము, "ఐరావతో భ్రమాతంగై రావణాభ్రమువల్లభాః" అని అ. వాహనముగాఁ గలవాని గెల్వఁజాలును, దుర్భావ=దుర్బుద్ధిచేత, విచేష్టమాన=వ్యాపరించెడువాఁడా, కురురాజకుమారక-సంబుద్ధి. భీమునియొక్క బాహులీలావిధకి, కడుఁ సరి.

వ. అనుపల్కు లాకర్ణించి పగాదురాగ్రహాగ్రస్తుండు తత్సమయసముద్దీపితకోపాటోపంబు లోలోపలన యడంచికొనుచు సమ్యక్హాసితంబు ముఖంబునకుం దెచ్చుకొని. 92

ఉభయసమము సులభము.

క. కొలఁది గన కెట్టివారుం
బెలుచన దత్తదవస్థలందు ♦ బెదరించియ మూ
లల వేయించికొనంగాఁ
దలఁచెద రిది కాలగుణము ♦ దైవఘటనరో. 93

రెంటికిని సమము సులభము.

వ. అని యాదూతికృత్యధౌరేయు నుపలక్షించి. 94

చ. బలుములు సూపి యిట్టు నటుఁ ♦ బల్కితి వెత్తిహరీ పరోక్షముల్
వలుకనె కానిబుద్ధి మఱి ♦ పాఱదు నిన్నతఁ డుర్విపాలుగా
వలసి యిటాడఁ బంపె విడు♦వన్ మహిజన్మముఁ బెరుషంబు ని
ర్మలధృతియుం బొగడ్తగన ♦ మాఱ్కొన రస్త్రను చూచె దన్నియున్.

భా. హరీ=కృష్ణా, ఉర్వీ=భూమియొక్క, పాలుగావలసి=రాజ్యభాగము గావలసియనుట, మహీన్=భూమిని, విడువను=ఇవ్వను.

రా. వెత్తిహరీ=వెట్టికోఁతీ, నిన్నతఁడు, ఉర్వీపాలుగావలసి=నేలపాలగుటకు, అడఁబంపెను, మహిజన్=సీతను, మముఁ=మమ్మును, మాఱ్కొన నస్త్రమును.

ఉ. కొండొకయొండుచోటువలెఁ ♦ గొంకక బింకముతో నరుండు భీ
ముం డని నీవు మాటికి స♦మున్నతి నెన్నెదు కర్ణభీష్మకో
దండగురుప్రతాపవిత♦తప్రధనప్రథ నొప్పుమద్బలో
ద్దండత యించుకైన మదిఁ ♦ దార్పవి దేమిటినేర్పు సెప్పుమా. 96

రా. కొండొకయొండుచోటువలె, నరుఁడు=మనుష్యుఁడు, భీముండు=భయంకరుఁడని, ఎన్నెదు, రాక్షసులు నరభోజనులుగావునను అనుట, కర్ణభీష్మ=శ్రవణకఠోరమైన, కోదండ=వింటియొక్క, గురుప్రతాపముచేత, వితత=విస్తారమైన, ప్రధనప్రథన=యుద్ధప్రసిద్ధిచేత, ఒప్పుచున్న.

భా. ఒందుచోటువలెన్=ఎఱుఁగనిచోటువలెనె, నరుఁడు-భీముండు= అర్జునుఁడు భీముఁడునని, ఎన్నెదు=ఎంచెదవు, కర్ణభీష్ములయొక్కయు, కోదండగురు = ద్రోణాచార్యులయొక్కయు, మత్ = నాయొక్క, బల = చతురంగబలములయొక్క, ఉద్దండతను, మదిఁ దార్పవు=ఎంచవు, కడమ సులభము.

చ. అనుటయు నమ్మదాంధునకు ♦ నాహరి యి ట్లను నాదుమాట నీ
మనమున కిప్పు డొప్పగునె ♦ మత్తవిరోధివరూధినీపతుల్
పెనుకువ దక్కఁ జిక్కువడ ♦ భీమధనంజయభాసురప్రతా
పనవసమృద్ధితోఁ గదియు♦బల్లిదు నావిభుఁ జూచునంతకున్. 97

భా. బల్లిదుని, అవిభు=ధర్మరాజును, చూచునంతకును నామాటయొప్పగునే యని సింహావలోకనము, కడమ సులభము.

రా. అహరి=అంగదుఁడు, ఇట్లను, భీమ=భయంకరమైన, ధనంజయ = అగ్నిభంగిని, భాసురమైన, అవిభున్=స్వస్వామిని.

చ. అమితచమూసమూర్జితుఁడ ♦ నంచు నహంకృతి మానవేమొ స
వ్యమదవిభూతి నీవెఱుఁగ♦వానరనాయకులాజిచేఁ త్కై
యమరినవా రనేకులు మ♦హాబలు లవ్విభునొద్ద నీయధ
ర్మము యిటమీఁద నెల్లెడల ♦ మాకు సహాయము నిన్నుఁ ద్రుంపఁగన్.

రా. మదవిభూతి=గర్వాతిశయమును, నీవెఱుఁగన్ = నీకెఱుకపడునట్లుగా, వానరనాయకు లమరినవారు.

భా. మదవిభూతిచేత నహంకృతినిమానవేమొ, నరనాయకులావిభునొద్ద నమరినవారు=విరాటద్రుపదాదులును ధర్మరాజునకుసహాయమైనవా రనుట, నీవెఱుఁగవా.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నీతియు బలిమియు మహోద్ధతియుఁ దోఁప హితంబు దెలిపి విఫలప్రయత్నుం డై. 99

రెంటికిని సరి సులభము.

తే. అకట నెఱయ నీయాత్మ నా♦శకునికర్ణ
దౌష్ట్య మెట్టిదొ నామాట ♦ దగుల దనుచు
విసివి యాదర్పదుష్టమా♦నసునిగురుని
వారణోద్యుక్తిఁ బొందియు ♦ వఱలఁ బలికె. 100

భా. అశకుని కర్ణులయొక్క దౌష్ట్య మెట్టిదొ నామాట నీయాత్మను దగులదనుచు, అదర్పదుష్టమానసుని=దుర్యోధనునియొక్క, గురుని=తండ్రిని ధృతరాష్ట్రుని, వారణోద్యుక్తిని=యుద్ధనివారణయత్నముచేత, పలికెను.

రా. సెలయు, ఈ యూర్మి నాశకుని=అత్మఘాతుకుఁడైన రావణుని యొక్క, కర్ణ=చెవులయొక్క, దౌష్ట్యము=అవగుణము, ఎట్టిదో నామాట తలందనుచు, అదర్పదుష్టమానసుని=రావణుని, గురు=అధికమైన, నివారణోద్యుక్తి=వారించెద ననెడునుద్యోగము, వెండియువలలక=మఱియుఁ బ్రకాశమగునట్టుగా, పలికను.

తే. నీదుపిన్నతమ్ముండు సు♦నీతివిదురుఁ
డతనిబుద్ధిమార్గంబు నీ♦కభిమతంబు
గానియప్పుడ మఱి యాస♦గలదె నిన్నుఁ
దెలుపఁ బూనుట నోరిచా♦పలము గాక. 101

రా. నీదుపిన్నతమ్ముఁడు=విభీషణుఁడు, సునీతివిదురుఁడు=లెస్సగా నీతి దెలిసినవాఁడు, "జ్ఞాతృవిదురోవిందుః" అని అ. తెలుపఁ బూనుటను=తెలియఁ జెప్పుటయందు, క. 'వినుతద్వితీయసప్తమి, కిని మఱి మూఁడవవిభక్తికిని నిడఁగా నౌ, వినవింపు వుట్టుపట్టున, నను వెఱఁగి ప్రబంధములఁ బరఁగెంబుధికయుజా' యని తాత్పర్యము. అసగలదె, ఓరి=తుచ్ఛుఁడా.

భా. సునీతి=మంచినీతిగలవాఁడు, తెలుపఁబూనుట నోరిచాపలము?

వ. అతం డేతదుపద్రవప్రారంభకాలంబున. 102

క. అన్న పటుమీఁద రాజవు, నిన్నొఁగా దనుట నాదు♦నేరమి మైనం
గన్నది యనకున్నను విన,కున్నను గపటమడ మనకు♦నొండొరుల యెడన్.

రెంటికిని సమము సులభము.

తే. అరయు నేరి కి ట్టట్టని♦యాడుకొనఁగ
రానియట్టిది శ్రీరామ♦రామ నీకు
మూఁరుదుశ్చేష్టితంబు ని♦వారితముగఁ
జేయికునికి యెప్పుడు దానఁ♦జేటు వొందు. 104

భా. అరయ, ఇట్టట్టనియాడుకొనఁగరానియట్టిది, చెప్పినం బాపమే వచ్చునటు, శ్రీరామరామ=అశ్చర్యవాక్యము, నీకుమారునియొక్క దుశ్చేష్టితంబు, దానఁ జేటు, పొందుఁడు=వచ్చును.

రా. శ్రీరామరామ=సీత, అడికొనఁగరానియట్టిది=నిందింపరానిది, నీకు, మారుదుశ్చేష్టితంబు, కడమ సమము.

ఉత్సాహ. అనయవృత్తిఁ దనకుఁ దాన♦యహితుఁడగుచు సర్పదం
శన మొనర్చు టన్నమున వి♦షంబు నిడుట సింధుపా
తనము నేఁతి సలికిఁ గీడు♦దలఁచుటరసి చూడు పా
వనికి నింత కినుక వెనుచు♦వానికులము ద్రుంగదే.

రా. అనయవృత్తిని=అవివేకముచేత, తనకు, తాన = తానే, అహితుఁడగుచున్=ఆత్మద్రోహి యగుచు ననుట, సర్పదంశన మొనర్చుట=పాముఁ గఱపించుకొనుట, అన్నమునఁ దనకుఁదాన, విషంబునిడుట=విషంబుఁ బెట్టికొనుట, సింధు=సముద్రమందు, పాతనము సేఁత=పడుట, సతికిఁ గీడు దలఁచుట=పరస్త్రీవాంఛయు, ఆయవగుణములు సరియనుట, పావనికిన్=పరమపతివ్రతకు.

భా. అనయవృత్తిని=అధర్మవ్యాపారముచేత, తనకుఁ దాన యహితుఁ డగుచున్=కారణములేకయే శత్రుఁడగుచు ననుట, సింధుపాతనము సేఁత = మడుగులోఁ ద్రొబ్బుటయు, సతికిన్=ద్రౌపదికి, కీడు దలఁచుటను, అరసి చూడు=తలంచుకొమ్ము, పావనికిన్=భీమునికి, కడమ సులభము.

క. విను పెక్కులేల విడువుము
జనసమ్మతమతివి దేహ◆జననామయముం
దనయుదితకీర్తిఁ గులవ
ర్తనఁ బ్రజలను లక్ష్మిఁ బ్రోచు◆ప్రభున కిది దగున్. 106

భా. జనసమ్మతమతివి, దేహజనన=దేహమునఁ బుట్టుకగల, ఆమయమును=తెవులును, తెవులువంటివాని ననుట, దితకీర్తిని=ఖండితమైన కీర్తిగలవాని, తనయున్=దుర్యోధనుని, విడువుము.

రా. జనసమ్మత=సమ్మతమైన, మతిచేత, విదేహజను=సీతను, విడువుము, అనామయమును=సుస్థితిని, తన, ఉదిత=ప్రసిద్ధమైన, కీర్తిని గులవర్తనమును ప్రజలను లక్ష్మిని బ్రోచుప్రభునకు, ఇది=సీతను విడుచుట, సీతను విడిచినను మనమందఱమును సుఖమున నుందు మనుట.

క. మనకురువంశశోభము
గనికని వారింప కునికి◆కార్యము గాదో
క్కనిరూఢదురాగ్రహబు
ద్ధిని విడుచుట మేలో కులము◆దెగుటయె మేలో. 107

రా. మనకు, ఉరు=అధికమైన, వంశశోభమును గనికని, ఒక్కనిరూఢమైన దురాగ్రహముగల బుద్ధిని=చలముననుట, విడుచుటమేలో, కులము, తెగుట=పోవుట, మేలో.

భా. కురువంశశోభముగనికని, ఒక్కనిన్=దుర్యోధనుని, రూఢ=పాదుకొన్న, దురాగ్రహబుద్ధిగలవాని విడుచుట మేలో కులము దెగుట మేలో, దుర్యోధనుని మాటలు వినక కులమును రక్షించుకొమ్మనుట.

క. అని మఱియుఁ దఱిమి చెప్పఁగ
నను వైనటులెల్లఁ జెప్ప ♦ నది యాతనికం
టెను మఱి యెవ్వఁడు నేమని
నినుఁ దెలిపెడిఁ జెడియెఁ గులము ♦ నీకతనఁ దుదన్. 108

రెంటికి సమము.

క. అని పలికి వెండియును నా
తనిపట్టినచలము రాజ్య♦దర్పవికారం
బును నైఁపక యుడికించుట
కనయము నుద్ధతమనస్కుఁ ♦ డగుచుం బలికెన్. 109

• భా. అని పలికి వెండియు, అతని=ధృతరాష్ట్రునియొక్క, పట్టిన=కొడుకైన దుర్యోధనునినే, ఉడికించుటకు నుద్ధతమనస్కుఁడగుచుఁ బలికెను.

రా. అనిపలికి, అతని=ఆరావణునియొక్క, పట్టినచలమును నైఁపక పలికెను.

క. సుబలాత్మజమాయాద్యూ
తబలంబున నమర సంప♦దలు గొని యెంతేఁ
బ్రబలి తది నేఁడు నిలువదు
ప్రబలాహవభీమనరవ♦రభుజోద్ధతిచేన్. 110

రా. సుబలాత్మజ= బలవంతుఁడైన యింద్రజిత్తుయొక్క, మాయాదులచేత ఊత= వ్యాపింపఁబడినయట్టియునుట. "ఊయీ తంతుసంతానే" అను ధాతువు. బలంబునన్=బలిమిచేత, అమర సంపదలుగొని, అది=అప్రాబల్యము, ప్రబలాహవమందు భీమమైన, నరవర=రామునియొక్క, భుజోద్ధతిచేత నేఁడు, నిలువదు= క్రియ.

భా. సుబలాత్మజ=శకునియొక్క, మాయచేతిద్యూతబలంబునన్=బలముచేత, అమర, అది=అద్యూతము, ప్రబలమైన, ఆహవ=యుద్ధముగల, భీమునియొక్కయు, నరభుజోద్ధతిచేత, నిలువదు= క్రియ.

చ. ఘనముగ నాత్మ నాఁటికొన♦కాంతపరాభవ మల్కఁ బెంపఁగా
ననయముఁ బేర్చు రాజమణి♦యాశుగసంతతి నీమపెద్దక
మ్మని నెదురొమ్మునెత్తురు స♦ముద్ధతిఁ గ్రోల నియం♦గ్రహోరుభం
గుని నొనరింపఁ జూచె దిద♦గోఁ గలహాంబ యభీష్టమే నియున్. 111

భా. నాఁటి=అజూదము నాఁటియుండైన, తనకాంత=ద్రౌపదియొక్క, పరాభవము, అల్కను, పెంపఁగాన్=అధికము సేయఁగా, పేర్చు=ఉగ్రుఁడౌమన్న, ఆశుగ

సంతతి=భీముఁడు, ఏగు పెద్దతమ్మునిఁ=దుశ్శాసనునియొక్క, నెత్తురు గ్రోలఁగాను, నిన్నుఁగృతమైన, ఊరుభంగునికి=తొడలువిఱుగుట గలవానిఁగా, ఒనరింపఁగాను జూచెను.

రా. అత్తను, నాఁటి=గ్రుచ్చుకొని, తనకాంత=సీతయొక్క, పరాభవము=తిరస్కారముచేతనైన, అల్కను, పెంపఁగాన్=తీర్చుకొనుటకొఱకు, క్ష్మాపరాజమణి=రామునియొక్క, అశుగసంతతి=బాణపరంపర, ఊరు=అధికమయిన, భంగునికి=పరాజయముగలవానిఁగా, ఒనరింపఁగాను జూచెను.

చ. అని నమితప్రతాపుఁ డగు ♦ నాతనితమ్ముని మేఘనాదభం
జనకృతి దేవదత్తజయ ♦ శబ్దవివర్ధితసింహనాద మొం
దును గొదలేక నీకు నిదె ♦ దుస్సహకర్ణనిపాతసూచి యై
వినఁబడు గుండె దిగ్గురన ♦ వేగిర మేల దురంబు కోరెదన్. 112

రా. అతనితమ్ముని=లక్ష్మణునియొక్క, మేఘనాదభంజన=ఇంద్రజిత్తువధచేత, కృతి=కృతకృత్యులైన, దేవ=దేవతలచేత, దత్త=ఇయ్యఁబడిన, జయశబ్దములచేతవర్ధితమైన, సింహనాదము=అట్టహాసము, దుస్సహ=సహింపరాని, కర్ణనిపాత=శ్రవణరంధ్రదేశముగల, సూచియై=సూదియై, వినఁబడును

భా. అతనితమ్మునికి=భీమునితమ్ముఁడైన యర్జునునియొక్క, మేఘనాదముయొక్క భంజనమందు, కృతి=సమర్థమైన, దేవదత్తముయొక్క, జయశబ్ద=జయసమయశబ్దముచేత, వివర్ధితమైన సింహనాదము, దుస్సహమైన కర్ణునియొక్క, నిపాత=పాటును, సూచించునదియై వినఁబడును, అర్థాంతరము. అతని=భీమునియొక్క, తమ్మునికి=తమ్ముఁడైన యర్జునునియొక్క, మేఘనాద=మేఘగర్జనముయొక్క, భంజనమందు, కృతి=సమర్థమైన, దేవదత్తముయొక్క, జయశబ్ద=జయసమయశబ్దముచేత, వివర్ధిత=వృద్ధిఁబొందింపఁబడిన, అర్జునుదేవదత్తధ్వనిచేత వృద్ధిఁబొందింపఁబడిన దనుట, సింహనాదము=భీమునిసింహనాదమని యన్వయము. దుస్సహ=దుస్సహుండనెడి దుర్యోధనునితమ్మునియొక్కయు, కర్ణ=కర్ణునియొక్కయు, నిపాతమును సూచించునదై, అర్జునుఁడు కర్ణుని సంహరించెడు సమయమందు భీముఁడు దుస్సహుని సంహరించి సింహనాదము చేయుననుట.

క. వారలసంగర మిట్టిది, యీరీతిం దెలుప నేల ♦ యెఱుఁగంబడదే
యారయ నిది నీకు నతి, క్రూరమహాకపటభవము ♦ దురోదర వేళన్. 113

భా. వారల=భీమార్జునులయొక్క, సంగరము = ప్రతిన, ఇట్టిది, అతిక్రూరమహా, కపటభవ=కపటజన్యమైన, దురోదరవేళన=ద్యూతసమయమందు, "పణో దురోదరః" అని అ. ఎఱుఁగంబడదే=తెలియుచుండదా.

రా. వారల=రామలక్ష్మణులయొక్క, సంగరము=యుద్ధము, ఇట్టిది, అతిక్రూర మహాకపట-సంబుద్ధి. భవత్=నీయొక్క, ఉరః=వక్షముయొక్క, దరవేళను=ప్రక్క లించునప్పుడు, ఎఱుఁగంబడదే=తెలియుచుండెడిని.

వ. అని పలికి యప్పుడు దన్నుం జుట్టుముట్టుకొని పట్ట నిగ్రహించుటకు నుగ్రమోఘుల నాగ్రహంబున నియోగించునద్దురాత్ముదుర్వివేకంబు నకు నవ్వి నిర్విశంకసమాకులితసంరంభవిజృంభితుం డై మేను పెంచి.

రెంటికి సరి సులభము.

చ. తనువున సర్వలోకచయ • దర్శనచిత్రమహత్త్వ మెంత యుం
దనర విరాట్ప్రకారసము • దంచితుఁ డై తనుఁ బట్టఁ బ్రమ్మువాం
డ్రను ఘనఘోరహుంకృతిని • రస్తులఁ జేసి నభోధ్వగామితా
భినుతయశోవిశేషమునఁ • బేర్చుచు నేగె నియోక్తృపాలికిన్. 115

రా. సర్వలోక=సకలజనులయొక్క, చయ=సమూహముయొక్క, దర్శన=దృష్టికి, చిత్రమైన మహత్త్వముతనర, విరాట్=పక్షిరాజుయొక్క, ప్రకారము చేత, సముదంచితుఁడై=ఎగసినవాఁడై, నభోధ్వగామితా=ఆకాశగమనముచేత, నియో క్తృపాలికిన్=రామునివద్దికి, ఏగెను.

భా. తనువునన్=దేహమునందు, సర్వలోకచయ=సమస్తజగత్తులయొక్కయు, దర్శన=చూపులచేత, చిత్రమైనమహత్త్వము, విరాట్=విరాడ్విగ్రహముయొక్క, ప్రకారముచేత, సముదంచితుఁడై=ఒప్పెడువాఁడై, నభోధ్వగ=ఖేచరులచేత, అమిత మాన్పట్టుగా నభినుతమైన, నియోక్తృపాలికిన్=ధర్మరాజుపాలికి, ఏగెను.

వ. ఏగి యున్నరేంద్రునకుఁ దనపోయివచ్చినకార్యంబు తెఱంగెఱింగించి యిట్లనియె. 116

రెంటికి సరి సులభము.

కవిరాజవిరాజితము.

తిరముగ విపక్షమదోద్ధతి నీవు దు • రింప దెగఁ జాలవు గాని పెనన్
గురుకృపశాంతనవోక్తులఁ దేర్చియుఁ • గొంకకయేని తవుఁ దగవుల్
బిరుసును జూపి యనేకవిధంబులఁ • బెక్కులు పల్కియుఁ జూచితి నీ
కరుణకుఁ బాత్రుఁడు గాఁడు పదింబది • గాఁ గని నచ్చినవాఁడు దుదన్.

భా. శాంతనవ=భీష్మునియొక్కయు.

రా. గురుకృపన్=అధికకృపచేత, తెగఁజాలవుగాని యని యన్వయము. శాంత=సరసములును, నవ=నవ్యము-అనఁగా మనోహరములు నయిన, ఉక్తులను=మాటలచేత, కడమ యేకార్థము.

వ. అనిన విని మనకు నుచితం బైన నర్తనంబు నడపితి మిటమీఁద నతని పాపఫలం బెట్లు గావలయు నట్లయ్యెడు నని పలుకుచు నొక్క శుభముహూర్తంబున. 118

రెంటికి సరి సులభము.

తే. తనకుదారసోదరభావ ♦ మునను రణస
హాయముగఁ దివిరెడువీరు ♦ ననలజాతు
మిగులఁ గా నీలసమాఖ్య ♦ మెఱయువాని
భూనుతాజిధృష్టద్యుమ్ను ♦ సేనగాంప. 119

రా. తనకును దారమైన, సోదరభావమునను=తమ్ముఁడునని యెన్నే, భూనుతమైన, ఆజి=యుద్ధమునందు, ధృష్ట=దిట్టయైన, ద్యుమ్నిన్=సత్త్వముగలవాని, అనలజాతున్=అగ్నివలనఁబుట్టినవాని, కాన, స్ఫుటముగా, నీలసమాఖ్యచేత మెఱయువానిన్=నీలుని, సేనగాన, అభిషిక్తుఁ జేసి యని ముందటికన్వయము.

భా. దారసోదరభావమునన్=బావతనముచేత, అనిలసమాఖ్యను=భుజశక్తిచేత, అజి=యుద్ధముగలవాని, ధృష్టద్యుమ్నుని, కడమ సరి.

వ. అభిషిక్తుం జేసి సంవిహితసకలసన్నాహుం డై. 119

ఆ. అనికి నుగ్రమై మ ♦ హారిపురాజిరా
నంతవనచయంబు ♦ లన్నియుఁ జిఱు
నుగ్గుగాఁ బదహతి ♦ నుఱుమాడు సేనతో
నాజిరంగమునకు ♦ నతఁడు నడచె. 120

భా. అనికిన్=యుద్ధమునకు, మహారిపురాజిరాజి=శత్రుసమూహములు రాఁగా, అతఁడు=ధర్మజుఁడు, నడచెను.

రా. అనికి, మహత్=అధికమైన, అరిపుర=శత్రుపురమైన లంకయొక్క, అజిర=ప్రాంగణమునందుండు, "అంగణంచత్వరాజిరే" అని అ. అనంత=బహుళములైన, వనచయంబులన్నియున్=ఉద్యానవనాదులు, చిఱునుగ్గుగా, అతఁడు=రాముఁడు, నడచెను.

ఆ. తెగువ నిల్లు సడవి ♦ మిగులఁ జేరికలంక
ముక్తధృతివిలాస ♦ ముగఁ గడంకఁ
బోరు నడపె దృఢఘ ♦ నోరథహారికుంజ
రోగ్రబలము గొలిసి ♦ యుగ్రహమున. 121

రా. లంక, ముక్తధృతివిలాసముగ = తల్లక్రిందుగానటు, మిగులఁజేరఁగను = అత్యంతసమీపమున, నడచి, దృఢములైన మనోరథములుగల, హరికుంజర = వానర శ్రేష్ఠుఁడైన సుగ్రీవునియొక్క, ఉగ్రబలమును, కోపించి = పెరరేచి, పోరునడపెను.

భా. చేరి, కలంకముక్త = నిష్కళంకమైన, ధృతిచేత, విలాసముగ = ఒయ్యారముగా, దృఢమయిన మనస్సుగల రథహరికుంజరములచేత నుగ్రమైన, బలము = సేనను, కడమ సమము.

క. అమ్మనుజేంద్రునిబలవ
ర్గమ్ము మొదలినాఁడు భీష్మ♦రక్షోర్జితద
ర్పమ్మునఁ గవియుసుయోధను
తమ్ములఁ జతురంగసైన్య♦తతులజయించెన్. 122

భా. భీష్మునియొక్క రక్షచేత నూర్జితమైన దర్పముచేత, కవియు = ఎదిరించునట్టి, సుయోధనుతమ్ములను = దుశ్శాసనాదులను, చతురంగసైన్యతతులను జయించెను.

రా. అమ్మనుజేంద్రుని = రామునియొక్క, బలవర్గము, భీష్మ = భయంకరులైన, రక్షస్సులచేత, అర్జిత = సంపాదింపఁబడిన, సుయోధ = సద్భటులచేత, నుతమ్ముల = స్తుతియింపఁబడిన, సైన్యతతులను జయించెను.

సీ. ఆనృపాలశ్రేష్ఠుఁ ♦ డహ్వేళనురుమాధ,
వప్రేమకృతవిజ♦యప్రకర్ష
మరయుచు నంగద♦శరభకేసరిగజ,
ర్షభశతబలిసమీ♦రణసుతాజి
కేళీమహత్త్వ మీ♦క్షించుచు నుగ్రసం,
పాతిదస్రసుతాచ్ఛ♦భల్లరాజ
వేగదర్శితనూర్జి♦తాగణ్యదర్పంబు,
చూడ్కులకొసఁగుచు ♦ శూరతాప్తి
తే. భాసి నుత్తమాజుఁ బరాసు♦ఘటశిఖండి
ననలసంభవు సైన్యేశు ♦ ననిఁ గరంబు
మగతనము సూపఁ గనుఁగొంచు ♦ మఱియు ద్రుపద
ముఖ్యులరణంబు గనుచు స♦మ్మోద మందె. 123

రా. ఆనృపాలశ్రేష్ఠుఁడు = రాముఁడు, అహ్వేళను = యుద్ధసమయమందు, రుమాధవ = సుగ్రీవునియొక్క, ప్రేమ = నెనరుచేత, కృత = చేయఁబడిన, విజయ = గెలుపుయొక్క, ప్రకర్షము = అతిశయమును, అరయుచు, అంగద, శరభ, కేసరి, గజ, ఋష

భ, శతబలి, సమీరణసుత=హనుమంతునియొక్కయు, ఆజికేళీ = యుద్ధవిలాసముయొక్క, మహత్త్వము=అధికత్వమును, ఈక్షించుచు, సంపాతి=సంపాతియొక్కయు, దస్రసుత=మైందద్వివిదులయొక్కయు, అచ్ఛభల్లరాజ = భల్లూకపతియైనజాంబవంతునియొక్కయు, "ఋక్షాచ్ఛభల్లభాలూకాః" అని అ. వేగదర్శియొక్కయు, తను=శరీరములయొక్క, దర్పంబు=బలిమిని, చూడ్కులకొసఁగుచుక్ = చూచుచును, ఉత్తమ=శ్రేష్ఠమైన, ఓజః=తేజస్సుగలవాని, పర=శత్రువులయొక్క, అసు=ప్రాణములకొడి, ఫణి=సర్పములకు, శిఖండి=నెమలియైనవాని, సైన్యేశుక్ = సేనాపతియైననీలుని, కనుంగొంచు, ద్రు=వృక్షములే, "పలాశిద్రుద్రుమాగమాః" అని అ. పదస్థానములు గాఁగల వానరులలోపల, ముఖ్యుల=శ్రేష్ఠులయొక్క, రణంబుఁ గనుచు సమ్మోదముందెను.

భా. అనృపాలశ్రేష్ఠుఁడు=ధర్మరాజు, ఉరు=అధికమైన, మాధవ=కృష్ణునియొక్క, ప్రేమచేతఁ గృతమైన, విజయ=అర్జునునియొక్క, ప్రకర్షము= అతిశయమును, అంగదన=వేడుకచేత, అరయుచు, "అంగదనాథుమింగినవృకావలిదస్వసముట్టుకొన్న" యని సోమయాజులప్రయోగము. శరభ, కేసరి, గజ, ఋషభ, శశములభంగిని, బలి=బలముగల, సమీరణసుత=భీమునియొక్క, ఉగ్రమౌనట్టుగా, సంపాతి=పాఱుచున్న, దస్రసుత=నకులసహదేవులయొక్క, అచ్ఛ=స్వచ్ఛములైన, భల్లరాజ = బాణశ్రేష్ఠములయొక్క, వేగ=వేగమును, దర్శిను = చూచువాఁడౌటచేత, దర్పంబుచూడ్కులకొసఁగుచు, శూరితావిభాసి=శౌర్యముచేతనొప్పెడి, ఉత్తమోజుఁ డనెడుపాంచాలుని, పర=శత్రువులయొక్క, అసు=ప్రాణవాయువులకు, ఫణి=సర్పమైన, శిఖండిని, సైన్యేశుక్=ధృష్టద్యుమ్నుని, కనుంగొంచు, ద్రుపదముఖ్యుల=ద్రుపదుఁడు మొదలైనవారియొక్క, రణంబు గనుచు సమ్మోదమందెను.

శా. క్షత్త్రాచారవిహారి యై విజయరక్షోనిష్ఠఁ బెంపొందు వి
శ్వత్రాతన్ విభు విష్ణు నారయుచు నాశ్చర్యంబు లిద్ధేవుచా
రిత్రంబుల్ హరియూథచోదకత నీగతిన్ వినోదించునే
చిత్రంబే గెలు పీబలాలి కని చూచెన్ ఖేచరవ్రాతముల్. 124

భా. క్షత్త్ర=సారథియొక్క, ఆచారము చేత=సారథ్యము చేతననుట, విహారియై, విజయు=అర్జునునియొక్క, విష్ణుక్=కృష్ణుని, హరియూథ=అశ్వసమూహమును, చోదకతను=తోలెడువాఁడౌటచేత, కడమ సులభము.

రా. క్షత్త్రాచార=క్షత్త్రియాచారముచేత, విజయరక్షా = జయసంపాదనమందుఁగల, నిష్ఠను=ఆసక్తిచేత, విష్ణుక్=రాముని, హరియూథ=వానరకులమును, చోదకతను = పనిగొనువాఁడౌటచేత, కడమ సరి.

వ. అంత. 125

సీ. సింజినీనిర్ఘోష◆జితసముద్రధ్వని,
మేఘనాదుండు స◆మిద్ధశక్తి
భీష్ముండు సందీప్త◆పృథుశౌర్యగుణమణి,
వాహినీశుండు ని◆జాహవదశ
దివసాంతరచితాతి◆తీవ్రవిక్రమత శో,
భిల్ల నెంతయు విజృం◆భించి వాఁడు
తన్మధ్యమునఁ బుట్టు◆తనసేనభంగంబు,
నరిసేనగర్వంబు ◆ నడఁచి యడఁచి

తే. నాగభీషణబాణప్ర◆యోగములను
భీమనరవరచేష్టలు ◆ బెండునడఁగఁ
దదనుజులసత్ప్రతాపంబు ◆ లొదుగువడఁగఁ
గట్టునటిచెఁ బల్మఱు నాజి◆నునులు వొగడ. 126

రా. సింజినీనిర్ఘోష=గుణధ్వనిచేత, "మౌర్వీజ్యాశింజినీగుణః" అని అ. జితమైనసముద్రధ్వనిగల, మేఘనాదుఁడు=ఇంద్రజిత్తు, సమిద్ధ=ప్రకాశించుచున్న, శక్తిచేత, భీష్ముఁడు=భయంకరుఁడు, సందీప్తములయినపృథుశౌర్యగుణములనెడుమణులకు, వాహినీశుండు=సముద్రునివంటివాఁడు, నిజాహవదశ=స్వకీయయుద్ధావస్థగల, దివసాంత=రాత్రియందు, రచితమైన, నాగ=నాగరూపములైన, భీషణబాణప్రయోగములను, నాగపాశములచేననుట, భీమ=ఘోరములైన, నరవర=రాముని యొక్క, చేష్టలు, తదనుజు=లక్ష్మణునియొక్క, అసత్ప్రతాపంబులొదుగువడఁగ, కట్టుపఱిచెను.

భా. సింజినీనిర్ఘోషముచేత జితములైనసముద్రధ్వనియు మేఘనాదములునుగలవాఁడు, పృథు=ఘనములైన, శౌర్యగుణమణి=మణులవంటి శౌర్యగుణములుగలవాఁడు, శౌర్యగుణభూషితుండనుట, వాహినీశుండు=సేనాపతి, భీష్ముండు, నిజాహవ=తనయుద్ధముయొక్క, దశదివసాంతర=పదిదివసములలోపల, చిత=సంపాదింపఁబడిన, తీవ్ర, విక్రమతను=విక్రమముగలవాఁడౌటచేత, నాగ=సర్పములభంగిని, భీషణములైనబాణప్రయోగములచేత, భీమునియొక్కయు నరునియొక్కయు, చేష్టలు, తదనుజాల=నకులసహదేవులయొక్క, ఆజిని=యుద్ధమందు, పల్మఱుఁగట్టుపఱిచెనని క్రిందటికన్వయము. కుంటుపఱిచెననుట.

చ. దొర ననుజాన్వితంబుగ సు◆దుర్దమదుర్దశఁ గుందఁజేసి యి
ట్లురువడిఁ జేర్చుశాత్రవుర◆జోద్ధతిపెంపు సహింపలేక తా

సరగున దాని మాన్ప హరి ♦ చక్రము పూని యుదిర్చె నంతనే
మరలె నరాతియత్నగరి ♦ మం దనపూఁపు నివార్తంబుగన్. 127

భా. హరి=కృష్ణుఁడు, చక్రముఁబూనియుదిర్చెను, అంతనే=అప్పుడే, నర=అర్జునునియొక్క, అతియత్నగరిమను=ప్రార్థనచేననుట, మరలెను.

రా. హరిచక్రము=వానరసమూహము, అరాతి=శత్రువైనఇంద్రజిత్తుయొక్క, యత్నగరిమను=బాణప్రయోగాదియత్నములచేత, మరలెను=ఓర్వలేక వెనుకతీసెను, కడమ సులభము.

వ. అంత. 128

సీ. అట్లువార్యప్రౌఢి ♦ నలరుపితామహు,
వరశక్తిఁ బ్రబలుదీ ♦ వ్యత్ప్రతాప
గుణశాలి విజయుండు ♦ కోదండఘననాద,
సంపదుల్లాసిత ♦ సకలనిజచ
మూసంతతిశిఖండి ♦ యేసె నారచితన,
చ్ఛద్మసంగ్రామప్ర ♦ చారుఁ డగుచు
వైరినృపాలకు ♦ గూరులహృదయంబు,
లెంతయు భేదిల్ల ♦ నిద్ధవివిధ

ఆ. విశిఖవిసరనిబిడ ♦ వివిధసమస్తమ
ర్మతను జేసి యుద్ధ ♦ మహిఁ బడంగ
నేసి గురుమకోపి ♦ కాసనంపాది యై
యాప్తబంధుజనుల ♦ నలరఁ జేసె. 129

రా. పితామహు=బ్రహ్మయొక్క, వరముయొక్క శక్తిచేతఁ బ్రబలెడి, దీవ్యత్=ప్రకాశించుచున్న, ప్రతాపగుణములచేత, శాలి=ఒప్పుచున్న, విజయముగలవాఁడు, కోదండమునెడి, ఘన=మేఘములయొక్క, నాదముయొక్క, సంపత్=సమృద్ధిచేత, ఉల్లాసిత=సంతోషింపఁబడిన, సకలనిజచమూసంతతియనెడి, శిఖండి=నెమళ్లుగలవాఁడు, అరచితమైన, సచ్ఛద్మ=కపటముతోఁగూడిన, సంగ్రామప్రచారముగలవాఁడగుచున్=మేఘములలోనుండియనుట, ఇద్ధ=ప్రవృద్ధములైన, వివిధములైన, విశిఖ=బాణములయొక్క, విసర=సమూహములచేత, "సందోహవిసరవ్రాతాః" అని అ. నిబిడీకృతానట్లుగా, విద్ధ=భేదింపఁబడిన, సమస్తమర్మతను=సకల మర్మస్థానములు గలవాఁడౌటను, చేసి=మర్మములు భేదించియనుట, గురు=రావణునియొక్క, కడమ సులభము.

భా. వరశక్తిగలవాని, ప్రబలునిన్ = భీష్ముని, కాలి=ఒప్పెడువాఁడు చమూసంతతిగలవాఁడు, విజయుండు, అర్జునుఁడు, శిఖండి, ఏసెనాన్ = వేసెనఁగా, రచితమైన, మర్మ=ఆయములుగల, తను = శరీరముగలవాని, చేసి, గురు = అధికమైన, కడమ సమము.

క. దీనతఁ దత్ప్రతిపక్షబ
లానీకము గుందుచుండె ♦ నారాత్రిఁ గడున్
మానసము లార్తిఁ బొగులం
గా నింక నేదిబ్రతు కేది ♦ గతియో యనుచున్. 130

ఉభయసమము.

ఉ. అంతట నద్భుతంబుగరు♦డాగమనంబు నిరాకృతాహితా
త్యంతసమార్జితోర్జితజ♦యాభ్యుదయం బయి భీష్మపాతసం
క్రాంతఘనవ్యథ న్నెఱియఁ♦గా మఱపింపఁ బునర్మహాజివి
క్రాంతి కుపక్రమించువిభుఁ ♦ గాంచి దినేశసుతాదు లుబ్బుచున్. 131

భా. అద్భుతంబుగ, రుట్=రోషముయొక్క, "ప్రతిఘారుట్క్రుధౌస్త్రియా" మ్మని అ. ఆగమనంబు నిరాకృతమైన యహితులచేత నత్యంతము, సమార్జిత=సంపాదింపఁబడిన, ఊర్జితమైన జయాభ్యుదయము గలదై, కోపించి శత్రుజయాతిశయమును నిరాకరించెననుట, భీష్మపాతముచేత, సంక్రాంత=సంక్రమించిన, ఘనవ్యథను మఱపింపఁగాఁ బునర్మహాజియుంగుఁగల, విక్రాంతికి=విక్రమమునకు, దినేశసుతాదులు=కర్ణాదులు, సంభ్రమించిరి అని మూఁదరివచనమునఁ గ్రియ. కడమ సులభము.

రా. అద్భుతమయిన గరుడాగమనంబు, నిరాకృతాహితా = విడిపింపఁబడిన సర్పములు గలదాటచేత, ఊర్జితజయాభ్యుదయంబయి= గెలుపునందలి యుబ్బును రప్పించి యనుట, భీష్మ=భయంకరమైన, పాత=పాటుచేత, దినేశసుతాదులు=సుగ్రీవాదులు, కడను సమము.

వ. చేరి పొడగాంచి ప్రస్తుతసురసన్నాహసముచితప్రకారంబున సంభ్ర
మించి రంత నరుణోదయం బగుటయు. 132

రెంటికి సరి సులభము.

క. గురురక్షోర్జితదర్ప, స్ఫురణముచే శత్రుసైన్య♦ములు మాఱొ్కనఁ జె
చ్చెర వైవస్వతసంతతి, నరవరుఁ డొగి నద్దురమ్ము♦నర్చె సబలుఁడై.

రా. గురు=అధికమైన, రక్షస్సులచేత, అర్జిత=సంపాదింపఁబడిన, దర్పస్ఫురణముచేత.

భా. గురు=ద్రోణునియొక్క, రక్షచేత నూర్జితమైన, కడమ సరి.

వ. అప్పుడు. 134

క. అత్యంతము నవనిసుతా
పత్యతనుబలంబులోనఁ • బస మీఱి మహా
దైత్యుఁ డనఁ బరఁగు శూర
స్తుత్యుఁ డసమకోపవికృతి • ధూమ్రాక్షుఁ డనిన్. 135

భా. అవనిసుత=నరకాసురునియొక్క, అపత్యతను=పుత్త్రిత్వముచేత, పరఁగు శూరస్తుత్యుఁడు=భగదత్తుఁడు, అసమకోపముయొక్క వికృతిచేత ధూమ్రవర్ణములైన, అక్షుఁడు=కన్నులుగలవాఁడు, చరించెనని ముందరిపద్యమునఁ గ్రియ.

రా. అవనిసుతాపతి=రామునియొక్క, అతను=అనల్పమైన, బలంబులోన, అసమమైన కోపవికృతిగలవాఁడు ధూమ్రాక్షుఁడు, కడమ సరి.

తే. దళితహరికుంజరశతాంగ • ముల ధరిత్రిఁ
గప్పుచు యథామనోరథ • గతిఁ జరించె
నవనిజారూఢమదవార • ణక్రియలకు
నిలువలేక పార్థబలయో • ధులు దొలంగ. 136

రా. దళిత=భేదింపఁబడిన, హరికుంజర=వానరముఖ్యులయొక్క, శతముల యొక్క యంగములచేత, యథామనః=మనసు నతిక్రమింపని, అవ్యయీభావసమాసము. రథగతిచేత, నిజ=తనయొక్క, ఆరూఢ=దృఢమైన, మదమునయొక్క, వారణక్రియలకున్=పోటుములకు, నిలువలేక యపార్థబలులైన యోధులుతొలంగ, చరించెను.

భా. హరికుంజరశతాంగములన్=రథాశ్వములచేత, నిజారూఢమైన, మదవారణ=మత్తేభములయొక్క, క్రియలకున్=యుద్ధక్రియలకు, పార్థబల=ధర్మరాజు సేనయందుఁగల, యోధులుతొలంగ, యథామనోరథగతిన్=యథేష్టప్రవృత్తిచేత, చరించెను.

వ. అంత నంతయుం గనుంగొని. 137

క. తమకమున మరుద్వరసుతుఁ, డమితవ్యధఁ జెదరుసిజబ • లాలి మగుడ దు
ర్దమరణజయశోభగద, త్తమహాశుండాలమునకుఁ • దా నెదిరించెన్. 138

భా. మరుద్వర=ఇంద్రునియొక్క, "మరుత్వాన్ పాకశాసనః" అని అ. సుతుఁడు=అర్జునుఁడు, దుర్దమ=అణఁపశక్యముగాని, రణజ=యుద్ధమునఁ బుట్టిన, యశముగల భగదత్తునియొక్క, మహాశుండాలమునకున్=సుప్రతీకమనెడిగజమునకు, ఎదిరించెను.

రా. మరుత్=వాయువుయొక్క, వరసుతుఁడు=హనుమంతుఁడు, బలాదుగుణ, దుర్దమరణమందుఁగల, జయశోభగన్=జయలక్ష్మిగలది యగునట్లుగా, దత్త=ఇయ్యఁబడిన, మహాశగలవాఁడు, విఱిగినయూఁక తిరిగి జగడము సేయునట్లుగా నాధారమైన వాఁ డనుట, అలమునకున్=యుద్ధమునకు, ఎదిరించెను.

తే. తొలఁగ కెడ సొచ్చుమానవా♦ముల సుశర్మ
యోధులను బాఱఁ దోలి యి♦ట్లురుభుజావి
భూతి నెదిరించునాకపి♦కేతను నతఁ
డాజి నొప్పించి మడిసె వా♦హనముతోడ. 139

రా. మానవాశులన్=మనుష్యుల భక్షించెడువారిని, సు=మిక్కిలియు, శర్మ=సుఖమౌనట్లుగా-అనాయాసముగననుట, యోధులను=పోరెడివారిని, పాఱఁదోలి=పాఱఁదఱిమి, ఎదిరించెడు, ఆకపికే=ఆహనుమంతునికే, అతఁడు = అధూమ్రాక్షుఁ డనెడు రావణుని మూలబలకర్త, తనును, ఆజిని, ఒప్పించి=అప్పగించి, మడిసెను.

భా. మానవాదులన్=మానములఁ బలికెడువారిని-పంతములాడువారి ననుట, సుశర్మయోధులను=సంసప్తకులను, ఆకపికేతనున్=అర్జునుని, అతఁడు=భగదత్తుఁడు, నొప్పించి, వాహనముతోడన్=ఏనుఁగుతోఁగూడ, మడిసెను.

వ. మఱియును. 140

క. బహురక్షోభయసేనలు, విహితాజిని ద్రుళ్ల నంత♦ విలసిల్లె జగ
న్మహితాహవరుచిరక్షి, ప్రహస్తకోదండగురుత♦రస్ఫూర్తిగడున్. 141

భా. బహురక్షగలయుభయసేనలు, జగన్మహిత = జగత్ప్రసిద్ధమైన, ఆహవమందు, రుచిర=ప్రకాశింపుచున్న, క్షిప్ర=వేగవంతమైన, హస్తముగల, కోదండగురు=ద్రోణునియొక్క, తరః=బలిమియొక్క, స్ఫూర్తి విలసిల్లెను.

రా. బహురక్షస్సులయొక్క, అభయ=భయరహితములైన, రుచి=వేడుకను, రక్షి=రక్షించెడి, ప్రహస్త=రావణునిసేనాపతి యైన ప్రహస్తునియొక్క, కోదండము చేత గురుతరమైనస్ఫూర్తి విలసిల్లెను.

సీ. ఆమేటి తనదుసై♦న్యమును బద్మవ్యూహ,
భంగిఁ జూపట్టంగఁ ♦ బన్ని హాతిక
రప్రహారప్రవ♦ర్తనలచేఁ జీకాకు,
పఱచుచుఁ గడుఁ జొచ్చి ♦ నుఱిచియాడు
వీరకుంజరు జగ♦ద్వినుతవిక్రము ధనం,
జయుఁ డేనరాజు సుభద్ర♦సంతతి నన

రోధించి బహుమహా♦యోధనవ్యాపార,
శూరత ప్రాపుగాఁ ♦ బోరి పోరి
తే. గెలువ నోపక మిక్కిలి ♦ సలఁగి యంత
నతనిధర్మవిహీనయు♦ద్ధాతిశయము
చేతఁ జంపించెఁ దనుఁ దన♦ సేనవారిఁ
గాచుకొనన నొండుమార్గంబు ♦ గానలేక. 142

రా. సైన్యమును=రాక్షససైన్యమును, పద్మవ్యూహభంగిన్=పద్మసమూహము వలె, చూపట్టంగ, పన్నిహతి=పాదప్రహారములచేతను, నటించియాడుచున్న వీరకుంజరుఁడైనవాని, వీరకుంజరుండు గనుక సైన్యము బద్మవ్యూహముంబలె నుఱుమాడెను, సు=లెస్సైన, భద్రసంతతిన్=శుభపరంపరలుగలవాని, ధనంజయతనూజున్=అగ్నిపుత్రుఁడైననీలుని, ఆమేటి=ప్రహస్తుఁడు, అనరోధించి యని యన్వయము. మహాయోధన=అధికయుద్ధముయొక్క, "యుద్ధేమహాయోధనంజన్య" మ్మని అ. అతని=నీలునియొక్క, ధర్మవిహీన=విల్లులేని, యుద్ధాతిశయముచేత, కరప్రహారమున ననుట, తనున్=తన్ను, తనసేనవారినిని జంపించెను, బ్రహస్తుఁడు నాశ్చెననుట.

భా. ఆమేటి=ద్రోణుఁడు, పద్మవ్యూహభంగి, పన్ని=రక్షించి, అంతటనుండి యభిమన్యునకు విశేషణములు. హాతికర=నాశకరములైన, సుభద్రయొక్క, సంతతిన్=కుమారుఁడైన యభిమన్యుని, మహాయోధులయొక్క. శూరత ప్రాపుగా, ధర్మవిహీన=అధర్మమైన, అతనిన్=అభిమన్యుని, ఆమేటి చంపించెను, కడమ సులభము.

సీ. అతిశౌర్యపరసుశ♦ర్మాగ్రపృష్ఠవిజయుతఁ,
జేసి నానాపార♦సేన లపుడు
రౌద్రవకోల్లాస♦రాజితు నఁకుయ,
ధృతి సింధునాయకుఁ ♦ డీప్రశక్తి
నాకీశు దృఢశరణో♦త్సేకుని మించి త్రో,
ద్పడలేక యొదుగ నా♦బలియుఁ డట్లు
ద్రుంగెను విరథుఁడై ♦ శకునియు దుశ్శాసన,
తనుజగదాహతి ♦ ననయముఁ బ్రతి
ఆ. కోటి లేనినాడు♦ కొమరున కిప్పాటు
వలసె నకట యిది యు♦వార్య మనుచు
వేఁగె వానిచావు ♦ విని యంత జిష్ణుండు
ఖండితారివంశ♦కంధరుండు. 143

భా. అతిశౌర్యపరుఁడైన సుశర్మచేత, ఆకృష్ట = వెడలఁదీయఁబడిన, విజయతఁజేసి = అర్జునుఁడు గలవాఁడౌటచేత, అభిమన్యునకు విశేషణము. నానావిధములైన, పార్థసేనలు = పాండవసేనలు, రౌద్ర = రుద్రసంబంధమైన, వరము యొక్క యుల్లాసముచేత రాజితుఁడైనవాని, అక్షయధృతిన్ = అధికధైర్యముగలవాని, తీవ్రశక్తిచేత, నాకీశున్ = ఇంద్రునిఁ బోలినవాని, దృఢమైన రణమందు, ఉత్సేకునిన్ = అధిక్యముగలవాని, సింధునాయకున్ = సైంధవుని, మించి, ఒదుగఁగా, అలియుఁడు = అభిమన్యుఁడు, దుశ్శాసనతనజ = దుశ్శాసనకుమారుఁడైన లక్ష్మణునియొక్క, గదాహతిచేఁ ద్రుంగెను, నాదు, కోమరునకున్ = కుమారునికి, అనుచు, ఖండిత = ఖండింపఁబడిన, అరిపంక్తులయొక్క, కంధర = కంఠములు గలవాఁడు, జిష్ణుండు = అర్జునుఁడు, వేఁగెను.

రా. అతిశౌర్యులైన, పర = శత్రులచేత, సుశర్మ = మిక్కిలి సుఖమౌనట్టుగా, ఆకృష్ట = త్రిప్పఁబడిన, విజయతఁజేసి, అప్రయాసముననే రాక్షససేనల గెలిచెననుట, నానావిధములైన, అపార్థసేనలు = విరోధిరాక్షససేనలు, రౌద్రమైన యుల్లాసముచేత, అక్షయధృతిచేత, సింధునాయకున్ = సముద్రునివంటివాని, తీవ్రశక్తిగలవాని, దృఢరణోత్సేకముగలవాని, అకీశున్ = వానరుఁడైన నీలుని, "వానరః కీశః" అని అ. ఒదుగన్ = నేలలోఁదగఁగా, అలియుఁడు = ప్రహస్తుఁడు త్రుంగెను, దుశ్శాసనతను = శిక్షింప శక్యముగానివాఁడౌటచేతను, జగదాహతిని = జగత్సంహారముచేతను, ప్రతికోటిలేని, కోమరునకున్ = ఒప్పిదమునకు, అనుచు, జిష్ణుండు = జయశీలుఁడు, పంక్తికంధరుండు = రావణుఁడు, వేఁగెను.

వ. ఇట్లు శోకసంతప్తమానసుం డగునతనిం గనుంగొని. 144

రెంటికి సరి సులభము.

ఉ. ఊహ గలంగి యిట్లడల • నూరక యేటికి సాహసక్రియా
సాహసవర్తనంబుతతిఁ • జావులు క్రొత్తలె చాలు నిట్టిదు
ర్మోహ మిఁకం ద్యజింపుము స•ముత్కటశోకవిషాదహేతువై
దేహిఁ గరంబు గీడ్వడుచు • దీనతగుల్ మది నెంచి చూచినన్. 145

రా. విషాదహేతు = ఖేదహేతువైన, వైదేహిన్ = సీతను, త్యజింపుము, కడమ సులభము.

భా. దుర్మోహమును ద్యజింపుము, దీనతగుల్ = మోహాసక్తి, దేహిన్ = మనుష్యుని, కీడ్వడుచును.

క. అని పెద్దలైనయాప్తులు
దనుఁ దేర్పఁగ నున్నఁ గనుచుఁ • దలయూఁచి మనం

బునఁ ద త్తదహితనృపవ
ర్తనచింతం గినుక బలిసి ♦ రాఁ దనలోనన్. 146

రెంటికి సరి సులభము.

ఉత్సాహ. ఆదుకొన్న కావరమున ♦ నకట మనుజమాత్రుఁ డీ
మేదినిపయి సింధురాజు ♦ మీఱి వచ్చి భీమసే
నాదిబహుసహాయచయము ♦ నాఁగి చెఱుచువాఁడె హా
నాదుపట్టినట్టిచలము ♦ నగ గణింపఁ డేమియున్. 147

భా. సింధురాజు = సైంధవుఁడు, సహాయచయమును, ఆఁగి, నాదుపట్టిన = అభిమన్యుని, చెఱుచువాఁడె = కూల్చువాఁడే.

రా. సింధురాజు = సముద్రుని, మీఱివచ్చి భీమమైన సేనాదిబహుసహాయ చయమును జెఱుచువాఁడె, నాదుపట్టినట్టి = నేఁబట్టిన, చలమునున్నను, నగ = సన్నును, గణింపఁడు.

వ. అని యుగ్గడించి యందుల కేమి యన్నియుం జక్కనయ్యెడు నని రోష వేగంబున రోఁజుచు నందఱు విన ని ట్లనియె. 148

రెంటికి సమము సులభము.

క. ధృతి నేన కూల్తు నరిసం
హతిఁ బాఱఁగఁ దఱిమి తఱిమి ♦ యాసింధుమహీ
పతితలసద్బలవత్తై న
న్యతనూఖండముల జంబు ♦ కాదులు దనియన్. 149

రా. అరిసంహతిన = శత్రుసమూహమును, ఆసింధు = సముద్రపర్యంతమైన, మహీ = భూమియందు, పతిత = పడిన, కడమ సులభము.

భా. సింధుమహీపతి = సైంధవునియొక్క, తలను గూల్తును.

తే. వినుఁడు నాపంత మిదె నేఁడు ♦ వేగయుక్త
గతి నలిగి యానృపుని నేలఁ ♦ గలపువాఁడె
నలినమిత్రున స్తమయంబు ♦ నకు మునుపుగ
భానుపుత్త్రాదితత్సఖ ♦ బలముఁ దఱిమి. 150

భా. మఱియు నర్జునునివాక్యము, నేఁడు, వేగన = తెల్లవారినను, నలిన మిత్రు = సూర్యునియొక్క, ఆనృపుని = సైంధవుని, కడమ సులభము.

రా. మఱియు రాముని వాక్యము, వేగయుక్తమయినగతిచేత, నలిగ = వేడుక చేత, అమిత్రు = రామునియొక్క, అస్తమయంబునకున్ = నాశనమునకు, మునుపుగ,

భానుపుత్త్రాదిః = సుగ్రీవుఁడు మొదలుగాఁగల, తత్పక్ష = ఆరామునకు సహాయమైన, "పక్షః పార్శ్వగరుత్సాధ్యసహాయబలభిత్తిషు" అని వి. బలమునుదలఁచి, అన్యపునిక్ = ఆరామునిని, కడమ సమము.

తే. ఏఁ గడఁగి యిట్లు గావింప • నేనిఁ బెలుచఁ
జత్తు రుగ్రాజిభాసుర • జ్వలనమునకు
శలభతవహించి యాస్మాక • సైన్యపతులు
విద్విషత్సైనికులు సము • ద్వీక్షఁ జూడ. 151

రా. అస్మాక = మనసంబంధులైన, సైన్యపతులు, ఉగ్రాజియు నెడి భాసురమైన, జ్వలనమునకుక్ = అగ్నికి, శలభతవహించి, సముత్ = సంతోషయుక్తమైన, వీక్షక్ = దృష్టిచేత, విద్విషత్ = ఆరామునియొక్క, సైనికులు చూడఁగాఁ జత్తును, ఇంకఁ దన వల్లఁగాని జయము రాదనుట.

భా. అస్మాకసైన్యపతులును విద్విషత్సైనికులును, సముద్వీక్షఁ జూడక్ = తల లెత్తిచూడఁగాననుట, రుక్ = శత్రులయొక్క, రాజి = పంక్తులచేత, భాసురమైన జ్వలనమునకు, కడమ సులభము.

వ. అని పలికి పలికినట్ల బెట్టిదంపుఁ బెంపుసొంపు నొంపిరిన వ సన్నద్ధుండై యుద్ధయాత్ర గావించి యావీరకంఠీరవుం డకుంఠవిక్రమోత్సేకంబున ననేకఘోరాజనవిస్తారదారుణంబుగాఁ బన్నినపరబలవ్యూహంబునందు సాహసోల్లాసభాసితశరాసనకళావిశేషంబున నీసు నెంపుచుం దెఱపి గొని రథంబు వఱపించి యొఱపుపఱపున నడ్డగించుపగఱ యొడ్డుగడ్డు ఱికి చించుకొని తనతోన చొచ్చునిచ్చలంపు జిచ్చరిక చాలక యక్కడక్కడం దలపడి వెలివెలిన పోరునిజయోధవీరులకు దూరదృశ్యమాన కేతనద్యోతనంబునం బ్రీతి యొసంగుచు నిశాతనిశితశరవ్రాతపాతంబులచేత భూతలంబున నవిరళంబుగా నొరగినవారికుంభిశతాంగశకలంబులచేత వికలత్వంబు నొందక యమందస్యందనప్రచారంబు సారథ్యాశ్చర్యచర్యామహిమమహనీయహరిసైన్యఘనోద్దీపితాటోపంబై యేపుచూపం బ్రతాపంబు మెఱసి రణవిహారణరణరణికవిజృంభణాస్తంభసంభ్రమబంభ్రమ్యమాణచండకోదండదండమండలీకృతావినాభావసుభగంభావుకశరప్రయోగవేగచాతుర్యాశ్చర్యదర్శిజయగయుగళవిగళితాగళితజయదర్పవిభవుం డగుచు నభినవపరణిన సువడించె నప్పడప్పరబలంబునందుఁ గొందఱు. 152

రా. కరువలిపట్టిన్ = హనుమంతుని, నొంచెను, కడమ సరి సులభము.

క. నొంచి తదవసరజాతా
చంచలఘనమన్యువహ్ని ♦ సంతతిఁ దనుఁ గా
రించుచు నపు డెంతయు నల
యించుమహాశత్రుభీము ♦ ని ట్లని పలికెన్. 164

రా. తదవసర = ఆసమయమందు, జాతమైన, అచంచల = స్థిరమైన, ఘనమన్యున్ = అధికకోపముగలవాని, మహాశత్రులకు, భీమున్ = భయంకరుఁడైనవాని, వహ్నిసంతతిన్ = నీలుని, పలికెను.

భా. ఘనమన్యు = అధికశోకముగలవాఁడు, "మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి" అని అ. వహ్నిసంతతిన్ = అగ్నిసమూహముచేత, తనున్ = తనశరీరమును, కారించుచున్ = తపింపఁజేయుచు, అలయించు = శోషిలఁజేయుచున్న, తనశోకవహ్నిచేతఁ దానే తప్పుఁడగుచున్నవాని నను, భీము నిట్లని పలికెను.

క. కానలఁ గాయలుఁ బండ్లు న
నూనముగా మెసఁగి బ్రతుక ♦ కోరి నీలా
వానరునకు నీకును గుఱి
యైనను మద్బలము నోరయ ♦ నర్హం బగునే. 165

భా. కోరి = తుచ్ఛుఁడా, నీలావు = నీబలిమి, అనరునకున్ = ఆయర్జునునకును, నీకును గుఱియైనను, కడమ సులభము.

రా. నీలా-సంబుద్ధి. వానరునకు నీకును = కోఁతియైన నీకును, గుఱియై = కనిపించుకొని, ననున్ = నన్నును, మద్బలమునుఁ, ఒరయన్ = చెనకుటకు, అర్హంబగునే.

చ. ఒరయుటకున్ ఫలంబు దగ ♦ నొందితి పోమ్మని యమ్మహాభుజుం
బరుసపుమాటలన్ దహన♦బాణహతిన్ హృదయంబు సాల నొం
చి రహితచేష్టుఁ జేసి విడి♦చెన్ నికటంబున నయ్యెడన్ రిపు
స్ఫురణకృశానుజక్రియలు ♦ సూచుచు రామునితమ్ముఁ డెంతయున్.

రా. పొమ్మని = చత్తువుగాకయని, మాటలన్ = మాటలచేతను, దహనబాణ = అగ్నేయాస్త్రముయొక్క, హతిచేతను హృదయంబును, నొంచి = భేదించి, అమ్మహాభుజున్ = నీలుని, రహితచేష్టునిఁజేసి విడిచెను, అయ్యెడను, రిపు = రావణునియొక్క, స్ఫురణ = స్ఫూర్తిని, కృశానుజ = అగ్నివల్లఁబుట్టిననీలునియొక్క, క్రియలు = మూర్ఛాచేష్టలను, చూచుచు, రామునితమ్ముఁడు = లక్ష్మణుఁడు, ససంభ్రమాకులుండై యని ముందరి కన్వయము.

భా. పరుషప్రమాటలు, అను=అనెడి, దహనమునకుయొక్క-రాణ బాణముయొక్క యీ హతిచే నొంచి విడిచెను, నికటంబునఁ=అసమీపమునందే, భూరిశ్రవః=భూరిశ్రవసుప్రతాపముచేత, కృశ=క్షీణములైన, అనుజప్రియులు=సాత్యకిచేష్టలను, చూచుచు, రాముని=బలరామునియొక్క, తమ్ముఁడు=కృష్ణుఁడు, కడమ సులభము.

వ. ససంభ్రమాకులుండై. 167

తే. చూడు మటు నరవరజయస్ఫూర్తి నార్చె
వైరిసేన భూరిశ్రవోదారుణరణ
మహిమదనుజబలశ్రీలు మడఁగ నింత
టను రిపుఁగరంబు దెగవ్రేయుటకుఁ గీడు. 168

భా. కృష్ణుండర్జునునకుమాట, చూడుమటు, నర=అర్జునా, భూరిశ్రవః=భూరిశ్రవసునియొక్క, దారుణమైన, రణమహిమ=యుద్ధభూమియందు, మదనుజ=నాతమ్ముఁడయిన సాత్యకియొక్క, బలశ్రీలు, మడఁగన్=అణఁగిపోఁగా, వైరిసేన యార్చెను, ఇంతటను, రిపు=శత్రువైనభూరిశ్రవసునియొక్క, కరంబు=హస్తమును, తెగవ్రేయుటకు కీడు.

రా. లక్ష్మణుఁడు రామునితో ననెడుమాట, నరవర=పురుషశ్రేష్ఠా. భూరి=అధికములైన, శ్రీవోదారుణ=శ్రవణభయంకరమైన, రణ=శబ్దముయొక్క, "రణో స్త్రీ యుద్ధశబ్దయోః" అని రత్నమాల. మహిమన్=అధిక్యముచేత, వైరిసేన,ఆర్చెను=మోగెను, దనుజబల=రాక్షసబలముయొక్క, శ్రీలు=విలాసములు, మడఁగన్=అడఁగునట్లుగా, రిపున్=రావణుని, కరంబు=మిక్కిలి, తెగవ్రేయుటకుగీడు, వ్యాఖ్యానముందు క్రమమునకు లక్షణ మిమడదని తోఁచునెడ - కరము దెగునట్టు శత్రునివ్రేయుటకు కీడని యన్వయింపనగు.

తే. అనుచుఁ దా నన్నమాటఁ జేకొని తడయక
ఘనభుజుండు సుమిత్రానందనుఁడు జిష్ణుఁ
డరిఁ గరము గుంటుపడ నేయ ననుజుఁగెలుప
గాంచి మోదించె నరత నటించుచక్రి. 169

రా. అనుచుఁదాను, అన్నమాటను, రామునిమాటను, చేకొని=అనుమతిఁ బుచ్చుకొనియనుట, సుమిత్రయొక్కనందనుఁడు=లక్ష్మణుఁడు, నరతను=మనుష్యత్వమున, నటించుచక్రి=రాముఁడు, కడమ సులభము.

భా. అనుచు, తానన్నమాటను, తానాడినమాటను, చేకొని, సుమిత్రనందనుఁడు=బంధుప్రియుఁడు, జిష్ణుఁడు=అర్జునుఁడు, అరి=భూరిశ్రవసునియొక్క, కరం

బును, కుంటుపడ నేయుక = తెగ కోయుచుంగా, అరటక = సమీపమున, నటించు=నటించెడి, చక్రి=కృష్ణుండు, మోదించెను, ఈపద్యమునందు గరము కుంటుపడునట్లు అరిని నేయనని యన్వయింపందగు.

వ. మఱియుం దద్రణాం బతిభయంకరం బయి ప్రవర్తిల్లె. 170

రెంటికి సరి సులభము.

ఉ. అంతట రామతమ్ముండు దిగంతసమీపగుం డైనయట్టిభా
స్వంతుతెఱంగు గాంచి తనశత్రునికాయము సొంపు మీఱ న
త్యంతము నేసి యేసి తమదగ్రశరంబుల రేసి రేసి య
శ్రాంతతం బోరుజిష్ణురిపుసత్త్వము నారయుచుం మనంబునన్. 171

భా. రాముతమ్ముండు=కృష్ణుండు, భాస్వంతు = సూర్యునియొక్క, తెఱంగు గాంచి, ఇంతటినుండియర్జునవ్యాపారము, జిష్ణుని=అర్జునుని, రిపు=కర్ణాదులయొక్క, సత్త్వము నారయుచు, తనలో ననుకొనుమాట, కడమ సులభము.

రా. రామతమ్ముండు = లక్ష్మణుండు, భాస్వంతు తెఱంగు = రక్తవర్ణమునసుట, గాంచి=పొంది, శత్రుని=రావణునియొక్క, కాయముసొంపుమీఱంగాక=శరీరము రక్తమయముగునట్లుగాననుండి, జిష్ణురిపు=రావణునియొక్క, సత్త్వము నారయుచును మనంబున లక్ష్మణుం డెంచుకొనెడుమాట.

తే. సమదరోషాహితుల ఘోరసాయకముల
వానరానీకమును మున్నుగా నఱుకుచు
గెలిచె భానుసుతాదియోధుల నరాతి
విపులభుజశక్తి కొదగాన వెనకిట్టెన. 172

రా. సమదరోషాహి=కూరసర్పములే, తుల=పోలికగాంగల, ఘోరసాయకములచేత వానరానీకమును=వానరసమూహమును, భానుసుతాది=సుగ్రీవుండు మొద లయిన, అరాతి=రావణునియొక్క, కడమ సులభము.

భా. సమదరోషాహితుల = కూరశత్రువులయొక్క, సాయకములవాన = బాణవర్షమును, రానీక, నర=అర్జునులయొక్క, అతివిపుల, కొదగానక = కొదవం గానను.

తే. హరులు దగదొట్టిమొలంగలే వనినవాజి
తృష్ణ వారించె నిపు డయతిప్రతాపుం
డద్భుతంబుగ నవనిశాతాస్త్రనిహతి
ద్రొచ్చి కీలాలములు వెల్లిగొన వెలార్చి. 173

భా. వారులు=గుఱ్ఱములు, అనిన, కీలాలములు వెల్లిగొనుచుండుగా, అవనిన్=భూమిని, శాత=వాఁడియైన, అస్త్రనిహతిన్=బాణప్రయోగముచే, గ్రొచ్చి=భేదించి, వాజితృష్ణ=గుఱ్ఱాలయొక్క, దప్పిని, వారించెను.

రా. హరులు=వానరులు, దగదొట్టి, అనిన్=యుద్ధమందు, మెలఁగ లేవు. క. 'స్థావరతిర్యక్పదముల, కెవరవునఁ గ్రియలు దలఁప నేకవచనముల్, దేవమనుష్యాది క్రియ, భావింపఁగ నేకవచనబహువచనంబు' అని యాంధ్రభాషాభూషణము గనుక హరులు మెలఁగలేవని ప్రయోగము. నవమైన, అజితృష్ణన్=తిరుగయుద్ధముసేతునపేడు కాంక్షను, వారించెను=అణఁచెను, ఈయతిప్రతాపుఁడు=రావణుఁడు, అత్యద్భుతంబుగన్=తాకును వెరఁగవునట్లుగా, నవ=వింతలై, నిశాత=తీక్ష్ణములునైన, అస్త్ర=దివ్యాస్త్రములయొక్క, శానరప్రయుక్తిపర్వతములనన్నియు నుగ్గుచేసినవిగనుక, నిహతిన్=ప్రహారముచేత, గ్రొచ్చి=గుదులుగాపొడిచి, కీలాలములు=నెత్తురులు, "శోణితేంభసి కీలాల"మ్మని అ. వెల్లిగొన వెలార్చి, సరిలేక వారించెనని క్రిందటి కన్వయము.

సీ. మును పిమ్మహాయోధు ♦ ఘనసంగరోత్సాహ,
సన్నాహసంపత్తి ♦ విన్నది మొద
లా ప్తసేనాదిస ♦ హాయసంగత్యవి,
రతినిబిడౌజుండు ♦ రాజరాజు
సింధురాజు బ్రదుకు ♦ నెడకుండ రక్షించు,
కొనుటకు నతియత్న ♦ మునఁ బరఁగుట
డెలిసియు నిబ్బలా ♦ ధికుని జయద్రథు,
సద్యోవధార్హునిఁ ♦ జంపుటకును
తే. బ్రతినయం బే నొనర్పక ♦ పార్థబాణ
ములనె ప్రొద్దు గ్రుంకెడుదాఁకఁ ♦ జోరు జరుపు
చున్నవిజయహాని జనింప ♦ కున్నె యకట
శత్రునకు దర్పకాల మై ♦ సత్త్వ మెక్క. 174

రా. మునుపు=పూర్వమందు, ఇమ్మహాయోధు=రావణునియొక్క, సంగర=యుద్ధమందుఁగల, అవిరతిని=ఎడతెగకుండుటచేత, బిడౌజుండు=ఇంద్రుఁడును, రాజరాజు=కుబేరుఁడును, సింధురాజు=వరుణుఁడును, అతియత్నమునఁబరఁగుట=ప్రచ్ఛన్నులై యుండుటనుట, తెలిసియు, జయత్=సర్వోత్కృష్టత్వమున వర్తింపుచున్న, రథున్=రథముగలవాని, సద్యోవధార్హునిన్=ప్రొద్దుగ్రుంకకమును పేచంపఁదగిన రావణుని, చంపుటకు, ప్రతినయంబు=యుక్త్యంతరమును, ఒనర్పక, అపార్థ=నిరర్థకము

లైన, బాణములచేతనే, శత్రునకు దర్పకాలమై సత్త్వమెక్కన్ = రాక్షసులకు రాత్రి దర్పకాలముగనుక, కడము సులభము.

భా. ఇష్టమోఘు=అర్జునునియొక్క, సంగర=ప్రతిజ్ఞచేతనైన, "ప్రతిజ్ఞాజిసంవిదాపత్సుసంగరః" అని అ. అత్తసేనాదికర్ణాదిబలములయొక్క, సంగతియొక్క, అవిరతిన్=ఉడుగమిచేత, నిబిడౌజుండు=నిబిడమైన తేజముగలవాఁడు, రాజరాజు=దుర్యోధనుఁడు, జయద్రథున్=సైంధవుని, పార్థ=అర్జునునియొక్క, విజయహాని=అర్జునునికి గెలుపు, కడము సులభము.

వ. అని తలపోసి. 175

తే. కరము భానుబింబము మాయఁ ♦ గప్పె నభము
నంబకములరాగమునఁ బెం♦పారుచూడ్కిఁ
బ్రతిభటుఁడు సూచి నరుఁ డింక ♦ వ్రగ్గ కెట్టుఁ
బూన్కి విడఁ డని సంరంభ♦మును వహింప. 176

భా. అని తలపోసి=కృష్ణుఁ డీలాగు విచారించుకొని, అంబకముల=నేత్రములయొక్క, రాగమునన్=అనురాగముచేత, ప్రతిభటుఁడు=సైంధవుఁడు, నభమును=ఆకాశమును, చూచి సంరంభమునువహింపఁగా, మాయన్=మాయచేత, భానుబింబమును గప్పెను.

రా. అనితలపోసి=లక్ష్మణుఁడీలాగువిచారించుకొని, రాగమునఁబెంపారుచూడ్కిన్=ఎఱ్ఱనైనచూడ్కిచేత, ప్రతిభటుఁడు=రావణుఁడు, చూచి, నరుఁడు=మనుష్యుఁడు, పూన్కివిడఁడని సంరంభంబును వహింపఁగా భానుబింబము, మాయన్=మాగుఁడువారునట్టుగా, అంబకములన్=బాణములచేత, నభముఁ గప్పెను.

వ. ఇట్లు గప్పిన. 177

సీ. మదిలోనమిత్రాస్త♦మయకాంక్ష మిక్కిలిఁ,
గలిమిఁ దద్దిశ నంబ♦కప్రయుక్తి
సలుపుచుఁ దత్కాల♦చావలోపహతాత్మ,
రక్షణుం డగువానిఁ ♦ బ్రచురబంధు
సింధురాజును బలో♦ర్జితు మేఘనాదగు,
రున్నతిక్రియాసహా♦యూర్జితభీమ
సేనానిమాత్రో♦రుసింహనాదములచే,
నతివిశ్రుతంబుగ ♦ నాక్రమించి

తే. బిట్టు సమయించె ధృతిఁ బాక♦భేదిముఖ్య
ఖేచరులు గన్నులారంగఁ ♦ జూచి మెచ్చ

సప్రగల్భరామావర • జప్రయుక్త
విడియపటుశరవ్యాపార • విలసనంబు. 178

రా. మదిలోను, అమిత్రాస్తమయ = శత్రునాశమందుఁగల, కాంక్ష = అపేక్ష, మిక్కిలి, కలిమిన్ = కలిగియుండుటచేత, తద్దిశన్ = అలక్ష్మణుఁడుండెడుదిక్కున, అంబకప్రయుక్తి = బాణప్రయోగమును, తత్కాల = ఆయుద్ధకాలమందు, చాపలోప = విల్లువోవుటచేత, హతమైన, యాత్మరక్షణుండగువాని, ప్రచురబంధు = అధికబంధువయిన, సింధురాజును = సముద్రుఁడుగలవాని, బలోర్జితుని, మేఘనాదగురున్ = రావణుని, "అనచిచ" యనుసూత్రమున భారతార్థమందును న్యక్క్రియాశబ్దాదిని నకారపుఁబొల్లున్నది. న్యక్క్రియా = రావణుని చేతితిరస్కారమును, అసహ = ఓర్వని, ఘోరములునై, భీమ = భయంకరములునయిన, సేనా = వానరసేనలయొక్క, అతిఘోరరు = మిక్కిలి విరివియైన, సింహనాదములచేత, అతివిశ్రుతంబుగన్ = మిక్కిలిఁ బ్రసిద్ధముగునట్టుగా, ఆక్రమించి, సప్రగల్భుఁడైన, రామావరజ = లక్ష్మణుని చేత, ప్రయుక్త = ప్రయోగింపఁబడిన, విజయమందు, పటు = సమర్థములైన, శరములయొక్క వ్యాపారవిలసనంబు, ధృతిన్ = రావణుని ధైర్యమును, సమయించెను.

భా. మిత్ర = సూర్యునియొక్క, తద్దిశన్ = అసూర్యాస్తమయదిక్కునందు, అంబకప్రయుక్తి = దృగ్వ్యాపారమును, "అంబకం నేత్రశరయోః" అని వి. తత్కాల మందలిచాపలముచేత, ఉపహత = చెఱుపఁబడిన, ఆత్మరక్షణఁగలవాఁడగు వాని, ప్రచురబంధున్ = ప్రచురబంధువులుఁగలవాని, సింధురాజును = సైంధవుని, మేఘనాద = మేఘధ్వనియొక్క, గురున్యక్క్రియా = అధికతిరస్కారమందు, సహ = సమర్థములునై, ఘోరములునైనభీమసేనునియొక్క, సింహనాదముల చేతనాక్రమించి, ధృతిన్ = సంతోషముచేత, "ధృతిర్యోగాంతరే ధైర్యే ధారణాధ్వరతుష్టిషు" అని వి. పాకభేదిముఖ్యఖేచరులు = ఇంద్రాది దేవతలు, మెచ్చఁగా, రామావరజ = కృష్ణుని చేత, ప్రయుక్త = ప్రేరేపఁబడిన, విజయునియొక్క పటుశరవ్యాపారవిలసనంబు, సింధురాజును సమయించెనని యన్వయము.

తే. సరగున బునః ప్రకాశిత • చండధాముఁ
డగుచు విజయప్రతిజ్ఞచో • ప్పవియ కుండ
నిలిపె నాసురకులవైరి • నిజవిచిత్ర
శక్తి నట్లుము న్నేచిన • శత్రు నడఁచి. 179

భా. పునః ప్రకాశిత = తిరుగాఁ బ్రకాశింపఁజేయఁబడిన, చండధాముఁడగుచున్ = సూర్యుఁడుగలవాఁడై, అసురకులవైరి = కృష్ణుఁడు, కడను సులభము.

రా. పునః ప్రకాశితమైన, చండధాముఁడవుచున్ = తీవ్రప్రతాపముగలవాఁడై, నిజప్రతిజ్ఞచొప్పు = శత్రుసంహారము చేసెదనని లంకలో నాడుకొన్న ప్రతిజ్ఞచొప్పు, అదియుఁగాక, ఆ, సురకులవైరి = రావణుఁడు, నిజ = తనయొక్క, విచిత్రమైన, శక్తిన్ = శక్తియను బాణమును చేత, శత్రున్ = లక్ష్మణుని, అడఁచి = పడవేసి, కడమ సులభము.

వ. అప్పుడు. 180

మ. ననుమేచాయులనామకూర్తియనుజన్మున్ బాధ స్వప్నంబునం
గన కొప్పారెడుపుణ్యమూర్తిఁ బ్రియు నుగ్రద్వేషిచే నివ్విధం
బున నేయించి మునుంగఁ జేసితిఁ గదున్ మూర్ఛాబ్ధిలో నక్కటా
యనుచున్ రాజులరాజు గుందె రవిపుత్రాద్యుల్ దనుం దేర్పఁగన్.

రా. అనుజన్మున్ = లక్ష్మణుని, ప్రియున్ = ప్రియుఁడైనవాని, అనుచు, రాజులరాజు = రఘుపతి, రవిపుత్రాద్యులు = సుగ్రీవాదులు, తేర్పఁగాఁ గుందెను.

భా. మున్ = ఇటకుమును పెన్నఁడును, బాధన్ = దుఃఖమును, స్వప్నంబునన్ = స్వప్నమందైనఁగాని, కనకయొప్పారెడుపుణ్యమూర్తియయినవాని, అనుజన్ = చెల్లెలైనమనస్సలను, ప్రియున్ = పతిని, ఇవ్విధంబున, ఏయించి = చంపించి, మూర్ఛాబ్ధిలో, అనుజను మునుంగఁజేసితినని యన్వయము, అనుచు, రాజులరాజు = దుర్యోధనుఁడు, కుందెను.

వ. తదనంతరంబ తద్దయు నుద్దీపితం బగుకోపాటోపంబున 182

ఇంటికి సరి సులభము.

క. వాయుజవనచరవాహనుఁ
డై యేపున నిజచమూచయంబు గడచి రాఁ
బోయెఁ బరిపంథిబలము న
పాయము వొందింతు నేన యనిశమకమునన్. 183

భా. వాయుజవన = వాయువుభంగి వేగముగలవై, "ప్రజవీజవనోజవః" అని యమ. చర = చరించెడి, వాహనుఁడై = అశ్వములుగలవాఁడై, పరిపంథిబలమున్ = శత్రుసేనను, కడమ సులభము.

రా. వాయువుకంటె నడిచెడి చరము వాహనముగాఁ గలవాఁడై, పరిపంథి = రాజుని యొక్క, బలమున్ = లావును.

క. ఆవీరుఁడు మును నవశా
ఖావలిఁ బవనసుతుఁ గొంచి ♦ యాత్మబలజయ
శ్రీ వెలయించిన నంతయు
వైవస్వతసంతతిన్నృప♦వర్యుఁడు గినిసెన్. 184

రా. ఆవీరుఁడు=ఆ పరిపంథి-రావణుఁడు, పవనసుతున్=హనుమంతుని, నృపవర్యుఁడు=రాముఁడు.

భా. ఆవీరుఁడు=దుర్యోధనుఁడు, పవనసుతున్=భీముని, నృపవర్యుఁడు=ధర్మజుఁడు, కడమ సరి.

ఉ. ఈవిధి నల్గి యానృపతి ♦ యేయుశరంబులఁ దద్విరోధి దాఁ
జేవ దొఱంగి సాధనవి♦శేషవిహీనతఁ జెంది కుందె మూ
ర్ఛావృతిచేత మే నెఱుఁగ ♦ కంతటఁ దత్ప్రతిబోధలబ్ధిచే
భావములోఁ గలంక చొరఁ ♦ బాఱెఁ దదీయుల కార్తి హెచ్చఁగన్. 185

భా. ఆనృపతి=ధర్మరాజు, ఏయుశరంబులచేత, తద్విరోధి = దుర్యోధనుఁడు, మే నెఱుఁగక, కుందెనని క్రిందికన్వయము. తత్=ఆ మూర్ఛావృతియొక్క, ప్రతిబోధలబ్ధిచేన్=ఎఱుక కలిమిచేత, ఆతని మూర్ఛ తెలియుటచేతననుట, తదీయులకున్=కర్ణాదులకు, భావములో, కలంక=అలుకు, చొరఁబాఱెనని క్రిందికన్వయము.

రా. ఆనృపతియేయు=రాముఁడు వేసెడి, శరంబులచేత, తద్విరోధి = రావణుఁడు, కుందెను, తత్ప్రతిబోధలబ్ధిచేన్=అమూర్ఛ తెలియుటచేత, భావము, లోఁగన్=చిన్నఁబోఁగా, తదీయులకున్=లంకనుండెడివారికి, ఆర్తి హెచ్చఁగాను, లంకను చొరఁబాఱెను.

ఆ. అంతలోఁ బ్రదీప్త ♦ మైనయక్షపితశ
క్తిని గతంబు మూర్ఛ ♦ మునిఁగినట్టి
రాకొమరుఁడు లేచి ♦ రణమత్తుఁ డయ్యెఁ గూ
ల్చినయతండు వెఱఁగు♦నను మునుంగ. 186

రా. అక్షపిత = అక్షునితండ్రియైనరావణునియొక్క, శక్తిని = శక్తియనెడు నాయుధముచేత, మూర్ఛమునిఁగినట్టిరాకొమరుఁడు=లక్ష్మణుఁడు, రణమత్తుఁడయ్యెను.

భా. అక్షపిత=చెఱుపఁబడనటువంటి, శక్తిని=బలముచేత, లేచి యన్నందుకన్వయము, రణమందు, మత్తుఁడయ్యెన్=అన్యవిచారము లేనివాఁడాయెను.

తే. తెలివి చేకొని యతఁ డంతఁ ♦ బలువురఁ గడుఁ
జేరు కలయట్టితనయోధ♦వీరవరుల

నుక్కు మడఁగఁ దత్తద్వంద్వ ♦ యుద్ధవిధిని
బిరుసులై రిపు లడఁచుచుఁ ♦ జేర్చు టరసి. 187

భా. తెలివిచేకొని = మూర్ఛదేలి, అతఁడు = దుర్యోధనుఁడు, తనయొక్క యోధవీరవరులను దత్తద్ద్వంద్వయుద్ధవిధిచేత, రిపులు = పాండవులు, అడఁచుచుఁ జేర్చుట = జయించుటవసుల, అరసి = చూచి, పనిచెనని ముందరిపద్యమున(ఁ) గ్రియ.

రా. తెలివిచేకొని = వివేకము దప్పకొని, అతఁడు = రావణుఁడు, కడమ సులభము.

వ. ప్రతివిధానం బన్వేషించి. 188

ఆ. అతివిశాలధృతిమ ♦ హాద్రిసిభానుజు
బహురణప్రయత్న ♦ భరవినిద్రుఁ
జేసి యరులఁ ద్రుళ్లు ♦ చెఱుపఁ బంచెద నని
యాత్మ నెంచి యతని ♦ నట్ల పనిచె. 189

రా. అతివిశాలధృతిగలవాని, అద్రినిభుఁడైన, అనుజుని = కుంభకర్ణుని, బహురణ = పెక్కు మోఁతలయొక్క, "రణేరణః" అని అ. ప్రయత్నభరముచేత, వినిద్రుని = మేల్కొన్నవానిఁగా, చేసి, అట్ల = అయించినప్రకారమునసే, పనిచెను.

భా. అతివిశాలధృతిచేత, మహాద్రిసి = అద్రినిబోలినవాని, భానుజుని = కర్ణుని, రణ = యుద్ధముయొక్క, ప్రయత్నభరమందు, వినిద్రుని = జాగరూకుని, చేసి పనిచెను.

వ. పనిచిన నతండును నతిభయంకరసన్నాహంబుతోడ నాహవక్రీడకు
నురువడించె నప్పుడు తత్పరివారంబు. 190

రెంటికి సరి సులభము.

చ. ప్రకటత నేఁడు నీ వనిభ ♦ రంబు వహించితె కించిదంచిత
భ్రుకుటివిమా క్తికీకృతవి ♦ రోధివఘూకుచకుంభకర్ణ యూ
ఙ్కిటులు భీష్మరోషమునఁ ♦ జేరక తద్దశవాసరంబు లూ
రక చనఁ జేసి తక్కట తి ♦ రంబుగ మ మ్మిఁక నైనఁ గావవే. 191

భా. పరివారము కర్ణునితో ననెడుమాట, కించిదంచితమైన, భ్రుకుటి = బొమముడిచేతనే, విమాక్తీకృత = హారవిరహితములుగాఁ జేయఁబడిన, నిరోధివఘూ = శత్రుస్త్రీలయొక్క, కుచకుంభములుగలవాఁడా, కర్ణ = సంబుద్ధి. భీష్మునియందలి రోషముచేత, తత్ = అభీష్మునియొక్క, దశవాసరంబులు = యుద్ధదినములు పదింటిని, చనఁజేసితివి, ఇఁకనైనఁ గావవే.

రా. విమాత్రికీకృతములైన విరోధివధూకుచములు గలవాఁడా, కుంభకర్ణ=సంబుద్ధి. తల్=అనుపపత్తిదైన, గరిష్ఠ=అస్తచల-నిద్ర చేతననుట, వాసరంబు లూరక చనఁజేసితివి, కడమ సరి.

చ. నరుఁ డని లెక్క సేయఁడు మనంబున శాత్రవు నస్త్రహత్తుచే
యురణముఁ బెక్కుచోట్లఁ గనియుర్వ మననాయకుఁ డేమిచెప్ప ని
ద్దురమునుమున్నుగాఁ దెలిపి తోడుగ నిన్నటు లైనఁ దేక యి
ట్లరికృతభీష్మహాని ననయంబును దుర్బలుఁ డయ్యె నక్కటా. 192

రా. నరుఁడని=మనుష్యుఁడని, మననాయకుఁడు=రావణుఁడు, నిద్దుర=నిద్రను, మునుమున్నుగాఁదెలిపి, భీష్మ=భయంకరమైన, హానిచేత, కడమ సులభము.

భా. నరుఁడు=అర్జునుఁడు, అనిక=యుద్ధమందు, శాత్రవుని లెక్క సేయఁడు=ఎటువంటిశత్రువునైనఁ దృణీకరించుననుట, మననాయకుఁడు=దుర్యోధనుఁడు, ఇద్దురమును=ఈయుద్ధమును, మున్నుగాఁ దెలిపి నిన్నటులైన, తేక=యుద్ధమునకుఁ దోడు కరాక, భీష్మునియొక్క హానిచేత దుర్బలుఁడయ్యెను, కడమ సరి.

వ. అని మఱియుం దమదొరలచావు లగ్గలించి యిట్టి యన్నియు మన
ప్రభువునకుం బ్రభవించుట నీయనాదరంబునం జేసి కాక నీవు గావల
యునని యొనర్చిన నని మిషలకయిన ననివార్యంబు గాదె యని ప్రస్తు
తించుచుఁ బరివేష్టించి యుత్సాహంబు దీపింపం జేయఁ బెంపొంది
యమందవిక్రమంబున నెందును నెదురులేక యాకసిందిజోదుపరబలం
బుల నేలంగలపుచు బలువు పొలుపు దెలుపుచుండె నప్పుడు. 193

రెంటికి సరి సులభము.

సీ. ప్రత్యర్థిభద్రవారణఘటోత్కచలన,
త్కంఠీరవముఁ బోలెఁ గడుఁ బొదలెడు
నీవీరుఁ గుదియించు కావుము మనసేన,
ననుహరిసార్థవాక్యములు రవిజుఁ
గలపడఁ దెలుపుఁగఁ దన యానిశాటుఁ డం,
గదధర్మనందనగంధవహజ
నాసత్యసుతచమూబాధాదికపులక,
స్ఫూర్తికారణ మైన పొలుపుతోడ
తే. దివసనాయకుపట్టిపైఁ గవిసి తత్ప్ర
హారయత్నంబు వైఫల్య మందఁ జేసి

దివ్యబాణచక్రప్రాస◆తీక్ష్ణశక్తి
శూలముఖ్యప్రయోగవి◆స్ఫురణ నెరపె. 194

భా. కృష్ణుఁడనెడుమాట, ప్రత్యర్థిభద్రవారణ=శత్రుశుభముల నివారించెడువాఁడా, ఘటోత్కచ=సంబుద్ధి. లసత్=ఒప్పుచున్న, కంఠీరవముఖితిన్=సింహముఖంగిని, పాదలేదు నీవీరున్=కర్ణుని, కదియుఁడి యనసేనఁగావుము, అను=అనెడి, హరి=శ్రీకృష్ణునియొక్క, సార్థ=ప్రయోజనసహితములైన, వాక్యములు, రవిజున్=కర్ణుని, తలపడఁ దెలుపునంతన, అనిలాటుఁడు=ఘటోత్కచుఁడు, అంగదన్=వేసుకచేత, ధర్మనందనుఁడును, గంధవహజ=భీముఁడును, నాసత్యసుత=నకులసహదేవులును, చమూనాథ=ధృష్టద్యుమ్నుఁడును, ఆదిక=మొదలుగాఁగలవారికి, పులకస్ఫూర్తి=రోమాంచమునకు-సంతోషాతిశయమునకనుట, కారణమైన, పాలుపులోదన్=వికాసముతోడ, దివసనాయకుపట్టిపైన్=కర్ణునిమీఁద, కవిసి, ప్రాస=ఈఁటెలును, "ప్రాసస్తుకుంతః" అని అ. శూలమును, ముఖ్య=మొదలుగాఁగల యాయుధముల యొక్క, ప్రయోగవిస్ఫురణను నెరపెను.

రా. ప్రత్యర్థి=శత్రువులనెడి, భద్రవారణ=మత్తేభములయొక్క, ఘటా=సమూహములయందు, ఉత్కచ=వేడుకగలవాఁడై, లసత్=లంఘించుచున్న, సత్కంఠీరవము రీతిని, అను=అనెడి, హరిసార్థ=వానర సమూహముయొక్క, "సంఘసార్థౌ" అని అ. రవిజున్=సుగ్రీవుని, అంగద=అంగదుఁడును, ధర్మనందన=సుషేణుఁడును, గంధవహజ=హనుమంతుఁడును, నాసత్యసుత=మైందద్వివిదులును, చమూనాథ=నీలుఁడును, ఆది=ఆదిగాఁగల, కపులకు, అస్ఫూర్తికారణము=విచారహేతువు, దివ్య=దేవతలయొక్క, బాణచక్ర=బాణసమూహముయొక్క, ప్రాస=పోమొత్తుటయందు, తీక్ష్ణమైనశక్తిగల, శూలముఖ్య=శూలశ్రేష్ఠముయొక్క, కడమ సరి.

వ. అతండును దానికిఁ జలింపక సుస్థిరుండయ్యె నప్పుడు. 195

రెంటికి సరి సులభము.

తే. అంతరమునంద యాశుగ◆సంతతిపడి
నందికొని త్రుంచె దైత్యేరి◆తాయుధమును
దనుజుఁ డపరిమేయపలాశి◆ఘనశిలాభి
హతి నినజు నుగ్రమన్యుమూ◆ర్ఛితునిఁ జేసె. 196

రా. అంతరమునంద=నడుమనే, ఆశుగసంతతి=హనుమంతుఁడు, దైత్య=కుంభకర్ణునిచేత, ఈరిత=ప్రయోగింపఁబడిన, ఆయుధమును=శూలమ్మును, త్రుంచెను, అపరిమేయపలాశి=అధికమాంసభక్షకుఁడు, దనుజుఁడు=కుంభకర్ణుఁడు, ఉగ్రమన్యున్=అధికకోపముగలవాని, ఇనజున్=సుగ్రీవుని, మూర్ఛితుని జేసెను.

భా. ఆశుగసంతతి=బాణసమూహముయొక్క, వడిన్=వేగముచేత, అందికొని=పొదిగి, హైడింబ్యు=ఘటోత్కచునిచేత, ఈరిత=ప్రయోగింపఁబడిన, ఆయుధమును=ఆయుధములనన్నిటిని, త్రుంచెను, దనుజుఁడు=ఘటోత్కచుఁడు, పలాశ=వృక్షములయొక్కయు, "పలాశద్రుద్రుమాగమాః" అని అ. మనఁదగ్గమైన, శిలా=రాళ్లయొక్కయు, అభిహతిచేత, ఇనజున్=కర్ణుని, ఉగ్రమన్యు=అధికకోపముచేత, మూర్ఛితునిన్=వ్యాపింపఁబడ్డవానిఁగా, చేసెను.

ఆ. అంత నిలక యమ్మ♦హాబలునిగృహీతుఁ
జేసి శత్రుబలవి♦జృంభణంబు
రూపుసెడ హరింతు ♦ నేపున నావార
లెల్లఁ జూచి సంత♦సిల్ల ననుచు. 197

భా. అంతనిలక, అమ్మహాబలునిన్=కర్ణుని,నిగృహీతుఁజేసి=నిగ్రహించి-అణఁచి యనుట, కడమ సులభము.

రా. అంతనిలక, అమ్మహాబలునిన్ = సుగ్రీవుని, గృహీతుఁజేసి = పట్టుకొని, హరింతున్=కొంపోయెదను, కడమ సరి.

తే. రాక్షసుండు ఖేలాగతి♦భ్రాజి యగుచు
నర్కనందనునె త్తి బా♦హాంతరమున
నానఁగ మహాశుగంబుల ♦ వానగురిసెఁ
దద్బలంబుల మనములు ♦ దల్లడిలఁగ. 198

రా. రాక్షసుండు=కుంభకర్ణుఁడు, ఖేలాగతి = లీలాగమనముచేత, భ్రాజియగుచున్=ఒప్పుచున్నవాఁడై, అర్కనందనున్=సుగ్రీవుని, ఎత్తి, బాహాంతరమునన్=రొమ్మున, అనఁగన్=నిలుపఁగాఁగా, తత్=ఆసుగ్రీవునియొక్క, బలశ్రేణి, మహాత్=అధికమైన, శుక్=శోకముచేనగు, "మన్యుశోకౌతుశుక్స్త్రియా" మ్మని అ. అంబుల=ఉదకములయొక్క-కన్నీళ్లయొక్క యనుట, వానగురిసెను.

భా. రాక్షసుండు=ఘటోత్కచుండు, ఖ=ఆకాశమందును, "గగనమనంతం సురవర్త్మఖ" మ్మని అ. ఇలా=భూమియందునగు, గతి=సంచారముచేత, భ్రాజియగుచు, క్రమమునన్, అర్కనందను=కర్ణునియొక్క, నెత్తిన్ = శిరమునందును, బాహాంతరమునన్=వక్షస్థలమందును, అనఁగన్ = అనునట్లుగా, తత్=ఆకర్ణునియొక్క, బలశ్రేణిమనములు తల్లడిలఁగ, మహాశుగంబులవాన=బాణవర్షమును, కురిసెను.

సీ. అరికిన ట్లగపడి ♦ యనిషేధనీయమ్మా,
నుం డై వివస్వ త్త♦నూభవుండు

గడు నంతఁ దెలివొంది ♦ కటకటా వీఁ డింత,
చేయునే యే నిదె ♦ ఖండితైతు
వెస వీని నత్యంత♦విశ్రుతినాసత్వ,
మును జెందునట్లుగా ♦ ననుచు రేసి
సరభసోత్థానుఁ డై ♦ కరములసద్దశ,
నమ్ములనైపుణి ♦ ముమ్మరముగఁ
ఆ. దనతలఁచినయట్లు ♦ మనుజశార్దూలున
వార్యమన్యువికృత♦వదనుఁ గాఁగ
నవయవములు వ్రచ్చి ♦ యభ్రమ్మునకుఁ బాఱ
నడఁచె వాఁడు పిడుగు♦నట్ల మ్రోయు. 199

భా. అనిషేధనియమ=మానుపశక్యముగాని, మానుండై=అభిమానముగలవాఁడై, వివస్వత్తనూభవుండు=కర్ణుఁడు, తెలివొంది=ధైర్యముఁదెచ్చుకొని, అత్యంతవిశ్రుతి=అత్యంతప్రసిద్ధి, నా, సత్త్వమును=బలిమిని, చెందునట్లుగా, నాశౌర్యమునకుఁ గీర్తివచ్చునట్లుగాననుట, వీఁడుఖండితైతుననుచు, సరభసమైన, ఉత్థాన=ఉత్సాహముగలవాఁడై, కరము=మిక్కిలి, లసత్=ఒప్పుచున్న, దశల=అవస్థను-భంగిననుట, అమ్ములనైపుణి=బాణచాతుర్యము, ముమ్మరముగ, దనుజశార్దూలుల్=ఘటోత్కచుని, మన్యు=క్రోధముచేత, వికృతవదనుఁగాఁగ, అభ్రమ్మునకుల్=ఆకాశమునకు, పాఱనడఁచెల్=పాఱఁగొట్టెను.

రా. అనిషేధ=అడ్డపెట్టుటలేకుండునట్లుగా, నియమానుండై=కొంపోఁబడుచున్నవాఁడై, వివస్వత్తనూభవుండు=సుగ్రీవుఁడు, తెలివొంది=మూర్ఛఁదెలిసి, అత్యంతమును, విశ్రుతినాసత్వమును=విగతములైన కర్ణనాసికములుకలవాఁడౌటను, చెందునట్లుగా, సరభస=వేగముతోఁగూడిన, ఉత్థాన=ఎగయుటగలవాఁడై, కరములల్=హస్తములచేతను, సద్దశనమ్ములల్=వాఁడిపండ్లచేతను, అవార్యమైన, మన్యుల్=కోపముగల, దనుజశార్దూలుల్=కుంభకర్ణుని, వికృతవదనుఁగాఁగ, వచ్చి, అభ్రమ్మునకు, పాఱల్=ఎగయఁగా, వాఁడు=ఆకుంభకర్ణుఁడు, అడఁచెను=గ్రుద్దెను.

వ. అప్పు డప్పద్మబంధునందనుండు. 200

తే. ఈతెఱంగున ఘనదైత్యు♦చేత నొవ్వఁ
బొదువఁబడియునుఁ గ్రమ్మఱఁ ♦ బొదువనీక
చనియె నసిభృత్ప్రీతితోఁ ♦ గపినుతి సేయఁ
దనబలము గూడ దనుజుంను ♦ గనలె మిగుల. 201

రా. క్రమ్మఱం బోదువనిక = మఱియుం బట్టువడక, అనిభృత = వ్యక్తమైన, ప్రీతితో, తనబలము, కూడఁగ = కూడునట్టుగా, చనియొను, దనుజుండు = కుంభకర్ణుండు, కనలెను.

భా. క్రమ్మఱం బోదువఁగ = తిరుగ వానిజయించుటకు, నికచనియె = నికొక్కనికే చెల్లెను, అని = ఇటని, భృత = ధరింపఁబడిన, ప్రీతితో, వినుతిసేయఁగ = స్తోత్రము చేయఁగా, తనబలము = తనసేనను, కూడఁగా, దనుజుండు = నుటోత్కచుండు, కనలెను.

ఉత్సాహ. కనలి యసుర ప్రళయకాలు♦కరణిఁ బేర్చి పగఱ బ
ల్గానల కుఱికి యుఱికి చదియ ♦ మోది యాశుభక్షణం
బున మదించుతనకు జడిసి ♦ పోటుదొరలు జేరలఁగా
వనజమిత్రసంతతి నవ♦వన్యుఁ జేరెఁ బోరికిన్. 202

భా. ఆ, శుభలక్షణంబునఁ = శుభమైనముహూర్తమునవే, "నిర్వ్యాక్షపారస్థితా కాలనిశీథోత్సవమోక్షణః" అని అ. కూయునికి యుద్ధమే మహోత్సవము గనుక, వనజమిత్రసంతతిఁ = కర్ణుని, చేరను.

రా. కనలి, అసుర = కుంభకర్ణుఁడు, ఆశు = శీఘ్రమైన, భక్షణంబున, వనజమిత్రసంతతిఁ = సూర్యవంశముగల, అవవన్యుఁ = రాముని, చేరెను, కడమ సరి.

వ. చేరి యిట్లనియె. 203

సీ. విను నీవు వానరపీం♦ద్రను జయించితి నని,
క్రొవ్వకు మిచట న♦క్కొఁలఁ దిఁబోఁడు
భూరిప్రతాపసిం♦దూరయశశ్చామ,
రాత్యలంకృతకకు♦బంతదంతి
కుంభకర్ణుఁడు రణ♦క్రూరుండు భీమసు,
తుండావహాత్యత్పదు♦ద్దండబలుఁడు
బలురక్కసుఁడు పోరఁ ♦ బ్రబ్బినాఁ డిట్టిన,
న్నెఱిఁగి మాఱొక్కను మిప్పు♦డేఁ బ్రస్ఫురణ
తే. వైభవాలంబనదనుజ♦వధవిధి నిను
గలఁచి యిదె మ్రింగఁ గడిసితి ♦ నిలునిలు మని
ప్రౌఢి గనుటకుఁ దగ దాశ♦రథివరేణ్య
కర్ణకఠినముల్ నీశౌర్య♦కథలు సభల. 204

రా. కుంభకర్ణుఁడు రామునితోనన్నదుమాట, భూరిప్రతాపమనెడిసిందూరము చేతను, యశః = కీర్తియనెడి, చామరములచేతను, అత్యలంకృత = మిక్కిలి నలంకరింపఁ

బడిన, కకుబంత=దిగంతములయందున్న, దంతి=గజములుగలవాఁడు, భీమ=భయంకరమైన, సు=లెస్సైన, తుండ=ముఖమునందు, "వక్త్రాస్యవదనంతుండ" మని అ. ఆహుత=వేఁల్వఁబడిన, త్వత్=నీయొక్క, ఉద్దండబలములుగలవాఁడు, పృథు=అధికమైన, రణవైభవమునకు, ఆలంబ=అవలంబమైన, సత్=లెస్సైన, అనుజ=తమ్ముఁడైన లక్ష్మణునియొక్క, వధవిధిచేత, అసి=యుద్ధమందుఁగల, ప్రౌఢిగనుటకు, తగక=తగునట్లుగా, నిను మ్రింగఁగదిసితిని, దాశరథివరేణ్య-సంబుద్ధి. నీశౌర్యకథలు సభలను, కర్ణకఠినములు=వినఁగూడకున్నవి.

భా. కర్ణునితో ఘటోత్కచుఁడనెడుమాట, ఆశాలంకృతములైనదిగంతదంతుల యొక్క, కుంభకర్ణ=కుంభస్థలములను చెవులునుగలవాఁడు, క్రమమునని యలంకార మిది, భీమసుతుండు = భీమునికుమారుఁడు, ఆహుత = భస్మముసేయఁబడిన, త్వత్=నీయొక్క, ఉద్దండబలములుగలవాఁడు, పృథు=అధికమైన, రణవైభవముగల, ఆలంబసదనుజునియొక్క వధవిధిచేత నిచుఁగలఁచి మ్రింగఁగదిసితిని=అలంబాసురునిజంపితిని నిన్నును మ్రింగఁగదిసితిననుట, నిలునిలుము, అని=ఇటని, ప్రౌఢిగనుటకు, అశతగను, తొల్లింటివలె రణప్రౌఢి నాముందరఁజెల్లదనుట, రథివరేణ్య=కర్ణ-సంబుద్ధి. నీశౌర్యకథలు=పంతములు, కఠినములు=ఇవి చెల్లవని తాత్పర్యము.

క. అని చూపఱ కద్భుతముగ
దనుజుఁడు యుద్ధంబు చేసి ♦ తచ్ఛక్తిఁ దుదఁ
దనువుశిగు లుడుగఁగొనియెం
దనవారలు గలఁగఁ బగఱ ♦ దళములు సెలఁగన్. 205

భా. తత్=అకర్ణునియొక్క, శక్తిన్=ఇంద్రదత్తశక్తిచేత.

రా. తత్=ఆరాజునియొక్క, శక్తిన్=బలిమిచేత, కడమ సులభము.

తే. అంత నత్యుగ్ర మగుపోరు ♦ గొంత జరుగ
నశ్రమమున దతికాయాభిఖ్యుఁ ♦ డఖిలరణక
ళాధికారి గాంభీర్యతో ♦ యధిఘటోద్భ
వుండు ద్రుపదముఖ్యులఁ బలు ♦ వుర వధించె. 206

రా. అఖిలరణకళాధికుఁడైన, అరి = శత్రువులయొక్క, గాంభీర్యమనెడి, తోయధి=సముద్రమునకు, ఘటోద్భవుండు = అగస్త్యుఁడైనవాఁడు, అతికాయాభిఖ్యుఁడు = అతికాయుఁడనువాఁడు, ద్రుపదముఖ్యులన్ = వనచరశ్రేష్ఠులను-వానరముఖ్యులనుట, వధించెను.

భా. అంతన్ = ఘటోత్కచుఁడు నొచ్చినతరువాత, అతి = అత్యంతమును, కాయాభిఖ్య = దేహకాంతిగలవాఁడు, "అభిఖ్యానామశోభయోః" అని వి, అశ్ర

ముఁడు గనుక దేహకాంతిచే యుగదనుట, రణకళాధికారి, గాంభీర్యతో యుదధి, ఘటోద్భవుండు = ద్రోణుఁడు, ద్రుపదముఖ్యులన్ = ద్రుపదుఁడు మొదలయిన వారిని, వధించెను.

మ. అనివార్యుం డతఁ డంతటం దనయమిథ్యామృత్యువార్తాప్రవ
ర్తనచేతం గురుమానసార్పితవిషాదగ్లాని యయ్యెం దనుం
దనునిర్ముక్తునిఁ జేయుచున్ విశిఖసంధానాతివేగప్రపం
చనసౌమిత్రి యనేకయుద్ధకృతిధృష్టద్యుమ్నుఁ డేపారఁగన్. 207

భా. అతఁడు=ద్రోణుఁడు, అంతటను, తనయు = కుమారునియొక్క-అశ్వత్థామయొక్క, మిథ్యా=అసత్యమైన, మృత్యువార్తాప్రవర్తనచేత, తను, తనునిర్ముక్తునిన్=దేహనిర్ముక్తునిఁగా, చేయుచున్=తనకుఁదానే దేహమువిడుచుచుననుట, విశిఖ=బాణములయొక్క, సంధానమందు నతివేగమైన, ప్రపంచన = ప్రయోగమందును, సౌమిత్రి=లక్ష్మణుండైనవాఁడు, అనేకయుద్ధములయందు, కృతి=నేర్పరియైనవాఁడు, ధృష్టద్యుమ్నుఁడు, ఏపారఁగా, గురు=అధికమౌనట్టుగా, పెద్దలయొక్కయని కాని, మానసమందు, అర్పిత=పెట్టఁబడిన, విషాదము చేతి గ్లానిగలవాఁ డయ్యెను.

రా. అతఁడు=అతికాయుఁడు, తన=తనయొక్క, విశిఖసంధానమందలి యతివేగముయొక్క, ప్రపంచనన్ = విస్తరించుటచేత, "పచివిస్తారే" అని ధాతువు. సౌమిత్రి=లక్ష్మణుఁడు, యుద్ధకృతి=యుద్ధక్రియయందు, ధృష్ట=దృఢమైన, ద్యుమ్న=సత్త్వముగలవాఁడు, "ద్యుమ్నంహ్యాచ్ఛబలేధనే" అని వి. ఏపారఁగా, తనున్=తన్ను, తను నిర్ముక్తునిఁ జేయుచు, తనయొక్క, అమిథ్యా=సత్యమైన, మృత్యువార్తయొక్క, ప్రవర్తనచేతన్=వినిపించుటచే, గురు=తండ్రియైన రావణునియొక్క, మానసమం దర్పితవిషాదగ్లాని యయ్యెనని యన్వయము అతికాయుఁడు నొచ్చెను=ఆవార్త విని రావణుఁడు కష్టపడెననుట.

వ. అంత. 208

సీ. గురుదివ్యబాణచాతురి నిఁక మీఱినవాని,
గారాముఁబుట్టిన నఖండవిక్ర
మోగ్రు నెంతయును దుర్యోధనుం డని గెల్వఁ,
దనకొనర్పఁగఁజాలు నని గణించి
యాతీవ్రబలుబహుభాగిత్రునాశకరోగ,
శంమన్యుదశముఖుఁ డరివధమున

కత్యాదరతఁ బంచె • నత్యుగ్రపృషత్కఁ జూపి
నతఁడును బ్రతీపు • లపగతరణ
తే. చేష్టులైరి తద్బ్రహ్మాస్త్రవి • జృంభణమున
కెదురు లేక మూర్ఛన్మాన • మదము లడఁగఁ
దత్ప్రతివిధానకుశలాచ్యు • తప్రయత్న
మున బిరుసు డింప కపు డొ • ప్పె ననిలసుతుఁడు. 209

టీ. గురు=అధికమైన, దుర్యోధనుండని=యుద్ధమునేయు శక్యము గానివాఁడని, బహుభ్రాతృనాశముచేతఁ గతాంతరములైన, మన్యుక్=శోకక్రోధములు గలవాని, దశముఖుఁడు=రావణుఁడు, పంచెను=అంపెను, తత్=ఆయింద్రజిత్తుయొక్క, బ్రహ్మాస్త్రవిజృంభణమున నెదురులేక, మూర్ఛన్=మూర్ఛచేత, మానమదము లడఁగఁగా, ప్రతీపులు=రామాదులు, అపగతరణచేష్టులైరి, తత్=ఆబ్రహ్మాస్త్రముయొక్క, ప్రతివిధాన=ప్రతిక్రియయందు, కుశల=సమర్థులైన, అచ్యుత=స్థిరమైన, ప్రయత్నముచేత.

భా. గురున్=ద్రోణుని, మీఱినవాని, ద్రోణునియొక్క గారాపుఁబట్టిని, ఉగ్రుఁడైనవాని, అతీవ్రబలుని, ఇవి యశ్వత్థామకు విశేషణములు. దుర్యోధనుండు, అనిన్=యుద్ధమందు, గెల్చుచు, ఓర్వఁగఁజాలునని, బహుభ్రాతృనాశముచేఁ గతాంతరమైన మన్యుదశగల ముఖముగలవాఁడు-ఇది దుర్యోధనునికి విశేషణము. అశ్వత్థామునకుఁ బంచెను, తద్బ్రహ్మ=ఆబ్రాహ్మణునియొక్క, అస్త్రవిజృంభణమునను, మూర్ఛన్=వ్యాపించుచున్న, "మూర్ఛా మోహనసముచ్ఛ్రాయయోః" అని ధాతువు. మానమును మదము నడఁగఁగా, తత్=ఆబ్రాహ్మణునిబాణముయొక్క, ప్రతివిధానమునకు, కుశల=సమర్థుఁడైన, అచ్యుత=కృష్ణునియొక్క, ప్రయత్నమున, ప్రతీపులు, అపగత=విడువఁబడిన, రణచేష్టగలవారలైరి యని క్రిందటికన్వయము. కృష్ణునిమాటవలన నాయుధములు పడవైచి యానారాయణాస్త్రమునకు నమస్కరించి రనుట; అప్పుడు, అనిలసుతుఁడు=భీముఁడు, బిరుసుడింపక యొప్పెను=నమస్కరింపక యుండెననుట.

వ. అంత. 210

ఆ. అతఁడు సకలసైన్య • వితతిని సంజీవ, నౌషధిసమాన • యనఘ విహితపు
నఃప్రతిష్ఠగా నొ • నర్చి వర్ణన కెక్కె, శౌర్యవిక్రమనయ • చర్య నడపె.

భా. అతఁడు=భీముఁడును, సంజీవనౌషధిసమాన, అనఘ=అనఁగాను, సైన్యవితతిని, విహిత=చేయఁబడిన, పునఃప్రతిష్ఠ గలదానిగా నొనర్చి వర్ణనకెక్కెడి, శౌరి=కృష్ణునియొక్క, అవిక్రమ=విక్రమరహితమైన, నయచర్యన్=నీతిమార్గమును, నడపెను, కృష్ణునియొక్క సంజీవనియంటి నీతిచేత భీముఁడు నాయుధమును విడిచెననుట.

రా. అతఁడు=హనుమంతుఁడు, సకలసైన్యవితతికి, సంజీవనౌషధులయొక్క, సమానయన=తెచ్చుటచేత, విహితమైన, పునఃప్రతిష్ఠాగా = మరల బ్రతుకుట గలదానిఁగా, ఒనర్చి, శౌర్యముయొక్కయు, విక్రమ=ధైర్యసాహసమ్యముయొక్కయు, నయ=నీతియొక్కయు, చర్యను నడపెను.

తే. అపుడు మనుజేంద్రముఖ్యు లా◆హారి సుతుం
డనఘ నీదుమహత్త్వ మెం◆చుని పొగడఁగ
వచ్చు నారాయణమహాస్త్ర◆వైభవ మిటు
లఫలముగఁ జేసి రిపులకొ◆వ్వడఁచి తనుచు. 212

రా. హరిన్=హనుమంతుని, నారాయణ=ఆశ్చర్యవాక్యము, మహాస్త్ర=బ్రహ్మాస్త్రముయొక్క.

భా. మనుజేంద్రముఖ్యులు=ధర్మరాజాదులు, రెంటికి హరి కడమ సులభము.

చ. అలఘువిపన్నహాస్త్రనముఖ◆నల్లు తెరించి పునర్జనాన్వితన్
వెలిగెడువారిఁ దద్రజని ◆ వేగభయంకరవేలఁ దాఁకి పం
పలరఁగఁ బోరె వైరిచయ ◆ మర్కజుఁ డందు వహించె మిక్కిలిన్
బలిమిఁ బ్రకంపితస్వపృత ◆ నాపరిపాలనకార్యభారము. 213

భా. తద్రజని=ఆరాత్రి, వేగన్=వేగఁగా, అందు=ఆయుద్ధమందు.

రా. తద్రజనిన్=ఆరాత్రియందు.

మ. రవిపుత్త్రుండని కిట్లు పూని ప్రతిగ◆ర్జద్వైరిసంహారవి
ప్తివిరాజచ్ఛరభీష్మకుంభజయశో◆భివ్యాప్తి మీఱన్ మను
ష్యవిభుం డుబ్బఁగ నంత నాప్రబలదో◆షాచారితోఁ బుట్టుగన్
భువిఁ గూల్చెన్ బవనాత్మజుండు బలిమిన్ ◆ దుశ్శాసనాభిఖ్యునిన్. 214

రా. రవిపుత్త్రుండు=సుగ్రీవుఁడు, ప్రతిగర్జత్=మాఱుమలయుచున్న, వైరి=శత్రువులయొక్క, సంహారముయొక్క, క్లృప్తి=చేఁతచే, విరాజత్=ప్రకాశించుచున్న, భీష్మ=భయంకరుఁడైన, కుంభ=కుంభుఁడనెడి కుంభకర్ణునికుమారునియొక్క, జయముచేత, శోభి=ఒప్పుచున్న, వ్యాప్తిన్=వ్యాపారముచేత, మనుష్యవిభుండు=రాముఁడు, ఉబ్బఁగ, మీఱిన, అప్రబలదోషాచరి=అత్రబలుఁడైన నక్తంచరునియొక్క, "దోషానక్తంచరజని" అని వి. తోఁబుట్టుగన్=తమ్ముఁడైన నికుంభుని, దుశ్శాసన=అణఁపరాని, అభిఖ్యునిన్=కాంతిగలవాని, "అభిఖ్యానామశోభయోః" అని అ. పవనాత్మజుండు కూల్చెను.

భా. రవిపుత్త్రుండు=కర్ణుఁడు, విరాజచ్ఛరములు గల భీష్మునియొక్క, కుంభజ=ద్రోణునియొక్కయు, యశోభివ్యాప్తిని, మనుష్యవిభుండు=దుర్యోధనుఁడు,

ఉబ్బఁగ మీఱెన్ = భీష్మద్రోణులకంటెను లెస్సగా జగడముసేసెననుట. ఆ ప్రబల దోషాచారి = మిక్కిలి దురాచారియైన దుర్యోధనునియొక్క తోఁబుట్టువును, దుశ్శాసనాభిఖ్యునిన్ = దుశ్శాసనుఁడనెడు పేరుగలవాని, పవనాత్మజుండు కూల్చెను.

వ. అంత. 215

సీ. ఆహవమహీమక ♦ రాక్షయాతులసత్ప్ర,
తాప మత్యంతమ్ము ♦ దనరఁ గనలి
సూర్యసంతతివర ♦ వర్యుండు సాహసో,
ద్ధత్యశౌర్యాదిదు ♦ ర్ధాంతవృత్తిఁ
బ్రబలువానిని ధర్మ ♦ రాజవీడు సొరంగఁ,
దఱిమె బాణముల నెం ♦ తయుఁ గలంచి
తద్భ్రాతృభంగ మం ♦ తయు నప్పు డరసి వా,
సవినిర్గతుం డయి ♦ సరభసమున

ఆ. స్వశ్రితనికురుంబ ♦ వనశిఖిమేఘనా
దాభిధానుఁ డాబ ♦ లాఢ్యుమీఁద
నడచి దురమొనర్చె ♦ నభమున నుండి ని
ర్జరులు బెగడ నిగుడు ♦ సాయకముల. 216

భా. ఆహవ = యుద్ధముయొక్క, మహీమకర = ప్రభావమునుజేయుచున్న, అక్షయ = అక్షయమైనయి, అతుల = సరిలేని, సత్ప్రతాపము తనరునట్లుగా, సూర్యసంతతివరవర్యుండు = కర్ణుఁడు, వృత్తిచేతఁ బ్రబలువాని ధర్మరాజును వీడుఁ జొరఁగఁ దఱిమెను, తత్ = ఆ, భ్రాతృభంగమంతయు నప్పుడరసి, వాసవి = అర్జునుఁడు, స్వాశ్రిత = నిజాశ్రితులనెడు, వనశిఖి = అడవినెమళ్లకు, "శిఖావళశ్శిఖీకేకీ" అని అ. మేఘనాదమువంటి, అభిధాన = పేరుగలవాఁడు, అర్జునునికి విశేషణము. అబలాఢ్యుమీఁద నడచి, సాయకములన్ = బాణములచేత, నభముననుండి = ఆకాశమునుండి, నిర్జరులు బెగడునట్లుగా దురమొనర్చెను.

రా. ఆహవమహిన్ = యుద్ధభూమియందు, మకరాక్షయాతు = మకరాక్షుఁడను ఖరాసురుని పుత్త్రునియొక్క, "నైరృతోయాతురక్షసీ" అని అ. లసత్ప్రతాపమత్యంతమ్ము తనరుచుండఁగాఁ గనలి, సూర్యసంతతివరవర్యుండు = రాముఁడు, వృత్తిచేతఁ బ్రబలెడువానిని = అమకరాక్షుని, ధర్మరాజువీడు = యమలోకమును, చొరంగఁ దఱిమెన్ = చంపెననుట, తద్భ్రాతృభంగము = ఆమకరాక్షునిమరణమును, అరసి, వాసగృహమునల్లనుండి, వినిర్గతుఁడయి, స్వశ్రిత = దేవతలనెడి, వనమునకు, శిఖి = అగ్ని

వంటివాఁడు, మేఘనాదాభిధానుఁడు = ఇంద్రజిత్తు, అబలాక్షి మీఁదన్ = సేనతోఁ గూడిన రామునిమీఁద, నడచి రథముననుండి దుమికి యార్చెను.

వ. ఇట్లు పోరిపోరి. 217

ఉత్సాహ. వెరవు నేపుఁ జూపెడు ప్రతివీరువిక్రమక్రియా
గరిమమును సహింపలేక • కలను దొలఁగి పోయి తాఁ
దిరిగి వచ్చె నీతఁ డింకఁ • దెగువ మిగుల నరప కె
ట్లురుగు ననుచు నహితబలము • లలఁగి కలఁగఁ జెలఁగుచున్. 218

రా. గరిమ = మహత్త్వమును, మును = మునుపు.

భా. గరిమమును = అతిశయమును, కడమ సరి.

మ. బలదీప్తాశుగసంతతిప్రబలితస్ఫారప్రతాపోదయో
జ్జ్వలసంయద్రభసంబురుద్రుముఖసంచారక్రియన్ మీఱఁగా
నలఁగించెం బ్రతివీరునట్టియెడ నానాకీశసంతాన మా
య్యలఘుస్థేముఁడుఁ దత్ప్రతాపశిఖి మాయం జేసి యార్చెం దగన్.

భా. బలదీప్తమయిన, అశుగసంతతి = బాణజాలముచేత, ప్రబలితమైన, స్ఫార = ప్రకాశింపుచున్న, ప్రతాపోదయముచేత నుజ్జ్వలమయిన, సంయత్ = యుద్ధమందుఁగల, "సంయత్సమిత్యాజిసమిద్యుధః" అని అ. రభసంబు = ఆటోపము, రుద్రునియొక్క, ముఖసంచారక్రియన్ = దక్షాధ్వరక్రీడను, మీఱఁగా నట్టియెడను, ఆనాకీశసంతానము = అర్జునుఁడు, ప్రతివీరుని = కర్ణుని, నలఁగించెను, అయ్యలఘుస్థేముఁడున్ = కర్ణుఁడును, తత్ = ఆ యర్జునునియొక్క, ప్రతాపశిఖిన్ = ప్రతాపాగ్నిని, మాయఁజేసి యార్చెను.

రా. బలదీప్తుఁడైన, అశుగసంతతి = హనుమంతునిచేత, ప్రబలిత = ప్రబలముగాఁ జేయఁబడిన, స్ఫారప్రతాపోదయముచేత నుజ్జ్వలమైన, సంయత్ = యుద్ధముయొక్క, రభసంబు = వేగము, ఉరు = అధికమైన, ద్రుమ = వృక్షములయొక్క, ఖసంచారక్రియన్ = ఆకసమునవిసరివేయుటచేత, మీఱఁగాన్ = మిక్కిలియు నొప్పఁగా, నానా, కీశసంతానము = వానరసమూహము, ప్రతివీరున్ = ఇంద్రజిత్తును, నలఁగించెను, అయ్యలఘుస్థేముఁడున్ = అధికస్థైర్యముగల యాయింద్రజిత్తును, మాయంజేసి = మాయచేత, తత్ = ఆ వానరసమూహముయొక్క, ప్రతాపశిఖిని, ఆర్పెన్ = చల్లార్చెను.

వ. అంత. 220

క. మానవిధి జిష్ణుఁడు సుమి
త్రానందనుఁ డన్నపనుపు • దంచితవృత్తిన్

మానసధృతిఁ బెనుపంగ నగి
పై నడరి శరోగ్రవృష్టి ♦ బఱిఁగించె వడిన్. 221

రా. జిష్ణుఁడు=జయశీలుఁడు, సుమిత్రానందనుఁడు=లక్ష్మణుఁడు.

భా. సుమిత్ర=బంధువులను, ఆనందనుఁడు=సంతోషపెట్టువాఁడు, మానసము=మనసుగల, ధృతి=సంతోషమును, కడమ సరి.

క. శరవర్ష మిట్లు గురియుచుఁ
బరఁగుమహాబలజయమాను ♦ భావస్థైర్య
స్ఫురణాఢ్యు నతని నతఁడుర్
సరభసనారాచవృష్టి ♦ సంవృతుఁ జేసెన్. 222

భా. మహత్=అధికమైన, బలజయములయొక్క, అనుభావస్థైర్యస్ఫురణచేత నాఢ్యుని, అతనిన్=అర్జునుని, అతఁడున్=కర్ణుఁడును, నారాచవృష్టిచేత, సంవృతుఁ జేసెన్=ఆవరింపఁబడినవానిఁగాఁజేసెను.

రా. మహాబలజ=హనుమంతుఁడు, యానున్=వాహనముగాఁగలవాని, అతనిన్=లక్ష్మణుని, అతఁడున్=ఇంద్రజిత్తును, చేసెను, కడమ సులభము.

వ. ఇట్లు దలపడి. 223

ఆ. సరిగఁ బోరి రక్త ♦ జపుశోను లిరువురుఁ
గరియుఁ గరియుఁ బోలెఁ ♦ గడిఁదిలావు
గిరియు గిరియుఁ బోలె ♦ గెంటిరి శాల్మలియు
హరియు హరియుఁ బోలె ♦ నసటు వొసల. 224

రెంటికి సరి సులభము.

సీ. బండొరులనరోష ♦ హుంకృతిఁ గెరలుచుఁ
గెరలితూపులవాన ♦ గురిసి కురిసి
శరవృష్టిఁ బత్యస్త్ర ♦ సమితిచే నణఁచును,
నణఁకి పై నమ్ములు ♦ వఱపి వఱపి
సాధనవికలత ♦ సాధించి మించుచు,
మించి నిమ్మనులు ♦ నొంచి నొంచి
దివ్యాస్త్రములచే సాలఁ ♦ దొడునదము సేయుచు,
నేసి నిష్ఫలమైన ♦ నేసి యేసి
తే. లలి నొకరొకరి కడఁకల ♦ లక్ష్మణేంద్ర
జిత్తులాఫల్గునసౌర్యులై ♦ చిత్రరణము

సలిపి గోకకొంతశడవు వాసవవిరోచ
నాత్మజులసామ్యవిస్ఫూర్తి యావహిల్ల. 225

రా. లక్ష్మణేంద్రజిత్తులు, అభీలశౌర్యులై, వాసవ=ఇంద్రునియొక్కయు, విరోచనాత్మజ = బలియొక్కయు, సామ్యవిస్ఫూర్తి యావహిల్లఁ జిత్రరణమును జలిపిరి.

భా. లక్ష్మణునియొక్కయు, ఇంద్రజిత్ = మేఘనాదునియొక్కయు, తులా= సామ్యముచేత, అభీల=భయంకరమైన, శౌర్యముగలవారై, వాసవవిరోచన=ఇంద్ర సూర్యులయొక్క, ఆత్మజులు=అర్జునకర్ణులు, "ద్వంద్వాంతే శ్రూయమాణంపదం ప్రత్యేకమభిసంబధ్యతే" అను న్యాయమువల్ల వాసవాత్మజుఁడును విరోచనాత్మజుఁడు ననుట.

వ. అంత. 226

ఆ. చతురశల్యరచిత సారథ్యయోగాధి
గతమదాతిశయు నఖండధైర్యుఁ
బ్రతిభటుని వధించెఁ బ్రథితాజివిజయుండు
రామతమ్ముఁడు సురరాజు మెచ్చ. 227

భా. చతురుఁడైనశల్యునిచేత రచితమైన సారథ్యయోగమువల్ల, అధిగత = పొందఁబడిన, మదాతిశయముగలవాని, ప్రతిభటునిన్ = కర్ణుని, వధించెను, విజయుండు, రామతమ్ముఁడు, కృష్ణుఁడును.

రా. చతుర, శల్య=బాణములచేత, 'శల్యంవంశశలాకాయాం శంకులోమరయోరపి, శల్యఃశ్చిన్నహిపాల శ్వావిన్మదనపాదపః' అని రత్నమాల. రచితమైన సారథియొక్క, అయోగ = వియోగముచేతనయిన, అధి = మనోవ్యథచేత, గత = పోయిన, మదాతిశయముగలవాని, ప్రతిభటునిన్ = ఇంద్రజిత్తును, ప్రథితమైనట్టి యాజివిజయముగలవాఁడు, రామునితమ్ముఁడు=లక్ష్మణుఁడు, వధించెను.

సీ. అతిదుర్జయుండైన ప్రతివీరు నిట్లు రూ,
పణఁచి యబ్బలుమగం డన్నకడకుఁ
జని మ్రొక్క నన్నరేశ్వరుఁ డెత్తి కౌఁగిటఁ,
జేర్చి యానందవిజృంభణమునఁ
బరఁగె నామఱునాఁడు ప్రౌఢిమద్రవిభుండు,
ప్రదళితబహువైరిపం క్తిగళుఁడు
సేనాని యైనను శివుఁ డైనఁ గేశవుఁ,
డైన నెదిర్చి నాయస్త్రములకుఁ

తే. ప్రాణములు వెచ్చపెట్టక ♦ బ్రతికి పోవ
లేఁ డకట నాకు నరుఁ డేమి♦లెక్క యనుచుఁ
దనకురుబలౌఘరక్షావి♦ధానమహిమ
గడఁకఁ బెనుపంగ నతనిపై ♦ గడఁగి పోరె. 228

రా. ఆ మహిమవాఁడు, ప్రాధిమత్ = ప్రకాశముగల, రవి=సూర్యునియొక్క, భ=కాంతివంటి కాంతిగలవాఁడు, ప్రదళిత, బహువైరి, పంక్తిగళుఁడు=రావణుఁడు, నాకు, నరుఁడు=మనుష్యుఁడు, ఏమిలెక్క యనుచుఁ దనకు, ఉరుబలౌఘ=అధిక సేనా సమూహముయొక్క, రక్షావిధానమహిమ, కడఁకన్=రోషమును, పెనుపంగ, అతని పైన్=రామునిమీఁద.

భా. ప్రాధిచేత, ప్రదళితములైన బహువైరిపంక్తులయొక్క గళములు గలవాఁడు, మద్రవిభుండు=శల్యుఁడు, సేనానియై=దళవాయియై, తనయొక్క కురుబలౌఘముయొక్కయు, అతనిపైన్=ధర్మరాజుమీఁద, పోరెను, కడమ సులభము.

వ. అప్పుడు.

తే. ఆనృపతి సైన్యమును గద♦నాతిలోలు
భానుజులసద్భుజాశక్తి ♦ ప్రాపుగఁ గొని
యాఁగెఁ దచ్ఛల్యతేజంబు ♦ నతని నొంచె
నని విరూపాక్షుఁ డనఁ బర్వె♦నతఁడు మెఱసి. 229

భా. ఆనృపతి=ధర్మరాజు, కదన = యుద్ధమందు, అతిలోలుభ=అతిప్రియులైన, "లోలుపో లోలుభో లోలః" అని అ. అనుజుల=తమ్ములయొక్క, సద్భుజాశక్తిని ప్రాపుగఁగొని, తత్=ఆశల్యునియొక్క, తేజంబు నాఁగెను, అనిన్ = యుద్ధమందు, విరూపాక్షుఁడనన్=రుద్రుఁడనఁగా, పర్వు=ఒప్పెడి, అతఁడు=శల్యుఁడు, అతనిన్=ధర్మరాజును, నొంచెన్=నొప్పించెను.

రా. ఆనృపతి=రాముఁడు, సైన్యమును, కదనాతిలోలుఁడైన, భానుజున్=సుగ్రీవునిని, లసద్భుజాశక్తిని ప్రాపుగఁగొని, తత్=ఆరావణునియొక్క, శల్య=బాణములయొక్క, తేజంబు నాఁగెను, అతనిన్=సుగ్రీవుని, విరూపాక్షుఁడనఁబర్వునతఁడు=విరూపాక్షుఁడనెడు రాక్షసుఁడు, మెఱసి నొంచెను.

వ. ఇట్లు నొప్పించిన నిప్పులు గురియుకోపంబునం జూపు దీపింప నాసమర
శూరు నాలోకించి. 230

రెంటికి సరి సులభము.

ఆ. ఇతఁడు మాయకాజి ♦ చతురతఁ దెగకపోఁ
డింక ననుచు నాప్తు ♦ లెల్లఁ జెలఁగ
మిపులఁ గినుకఁ గెరలి ♦ రవిసూనునందను
భావ మపుడు వింత ♦ దైయె వెలిఁగె. 231

రా. ఇతఁడు=విరూపాక్షుఁడు, మాయక=మాయాసంబంధమైన, ఆజిచతురతన్=యుద్ధచాతుర్యముచేత, తెగకపోఁడు, అనుచు, కినుకఁ గెరలు=కోపోద్రిక్తుఁడైన, రవిసూనునందనున్=సుగ్రీవునియొక్క, అనుభావము=ప్రభావము, వెలిఁగెను.

భా. ఇతఁడు=ధర్మరాజు, మాయకున్=శల్యునిపట్లను, ఆజిచతురతన్=ఆజిచాతుర్యముచేత, తెగకపోఁడు=అనుగ్రహింపకమానఁడు, అనుచు నాప్తులెల్లఁ జెలఁగ, రవిసూనునందన=ధర్మజునియొక్క, భావము వింతయై వెలింగెను.

వ. అవ్వీరశార్దూలంబు పెద్దయుం బ్రొద్దు దద్దయు నుద్దీప్తశౌర్యంబై.
రెంటికిని సరి.

క. అని నేసి చేసి యంతట
మనమునఁ గడుఁ గెరలి యుద్ధ ♦ మహిమాతులునిన్
ఘనుఁ బ్రతిభయు విరూపా
క్షునిశక్తిప్రౌఢిచేతఁ ♦ గూల్చి చెలంగెన్. 233

భా. యుద్ధమహిమయందు, మాతులునిన్=మేనమామయైనశల్యుని, "మాతృభ్రాతా తుమాతులః" అని అ. విరూపాక్షునిశక్తిప్రౌఢిచేతన్=రుద్రుఁడిచ్చినశక్తిమహిమచేత, కూల్చి=చంపి, చెలంగెన్=సంతోషమున నుప్పొంగెను.

రా. యుద్ధమహిమచేత, అతులునిన్=సరిలేనివాని, విరూపాక్షుని, శక్తి=సత్త్వముయొక్క, ప్రౌఢిచేతఁ గూల్చి చెలంగెను.

క. పరదుస్సహశల్యమహోదరనాశన మాచరించి ♦ తనసైనికులన్
గర మలరించినశౌర్య, స్ఫురితు నతనిఁ బొగడి రుబ్బి ♦ మఱి హరిముఖ్యుల్.

రా. పర=శత్రువులకు, దుస్సహములైన, శల్య=బాణములు గల, "శల్యం వంశశలాకాయాం శంకుతోమరయోరపి, శల్యః కశ్చిన్మహీపాలః" అని నిఘ. మహోదర=మహోదరుఁడను రాక్షసునియొక్క, నాశనము నాచరించి, అలరించిన, అతనిన్=సుగ్రీవుని, హరిముఖ్యులు=కపిశ్రేష్ఠులు, నుతించిరి=పొగడిరి.

భా. పరదుస్సహమైన, శల్యమహః=శల్యునిపరాక్రమువల్లనైన, దర=భయముయొక్క, "దరోఽస్త్రియాం భయే శ్వభ్రే" అని అ. అతనిన్=ధర్మరాజును, హరిముఖ్యులు=కృష్ణాదులు, పొగడిరి, కడమ సరి.

తే. అంతఁ దద్భ్రాతృపుత్త్రబలాతిశయము
దను మహాపార్శ్వబలనాశమున నలఁచఁగ
నుడుకుచున్న దుర్యోధను నుగ్రమన్యు
దశముఖు నులూకశకునిపాతము గలంచె. 235

భా. అంత, తత్ = ఆధర్మరాజుయొక్క, భ్రాతృ = తమ్ములైన భీమార్జునాదులయొక్కయు, పుత్త్ర = ప్రతివింధ్యాది ద్రౌపదేయులయొక్కయు, బల = ధృష్టద్యుమ్నాదిబలముయొక్కయును, అతిశయము = ఆధిక్యము, తనున్ = తన్ను, మహత్ = అధికమైన, పార్శ్వ = పరివారముయొక్క, నాశమునన్ = హానిచేత, ఉడుకుచున్న దుర్యోధనుని, ఉగ్ర = ఉగ్రమైన, మన్యు = శోకరోషములయొక్క, దశ = అవస్థగల, ముఖన్ = ముఖముగలవాని, దుర్యోధనునికి విశేషణము, ఉలూకునియొక్కయు శకునియొక్కయు, పాతము = నాశము, కలంచెన్ = వ్యాకులపడఁజేసెను.

రా. అంత, తత్ = ఆసుగ్రీవునియొక్క, భ్రాతృపుత్త్రుఁడైనయంగదునియొక్క బలాతిశయము, మహాపార్శ్వ = మహాపార్శ్వుఁడనెడు రాక్షసునియొక్క, బలనాశమునన్ = కూల్చుటచేసినందుట, తనున్ = తన్ను, నలఁచఁగ, దుర్యోధనున్ = యుద్ధముసేయ శక్యముగానివాని, దశముఖున్ = రావణుని, ఉలూక = గూబలనెడి, శకుని = పక్షులయొక్క, "ఉలూకస్తు వాయసారాతిపేచకౌ" అని అ. పాతము = పాటు, కలంచెను, అపశకునమాయె ననుట.

సీ. ఆదుష్టవర్తనుఁ డప్పటి తుదకుని,
జానుజపుత్త్రమిత్రాదు లొకఁడు
మిడిశోక కలనిలో మడియుట యూహించి,
వగచుచు నప్పుడు వైరినృపతి
నాభీషణోదగ్రవిక్రమసహా,
యశవిజృంభించుమహాప్రతాప
దలపడఁ జాలనితాంతికార్యంబులోఁ,
నరిగి ద్వైపాయనహ్రదమునకు
తే. కాఁగఁబోని దన్నుప్రతిబలశ్రీ గాంగ
నరిగి మునిఁగెఁ దత్పంకచయంబులోన
మునిఁగి యాఁగెను దనమేను మోయకుండ
దానిదిరమైనవాస్తంభనసత్కళను. 236

రా. అదుష్టవర్తనుఁడు = రావణుఁడు, వగచుచు, వైరిసంహతిని, అనుజుఁడైన లక్ష్మణునియొక్కయు విభీషణునియొక్కయు నుదగ్రవిక్రమసహాయత్వముచేత విజృంభించు మహాప్రతాపునిన్ = రఘునాయకుని, తలపడన్ = మార్కొనుటకు, చాలన్ = మిక్కిలి, నితాంత = అధికమయిన, ధైర్యంబులో, ద్వైపద్వీపసబంధమైన, అయన = మార్గమునుఁగల, హ్రదమతల్లికా = హ్రదశ్రేష్ఠముయొక్క - మంచి మడుగుయొక్కయు నుట, గతిని = ప్రకారమున, తన్నృపతి = ఆరామునియొక్క, బల = సేనలయొక్క, శ్రీ = శృంగారము, కలఁగఁగా, అరిగెనని క్రిందటికన్వయము. అరిగి ఈలాగునడచి, తత్ = ఆరామునియొక్క, కాండచయంబులోనన్ = బాణసమూహములోను, మునిఁగెను, మునుఁగి = ఈలాగుమునిఁగి, దానిన్ = ఆబాణసమూహమును, తిరమై, నవమైన, అస్తంభ = జాడ్యములేని - ప్రకాశించుచున్నదనుట, ధర్మవింటియొక్క, పటిమన్ = సామర్థ్యముచేత, మేనుమోయకుండ, అఁగెను = అస్త్రములకుఁ బ్రతిశస్త్రములు సేసెను.

భా. అదుష్టవర్తనుఁడు = దుర్యోధనుఁడు, అనుజ = తమ్ములయొక్క, విభీషణ = భయంకరమునయి, ఉదగ్ర = అధికమైన, విక్రమసహాయత్వముచేత, మహాప్రతాపుని, వైరినృపతిన్ = ధర్మరాజును, తలపడఁజాలని = ఎదిరింపలేని, నితాంత = తగిన, ధైర్యంబుతో ద్వైపాయనమనెడి, హ్రదమతల్లికిన్ = హ్రదశ్రేష్ఠమునకు, అగతిని = అప్రకారమున - ఒంటికాఁడైయనుట, తన్నృపతి = ఆదుర్యోధనుఁడు, అరిగెను, తత్ = ఆమడుగుయొక్క, కాండచయంబులోనన్ = నీళ్లలోపల, మునిఁగి, తిరమైన, వాఃస్తంభనయొక్క ధర్మగుణముయొక్క పటిమచేత, దానిన్ = ఆయుదకమును, మేనుమోయకుండనాఁగెను, జలస్తంభనవిద్యకలదు గనుక.

వ. అట్టిసమయంబున. 237

చ. అయమితభీమశక్తివిహితానుజపాతనుఁడై కృశించుచు
న్నయహతశోకుఁడమ్మనుజనాథుఁడు భీము మహావిపక్షు నెం
తయును విముక్తవిగ్రహు నొనర్చి సహోదరశోక [illegible]
క్రియ యొనరించు నెట్టి యను ఖేదమునం దురటిల్లె మిక్కిలిన్. 238

భా. అయమిత = అణఁపఁబడని, భీమునియొక్క, శక్తి = బలిమిచేత, విహిత = చేయఁబడిన, అనుజపాతనుఁడై = దుశ్శాసనాదినాశముగలవాఁడై, అహత = అడఁగని, శోకముగలవాఁడు, మనుజనాథుఁడు = దుర్యోధనుఁడు, భీముని, విముక్తవిగ్రహున్ = శరీరరహితునిఁగా, అను = అనెడి, ఖేదమున, దురటిల్లెన్ = శోకిలెను.

రా. అయమిత = అడ్డగింపఁబడని, భీమమైన శక్తిచేత విహితమైన, అనుజ = లక్ష్మణునియొక్క, పాతనముగలవాఁడై కృశించుచు, నయ = నీతిచేత - ఇది శోకసమయముగాదను నీతిచేత ననుట, హతశోకుఁడమ్మనుజనాథుఁడు = రాముఁడు, భీమున్ =

భయంకరమైనవాని, మహావిపక్షున్=రావణుని, విముక్తమైన, విగ్రహ=యుద్ధము గలవానిఁగా, ఒనర్చి=పొందొలి యనుట, దురటిల్లెను, కడను సమము.

సీ. అంతలావునఁ జేర్చి ♦ యనిలజుండు నిజాను,
జప్రాణదానంబు ♦ సలిపి తనదు
మదిలోనమోదసం♦పదలు నించుచు నుండ,
నాన్నృపాలుఁ డిటని ♦ యాత్మ నెంచె
ఘనశౌర్యధైర్యవి♦ఖ్యాతి మిక్కిలినివ,
ర్తిలుచుండ బ్రతుకుమం♦దులనగమును
మానుగ వినివారి♦తోనతాదోషస,
త్త్వారూఢినిసమానుఁ ♦ డగుచుఁ దెచ్చె

తే. వంశమున కెల్లఁ గీర్త్యభా♦వంబు మిగుల
నీతఁ డీతనిఁ దల్లి దా ♦ నెట్టివేళఁ
గనియెనో యని జగతిలో ♦ ననుజనౌఘ
మెల్ల నవగుణాధికునిఁగా ♦ నెన్నుకున్నె. 239

రా. అంతన్=అంతటను, అనిలజుండు=హనుమంతుఁడు, నిజానుజ=లక్ష్మణుని యొక్క, ప్రాణదానంబు=బ్రతికించుటను, చలిపి, మోదసంపదలు=సంతోషాతిశయములను, నింపుచునుండఁగా, అన్నృపాలుఁడు=రాముఁడు, ఎంచిన ప్రకారము చెప్పుచున్నాఁడు, ఈతఁడు=హనుమంతుఁడు, బ్రతుకుమందుల=సంజీవనౌషధులయొక్క, నగమును, వినివారిత=మిక్కిలివారింపఁబడిన, ఊనతాదోష = న్యూనత్వదోషముగల, సత్త్వారూఢిచేత, సమానుఁడగుచు, మానసహితుఁడై, కీర్త్య=కీర్తనీయమైన, భావంబు=వర్తన, మిగులఁగా, తెచ్చెనని క్రిందికన్వయము. జగతిలోనను, జనౌఘము=జనసమూహము, నవగుణ=మనోహరగుణములచేత, అధికునిఁగా నెన్నుకున్నె.

భా. అంత=అంతైన, లావున్=బలిమిచేత ♦ అనిలజుండు=భీముఁడు, నిజానుజ=దుశ్శాసనునియొక్క, ప్రాణదానంబు=ప్రాణఖండనమును, చలిపి, తనదుమదిలో, ఆమోదసంపదలు=ఖేదాతిశయములను, నింపుచునుండ, అన్నృపాలుఁడు=దుర్యోధనుఁడు, ఎంచెను, ఖ్యాతిమిక్కిలి, నివర్తిలుచుండన్=పోవుచుండఁగా, బ్రతుకు=బ్రతుకుచున్న, మందుల=నిర్భాగ్యులను, "మాధాల్పపటునిర్భాగ్యముందా" అని అ. స గన్=నవ్వఁగా, మును=ముందర, మానుగ, విని=వినియుండియు, వారితోన=వారితో నొప్పె, తాన్=తాను, దోషముయొక్క, సత్త్వ=బలిమియొక్క, ఆరూఢిని=ప్రసిద్ధిచేత, సమానుఁడగుచున్ = సరియైనవాఁడై, వంశమునకెల్లకీర్తియొక్కయభావంబును,

తెచ్చెనని క్రిందికన్వయము. ఈతఁడు, ఆనిజగతిలో, పనుకా=నన్ను, ఆపనుజాధిపు నిఁగాకా=అవిశేకిఁగా, ఎన్నఁడున్నా=ఎంచుకొనుకట.

ఉ. ఎంతయు నిబ్బరం బయిన • యీహనుమద్బలంబు ... సేసి యేఁ బంతము మీఱ ఘోరపరి • పంథులఁ ద్రుంచుట యొప్పదింక నా ర్జింతునొకో సమీరసుతు • చేఁతకు నీఁడుగఁ జేసి మేలుదు స్సాధ్యంతుఁడు గాఁడిశం డనుయ • శస్స్ఫురణంబు ... లోపలన్.

భా. ఈహనుమ=కోరికను, మద్బలయుక్తిచే=నా లిమిచేత, పరిపంథులకా=శత్రువులను, త్రుంచుటయొప్పదు-ఇది యుత్సాహవాక్యము. సమీరసుతు = భీమునియొక్క, చెంతకునీడుగఁజేసి యశఃస్ఫురణంబును, అర్జింతునొకోయని యన్వయము.

రా. ఈ, హనుమత్=హనుమంతునియొక్క, బలయుక్తిచే=బలయోగముచేత, ఏకా=నేను, పరిపంథుల, త్రుంచుట=సంహరించిటిఁగదా, సమీరసుతు = హనుమంతునియొక్క, చేఁతకుకా=ఉపకారమునకు, ఈడుగఁజేసి= ప్రత్యుపకారముఁజేసి, యశఃస్ఫురణంబును, అర్జింతునొకో=కాకుస్వరము.

వ. అని తలపోయుచు రిపుజయప్రయతమానమానసుం డయ్యె నంత.

సీ. చలపట్టి తనుఁ జంప • సముదితోపాయప,
ద్ధతి వెదకుచుఁ గని • ధర్మరాజు
వెడలఁ ద్రోయఁగ నొంచు • వెరవులు చాలించి,
తనవారినిర్గమో • ద్ధతిపగఱకు
వెరఁ గొనర్పఁగలంక • విడిచి బెట్టిదపుబీ,
రమ్మునఁ బఱతెంచి • రాజరాజు
సయిదోడుసూడుబం • టయి మదనుజఘాతి,
నను మున్ను దెగటార్చ • నని నరవరు

తే. భీముఁ దాఁకె నపూర్వస • ద్భృతరణరస
భారుఁడై యొండొరుల దాఁక • వారు గదల
బిరుసు నెరప మండలగతిఁ • దిరుగఁగదుమె
నారథమున కబ్బె వేర్వేఱ • నయనతుష్టి. 242

రా. ధర్మరాజా=యముఁడు, వెడలఁద్రోయఁగ,తనవారి=తన...కలయొక్క, నిర్గమోద్ధతివెరఁగొనర్పఁగ, లంకవిడిచి, రాజరాజాసయిదోడు=కుబేరునితమ్ముఁడురావణుఁడు, సూడుబంటయి=పగదీర్చుకొనువాఁడై, మదనుజఘాతిని=సంభకర్ణునిఁజంపిన,నరవరుకా=రాముని,తాఁకెను, వారు=రావణులు, కదలక=చలింపఁగాను, బిరుసు

నెరపన్ = శౌర్యము చూపఁగాను, మండలగతిఁ దిరుగ, గదుమన్ = పిఁగిలొత్తఁగాను, నారదునకు నయనతుష్టి యయ్యెను.

భా. చలపట్టి వెదకుచు, ధర్మరాజు = పాండవజ్యేష్ఠుఁడు, వెడలఁద్రోయఁగన్ = వెళ్లఁదీయఁగా, తన = తనయొక్క, వారి = నిల్చితోఁచుండి, నిర్గమోద్ధతి = వచ్చెనుపడి, వెరఁగొనర్ప, కలంకవిడిచి, రాజరాజు = దుర్యోధనుఁడు, కయిదోమునూకుబంటయి = తమ్ములపగఁదీర్పఁబోవువాఁడై, ఎరవఱి భీమునిఁ బాఁకెను, వారు = అభీమదుర్యోధనులు, గదలన్ = గుదియలచేత, బిరుసు నెఱప, అయ్యెను-క్రియ.

తే. పొసఁగ నేఁడు గదారణ శక్తి దొరకె
నాకుఁ గను దనియఁగ నని నారదుండు
సమ్మదముఁ జెందఁ దిరమైన యమ్ములపస
నొంతొరుల మించి పోరి రయ్యోధవరులు. 243

భా. గదారణశక్తి = గదాయుద్ధానుభవము, తిరమై, నయమ్ములపస = నేర్పుపసను.

టీ. పొసఁగ, నేఁడుగదా, తిరమైన, అమ్ములపసన్ = అస్త్రకౌశలముచేత, కడమ సులభము.

వ. ఇట్లు గడంగి మహాయుద్ధంబు సేయునంత. 244

ఉ. అంచితనైపుణిం బరఁగు నంబక ఘోరతర ప్రయుక్తిచే
మించు గదాన రోద్ధతిసమృద్ధి గనంబడుచుండఁ బోరు సా
గించుచునుండ మానఘను కీర్తిని రాజుల పేనిఁ జూచి శం
కించిరి నమ్మరాను మనగెల్పనుచున్ హరిముఖ్యులెంతయున్. 245

టీ. అంబక = బాణములయొక్క, ఘోరతరమైన, ప్రయుక్తిచేన్ = ప్రయోగముచేత, మించుగ, దానవోద్ధతి = దానవౌద్ధత్యము, కనంబడుచుండ, రాజులశ్రేణిన్ = రా[illegible], హరిముఖ్యులు = వానరశ్రేష్ఠులు, శంకించిరి.

భా. అంచితనైపుణిని, అంబక = నేత్రములను [illegible] ఘోరతరమైన, ప్రయుక్తిచేన్ = వ్యాపారముచేత, మించు, గదా [illegible] గుదియలయొక్క [illegible] = మించితైన, ఉద్ధతి = ప్రహారములయొక్క, సమృద్ధి = అతిశయము, కనంబడుచుండ, రాజులశ్రేణిన్ = దుర్యోధనుని, మా[illegible] హరిముఖ్యులు = కృష్ణాదులు, శంకించిరి, కడమ సమము.

వ. తదనంతరంబ. 246

క. చేవ చెదరి క్రమ్మఱుగ
[illegible]హానికృతోరుధరంగతాపజ్వలితుం

డై విమతుఁ డడఁగ జయమున
వైవస్వతసంతతినృప • వర్యుఁడు మించెన్. 247

భా. భీమునియొక్క, ఆశు=తీవ్రమైన, గదా=గదయొక్క, అవహతి=మొత్తుటచేత, కృతమైన, ఊరుభంగతాఁ=తొడలువిఱుగుటగలవాఁడౌటవలనిది, ఆపత్=ఆపదలచేత, జ్వలితుండై=మండుచున్నవాఁడై, విమతుఁడు=దుర్యోధనుఁడు, అడఁగఁగా, వైవస్వతసంతతి=యమపుత్త్రుఁడైన, నృపవర్యుఁడు=ధర్మరాజు, మించెను.

రా. చేవచెదరి, భీమ=భయంకరములైన, ఆశుగ=బాణములవలని, దావ=దవానలముయొక్క, హతి=కాల్చుటచేత, కృతమైన, ఉరు=అధికమైన, భంగ=పరాజయములచేతనయిన, తాపముచేత జ్వలితుండై, విమతుఁడు=రావణుఁడు, అడఁగఁగా=డీలుపడఁగా, వైవస్వతసంతతి = మనువంశమందుఁగల, నృపవర్యుఁడు - రఘునాథుఁడు, మించెను.

తే. భీష్మ గురుకర్ణశల్యరణోష్మ నమర
ఘోర మగుయుద్ధ మతనితో • వైరి సలుప
ననుపమప్రౌఢిమం బది • దినములైదు
రెండు నొండు విఘ్నంబు లే • కుండ జరిగె. 248

భా. భీష్మ=భయంకరములై, గురు=అధికములై, కర్ణ=కర్ణములకు, శల్య=ములుకులవంటివైన, రణ=ధ్వనియొక్క, ఊష్మన్=ఉగ్రత్వముచేత, అమర = దేవతలకు, ఘోరమగు=భయంకరమైన, యుద్ధము=జగడమును, తే. 'ప్రాణిపదములు వెలిగాఁగఁ బ్రథమ లెల్ల, నరయ నొక్కొకచో ద్వితీయార్థమిచ్చు' ననులక్షణమునఁ బ్రథమకు ద్వితీయార్థము. అతనితోన్=రామునితో, వైరి=రావణుఁడు, చలుప, అనుపమ=సరిలేని, ప్రౌఢిమంబు=ప్రౌఢిగల, అది=యుద్ధము, దినములైదు రెండును = ఏడుదినములు, ఒండువిఘ్నంబు లేక=ఒకవిఘ్నమును లేక, జరిగెను.

భా. భీష్మగురుకర్ణశల్యులయొక్క, రణమందుఁగల, ఊష్మన్=ప్రతాపముచేత, అమరన్=ఒప్పఁగా, ఘోరమగు యుద్ధమును, అతనితోన్=ధర్మరాజుతో, వైరి=దుర్యోధనుఁడు, అనుపమప్రౌఢిమన్=ప్రౌఢిచేత, చలుపన్=నడపింపఁగా, పది, ఐదు, రెండు, ఒండు=ఒకటియు, దినములు=క్రమమున భీష్మాదియుద్ధదినములు, విఘ్నంబులేకుండ జరిగెను.

వ. అంత. 249

తే. దిగ్వధూజాలధమ్మిల్ల • ధృతవిశుద్ధ
కీర్తిగుమ్మఁడు రాజు • కృష్ణబలని

వేళ మూరాత్రిచరగోత్ర • విభుసలీలఁ
గలఁచె స్వాపహృతోరువి • క్రమతఁ గుంద. 250

భా. దిగ్వధూ=దిక్కులనెడు స్త్రీలయొక్క, జాలముయొక్క, ధమ్మిల్ల=కొప్పులయందు, ధృత=ధరింపఁబడిన, విశుద్ధ=నిర్మలమైన, కీర్తిగలవాఁడు, గురుసూనుఁడు=అశ్వత్థామ, అరాజ=ధర్మరాజుయొక్క, కృత్స్న=సమస్తమైన, "కృత్స్నమశేష" మని అ. బలనిశేశము=సాకేము, అరాత్రి=దుర్యోధనుఁడు పడినదినము రాత్రియందే, చర=చరించెడి, గోత్రవిభుని=హిమవంతునియొక్క, లీలన్=రీతిచేత, స్వాప=నిద్రచే, "స్యాన్నిద్రాశయనంస్వాపః" అని అ. హృత=హరింపఁబడిన, ఉరువిక్రమము గలదౌలచేత, కుందన్=నిద్రపోక దిగుచెడి నుండఁగానటుట, కలఁచెన్=నొప్పించెను.

రా. కీర్తియనెడి, గురు=అధికమైన, సూన=పుష్పములుగలవాఁడు, "సూనం ప్రసవపుష్పయోః" అని అ. అరాజ=అరఘునాథుఁడు, కృత్స్న=సమస్తమైన, బల=బలిమికి, నిదేశము=స్థానమైనవాఁడు, అరాత్రిచరగోత్రవిభునిన్=అరాక్షసవంశాధీశ్వరుఁడైనరావణాసురుని, లీలన్=అవలీలచేత, స్వ=తనచేత, అపహృతమైన, ఉరు=అధికమైన, విక్రమతన్=విక్రమముగలవాఁడై, కుందన్=తగ్గుపడునట్లుగా, కలఁచెన్=చలింపఁజేసెను.

సీ. అలఘుదోఃప్రాఢిమా • తులకృతవర్మసా,
హాయ్యకంబున నభే • ద్యాత్ముఁ డగుచు
నప్పు డావీరయో • ధాగ్రణి యుగ్రంపు,
భల్లవర్షంబుల • బలిమి నమర
శత్రుమస్తకము ల • సంఖ్యంబు లై ధర,
గుంపులు పడుచుండఁ • గొట్టికొట్టి
యంతట సత్యమో • ఘాస్త్రప్రయోగుఁ డై,
యూర్జితబలు నుత్త • మౌజుఁ గ[illegible]
తే. తనుభవులసద్వరోదయ[illegible]బున వెలిఁగె
సత[illegible]ధృష్టద్యుమ్ను • శాత్రవాను
పృథు[illegible] దెగటార్చి • భీమవిజయ
[illegible]ష్టమహిమచేశమదీర్ణ • తేజుఁడయ్యె. 251

రా. అలఘు=అధికమైన, దోః[illegible]మ=భుజబలముచేత, అతుల=సరిలేనట్లుగా, [illegible]మైన, వర్మ=జోడుయొక్క, సాహాయ్యకంబునన్=సహాయత్వముచేత, అభేద్య

మైన యాత్మగలవాఁడగుచు, అప్పుడు, అవీరయోధాగ్రణీ=రాముఁడు, అమరశత్రు=రావణునియొక్క, మస్తకములు కొట్టికొట్టి, ఊర్జిత = స్థిరమైన, బలము గలవాని, ఉత్తమమైన, ఓజః = తేజస్సుగలవాని, కృష్ణతనుః=నీలదేహుని, భవు=ఈశ్వరుని యొక్క, వరోదయంబున వెలిఁగెడు, సంగరకృతి=యుద్ధక్రియయందు, ధృష్ట=ధీరమైన, ద్యుమ్నః=శౌర్యముగలవాని, "ద్యుమ్నం విత్తేపరాక్రమే" అని వి. శాత్రవులయొక్క, అసు=ప్రాణములనెడి, పృథుఫణి=కూ్రరసర్పములకు, శిఖండిః=నెమలి వంటివాని, ఇట్టి రావణుని, భీమవిజయ దీప్తమైన మహిమచేత, తెగటార్చి = చంపి, ఉదీర్ణ= ప్రసిద్ధమైన, తేజస్సుగలవాఁ డాయెను.

భా. అలఘునోఃప్రౌఢిగల, మాతుల= మేనమామయయిన కృపునియొక్కయు, కృతవర్మయొక్కయు, వీరయోధాగ్రణీ = అశ్వత్థామ, బలిమిచేత, అమర, శత్రుమస్తకముల కొట్టికొట్టి, ఉత్తమౌజునిని, కృష్ణ=ద్రౌపదియొక్క, తనుభవులః=ప్రతివింధ్యాదిపుత్త్రులనును, సంగరకృతి = యుద్ధసమర్థుఁడైన, ధృష్టద్యుమ్నునిని, శాత్రవులయొక్క, అసు=ప్రాణవాయువులకు, పృథుఫణి=ఘనసర్పమైనవాని, శిఖండినిని దెగటార్చి భీమవిజయులయొక్క దీప్తమహిమచేత, దీర్ణ=పోమొత్తఁబడిన, తేజస్సు గలవాఁడాయెను.

252

వ. అంత.

సీ. క్రీడానకుండైన • శ్రీవరుం డిట్లు క్షా,
త్త్ర ప్రక్రియను విజ • య ప్రశక్తి
నిర్వహించుచు శత్రు • నిర్మూలనము సల్పి,
సొంపుమైఁ దనకును • శుభపదవిక
లంకాది రాజ్యవి • లాసపట్టాభిషే,
కము స్వపునస్ఫూర్జి • తముగ నడప
వసుధ నప్పుడు దాన • మానభుత్వవిశేష,
పృథుతరదీప్తివి • భవుఁడు
ఆ. తేజరిల్లె ధర్మ • రాజితరక్షమా
పాలురుల్లభతర • భాగ్యలక్ష్మి
నేఁడుగా ఫలించె • నజియ నస్మత్పూర్వ
సుకృత మద్భుత మ • సుజను లలర. 253

భా. క్రీడానరుండైన శ్రీవరుండు=కృష్ణుఁడు, క్షాత్త్రి=క్షత్త్రసంబంధమైన—సారథిసంబంధమైన, "సూతః క్షత్తాచ సారథిః" అని అ. ప్రక్రియః=వర్తనచేత,



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA129B142
పుస్తకం పేరు	రాఘవపాండవీయము
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	295
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	4
లేని పేజీలు	263 TO 266
తయారు చేసినది	Soumya
పేజీలు విడదీసినది	Soumya
స్కాన్ చేసినది	[illegible]
పరీక్ష చేసినది	SANDHYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	